# త్యాగరాజ కీర్తనలు

ఒకటవ భాగము

(స్వర సహితము)



స్వర కల్పనము :

'కళాప్రపూర్ణ' డా॥ మంచాల జగన్నాథరావు ఎం.ఏ.

[illegible]

[illegible]

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ప్రచురణ

# త్యాగరాజ కీర్తనలు

## ఆరవ భాగము

(స్వర సహితము)

స్వర సంకలనము :

'కళాప్రపీణ' డా॥ వంంచాళ జగన్నాధరావు డి. లిట్.

సంపాదకుడు :

వాడ్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానములవారి ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి
ప్రచురణ
జూన్ 1982
ప్రతులు 1,000

NR44 L67
35M82.6;1

9791

PLACED ON THE SHELF
Date 6-1-96

© T. T. DEVASTHANAMS,
TIRUPATI.

వెల : రు. 35-00

9791

NR44 L67
35M82.6;1

ప్రతులకు :
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ముద్రణ :
నాట్యకళ ప్రెస్
6-3-684, ఖైరతాబాద్.
హైదరాబాద్-500 004.
ఫోన్ నం. 220642.

# ముందుమాట

సామవేదకాలంనుంచీ గాంధర్వవేదమనే ఉపవేదం సంగీతాన్ని గురించి ప్రచారంలో వుంది ఆ కాలంనుంచీ భారతీయసంగీతం ఒకటిగానే వుంటూ క్రీ. శ. పదమూడవ శతాబ్దం తరువాత చారిత్రక కారణాలవల్లనైతేనేమి, వీణలో రామామాత్యులు, సోమేశ్వర పండితులు, తెచ్చిన మార్పులవల్లనైతేనేమి, అటు ఉత్తరభారత సంగీతం హిందుస్తానీ సంగీతపద్ధతి గాను, ఇటు దక్షిణాత్య సంగీతం కర్నాటక సంగీత పద్ధతిగాను వేర్పడి మహోన్నత శిఖరాలనందుకొన్నాయి.

కర్నాటక సంగీతంలో మొదటినుంచీ ధాతు (సంగీతం) మాతువు (సాహిత్యం) లకు సమాన ప్రాధాన్యత వుంటూ ఆధ్యాత్మిక చింతనకు, లౌకిక, అలౌకిక అనుభవాలకు సంగీతం ఒక సాధనగా ఏర్పడింది పదకవితాపితామహులైన అన్నమాచార్యులవారి నుంచి ఆధునిక వాగ్గేయకారులవరకూ సంగీత రచనలలో భక్తి సంగీతం పాలు అధికమే. మధురభక్తిపూరితాలైన అన్నమాచార్యులవారి శృంగార సంకీర్తనలు, క్షేత్రయ్య వారి పదములు మినహాయిస్తే, ఇంచుమించు దాక్షిణాత్యవాగ్గేయకారులందరూ భక్తితత్వాన్నే ఆలంబనచేసుకొని తమరచనలను సాగించారు. సాంప్రదాయక పద్ధతులలో ధాతుమాతువులతో సుసంపన్నంగా నిలిస్తే భక్తి సంగీతానికి మనదికాణాచి. తాళ్ళపాకకవులు, నారాయణతీర్థులు, భద్రాచలరామదాసులు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, త్యాగయ్య, యింకా యెందరో వాగ్గేయకారుల రచనలు చెదురుమదురుగా ప్రచారంలో వున్నాయి.

మన సంస్కృతి, వాఙ్మయము, లలితకళలు, వీని పునరుద్ధరణకు, బహుళవ్యాప్తికి తిరుమల తిరుపతి దేవస్థానములవారు అనేక పథకాలు అమలుపరుస్తున్నారు అందులో భక్తి సంగీత ప్రచారంలో భాగంగా త్యాగరాజకీర్తనలు, నారాయణతీర్థులవారి తరంగాలు, దీక్షితులవారు, శ్యామశాస్త్రి, యింకా అప్రచలిత వాగ్గేయకారుల రచనలు, స్వరసహితం సంపుటాలుగా అచ్చువేయాలన్నది ఒకభాగమే.

నిజానికి కర్నాటక సంగీతాన్ని అత్యున్నత శిఖరాలకు చేర్చిన ఘనత త్యాగరాజస్వామికే దక్కుతుంది. ఐతే యీనాడు దొరికిన ఏడువందల వరకూ వున్న కీర్తనలైనా స్వరసహితంగా సంపుటాలుగా తెలుగులో లేవంటే ఆశ్చర్యం, విచారం కలుగుతాయి. ఏదో ఒక పాఠం అచ్చులో లేని కారణంగా రాను రాను ప్రచారంలో త్యాగరాజకీర్తనలసంఖ్య తగ్గుతూ వస్తూండడమే కాక పాఠ భేదాలు యెన్నో తల యెత్తుతున్నాయి. ప్రముఖ సంగీత వేత్త అయిన కళాప్రవీణ శ్రీమంచాళ జగన్నాధరావుగారు తమవద్ద వేలాది సంఖ్యలో మన వాగ్గేయ

కారుల రచనలు ధాతు మాతువులతో అచ్చునకు సిద్ధముగా వున్నాయంటే కొంత అతిశయోక్తిగానే తోచింది. ఈ విషయాన్ని ముందుగా ఊహించే ననుకుంటా, మంచాళవారు వ్రాతప్రతులను కూడా కొన్ని తెచ్చి చూపించారు. అన్నమాచార్యులవారి కీర్తనలను మంచాళవారి ధాతు కల్పనతో మూడు సంపుటాలుగా తిరుమల తిరుపతి దేవస్థానంవారి ఆధ్వర్యంలోనే అచ్చువేయడం జరిగింది. అలాగే త్యాగరాజస్వామి వారికీర్తనలు అప్పుడే ఐదు సంపుటాలు వెలువడ్డాయి. ఇప్పుడు ఆరవ సంపుటి మీముందు వుంది. ఈ సంపుటికి 'త్యాగరాజ కౌముది' అనే శీర్షిక క్రింద పీఠిక వ్రాసి యిచ్చిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు శ్రీ అవులసాంబశివరావు గారికి, 'మంచాళ మనీషి' వ్రాసియిచ్చిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్లశాఖ రీడర్ డా॥ మొదలి నాగభూషణ శర్మగారికి ధన్యవాదాలు.

సహృదయలోకం యీ మా ప్రయత్నాన్ని యెంతగా ఆదరిస్తే అంతగా మా కృషి ఫలించినట్లుగా భావిస్తాం. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్ ఐ. ఏ. ఎస్

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.



SRI VENKATESWARA SWAMIVARU

Copyright with
T. T. Devasthanams

Price 0-25 Ps
T. T. D. Press, Tirupati

# త్యాగరాజ కౌముది

అవునుమరి త్యాగరాజునుండి వెల్లివిరిసింది వెన్నెల వెల్లువ. పున్నమి చంద్రుడు సాగరాన్ని తరంగ విన్యాసంతో పొంగించినట్లు, త్యాగరాజు గాన, రాగ, వాగ్గేయ మాధుర్యం రసలోకాన్ని రాగరంజితం చేసింది. ఆనంద డోలికల్లో తూగించింది పరవశింప జేసింది అయినప్పుడు త్యాగరాజు నుండి ప్రవహించిన రాగసుధను కౌముది అనడానికి అభ్యంతరం ఏముంటుంది? అలా అన్నప్పుడు కౌముదికే గౌరవం. కార్తీక పౌర్ణమినాటి వెన్నెలవన్నెలన్నీ, త్యాగరాజ సంగీత వైభవంలో నిండివున్నాయి కనుక.

త్యాగరాజు కాలం 1767 నుండి 1847 వరకు తలుచుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. 1750 నుండి ఒక శతాబ్దం పాటు వసుధైక సంగీతకళకే ఒక స్వర్ణయుగం. కర్నాటక సంగీత చరిత్రలో ఒక అధ్యాయాన్ని, ఔన్నత్యాన్ని సంతరించి పెట్టిన మూర్తిత్రయం–శ్యామశాస్త్రి (1761 - 1817), త్యాగరాజు (1767 – 1847), ముద్దుస్వామి దీక్షితులు (1776 – 1835) ఆ శతాబ్దంలోనివారు ముగ్గురూ తంజావూరు జిల్లాలోని తిరువారూరుకు సంబంధించినవారే! అలాగే యూరపులో రాగ విభావరిని పోషించిన బీథోవెన్, మోట్జార్ట్, మెండల్ సోన్, షోపైన్, షూబెర్ట్, వీబర్ ఆ కాలంనాటివారే! ఇది చూచినప్పుడు 'ఆ సమయంలో మానవాళి కళాహృదయం ఒక్కసారిగా పొంగిందా' అనిపిస్తుంది. వీరందరూ తమ సంగీత రచనలతో, ప్రయోగాలతో అపూర్వమైన ధాతుకల్పనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. ఆనాటినుండి ఈనాటివరకూ వారి ప్రభావం ఇటు దాక్షిణాత్య సంగీతంపైనా, అటు పాశ్చాత్య సంగీతంపైనా చెరగని ముద్రవేసింది.

ఈ ముగ్గురు ప్రముఖ వాగ్గేయకారులూ, తమిళ దేశంలో పుట్టి పెరిగి, గిట్టినా వారి గానసుధను అందించింది తెలుగు, సంస్కృతాలలోనే! తద్వారా తమిళ తెలుగు కళా హృదయాలలో సాన్నిహిత్యాన్ని కలిగించడమే కాక దక్షిణభారతంలో, కర్నాటక సంగీతంలో ఐక్యతను, సారూప్యాన్ని, సామీప్యతను సృష్టించివెళ్ళారు. అంతకుముందు మధుర నాయకులు, క్షేత్రయ్యల ద్వారా ఆరంభమయిన ఈ సమ్మేళనం, ఈ వాగ్గేయకారత్రయంతో పరిపుష్టిని చెందింది. దాక్షిణాత్య సామీప్యతకు త్యాగరాజు ప్రకృతులు పట్టుకొమ్మలైనారు.

త్యాగరాజు మరణించి, మనం స్వాతంత్ర్యం సంపాదించుకున్న 1947 నాటికి నూరేళ్లు మాత్రమే అయింది. కాని అంతటి వాగ్గేయకారుని జీవితం దాని వివరాలు మనకు పూర్తిగా తెలియవు. చరిత్ర రచన, పరిశోధన విషయాలలో భారతీయులకు ఎప్పుడూ ఏమరుపాటే!

బీథోవెన్, మొజార్ట్ జీవితాలు పూస గ్రుచ్చినట్లు వివరించబడివున్నాయి. ఏయే ప్రభావాలు, ఏయే పరిస్థితులు, త్యాగరాజు జీవిత గమనాన్ని మలుచుకొంటూ వచ్చాయో, ఆయనసృష్టించిన సంగీత సౌరభాన్ని గుణించవేయగలమో స్పష్టంగా చెప్పలేకుండావున్నాం. అందుకనే, పదేపదే పండితులు ఈ విషయంలో శ్రద్ధ చూపుతున్నారు. శ్రమ తీసుకొని పరిశోధనలు జరుపుతున్నారు. ఇది సంతోషించ తగ్గ విషయం.

త్యాగరాజు సంగీతసృష్టి విశాలమైనదని అందరికీ తెలుసు. కాని మొత్తం వారి గళం నుండి ఎన్ని కీర్తనలు పుట్టుకువచ్చాయో రూఢిగా నిర్ణయంకాలేదు. వారి శిష్యులైన సుందర భాగవతార్, కృష్ణభాగవతార్ మొదలైనవారి నుంచీ, ప్రశిష్యుల నుండి సేకరించిన కీర్తనలు మెండు. ఇప్పటికి సుమారు 710 కీర్తనలు దొరికినట్లుగా పండితులు నిర్ధారణచేసినారు. అవి 108, 104 రాగాలను ఆశ్రయించుకొని ఉన్నట్లుగా కూడా అభిప్రాయం వ్యక్తమవుతూ వుంది.

ఈ రాగాల ప్రసంగం వచ్చినప్పుడు ఒక సందేహం కలుగుతుంది. రాగలక్షణ చెలియలికట్టలు కట్టిన 'స్వరార్ణవ' గ్రంథం త్యాగరాజుకి లభ్యమయిందేమో అని కొంతమంది ఊహించుకుంటారు. ఎందువల్లనంటే 'స్వరార్ణవం'లోని రాగాలు కొన్ని ఆయన ఆలాపనచేశారు. వాటిని తీసుకొని కొన్ని కీర్తనలు అల్లారు. అలా జరిగివుంటే 'స్వరార్ణవం' కొంత సార్థకత చెందినట్లే.

పరిశీలన తెలిపేదేమిటంటే, త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముద్దుస్వామి దీక్షితులు సంగీతరంగ ప్రవేశంచేసి ప్రతిభావ్యుత్పత్తులు సాధించి, సంగీతకళకు ప్రత్యేకమైన, విశిష్టమైన స్థానాన్ని సంతరించిపెట్టారు. అప్పటికి సంగీతం అన్యాశ్రయంగా వుండేది. ప్రత్యేక ప్రతిపత్తి లేక, నాట్యానికి ఒక భాగంగా వుంటూ వచ్చింది. నృత్త. నృత్యాలకు. అభినయానికి, అనువైన రచనలు బహుళ ప్రచారంలో వుండేవి. క్షేత్రయ్యగారి పదాల సొంపుకు ఇంపైన సహవాసిగా సంగీతం వర్ధిల్లింది. అంతకుముందే సుమారు రెండువందల సంవత్సరాల క్రిందట తాళ్ళపాక వారి సంగీత స్రవంతులు ప్రవహించాయి. భక్తిరస ప్రధానాంశంగా తాళ్ళపాక వారి గాన మాధురి స్రవించినది. వీటిలో సాహిత్యభాగం మెండుగావుండి, సంగీత భాగం దానికి తోడుగా మాత్రమే వుంటూ వచ్చింది. క్షేత్రయ్యగారి పదవిన్యాసానికి, అభినయ విన్యాసానికి సరితూగే సంగీతస్థాయి కూడా కావలసి వచ్చింది. వారి పదాలలో సంగీత స్పృహ పెరిగింది.

అన్నమయ్యగారి తరువాత భక్తిసంగీతానికి పాదుకట్టినవారు భద్రాచల రామదాసు, నారాయణ తీర్థుల వారూను. వారి రచనలు సరళంగా వుండి భక్తకూటాలలో అనేక మంది చేరి భజనలు చేసుకోవడానికి అనువుగా వుండేవి. అందువల్లనే అవి మిక్కిలిగా ప్రచారం పొందాయి.

వీటికి తోడుగా యక్షగాన వరకు గొప్ప ప్రచారంలోకి వచ్చింది. జానపదులను నైతికం అలరించి ఆకర్షించేవి యక్షగానాలు. అన్ని కళలకు అది కాణాచి, అభినయం, నాట్యం, నృత్యం, సంగీతం వీటిని నడుపుతూ కథాగమనం కొనసాగించేది యక్షగానం అందరిని ఆకట్టుకొంటుంది

ఇట్టిపరిస్థితులలో త్యాగరాజు ఉద్భవించారు. ఆ ప్రభావం ఆయనమీద కనిపిస్తూనే వుంది. వారు స్వయంగా రెండు యక్షగానాలు రచించారు. అవి (1) నౌకాచరిత్ర, (1) ప్రహ్లాద భక్తివిజయం. అలాగే రామదాసు పలుకుబడికూడా వారిమీద కనిపిస్తుంది.

అయితే త్యాగరాజు కళావేత్త మాత్రమేకాదు—భక్తుడుకూడా. గొప్పకళను సృష్టించాలంటే, కళాకారునికి గొప్పదైన ఆవేశంవుండాలి. త్యాగరాజుకు అట్టి ఆవేశాన్ని కలిగించింది భక్తి. ఆ భక్తిలోనుండి వైరాగ్యం పెరిగింది. త్యాగరాజు పేరులోనే నిలబడివున్నాయి కదా త్యాగబుద్ధి, వైరాగ్యమూను. ఆధ్యాత్మికత పెరిగి త్యాగరాజు వేదాంతి అయినారు. త్యాగరాజు కీర్తనా సాహిత్యాన్ని మధించాలంటే వేదాంతశాస్త్రాన్ని, అలంకారశాస్త్రాన్ని అధ్యయనం చెయ్యాలి. ఆ సాహిత్యపు లోతులు అగాధాలుకావు కాని రసజ్ఞులకు, భావుకులకు నిరంతరానందాన్ని ప్రసాదించే కళాఖండాలుగా నిలిచేవున్నాయి.

త్యాగరాజు కీర్తనలలో ప్రత్యేకతలు, సంగీతపారతంత్రంతోపాటు, సాహిత్యవైభవం, కవితాప్రాభవం, సంగీతభాగం అలావుంచి, ఆ కీర్తనలు చదువుతూవుంటే గొప్ప సాహిత్యాన్ని, మహనీయమైన కవిత్వాన్ని ఆస్వాదిస్తూవున్నట్లు వుంటుంది. తెలుగులోని తియ్యదనాన్ని త్యాగరాజు నిరూపించారు గానానికి తెలుగు అనువైనదని వారి కీర్తనలు ఋజువుచేస్తున్నాయి. భావగాంభీర్యప్రకటనలో తెలుగు ఏమాత్రమూ తగ్గిపోదని ఈ కృతులు స్పష్టం చేస్తున్నాయి. ప్రతికృతి, అందులోని భావాన్ని ఆవేశాన్ని అందించడానికి సరిగ్గా సరిపోయే పదజాలంతో నిండి వుంటుంది. ఆభావానికి ఆపదజాలానికి తులతూగే స్వరమాధుర్యం కుదిరివుంటుంది. త్యాగరాజు గొప్ప వాగ్గేయకారుడు మాత్రమేకాదు—కవి, సాహిత్యవేత్తకూడాను.

అట్టి మహనీయమైన వాఙ్మయాన్ని పదిలపరచవలసివుంది. దాగివున్న సాహిత్యాన్ని బహిర్గతం చెయ్యవలసివుంది. తన బృహత్తరగాన, సృష్టిలో త్యాగరాజు ఎప్పుడు ఏకృతులను రచించాడో నిర్ణయించవలసివుంది. ఆయన అనుభూతులకు, కీర్తనలకు అవినాభావసంబంధం వుంది దాన్ని కూలంకషంగా ఆవిష్కరించవలసివుంది!

ఆ ప్రయత్నాన్ని గొప్పవారైన పండితులు లోగడ చాలామంది చేసి వున్నారు. ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఈ సత్కార్యానికి పూనుకోవడం అభినందించవలసిన విషయం.

అందుకు అన్నిటా అర్హులైన మంచాళ జగన్నాథరావుగారిని ఎంచుకున్నందుకు దేవస్థానంవారిని మెచ్చుకుంటున్నాను. జగన్నాథరావుగారు సంగీతకళకు అంకితమైన అపరత్యాగరాజు సంగీతం తప్ప మరొక జీవితం ఎరుగని ఋషిపుంగవుడు. అహర్నిశాదులు ఆయనకు అదేయావ అదే తపన అదే కృషి, వారికి దృష్టి సన్నగిల్లింది. అట్టి అనుభవం అందరికీ దురదృష్టకరం. కాని మంచాళవారు ఈ అవరోధాన్ని ఒక సోపానంగా మలుచుకున్నారు. బహిరంగంగా చూడలేరు కనక, అంతర్ముఖులైనారు త్యాగరాజు అంతర్ముఖుడై తాత్విక చింతనతో, భక్తిపారవశ్యంతో తన గాన లహరిని ఎలా ఆలపించాడో, అదేమార్గాన మంచాళవారు తమ సంగీత ప్రపంచాన్ని సృష్టించుకున్నారు. అందులో లీనమైపోయారు. పండితుడు, గాయకుడు, భక్తుడు, అన్నిటినీ మించి మంచి మనిషి అయిన జగన్నాథరావుగారికి త్యాగరాజ కీర్తనల సంకలన కార్యక్రమం అప్పగించడం గొప్ప విశేషం.

ఆ సంకలనాన్ని స్వరసహితంగా సంపుటాలుగా ప్రచురిస్తున్నారు. స్వరంతో పాటు, ఆయా కీర్తనల పుట్టుపూర్వోత్తరాలు, లోతుపాతులు, వాటిలోని సాహిత్య మాధుర్యం, సంగీతవైభవం—అన్నిటినీ మంచాళవారు కమ్మని తెలుగులో వివరించారు. ఇవి చదువుతూవుంటే "త్యాగరాజే స్వయంగా తన కీర్తనలకు వ్రాసిన వివరణాయిది" అనే భ్రమ పాఠకునికి కలుగుతుంది. జగన్నాథరావుగారికృషి, పాండిత్యం, కళానైపుణ్యం ఇందులో అక్షర రూపం ధరించాయి. సార్థకతను సంతరించుకున్నాయి.

ఆవుల సాంబశివరావు

15 మే 1981

ఉపాధ్యక్షులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం

వాల్తేరు.

# ప్రస్తావన

శ్రీమంతమైన భరతభూమిలో కొన్ని వందల సంవత్సరాలనుంచి తెలుగు వారు కళా సరస్వతిని తమ అమూల్యములైన కానుకలతో అలంకరిస్తూనే వున్నారు. దొరికినంత వరకు సంస్కృతాంధ్రములలో లక్షణగ్రంథములు అనేకములు తెనుగువారు రచించారు. వీటిలో చాలా వరకు సంస్కృత గ్రంథములు దేశం నలుమూలల ప్రచారంలో వుండి ఇప్పటికి వివిధ దేశభాషలలో టీకా తాత్పర్యములతో అచ్చై నిలిచియున్నవి సంగీతవాద్యములలో అనేకములగు పరిశోధనలు చేసి వాటిని భారతదేశమంతటను వాడుకొనడానికి వీలు కల్పించినదివారే. నేటికికూడా దక్షిణాదిని నిలిచివున్న సంగీతసంప్రదాయములు ప్రాచీన భారతదేశపు కళావైభవములే, దీనికి కారణనులు. చరిత్ర పరిశోధించిన వారికి స్పష్టముగనే తెలియవచ్చును. విదేశీయుల ఆక్రమణలు, వారి సామ్రాజ్య స్థాపనా ప్రయత్నములు కొంతవరకు దక్షిణాదికి ప్రాకక పోవుటయే యిచ్చటి సంస్కృతియందు కలగలుపులు తక్కువగుటకు కారణమని చెప్పవచ్చును.

ఒకరితరువాత ఒకరుగా గడిచిన శతాబ్దములలో మహానుభావులైన సంగీత తపస్వులు పుట్టుచు వారి రచనా ప్రవృత్తులను శిష్యప్రశిష్యుల ద్వారా ప్రచారమునొందుంచుచు నేటికి మన వరకు ప్రవహించునట్లు పోషించుచునే యున్నారు

తాళ్ళపాకవారు, వారి తరువాత క్షేత్రజ్ఞులు, అటుపిమ్మట భద్రాచల రామదాసు, వారికి కొంచెమించుమించుకాలము వారనుకొనదగు నారాయణ తీర్థులు, తరువాత మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, మొదలగు వాగ్గేయకారులు తమ సంగీత సాహిత్యవైభవముల ఛాయలను నేటికిని మనపై ప్రసరించుచునే యున్నారు ఇట్టి వాగ్గేయకారుల ప్రభావములు ప్రసరించియే, శ్యామశాస్త్రి, ముద్దుస్వామి దీక్షితులు, త్యాగరాజస్వామివంటి మహానుభావులు అవతరించి నేడు మనము విని ఆనందించుచున్న సంగీత సృష్టిని చేయగలిగినారో యేమో !

నేడు మనము సంగీత త్రిమూర్తులని చెప్పుకొనుచున్న మువ్వురిలో, త్యాగరాజస్వామి వారి రచనలు, రచనారీతులు కొంతవరకు తక్కిన యిద్దరికంటె చాల అధికములనియే చెప్పకొనవలెను నిజమునకు అయ్యవారి సాహిత్యములను పరిశీలించెడి భాగ్యము కలిగినవారికి, అయ్యవారు నాదవిద్యారహస్యములను కూలంకషముగ నెరిగిన నాదోపాసకులనియు భక్తిజ్ఞాన వైరాగ్యము అను త్రివేణీసంగమమును ప్రవహింపజేసిన రససిద్ధులనియు, భూతభవిష్యద్వర్తమానములను దర్శించిన ద్రష్టలనియు తోచక తప్పదు.

త్యాగరాజస్వామివారు సృష్టించిన సంగీత రస జగత్తు అలౌకికము అయ్యవారి కాలము నాటికి కర్నాటక సంగీతము నాట్యమునకు ఒక అంగముగా రూపుదిద్దుకొని యున్నది నాట్యమునందు తిరిగి నృత్యము, నృత్తము, అభినయము అను విభాగములకు అనువగు సంగీత సాహిత్యములు అనంతముగా వెలసి ప్రచారమునందు వేళ్ళుపాతుకొని నిలచియున్నవి.

సంగీతమనునది ఆముష్మిక, ఐహిక సంపాదనకు మూలమైనదైయైనను అందుగల రస ప్రవాహము ఐహికానందము వైపునకే ఎక్కువగా ప్రవహించుచుండుట ఆనాడు అధికముగనే యున్నదనుకొనవచ్చును. నృత్తనృత్యములకు కావలసిన గీత వర్ణ ప్రబంధ, దరు, తిల్లానవంటి రచనలు కొంత ఎక్కువగానే వినబడుచుండెవి. అభినయమునకు అనువగు పదరచన కూడ నాటికి శిఖరస్థాయి నందుకొన్నది. అప్పటికే క్షేత్రజ్ఞులవారి పదములున్నత శ్రేణికి చెందినవై నిలద్రొక్కుకొనియున్నవి. రాజాస్థానములయందు విదుషీమణులైన నర్తకురాండ్రు వారి ప్రదర్శనములను యిచ్చునప్పుడు ప్రక్కవాద్యములు వాయించుటయందును, ఇట్టి నర్తకురాండ్రకు విద్యగరపుట యందును, అభినయాదులు ప్రదర్శించుటకు కావలసిన భావ సంపద పెంపొందింప జేయు సాహిత్యార్థములు చెప్పుటకును, విద్వాంసులగు పండితులు కృషి చేయుచుండెడివారు. ఇట్లు చేయుటయందు వారికి ఐహికములగు సుఖభోగములకు వలసినన్ని మార్గములు అనాడు యేర్పడి యుండెడివి. ఇట్లు ఆముష్మిక ఫలప్రదమైన సంగీతము, తన ప్రధమధ్యేయమును క్రమముగా పోగొట్టుకొనవలసిన దశకు రాదొడగినది.

మధురభక్తియను పేరిట సాంప్రదాయమును మహానుభావులైన జయదేవాదులు కొంత రూపునిచ్చి తీర్చిదిద్దినారు వైష్ణవాచార్యులు అనేకులు తమరచనా వైదుష్యమును మధుర భక్తిసాంప్రదాయములతో నింపివైచిరి ఇందొకింత హద్దులు తప్పిన శృంగారము కనబడుచున్నను లౌకికమగు విషయ వాసనాలంపటములకు దూరములుగా వారి రచనలు గౌరవింపబడుచుండెడివి. ఇట్టి రచనలు ముఖ్యముగా అభినయమునకు ఎంతగానో ఉపయోగపడుచుండెడివి. వీనియందు నాయికానాయక భావములను, విప్రలంభశృంగారాదులను ప్రదర్శించుటకు అనువులు ఏర్పడి యుండుటకు, ముఖ్యముగా సౌందర్యవతులగు యువతులు ప్రదర్శించెడి యవకాశముండుటయును, ఇట్టి రచనలను మనోజ్ఞముగా పాడగల గాయనీగాయకులానాడు కోకొల్లలుగా తయారగుచుండుటయు వీటి ప్రచారమునకు ప్రధాన కారణము లనుకొనవచ్చును.

మధురభక్తి సంప్రదాయములు కొంతవరకు వీరశైవుల పరమ మాహేశ్వరారాధన పద్ధతులతో కొంత కప్పబడి మరుగునకు పోవుచున్న కాలములో తిరుపతియందు తాళ్ళపాక వారి వంశము ప్రారంభమైనది. శ్రీవేంకటేశ్వరుని నాయకునిగా నెంచి యీ వంశస్థులు సుమారు పదివేలకు పైగా శృంగార, అధ్యాత్మ, వైరాగ్య కీర్తనములను తాముపాడి యితరులచే పాడించి ముఖ్యములగు అహోబిలము, శ్రీరంగము, సింహాచలము, శ్రీకూర్మము మొదలగు వైష్ణవ దేవాలయములయందు ఈ సంకీర్తనములను పాడెడివారిని, వీనిని అభినయించగల వారిని నిలిపెడి యాచారమును ప్రోత్సహించిరి. యట్టివి నెలకొల్పి తాళ్ళపాక వారి రచనలు ఆయా దేవళములకు రాగిపట్టములపై వ్రాయించి విద్వాంసులను పంపి ప్రచారమునకు తెచ్చుటకు కావలసిన వన్నియు సమకూర్చుచుండెడివారు.

జయదేవుని గీత గోవిందము నాటినుండియు తాళ్ళపాక అన్నమాచార్యులవారి కాలమువరకు దొరకిన రచనలను కొంత పరిశీలించి చూచినచో సంగీతమనునది సాహిత్యమునుండి

గల భావములను ప్రకటించెడి అభినయమునకు తోడుగానున్న దేగాని వేరుగా లేదని తోచుచున్నది. అప్పటిరచనలు అంతర్గర్భితమగు భక్తిగల శృంగారమునే ఎక్కువగా కలిగియుండెడివి. సంగీత సాహిత్యములలో కదానితో నొకటి పోటీపడక సాహిత్యమను రాజునకు సంగీతమనునది మంత్రిగా నుండి రాజాజ్ఞకు బద్ధుడగు మంత్రివలె ఒదిగి ఒదిగి యుండెడిది. కనుకనే మాత్రాఛందస్సుల యందు గల వీరి రచనలు బిగువగు తాళపు కట్టుబాట్లతో నుండి యేరాగమునందైనను సాహిత్యభావమును తెలిసి పాడగలిగినవారు పాడినచో రక్తికట్టగలిగినవిగా నుండెడివి. ఇందుగల సంగీతము గనుక వరికాదుల బరువులు, కాల, పైకాలపు సంగతి సందర్భముల బరువులు లేక సాహిత్యము ననుసరించెడి స్వరసందర్భములు కలిగి యుండెడివి.

ఇట్టి సాహిత్యపు బరువులను కొంతవరకు దించి, సంగీతపు సౌందర్యములను కొంతవరకు పెంచి నాటికాలమాన పరిస్థితులను గమనించి క్షేత్రజ్ఞులు వీటికి జతగా అభినయమును కూడ జోడించి కర్ణాటక సంగీత సరస్వతిని తీర్చిదిద్దినారు. క్షేత్రజ్ఞులవారి పదములు చదివి యానందించెడి వారు. ఇది యొక అలౌకిక ఆనంద సాగరమని యందురు. పదములు పాడి ఆనందించెడివారు, ఒక్కొక్క రాగమునందు గల పదము ఆ రాగదేవతా స్వరూపమునకు సంపూర్ణ వివరణమందురు. అభినయము తెలిసినవారు యివి యొక రసజగత్తునకు సోపానముల వంటివని యందురు. ఎంకిపాటలు వ్రాసి పన్నెకెక్కిన మహాకవి కీ. శే. నండూరి వెంకట సుబ్బారావుగారు "పద పదము చిత్తరువు" అని ఊహా చిత్రములను కూడ చూడగలమని అలంకరించినారు.

ఇట్టి పదరచనా శిల్పమునకు తొలుదొల్త అన్నమాచార్యులవారు కొంతవరకు పునాదులను వేసినారని ఇటీవలనే బయల్పడిన తాళ్ళపాకవారి సంకీర్తన భండారము వలన మనకు తెలియవచ్చుచున్నది. ఏలననగా అన్నమాచార్యులవారికి పూర్వము ఎట్టి సంగీత యోగ్యములగు రచనలుండెడివో తెలిసికొనుటకు ఆధారములు అంతగా దొరకుట లేదు. ఇచట నొక విషయము కొంత స్పష్టముగా చెప్పకొనక తప్పదు. పదమూడవ, పదునాల్గవ శతాబ్దములకు పూర్వము రచింపబడిన సంగీత గ్రంథములయందంతటను శ్రుతుల నిర్ణయములు, తాళదశప్రాణములు మొదలగు శాస్త్రవిషయములపై "వారిట్లు చెప్పిరి, అది తప్పు, వీరిట్లు చెప్పిరి, అదితప్పు. ఇట్లుండుట సరియైన నిర్ణయము" అనుచు వాదోపవాదములు తప్ప ఆయా గ్రంథకర్తలకాలము నాటికి వాడుకయందున్న గీతకీర్తనాదుల లక్షణములుగాని, ఆయా కాలములనాటి వాగ్గేయకారుల రచనలుగాని, చరిత్రలుగాని, అప్పటివారు పాడుకొనెడి రచనల స్వరములు మొదలైన ఉపయుక్తములగు విషయములను వివరముగా ఎవ్వరును చెప్పియుండలేదు. కారణము బహుశః యిది శ్రవ్యవిద్య గనుక దీనిని వ్రాయుట అసాధ్యమనియో లేక వ్రాసినను ఉపయోగముండదని తోచియో అప్పటివారు భావించి యుండవచ్చును. కనుకనే అన్నమాచార్యులవారు సంకీర్తన లక్షణములను ఏర్పరచి అందు వివిధ విధములగు గేయభేదములను వాటి పేర్లను అందు గమనించవలసిన యితర విషయములను సోదాహరణగా చెప్పియున్నారు.

అదృష్టవశమున తాళ్ళపాక వారి రచనలు తామ్రఫలకములపై మనకు నేడు లభ్యములగుచుండుటచే ఏల, జోల, శృంగార సంకీర్తనములు, అధ్యాత్మ సంకీర్తనములు, వైరాగ్యసంకీర్తనలు, తుమ్మెదపదములు, చందమామ పదములు, ఒకటియననేల. అనేకరకములగు గేయరచనా శిల్పములకు ఆధారములు కనబడుచున్నవి. దురదృష్టవశమున వీనికి సమకూర్చబడిన సంగీతము మాత్రము అంతరించి పోయినది. 'ఇట్లుండి యుండవచ్చును' అని యూహించుట తప్ప వేరు మార్గము లేదు.

ఈ శతాబ్దపు తొలిరోజులలో స్వరములను చదువుకొని పాడుకొనెడి విధమును కొంతవరకైనను తెలియజేయుటకు అనువగు పద్ధతిని ఆచరణలోకి తెచ్చి మహానుభావులగు వాగ్గేయకారుల రచనలను గ్రంథ రూపమున ముద్రించి నిలిపెడి ప్రయత్నములు జరిగినవి అప్పటికే ఎందరో మహానుభావుల రచనలకు సంగీతరూపములు నశించి పోయినవి. సాహిత్యములను మాత్రము టీకా తాత్పర్యములతో వ్రాసియుంచుకొనెడి వారైనను యుండుటవలన కొందరి గీత కీర్తనాదుల స్వరూపములు కొంతవరకైనను మనకు లభ్యములగుచున్నవి. మనముందు తరముల వారికి కొంతవరకైనను నేటికి గల, మహానుభావుల రచనలను స్వరసహితములుగా అందించెడి ప్రయత్నము చేయుట న్యాయమని తోచుచున్నది. ఇట్లు జరిగిన ప్రయత్నములలోనివే 1) 1840–59 ప్రాంతములలో ప్రారంభించబడి 1904 నాటికి వెలువడిన 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని', దీనియందు ముద్దుస్వామి దీక్షితుల తండ్రి తాతల పరంపరలలో గల వారి సంగీతరచనలన్నియు దీక్షితులవారి మనుమడగు సుబ్బరామ దీక్షితులవారు వారి స్వంతరచనలతో చేర్చి కూలంకషముగా ముద్రించుకొన్నారు. 2) 1880–90 ప్రాంతములలో తచ్చూరు సింగరాచార్య సోదరులు వారికి కొంత పూర్వులవియు, వారి సమకాలీనులవియు, వారివియు రచనలను నాటికి గల సంప్రదాయములు, పద్ధతులు మొదలగునవియును పుస్తకరూపముల ముద్రించినారు. ఈ శతాబ్దపు తొలిరోజులలో విద్వాంసు లనేకులు తమ పాఠాంతరములను గ్రంథ రూపమున వెలువరించి సంగీత విద్యాపిపాసులకు మహోపకారమును చేసినారు. ఇప్పుడు యిట్టి స్వరరచనా విధానము కొంత స్థాయీభావమునకు వచ్చి ముద్రణాది సౌకర్యములు ఇతోధికముగా పెరిగి గ్రంథములను ఉపయోగించెడి వారి సంఖ్యయు పెరిగి ప్రోత్సాహము ఎక్కువగా కనబడుచున్నది.

సంగీతమునందు గల ఆకర్షణ ప్రభావమునకు వశులు కాని వారుండరు. కనుక తాము ఉపదేశింపదలచిన విషయములను పాటలుగా చెప్పి, తాము పాడి, తమ శిష్య ప్రశిష్యులచే పాడించి, చదువను వ్రాయను నేర్వని వారికైనను కొన్ని మంచి విషయములను మనసునందు నాటునట్లు చేయుటకు మహానుభావులైన వాగ్గేయకారులు తమ రచనల మూలమున ప్రయత్నించిరనుటలో సందేహము లేదు. ఒక విషయమును చదివినప్పుడు కలిగెడి యానందముకన్న గేయరూపమున దానిని శ్రావ్యమైన కంఠస్వరముగలవారు పాడినప్పుడు వినెడి వారికి కలిగెడి ఆనందము అధికము అనుభవైక వేద్యము! దీనిని గుర్తించిన ప్రాచీనులు సంగీతమును ఆపాత మధురమనియు, సాహిత్యమును ఆలోచనామృతమనియు చెప్పియున్నారు. మత ప్రచారము

నకును, మానసికౌన్నత్యమును సంపాదించుటకును, మానవునియందు గల దుష్ట ప్రవృత్తులను కొంత అదుపులో నుంచుటకును, క్షణికమగు మానవ జీవితమును అలౌకికమగు సంతోష సంపదలతో నింపుటకును సంగీతమును ఒక విశిష్ట సాధనముగా గుర్తించిన మన పెద్దలు ఆయా సందర్భములకు తగిన రీతిని గీత కీర్తనాది రచనలను సృష్టించుకొని యున్నారు.

భాష అక్షరముల కలయిక. ఇట్టి భాషను తీర్చిదిద్ది, సంస్కరించి, ఛందస్సులను నిర్మించి గద్య పద్యాత్మకములైన కావ్యములు, శాస్త్రములు సృష్టించుకొని ఆచంద్రార్కమగు కీర్తిని పొందినవారు మన పూర్వులు. భాషయందు వేరు వేరు భావములను వ్యక్తీకరించుటకెట్లు అనంతములగు పద వాక్యము లేర్పడినవో అట్లే సంగీత శాస్త్రమునందు ఓంకార రూపమగు నాదమునకు సప్తస్వరములతో కూడిన స్థాయిలు, గమకములు మొదలగు కట్టుబాట్లను సృష్టించుకొని ఆనందించినవారు మన పూర్వులు. ఏబది రెండక్షరములతో అనంతమగు వాఙ్మయము ఎట్లు సృష్టించబడుచున్నదో, అట్లే సప్తస్వరములు, స్థూలములగు పన్నెండు ధ్వనులుగలస్థాయి, వీటితో సంగీతమునందు రాగములను సృష్టించుకొని వానియందు గీతకీర్తనాదులను పాడుకొని ఆనందించిన వారు మన ప్రాచీనులు. వారు తీర్చిదిద్దిన యిట్టి మహత్తరమగు సంపదను క్షణ క్షణ పరివర్తనాత్మకమగు కాల ప్రవాహమున కరిగి నశింపకుండునట్లు కొంతవరకైనను ప్రయత్నించి నిలుపుటకు మార్గముల నన్వేషించుట మన కర్తవ్యము.

త్యాగయ్యవారు "కోలాహల సప్తస్వరముల గృహముల గురుతే మోక్షమురా" అని తమ శంకరాభరణ రాగమునందలి "స్వర రాగ సుధారస" అను రచనయందు చెప్పుకున్నారు. అట్లే యింకను కొన్ని రచనలయందు తాము ముక్తిమార్గమని నమ్మిన యీ విద్యయందుగల రహస్యములను వారు చెప్పుటయు గమనార్హము.

సంగీత విద్యయందుగల ఆముష్మిక మార్గమును అన్వేషించెడివారు అప్పుడును, యిప్పుడును, ఎప్పుడును మన మధ్య ప్రభవించుచునే యున్నారు. ఇట్టి వారిలో కొందరు ఆత్మార్థము తమ ఉపాసనను వినియోగపరచుకొందురు కొందరు యిట్టి మహదానందకరమగు ముక్తి మార్గములు ఇతరులకు పంచి యిచ్చుటకు ప్రయత్నింతురు. మరి కొందరు యీ విద్యను ఐహికములగు యితర విషయములకును జీవనోపాధికిని వినియోగింతురు అట్టి వారిలో అయ్యవారు ఏ కోవకు చెందుదురో వారి ముఖారి రాగమునందుగల "సంగీతశాస్త్రజ్ఞానము సారూప్య సౌఖ్యదమే మనసా" అను రచనము చెప్పుచున్నది. అను పల్లవియందు "శృంగార రసాద్యఖిల సార పూరిత రామకథానందాదియుత సంగీత శాస్త్రజ్ఞానము" అనుకొన్నారు

ఇట్లనుటలో నొక్క పరమ సత్యము అలవోకగా ఉటంకించుకొన్నారు. సృష్టి, స్థితి లయములనుమూడు శక్తులును అవినాభావ సంబంధములగుటచే రామకథ యందుగల శృంగారము, భక్తి, ముక్తి మొదలగునవన్నియు మనసునందు నింపుకొని గానమునందు పాడి వినెడు వారిని తమతోపాటు తరింపచేయుటయే సంగీత శాస్త్రజ్ఞాన ఫలముగా లభించెడి సారూప్య

సౌఖ్యమని అయ్యవారి తాత్పర్యమై యుండవచ్చును. ఇట్టి జ్ఞానమును పొందిన వారికి కలుగ బోయెడి శుభములను గూర్చి చరణమునందు ఇట్లు వివరించియున్నారు. 'ప్రేమ' అనగా సర్వ జీవులయందు సమాన దృష్టిగల ప్రేమ, 'భక్తి' అనగా అతీతమగు దివ్యశక్తిగల పరమాత్ముని గుర్తించి వానికి వినమ్రులగుటయే భక్తి. "సుజన వాత్సల్యము"—మానవాళికి మేలు చేకూర్చెడి నడవడిగల వారును, ఆదర్శప్రాయములును అగువారు సుజనులు. ఇట్టి వారి యెడ కలిగెడి వినమ్ర ప్రేమదృష్టియే సుజన వాత్సల్యము. ఇవి కలిగిన పిమ్మట అట్టివారికి శ్రీమద్రమావర కటాక్షము కలుగును. ఇట్టి గుణములను పొందినవారు నియమబద్ధులై సద్బుద్ధి సత్కార్యములయందును నిష్ఠ గలిగి యుందురు. అట్టి వారికి యశస్సు, ధనము కోరవలసిన యవసరము లేకుండగనే లభ్యము కాగలవు. మానవుడు యశోధనములకై అదినుండి పాటుపడినచో వానికి జ్ఞానము నశించునని కాకోలు ముందుగా 'ప్రేమ, భక్తి, సుజన వాత్సల్యము, శ్రీమద్రమావర కటాక్షము, నేను, నిష్ఠ' అనునవి ముందు సంపాదించుకొని యశోధనములయందు గల తత్పరత్వము అను తప్పించుకొనుమని కాకోలు అయ్యవారి హెచ్చరిక. తాము ఇట్టి సంగీతమును ఆరాధించినారు. ఇట్లారాధించుటయందు నేర్పును అయ్యవారు కనబరచినారు. కనుకనే "నేర్పుతో త్యాగరాజు నేర్చినట్టి సంగీతశాస్త్రజ్ఞానము సారూప్యసౌఖ్యదమే" అని యన్నారు. ఆముష్మిక సాధనకు సంగీతమును వినియోగించిన నాదయోగి గనుక ఆ మహానుభావు డట్లనగలిగినాడు.

అయ్యవారి కాలమునాటికి రాజ సభలయందు గాన విద్యకు కొంత గౌరవము లభించుచున్నను అది పాడి తరించెడి వారికి అంతగా అందుబాటులోనుండక కొంత క్లిష్టములను మర్మములతో నిండి గురువుల కృప కలిగినచే వచ్చెడిదై, ఆ గురువుల కృపను సంపాదించుటకు ఎట్టి పనులకైనను సిద్ధపడిన వారికే తప్ప అన్యులకు వశముగానిదై యున్నది. అప్పటికి గాన విద్య, శృంగార రస పూరితములగు నాయికా నాయక భావములను వివరించెడి రచనలతో నుండెడిది. సాధారణముగా గోపికా కృష్ణుల ప్రణయ గాథలను వర్ణించెడివిగా రచనలసంఖ్యాకములుగా నాటి వాఙ్మయమున మనకు కనబడుచున్నవి వైష్ణవ సంప్రదాయమున యిట్టి రచనలకు గల ఆకర్షణను గమనించి కొందరు శైవులు తమ శివదేవునికి కూడ యిట్టి లీలలను సృష్టించుకొని రచనలను చేసుకొన్నారు. అట్టి వాని యందలివే పంచరత్న కవి విరచితమగు "గీత శంకరము" మొదలగునవి. ఇంకను శివ తాండవమును వర్ణించెడి రచన లెన్నియో నాడు వెలసినవి. కొంత సంస్కారముగల వారికిని గాన విద్యను భక్తి మార్గమునకు తరలించి దీనిని, అభినయించెడి వారికి ఉప విద్యగా [illegible]మము నిలిచి పోకుండ కాపాడవలెనను ఉద్దేశము కలిగి అట్టి ప్రయత్నములు నాడు కొంత సాగినట్లు తోచుచున్నది.

అగ్ని యనునది పూజించినచో పుణ్య ఫలప్రదమగును. తెలియని వారి చేతులయందు పడినచో వారిని, వారి పరిసరములను భస్మీపటలము చేయును. అట్లే శృంగారమనునది సృష్టికి మూలము. దానిని అలౌకికములగు [illegible] మర్యాదాచి యుంచిననే ఐహిక సుఖప్రదమైనను, ఆముష్మిక చింతనమునకు దారి జూపెడిదియై మానవుల కుపయోగపడును. అట్లు కానిచో

మానవుని యందలి నీచ ప్రవృత్తులను ప్రకోపింపజేసి వాని యధః పతనమునకు దారి తీయును. అధ్యాత్మిక శృంగార మనునది యూహించిన మహానుభావుల దృష్టి అతి విచిత్రము. స్త్రీ, పురుషుని యందు వాంఛించెడి సుఖము క్షణికమైనదే యైనను అది సర్వోన్నతము. దీనిని శాశ్వతముగా పొందుటకు జీవుడు తాను స్త్రీయై పరమాత్మని పురుషునిగా భావించి ఆ పరమ పురుషునికి దాసిగా, పత్నిగా, ప్రియురాలిగా తనను సమర్పించుకొని శాశ్వతమగు ఆ సుఖమును పొందుటయే అధ్యాత్మిక శృంగారతత్త్వము. జీవులు యిట్టి ప్రయత్నము అను సాధనను చేయుటయే మధుర భక్తి సంప్రదాయము. ఇది పరిణతి పొందని వారిని కొంత తప్పు త్రోవలను తొక్కించునదగా నే కనబడుచున్నది. ఐనను, జ్ఞానులు, తపస్వులు, ద్రష్టలు అయిన వాగ్గేయకారులనేకులు తమ అలౌకిక శృంగార సాహిత్యములతో పరమ పురుషునారాధించుకొని తరించినారు. అట్టి వారిలో జయదేవుడు, తాళ్ళపాక అన్నమయ్య, పెద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు, క్షేత్రజ్ఞులు, లీలాశుకుల యవతారమని చెప్పకొనదగిన నారాయణ తీర్థులు మొదలగువారు. వారి రచనా వైభవములతో ఇంకను మనకు సన్నిహితులుగానే యున్నారు. జీవాత్మ పరమాత్ముల ఏకత్వమును సాధించుటకు ఇదియొక విశిష్ట మార్గము.

వైష్ణవ సంప్రదాయమందలిదగు అధ్యాత్మ శృంగారము దైవభక్తి శూన్యులును సుజ్ఞాన హీనులు నగు వారికి సాధారణమగు కాముక క్రీడలవలెనే తోచును. అట్టి వారి సంఖ్య అనాడు అధికముగా నుండుట వలనను సంపన్నులు, ధనవంతులు. రాజులు మొదలగు వారు కళా పోషణ మను పేర కొంత యిట్టి వారిని ప్రోత్సహించుట వలనను, అయ్యవారివంటి మహానుభావులైన వాగ్గేయకారుల యావిర్భావమునకును, అట్టి వారు చేసిన అముష్మిక ఫలప్రదమగు సంగీత సృష్టికిని కారణములలో నొకటి కావచ్చును.

అప్పటికే భక్త కూటములు, భజన మందిరములు, దేవాలయ ప్రాంగణములయందు భక్తజన గోష్ఠులు కొంత కొంత ప్రచారమునకు వచ్చుచుండుటయు, జరిగి యుండవలెను. నాడు భద్రాచల రామదాసు, నారాయణతీర్థ యతీంద్రులు మున్నగు వారి రచనలనేగాక, కొంత కొంత తాళ్ళపాక వారి రచనలు కూడా యీ భక్త బృందములలో పాడుకొనుచుండెడి వారు. వారికి ఏక ధాతుకములు, ద్విధాతుకములునగు భక్తిరస పూరితములగు రచనలు పాడుకొనుటకు సులభ సాధ్యములుగా నుండెడివి. ఏలనగా, ఒకరు ఒక పంక్తిని పాడి విడువగా తక్కినవారు స్వర లయబద్ధముగా దానిని తిరిగి యనవలసి యుండుట వలన సంగీతపు బరువు అంతగా ఇందు ఒదుగుటకు వలను పడదు గదా! ఏమైనను నేటికిని తీర్థుల వారి తరంగములు రామదాసుల వారి రచనలు. మనకు కొన్నియైనను లభ్యములగుచున్నవనగా అది యిట్టి భక్త బృందముల కారణముననే యనుకొనుటకు సందేహము లేదు.

అయ్యవారి చిన్నతనమునందు వారి మాతృశ్రీ రామదాసులు, పురందరదాసులు మొదలగు వారి రచనలు శ్రావ్యముగా గానము చేయుచుండెడి వారట. కనుకనే అయ్యవారికి అప్పటికే మహాప్రసిద్ధులై రామ సాక్షాత్కారమును పొందిన భక్తులలో నొకరని కీర్తిగలిగిన భద్రాచల రామదాసులు, ప్రహ్లాద పరాశర నారద పుండరీకులతోపాటు ఆరాధనీయులైనారు.

వారు తమ కీర్తనములు కొన్నిటియందు "రామదాసుని రక్షించిన విధముగా నన్నేల రక్షింపవ"ని రామభద్రుని ప్రశ్నించుకొన్నారు. రామదాసులవారి ఏకధాతుక, ద్విధాతుక రచనలును అయ్యవారి దివ్యనామ సంకీర్తనములయందలి యట్టి రచనలను గమనించినచో చాలవరకు భాష, శైలి, సంగీతము రామదాసులవారి యడుగుజాడలలో నడుచుకొన్నట్లు తోచుచుండును.

అయ్యవారి కీర్తనములలో సంగీతపు బరువులను కొంత పెంచినవియు అనేకములు గలవు. సుమారు వంద సంవత్సరములకులోపున, తెలిసిన మహా విద్వాంసులు కొందరు అయ్యవారి రచనలకు ఈ సంగీతపు బరువులు యింకను అధికముగా పెంచిరని పెద్దలు చెప్పుదురు. ఏది యెట్లున్నను కృతి కీర్తనాదులకు సంగతులను చేర్చుకొనెడి పద్ధతి అయ్యవారి కాలమునుండియే ప్రారంభమైనదని అనుకొనవచ్చును.

అప్పటికి వాడుకయందు ఎక్కువగానున్న అభినయ విద్యకు అనుబంధముగా నుండెడి సంగీతమునందును వివిధ విధములగు భావములను అభినయమందు ప్రదర్శించుటకు అనువుగా సంగతులను వేయుటయనునది జరుగుచునేయుండి యుండవచ్చును. అది భక్తిసంగీతమునందును చోటు చేసుకొనుట అయ్యవారి కాలమునుండి ప్రారంభమైనదేమో !

నేటికిని పదము, శ్లోకము మొదలగువానిని అభినయించునప్పుడు వేరు వేరు భావములను ప్రకటించుటకు ఒకే వాక్యమును పలుమార్లు పాడుచుండుట మనము గమనించుచునేయున్నాము. నేడు నాట్యము సంగీత సంపర్కమును పూర్తిగా పోగొట్టుకొనినట్లు కనబడుచున్నది. కనుకనే కర్ణ కఠోరములగు గొంతులతో ఒక వాక్యమును ఒకే స్వరములయందు భావ హీనములుగా ఉప విద్యా నిర్వాహకులు పాడుచుండగా బంగారు బొమ్మల వంటి సౌందర్యము గలిగి మనోజ్ఞమగు అభినయ విద్య నభ్యసించిన వారైన నర్తకులు నర్తకురాండ్రు నాట్యమును ప్రదర్శించుచున్నారు. ఇది చూచుటకు ఎంత బాగున్నను వినుటకు అతి పేలవముగా నుండుననుటలో సందేహము లేదు.

నిజమునకు ముక్తిసాధనములగు యీ విద్యలను వాటివాటికి కావలసిన హంగులను సమకూర్చుకొనిగాని ప్రదర్శించుట న్యాయముగాదు. ఇట్లే కంఠస్వరమునందు మార్దవము ఆకర్షణ విద్యయందు అధికారము లేనివారగు గాయకులు మహానుభావుల రచనలను అపభ్రంశములగు ఉచ్చారణలతో అర్థహీనమగు రణగొణధ్వనియా యనునట్లుండ ప్రదర్శించుచున్నారు. ఇట్టివి విని చూచి ఆనందించెడి రసికలోకమునకును యిప్పుడు కొదువ కనబడదు.

అయ్యవారి రచనలయందు మాటలు, వానికి తగిన స్వర సందర్భములు కలిగి కాల ప్రమాణములను తెలిసినవారు పాడి వినిపించదగిన రచనలెన్నియో గలవు. తిరిగి ఈ కాలప్రమాణమును సరిహద్దులు తప్పిపోవుటయు జరిగి కొంత కాలమగుచున్నది. సుమారు ఏబది యేండ్ల క్రిందట వినిన కొన్ని రచనలు నేడును వినుచున్నాము, అవి నానాటికి విమాన వేగమువలె తమ గమ

నమునందలి వేగమును పెంచుకొనుచు వెనుకటి కాలమున విన్నవారికి 'యిదియేనా ఆ రచన' అనిపించెడి విధముగా రూపుమారిపోబడుచున్నది. 'వెనుకటివారివలె పాడినచో నే డెవరువిందురు' అని కొందరు బుద్ధిమంతులు ప్రశ్నించుచుందురు. వెనుకటివారి రచనల్లెయుంచి తమకు తోచినవి తామే రచించుకొని పాడుకొనవచ్చునుగదా. ఇట్లు చేయక వెనుకటివారి రచనలోని సౌందర్య శిల్పమును తెలిపి పాడుచేయుటకు మనకేమి అధికారముగలదని వీరికి తోచకుండుట కోచనీయము. ఉదాహరణకు పూర్వనిర్మిత మహా మందిరములవ టివి నేడు మనము నిర్మించుకొనుటలేదు. అయ్యవారు చెప్పినట్లు 'వాసగుడిసెలయందే' మనము నివసించుచున్నాము. వీనిని మన యవసరములకు, మన యంతస్థులకు తగిన రీతిని పరివర్తించుకొనుచున్నాము. తాజ్‌మహలును ఒక మధ్య తరగతి కుటుంబపుటావాస యోగ్యముగాను, మధురమీనాక్షిదేవాలయమును పామూహిక విపణి స్థలముగాను మార్చుకొనుచున్నామా? ఇకముందు అట్లుచేసెడి ప్రబుద్ధులును అవతరింతురోఏమో! భక్తిరసదృష్టిలేనివారికి కాళిదాసు కవిత్వమునందును, శంకర భగవత్పాదులవంటివారి దేవీస్తోత్రములయందును అమ్మవారి వర్ణనలలో అపభ్రంశములగు అవయముల స్వరూపములే కనబడవచ్చును. అట్లే వస్తుగౌరవము తెలియనివారికి రాళ్ళు, రత్నములు, ఒకే విధముగా నుండవచ్చును. ప్రాచీనమైనదంతయు మూఢాచారముగనే తోచెడివారిని యేమనుకొనవలెనది? ప్రాచీనుల సంప్రదాయములను గౌరవించి పాటించదలచినవారు పాటించవచ్చును, లేనివారు వానిని వదలి యూరకుండవచ్చును. కాని వంకరటింకరలుగా చేయుటమాత్రము న్యాయముకాదు. అనేక విషయములయందు ప్రాచీనులు నేటివారమగు మనకన్న తెలిసినవారు, గొప్పవారు అనుకొనుటలో దోషము లేదు.

ఒకప్పుడు గానసభలయందు సుమారు మూడు నాలుగుగంటల వ్యవధిలో అయ్యవారి రచనలు పది పన్నెండయినను వినబడుచుండెడివి. ఇందుకొన్ని మధ్యమకాలమున, కొన్ని విలంబ కాలమున నుండెడివి. కొన్నిటియందుగల రసవత్తరమగు వాక్యములను గైకొని నెరవులుచేసి విస్తరించుట జరుగుచుండెడివి. గంభీరములును శ్రోతలయందధికులకు అర్థమగునవియును ఘన, నయ, దేశీయ రాగములకు కొన్నిటిని ఆలపించుచుండెడివారు. ఇట్టి సభలలో శ్యామశాస్త్రులవారివియు, దీక్షితులవారివియు, పట్నంసుబ్రహ్మణ్యయ్యగారివియు రచనలు అచ్చటచ్చట ఒకటి రెండు వినవచ్చుచుండెడివి సభాంతమున చిన్న చిన్న రచనలగు జావళి, తిల్లాన మొదలగునవిపాడి ముగించుచుండెడివారు. నేడు గాన సభలయందు ఆ విద్యలో కృషిచేసిన వారికే చెప్పుటకు వీలు కానంత క్రొత్తవియు, శ్రోతలకు అద్భుతాశ్చర్యములను మాత్రము కలిగించెడివియు నగు రాగములు వినవచ్చుచున్నవి మహానైవేద్యమునకు ఒక కల కండముక్కను పెట్టుకొన్నట్లు అయ్యవారి కీర్తనలు ఒకటి రెండు మధ్యమకాల రచనలు దురితముగా పాడి ముగించి తక్కిన వాగ్గేయకారుల రచనలు ఇష్టమైనచో పాడి మిగిలిన సమయమంతయు నేటి విద్వాంసులు స్వీయ రచనలకు వినియోగించుచున్నారు.

భాషయందు గాని, భావములయందుగాని, రాగసంచారములయందు గాని పరిపక్వత కనబడని యిట్టిరచనలను పాడి శ్రోతలయందు, కర్ణాటక సంగీతముపై విముఖతను కొంతవరకు

పెంచుచున్నామేమో ననుభావము వీరియందు కలుగకుండుట శోచనీయము. అట్లని నేడు మనము వినుచున్న కొత్తరచనలన్నియు కొట్టివేయని యెంచుకొనరాదు. నూతనరచనలను, రాగ సృష్టిని చేయగలవారు, చేసినవారు ఎందరో వాగ్గేయకారులు గడచిన వందయేండ్లలోను మన మధ్య మసలినవారు, యింకను మసలుచున్నవారు వున్నారు. ఎవరి ప్రతిభ యెట్టిదని నిర్ణయించెడి యధికారము వారు ఆత్మవిమర్శనతో సంతరించుకొని నిర్ణయించుకొందురుగాక. లేకున్నచో తరతరములుగా మనకు సంక్రమించిన మహోన్నత విద్యయగు శాస్త్రీయసంగీతమే తన నామ రూపములను మార్చుకొనవలసివచ్చును.

కీర్తన లేక కృతి యనునవి చెప్పునప్పుడు అవి చెప్పెడి యధికారము మనకు కల దనునది విమర్శించుకొననిచో హాస్యాస్పదము కాదా! 'నిధిచాలా సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా నిజముగ తెల్పవే మనసా' అను వాక్యములను చెప్పిన అయ్యవారు ఉంఛవృత్తితో జీవితాంతము రాముని సన్నిధియందే గడపినారు. తంజావూరు ప్రభువులు పంపిన ధనకనక వస్తు వాహనాదులను తృణముగానెంచిన ఆ మహానుభావులు నాడు చెప్పిన యిట్టి సూక్తులు నేటికిని నిలచియున్నవనగా వారి త్రికరణశుద్ధి తెలియుచునే యున్నది కదా! అట్టి త్రికరణ శుద్ధి యున్నచో చెప్పెడివారు చెప్పనూ వచ్చును. వినెడివారు విననూవచ్చును. అట్లే ఇరువదితొమ్మిది పదములు కాంభోజిరాగమునందు చెప్పిన క్షేత్రజ్ఞులను, మువ్వది రెండు కీర్తనలు తోడి రాగమున చెప్పిన అయ్యవారిని ఆనందభైరవి రాగమునందు సుమారు పది రచనలను చెప్పిన రామదాసులను, ఒక్కొక్క రాగమునందు కొన్నివందల రచనలను చెప్పిన తాళ్ళపాకవారిని, తానే సుమారు నూరు నూట యేబది రాగములను సృష్టించుకొన్న అయ్యవారిని దృష్టియందుంచు కొని సంగీతరచనలను చేయగల సామర్థ్యమున్నచో ఎవరు కాదనగలరు. ఇచ్చట కర్ణాకర్ణిగ విన వచ్చు, మహానుభావులగు శ్యామశాస్త్రులవారి వాక్యమునొకదానిని ఉదహరించుచున్నాను.

'కాంభోజిరాగమున తమరు కీర్తనేల చెప్పలేదని ఎవరో వారిని అడిగినారట. దానికి వారు 'క్షేత్రజ్ఞులు కాంభోజియందు ఎవరికిమాత్రము చెప్పుటకేమి మిగిల్చినారు' అని నారట. అట్టి మహానుభావులే యిట్లనగా యితరులసంగతి చెప్పవలెనా!

సంప్రదాయసిద్ధముగా వినవచ్చుచున్న రాగములను వినిపించుటయందు ఒక విధమైన చిన్న మార్పు కనబడుచున్నది. ఇది యెంతవరకు సరియైనది అనునది పాడువారు తెలిసికొన వలసిన విషయము.

సంగీతము నవరసభరితమై యుండక అద్భుతరసమును మాత్రము అందించెడిదిగా నున్నచో రసములన్నిటికిని పరమావధియగు ఆనందము కలుగదుగదా! ప్రారంభించినతోడనే గాయకుడు కాంభోజి పాడుచున్నాడని శ్రోతలు గుర్తించినచో 'ఆహా! ఈ సంగతి తరువాత యీసంగతి వచ్చును. ఇచ్చట గమకములిట్లు పలికి మనకు ఆనందమునిచ్చును.' అని వారు గాయకునివెంట అతడు కొనిపోవు ఆనందసీమలకు చేరుకొనగా [illegible] భాగము! కాని

పోవుచున్నది. జీవితమెట్లున్నది. శృతులు నోకడ తెలియకున్నదే!' అను భావములు కలుగుటవలన గాయకుడు మాపదలించిన అనంతసీమలను చూడకయే పోవుదురు. అట్టి సందర్భములలో గాయకుని ప్రతిభ శ్రోతలహృదయములయందు సెలుపక వృధాయగును. ఇప్పటికిని వయసు మళ్ళిన పెద్దలు తాము తమ అనుభవములను చెప్పుకొనునపుడు కొందరు గాయకులు పాడిన రాగములు చెప్పుకొనుచు 'కాంభోజి వినినాము. శంకరాభరణము వాని నోటనే విన్నాము. తోడి వినవలెనన్న వారే పాడవలెను' అని చెప్పుకొనుట మనము వినుచుందుము. నేటి సభలకు పోయివచ్చిన వారిని 'ఏమిపాడిరి, ఎట్లుపాడిరి' యనియడిగినచో వారు విన్న రాగముల పేరైనను చెప్పలేక పోవుచున్నారు. కారణము, వారింతవరకది వినలేదుగనుక. ఇట్లు నూతనమనుకొను మార్గమున నడచుటకు ప్రయత్నించినచో కర్నాటక సంగీతపు వంమావధుల గతి ఏమగునో తలచుకొనుటకు కొంత విచారముతో కూడిన భయము కలుగుచున్నది.

పాతక్రొత్తల కలయిక వలన కొంతవరకు సంప్రదాయములను రక్షించుకొనుచు నూతన సృష్టిని చేసికొనవచ్చునేమో! సమర్థులైనవారు సృష్టించిన వానియందలి మంచి తప్పక నిలచును. ప్రతిభావంతమైన ప్రాచీన కళయు మాసిపోకుండ కాపాడుకొనవచ్చునని తోచుచున్నది.

అయ్యవారి కీర్తనలలో కొన్ని దివ్యనామ సంకీర్తనములు కనబడుచున్నవి. ఇందు అనేక చరణములుండి వానియందు మనోజ్ఞములగు భావములను వ్యక్తీకరించుచు వారు చెప్పియున్నారు. నేటియలవాటు ప్రకారము పల్లవి. అను పల్లవి, ముద్రాచరణము మాత్రము పాడుకొని శుభము ముగించుచున్నాము. ఇట్లు చేయుటవలన ద్రష్టలును, మహోన్నత భావులును నగు వాగ్గేయకారులు మనకు ప్రసాదించిన భావసంపదను మనము పోగొట్టుకొనుచున్నాము. నిజము నకు భగవద్భక్తిని మనయందు పెంపొందించి మానవత్వమును, ఆర్ద్రతను, ఉచితానుచిత జ్ఞానమును మంచి పెద్దల వినయతయు మనయందు సుబోధకములగు నట్లు చేయుటకే వాగ్గేయకారులు కృతి రత్నములను వెలయించినారను విషయము క్రమముగా మనము మరచిపోవుచున్నామేమో! కొన్ని కీర్తనములయందు పల్లవి, అనుపల్లవి. ఒకే చరణము కలవియు కనబడుచున్నవి. వీటికి కొన్ని సంగతులు కలిపి ఒక్కొక్కప్పుడు సాహిత్యపు వివరములే తెలియనంతటి సంగీతముతో నిండియుండును. భావుకులగు గాయకులు ఈ సంగతులను కల్పించి ప్రచారమునకు తెచ్చియుందురని తోచుచున్నది. ఏమైనను మహావిద్వాంసులచే కల్పించబడిన యీసంగతులు కొన్ని రచనలయందు అతి మనోజ్ఞములుగా నున్నవి.

అయ్యవారికిపూర్వులగు వాగ్గేయకారులు జటిలములగుసాహిత్యములతోతగుమాత్రపు సంగీతముతో రచనలు చెప్పుకొన్నట్లు పరిశీలించినవారికి తెలిసియేయుండును. ఇట్టి రచనలను కూడ అయ్యవారెన్నిటినో చెప్పియున్నారు వీనియందు పల్లవి, అనుపల్లవియునుండి చరణములు మిశ్రమము క్రమముయందు నిబద్ధములై యుండును. వేరు వేరు మాతువులకు, వేరు వేరు ధాతు

వులు కలిగియుండుటయు కద్దు. అట్టివే అయ్యవారి పంచరత్నకీర్తనలు. ఒక చరణమునకే ధాతువును కల్పించి అట్లే తక్కిన చరణములు పాడుకొనునట్లేర్పరచినవియు కొన్నియున్నవి 'కాలకనకమయచేల' వంటివి యీ కోవకు చెందిన కీర్తనలు.

సాధారణముగా వాగ్గేయకారులు తమ రచనలయందు నమ్మిన దేవీదేవతలను వర్ణించుట, వారి ప్రభావములను చెప్పుట, వారు భక్తులను ఎవరెవరిని ఎప్పుడెప్పుడు ఎట్లు కాపాడిరో కీర్తించుట మొదలగునవి చేయుచుందురు అయ్యవారి కీర్తనములయందును యిట్టివి కలవు. పురాణ ప్రసిద్ధములును అతి ప్రాచీనములును అగు ఇతిహాసములను దృష్టియందుంచుకొని వర్ణించిన సన్నివేశములును అనేకములుగలవు. నిందాస్తుతియను నొక ప్రక్రియ ఇతరులరచనలయందు వలెనే అయ్యవారి రచనలయందును కనబడుచున్నది. ఇది యెక్కువగా భద్రాచల రామదాసులవారి రచనలయందును కనబడును. బహుశః వారివరవడియే అయ్యవారు అందిపుచ్చుకొన్నారేమోననుకొనవచ్చును. మహాభక్తులగు అయ్యవారు మధురభక్తిజోలికి కొంత తక్కువగానే పోయినారనుకొనవచ్చును. కాని అసలే లేదనుటకు వలనుపడదు. కొన్ని రచనలయందు కొంత కొంత మధురభక్తి భావగర్భితములగు మాటలు సొంపుమీర కనబడుచున్నవి. 'లావణ్యరామ' అనుపూర్ణ షడ్జమ రాగమునందలి కీర్తన, 'ఎందుకౌగిలింతు' అను శుద్ధదేశియందలికీర్తన వంటివి గమనించినచో యీ విషయము స్పష్టమగును.

అయ్యవారికి పూర్వులైన క్షేత్రజ్ఞులు, వారికి పూర్వులైన అన్నమాచార్యులవారు మధురభక్తినిఆలంబనముగాగైకొని చెప్పిన వేలాదిరచనలు ప్రసిద్ధములేకదా' అందు ప్రత్యేకముగా క్షేత్రజ్ఞులు వేరొకరసము జోలికే పోలేదనుకొనవచ్చును. అన్నమయ్యవారు కొన్ని వైరాగ్య సంకీర్తనములను చెప్పియున్నారు. కాని అన్నమయ్యవారి ముప్పది రెండువేల రచనలయందును వైరాగ్య సంకీర్తనలు మూడు నాలుగు వేలు మాత్రమే. అనగా శృంగార సంకీర్తనల సంఖ్యను బట్టి చూచినచో వారును తమ పదకవితా పితామహులిరువురును శృంగార సంకీర్తనలయందే నిలువుకొన్నారేమోనని తోచుచున్నది.

ఇట్లు శృంగార రసమును ఆలంబనముగా చేసికొని చెప్పిన వారేయైనను తాళ్ళపాక వారికి శ్రీవేంకటేశ్వరుడు ఇష్టదైవము. వారు చెప్పిన వన్నియు ఆదేవుని లీలా విలాసములే. అట్లే క్షేత్రజ్ఞులకు మువ్వగోపాలుడు ఇష్టదైవము ఏ దేవాలయమునందు ఏ దేవుని వారు దర్శించినను ఆ స్వామియందు వారు తమ మువ్వగోపాలునే చూచుకొన్నారు. ఇదియొక విచిత్రమగు భావ ప్రకటనము.

ధన్యాసిరాగమునందలి ఒక పదమునందు 'చక్కని దయగలదా! యిది నీ జాగా! చెవ్వందిలింగా! ఇక్కడికి వచ్చినది హెచ్చుకంచివరదా!' అని చెప్పి చివరి చరణమునందు ఎవ్వరో యీ పడకింటిలో నవ్వేది చెవ్వందిలింగా! మువ్వగోపాలుడుగాక మరెవ్వరు కంచివరదా" అని తన

'స్వర రాగ సుధారసయుత భక్తి స్వర్గాపవర్గమురా ఓ మనసా"



## చూర్ణిక

జయతు జయతు సకల నిగమాగమ కుశల కిన్నర కింపురుష
సిద్ధవిద్యాధర గీయమాన బహు జగదుదయ రక్షణ
లయహేతుభూత చతురానన హరిహర ప్రభృతి
చింత్యమాన మణిద్వీపే - జితసాధు హృత్తాపే -
సకల సురముని నికర భక్తజనని చయ హృదయ కామిత
సంతాన సౌభాగ్య ధనకనక వాహనాద్యష్టైశ్వర్యదాయక
చింతామణిమయ మహావైకుంఠ నగరే నేత్రానందకరే
చండమార్తాండ మండల విలసితసప్త హేమప్రాకార
శోభాయమాన భానుకోటి సమాన వజ్రస్తంభాయుత
సహిత సువర్ణ మంటపాంతరే శుభతరే
నవరత్నఖచిత కనకమయ హంసతూలికాతల్పే
శరచ్చంద్రకోటి నిభశేషతల్పే
సురనాయకాద్యష్ట దిక్పాలమకుట మణిమకుట నీరాజిత
పదారవిందః జగదానందః ఉభయపార్శ్వోజ్జ్వలిత కర్ణ
కుండల నిందిత చంద్ర మండలః సేవితముని మండలః
భక్తత్రాణ పరాయణః శ్రీమన్నారాయణః
లక్ష్మీరమణో భగవాన్

ఆరాధ్యదైవమగు మువ్వగోపాలుని చెవ్వంది లింగడగు నటరాజస్వామియందును కంచివరదరాజ స్వామియందును మువ్వగోపాలుని మూర్తినే చూచుకొన్నారు. అట్లే అన్నమయ్యవారు తమ సంకీర్తనములలో శ్రీవేంకటేశ్వరునియందు అహోబల నారసింహుని, శ్రీరామచంద్రుని, గోపాలబాలుడగు శ్రీకృష్ణపరమాత్ముని దర్శించుకొనుట సువిదితమే. అయ్యవారు ఎందరు దేవతలను దర్శించి వారిపై కృతిరత్నములను పాడుకొన్నను వారికిని, తమ ఆరాధ్యదైవమగు శ్రీరామచంద్రునికిని గల పురాణ ప్రసిద్ధములగు బాంధవ్యములను చెప్పుకొనక విడువలేదు.

అయ్యవారి కాలమునాటికి తంజావూరు ప్రభువులు, మధుర ప్రభువులు, యక్షగానములను ప్రోత్సహించుచు తాము కూడ కొన్ని యక్షగానములను రచించుచు, ఇతరుల రచనలను తమ ఆస్థానములయందు ప్రదర్శింపజేయుచు నాట్య విద్యయందు కొంత భిన్నత్వముగల నాటకరూపమును తెచ్చి వినోదించు చుండెడివారు. యక్షగానమునయందు తక్కువపాత్రలుండి, కథాగమనమును చెప్పెడి సందర్భమునకు తగిన రీతిని సంగీత నృత్యాభినయములు కలిగి, వచన రూపమున పరస్పర సంభాషణలు తక్కువ కనబడుచుండెడివి. ఇట్టి యక్షగానములయందు సౌందర్యవతులును, అభినయమునందును, సంగీతమునందును, ఉన్నతశ్రేణికి చెందిన స్త్రీ పురుషులు, మంచి విద్యాగంధము, అనగా, సంస్కృత కావ్యాలంకార నాటకాదులను బాగుగ నెరిగినవారును యుండెడివారు. రాజుల యాస్థానములయందు యిట్టివి ప్రదర్శింపబడు చుండెడివి గనుక ఇందు కొంత శృంగారపు పాలు ఎక్కువగానే యుండెడిది. ఈ ప్రక్రియ జనాదరణమును పొందు చుండుటచే నాటి విద్వాంసులు ఒకటి రెండు యక్షగానములనైనను రచించి పేరు ప్రఖ్యాతులు గడించవలెనని తాపత్రయ పడుచుండెడివారు

ఆనాటి యక్షగానములను కొన్నిటిని పరిశీలించినచో వానియందు మత ప్రచారమునకునై ప్రత్యేకముగ వ్రాసినవియు, ఆధ్యాత్మిక విద్యను సామాన్యులకు సులభసాధ్యములుగా బోధించుటకు వ్రాసినవియు, హాస్యరసమును మాత్రము ఒప్పించెడివియు ఎన్నియో విధములగు కథావస్తువులతో మనకు నేటికిని కనబడుచున్నవి. ఇట్టియక్షగాన ప్రక్రియయొక్క ఆకర్షణ అయ్యవారిపైనను కొంత ప్రసరించినట్లు తోచుచున్నది అదిగాక త్యాగయ్యగారి తాతగారైన గిరిరాజకవి యక్షగానకర్త అయ్యవారునూ, ప్రహ్లాదభక్తవిజయము, నౌకాచరిత్రము అను రెండు యక్షగానములను చెప్పియున్నారు. ఇందు ప్రహ్లాదభక్తవిజయ మనునది సంపూర్ణముగా భక్తి రసప్రధానమై మంచి కృతిరత్నములతో నలరారుచున్నది. రెండవదియగు నౌకా చరిత్రము గోపికాకృష్ణుల లీలా వినోదములను చెప్పునదియై మధురభక్తి భావ పూరితములును శృంగార రసగుళికలును నగు కీర్తనలతో నొప్పుచున్నది.

సీతాకల్యాణమను మరియొక యక్షగానము వీరు రచించినట్లు తెలియుచున్నది. కాని లభ్యమగుటలేదు. ఇందలి గీతకీర్తనాదులు వారి ఇతర రచనలయందు కలిసిపోయి వేరు చేయుటకు వలనుపడుటలేదో యేమో! అట్టి యక్షగానమే అయ్యవారు రచించియున్నచో కాంభోజి రాగమునందు 'మాజానకి చెట్టబట్టగా' మధ్యమావతియందలి 'అలకల్లలాడగగని' శంకరాభరణమునందలి 'సీతాకల్యాణమే' వంటి కొన్ని రచనలయందలి సందర్భములు ఆ యక్షగానమునందలివే యైనను కావచ్చునని తోచుచున్నది. పరిశీలించినచో ఇంకను యిట్టివి యెన్నియో కీర్తనలు కనబడి వానిని వరుసక్రమముగా అమర్చినచో సీతాకల్యాణమును యక్షగానముగా రూపొందవచ్చుననుటలో ఆశ్చర్యములేదు.

సంగీతసాహిత్యములయందు అసామాన్యమగు ప్రజ్ఞగల వారగుటచే అయ్యవారు ఆయా సందర్భములకు తగిన రాగములను నృత్యాభినయములకు తగినవియునగు రచనలను యీ యక్షగానముల దు ంచుముద్చుకున్నారు. సామాన్యులకు వీధిభాగవతములు, యక్షగానములు, హరికథలు పురాణకాలక్షేపములు వంటివి మాత్రమే ఆనాడు అందుబాటు నందుగల వినోద కాలక్షేపములు.

ఇట్టివి సాధారణముగా దేవాలయ మంటపములయందును, గ్రామములయందలి రచ్చబండలవద్దను, ధనవంతులగు వారి యిండ్లలో జరిగెడి శుభ కార్యములయందును, దేవీ నవరాత్రులు, శ్రీరామనవమి, విఘ్నేశ్వర చతుర్థి మున్నగు పండుగల సందర్భముల యందును విద్యావంతులు ప్రదర్శించుచుండెడివారు. ఇట్టివి చూచుటకు నేడు మనము చెల్లించుచున్నట్లు ప్రవేశ రుసుము చెల్లించవలసిన యవుసరము లేకుండుటవలన సామాన్య ప్రజానీకము పోయి చూచి విని యానందించుటకు యవకాశము కలుగుచుండెడిది కనుకనే వారు మంచి, చెడు, న్యాయము, అన్యాయము, ధర్మము, అధర్మము, పెద్ద చిన్నవంటి గుణములు, విషయములు, వివక్షతలు, సామాన్యప్రజలకు కూడ తెలియుచుండెడివి. సత్ప్రవర్తనులుగా వారు ఎట్లు మసలుకొనవలె ననునది ప్రత్యేకముగా వారికి ఒకరు చెప్పవలసిన యవుసరముండెడిది కాదు.

ఆధ్యాత్మిక విద్యారహస్యములను వెల్లడి పరచెడి కృతిరత్నములు కోకొల్లలుగా అయ్యవారు చెప్పియున్నారు. నిజమునకు అయ్యవారు చెప్పినన్ని చిత్ర విచిత్రములగు విషయములను ఇతర వాగ్గేయకారులెవ్వరును చెప్పలేదనియే భావించవచ్చును. అయ్యవారు శివ కేశవ భేదమును పాటించని వారు గనుక శివలీలలను తెలియజేసెడి రచనలను ఎన్నిటినో చెప్పియున్నారు. రామాయణము, రామాయణమునందలి రామకథలు చెప్పుచున్నప్పుడు కథాసన్నివేశమునందలి పాత్రలలో తాము నొకరై వారు మనకు రచనలయందు కనబడుచుందురు.

ఇతర దేవీ దేవతలను వర్ణించుచు వారు చెప్పిన రచనల యందును శ్రీరామచంద్రునికిని ఆ దేవీ దేవతలకునుగల బాంధవ్యములను చెప్పుకొని 'మీ రాముని నమ్మినవాడను నేను సుమా' అని విన్నవించుకొందురు. ఉదాహరణకు "రామ సహోదరి" అని అమ్మవారిని పలుకరింతురు. కుమారస్వామిని పొగడుచు, "నీవు మా రామునికి భాగినేయుడవు సుమా" అని యందురు. శంకరుని కీర్తించుచు "సతత రామనామ స్మరణానందుడవగు నీకుతప్ప తారకమంత్ర మహిమలు ఎవరికిని తెలియవయ్యా!" అని అందురు. సీతా, లక్ష్మణ భరత శత్రుఘ్నులను, అంజనేయుని, విభీషణాదులను "మీరు మీతోబాటు రామునికి సేవ చేయుటకు నాకను అనుజ్ఞ నీయరాదా! ఏమయ్యా రామచంద్రా, వారితోబాటు నన్నును నీవానిగ చేసికొనరాదా!" అని రాముని కడ తమ సన్నిహితత్వమును ఊహించుకొని చెప్పుకొందురు.

వైష్ణవ మత సంప్రదాయములను అన్నమయ్యవారు బాహాటముగా కొనియాడినారు. రామదాసులు వైష్ణవ మతము పేరెత్తక పోయినను రామకృష్ణులను మాత్రము కొనియాడినారు అయ్యవారు రాముని త్రిమూర్తులకును అతీతుడగు పరబ్రహ్మ స్వరూపముగా భావించినారు. తొంబదియారు కోట్ల తారక మంత్ర పునశ్చరణ జరిగిన తరువాత వారికి రామ సాక్షాత్కారము కలిగినదని కదా వినుచున్నాము. రాముని వారు దర్శించిన విధము వారి రచనల యందు పరిశీలించినచో రూపలావణ్యములు, ధైర్య పరాక్రమములు, దుష్ట శిక్షణ శిష్ట రక్షణాక్రమము, భక్త వాత్సల్యమును చెప్పెడి రచనలు కొన్ని మనకు కనబడుచున్నవి. కొన్నిటి యందు రాముని రూపమున కనబడుచున్న "యిది" పరబ్రహ్మస్వరూపమని వర్ణించిన కీర్తనలు కూడ కలవు.

సామవేదము నుండి పుట్టినదియును ఓంకార రూపమును నగు సంగీతమును, అందలి సప్తస్వర, మూర్ఛన గమక తాళ, యతి విన్యాసాదులను గూర్చియు, అయ్యవారు ఎన్నియో కీర్తనలయందు ప్రత్యేకముగా చెప్పియున్నారు. మహత్తరమగు సంగీత విద్యయందు భక్తిని మేళవించి అధ్యయనము చేసినవారే నాదోపాసకులని, అట్టి యుపాసనవలన జీవన్ముక్తులగుట సులభ మార్గమనియు ఇట్టి ఓంకారనాద ముద్భవించెడి విధ మిది యనియు చెప్పిన రచనలును ఎన్నియో కలవు.

ఆర్భాటములతో భావశూన్యమై గారడి విద్యవలె సంగీతము పాడెడివారిని గురించి అయ్యవారు ఎన్నియో కీర్తనములయందు పరితపించుటయు మనము గమనించవచ్చును. భక్తుల వలె వేషము వేసుకొని ఇతరుల ధనములు, కాంతలు మొదలగు వాటికి ఆశపడుచు మోసగాండ్రై తిరిగెడి వారిని చూచి అయ్యవారు చింతించుటయు కొన్ని కీర్తనములలో మనకు కనబడుచున్నది.

తనచుట్టు తిరిగెడి వారు తన్ను హేళనచేయుట, కించపరచుట, దుర్భాషలాడుట తన పూజా విధానమును గర్హించుట మొదలగునవియు అయ్యవారు శ్రీరామచంద్రునికి విన్నవించుకొన్న సందర్భములును అనేకరచనలయందు కనబడుచున్నవి. వీనివలన నాటి నాగరక జీవనము ఎట్లుండెడివో అనునది తెలిసికొనుటకు మనకు అవకాశము కలుగుచున్నది.

కొన్ని కొన్ని కీర్తనములయందు అయ్యవారిచ్చిన యుపమానములు హాస్యరసపూరితములుగా కనబడుచున్నను హృదయాంతరాళములయందు తగులవలసినచోట గాయమును తగిలించెడివిగానేయున్నవి. 'తన తలుపొకరింటికి తీసిపెట్టి తా కుక్కల గాయురీతి' 'మనసు విషయ నట విటుల కొసగితే' 'సోమిదమ్మ సొగసుగాండ్ర గోరితే సోమయాజి స్వర్గార్హుడగునా,' 'వేగ లేచి నీట మునిగి బూది పూసి వ్రేళ్ళ నెంచి వెలికి వేషధారులై' వంటివి కోకొల్లలుగా కనబడి మనము నిత్యజీవితమున చేసెడి పనులను చూచి వెక్కిరించి అయ్యవారు నవ్వుచున్నారా యనునట్లుండును. కాంతాకనకములకును, భోగభాగ్యములకును ఆశపడి ధనికులను, ప్రభువులను ఆశ్రయించి యూళ్ళవెంబడి తిరిగి పొట్టకై తాపత్రయ పడెడి వారిని చూచి మోసపోకుమని మనసునుద్దేశించి అయ్యవారు చెప్పుకొన్న ఎన్నియో రచనలను మనము గమనించవచ్చును. ఒకటి యననేల, జీవితానుభవముల నెన్నిటినో అయ్యవారు తమ ఆరాధ్యదైవమగు శ్రీరామచంద్రుని కడ విన్నవించుకున్నారని వారి రచనలను ఆమూలాగ్రము పరిశీలించినవారికి తోచకమానదు.

అయ్యవారి కాలము నాటికి గల రచనలయందు ప్రధానముగా తిశ్ర త్రిపుట తాళము కనబడుచున్నది. ఇదియు ఆవర్తనమునకు ఏడక్షరముల కాలముగాక పదునాలుగు, అచ్చటచ్చట ఇరువది ఎనిమిది అక్షరముల కాలప్రమాణము కలిగినవిగా పాడుచుండెడివారు. ఇట్లు విలంబకాలమున త్రిపుట తాళము వాడుటయందు అభినయమునకు పనికివచ్చు పదములు, సొగసుగల రాగ భావములతో నడపుటకు అనువుగా నుండెడిదని భావించి యుండవచ్చును. ఈ తిశ్రజాతి త్రిపుటయందు లఘువునందలి రెండుక్రియలను త్రోసి ఎత్తుగడయుండి రెండవయావర్తనమునకు సమయమునుండి ఎత్తుగడ కలిగి లఘువునందలి మూడుక్రియలకు ఆరు అక్షరముల కాలము, పన్నెండక్షరముల కాలము సులువుగా పలుకగలినంతటి విలంబమగు కాలప్రమాణమును పాటించుచుండెడివారు. విలంబకాలమున క్రియకు నాలుగక్షరముల వంతున లెక్కించు నప్పుడు ఇరువది ఎనిమిది అక్షరములు ఆవర్తనమునకు వచ్చుచున్నవి. ఇట్లు వచ్చునప్పుడు ఐదుజాతుల నడకలును యిందు యిముడుచున్నవి. ఎట్లనగా మూడు, నాలుగు, ఏడు, ఐదు, తొమ్మిదిసంఖ్యలుగల ఐదు జాతులను కూడినచో యిరువది యెనిమిది యగుచున్నది. ఇందు తీర్మానములు, ముక్తాయిలు, అందముగా నప్పించుకొనుటకు వీలుకలుగుచున్నది. త్రిపుట తాళమున ఆవర్తనము పెద్దదిగాక మరియునంత చిన్నదిగాక పదమునందలి వాక్య భావమును ప్రదర్శించుటకు సౌలభ్యమును కలుగుచున్నది.

మధ్యమకాలము, దురితకాలములయందు పదతరములు లేక క్రియలు గల యిదియే చాపు తాళమగుచున్నది. సంకీర్తనములను పాడుకొనునపుడు, అదియును ఒకరు గాక పెక్కు మంది కలిసి పాడుకొనునపుడు చాపు తాళపు నడక సులభముగానుండి మాటలు దూరదూరముగా జరుగక యుండుటకు వీలున్నది గనుక అయ్యవారు చాపుతాళమునందు కొన్ని రచనలు చెప్పియున్నారు.

నిజమునకు అయ్యవారి రచనలు దొరికినంతవరకు పరిశీలించి చూచినచో ఆదితాళము, రూపకతాళము చాపుతాళము, ఝంపెతాళములను నాలుగు తాళములయందును క్రమముగా సంఖ్యలు తగ్గుచు కనబడుచున్నవి. ఆదితాళమునందలి రచనలు విలంబకాలమున క్రియకు నాలుగక్షరములవంతున నడిచెడివి కొంత తక్కువగనే యున్నవని అనుకొనవచ్చును. మధ్యమ కాలమునందు నడుచునవి సంఖ్యయందు హెచ్చుగనే యున్నవి. ఇట్టిరచనలలో క్రియకు రెండక్షరముల వంతున సాగెడి తాళమునందు మూడక్షరములు త్రోసి యెత్తుగడలు కలిగిన కీర్తనల సంఖ్య ఎక్కువ. విలంబకాలమునందలివి కొన్నియు, మధ్యమకాలమునందలివి కొన్నియు రచనలు సమయమునుండి లేక రెండక్షరములు త్రోసి ప్రారంభించునవియు కొంత యధికముగనే యున్నవి చతురశ్రరూపకమునందు గల రచనలు పరిశీలించినచో ఆవర్తనమునకు సరిగా విరిగెడి వాక్యములు కలిగి పద విభాగములను చేయుటయందు పాడెడివారికి శ్రమకలిగింపని సొగసైన రచన లెన్నియో కలవు అట్లే చాపు తాళమునందును రచనలు కనబడుచున్నవి. ఇట్టి వాని యందు కొన్నిటికి కాలప్రమాణము దించి త్రిపుటతాళమునందు పదములవలె పాడెడి పద్ధతియు కొంత ప్రచారమునకు వచ్చినది. అట్టి రచనలలో ఖరహరప్రియ యందుగల 'ప్రక్కలనిలబడి' మోహనయందుగల 'ఎవరురా నినుబిన' కల్యాణియందుగల 'నిధిచాల సుఖమా' ఆహిరియందలి 'చల్లరే' వకుళాభరణమునందలి 'ఏరాముని నమ్మితినో' తోడిరాగమునందలి 'ఏదుదాగినాడో' వంటివి ఎన్నియో కలవు. వీటికి యీమార్పును యెవరైన తెచ్చిరో లేక విలంబకాలప్రమాణము యొక్క ప్రభావము కొంత అయ్యవారిపైనను ప్రసరించినదో చెప్పుట కష్టము.

ఝంపె లేక కురు ఝంపె అను తాళమునందుగల రచనలు ఐదక్షరములు గల మాటలతో అందముగా సాగిపోయెడివి అయ్యవారు కొన్నిటిని చెప్పియున్నారు. మధ్యమావతి యందలి 'నాదుపై పలికేరు' యదుకుల కాంభోజి యందలి 'హెచ్చరికగా రారా', 'శ్రీరామ జయరామ', బిలహరి యందలి 'తొలిజన్మమున చేయు దుడుకు' వంటివి కురు ఝంపె యందు కన బడెడు మణిపూసలవంటి రచనలు. ఉదాహరణలిచ్చుచు పోయినచో యిచట [illegible] పట్టిక తయారగును. కనుక స్థాలీ పులాక న్యాయముగా కొన్నిటిని మాత్ర[illegible]చెప్పుట జరుగు చున్నది.

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
TIRUPATI.
9791

కురు ఝంపె త్రిపుట, చాపు తాళములలో అనాది నుండియు ఒక చక్కని ఏర్పాటు కనబడుచున్నది. రెండావర్తములు కలిపి వాక్యములను ఒదిగించుకొని అందుగల మొదటి ఆవర్తము ఝంపె తాళము ఐనచో ఒక అక్షరము, త్రిపుట, చాపు తాళములలోనైనచో రెండ క్షరముల కాలమును త్రోసి యెత్తుగడ యుండి రెండవయావర్తము సమము నుండి యెత్తుచు రచన సాగును. ఇట్లు నడచు చుండుట వలన గతియందు ఒక చిన్న విన్యాసము గలిగి వాక్యముల పొందిక అందముగా నడుచు చుండును. అట్లే ఆదితాళము, రూపక తాళము వచ్చునప్పుడు ఆవర్తముల సంఖ్య మూడు, నాలుగు, ఎనిమిది చొప్పున నుండవలె ననునదియు ఒక పద్ధతియే. కాని మహానుభావులైన ప్రాచీన వాగ్గేయ కారుల రచనలు లభ్యమైనంత వరకు పరిశీలించినచో సరి సంఖ్యా మాత్రమును అంతగా పాటించినట్లు తోచుటలేదు. అయ్యవారి సమ కాలీనులగు దీక్షితుల వారి రచనలు కొన్నిటికి మూడావర్తముల పల్లవియు, మూడావర్తముల మిశ్రమును వెరసి ఆరు ఆవర్తవములకు వచ్చెడి రచనలు అనేకములు కనపడుచున్నవి.

అట్లే అయ్యవారి కీర్తనముల యందు మూడావర్తములకు వచ్చెడి మధ్యమ కాలపు కీర్తనములును, కొన్నిటిని సమ సంఖ్యకు మార్చుటకు ఒక యావర్తమును అకార ఇకారములతో పెంచి స్వర సందర్భములను కూర్చుకుని పాడుచున్నారు. ఇట్లు పాఠాంతరముగా స్థిర పడి పోయిన కీర్తనములును కొన్ని కనబడు చున్నవి. అట్టి వానిలో 'రాగసుధారస' అను ఆందోళిక రాగ కీర్తనమొకటి.

ఇట్లు చేయుట 'తప్పు', 'ఒప్పు' అనునది చెప్పజాలము కాని, సంప్రదాయములను పరిరక్షించి నిలుపుకొంద మనుకొను వారికి యిట్టివి సమ్మతములు కావనుటలో సందేహములేదు.

కొన్ని కీర్తనలకు రాగములను సృష్టించుట యందును, వానికి నామకరణములు చేయుట యందును అయ్యవారు కొంత చమత్కారమును చేసియున్నారు అట్టివి ఆయా కీర్తనములకు వ్రాసిన యవతారికల యందు ఉదహరించియే యున్నాను. ఇచ్చట ఒకటి రెండట్టి వానిని చూపుచున్నాను. చంద్రవంశము నందు పుట్టిన వాడగు శ్రీకృష్ణపరమాత్ముడు అర్జునునకు గీతాసారము నుపదేశించిన సందర్భమును చిన్న చిన్న మాటలతో చెప్పుచూ 'బాగా యెనయ్యా నీ మాయలెంతో' అను కీర్తనమును చంద్రజ్యోతి రాగమున చెప్పియున్నారు. 'ఎవరైనలేరా' అను కీర్తనమును సిద్ధసేన రాగము నందు చెప్పుటను గమనించగా తపస్సిద్ధులు, యోగ సిద్ధులు మంత్ర సిద్ధులు మొదలగు వారందరు దీనుల బాధలను శ్రీరామునితో విన్న వించెడివారు ఒకరైనను లేరా అను భావము గోచరించుచున్నది. అట్లే చిత్తమును రంజింప జేసెడిదగు నాద విద్యకు మూలాధారుడగు పరమశివుని 'నాదతనుమనిశం' అని కీర్తించుచు

చెప్పిన రచన చిత్తరంజని రాగమునందు కనబడుచున్నది. ఇట్లే కొన్ని రాగములింకను కనబడు చున్నవి. ఇట్టి రాగములందు అయ్యవారి రచనలు ఒకటి రెండు మాత్రముండుట వలనను, అవి ప్రాచీనములు గాకుండుట వలనను యిట్లూహించుటకు తావు కనబడుచున్నది.

కొన్ని రాగములయందుగల రచనలయందలి సంగతులు సందర్భములు అయ్యవారు చెప్పెడి విషయమును మన మనోవీధిని స్పష్టీకరించగలవిగా తోచుటయు గమనార్హము. అట్టి రచనలయందు దేవగాంధారి రాగమునందలి 'క్షీరసాగర', అఠేరి రాగమునందలి 'నగుమోము' ఖరహరప్రియ రాగమునందలి 'ప్రక్కల నిలబడి' కాంభోజిరాగము నందలి 'ఎవరిమాట' మొదలగునవి ఎన్నియో కలవు. ఇట్లు అయ్యవారి కీర్తనముల యందలి రాగ తాళములను, రచనా సౌందర్యములను పరిశీలించి పరిశోధించి చిత్రవిచిత్రములగు విషయములను తెలిసికొని రస పిపాసువులగు వారికి తెలియ జెప్పి ఆనందింప జేయగల సద్విమర్శకులు చేయుదురుగాక.

ఇప్పటికిని దక్షిణ దేశమునందు త్యాగరాజస్వామిని త్యాగ బ్రహ్మమని అత్యంత గౌరవముతో వారి రచనలను పాడి, విని ఆనందించెడి వారు తలచు కొనుచుందురు. ఇట్లే మహానుభావులైన ప్రాచీన వాగ్గేయకారులను గూర్చి దక్షిణాపథమునందు చెప్పుకొనుట తెనుగు వారికి ఆనందమును కలిగించెడి విషయము. భాషరాని వారైనను, నేటికిని అనేకులగు వాగ్గేయకారుల రచనల నెన్నిటినో ఉలధనముగా భద్రపరచుకొని పాడి, పాడించి తరించు చున్న మన పొరుగు రాష్ట్రీయు వారికి తెనుగు వారెంతయో ఋణపడియున్నారు. సంస్కృతి మనది, దానిని పరిరక్షించినది వారు. ఇది గుర్తింపక ఒత్తులు లేవు, తప్పులు పాడుచున్నారు అని వారిని దూషించెడి వారునూ మనలో యెందరో కలరు. భాషనెరిగి ఉచ్చారణ తెలిసి, అర్థ భావములను గుర్తెరిగి పోషించి పాడి వినిపించి ఆనందింప జేసినచో కాదనెడి వారెవరైన గలరా? ఆంధ్రదేశమునందు వెలసిన మహా విద్వాంసుల రచనలు నామ మాత్రముగనైనను మిగుల్చుకొనలేక పోతిమి గదా! ఇప్పుడు వినబడుచున్న యీ కొద్ది రచనలనైన మనము సంపాదించుకొనుట జరిగినదనగా నిది యితరులకు ఆ రచనలయందును, రచయితలయందును గల భక్తిప్రపత్తులే కారణమని యనుకొనుటలో అతిశయోక్తి లేదనుకొందును.

అయ్యవారిముద్రను గూర్చి కొన్ని తర్క వితర్కములు వినబడుచుండుట కద్దు. వారి కీర్తనములను దొరికినంతవరకు పరిశీలించగా అందుకొన్ని చిత్రములు కనబడుచున్నవి. 'త్యాగరాజనుత' అనునప్పుడు కొన్నిటియందు త్యాగరాజస్వామి యగు 'పరమశివునిచే కీర్తింపబడెడివాడా!' అను అర్థము సుబోధకముగా నున్నది. పరమశివుని కీర్తించెడి రచనల యందు 'త్యాగరాజనుత' అని యున్నను అవి అన్వయమునందు తన నుద్దేశించి చెప్పుకొన్నదిగా

కనబడుచున్నది. ఇట్లే ఆయా సందర్భములయందు సాహిత్యమును పరిశీలించి తెలుసుకొనుట న్యాయము. కొన్నిటియందు 'శ్రీత్యాగరాజనుత' అనియు గనబడుచున్నది. ఇట్టివి చాల వరకు సాంబశివుడగు త్యాగరాజస్వామిని అన్వయింపజేయునవియే యగును. జగదంబపై అయ్యవారెన్నియో రచనలను చెప్పుకొన్నారు. ఇట్టి రచనలయందును 'త్యాగరాజనుత' యను ముద్ర కనబడుచున్నది. వానికి నీ అర్థము నన్వయించుకొనగా 'స-అంబ'. అంబాసహితుడగు సాంబుడే మనకు అన్వయమునకు వచ్చుచున్నాడు. అదియునుగాక సుమారు ఒక శతాబ్దము పాటు తెనుగువారు అయ్యవారి కృతుల జోలికి పోయినవారు కాదు. ఇవి మహాభక్తిశ్రద్ధలతో అయ్యవారి యందలి ప్రేమాభిమానములతో భాష తెలియని వారు పాడుకొను చుండుటవలన అవసరమైనను లేకున్నను అందులోనున్ననూ లేకున్నను త్యాగరాజస్వామివారి నామధేయమునకు ముందు శ్రీని చేర్చుకొని వారు పాడుకొన్నారేమోనని అనుకొనుటలో అనుచితము కనబడదు.

అర్థమునెరిగి అన్వయము తెలిసి అక్షరములపొందికలో దిద్దుబాట్లు చేసికొను త్యాగరాజ స్వామివారి కీర్తనలు పాడుకొనెడివారు లేరా ? లేనివి చేర్చి వున్నవి విడిచియు అర్థము ననర్థము చేసి పాడుకొనుచున్న వారును లేరా ? కనుకనే త్యాగబ్రహ్మము వారి సంగీత సాహిత్యములకు యిన్ని పాఠాంతరములు పుట్టినవి

అయ్యవారు అంబను కీర్తించుచు ఎన్నియో కీర్తనలు చెప్పుకొన్నను ఇందు బహు కొద్ది రచనలు మాత్రమే మనకు వినబడుచున్నవి. శ్యామశాస్త్రిలవారు, దీక్షితులవారు దేవీస్తుతు లనేకములు చెప్పుకున్నారు. సంగీత త్రిమూర్తులు కొంచెమించుమించుగ ఒకే కాలమున ప్రభవించి తమ కృతిరత్నములను చెప్పియుండుటచే అయ్యవారి రచనలయందలి అంబపరముగా చెప్పిన రచనలు కొంత తక్కువ ప్రచారమునకు జరిగిపోయినవేమోనని తోచుచున్నది. అట్లే దీక్షితులవారు రామకృష్ణాది దైవములపై చెప్పిన కీర్తనలు కొంత తక్కువగానే ప్రచారమునకు వచ్చినవి. శ్యామశాస్త్రిలవారు వారి కీర్తనలన్నియు అంబపరముగా చెప్పినవే యిప్పుడు కనబడుచున్నవి వారును ఇతరదైవములపై రచనలు చెప్పియున్నారో లేదో తెలుసుకొనుట కొంత కష్టసాధ్యము. ఏది యెట్లైనను అత్యంత మధురమైన అంబపరమగు అయ్యవారి కీర్తనలు ప్రచారమునందు తక్కువగా నున్నవనుటలో సందేహము లేదు.

అయ్యవారి కీర్తనలు సుమారు ఏడువందలకు పైగా లభ్యమగుచున్నవి. ఇందువారు ఉపయోగించుకొనిన రాగముల వివరములు కొంత పరిశీలింతము. అయ్యవారు పాడిన రాగములు సుమారు రెండువందలు. వీనియందు మేళకర్తలుగా వారి కాలమునాటికే స్థిరపడియున్న

డెబ్బది రెండు మేళములలో నలుబదిరెండు మేళములయందు వారిరచనలు కనబడు చున్నవి. ఇరువది రెండవ మేళమగు శ్రీ రాగమునకు బదులుగా ఖరహరప్రియను, యిరువదియెనిమిదవదగు హరికేదార గౌళకు బదులుగా హరికాంభోజిని అయ్యవారు సృష్టించి ఆ మేళములకు జన్యము లుగా అనేక రాగములను చెప్పియున్నారు. అయ్యవారి కాలమునాటికి సర్వాంగ సుందరము లుగా రూపొందిన ప్రాచీన రాగములయందు సుమారు ఇరువదికి పైగా రాగములలో వారి రచనలు కనబడుచున్నవి. కొన్ని కీర్తనల యందు శత రాగరత్నమాలికచే శ్రీరాముని కీర్తించితినని అయ్యవారు చెప్పుకొన్నారు అట్టి వాటిని గుర్తించుటకు ప్రయత్నించగా సుమారు నూరు రాగములకు పైగా కనబడుచున్నవి వీనిలో కొన్ని ప్రాచీన వాగ్గేయకారులగు తాళ్ళ పాక వారి రచనలు గల రాగిరేకుల యందు యిప్పుడు దొరకుట వలన మనకు యీ రాగములు తాళ్ళపాకవారి కాలమున వాడుకలో నున్నట్లు తెలియుచున్నది. కాని అయ్యవారి కాలము నాటికే తాళ్ళపాక వారి రచనలు మరుగునపడి సుమారు రెండు మూడు శతాబ్దములై యుండును కదా! అయ్యవారి కాలమునాటికి ప్రాచీన వాగ్గేయకారులు అని మనము గుర్తించుకొనుచున్నవారు మహానుభావులు క్షేత్రజ్ఞులు, భద్రాచల రామదాసులు, నారాయణ తీర్థులు. ఏలననగా వీరి రచనలు ఒక్కరొక్కరివి నూరు నూటయేబదియైనను దొరకుచుండుటచే వీరి రచనల యందు గల రాగములలోను, అయ్యవారి రచనల యందు గల రాగములలోను, దొరకినంత వరకు తాళ్ళపాకవారి తామ్రఫలకముల యందలి రచనలలోని రాగములలోను గల సామ్యాసామ్యములను పరిశీలించి చూచి, తాళ్ళపాకవారి కాలమున యిన్ని రాగములు వాడుక యందుండి క్షేత్రజ్ఞుల కాలము నాటికి యిన్ని మాత్రమే మిగిలి తక్కినవి అంతరించిన వనియు క్షేత్రజ్ఞులవారి కాలమున నుండిన రాగములలో రామదాసులవారు, నారాయణ తీర్థులవారు రచనలు చెప్పెడి కాలమునాటికి మిగిలినవెన్ని, పోయినవెన్ని అనియు చూడవలెను. ఇట్లు చూడగా మిగిలిన రాగములను అయ్యవారు ఉపయోగించిన రాగములతో పట్టికలను ఏర్పరచు కొనినచో అయ్యవారి కాలమునాటికి మిగిలిన ప్రాచీన రాగములెన్ని, అప్పటికే ఏర్పడుచున్న మేళకర్తలలో జనరంజకముగా వాడుకయందున్న వెన్ని అను సంఖ్యలు నిర్ధారణకాగలవు. మిగిలినవి అయ్యవారు సృష్టించిన రాగములని అనుకొనక తప్పదు. ఇందుకొన్ని రాగ నామ ములు తాళ్ళపాకవారి రచనలయందున్నను అవి యంతరించి అయ్యవారిచే తిరిగి రూపు నిర్ధారింపబడి యుండుట వలన వాటిని కూడ అయ్యవారే పునఃసృష్టిచేసిరని యనుకొనక తప్పదు.

జరిగినది, జరుగుచున్నది అర్థము చేసుకొని జరుగ బోవునది కొంత ఊహించుటకు ప్రయత్నించుట మానవస్వభావము కదా! అయ్యవారి కాలమునాటికే అంతరించిన రాగము

ఇలో కొంత రుచి, మాధుర్యము మొదలగు లోపములు వుండి యుండవచ్చును. అట్లు కానిచో 'రుచి మాధుర్యము గల రక్తి రాగములగు కాంభోజి, శంకరాభరణము, అఠాణా, నీలాంబరి, అహిరి, ఆనందభైరవి, మొదలగునవియు అంతరించిన రాగములలోనికి చేరకుండుటకు కారణము వేరేమియు నుండకూడదు కదా! ఇప్పటికిని అయ్యవారిచే సృష్టింపబడినవి, ఉద్ధరింపబడినవి, అనుకొనదగిన అనేక రాగములలో అయ్యవారి రచనలు ఒకటి రెండు తప్ప యిటీవల వాగ్గేయ కారుల రచనలైనను మనకు కనబడుచుండుట లేదు. కారణమేమై యుండునని పరిశీలించగా యీ రాగములకు సంచార పరిధులు తక్కువ. సౌందర్యపూర్ణములగు సందర్భములు మరియును తక్కువ, వున్నవాటిని అయ్యవారు వాడుకొననే వాడుకున్నారు. కనుక అట్టి రాగముల యందు రచనలు చెప్పుటకు నిజమునకు ఎవరికిని ఏమియు మిగిలియుండక పోవచ్చునని తోచు చున్నది.

ఒక ముఖ్యమగు విషయము యిచ్చట చెప్పుకొనకతప్పదు. ఏదైన ఒక రాగమును నాలుగైదు స్వరములు గల సంగతిగా ఆరంభించిన వెంటనే యిది యీ రాగము అని శ్రోతలకు తెలియవలెను. అట్లు తెలియని రాగములు కూడ కలవు. వాని యందలి రచనల ద్వారా అవి గుర్తింపబడును. అట్టి సందర్భములలో ఆ రాగమునకు స్వతంత్ర ప్రతిపత్తి లేదు. అది రచనా శ్రయము అనుకొనక తప్పదు నీలాంబరి, కాంభోజి, కల్యాణి, భైరవి మొదలగు ప్రాచీన రాగములను ఏ స్వరములనుండి ఎట్లారంభించి ప్రస్తరించినను శ్రోతలకు యిది యీ రాగము అని ఆరంభించుట తోడనే స్పష్టముగా తెలియును. ఇట్టివి రచనాధారములు కావు గనుకనే యిన్ని వందలయేండ్ల నుండియు మహత్తరములు, సౌందర్యపూర్ణములు నగు వాని రూపము లను నిలుపుకొని నిత్యనూతనమగు రచనలతో నలంకరింపబడి మనకు, వీనుల విందొనరించు చున్నవి.

అయ్యవారి సృష్టి యందుగల కొన్ని అందమైన రాగములయందు వారికి తరువాతి వారైన పట్నం సుబ్రహ్మణ్యయ్యగారు కొన్ని రచనలు చెప్పియున్నారు. కనుక నేటికిని కొన్ని యైనను నిలిచియున్నవి. స్వరపరచి భద్రపరచుకొనక పోయినచో నేటికి నిలచినవియూ రేపటికి లుప్తమై పోవచ్చును. ఎవరికి దొరికినిన్ని రచనలు వారు సంపాదించుకొని కులధనమువలె దాచు కొనెడి యలవాటు సంగీత విద్వాంసులకు అనాది నుండియు గల గుణమే ఇట్లువారు దాచు కొనిన వాటిలో కొన్నిటిని మహాప్రసాదముగా కొందరు శిష్యులకు చెప్పుటయు, మిగిలినవి 'అయ్యో ఎవరికిని చెప్పకపోతిమే' అని చింతించుచు తమతో పాటే అంతరింప జేయుటయు యిట్టి విద్వాంసులకుండెడి సుగుణములలో నొకటియే కదా ! ఇట్లు లుప్తమై పోయినవి పోగా మిగిలిన కొన్నిటినైనను నిలుపు కొనుటకు ప్రయత్నించుటయే బుద్ధిమంతుల లక్షణమని తోచు

చున్నది. పరిశోధనయను దానికి అవధులు లేవు. మన దేశమునందు అనేక విషయములను పరిశోధించి ఎన్నియో సమస్యలకు సమాధానములు చెప్పి కాల గర్భమున మరుగుపడి యంతరించుచున్న మహత్తరవిషయములను మిగిలినంతవరకు భద్రపరచి లోకమునకు వెల్లడి చేసి మన తరువాతి తరముల వారికి అందించవలెననెడి తపన జిజ్ఞాస మనము నేర్చుకొని చేయుట కారంభించి యింకనూ ఒకటి రెండు శతాబ్దములు కాలేదు ఇట్లెవరైనను చెప్పినచో యీ నిజము కొంత కటువుగనే యుండును. పాశ్చాత్యులు మన దేశమునకు వచ్చి సంగీతాది కళలను అభ్యసించుటకు కష్టపడి అవసరమగు భాషలను సహితము అధ్యయనము చేసి మనము గమనించుటకు ప్రయత్నించని విషయముల నేకములు చెప్పగలుగుచున్నారు. ఇట్టిపనులు మన సంగీతాభిమానులగు యువ కళాకారులకు చేయు ప్రోత్సాహము కలుగుగాక.

ఒకప్పుడు సంస్కారవంతులు కాని వారి చేతులలో సంగీత విద్య కొన్ని ఆటు పోటులకు గురియైనది. ఇప్పుడు విద్యావంతులు, వివేక జ్ఞానము గలవారు ఈ విద్యను జీవనోపాధిగా గైకొని గౌరవముగా భృతి సంపాదించుకొనుటకు అవకాశములు మెండుగా నేర్పడి యున్నవి. కనుక ప్రత్యేకముగా దీక్షబూని అవసరమైన స్థలములకు పోయి ఆయా వ్యక్తుల నుండి విషయములను సేకరించినచో ఇతర విద్యలమాట యెట్లున్నను సంగీతవిద్యకు మాత్రము మహోపకారము కలుగును కాని వాద్యములను వాయించువారును, గానమునందు కృషిచేసిన వారును వారి వారి సంసారములను పోషించుకొనెడి తాపత్రయములయందే తీరికలేని వారై యున్నారు. ప్రభుత్వసంస్థలు, విశ్వవిద్యాలయములు, మొదలగునవి పూనుకొని ఇట్టి కృషి చేసెడి వారికి కావలసిన సౌకర్యముల నిచ్చి పని చేయించినచో సుమారు వెయ్యి రచనలకుపైగా చెప్పిన చెయ్యూరు వెంకటరామశాస్త్రి, అసంఖ్యాకములగు రచనలను చెప్పిన ఇనప గుగ్గిళ్ళ వెంకటరామశాస్త్రి, యింకను పల్లవి గోపాలయ్య, కూవనస్వామి, దొరస్వామి, ఆకుమళ్ళ వెంకట సుబ్బయ్య, వీణకుప్పయ్య, ముత్యాలపేట త్యాగయ్య, సుబ్బరాయశాస్త్రి- ఒకరననేల ఇట్లు శతాధికులైన వాగ్గేయకారుల రచనలతో పాటు అయ్యవారివి, క్షేత్రజ్ఞుల వారివి, రామదాసులవి, నారాయణ తీర్థుల వారివి ఎన్ని సంపాదించగలమో ఊహింపజాలము. సుమారు నలుబది సంవత్సరముల పాటు ఇదియొక మానసికానందకరమగు విషయముగా మాత్రము భావించి, అనేకములగు యితర యిబ్బందులను, ఆటంకములను ప్రక్కకు జరుపుకొనుచు నావంటి ఒక సామాన్యుడు, పైన పేర్కొన్న వాగ్గేయకారుల రచనలు సుమారు పదిహేను వందలకు పైబడి సంపాదించి భద్రపరచ గలిగితినే. ఇదియే పనిగ పెట్టుకొని ప్రయత్నించెడి అవకాశములు గల వారికి యింకను యెన్ని లభ్యములై యుండెడివో కదా యనిపించును.

అయ్యవారు ఘనరాగ పూర్వపంచకమునందును, ఘనరాగ ఉత్తరపంచకమునందును గల పదింటిలో సాళంగనాట తప్ప తక్కిన తొమ్మిది రాగములయందును రచనలను చెప్పి

యున్నారు ఇందు గౌళ, శౌళియను రాగములయందు మాత్రము ఒక్కొక్క రచనయే కనబడు చున్నది. నాట, శ్రీ నారాయణగౌళ, రీతిగౌళ, కేదార యనురాగములందు మూడు నాలుగు రచనలు చొప్పున కనబడుచున్నవి. ఆరభి, వరాళి రాగములయందు కొంచె మధికముగనే రచనలు కనబడుచున్నవి. శంకరాభరణము, తోడి మొదలగు ప్రసిద్ధ రాగములయందునూ రచనలెక్కువ గనే యున్నవి. ఏ రాగమునందెన్ని రచనలు చెప్పియున్నారను విషయమును సూచించు పట్టిక యీ గ్రంథములయందు పొందుపరచబడినది. అట్లే అయ్యవారు సృష్టించినవి, లేక పునరుద్ధరించినవి, అని అనుకొనవలసిన రాగములను అనుబంధమున గల రాగముల పట్టికలోగాని, ఆయా కీర్తనల రాగలక్షణములలోగాని పేర్కొనబడినది. అదే విధముగా వారు వాడిన మేళ కర్తలు, ప్రాచీనరాగములుకూడ గుర్తింపబడినవి.

అయ్యవారు వాడిన తాళములలో ఆదితాళమునందుగల రచనలు నాలుగువందలకు పైగా కనబడుచున్నవి. వారి కాలమునాటికి బహుళ ప్రచారమునందుండిన త్రిపుట తాళ ప్రభావము అయ్యవారిపై కొంత హెచ్చుగనే ప్రసరించియుండవలెను. కనుకనే త్రిపుట, లేక చాపు అను తాళమునందు సుమారు నూటయిరువది రచనలు, రూపకతాళమునందు సుమారు నూటపది రచనలు ఝంపెతాళమునందు సుమారు ముప్పది రచనలు, త్రిశ్రఏక, చతురశ్రఏక, ఏక వంటి తాళములలో బహుతక్కువ రచనలు కనబడుచున్నవి.

మహానుభావులైన అయ్యవారి రచనలయందలి యేకొద్దిరచనలకో తప్ప ధాతు స్వరూపములు నిర్దుష్టముగా పరిష్కృతములై లిపిబద్ధముగా నుంచబడకుండుట కొంత విచారమునే కలిగించుచున్నది. ముద్దుస్వామి దీక్షితులవారి మనుమలగు సుబ్బరామ దీక్షితులవారు, వారి వంశమునందలి వాగ్గేయకారుల రచనలన్నియు కొంచెమించుమించుగా ఎట్టయపురసంస్థానాధిపతుల సహాయముతో సంగీత సంప్రదాయ ప్రదర్శినియను గ్రంథరూపమున వెలువరించి యుండుటవలన వారి రచనలయందలి ధాతుమాతువులు కొంతవరకైనను పరిక్షిప్తములుగాకుండ నిలిచియున్నవి. కాని మహానుభావులగు అయ్యవారికి ఎందరో శిష్యప్రశిష్యులుండియు వారి రచనలు ఇట్లు స్వర బద్ధము చేసి పరిరక్షించుటకు పూనుకొనిన వారు లేనట్లు తోచుచున్నది.

ఇందు నేను పొందుపరచిన పాఠములను వేరు వేరు రూపములను యితరులగు మహావిద్వాంసుల కడ నుండినను యుండవచ్చును. ఏదైనను ఒక రూపమున సమగ్రముగా అయ్యవారి సంగీత సాహిత్యములను గ్రంథరూపమున ముద్రించి యుంచినచో ముందుతరములలో బుద్ధిమంతులగువారు పరిశోధించి వానియందలి కొదువలను పూర్తి చేయగలరని భావించి చేసినదియే యీ ప్రయత్నము.

సంగీత సాహిత్యములలో సంగీతము శ్రవ్య విద్యయని పెద్దలు చెప్పుదురు. వేదము నెట్లు పాఠము చెప్పుకొందురో అట్లే సంగీతమును గురుముఖతః అభ్యసించవలెననుటలో సందేహము లేదు నేటి కాలమున స్వరలిపిలోనికి యీ సంగీతమును బంధించుటకు చక్కటి ప్రయత్నములు జరుగుచున్నవి. ఇది ముదావహము. కొలది వినికియున్న పెద్దవారు ముఖారి రాగమునందు గల స్వరములను చూచి వాని యందలి గమక వరికాదులను అన్వయింప జేసుకొని తాళబద్ధముగా రచన రూపు చెడకుండ ధాతువును తెలిసికొని తాము పాడి శిష్యులకు పాఠము చెప్పెడి యలవాటు యిటీవలి వందసంవత్సరములలో బాగుగనే ప్రచారములోనికి వచ్చినది. ఇది యెంత నిర్దుష్టముగా నున్నను అహిరి, అఠాణ, తోడి. దేవగాంధారి, సౌరాష్ట్రిలవంటి కొన్ని రాగములుసంప్రదాయముల నెరిగిన గురువులవలననే, తెలిసికొనక తప్పదు. ముఖ్యముగా భాషాంగరాగములు చాల వరకు యీ కోవకు చెందినవియే యనునది నిర్వివాదాంశము. ఇట్లు స్వరబద్ధము చేయబడినరచనల ధాతు రూపము స్థిరముగా నుండి వానికి అచ్చటచ్చట శక్తి గలవారు కొన్ని సంగతులను, సందర్భములను, సమకూర్చుకొని పాడినను, రచన స్వరూపమును కోల్పోవక నిలిచియుండుటకు వీలగుచున్నది. కర్ణాకర్ణి పాఠాంతరములు ఎక్కువై అయ్యవారి రచనలలో అనేకములగు మార్పులు చేర్పులు యిప్పటికే ఏర్పడిపోయినవి. రానున్న తరములవారికైనను స్థిరమగు ఒక పాఠమును కల్పించి మన మేర్పరుపనిచో అయ్యవారి రచనలకు ధాతు స్వరూపములు మాసి పోయి, యింతవరకు సంగీత రూపములను పోగొట్టుకొని ప్రతి పదార్థ టీకాతాత్పర్యములతో సాహిత్యములు మాత్రము మనము నిలుపుకొన్న యెందరో వాగ్గేయకారుల రచనల వలెనే ప్రాణములేని బొమ్మలవలె నిలిచిపోగలవను భావముతో కొంత సాహసమేయైనను, యీ పనికి పూనుకొంటిని.

నాలుగు వేల రెండువందల రచనలను చెప్పిన క్షేత్రజ్ఞులవారి పదములలో సుమారు మూడువందల సాహిత్యములు మాత్రము అక్కడక్కడ దొరకుచున్నవి. సుమారు నూట ఏబది పదములకు అచ్చటచ్చట ధాతు స్వరూపములు మిగిలియున్నవి. భద్రాచల రామదాసులు ఆంధ్రదేశపు పొలిమేరలు దాటినట్లు కనబడదు. కాని దక్షిణదేశపు మూలమూలలలో యీ మహానుభావుని రచనల ధాతువులు, వివిధ క్షేత్రములలో ఆయా దేవతలపై క్షేత్రజ్ఞులు చెప్పిన పదములు, గోలకొండ తానీషావుంచిన బందిఖానాలో రామదాసులవారు పాడిన కీర్తనలు, మూలమూలల మనకందుబాటులో లేకుండ దక్షిణాదిన మరుగుననున్న ఎన్నియో అయ్యవారి కీర్తనలు, వీటన్నిటిని మనము యిప్పటికే పోగొట్టుకొని యున్నామోమోనని తోచినప్పుడు నయనము లశ్రుపూరితములై హృదయము ద్రవించిపోవును.

స్వరలిపిని వ్రాయుటయందు జరిగిన కొన్ని పరిశోధనలు మనము గమనించవలసి యున్నది. సుబ్బరామదీక్షితులవారి సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు దశవిధ గమకములు పంచాదశవిధ గమకములు వీటికి గుర్తులనేర్పరచి ప్రచురించియున్నారు. ఇది చాలవరకు వైణికులకు మాత్రము సులభగ్రాహ్యముగాని యితరులకు అతికష్ట సాధ్యమైయుండి పోయినది. వారి తరువాత తచ్చూరి వారు ప్రచురించిన సంగీత గ్రంథములలో వేరొకపద్ధతి నవలంబించినారు. గుర్తులు వేయక యేధాతుమాతువులకు వచనగ్రంథములవలె ముద్రించినారు. ఇందుగలరచనలకు కాలము, పైకాలము, నిలుపులు, మొదలగునవి తెలుసుకొనుటకే ప్రత్యేకమగు పరిశ్రమకావలసి యుండును. కృష్ణస్వామయ్యవారు పట్నం సుబ్రమణ్యయ్యగారి శిష్యులు. 'శతకీర్తనస్వరవరాశి' యని అయ్యవారి రచనలు నూరింటిని గ్రంథరూపమున ప్రకటించియున్నారు. నిజమునకు యిన్ని రచనలు అయ్యవారివి సమగ్రముగా గ్రంథరూపమున స్వరసహితముగా తెనుగులో నముద్రింపబడిన దీగ్రంథమొకటియే నేమో. ఇందు కాలప్రమాణములను చూపుటయందును మాతువునందలి యక్షరములయందుగల అకార ఇకారములను సూచించుటకును, వీరు ఉపయోగించిన పద్ధతి మరియు విచిత్రముగా నున్నది. ఇందు కొన్ని పుటలయందు +, X గుర్తులు మాత్రముండి ఎచటనో 'గమ' అనియు, లేక 'రిగ' అనియు మార్పు సూచింపబడియున్నది. ఇదియు అత్యంత చతురులైన వారికి గాని సాధింపనలవికానిదిగనే యున్నది. ఇట్లే యింకను కొన్ని గ్రంథముల యందు స్వరమంతయు ఒక పంక్తి క్రింద యింకొక పంక్తిగా వ్రాసి హ్రస్వదీర్ఘాక్షరములు మాత్రము చూపి, కాలము, పైకాలములు, మాత్ర, కాలపు నిలువులు చూపక, సాహిత్యమను విడిగా వచనమువలె చూపబడినది. వీటిని అప్పటివారు ఎట్లుపయోగించుకొనినారో తెలియదు గాని, నేడివి నిరుపయోగములు. ఇరువదవ శతాబ్దపు మొదటి ఇరువదియైదు సంవత్సరము లలో మహానుభావులగు కె. వి. శ్రీనివాస అయ్యంగారు మహాదాతలగు ఆది అండ్ కో వారి సహాయమున కొంతవరకు అయ్యవారి కీర్తనలు మేళకర్త క్రమమున జన్యజనకముల పద్ధతిలో ముద్రించుటకు ప్రయత్నించిరి. కాని కారణాంతరములవలన యీ ప్రయత్నము వారి కాంభోజి జన్యమగు సురటిరాగమువరకు మాత్రము అచ్చయి నిలిచిపోయినది. వీరి గ్రంథములయందు చూపిన పద్ధతి కొంతవరకు ప్రౌఢముగా నుండి విద్వాంసులగువారికి విశదము కాగల రీతిని యున్నది. వారి ప్రతి పదార్థము, టీకా తాత్పర్యము, అవతారిక వంటివియు పొందు పరచి మనోజ్ఞముగా వారికి దొరకినంతవరకు రచనలను అపొప్తించియున్నారు.

ప్రస్తుత గ్రంథముల యందు కాలప్రమాణములను లెక్కించుకొనుటకు సులువుగా నుండవలెనని చుక్కలను మాత్రముపయోగించుట జరిగినది. అట్లే క్రియకు నాలుగక్షరముల కాలమున పాడుకొనవలసిన రచనల క్రియకును రెండక్షరములవంతున లెక్కించుకొనుటకు

వీలుగా వ్రాయుట జరిగినది. గమకములను సూచించు ప్రయత్నము ఇందు జరుగలేదు. ఒక రాగమున కీర్తన, కృతి, అభ్యసించిన వారికి అందరి గమకములను ఎత్తిచూపుట అవసరమని భావించుట జరిగినది. అయ్యవారి కీర్తనములలో అనేకములు మధ్యమ కాల పరిధి యందే నడచు నవి యున్నవి. విలంబకాలమున తాళమును లెక్కించుకొనుచు పాడుకొన వలసిన రచనలకును మధ్యమ కాలపు తాళ గణితముననే సూచించినను పాఠమైన వెనుక వారికిష్టమగు కాలప్రమాణ మున తాళమును లెక్కించుకొనవచ్చును గదా! ముఖ్యముగా యీ పద్ధతి విద్యార్థులకు సులభముగా నుండునని భావించి యిట్లు వ్రాయుట జరిగినది.

సుమారు నాలుగైదు దశాబ్దముల వెనుక ఊహించిన నా పథకములకు స్థిరమగు రూపమున నేటికి అవతరింప జేయుటకు నాకు తోడ్పడిన తిరుమల తిరుపతి దేవస్థానముల వారికి తి.తి.దే.ల నిర్వహణాధికారి శ్రీ పి. వి ఆర్. కె. ప్రసాద్ I. A. S. గారికిని యింకను యిట్టి మహత్కార్యములను కొనసాగించునపుడు సందర్భోచితములగు సూచనలిచ్చి తోడ్పడిన మిత్రులనేకులకును, నాకు పాఠము లేని కీర్తనలను చెప్పి వాటిని సేకరించుకొనుటకవకాశముల నిచ్చిన అనేకులగు విద్వాంసులకును, నా విద్యా గురువులై తమిళ తెనుగు భేదములేక, కన్న తల్లి వలె నన్నాదరించి ప్రేమతో తన వద్దనున్న రచనలన్నిటిని నాకు చెప్పి, ఎప్పటికైనను వీటిని భద్రముగా నుంచి పదిమందికి పనికివచ్చెడి విధముగా చేయగలవని యెద్దైన చేయుమని ఆశీర్వదించి నన్ను తీర్చిదిద్దిన కీ. శే సీతామహాలక్ష్మి అమ్మాళ్ గారికి, వారి భర్త శ్రీ పద్మనాభ అయ్యర్ గారికి, నా ప్రథమ గురువులగు కీ. శే. బ్రహ్మశ్రీ ఆదిరాజు నరసింహ మూర్తిగారికి, యింకను అనేకులగు పెద్దలకును కృతజ్ఞతలు చెప్పుకొనుచున్నాను.

కొన్నికొన్ని పనులు చేయునప్పుడు ఆ పనులకు భవిష్యత్తు నందు కలుగబోవు విలువలను, అవసరములను మనమూహింపజాలము నేను రచనలను సేకరించు చుండు నపుడు నాలుగైదు దశాబ్దముల తరువాత వీనిని గ్రంథ రూపమున వెలువరించ గలిగెడి భాగ్యమును పొందుదునని ఊహించిన వాడను, కాను గనుక, ఎవరి వద్దనుండి ఏయే రచనలు సంపాదించితిని, వారి గురువు లెవరెవరు. వారి సంప్రదాయములేవి యను విషయములను సేకరించుట యందు శ్రద్ధ చూపించకుండ నుంటిని.

నిజమునకు నేను స్వహస్తముతో వ్రాయుట, నాకు గలపాటి దృష్టితో చదువుట జరుగుచున్న కాలములో దీనిని ముద్రించుటకు నేడు వచ్చిన యవకాశములు రాలేదు. పూర్తిగా నాకు గల వ్రాయుట, చదువుట అను యీ శక్తులు పోయిన వెనుక యిట్టి పనులు చేయ వలసిన యవసరము యేర్పడినవి. నాకడ గల గ్రంథమును ఎటులైనను పరిష్కృతమగు వ్రాత

ప్రతులుగా నిలుపుదమను నుద్దేశ్యముతో మా తమ్ముని కుమార్తెలు చి॥సౌ॥ భోగులాంబ చి॥సౌ॥ భరణి, నా కుమార్తె చి॥సౌ॥ సుబ్బలక్ష్మి నాకడ విద్యనభ్యసించుటకు వచ్చిన చి॥సౌ॥ కాంత, కుమారి చి.సౌ. కౌశికరేఖ మొదట నన్ను ఒప్పించి వ్రాసెడి, చదివెడి పనులు వారుచేయుచు, క్షేత్రజ్ఞులవారి పదములు, రామదాసులవారి కీర్తనములు, త్యాగరాజస్వామివారి కీర్తనలు నారాయణ తీర్థులవారి తరంగములు కొంతవరకు అన్నమాచార్యులవారి కీర్తనలు మొదలగునవి వ్రాతప్రతులు సిద్ధపరచిరి. క్షేత్రజ్ఞులవారి పదములు, రామదాసు కీర్తనలు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు శ్రీ కె. ఆర్. పరమహంస ప్రత్యేకాధికారిగా వున్నకాలమున ముద్రించిరి.

తిరిగి తిరుపతి దేవస్థానముల వారితో పరిచయము ప్రారంభమై వారికి తెలిసి, నాకడ గల అన్నమాచార్యులవారి రచనలను సంపుటములుగా ప్రచురించుటకు అనుజ్ఞ దొరకినది. మొదటి రెండు సంపుటములు వెలువడిన తదుపరి మన సంస్కృతికి ప్రతీకలై, భక్తిరస పూరితము లగు త్యాగరాజస్వామివారి కీర్తనలు, నారాయణ తీర్థులవారి తరంగములు, మరుగునపడిన ఇతర వాగ్గేయకారుల రచనలు కూడ అచ్చువేయుటకు తి. తి. దే. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ I. A. S. గారు దయతో అనుమతించిరి. అంతవరకు అరకొరగా పడియున్న సంగీత సరస్వతిని తిరిగి యలంకరించి వెలికి తెచ్చుటకు నా శిష్యురాండ్రు కొందరు పూనుకొన్నారు. చి సౌ. బి. కె మల్లేశ్వరి అయ్యవారి కీర్తనములకు అవతారికను తీర్చిదిద్దుట యందు నాకు తోడ్పడినది. అట్లే స్వరపరచునపుడు, అయ్యవారి కీర్తనలకు స్వరలిపి వ్రాయు టలో ఓర్పు, నేర్పులతో సహకరించినది చి సౌ. హైమవతి.

చెప్పినవి చెప్పినట్లు వ్రాయుచు తమకు తోచిన సందేహములను తీర్చుకొనుచు గ్రంథ ములను నిర్దుష్టముగా వ్రాయుట యొక యెత్తు. ఇట్లు వ్రాసిన ప్రతులలో తుడుపులు, మార్పులు, చేర్పులు గమనించుచు తిరిగి ముద్రణకు సరియగు ప్రతిని సిద్ధము చేయుట మరియొక యెత్తు. వందలు వేలు పుటలు గల నా గ్రంథములను సర్వాంగ సుందరముగా తీర్చిదిద్ది వెలికి తెచ్చుట యందు చిన్నతనము నుండియు నాకు తోడునీడగా నుండి నా కన్నులును చేతులును తానేయై నిస్వార్థములగు భక్తి శ్రద్ధలతో నీడవలె నన్నంటి చేయుచున్న నా సోదరుడు చిరంజీవి వాద్రేవు పురుషోత్తమునకు భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుడు సమస్త సౌభాగ్యములను ప్రసాదించుగాక యని ప్రార్థించుచున్నాను.

నా గ్రంథముల యందలి సాహిత్య భాగములను పరిచూచి నన్ను తన యాప్త మిత్రునిగా భావించుచు సహాయపడుచున్న కళాప్రపూర్ణ, శతాధిక గ్రంథకర్త, విఖ్యాత రచయిత

యగు చిరంజీవి రావూరి భరద్వాజను శ్రీ వేంకటేశ్వరుడే యగు రామభద్రుడు ఆశీర్వదించి ఇతోధికములగు ఖ్యాతి, గౌరవ సంపదల నిచ్చుగాక యని ప్రార్థించుచున్నాను.

నేడు సంగీతమునందు ఎన్నియో పరిణామములను మనము గమనించుచున్నాము. అట్లే మహావిద్వాంసులు, గాయకులు, వాదకులు వీరియందును సహృదయత పెరుగుచున్నది. ఈ గ్రంథములను రూపొందించునపుడు కొన్ని దశాబ్దములపాటు నిలిచి యుండెడి యీ గ్రంథములను గురించి నాటి విద్వాంసులు ఎట్లు భావించిరని ఎవరికైన ప్రశ్న ఉదయించినచో దానికి సమాధానమిచ్చుటకు మార్గమేద్దియని యోచించి, నేటి వర్ధిష్ణు కళాకారులు, వయసులో నా కన్న చిన్నవారైనను దేశ విదేశముల యందు పేరు ప్రఖ్యాతులను సంపాదించుకొనిన వారును ఐన చిరంజీవులకు యీ గ్రంథములను పంపి వారివారి యభిప్రాయములను లిఖిత పూర్వకముగా గైకొని ఈ గ్రంథముల యందు పొందుపరచితిని. అందు ఒకరిద్దరు నాకు గురుతుల్యులు. అట్టి వారును ఆశీర్వచన పూర్వకముగా తమ అభిప్రాయములను అందించిరి.

ఈ గ్రంథములయందు తమ పరిశీలనాత్మకములగు భావములను వ్యాస రూపమున అందించిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు శ్రీ అవుల సాంబశివరావు గారికి, కోరినంతనే ప్రథమ సంపుటమును ఆమూలాగ్రము పరిశీలించి తమ అమూల్యములైన అభిప్రాయములను అందించిన కళాప్రపూర్ణ ఈమని శంకరశాస్త్రిగారికి, తి. తి. ఆస్థాన విద్వాంసులు శ్రీనూకల చిన సత్యనారాయణ, చి. సౌ. శ్రీరంగం గోపాలరత్నం, శ్రీదోశ్కా శ్రీరామమూర్తి, శ్రీ నేదునూరి కృష్ణమూర్తి, డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణగార్లకు పండిత పక్షపాతము, పద్యావ సంపద, న్యాయవిమర్శనా దృష్టి మొదలగు సద్గుణములను ఇతోధికముగా శ్రీ వేంకటేశుడగు రామచంద్రుడు ప్రసాదించి మన సంస్కృతిని చిరస్థాయిగా నుంచుటకై వారు చేసెడి మంచి పనులను నిర్విఘ్నముగా సాగునట్లు చేయుగాక అని ప్రార్థించుచున్నాను.

కీర్తనములను సేకరించుటయందు నాకు తోడ్పడిన అనేకమంది విద్వాంసులతో చిరంజీవి ఆకెళ్ళ మల్లికార్జునశర్మ (వాయులీన విద్వాంసులు,) చిరంజీవిచల్లా కృష్ణమూర్తి శాస్త్రి (గాత్ర, వాయులీన విద్వాంసులు) శ్రీ పి. కుప్పుస్వామి అయ్యర్ (వాయులీన విద్వాంసులు) ముఖ్యులు. వీరియందు అయ్యవారి కృపా కటాక్షము, రామభద్రుని దయ ఇతోధికముగా ప్రసరించి యింకను వారు కళాసేవ చేయుటకు ఆయురారోగ్యైశ్వర్యములను ప్రసాదింతురు గాక. గ్రంథములను అత్యంత సుందరముగాను అతిశీఘ్రముగతిని ముద్రించి అందించిన నాట్యకళ ముద్రణాలయము వారికి, తి. తి. దేవస్థానముల సంపాదకులు శ్రీ కె. సుబ్బారావు గారికి, పి. ఆర్. ఓ. శ్రీ రావుల సూర్యనారాయణమూర్తిగారికి, తదితర అధికారులకు, ఇటువంటి మహత్కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని పద్మావతి సమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక.

కొన్ని కొన్ని మహత్తరములైన పనులు చేయునప్పుడు ఎంత శ్రద్ధాభక్తులతో పర్యవేక్షించు కొన్నను అక్కడక్కడ చిన్న చిన్న లోపములు, తప్పులు, పొరపాట్లు దొరలుట అనివార్యము. ఇట్టివి ఒక చేతిపై జరుగుట మరియు కష్టము. సుమారు పది పన్నెండు సంపుటములకు పైగా ఒక్కొక్కటి సుమారు ఐదువందల పుటల గ్రంథములను ముద్రించవలెనన్న, వ్రాతప్రతులు ఎన్నిపుటలు వ్రాయవలసి యుండునో సాధారణులకు ఊహించుటయే కష్టము. ఒకరు వ్రాసినది మరియొకరు చదివి, ఇది శ్రోత్రకారు చదివినను సరిగా అవగాహన యగుటకు వీలుగా నున్నదా-యనునది చూచుకొనవలెను. అప్పుడు ఆ ప్రతిగొల శుద్ధప్రతి ముద్రణశాఖకు అందించుటకు వీలుగా మరియొక ప్రతిని సిద్ధపరుచవలసియున్నది. ఇట్లు ముద్రణశాలకు వెళ్ళిన ప్రతినుండి పదిహారు పేజీలు కల ఫారములు ఒక్కొక్కటే సరిచూచుటకు పంపగా వాటిని సవరించి సరిచూచు చుండవలెను. సరిచూచి పంపిన వెనుక అచ్చైన శుద్ధ ఫారములు ఒక్కొక్క ప్రతిగా వచ్చుచుండును. ఇది తిరిగి సరిచూచి తప్పొప్పుల పట్టికను తయారు చేయవలసి యుండును. ఒక గ్రంథమును వెలికి తెచ్చుటయందు, యింతటి సాంకేతిక తతంగముండును. ఇంకను యిట్టి కార్యములు కొన్ని సంవత్సరముల నుండి సంపాదించిన విషయములను క్రోడీకరించి వెలువరించి వలసినవిగా నున్నచో ఇందు మనకు సహాయము చేసిన వ్యక్తులను పేరు పేరు వరుసలతో జ్ఞప్తి యందుంచుకొని కృతజ్ఞతలు చెప్పుకొనుట కొంత కష్టసాధ్యమే. అందునను చెప్పుట, చదివి వినిపించుకొని వినుట తప్ప వేరు విధముగా చెయ్యజాలని నావంటి వారికి ఇట్టి తప్పులు దొరలుట మరియును సహజము. సహృదయులు గ్రంథముల యందలి ఉపయోగములకు గమనించి ఆనందింతురుగాక. కృతి కీర్తనములను పాడుకొనెడి యంతస్తుకు పెరిగిన విద్యార్థులకు స్థాయి గుర్తులు, కాలపు గుర్తులు, హ్రస్వ దీర్ఘాక్షరములు అచ్చుపడుటయందు పొరపాట్లు దొరలినను వానిని దిద్దుకొని సరిచేసుకొను సామర్థ్యము గలిగియుందురు కదాయని తప్పొప్పుల పట్టికను ప్రత్యేకముగా తయారుచేసి ఇందు చేర్చలేదు.

చెదురుమదురుగా పడివున్న కీర్తనల పాఠాంతరములు సరిచూచుకొనుటకు, సాహిత్యముల యందలి స్ఖాలిత్యములను, అస్తవ్యస్తములను పరిష్కరించుకొనుటకును నాకు తోడ్పడిన గ్రంథముల పట్టికను ఈ గ్రంథము చివర చేర్చియున్నాను. మహానుభావులగు ఆయా గ్రంథ కర్తలకు నా కృతజ్ఞతాపూర్వక వందనములు.

విద్యార్థులు, విద్వాంసులు, సహృదయులు, రసికజనులు యీ గ్రంథములనుపయోగించుకొని అయ్యవారి కృపకు పాత్రులగుదురుగాక.

—డాక్టర్ మంచాళ జగన్నాధరావు

కర్ణాటక సంగీత ప్రయోక్త (రిటైర్డ్)
ఆకాశవాణి, హైదరాబాద్

# గమనిక

1. స్థాయి గుర్తు :

మంద్ర తారస్థాయిలను సూచించుటకు స్వరములకు పైన, క్రింద చుక్కలను పెట్టుట జరిగినది.

ఉదా॥ స ని ధ ప - - - మంద్రస్థాయి

స రి గ మ - - - తారస్థాయి

ఇట్లు చుక్కలతో చూపని స్వరములు మధ్యస్థాయి యందలివని గుర్తించవలెను.

2. కాల ప్రమాణము .

దీర్ఘాక్షరమునకు ప్రక్కగా ఎన్ని చుక్కలున్న అన్ని అక్షరముల కాలము ఆదీర్ఘాక్షరము నిలుప వలెనని గుర్తించవలెను.

ఉదా॥ పా ; - ఇది మూడక్షరముల దీర్ఘము.

ఇట్లే ఆవర్తనమునకు ముందు చూపిన చుక్కల సంఖ్యను గుర్తుంచుకొని అన్ని అక్షరములను వదలి ఎత్తుగడ యనునది గమనించవలెను.

ఉదా॥ - - - గ మ గా రి | పా - -

అనగా మూడక్షరములు వదలి ఎత్తవలెనియు, పర గణ్యమునందు దీర్ఘాక్షరము తోక రెండక్షరములు నిలుపుమనియు యర్థము.

3. ఆది తాళము

క్రియకు రెండక్షరముల వంతున నడిచెడి మధ్యమకాల ప్రమాణముగల తాళమునందే యిందలి రచనలన్నియు వ్రాయబడి యున్నవి. ఇట్లు చేయుటవలన విలంబకాల కీర్తనములకు సరిపడు కాల ప్రమాణమును మనసునందు నిలుపుకొని లెక్కలు కట్టుకొను భారము కొంత తగ్గి సులభముగా పాఠము చేసుకొనుటకు వీలుండునని తలచి అట్లు చేసితిని. ఆయా రచనలను గమనించినచో యిది తెలియగలదు.

సాధారణముగా యిప్పుడు వచ్చుచున్న సంగీత గ్రంథములలో కనబడుచున్నట్లు స్వరములకు క్రిందుగా గాక పైన ఒక గీత యుంచినచో పాడెడి వేగమునకు రెట్టింపనియు రెండు గీతలుంచినచో ఆ రెట్టించిన కాలమునకు రెట్టింపనియు గుర్తించవలెను.

ఉదా॥ గ మ గ మ ప ద ని స ని ద పా - |

యిట్లు చూపినచో ఎనిమిదక్షరములు గల ఆదితాళమందలి లఘువునందలి నాలుగు క్రియలగుచున్నవి.

౪ రూపక తాళము :

ఇందుగల ఆరు క్రియలను ఆరక్షరముల కాలముగనే పరిగణించుట జరిగినది.

ఉదా॥ స స రి గా - || మ ప ధ ప ప ధ గ గ రి ||

౫ చాపు లేక త్రిపుట తాళము :

ఏడు క్రియలను ఏడక్షరములుగా చూపుట జరిగినది.

ఉదా. - - గ మ | సా మా || గ రి | స ని ని ధ నీ - | సా - - ||

ఇట్లు వచ్చునప్పుడు రెట్టింపు కాలము రావలసి వచ్చినచో క్రియకు రెండక్షరముల వంతున పై కాలపు గీతలతో చూపుట జరిగినది.

౬. ఝంపె తాళము :

ఇందుగల క్రియలైదింటికిని ఐదక్షరముల వంతుననే వ్రాయుట జరిగినది. చాపు, త్రిపుట, రూపకములకు వలెనే కాల ప్రమాణమును రెట్టించవలసిన సందర్భములను పై కాలపు గీతలతో సూచించుట జరిగినది.

కీర్తనములు వ్రాయునపుడు పల్లవులకు, అనుపల్లవులకు, గల సంగతులను కొంత విస్తృతముగనే వ్రాయుట జరిగినది. అయ్యవారి కీర్తనముల యందు చాలవరకు చరణము నందలి రెండవ ఖండము అనుపల్లవి వలెనుండుట అందరికిని తెలిసిన విషయమే, కాని సాహిత్యాక్షరములను అవస్త్రపు క్రియలయందెట్లు సర్దుబాటు చేయవలెనో సూచించుటకు గాను అనుపల్లవియందు గల వీలైనన్ని సంగతులకు స్వరములు వ్రాసి సాహిత్యము సమరించి చూపుట జరిగినది. తక్కిన సంగతులయందు సాహిత్యము యిట్లే సంపకము చేసుకొని పాడుకొనవచ్చును.

పల్లవి, అనుపల్లవి, చరణముల యంత్యములందు నిలుపు సూచించబడినది. ఇది సూచన మాత్రమే, వారి వారి మనోభావములకు తోచిన విధముగా నిలుపులు చేసుకొనవచ్చును. కొన్ని రచనలయందు, ముఖ్యముగా దివ్యనామ సంకీర్తనల యందు చరణము లెక్కువగా నున్నవి. ఒక్కొక్క చరణమునకున్నూ సాహిత్యాక్షరములను క్రియల యందునుంచు, కొనుచు స్వరములు వ్రాయుటకు ప్రయత్నించినచో గ్రంథములయందు పుటల సంఖ్య వందల నుండి వేల సంఖ్యకు పెరుగవచ్చునను భయముతో ఒక్క చరణమునకే స్వరమును చూపుట జరిగినది. తక్కిన చరణముల భావమెరిగి మొదటి చరణము వలెనే పాడుకొనవచ్చును.

—పండిత సంపత్కుమార శర్మ

# త్యాగరాజ స్వామి

'గిరిరాజసుత తనయ', 'సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మాకు తండ్రి', 'దొరకునా యిటువంటి సేవ' అను కీర్తన మూడవ చరణములో 'రామ బ్రహ్మతనయుడౌ త్యాగరాజు'. అని 'నౌకా చరిత్ర'లో "కాకర్లాంబుధి చంద్రుడు, శ్రీకరుడగు త్యాగరాజు చిత్తనివేశ (పద్యం)" యీ విధంగా తన వంశం గురించి, తాతగారిని గురించి, తల్లిదండ్రులను గురించి, త్యాగరాజ స్వామివారే చెప్పుకున్నారు. క్రీ. శ. 1600 ప్రాంతంలో త్యాగరాజు ముత్తాతగారైన కాకర్ల పంచనద బ్రహ్మంగారు కంభం తాలూకాలోని కాకర్ల అనే గ్రామం నుండి తంజావూరి దగ్గర నున్న తిరువాలూరు అను పుణ్యక్షేత్రమునకు వెళ్ళి యుండిరి. ములకనాటి వారు, భారద్వాజస గోత్రులు, వేదశాస్త్ర పురాణాదులయందు నిపుణులు ఐన పంచనద బ్రహ్మముగారి ఐదుగురు పుత్రులలో కనిష్ఠుడగు గిరిరాజ బ్రహ్మముగారు కవి వాగ్గేయకారుడు. తంజావూరును పాలించిన షాహజీ మహారాజు (క్రీ. శ. 1684–1711) ఆస్థానము నలంకరించిన వాడే గిరిరాజ కవి. గిరిరాజకవి పెక్కు యక్షగానములను రచించెను. వీరికి కూడ ఐదుగురు కుమారులు వారిలో రామబ్రహ్మము గొప్ప విద్వాంసుడు, సుప్రసిద్ధుడు. తంజావూరు సంస్థాన ఆస్థాన వైణికులు వీణ కాళహస్తయ్య కుమార్తె సీతమ్మ, రామబ్రహ్మము గారి పత్ని. సీతమ్మ చక్కని గాయని, పురందరదాసు కీర్తనలు, రామదాసు కీర్తనలు ఎన్నో ఆమెకు కంఠస్థములు. రామబ్రహ్మము గారు గొప్ప పౌరాణికులు కూడ వారి రామాయణ ప్రవచనమును విని ఆనందించి తంజావూరు ప్రభువులు ఆయనకు పశుపతి కోవిల గ్రామమున కొంత భూ వసతిని, తిరువాలూరు గ్రామము నందొక గృహమును బహుమానమిచ్చి సత్కరించెను.

రామబ్రహ్మముగారికి ముగ్గురు కుమారులు, మొదటి యిద్దరు పుత్రులు. చిన్నతనము నుండి చెడు సహవాసములకు లోనై అల్లరి చిల్లరి పనులు చేయుచు తల్లిదండ్రులకు మనస్తాప కారకులై యుండిరి. అట్టి సమయములో తిరువాలూరిలో వెలసియున్న త్యాగరాజ స్వామి దంపతులకు స్వప్నమున కనపడి తమకు కలుగబోవు మూడవ కుమారుడు తమ వంశమును పావనము చేయు మహాభక్తుడు, గొప్ప వాగ్గేయ కారుడు, నారద వాల్మీకి, సరస్వతుల అంశమున జన్మించునని, అతనికి తన పేరు పెట్ట వలసినదని చెప్పి అంతర్థానమయ్యెనట అట్లే తమకు జనించిన మూడవ కుమారునికి త్యాగరాజస్వామి అని పేరు పెట్టిరి కీ. శ. 1767 మే 4వ తేదీ సర్వజిత్ సంవత్సర చైత్ర బహుళ దశమినాడు త్యాగయ్య జన్మించినట్లుగా పండితులు నిర్ణయించారు.

చిన్నతనము నుంచి త్యాగరాజు భక్తి, దయాపరత్వం, వినయ విధేయతలు, విద్యాభ్యాసము నందాసక్తి కలవాడై తల్లితండ్రులకు అమితానందము కల్గించెను. కాని పెద్ద

కుమారుల అగడాలకు తిరువారూరులో వుండలేక, దగ్గరలోనే వున్న పంచనద క్షేత్రమయిన తిరువయ్యారు చేరినారు. ఇచ్చట కూడ తంజావూరు నేలుచున్న తులసింగ మహారాజుగారు రామబ్రహ్మం గారిని ఆదరించి తిరుమంజన వీథియందొక గృహమునిచ్చిరి. బాల్యము నుండి తల్లి, త్యాగయ్యకు పూజా సమయములలో జయదేవుని అష్టపదులు, పురందరదాసు, రామదాసు కీర్తనలు, తాళ్లపాక అన్నమాచార్యుల వారి సంకీర్తనలు నేర్పి, పాడిస్తూ వుండేవారట. సంస్కృతాంధ్రములను తండ్రి గారి వద్ద నేర్చుకొని పాండిత్యము సంపాదించి కొంతకాలానికి ఆయనే స్వయంగా కీర్తనలు వ్రాయడం ప్రారంభించాడట. ప్రతిరోజూ పూజా సమయంలో యింటిలోని గోడలమీద దివ్యనామ సంకీర్తనలు వ్రాస్తూ పాడు తూండడం రామబ్రహ్మంగారు చూచి, వాటిని జాగ్రత్తగా వ్రాసుకొని విద్వాంసులకు చూపగా, వారు త్యాగయ్య భక్తి, కవితాశక్తికి మెచ్చుకొని ఆ కీర్తనలను గ్రంథంగా వ్రాసి వుంచమని సలహా యిచ్చారట. త్యాగయ్య పాడేతీరు, కంఠము మనోహరంగా వుండటం చూచి తులజాజీ మహారాజు ఆస్థాన విద్వాంసులు శొంఠి వెంకట రమణయ్యగారి వద్ద శిష్యునిగా ప్రవేశ పెట్టిరట. ఏకసంత గ్రాహియైన త్యాగయ్య గురువుగారి దగ్గర ఒక్క సంవత్సరంలో నేర్చుకొన వలసినదంతా నేర్చుకున్నాడట. వీణ కాళహస్తయ్య త్యాగయ్యకు తాతగారు. వీరివద్ద చాలా సంగీత గ్రంథాలుండేవి. త్యాగయ్య ఆ గ్రంథాలన్నీ చదివి మననం చేసుకొన్నాడు. ఇలా వుండగా రామకృష్ణానందస్వామి అనే మరుద నల్లూరు మత సన్యాసివచ్చి త్యాగయ్యకు నారదోపాస్తి మంత్రం ఉపదేసించారట. తిరువయ్యూరు లోని పంచనదీశ్వరాలయం వద్ద ఆ మంత్రాన్ని త్యాగయ్య పునశ్చరణ చేయగా ఒకనాడు నారదుడే యతి వేషంలో త్యాగయ్యకు దర్శనమిచ్చి 'స్వరార్ణవ' మనే సంగీత గ్రంథాన్ని, 'నారదీయము'నే మరో సంగీత గ్రంథాన్ని యిచ్చి అంతర్థానమయ్యారట.

త్యాగయ్యకు 18వ యేట పార్వతమ్మ అనుకన్యతో వివాహము జరిగింది. ఆ తర్వాత రెండేళ్లకే త్యాగయ్య తండ్రి గారైన రామబ్రహ్మంగారు పరమపదించారు. అటు పిమ్మట ఐదేండ్లకు భార్య పార్వతి మరణించగా ఆమె చెల్లెలు కమలాంబను త్యాగయ్యకిచ్చి ద్వితీయ వివాహం జరిపించారు.

త్యాగయ్య రెండవ అన్నగారైన రామనాథము చిన్న తనముననే మరణించెను పెద్దన్నగారైన పంచాప కేశునికి జపేశుడని నామాంతరము. తండ్రి మరణానంతరం జపేశుడు, త్యాగయ్య వేరుపడి, పిత్రార్జితమైన యింటిలోనే చెరిసగం భాగములోనూ వుంటూండేవారు. పూజామందిరమునయున్న శ్రీరామ పంచాయతన విగ్రహమును త్యాగరాజు అత్యంత భక్తితో నిత్యము పూజచేయుచు వచ్చిరి.

పరమ భక్తశిరోమణులైన త్యాగయ్య జీవనోపాధికి నరుల కొలువున చేరి పనిచేయుట కిచ్చగించక తంబుర పట్టి, ఒకరిద్దరు శిష్యులు తాళం వేస్తూ వెంటరాగా, రామనామ సంకీర్తనం చేస్తూ గ్రామంలోని గృహస్థులు హృదయ పూర్వకంగా యిచ్చిన బియ్యం, పప్పులు మొదలైన వస్తువులను ఉంఛ వృత్తి చేసి సంపాదించుకొని దేవతార్చనా సంకీర్తనాదుల తరువాత శిష్యులతో కలిసి భుజించేవారట. అన్నగారైన జపేశునకు యిది నచ్చదు రాజాస్థానములో అందరిని మెప్పించేలా పాడి ధనము సంపాదించక మూ తిరిపెపు బ్రతుకు వరించడం చూసి జపేశుడు మండి పడుతూ వుండేవాడు త్యాగయ్యను నానా అగచాట్ల పాలూ చేస్తూ వుండేవాడు. అయితే త్యాగయ్య గారి కీర్తి ప్రాకిన తరువాత వారు చేయు ఉంఛవృత్తి సమయములు గొప్ప దేవోత్సవముల వలె తిరువారూరి వీధులు అలరారుతూ ఊరిలోని గృహస్థులందరూ భక్తి గౌరవాలతో వారి శక్త్యానుసారము సమర్పణలు చేయుచుండిరి వారింట జరుగు రామారాధన మహోత్సవమును చూచుటకు పొరుగూళ్లనుండి వచ్చుచుండెడి భక్త జనులకు కూడ భోజనముల నిడుచుండిరి. ఈ విధంగా ఉంఛవృత్తితో నిత్యరామ సంకీర్తనలతో నలభై యేండ్లు గడిచాయి.

త్యాగరాజు సంగీత సాహిత్య, వేద పురాణేతిహాస, జ్యోతిష, గణిత శాస్త్రములందు మంచి పాండిత్యము సంపాదించిరి. సంగీతంలో వీణ, కిన్నెర మొదలగు వాద్యములలో భూలోక నారదులనెడి కీర్తిని పొందిరి సంగీతమునందే కాక వీరికి జ్యోతిష గణిత శాస్త్రాదులలో కూడా అనేకమంది శిష్యులుండెడివారు.

త్యాగయ్యగారి కీర్తి దేశం నలుమూలలా వ్యాపించింది. ఆనాడు విద్వాంసులు, గాయకులూ త్యాగయ్యగానం విని తరించాలని తహతహలాడేవారు రాజాస్థానములవారు వీరిని ఆహ్వానించి, ఆశ్రయమిచ్చి అపూర్వ సన్మానాలు చెయ్యాలని అభిలాష చూపేవారు. తాతగారి కాలంనుండీ మిత్రులైన ప్రభువులు తంజావూరు మహారాజు, రెండవ శరభోజీమహారాజు అమూల్యములైన కానుకలు పంపుతూ తమకొలువు పావనం చేయవలసిందిగా కబురుపంపినారు. ఈ మంచి అవకాశానైనా తమ్ముడు జారవిడువకుండా స్వీకరిస్తాడని ఆశపడ్డాడు, అన్న జపేశుడు. కాని నిరాడంబరజీవి, మహాయోగి, జ్ఞాని అయిన త్యాగయ్యగారు యీ ప్రలోభాలకు లోనుగాక రాజాహ్వానాన్ని తిరస్కరించారు.

తన ఆహ్వానాన్ని మన్నించనందుకు కోపగించి శరభోజీ మహారాజు ఇద్దరు దండనాథులను తిరువయ్యారు పంపించారు వారు వెళ్ళగానే రాజుగారికి విపరీతమైన కడుపునొప్పి కలిగి చికిత్సకు లొంగలేదు. తిరిగి ఆ దండనాథులను వెనుకకు తిరిగి రావలసినదని ఆజ్ఞ యివ్వగానే కడుపునొప్పి మటుమాయమయిందట అప్పుడు శరభోజీమహారాజు తన తప్పును గ్రహించి అట్టిమహానుభావులను అవమానించవలదని తనకు మంచి గుణపాఠము జరిగినదని యెంచి, తానే స్వయముగా

తిరువయ్యారుకు పోయి త్యాగయ్యగారి గానమాధుర్యాన్ని విని తరించేరట. ఇటువంటి వే ఎన్నో మహిమాన్విత సంఘటనలవల్ల త్యాగరాజు మహాపురుషుడైన భక్తుడని ఆయనకీర్తి లోకమంతటా వ్యాపించింది.

కూటికి, గుడ్డకు అక్కరకురాని తమ్ముని రామపూజపై విసుగుచెంది అన్నజపేశుడు త్యాగయ్య పూజించుకొనే రామపంచాయతన విగ్రహాలను రహస్యంగా తీసుకుపోయి కావేరిలో పారవేసెనట. త్యాగయ్య తెల్లవారిలేచి తెలిసికొనెను. ఆ సంఘటన త్యాగయ్యగారి రామభక్తిని మరింత అధికంచేసిందిగాని తగ్గించలేదట. నిశ్చలభక్తితో దీనుడై రాముని అనేక రీతుల ప్రార్థించి, బతిమాలి వేడుకున్నారట కొన్నాళ్ళకు రాముడే కలలో కనపడి విగ్రహాలు కావేరినదిలో ఫలానా ఘట్టంలో దొరుకుతాయని చెప్పినట్లు త్యాగయ్య ఘట్టానికి పోయి వెదుకగా ఆ విగ్రహాలక్కడ లభించినట్లు చెబుతారు. అన్నగారు తనను ఎట్టి ఇబ్బందులకు గురిచేసినా, వారిపై త్యాగయ్యకు మాత్రం భక్తిగౌరవాలు వుంటూనే వచ్చాయి ఒకసారి అన్న అస్వస్థుడై ఆపదలో వుంటే త్యాగయ్య తన ఆరాధ్యదైవమైన శ్రీరామచంద్రుని అనేకవిధముల ప్రార్థించినాడనియు, ఆ వెంటనే జపేశునికి స్వస్థతచేకూరి, మనను మారి క్రమముగా రామభక్తుడైనాడనియు చెప్పుదురు.

త్యాగయ్యగారికి రెండవ భార్యయైన కమలాంబవలన సీతాలక్ష్మి యను కుమార్తె కలిగినది తరువాత త్యాగయ్య శిష్యులను వెంటపెట్టుకొని క్షేత్రదర్శనానికి బయలుదేరి కాంచీపురము. తిరువొత్తియూరు, కోవూరు, నాగులాపురం, తిరుపతి, పుత్తూరు, కంచి, వాలాజీపేట, శ్రీరంగం, నాగపట్టణం, తపస్తీర్థం, ఘటికాచలం మొదలైన అనేక క్షేత్రాలను దర్శించి అక్కడి వేల్పులను సేవించుకొని. కొన్నిచోట్ల కొన్నినాళ్ళు ఆగుతూ అనేక ఆశ్చర్యకరమైన అనుభవాలకు లోనైనారు.

చరమకాలంలో త్యాగయ్యగారి కీర్తి మహావాగ్గేయకారునిగా, పరమభక్తాగ్రేసరునిగా ఉన్నతశిఖరాలను చేరింది, క్రీ. శ. 1847 సంవత్సరం పుష్యశుద్ధ దశమినాటిరాత్రి ఆయనకు ఒక స్వప్నం వచ్చింది. ఇంక పదిరోజులలో భౌతికదేహం చాలించి, పరమాత్మసాయుజ్యం కలుగుతుందని ఆయనకు ఆ కలలో ప్రబోధం కలిగింది. ఆ మరునాడు పుష్యశుద్ధ ఏకాదశి త్యాగయ్యగారు సంకీర్తనవేళ సమావేశమైన శిష్యబృందాన్ని, పురజనులను 'పుష్యబహుళ చతుర్థినాడు ఒక అద్భుతం జరుగగలదు. మీరందరును తప్పకరండని' ఆహ్వానించారట పుష్యబహుళ చతుర్థినాడు పరమహంస బ్రహ్మానందేంద్రస్వామి ఆధ్వర్యమున సన్యాసాశ్రమం స్వీకరించారు. వారి సన్యాసాశ్రమనామం నాదబ్రహ్మానందస్వామి అక్కడ సమావేశమయిన వారందరితో రేపటి ఉదయం 11

గంటలకు శ్రీరామచంద్రమూర్తి నన్ను తన కడకు తీసుకొనిపోవుదురని చెప్పి 'ఈ క్షణంనుంచీ భజనగోష్టి ప్రారంభించ'మని ఆజ్ఞాపించారు తిరువయ్యారు అంతటా యీవార్త వ్యాపించింది. మర్నాడు ఉదయం 11గంటలకు యోగసమాధిలో కూర్చున్న నాదబ్రహ్మానందస్వామి కపాలము నుండి దివ్యతేజస్సు పైకిపోయి పరమాత్మలో లీనమయింది

శ్రీత్యాగరాజస్వామివారిని వారి శిష్యులు. తిరువాయూరు పౌరులు అతి భక్తిశ్రద్ధలతో కావేరి ఒడ్డున సమాధిచేసి వారికోరిక ననుసరించి బృందావనము నేర్పరచిరి.

## త్యాగరాజస్వామివారి శిష్యులు :

సంగీతవిద్యలో అయ్యా భాగవతులు, వాలాజీపేట వెంకటరమణ భాగవతులు, మానాంబు చావడి వెంకటసుబ్బయ్యర్, తిల్లస్థానం రామయ్యంగర్, తంజావూరిరామారావు, లాల్‌గుడి రామయ్య, నైకారపట్టి సుబ్బయ్య, ఉమయాల్పురం కృష్ణభాగవతులు, సుందర భాగవతార్, సోజిరిసీతారామయ్య, మనవరం నీలకంఠయ్య, తిరువత్తియూర్ వీణకుప్పయ్య గణేశయ్య, వెంకటాచలపతి భాగవతార్, సుబ్బరాయశాస్త్రి మొదలగువారు శిష్యులు.

వీరిలో వాగ్గేయకారులైనవారు. వీణకుప్పయ్య కృతులను వర్ణాలను రచించారు. శ్యామశాస్త్రిగారి కుమారుడు సుబ్బరామశాస్త్రి కృతులను వర్ణాలను రచించారు. మానాంబు చావడి వెంకటసుబ్బయ్య కృతులను, రాగమాలికలను రచించారు వాలాజీపేట వెంకటరమణ భాగవతులు, వాలాజీపేట కృష్ణస్వామిభాగవతులు యిద్దరూ కృతులను, వర్ణాలను, స్వరజతులను రచించారు

త్యాగయ్యగారి శిష్యులలో ప్రసిద్ధ సభాగాయకులైనవారు ఉమయాల్పురం కృష్ణ భాగవతులు, సుందరభాగవతులు, గోపి దశివన్. సభాపతిశివన్, తంజావూరు రామారావు తిల్లస్థానం రామయ్యంగార్, కన్నయ్యభాగవతులు, అయ్యాభాగవతులు, నెయికరప్పాటిసుబ్బయ్య, నేమంసుబ్రమణ్యయ్య, గణేశయ్య, మనవరం నీలకంఠయ్య, సుబ్బరాయ భాగవతులు, గణేశయ్య, సోజిరిసీతారామయ్య, లాల్గుడిరామయ్య, మొదలైనవారు.

త్యాగయ్యగారి శిష్యులలో మానాంబుచావడి వేంకటసుబ్బయ్యగారి శిష్యులు సునర్ల దక్షిణామూర్తిశాస్త్రిగారు. వీరివి కృష్ణామండలం, వీరిశిష్యులలో ప్రముఖులు శ్రీపారుపల్లి రామకృష్ణయ్యపంతులుగారు. వీరికి ప్రసిద్ధులగు శిష్యులనేకులు గలరు.

త్యాగయ్యగారికి మంత్ర, జ్యోతిషములలో శిష్యులు వాలాజీపేట పొట్టిజోస్యర్, కుంభకోణం ఆరాముదయ్యంగార్.

## కొన్ని కీర్తనరచనా సందర్భములు :

చిన్నప్పుడే పూజామందిరంలో తల్లిగారు పాడే కీర్తనలు వింటూ, భాగవతాన్ని శ్రద్ధగా చదువుకుంటూ, రామపంచాయతన పూజచేస్తూ ఉండడంవల్ల స్వయంగానే కీర్తనలు వ్రాసే అదృష్టంకలిగింది. ఒకనాడు దేవతోడిలో 'నమోనమో రాఘవాయ' అనే దివ్యనామ కీర్తన పాడారు. ప్రతిరోజు అవిధంగా దివ్యనామసంకీర్తనలను వ్రాస్తూ పాడుతూవుండేవారు.

నారదమహర్షి యతివేషంతో వచ్చి స్వరార్ణవము, నారదీయము అనే గ్రంథాలను యిచ్చి అంతర్ధానమైన వెనుక గురువర్యుని గురించి భైరవిరాగంలో 'రాజిల్లువీణగల్గు గురురాయ,' అని, కానడరాగంలో 'శ్రీనారద నాదసరోరుహ భృంగ' అని విజయశ్రీ రాగంలో 'వరనారద నారాయణ' అని స్తుతిస్తూ కొన్ని కీర్తనలను రచించారు. ఈ విషయమునే శంకరాభరణ లోని స్వరరాగసుధారస' అన్న కీర్తన నాల్గవచరణంలో వివరంగా చెప్పారు.

రామతారకమంత్రాన్ని తిరువయ్యూరులోని పంచనదీశ్వరాలయంలో నిష్ఠగా జపిస్తూ 38 సంవత్సరములకు 96 కోట్లు పునశ్చరణ పూర్తిచేశారు అప్పుడు శ్రీరామచంద్రుడు లక్ష్మణ సమేతంగా విశ్వామిత్రయాగ సంరక్షణచేస్తున్ననాటి రూపంలో ప్రత్యక్షమై ఒక్కక్షణకాలం దర్శనమిచ్చి అంతర్థానమయ్యారు. అప్పుడు ఆనందపారవశ్యులై అఠాణారాగంలో 'ఏలనీదయరాదు', అన్నకీర్తన వారు చూచిన రూపమును చిత్రీకరించినరీతిని వర్ణించారు. మధ్యమావతి రాగంలో అలకలల్లలాడగ 'గని' అనే కీర్తన, యదుకుల కాంభోజిరాగంలో 'శ్రీరామజయరామ' అనే కీర్తనలలో యిదే దివ్యమంగళ విగ్రహాన్ని ప్రప్రథమ దర్శనంలో చెరగని ముద్రవేసిన ఆ రూపాన్ని పదే పదే వర్ణించారని అనిపిస్తుంది. తదాదిగా వాల్మీకి 24 000 శ్లోకాలుగా రామాయణాన్ని రచించిన విధంగా త్యాగరాజ స్వామికూడా 24వేల కీర్తనలను చెప్పారని నానుడి కలదు.

అన్నగారైన జపేశుడు పిత్రార్జితమైన యింటిని రెండుభాగములుగా విభజించి ఉత్తరపువాటా తాను తీసుకొని దక్షిణపువాటా తమ్మునికొప్పించాడని అప్పుడే మధ్యమావతి రాగంలో 'నాదుపై బలికేరు నరులు' అనేకీర్తనతో తన మనోవేదన నంతా ఆ శ్రీరామ చంద్రునికి విన్నవించుకున్నారు. ఇట్లే తమ మనస్తాపమును సౌరాష్ట్రరాగంలోని 'రామరామ గోవింద రక్షించు ముకుంద' అనేదివ్యనామములోకూడా చెప్పుకొని రక్షింపుమని వేడుకున్నారు

'తానెప్పుడూ రాముడు, రాముడు అనే భజనచేస్తూంటాడుగాని తిరువయ్యారులో వెలసిన ధర్మసంవర్ధని దేవిని తలవనేతలవడు' అని కొందరు త్యాగయ్యపైన చాడీలు చెప్పుకుంటూ

కిందలు వేస్తూంటే అవి త్యాగయ్యచెవినిపడి 'కరుణజూడవమ్మా' అనే తోడి కీర్తనలో యీ అప వాదుకు తాను తగనని ఆమెకు విన్నవించుకుంటూ వేడుకున్నారు.

తంజావూరు ప్రభువులు అమూల్యవస్త్రాభరణాది కానుకలను పంపి తమ కొలువుకు ఆహ్వానిస్తే వాటన్నిటినీ తిరస్కరించి 'నిధిచాలా సుఖమా--రాముని సన్నిధిసేవ సుఖమా' అనే కల్యాణిరాగకీర్తనపాడి రాజాహ్వానాన్ని కానుకలను నిరాకరించారు. ఆ నిరాడంబరజీవి, మహాయోగి.

అలాగే త్యాగయ్యగారి శిష్యులైన కన్నయ్య భాగవతులు మొదలైన వారిద్వారా త్యాగయ్యగారి కృతులను వినిముగ్ధులై తమ ఆస్థానగాయకుడైన వడివేలుద్వారా తిరువాంకూర్ మహారాజు, ఆహ్వానాన్ని పంపినప్పుడు పాళగ భైరవిరాగంలో 'పదవి నీసద్భక్తియు గల్గుటే' అనేకృతి చెప్పినారట.

త్యాగయ్యగారి జీవితంలో తొలిరోజుల్లో ఒకనాడు యింట్లో తినుబండారలన్నీ నిండుకున్నాయి. ఇంటినిండా శిష్యులు, భక్తులు ఎంతోమంది వున్నారు. రాత్రి 11 గంటల వేళ ఒక ముసలిదంపతులు సేవకుని నెత్తిమీద పెద్దమూటతో వచ్చినారు. వారికి తలుపుతెరచి త్యాగయ్య విచారపూరిత వదనంతో అతిథులకు పెట్టడానికి యింట్లో అన్నీ నిండుకున్నాయని చెప్పారట, అందుకావృద్ధుడు విచారం వలదనీ, అన్నీవున్నాయని చెప్పి నౌకరును వంటచేయమని ఆజ్ఞాపించి, దంపతులిద్దరూ త్యాగయ్యగారితో మాట్లాడుతూ కూర్చున్నారట. వంటకాగానే దైవనైవేద్యంచేసి అంతా ఆరగించారు. వృద్ధునిభార్యే అందరికీ వడ్డించింది. భోజనాలయ్యాక కూడా రాత్రి చాలావేపు ముచ్చటించుకొని త్యాగయ్యగారిని గొప్పవాడవౌతావని దీవించి ఆదంపతులు, సేవకుడు కూడా కనబడకుండా అదృశ్యులైనారట అప్పుడు వారు సీతారామాంజనేయులేనని గ్రహించి త్యాగయ్య మోహనరాగంలో 'భవనుత' అనే కీర్తన రచించి స్తుతించినారట.

గంగాతీరమునందున్న రామదాసుడను ఒక భక్తునికి శ్రీరామచంద్రుడు దర్శనమిచ్చి త్యాగరాజు దర్శనార్థము వారివి తిరువైయూరుకు పొమ్మని యానతిచ్చెనట. రామదాసుడును భగవంతుని యానతిప్రకారము తిరువైయారుకు వచ్చి అయ్యావారిని దర్శించి, రామసన్నిధిలో నొకమువాఉ భజనము గానముచేసి తమస్వప్నవృత్తాంతమును, అయ్యగారికిని, సభికులకును దెలిపి వెడలిపోయెనట ఇట్లు తమ గృహమునకు రామభక్తుడు శ్రీరాముని చేతనే ప్రేరేపితులై వలుమారు రాగా జూచి సంతోషముతో 'ఎందరో మహానుభావులు' అనే శ్రీరాగకీర్తన 'విదులకు మ్రొక్కెద' అనే మాయామాళవగౌళ కీర్తనములచే రామభక్తులను కొనియాడి తరువాత శ్రీరామచంద్రుని ధ్యానించి తోడిరాగంలో 'దాశరథీ నీఋణము దీర్పనాతరమా' అను కీర్తనమును

పాడిరట అన్నగారైన జపేశుడు పూజావిగ్రహములను పారవేసినప్పుడు తమ ప్రాణముకంటే ప్రియమగు విగ్రహములు గానరాకయుండుటజూచి పరితపించి కీర్తన పరంపరలుగా తమ ఆవేదనను, ఆర్తిని, మనస్తాపాన్ని వ్యక్తంచేస్తూ వేడుకున్నారు. అఠాణా రాగంలో 'ఏపాపము చేసితిరా రామా.' దేవగాంధారి రాగంలో 'నామొఱాలకింప', కాపి రాగంలో 'అన్యాయము సేయకురా', నభోమణిరాగంలో 'నాయెడవంచన', శంకరాభరణరాగంలో 'మఱియాదగాదురా', భైరవం రాగంలో 'మరియాదగాదురా', మణిరంగు రాగంలో 'రానిదిరాదు', తోడి రాగంలో ఎందుదాగినాడో', హరికాంభోజిరాగంలో 'ఎంతరాని', రీతిగౌళ రాగంలో 'చేరరావదేమిరా', మార్గ హిందోళ రాగంలో 'చలమేలరా', కాంభోజిరాగంలో 'మరి మరినిన్నే', కోకిలధ్వని రాగంలో 'కొనియాడే' శ్రీరంజని రాగంలో 'మారుబల్కకున్నావేమిరా', సారంగ రాగంలో 'ఏమిదోవ', ఆంధాళి రాగంలో 'అభిమానము' హరికాంభోజిరాగంలో 'రామానన్ను', దేవమనోహరి రాగంలో 'కలిగియుండు', శంకరాభరణ రాగంలో 'ఏమినేరము', అభోగిరాగంలో 'నన్నుబ్రోవ', హరికాంభోజి రాగంలో 'ఎందుకునిర్దయ' యదుకులకాంభోజిరాగంలో 'పాహి రామచంద్ర' సురటిరాగంలో 'వేరెవ్వరేగతి' 'రామచంద్రనీదయ' రాగపంజరంలో 'సార్వభౌమ', సరస్వతి మనోహరి రాగంలో 'ఎంత వేడుకొందు', బేగడరాగంలో 'తనవారి తనము', నీలాంబరి రాగంలో 'మాటాడవేమినాతో', ఖమాచ్ రాగంలో 'సీతాపతే', బంగాళ రాగంలో 'సాటిలేదనుచు', శుద్ధసావేరి రాగంలో 'కాలహరణ మేలరా' కోలాహలం రాగంలో 'మదిలోయోచన' ఆహిరి రాగంలో 'ఎదయశ్రీ', సావేరిరాగంలో 'దరిదాపులేక', సుపోషిణి రాగంలో 'రమించువారెవ్వరే', దర్బారు రాగంలో 'రామాభిరామ' జనరంజని రాగంలో 'నాడాడినమాట' షణ్ముఖప్రియ రాగంలో 'వద్దనేవారు', నవనీతం రాగంలో 'లేమిదెల్ప', చంద్రజ్యోతి రాగంలో 'బాగాయెనయ్య', భూషావళిరాగంలో 'తనమీదనే', భవప్రియరాగంలో 'శ్రీకాంతనీ', ధన్యాసి రాగంలో 'నీచిత్తము', దేవక్రియ రాగంలో 'నాటిమాట' అనేకీర్తనలు పాడుతూ మనోవేదన చెందుతూండగా ఒకనాటిరాత్రి స్వప్నమునందు స్వామి ప్రత్యక్షమై కావేరి నదిలో ఒక ఘట్టంలో దొరుకుతాయి అని చెప్పి అంతర్ధానం అయ్యారు. త్యాగరాజస్వామి అక్కడికిపోయి యెచ్చట వెదుకటయో తెలియక కర్నాటక బేహాగ్ రాగమున 'నేనెందు వెదకురా' అనే కీర్తన పాడగా విగ్రహములు కనబడినవని, ఆనందపరవశుడై బిలహరిలో 'కనుగొంటిని' యను కీర్తన, అసావేరి రాగంలో 'రారా మా యింటిదాక', ఖరహర ప్రియ రాగంలో 'రఘువీర', సూర్యకాంతం రాగంలో 'ముద్దుమోము', మధ్యమావతి రాగంలో 'అలకల్లలాడగ', యదుకులకాంభోజి రాగంలో 'శ్రీరామ జయరామ' కీరవాణి రాగంలో 'కలిగియుంటే గదా', అసావేరి రాగంలో ఏపనికో జన్మించితి మొదలైన కీర్తనలు. పాడి, యా విగ్రహములను తిరుమంజనముగావించి కొలువుకూటమున జేర్చి యలంకరించి వసంత

రాగంలో 'ఎట్లు దొరికితివో', సారంగ రాగంలో 'ఎంత భాగ్యము', నట భైరవి రాగంలో 'కొలువై యున్నాడే' తోడిరాగంలో 'కొలువ మరెగదా' బిలహరి రాగంలో 'దొరకునా యిటువంటి' మొదలగు ననేక కీర్తనము లను పాడి శ్రీరామ చంద్రుని ఆరాధించెను.

తమ కుమార్తె వివాహ సందర్భమున త్యాగయ్య గారి శిష్యులైన వాలాజా పేట వెంకట రమణ భాగవతార్ గారి శిష్యులును, చిత్రకారుడునునైన రాయవేలూరు పల్లవి యల్లయ్యగారు తాను వ్రాసిన సీతాలక్ష్మణ హనుమత్సమేత కోదండ రామస్వామి వారి పెద్ద చిత్రమును, శాలువ, వస్త్రములు త్యాగయ్య గారికి కానుకగా సమర్పించెను. త్యాగయ్యగారు అందలి కోదండరామ చిత్రమును ఆత్రముతో పూజా గృహమునకు తీసుకొనివెళ్ళి పూజించి మోహన రాగంలో 'ననుపాలింప నడచి వచ్చితివో నా ప్రాణనాథ' అని ఆ చిత్రమును వర్ణించుచు అతి మనోహరముగ తన్మయులై పాడగా అందరు ఆనంద పరవశులై ఆశ్చర్యపడిరి. ఇప్పుడు కూడ ఈ పటము పంచనద బ్రహ్మముగారి ప్రపౌత్రుడైన రాముడు భాగవతార్ వద్ద తిరువాదిలో పూజలోనున్నది.

## క్షేత్రయాత్ర :

తండ్రిగారైన రామబ్రహ్మంగారి స్నేహితులు కాంచీపుర మఠాధిపతులు అయిన ఉపనిషత్ బ్రహ్మస్వాములవారు త్యాగయ్యగారి సంగీత సాహిత్య, జ్యోతిష, మంత్ర శాస్త్రము లందలి అపార పాండిత్యమును గురించి, అఖండ రామ భక్తి పారవశ్యమును గురించి విని తాము మిక్కిలి వృద్ధులై యుండుట చేత రాజాలమని, త్యాగయ్య గారిని కాంచీ పురము రమ్మని కోరినారు. ఆ కారణము చేత త్యాగయ్య వారు క్షేత్రయాత్ర సంకల్పించుకొని అనేక మంది శిష్యులతో బయలు దేరినారు.

తమప్రియ శిష్యులు వీణ కుప్పయ్యగారి ప్రార్థనచే చెన్న పట్టణమునకు సమీపమున నున్న తిరువత్తియూరు చేరి అచట వారము రోజులుండి నిత్యము సాయంత్రము భగవదారాధన చేయునపుడు అద్భుతముగా ఒక్కొక్క కొత్త కీర్తన కల్పించి పాడుతూ వుండేవారు. ఆ ఆరాధన సభలకు విచ్చేసిన కోవూరి సుందర మొదలియారు వారింటికి త్యాగరాజ స్వామిని భక్తి పూర్వకముగా తీసికొని వెళ్ళినారట తిరువత్తియూరు (ఆదిపురం) లోని త్రిపురసుందరి మీద ఐదు కృతులు చెప్పారు. సావేరిరాగంలో 'కన్నతల్లి', ఆరభి రాగంలో 'సుందరి నిను' బేగడ రాగంలో 'సుందరి నన్నిందరిలో', కల్యాణి రాగంలో 'సుందరి నీ దివ్య రూపము,' శుద్ధసావేరి రాగంలో 'దరిని తెలుసుకొంటిని' అనునవి యీ ఐదు కీర్తనలు. చెన్నపట్నంలో ఉన్న రోజులలో తిరువళిక్కేణి పార్థసారథి స్వామివారి దర్శనము చేసినప్పుడు అసావేరి రాగంలో 'సారివెడలిన' అనే కీర్తన పాడి ఆ స్వామిని సేవించారు.

సుందర మొదలియారు కోరికపై కోవూరి వెళ్ళినప్పుడు అచ్చట సుందరేశ్వరుని దర్శించినప్పుడల్లా కృతులను పాడినారు. సహానరాగంలో 'ఈ వసుధ నీ వంటి దైవము' ఖరహర ప్రియ రాగంలో 'కోరి సేవింపరారే', పంతువరాళి రాగంలో 'శంభో మహాదేవ' కల్యాణి రాగంలో 'నమ్మివచ్చి నన్నునయముగ', శంకరాభరణ రాగంలో సుందరేశ్వరుని', వీటిని సామాన్యముగ కోవూరి పంచరత్నములు అందురు.

త్యాగయ్య గారికి ధనమిచ్చిన నిరాకరింతురని తెలిసి సుందేశ మొదలియారు శ్రీరామకైంకర్యమునకు తన ధనము వెచ్చించ వలెనని అయనకు తెలియకుండ శిష్యులతో చెప్పి త్యాగయ్య గారి పల్లకిలో ఒక మూల వెయ్యి బంగారు నాణెముల నుంచి త్యాగయ్య గారిని ఊరి చివర సగౌరవముగా సాగనంపిరి.

అడవులు దట్టముగానున్న మార్గము నందు పోవుచుండగా దొంగలు కొందరు ఆ పల్లకిని చుట్టుకొని విండ్లయందు చిన్న చిన్న రాలను బెట్టి వారిని గురిచూసి కొట్టసాగిరి. శిష్యులకు భయమువేసి 'స్వామీ! దొంగలు వచ్చి యున్నారు భయముగా నున్నది. యేమి చేయుదము' అనిరి. అందులకు త్యాగరాజస్వామి 'మనకేల భయము? మనవద్దనేమున్నది?' అనిరి. అందులకా శిష్యులు 'స్వామీ! కోవూరు సుందరేశ మొదలియారు వేయి బంగారు నాణెముల నంచి వొకదానిని పల్లకిలో నుంచినారు' అనిరి. ఆ సొమ్ము దొంగల కిచ్చి వెయ్యం'డని అయ్యవారనగా, వారి శిష్యులలో తంజావూరు రామారావు 'ఇది రామకైంకర్యమునకై యిచ్చిన సొమ్ము రాముల వారిది, మన సొంతము కాదు' అనగా 'అయితే రాముడే తన సొమ్ము, తాను కాపాడుకుంటాడు మీరు నిశ్చింతగా నుండు'డని చెప్పి అయ్యవారు దర్బారు రాగంలో 'ముందువెనుక', ఖరహరప్రియ రాగంలో 'రఘువీర' అనే కీర్తనలు పాడి ప్రార్థించగా, అప్పుడు శ్రీరామ లక్ష్మణులు మంచి యౌవనముతో గూడిన యుద్ధ వీరుల వలె వేషము వేసుకొని పల్లకికి ఇరు ప్రక్కల నిలిచి, బాణముల వేయ దొడగిరి. ఆ బాణములు దొంగలకు గాయపరచు చుండినను ప్రాణాపాయకరములు కాలేదు. దొంగలును పల్లకి కిరు ప్రక్కల నిలుచుండిన బంటుల యొక్క సౌందర్యాతిశయమును, పరాక్రమము చూచి నిశ్చేష్టులై గమనించు చుండిరి ఇంతలో తెల్లవార వచ్చెను. రామలక్ష్మణులు అంతర్ధానమైరి. ఇదంతయు త్యాగరాజస్వామికి గాని, వారి శిష్యులకు గాని తెలియదు పిమ్మట దొంగలు స్వామివారి వద్దకు చేరి తాము దొంగలమనియు, మార్గమంతటను తమ పల్లకి కిరుప్రక్కల నిలుచుండి తమను కాపాడిన ఆ భటుల దర్శనమునకై వచ్చి యున్నామనియు తెల్పగా, తన్ను రక్షించి యంతర్థానమైనది, శ్రీరామలక్ష్మణులేనని నిశ్చయించి, ఆనంద బాష్పము లొలుక మధ్యమావతి రాగంలో 'ఎవరిచ్చిరిరా' అనే కీర్తన, కైకవశి రాగంలో 'వాచామగోచరమే'

అనే కీర్తనపాడి శ్రీరామచంద్రుని కొనియాడిరి. నాటినుండి దొంగలును శ్రీరామభక్తులై త్యాగరాజస్వామివారి పల్లకి మోసికొని పోవుచుండిరి.

మార్గమధ్యమున నాగులాపురం సమీపము నందు యాత్రార్థము తిరుపతి పోవుచున్న ఒక బ్రాహ్మణదంపతులు వారి బిడ్డ, ఆగ్రామము చేరిరనియు, ప్రమాదవశాత్తు ఆ బ్రాహ్మణుడు మరణించగా అతనిభార్య విలపించుచున్న దనియు శిష్యులు చెప్పగా అదివిని అయ్యవారు జాలి నొంది ఆ బ్రాహ్మణుని మృత దేహము దగ్గరకుపోయి వాని మెడలో తులసి మణుల హారము చూచి హరిదాసునిగా గుర్తించి బిలహరి రాగంలో 'నాజీవాధార' అనే కీర్తన పాడి శ్రీరామ చంద్రునిప్రార్థించగా నిదుర మేల్కాంచిన వానివలె అతడు లేచి కూర్చుండెనట. అంతవారు త్యాగరాజస్వామికి నమస్కరించుకొని వారి యుత్తరవు పొంది తిరుపతి చేరిరి.

అటు తర్వాత త్యాగయ్యవారు తిరుపతికి చేరి కొండమీద తిరుమలకు పోయి ఏడు కొండలవాని దర్శనము కొఱకై ఆలయములోనికిపోగా స్వామి ముందు ఒక తెర అడ్డముగా నుండి అక్కడ కొంతసేపు వేచియుండినగాని దర్శనముకాదని విని చింతించి, అది తన దుర దృష్టమని నిశ్చయించుకొని గౌళిపంతు రాగంలో 'తెరతీయగరాదా, లోని, తిరుపతి వేంకట రమణ మచ్చరమను' అని దీనంగా వేడుకున్నారు అంతట ఎవరో మహాభక్తులు వచ్చిరని తెలిసి కొనియో, ప్రబోధింపబడియో అర్చకులు వచ్చి తెర తొలగించిరి. అంత పరమానంద భరితులై త్యాగయ్య మధ్యమావతి రాగంలో 'వెంకటేశనిను సేవింపను పదివేల కన్నులు కావలెనయ్యా' అని పాడి పరవశులైనారు.

తరువాతశిష్య బృందముతో కంచి చేరుకొని శ్రీ ఉపనిషత్ స్వాములవారిని దర్శించి వారి యాశీర్వచనమును బొందిరి. అచ్చట ఏకాంబ్రనాధస్వామి, వరదరాజ స్వాములను దర్శించిరి. సర్వభూషణి రాగంలో 'వరదరాజ నినుకోరి వచ్చితి,' రాగపంజర రాగంలో 'వరదా నవనీతాశపాహి' మధ్యమావది రాగంలో కామాక్షి మీద 'వినాయకునివలెను' అన్న కీర్తనలు పాడారు.

కంచి నుండి వాలాజాపేట చేరి అచ్చట తమ ప్రియ శిష్యులు వాలాజాపేట వెంకట రమణ భాగవతుల ఇంట కొన్ని దినములుండిరి. అచటి నుండి తిరువయ్యారు తిరిగి వెళ్ళిరి. కొన్నాళ్ళుండి క్షేత్రయాత్ర తిరిగి ప్రారంభించిరి.

'రాజువెడలె జూతామురాకస్తూరిరంగ రాజువెడలె' అను దేశిక తోడి కీర్తన పాడి శ్రీరంగపురమునకు అయలుదేరి వచ్చి శ్రీరంగధాముని సేవించి కాంభోజి రాగంలో

'ఓరంగశాయీ', ఆరభి రాగంలో 'జూతాము రారె' సారంగలో 'కరుణ జూడుమయ్య' దేవగాంధారి రాగంలో 'వినరాద నా మనవి' కీర్తనలు పాడిరి.

శ్రీరంగపురము నుండి నాగపురము చేరి అచ్చటి కాయజారోహణస్వామి జాయ యగు నీలాయతాక్షిని సేవించి సావేరి రాగంలో 'కర్మమే బలవంతమాయె తల్లి కాయజా రోహణజాయ' అని పాడిరి. లాల్‌గుడి (తపస్తీర్థము) లో దేవి శ్రీమతి మీద తోడి రాగంలో 'గతినీవని', భైరవి రాగంలో 'లలితే శ్రీ', మధ్యమావతి రాగంలో 'దేవి శ్రీ తపస్తీర్థ' కాంభోజి రాగంలో "మహితప్రవృద్ధ" అనే కీర్తనలను గానం చేశారు.

షోలంగపురంలో యోగలక్ష్మీనరసింహస్వామి మీద బిలహరి రాగంలో "నరసింహ నను బ్రోవవే", యోగాంజనేయస్వామి మీద వసంత వరాళిలో "పాహి రామదూత" పూర్ణ లలితలో "కలుగునా పదనీరజసేవ" అను కీర్తనలు పాడియున్నారు.

"మనసు నిల్పశక్తి లేకపోతే" అను అభోగి రాగములోని కీర్తనలో "మధుర" అనునది మధుర క్షేత్రమున కన్వయించి అయ్యవారు మధుర కూడ వేంచేసిరని కొందరు చెప్పు చున్నారు. ఇట్లే "కోటి నదులు ధనుష్కోటిలో నుండగా" అను తోడిరాగ కీర్తనలోని ధను ష్కోటి నాధారముగా చేసుకొని ధనుష్కోటి యాత్ర చేసినారనియు వ్రాయుచున్నారు.

చివరి రోజులలో వృద్ధాప్యము బాగా ప్రవేశించిన తరువాత త్యాగయ్యగారి ద్వితీయ కళత్రమగు కమలాంబగారు సుమంగళిగా మోక్షపదవిని పొందిరి. ఆమె బాగా జబ్బుపడి నప్పుడు విచారవదనులై త్యాగయ్యవారు అఠాణా రాగంలో "ఏ పాపము చేసితిరా" అని వేడుకున్నారని, ఆమె చనిపోయిన తరువాత బిలహరిలో "తొలి జన్మమున జేయు దుడుకు తెలిసెను రామ" అను కీర్తన పాడి మనస్సుకు సమాధానము తెచ్చుకొనిరి. 1845 లో యిది జరిగిననాటి నుండి విరాగియై కేవలము సన్యాసి వలెనే ఉండిన, ఒక దినము అయ్యవారి ఎదట శ్రీరామచంద్రుడు ప్రత్యక్షమై "తండ్రీ! త్యాగరాజా! నేటికి పది నెలలు గడచిన వెంటనే నీవు ప్రాణవియోగమును చెందుదువు. ఇంకను నీకొక జన్మ గల"దని పలికి యంతర్ధానుడాయె నట. ఈ వార్త విన్న అయ్యవారు చింతాక్రాంతులై ముఖారి రాగంలో 'క్షీణమై తిరుగ జన్మించు', సారమతి రాగంలో 'మోక్షము గలదా', తోడిలో 'నిదయ రావలెగాక', పున్నాగ వరాళిలో 'పట్టివిడువరాదు', ఆరభిలో "సాధించెనె" మొదలగు కీర్తనలను పాడి రామపాదార విందములపై ప్రార్థి సదా వేడుకొనుచుండెను. కాలము రామభజనతో గడుపుచు వచ్చెను. తరువాత రెండేండ్లకు పరాభవ సంవత్సర పుష్యశుద్ధ ఏకాదశి రాత్రి భజన సమయమందు శిష్యు

రాగంలో "గిరిపై నెలకొన్న రాముని గురి తప్పక గంటి" అను కృతినిపాడి తనకు పునర్జన్మలేని భగవత్ సాయుజ్యము ప్రాప్తికానున్నదని తెలిసికొనిరి. బహుళపంచమినాడు ఉషఃసమయమున అనేకులు భక్తులు, శిష్యులు వచ్చియుండగా శ్రీరామచంద్రమూర్తి ఆరాధనచేసి అందరూ భజన చేయుచుండగా, రామనామఘోష జరుగుచుండగా నాగధ్వని రాగంలో 'పరమాత్ముడు' మనోహరి రాగంలో 'పరితాపముగని యాడిన పలుకులు మరచితివో' అని ప్రార్థించిరి. తరువాత దినముగా ధన్యాసిరాగంలో 'శ్యామసుందరాంగ' అని ప్రార్థించిరి.

ఉపనిషత్తుల విజ్ఞానాన్ని, సూత్రాలు వ్యాఖ్యా వివరణములతో మానవుని ఆధ్యాత్మి కౌన్నత్యాన్ని వెయివిధముల చాటిన ప్రవక్తలెందరో వున్నారు. అందు జ్ఞాన, కర్మ, ఉపాసన, భక్తి, అర్చన అనే విభాగాలతో ప్రత్యేక సిద్ధాంతములు గోచరించును. వీటి వేరు వేరు తత్త్వాలను తెలుసుకొని వాటి పరస్పర సామరస్యాన్ని గుర్తించి ఏక లక్ష్యోన్ముఖానికి వేత్తలైన వారు చేరగలుగుతారు. కాని సామాన్యులకు ఇవి పరస్పర భేద వాదాలుగా మాత్రమే అర్థమయి దేని యందూ నిలకడలేక కొట్టుమిట్టాడుతారు త్యాగరాజస్వామి యీ సమన్వయార్థం చేసు కొని పై వివరించిన ప్రత్యేక సిద్ధాంతాలను అన్నిటినీ ఆత్మానుభూతితో భక్తి అనే సూత్రం ద్వారా ముడిపెట్టి మానవుని జన్మ మొదలు ముక్తివరకూ కొలువుతీర్చి తుదకు భగద్రూపునిగా నొనర్చి అంతా రామమయమే అన్న ఏక లక్ష్యమునకు సమన్వయ పరచారు.

ఈ భక్తియోగము తనకు అనాది నుంచీ సద్గురువుల ఉపదేశమేనని, సంప్రదాయ సిద్ధమేననియు వివరిస్తూ

కాంతా మణిరాగంలో 'పాలింతువయ్య పాలించవో' అన్న కీర్తనలో పేర్కొన్నారు. భక్తిమార్గ ఔన్నత్యాన్ని చాటుతూ ఎన్నో కీర్తనలు చెప్పారు జయమనోహరి రాగంలో "నీభక్తిభాగ్య సుధానిధి", సరస్వతీ రాగంలో "అనురాగము లేని", సాళగభైరవి రాగంలో "పదవిని సద్భక్తియు గల్గుటే" శుద్ధ బంగాళ రాగంలో "రామభక్తిసామ్రాజ్య", మధ్యమావతి రాగంలో 'రామ కథాసుధారసం', శంకరాభరణ రాగంలో 'స్వర రాగసుధారసయుతభక్తి', ఆందోళిక రాగంలో 'రాగసుధారస' అని వర్ణిస్తూ విశేషించి తన దేవతామూర్తియగు శ్రీరాముని నాదరూపునిగా వర్ణించి దేవతాంతరములను ఆ రామ రూపముగా అరభిరాగకీర్తన "నాద సుధారసంబిలను"లో భావించారు.

తానుపాసించునదంతయు తన ఆత్మగా అను సంధానించుటయే భక్తియొక్క పూర్ణ లక్షణము. దీనినే జ్ఞానమందురు. ఇట్టి పరిపూర్ణమైన ఆత్మపరామర్శతో గూడిన జ్ఞానయోగమే

త్యాగరాజుని భక్తియోగము యొక్క స్వరూపమని అనేక కీర్తనలలో స్పష్టమవుతుంది. పూర్వీ కల్యాణి రాగంలో 'జ్ఞాన మొసగరాదా', యోగసంప్రదాయము ననుసరించి తోడి రాగంలో 'కోటి నదులు ధనుష్కోటిలో' అనే కీర్తనలో యోగదర్శన పద్ధతిని సూచించారు. శుష్కతర్కము, ఆచరణ శూన్య వేదాంతము ఆయనకు నచ్చే విషయాలు కావు. అందుకే కల్యాణిరాగంలో 'భజనసేయవే మనసా' అనే కీర్తనలో 'వాదతర్కమేల' అంటాడు త్యాగరాజస్వామి.

ఈ విధంగా రామభక్తి సామ్రాజ్య పట్టాభిషిక్తుడైన శ్రీ త్యాగరాజస్వామి యొక్క విశుద్ధ హృదయ దర్పణమునందు ప్రతిబింబాలైన భావచిత్రాలు అనంతములు. వాటి సంగీత సాహిత్యరత్నాకర మందలి సూక్తి రత్నములు రాగరంజితములై ఆచంద్రార్కము నిత్యనూతన కాంతులతో వెలుగొందుచూ సహృదయలోకానికి ఆనంద పారవశ్యాలనిచ్చి శ్రీరామానుగ్రహ పాత్రులను చేయగలవియై యున్నవి త్యాగరాజకీర్తనలు ఆంధ్రభాషకు, తెలుగుజాతికి గర్వకారణాలు మాత్రమే గాక దాక్షిణాత్యపు ప్రాంతాలన్నిటికి చెలియలికట్టగా అలరారుతూ కర్నాటక సంగీత సాంప్రదాయమునకు మనకు మూల పురుషులలో ఒకరై నిలిచారు నాదయోగి త్యాగరాజస్వామి.

—వాడ్రేవు పురుషోత్తం
సంపాదకుడు

# సంగీత ప్రశస్తి

మానవాళి సంస్కృతికి తోడ్పడే అమూల్యమైన సేవచేసిన దేశం ధన్యమైనది. తమ తమ పరిస్థితుల ప్రభావాలకు అనుగుణంగా ప్రతి దేశమూ మానవాళి ప్రగతికి దోహదం చేయడానికి తమవంతు సేవచేస్తూనే వచ్చాయి. ఈ సాంస్కృతిక రంగంలో భారతదేశం వహించిన పాత్ర విస్తృతమైనది. వైవిధ్యంతో నిండినది, అమూల్యమైనది.

మన దేశంలో అధ్యాత్మిక చింతన, సంగీతకళ ద్వారా అధ్యాత్మిక తత్వాన్ని తెలుసుకోవడం ప్రాచీనకాలంనుండి వస్తున్న మార్గాలలో ప్రధానమైనది. అట్టిమార్గాన్ని అలంబనగా సంగీతయోగియై తరించిన శ్రీ త్యాగరాజస్వామి సిద్ధిపొంది నూటముప్పై సంవత్సరాలు పైబడ్డాయి. త్యాగరాజస్వామి నిశ్చలత్వము, విశ్వాసము, త్రికరణశుద్ధి గలిగిన గాఢభక్తి వీరిని మహాపురుషునిగాను, సాటిలేని మేటి వాగ్గేయ కారునిగాను మనకు ఆ చదువుల తల్లి సరస్వతి కటాక్షము ఇచ్చిన కానుక.

ఉత్కృష్టమైన సాహిత్యాన్ని దివ్యమైన సంగీతంతో చేర్చి నిరుపమానమైన పంచ రత్నాలు అనే గొప్ప సంగీత శిల్పాలతోపాటు, ప్రాచీన ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, సెలయేటి ప్రవాహం లాగ పద యమకములు కలిగి, భక్తి పూరితాలై మధ్యమకాలంలో భజన పద్ధతికి తగిన దివ్యనామ సంకీర్తనలు సంస్కృతాంధ్రములలో మనకు అందించారు త్యాగరాజ స్వామి ఇవి సాహిత్య ప్రధానాలు. సాహిత్యమనే పంజరంలో చిక్కుకొని వున్న సంగీత మనే రామ చిలుకను సాహిత్య బంధాల నుండి విముక్తి చేసి, సాహిత్య ప్రాధాన్యతను తగ్గించి, సంగీతంలో స్వేచ్ఛా విహారం చేయడానికి వీలైన కీర్తనలనూ రచించి, సంగీత ప్రపంచంలో నూతనము, సుందరము అయిన దివ్య భవనాలను నిర్మించి, సంగీత కళను సర్వాంగ సుందర మొనర్చారు త్యాగరాజస్వామి.

ఈ నూతన శిల్పంలో ముఖ్యాంశం మనం వింటూన్న 'సంగతులు' అనేది ఏదేనా ఒక భావాన్ని ఎన్ని విధాల సహజంగా వ్యక్తంచేయవచ్చునో దాని కనుగుణంగా రాగ విన్యాసాలతో పాడడం యీసంగతులలో ఒక భాగం. కీర్తనలోని భావానికి రసమునకు పరిపోషకమైనట్లు రాగాన్ని వృద్ధిచేసి సంచారాలను చూపుతూ పాడటం రెండవ భాగం. ఈ కీర్తనలకు సంగతులే జీవం. సంగతులతో నాట్యమాడే సంగీతాన్ని మనకు అందించి పెట్టిన మహానుభావులు త్యాగరాజస్వామి.

CENTRAL LIBRARY

ఖరహరప్రియ, హరికాంభోజి, చక్రవాకం, మాయా మాళవగౌళ మొదలైన మేళకర్త రాగాలను ప్రచారంలోనికి తెచ్చిన ఘనత త్యాగరాజస్వామిదే. ఈ రాగాలలోను, వాటి జన్య రాగాలలోను ఎన్నో రచనలను చేశారు అయ్యవారు. భక్తి పూరితుడై, అంత రాత్మచే ఉద్బోధితుడై ఆవేశంలో నిండి పొంగే హృదయంతో అనేక భావాలు వెల్లడించడంలో క్రొత్త రాగాలను త్యాగరాజస్వామి సృష్టించారు.

సంగీత శాస్త్రంలోని రహస్యాలను, సంగీతాన్ని చరిత్రానుచితంగా మేళవించి చేసిన చిత్ర కల్పనలను త్యాగరాజ స్వామి తమ రచనలలో నిగూఢంగా ఇమిడ్చారు. స్వరజాతి యుండాలని త్యాగరాజ స్వామి చెప్పారు.

పురాణపురుషుడగు నారదముని వలెనే ఆయన శిష్యుడు త్యాగరాజస్వామి సర్వకాల సర్వావస్థల యందూ సంగీతంలో పరతత్త్వాన్ని, శ్రీరాముని రూపాన్ని కీర్తించి సాధించారు.

ఇటువంటి మహా వాగ్గేయకారుడు 24 వేల కీర్తనలు రచించారని వినడం తప్ప యిప్పుడు లభ్యమైనవి ఒక వెయ్యికి లోపునే వుంటాయి. వీటికైనా ఒక శాశ్వత రూపం కల్పించే విధంగా ధాతు మాతువులను కలిపి అచ్చువేసే ప్రయత్నం యిప్పటివరకూ తెలుగులో, అంటే సమగ్రమైన గ్రంథాలుగా రూపొందిచే ప్రయత్నం జరుగలేదనే చెప్పాలి. ఇది ఆంధ్రులు నిజంగా విచారించవలసిన విషయమే! ఇప్పటికైనా తిరుమల తిరుపతి దేవస్థానంవారు యీ మహాకార్యాన్ని చేపట్టి సాధిస్తున్నారూ అంటే ఆ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కృపా కటాక్షాలు యీనాటికి ఆ మహా వాగ్గేయకారుని సంగీతాన్ని అక్షర బద్ధం చేసి మనకు సంపుటాలుగా ప్రసాదిస్తున్నాయి.

సంగీత విద్వాంసులలో విద్యానైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ పేరెన్నిక గన్న కళా కారులు ఒక కోవకు చెందినవారైతే, సంగీత శాస్త్రాధ్యయనాన్ని సాధించి ప్రచారంలోకి తెస్తూన్న విద్వాంసులు మరొక కోవకు చెందుతారు. అయితే విద్యా ప్రదర్శనా పాటవాన్ని, శాస్త్రాధ్యయన ప్రచారాన్ని సమన్వయ పరచి భావితరాలవారికి మన సంగీత కళా రహస్యాలను అందించే తపన వున్న విద్వాంసులు బహుకొద్దిమంది. అందులో కళాప్రవీణ శ్రీ మంచాళ జగన్నాధరావు ముఖ్యులు. తమ నలభై యేళ్ళ కృషి, సాధన ఫలితంగా యిలాంటి ఉద్గ్రంథాలను మనకు అందించే అనుభవం, శక్తి, అధికారం, ఓపిక సంపాదించి, సాధించారు. అన్నమాచార్యుల వారి ఆధ్యాత్మ శృంగార సంకీర్తనలు, క్షేత్రజ్ఞులవారి పదాలు, భద్రగిరి రామదాసులవారి

కీర్తనలు, అధ్యాత్మ రామాయణ కీర్తనలు, యిలాంటి అనేక ఉద్గ్రంథాలను లోగడ వీరు వెలువరించారు. ఇప్పుడు త్యాగరాజస్వామి వారి కీర్తనలు సంపుటాలుగా వెలువరిస్తున్నారు. ఇది ముదావహం.

ప్రతి కీర్తనకు అవతారిక ద్వారా ఆ కీర్తనలోని ప్రధానాంశాన్ని, అంతరార్థాన్ని చక్కగా వివరించడం, పాడుకొనే వారికి యెంతో సహకరించే విధంగా వుంది. రాగలక్షణాలను విపులంగా, నిష్కర్షగా చర్చించి సంగీత విద్యార్థులకు యెంతో మేలు చేకూర్చి యీ గ్రంథాలకు ఒక విశిష్ట స్థానాన్ని ఆపాదించారు మంచాళ వారు.

ఇదే విధంగా సంగీత ప్రచారం చేయడానికి, ఇటువంటి గ్రంథాలను సంగీతప్రపంచానికి అందించడానికి, శ్రీ మంచాళవారికి అవకాశమును, ఆయురారోగ్యములను ప్రసాదించమని ఆ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నాను.

—'కళాప్రపూర్ణ' ఈమని శంకరశాస్త్రి
ఆంధ్రప్రదేశ్ ఆస్థాన వైణిక విద్వాంసులు
ఆం. ప్ర. సంగీత అకాడమీ సలహాదారులు.

న్యూఢిల్లీ
3-8-81

Sangeeta Vidyasagara, Sangeeta Sudhakara
Nadasudharnava,
Asthana Vidwan, Tirumala Tirupati Devasthanams
NOOKALA CHINNA SATYANARAYANA B.A.,
Principal
Govt. College of Music & Dance, Hyderabad.

సికింద్రాబాద్
11-8-81

కళాప్రవీణ శ్రీ మంచాళ జగన్నాధరావుగారిచే స్వరసంకలనము చేయబడిన శ్రీ త్యాగరాజస్వామివారి కీర్తనల పుస్తకము ప్రథమ సంపుటము నేను బాగా పరిశీలించినాను.

చాలా విషయములలో చాలా విధములుగా ఈ పుస్తకము చాలా బాగుంది. చాలా ఉపయోగకరంగా ఉంటుందని నాకు తోచింది.

ఇందు సులభమైన శైలిలో స్వరరచన ఉండి విద్యార్థులకు సైతం సులభంగా స్వరం చూసి పాడుకోవడానికి వీలుగావుంది.

విద్వాంసులకు కొత్త కీర్తనలు నేర్చుకోవడానికి కూడా చాలా వీలుగావుంది. ఈ పుస్తకంలో రాగ లక్షణాలు కూడా సంక్షిప్తంగా ఆయా కీర్తనలకు ముందుకు ఉండటం చాలా ఉపయోగకరం.

కీర్తనలయొక్క సాహిత్య భావార్థం కూడా ఈ పుస్తకంలో వ్రాయడం చాలా విశేషం.

త్యాగరాజస్వామివారి కీర్తనలు అన్నీ ఈ మొత్తం సంపుటాలలో పూర్తిగా వ్రాయటానికి పూనుకొనిన శ్రీ జగన్నాధరావుగారు ధన్యులు, అభినందనీయులు. నిజజీవితంలోనూ, అడుగడుగునా ఈ గ్రంథరచనా కృషిలోనూ అన్నగారైన రావుగారికి తోడు నీడ అయి సౌమిత్రిని మరపించే శ్రీ పురుషోత్తం కడుంగడు శ్లాఘనీయులు

సూచన :- ఆదితాళ విలంబకాల కీర్తనలను తరువాత సంపుటాలలో గుర్తిస్తే స్వరాన్ని చూసి పాడుకొనేవారికి సులభతరం అవుతుందని నా మనవి. భాషాంగ రాగకీర్తనల స్వరాలకు అన్యస్వరాలు కూడా గుర్తిస్తే బాగుంటుంది

తెలుగునాట శ్రీ త్యాగరాజస్వామివారి రచనలను స్వర, సాహిత్య, రాగ వివరణలతో విపులంగా సులభంగా కూలంకషంగా సంకలనం చేయడం ఒక మహాకార్యం. ఒక మహాయజ్ఞం.

ఈ సంపుటాలన్నిటినీ సంగీత ప్రపంచం, విద్వాంసులు, రసికులు, విద్యార్థులు, కళా సంస్థలు, వర్తమానంలోనూ, భవిష్యత్తులోనూ కూడా ఆదరిస్తూ, అభిమానిస్తూ, ప్రోత్సహిస్తూ ఉపయోగాన్ని సత్ఫలితాలను పొందుతుందని భావిస్తున్నాను.

—నూకల చిన్న సత్యనారాయణ

"సుందర కృప"
9-1-349/1, పద్మారావునగర్
సికింద్రాబాద్ - 500 025

'Sangeeta Samragni' 'Gandharva Kalanidhi'
'Madhuragayani'
KUMARI SRIRANGAM GOPALARATNAM
Astanavidwan
Tirumala-Tirupati Devasthanams
Principal
Govt. College of Music & Dance
Secunderabad-500 026

Office Phone: 77798

# అభిప్రాయం

సంగీతం సామవేదకాలంనుంచి పుట్టి అన్నివిధాల అభివృద్ధిచెందుతున్నప్పటికీ, నిజానికి కర్నాటక సంగీతానికి అత్యున్నతస్థాయి లభింపజేసిన కీర్తి శ్రీ త్యాగరాజస్వామివారిదేనని చెప్పక తప్పదు. ఆ భగవంతుడు శ్రీ త్యాగరాజస్వామిని ఒక వరప్రసాదిగా సంగీతాన్ని యీ లోకంలో ఉద్ధరింపజెయ్యమని పుట్టించాడనడానికి ఎట్టి సందేహమూ లేదు. కనుకనే ఎన్ని శతాబ్దాలు గడిచినా శ్రీ అయ్యవారి రచనలు ఎందరో మహాపండితుల పరీక్షలకు నిలిచి అటు సంగీతంలోను, ఇటు సాహిత్యంలోను కూడా ఒక స్థానాన్ని సంపాదించుకున్నాయి. వీరి రచనలకు గాని వాటిలో ఇమిడివున్న సంగీతానికి గాని భవిష్యత్తులో కూడా ఎట్టి చలనమూ కలుగబోదని నిర్ధారణ గావింపబడింది.

శ్రీ త్యాగరాజస్వామి కొన్ని వేలవరకూ రచనలు రచించినా వాటిల్లో ఏ కొద్దిమాత్రమో మనకు అందుబాటులోవుండి వాటిల్లో కొన్ని మాత్రమే ప్రచారంలో వున్నాయన్న విషయం తలుచుకుంటే యెంతో బాధ కలుగుతుంది ప్రచారంలో వున్న ఆ కొద్ది రచనలైనా సరియైన పుస్తకరూపంలో అందరికీ అందుబాటులో లేకపోవడం శోచనీయమైన విషయమే మరి. పూర్వకాలంనుంచీ కొంతమంది పెద్దలు చాలాకీర్తనలను పుస్తకరూపంలో ప్రచురించి కొంత మహోపకారం చేసినమాట వాస్తవమేకాని అవి కూడా ప్రచురణప్రతులు దొరకడం లేదు. అక్కడక్కడ యేవో చిన్న చిన్న పుస్తకాలలో యే కొద్ది కీర్తనలో అందించిన మహానుభావులూ వున్నారు. కాని సంగీతలోకం ఏదో పెద్దకొరతగానే ఈ సమస్యను మనస్సులోనే వుంచుకొని బాధపడుతున్న యీతరుణంలో అంధకారంలో ఆశాకిరణం మెరిసినట్లు శ్రీ మంచాళ జగన్నాధరావుగారు ఈ మహత్కార్యాన్ని చేపట్టి దేశానికి, సంగీత ప్రపంచానికి మహోపకారం చేశారని చెప్పక తప్పదు.

సంగీతాభివృద్ధికి వెనుకటి రోజుల్లోలాగా కాక యీనాడు రేడియో, టెలివిజన్, టేపు రికార్డరు, సినిమాలు, ఇంకా ప్రభుత్వంవారు స్థాపించిన సంగీత కళాశాలలు, ఇతర సాంస్కృతిక

సంస్థలు యింకా యెన్నో మార్గాలద్వారా అభివృద్ధికి అవకాశాలున్నాయి. ఈలాంటి తరుణంలో మనకు సరియైన, అందరికి అందుబాటులోవున్న చక్కని చిట్ట (స్వరలిపి లేదా notation) కలిగిన కీర్తనలు మనకు దొరకడం లేదంటే అది చాలా విచారించవలసిన విషయమే. మరి అనుకూలమైన చిట్టతో కూడిన కీర్తనలకోసం నా విద్యార్థి దశనుండి నిరీక్షిస్తూ వచ్చానంటే అతిశయోక్తి కాదు. ఐతే ఈనాటికి నేను అనుకున్న, కోరుకున్న విధంగా శ్రీ జగన్నాథరావుగారు చక్కటి స్వరలిపితో కూడిన శ్రీ త్యాగరాజస్వామివారి కీర్తనలను పదువందలకు పైగా సంపాదించి సంపుటాలుగా తీర్చిదిద్దుతూ సంగీత లోకానికి మహోపకారం చేస్తున్నారు. నిజాగా వారు అభినందనీయులు.

ఇక పుస్తక సంకలన విషయం పరిశీలిస్తే - సులభంగా అందరికీ అర్థమయ్యే రీతిలో స్వరలిపి పండువొలిచి చేతిలో పెట్టినట్లుగా వుంది. దానికి తోడు స్వరలిపిలో వినియోగించిన గుర్తులు అందరికీ అర్థమయ్యే విధంగా అందించారు శ్రీ జగన్నాథరావుగారు. తేలికగా అందరూ చూసి చదువుకొని పాడుకోగల్గిన రీతిలోవుండి విద్యార్థులకూ, విద్వాంసులకు కూడా ఉపయోగపడే విధంగా వున్నాయి. ఈ మొదటి సంపుటి శ్రీ త్యాగరాజస్వామివారి 142 కీర్తనలతో శోభాయమానంగా విరాజిల్లుతోంది.

ఈ గ్రంథంలో యింకొక విశేషమేమిటంటే శ్రీ రావుగారు మేళకర్తల వరుసలో మొదటి మేళకర్తతో ప్రారంభించి, ఆ మేళకర్త తాలూకు జన్యరాగాలలోని కీర్తనలను వరుస క్రమంలో అచ్చువేయడం ద్వారా ఒకే రాగంలోని అన్ని కీర్తనలూ ఒకేచోట పొందుపరచడం జరిగింది అది నిజంగా విద్యార్థులకుగాని, విద్వాంసులకుగాని చాలా వుపయోగంగావుంటుంది. ఉదాహరణకు తోడిరాగమే తీసుకుంటే యీ రాగంలోవున్న 38 కీర్తనలు మనకు ఒకే పుస్తకంలో ఒకదాని తరువాత ఒకటి దొరకడం అనేది చాలా విశేషం. అదే విధంగా మిగిలిన రాగాలలో కీర్తనలు కూడా మనకు వరుసగా పొందుపరచి అందించారు శ్రీ రావుగారు. ఈ పద్ధతి అవలంబించడం వల్ల అసలు దొరకని కీర్తన అంటూ వుండదు. ఇది నిజంగా సంగీత పిపాసువులకు మహోపకారంగా భావించవచ్చు.

రాగలక్షణం క్లుప్తంగా యిస్తూ భిన్నాభిప్రాయాలు, వివాదాంశాలు వున్నచోట అవి నిష్కర్షగా పేర్కొంటూ, సూక్ష్మంగా అందరికీ అర్థం అయ్యేటట్లు ఆయా కీర్తనలయొక్క అర్థభావాన్ని వివరిస్తూ, దానిక్రింద కీర్తనయొక్క పూర్తి సాహిత్యాన్ని యిచ్చి అటుతరువాత కీర్తనయొక్క స్వరలిపిని అనువైన గుర్తులతో వ్రాశారు. ఇది చాలా సంప్రదాయ సిద్ధంగా ఉండి చదువరులకు, వేర్వరులకు ఎంతో సహాయకారిగావున్నది.

ఇన్ని విశేషాలతో కూడిన పుస్తకాలు ఇదివరకెన్నడూ వెలువడలేదు. ఈ పుస్తకాలు ముఖ్యంగా విద్యార్థులకు అన్ని విధాలా ఉపయోగంగా వుంటాయి. ప్రతి విద్యార్థీ ఈ పుస్తకాలన్నింటినీ సంపాదించుకొని సంగీతాభ్యాసం చేసినచో వారికి యెంతైనా తోడ్పడగలవు ముఖ్యంగా స్వరలిపి (notation) అంటే యేమిటి? అది తేలికగా ఎలా వ్రాయాలి? ఎలా చదవాలి అని తహ తహ లాడుతున్న విద్యార్థి లోకానికి ఈ పుస్తకాలు ఎంతో మహోపకారులుగా నిలిచి పనిచేస్తాయని చెప్పడానికి ఎలాంటి సందేహమూ లేదు.

శ్రీ జగన్నాథరావుగారు తలపెట్టిన ఈ మహాకార్యానికి తిరుమల తిరుపతి దేవస్థానంవారు, కళాహృదయులు, కళాపోషకులు తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్, I. A. S. గారు చేయూతనిచ్చి ఈ సత్కార్యాన్ని నిర్విఘ్నంగా జరిపిస్తూన్నందుకు వారెంతైనా అభినందనీయులు.

శ్రీ శ్రీనివాసుడు, ఆ సరస్వతీమతల్లి వారి హృదయాన్ని అలరింపజేసి ఈ మహాకార్యాన్ని పూర్తి చేయిస్తారని ఆశిస్తున్నాను.

ఈ పుస్తకాలు సంగీతలోకం యొక్క ఆదరణ పొంది, బహుళ ప్రచారంలోనికి రాగలవనడానికి ఎట్టి సందేహమూ లేదు.

ఎస్. గోపాలరత్నం
ప్రిన్సిపాల్
శ్రీ భక్తరామదాసు, గవర్నమెంటు సంగీత కళాశాల
తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన విద్వాంసురాలు.

సికింద్రాబాద్
13.8.81

# పరిచయము

శ్రీరాజా అణ్ణామలై సంగీత కళాశాల (చిదంబరం) లో సంగీతం నేర్చుకొని సం॥ 1935-42 ల మధ్యకాలంలో విశాఖపట్టణమున నివాసమేర్పరచుకొనియున్న తరుణములో, చిరంజీవి మంచాళ జగన్నాధరావు ఒకనాటి శుభ ముహూర్తాన మా యింటికివచ్చి పదములంటి నమస్కరించి "గురువుగారూ! నాకు సంగీతం నేర్పించండి" అని అడిగినతీరుచూచి, తాను నేర్చుకున్న సంగీతాన్ని యింకనూ అభివృద్ధి పరచుకొనవలెననెడి అతని ఆవేదన పసిగట్టి "రా బాబూ అలాగే నేర్పుతానని చేరబిలిచి కూర్చుండబెట్టి యీ చిరంజీవి ఆశ నిర్విఘ్నముగ ఫలింపజేయ అది పూజ్యుడౌ శ్రీ గిరిరాజసుతుని మనసా స్మరించి శ్రీ త్యాగరాజ స్వామివారి బంగాళ రాగములోని "గిరిరాజసుతా తనయా సదయా "అనే కీర్తనతో ప్రారంభించి కొంతకాలం చెపుతూ యుండగా శ్రీ జగన్నాధరావు విశాఖ వదిలి వేరే స్థలమునకు వెళ్ళవలసి వచ్చినను "వెదుకబోయిన తీగె కాళ్ళకు చుట్టుకున్నదన్నట్లు అచటనే ఒక దాక్షిణాత్య సంగీత విదుషీమణి గురుత్వమున దీక్షితులవారి కీర్తనలు, వివిధ ప్రాచీన వాగ్గేయకారుల రచనలనెన్నిటినో పాడవిని, పాడనేర్చుకొని ఆ పుణ్య దంపతుల ఆశీస్సులనంది క్రమముగా భుక్తి ముక్తి సాధనమగు సంగీతమునే వృత్తిగా స్వీకరించి, మద్రాసులో కొంతకాలము స్వంతవాద్య బృందం నెలకొల్పి వివిధ సంగీత రీతులలో ప్రయోగాలుచేస్తూ ఆకాశవాణి కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రప్రథమంగా ఉత్తరాదిన పాట్నా కేంద్రంలో ఆకాశవాణి నిలయ విద్వాంసునిగాచేరి ఒక దశాబ్దంపాటు పాట్నా, అలహాబాద్ కేంద్రాలలో పనిచేసి అచట ఉత్తరదేశ (హిందూస్తాన్) సంగీతశాస్త్ర లక్ష్యలక్షణ సాంప్రదాయాలను కూడా స్వయంకృషి వలననే అభ్యసించి వీణమీద వాయించి శృతిలయమగు కమ్మటి కంఠస్వరము గూడా పాడనేర్చి ఉత్తర దక్షిణ సంగీత సాంప్రదాయాల సామ్యాసామ్యముల నవగత మొనర్చుకొనియూ, యుండగా, యింతలో అటనుండి హైదరాబాదు ఆకాశవాణి కేంద్రమునకు బదిలీకాబడి సంగీతప్రయోక్తగా యుంటూ, యీ మధ్యకాలమున నేర్చి అభ్యసించిన వాటితోడుగా, వివిధ కేంద్రములయందు పాడిన, చిన్న, పెద్ద తరహా విద్వాంసుల సంగీత కార్యక్రమములను శ్రద్ధగావింటూ అలా వారుపాడిన పలు విధములైన రచనలను వినుట ద్వారానే ఏక సంతగ్రాహియై పాడి వాయించడమే కాక వాటిని స్వరపరచి గ్రంధస్థమొనర్చుకు టూ ఏలాగైతేనేమి మొత్తంమీద వందలాది రచనలు స్వరపరచి పదిలపరచుకునే సదవకాశం లభించిన గురుదేవతా భక్తి ప్రపత్తులు గల విద్వాంసుడు మన యీనాటి చిరంజీవి మంచాళ. ఇందను, ఆకాశవాణి కేంద్రములందు సంగీత విభాగమునందు పనిచేయు సమయమున భిన్నాభిరుచులుగల ఆకాశవాణి శ్రోతలకు వారివారి యభిరుచులకు తగినట్లు వివిధ తరహాల సంగీత ప్రయోగముల కూర్పు మార్పులద్వారా వారలకు మఱపురాని సన్మిత్రుడే కాకుండా సద్గురువుకూడా అయినారు. ప్రాక్తన కర్మవశాత్ బాహ్యదృష్టి మందగించి అంతః దృష్టిగలవాడైన యీనాటి సంగీత నిగమార్థవేత్తయై తన చిరకాల పరిశ్రమానుభవముల సంగీతలోకాని కందించే ప్రయత్నమున సఫలుడై క్షేత్రయ్య పదములు, రామదాసులవారి కీర్తనలు నాటి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి సౌజన్యమున ముద్రించి సంగీతలోకాని కందించారు. ఇంకా తాము పలుమార్గమున సేకరించి స్వరపరచిపెట్టిన సద్గురు శ్రీ త్యాగయ్య వారిసాటిలేని సంగీత సాహిత్యసంపద, "త్యాగరాజ కీర్తనల"ను పేర ఏడువందలవై చిలుకు కీర్తనలు సాహిత్యార్థభావాది వివరములతో, రాగతాళాది లక్ష్యలక్షణ వివరములతో తనకు తెలిసినంతలో ఆరు సంపుటములుగా తమ ఆప్త అనుచర వర్గముల సహకారముతో, కళాహృదయులు లోకకళ్యాణమునకైన సత్కార్యచరణయందు తగువిధమున సహాయ సంపత్తుల అందిస్తూయున్న నేటి తిరుమల తిరుపతి దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ పి వి. ఆర్ కె. ప్రసాద్, ఐ ఎ. ఎస్. గారి కృషి ఫలితముగ ముద్రిస్తున్నారు మొదటి మూడు సంపుటముల ఆ సంద్గ్రంధము, ఏనాడూ యూహించని విధముగ సంగీత నాట్యాదికళా విద్యలకు తమకు తోచినరీతి గౌరవమర్యాద సహకారముల నిస్తూయున్న నేటి మన రాష్ట్ర ముఖ్యమంత్రులు గౌ॥ శ్రీ అంజయ్యగారిచే, అలాగుననే సంగీత నాట్యాదుల పరమార్థముల నెరిగి తగురీతి ప్రోత్సహిస్తూయున్న మన సాంస్కృతిక శాఖామాత్యులు గౌ॥ శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారి అధ్యక్షతను తిరుమల తిరుపతి

దేవస్థానంవారి ఆధ్వర్యమున ఆవిష్కరింపబడే శుభ దినాన హైదరాబాదులో నేనుండుట సంభవించి, పైకార్యక్రమమునకు రవీంద్ర భారతికి వెళ్ళగా ఆ సమయమునకే వచ్చిన శ్రీ మండాళ జగన్నాథరావు నా రాక గమనించి ముందుగ వెనుకటివలెనే నా యెడగల గురుభక్తితోనే పరామర్శించిలోనికి గొనిపోయి తన గ్రంథగత విషయములను ముచ్చటిస్తూ "గురువుగారూ! మీరు నా రచించిన త్యాగరాజ కీర్తనలు మూడు సంపుటాలూ తమకు పంపుతాను వాటిని పరిశీలించి తమ అభిప్రాయము పంపించండి" అని కోరి మరునాడే నేనుండే బసకు పంపినారు. నేవాటిని మొదలుపెట్టి పరిశీలించుటలో నాకో సందేహము కలిగి శ్రీరావుకు "మీ గ్రంథములకు యీనాడు ప్రముఖులుగా పరిగణింపబడే వారిచే వారల యభిప్రాయములు వ్రాయబడియున్నవి. యిక నావంటి అనామకుడైన నా అభిప్రాయము గూడ అవసరమైతే వ్రాసి పంపుతానని జాబు వ్రాయగా దానికి సమాధానము నేను విజయనగరం చేరిన తరువాత శ్రీరావు నుండి "తప్పక మీ అభిప్రాయము నా గ్రంథము నాల్గవ సంపుటిలో ప్రచురించుకుంటాను, మీ అభిప్రాయ మెన్ని పేజీలున్నా పరవాలేదు. నా నాల్గవ సంపుటి డిశంబరు నెలాఖరులోపున అచ్చుపని పూర్తయి జనవరి 8, 1982 నాడు ఆవిష్కరింపబడతుంది. ఈ లోగానే మీ అభిప్రాయము నాకు అందేలాగున పంపించండి" అని వ్రాసిన జాబు చూసుకొని నాకు తెలిసినంతలో వెంటనే నా అభిప్రాయాన్ని యీ క్రింద విధంగా వ్రాసి పంపుకున్నాను.

# అభిప్రాయము

శ్రీమండాళ తమ గ్రంథముల ప్రస్తావన యను శీర్షికచే వ్రాసినది ఆయన మొత్తము రచనలకే గీటురాయి వంటిది. తెలుగు భక్తవాగ్గేయకారులు శ్రీ అన్నమయ్య మొదలు శ్రీ త్యాగయ్యవారేకాక యిటీవల పైవారి తరువాత వాగ్గేయకారుల వరకు, వారి వారి సంగీత సాహిత్య ప్రత్యేకతలు, వాటి వివరాలు, వినియోగాలు, ఆయా కాలములందు వాటికున్న ఆదరణ, ప్రచారము మొదలగువాటితోబాటు వారి వారి సంగీత సాహిత్యాల సాంకేతిక ఛందోపరమైన విశిష్టతలను, ప్రత్యేకతలను, వారు వాడిన కవితా రీతులు, రాగతాళ రస భావాది విన్యాసములు, వాటి సామ్యా స్వామ్యములు యింకను ఎన్నో శ్రీ మండాళవారి చిరకాల పరిశ్రమ, అనుభవము, బహులక్ష్య లక్షణ గ్రంథ పరిచయముల ప్రతిబింబమే.

మంచైనా చెడైనా యేనాడూ 'వృత్తిగత' వ్యక్తిగత అసూయాభేద భావములకును వివరములెరుగని స్వార్థపరులైన వారిచేతనైన ప్రచార ప్రాబల్యములచే లభించిన న్యూనాధికకతా భేదము మొదలైన వాటిచేతనే విమర్శలకును, మెప్పులకును కారణమౌతూంటుంది శ్రీ జగన్నాథరావు తమ కీర్తనం స్వరపరచే విధానమును గూర్చి తెలిసియు, తెలియని, యిరుతెగల విమర్శకులు, విమర్శించి, యాక్షేపింతురనే, ఏ కారణమున తమ రచనా విధానము విమర్శకు లోనయే యవకాశముండగలదో ముందుగనే యూహించి ఆ విధముగ చేయబడే విమర్శలకు యాక్షేపణలకు తగురీతి సమాధానము తమ ప్రస్తావనలో సూచనప్రాయముగ తెలియచేసియున్న సదసద్వివేకి. సామాన్యముగ సంగీతజ్ఞుల మధ్య, కొందరికి వలెనే పరస్పర సహన భావము, సహృదయత, తక్కువ, అందున విశేషించి మన తెలుగునాట కొన్ని పాళ్ళెక్కువే వాటినన్నిటిని శ్రీరావు తన వృత్తిగత జీవితానుభవములో గుర్తించే మంచిని చెడ్డను గూడ నిర్భయముగ తన ప్రస్తావనలో సూచనప్రాయముగ ఎత్తిచూపించి అట్టి తన అభిప్రాయముచే వారి వారల మనసునొవ్వచేయకుండా సమదృష్టితోనే కొన్ని సందర్భముల తెలియచేసిన లౌకికాలౌకికము నెరింగిన దిట్ట శ్రీ రావు. తనకీర్తనల స్వరరచన తాళ విభాగముల గూర్చి రాబోయే విమర్శలకు, ఆక్షేపణలకు గూడ విజ్ఞతతో సమాధాన మిచ్చియున్నారు.

తమ రచనలు వారి వారి యోగ్యతలు, పరిశ్రమానుభవముల కొలది రాగ భావముల కనువగు గమక వరికాదులతో, లక్షణ సాంప్రదాయ విరుద్ధముకాకుండ పాడుకోవచ్చును. ఆ విధముగనే పాడ నేర్పించవచ్చు

నంటూ, తన పరిశ్రమా నిరాడంబరతను తెలుపుతూ, యిప్పటికే ముఖ్యముగ తెలుగు నాట అయ్యవారి అపూర్వ సంగీత సాహిత్య సంపద లుప్తము కానున్నది యింకను లుప్తముకాకుండ తనకు లభించినంతలో, తెలిసినంతలో, సంగీత విద్యార్థి విద్వజ్జన లోకములకు ఉపకరించగలదనే ఆశతోనే, యీ పనికి, యిందుకుద్దేశింపబడిన సంస్థలు, అధికారుల సహాయ సంపత్తులచే, దైవప్రేరేపణచే ప్రారంభించాను, యింకను చేయవలసినది తాను చేయగలిగినది ఎంతైనా యున్నది. ఆ మిగిలిన పని కూడా పూర్తిచేయించే లాగున సహకరించమనికోరి తెలియజేసిన సంగీత లోకోపకారి.

ఇంకను జ్ఞానమునకు పరిమితులు లేవు తమ రచనా మంచిచెడ్డలను విజ్ఞతతో నిష్పాక్షికముగ గుర్తించి, తనకు గూడ తెలియని, తెలిసి వచ్చేలా ఎవరైన పెద్దలు చెప్పడంకాని, చేయుటగాని సంభవమైతే వాటిని శిరసావహించి అంగీకరిస్తాననే నిరహంకారియైన శిష్యపరమాణువు మన జగన్నాధరావు.

శ్రీ చిదంబరం అన్నామలై సంగీత కళాశాలలో సంగీతం నేర్చుకొనే కాలంలో ప్రసిద్ధులైన మా గురువులును, అటు తరువాత నా దక్షిణ దేశసంచారమందు అచటచట నే దర్శించిన, నిజ సంగీత పరమార్థ జిజ్ఞాసతో అజ్ఞాతముగనుంటూ కాలము వెళ్ళబుచ్చుతూయున్న విద్యావయోవృద్ధులైన సంగీత వేత్తలు మొత్తం శ్రీ త్యాగయ్య వారి రచనలు సుమారు పదినైదు వందల వరకు ఉన్నవన్నారు. అదేగాక ఈనాడు కూడ కొందరి విద్వాంసుల పాఠములో పలురకములున్నవి. వాటినన్నిటిని తగురీతిని సేకరించి గ్రంథరూపమున, స్వరసహితముగ వెలువరించుటకు తత్సంబంధమైన బాధ్యతలు స్వీకరించిన సంస్థలు ప్రభుత్వముగూడ తగిన సహకార సంపత్తులనీయ వలసియున్నదనే సంగతి యీ సందర్భమున గుర్తుచేశాను. శ్రీ రావు తమ ప్రస్తావనలో తెలియజేసినట్లు యింకను తను పలు కష్టనష్టములకోర్చి సేకరించి స్వరపరచియున్న వందలాది వివిధ భక్త వాగ్గేయకారుల రచనలుకూడ ముద్రించి సంగీత లోకమునకందిచ్చే సత్ప్రయత్నములో నిర్విఘ్నముగ కొనసాగించుటకు శ్రీ త్యాగరాజ సద్గురుమూర్తి, ఓం కార నాద రూపుడు శ్రీ రామచంద్రమూర్తి శ్రీ రావుకు చిరాయురారోగ్య భాగ్యముల ప్రసాదించును గాక !

22-12-81 — డొక్కా శ్రీరామమూర్తి

విజయనగరం-531202

Sangeetha Choodamani
**NEDUNURI KRISHNA MURTHY**
Principal
Govt. College of Music & Dance
Vijayawada-520002

Phone ; 75775
Station . Vijayawada,
Date : 3-11-81

# అభిప్రాయము

వాగ్గేయ కార పితామహుడయిన అన్నమాచార్యుల వద్ద పదవిన్యాసం చేసుకుంటూ గేయ కళాసరస్వతి త్యాగరాజ స్వామి చేతికో కీర్తనా కృతితో సర్వాంగ సౌందర్యముతో సంగీత సౌరభాలను వెదజల్లుతూ అవతరించింది దక్షిణాది సంగీత విద్వాంసులా సరస్వతిని రూపు చెడకుండా సంప్రదాయమనే స్వర్ణప్రాకారంతో రక్షించి కళాప్రియులకు రసానుభూతితోపాటు కళకు వన్నె చేకూర్చారు. అంతేగాక ఆ దేశంలోనే క్రమగమనంతో అక్షరస్వరూపం కూడా దాల్చింది సంగీత భారతి

కీ. శే. R. రంగరామానుజ అయ్యంగార్ ఎంతోకాలం క్రితమే త్యాగరాజ కీర్తనలు ద్రావిడ లిపిలో ప్రకటించారు. అటువంటి పని మన దేశంలో ఏనాడో జరుగవలసినది కాని నేటికి, మందగమనంతో శ్రీ వేంకటేశ్వరుని కటాక్ష వీక్షణంతో తెరతొలిగించుకుంటూ త్యాగరాజ గేయ కళా సరస్వతి తెలుగునాట ప్రవేశిస్తున్నది స్వరాంకములతో సంగీత గ్రంథములు ఇంతకు ముందు లేకపోలేదు కాని త్యాగరాజ కీర్తనలు మాత్రమే రాగానుక్రమణికతో ఇదియే తొలి ప్రచురణమని నా యెరుక.

ఎవరో ఒకరిద్దరు మినహాయించి ఎంత విద్వాంసులకైనా మనకు నేడు కనవచ్చు అయ్యవారి కృతులు ఏడు వందలునూ పాఠము కలవారు లేరు అట్టి విద్వాంసులు ఎవరినో అడిగి వ్రాసుకోవలెననే బెడదలేకుండా గ్రంథ సహాయముతో పాఠము చేసుకోవచ్చును ఇంతమాత్రం మూలాధారం వుండే ఈనాటి మనకున్న వినికిడి సదుపాయాలను బట్టి ఎంతైన పాడుకోవచ్చును.

దూర దృష్టి గలిగిన శ్రీయుతులు మంచాళ జగన్నాధరావుగారు సేకరించిన ప్రతి రచనా స్వరాంకములలో పదిలపరచి ఈనాడు ఈ గ్రంథములను వెలయించి లోకోపకారం చేస్తున్నారనటం అతిశయోక్తికాదు వేంకటేశ్వరునికి ఇదియొక అణువు అయినా ఇది భావి సంగీత విద్వాంసులకు మహా మేరువు కాగలదనుకుంటాను.

శ్రీ జగన్నాధరావుగారికి ఏడు కొండల వాడు త్యాగరాజస్వామివారి ఏడువందల పది కృతులు వెలయించుటకు, యింకా నిక్షిప్తములైయున్న వివిధ వాగ్గేయకారుల రచనలను గ్రంథ రూపమున వెలవరించుటకు ఇతోధిక శక్తి, ఆయురారోగ్య భాగ్యాలు ప్రసాదించవలెనని నా ప్రార్థనము.

ఇట్లు
నేదునూరి కృష్ణమూర్తి

Kala Prapoorna
**Dr. M. BALAMURALI KRISHNA, D. LITT,**
State Musician Govt-of Tamil Nadu,
Andhra Pradesh Govt. Asthana Gayaka Sarvabhouma
Asthana Vidwan T. T. Devasthanams,
President : Andhra Pradesh Sangeet Akadamy

3, Kanaka Srinagar
Madras-600086
Phone : 88192

# అభిప్రాయము

కళాప్రవీణ విద్వాన్ శ్రీ మంచాళ జగన్నాథరావుగారు తన జీవితాన్ని సంగీత కళకు అంకితం చేసుకుంటూన్న మహనీయ వ్యక్తి. తన వ్యక్తిత్వం ఆయన నిర్వహించే ప్రతి కార్యములోనూ గోచరిస్తుంది. మహతీ వాదనలో నారద మారుతీ శైలీ విశేషాలను ఆకళింపు చేసుకొని ఆచరణలో కృతకృత్యులైనారు మన మంచాళ.

సంగీత స్రష్ట శ్రీ త్యాగ బ్రహ్మము యొక్క సంగీత రచనలు స్వర యుక్తముగా వ్రాసి ప్రచురింప బూనుట ప్రస్తుత సంగీత ప్రపంచమునకు వరప్రసాదము. అది కార్య రూపమున దాల్పించి ప్రచురించే మహదవకాశము తిరుమల తిరుపతి దేవస్థాన కార్య నిర్వాహణాధికారైన శ్రీ ప్రసాద్‌గారికి లభించడం ఆయన సుకృతవిశేషం.

పాఠాంతర భేదములు, అభిప్రాయభేదములు ఎన్నోవుంటూనే వుంటాయి. ఉంటేనే తప్పు ఏది తప్పో ఏది ఒప్పో తెలుసుకొనేందుకు అవకాశమే వుండదు. ఏదైనా ఒక పాఠాంతరమును స్వరపరచి యుంచినచో భవిష్యత్తులో ఒక స్వరూపమును తెలుసుకొనుటకు వుపకరించును. శ్రీ స్వామివారి రచనలు మాత్రకాల పద్ధతిలో స్వరపరచి వ్రాయుట, సాధ్యమైనంత వరకు తప్పులు లేకుండా అచ్చొత్తించుట ఎంతయు శ్రద్ధాభక్తులతో చేయవలసిన పని. దీనిని నెరవేర్చుటలో శ్రీమంచాళవారితో సమముగా, కాదు ఎక్కువగానే వారి సోదరుడు శ్రీపురుషోత్తముని అభినందిస్తున్నాను. పురుషోత్తముడు అపురూపమైన వ్యక్తి. ఒక అన్నగారికి ఇటువంటి తమ్ముడు ఉండడం పురాణాల్లో చదవడమేగాని ప్రత్యక్షంగా చూడడం అరుదు. ఇటువంటి సోదరుడు మంచాళ వారికే కాదు అందరి అన్నలకూ మార్గదర్శి శ్రీ మంచాళవారికి సహకరిస్తున్న వారి శిష్యులు మొదలైన వారందరికీ నా ఆశీస్సులు అందజేస్తున్నాను. ప్రచురించబడిన పుస్తకములను చూచినాను. మూడుభాగములలో 892 కృతులు గలవు. చూచి గ్రహింప వీలుగా చక్కగా స్వీకరింప బడినవి. సంగీతమునకు సాహిత్యము అంత ప్రధానము కాదనే ఒక వింత సంప్రదాయాన్ని ఒక సంప్రదాయంగా కొంత మంది అనుకుంటున్న ఈ తరుణంలో సత్సంప్రదాయాన్ని

తెలిసికొనుటకు గాను శ్రీ స్వామివారి కృతులు తాత్పర్యమును క్లుప్తముగా వ్రాసియుంచుట అత్యంత ప్రధానము.

ఇంకనూ మిగిలియున్న శ్రీస్వామివారి రచనలు స్వరయుక్తముగా ప్రచురించుటకు గాను వలయు సౌకర్యములన్నియూ కలుగుగాక

శ్రీమంచాళజగన్నాధరావుగారికి, వారికుటుంబమునకు, శ్రీప్రసాద్ గారికిదీర్ఘాయువు, ఆరోగ్యములను శ్రీత్యాగరాజస్వామి ప్రసాదించ ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
బాలమురళీ కృష్ణ

# మంచాళ మనీషి

"తెలుగున కున్న వ్యాకరణ దీపము చిన్నది" అని చిన్నయసూరిగారు చెప్పి వంద సంవత్సరాలు దాటింది. ఒక్క వ్యాకరణంలోనే కాదు - మనకున్న సమస్తశాస్త్ర వివరణ దీపాలు చిన్నవే. ఇవి అన్నీ మిణుకు మిణుకు మంటూనే వున్నాయి. ఇతర రాష్ట్రీలవారు ఒక్క సంస్కృతం నుంచే కాక, ఇతర విదేశీ భాషలలో వున్న శాస్త్రగ్రంథాలను వివరణలతో కూడా తమ భాషలలోకి తెచ్చుకున్నారు. వారి భాషల్లో వున్న శాస్త్రగ్రంథాలకు ప్రామాణికతను రూపొందించుకొన్నారు. సంస్కృతంలోని సాహిత్య శాస్త్రగ్రంథాలే తెలుగులోకి రాలేదు. ఇక విదేశ సాహిత్య శాస్త్రగ్రంథాల సంగతి చెప్పనే అక్కరలేదు.

సాహిత్యం విషయమే అలావుంటే ఇక సంగీతం, నాట్యంవంటి కళారూపాలకు సంబంధించిన శాస్త్ర గ్రంథాల విషయం వేరే చెప్పాలా ?

స్వయం సంపూర్ణమై, సంగీత కళాధ్యయనంలో ప్రాథమిక దశలో ఉన్నవారి దగ్గర నుంచి ఉన్నత దశలో ఉన్నవారి వరకు అందరికీ సుబోధకంగా ఉండే విధంగా శాస్త్రగ్రంథాలను వ్రాయడం మంచాళ జగన్నాధరావుగారు తెలుగు సంగీత ప్రపంచానికి చేసిన మొదటి సేవ అనుకుంటాను.

ఇంతవరకు వెలువరించబడ్డ మంచాళవారి సంగీతశాస్త్ర సంపుటాలు పది - అన్నమాచార్యుల కీర్తనలు, క్షేత్రయ్య పదాలు, భద్రాచలరామదాసు కీర్తనలు - తెలుగు దేశానికి చెందిన అత్యుత్తమ వాగ్గేయకారుల రచనలను ధాతుమాతువులతో కూర్చి తెలుగు సంగీతలక్ష్మిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు సంగీత సాహిత్యాల సరస సమ్మేళనం మంచాళవారి కలం యీ పది సంపుటాలలో సాధించిన విశిష్టత

శార్ఙ్గదేవుడు తన 'సంగీతరత్నాకరం'లో వాగ్గేయ కారుల లక్షణాలను విశ్లేషిస్తూ సముచితమైన భాషారాగాల సంయోజనం చేసినవాడు ఉత్తమ వాగ్గేయకారుడంటారు. అలానే రాగ విస్తృతి వుండి (దాన్నే 'ధాతుపుష్టి' అంటూ చమత్కరిస్తారు పండితులు ఒక కీర్తనలో ఉన్న సంగీత ధర్మాన్ని 'ధాతువు' అంటారు) సాహిత్య ఉత్కృష్టత లేనివారు మధ్యములని. రెండింటా తక్కువ అయినవారు అధములనీ నిష్కర్ష చేశాడాయన.

తెలుగులో భాషారాగాలను ఉత్కృష్టంగా, ఉదాత్తంగా సంయోజనంచేసిన మహానుభావులు ఎందరో ఉన్నారు వారిలో అన్నమయ్య, క్షేత్రయ్య, గోపయ్య, త్యాగయ్యలు మరీ గణన కెక్కినవారు వీరందరి కీర్తనలను, పదాలను స్వరబద్ధంచేసి, వారి రచనల్లోని సాహిత్య గరిమను చూపే ఉపోద్ఘాతాలను, అవతారికలను కూర్చి మనకు అందించిన మంచాళ వారు అటు సంగీత విద్యార్థుల, యిటు సాహిత్య విద్యార్థుల కృతజ్ఞతలకు అర్హులు. ఇదే విధంగా

తెలుగులోని మునిపల్లె సుబ్రహ్మణ్య కవి, సంస్కృతంలోని నారాయణ తీర్థుల వంటి యితర వాగ్గేయకారుల రచనలను కూడా స్వరబద్ధంగా ప్రకటించడానికి మంచాళ వారు పూనుకోవాలని నా ఆశంస.

## ప్రమాణిక రచనా విధానం

ఈ సంపుటాలన్నీ ఆ యా వాగ్గేయకారుల ప్రామాణిక పాఠాలుగా స్థిరీకరించడానికి మంచాళ వారు ఒక రచనా క్రమాన్ని రూపొందించుకొన్నారు. ప్రతి గ్రంథానికి ముందు తాము వ్రాసిన ఒక ఉపోద్ఘాతం, దానితో పాటు సంగీత సాహిత్య నిధులైన ఇద్దరు పెద్దలు ఆయా రంగాలలో ఆ వాగ్గేయకారుని ప్రతిభా విశేషాలను వివరిస్తూ వ్రాసిన వ్యాసాలు- ఇవి అన్నీ కొత్తగా సంగీతం అధ్యయనం చేసే విద్యార్థులకే కాక సంగీతజ్ఞులకు కూడా ఉపకరించే రీతిలో విపులంగా వ్రాయబడ్డాయి. సాహిత్య, సంగీత రంగాలలో ఉద్దండులైన డాక్టర్ దివాకర్ల వేంకటావధాని, వేటూరి ఆనందమూర్తి, రావూరి భరద్వాజ, డా॥ బాలాంత్రపు రజనీకాంతరావు ఈమని శంకరశాస్త్రి, బాలమురళీకృష్ణ, ఆర్. ఆర్. కేశవమూర్తి, నేదునూరి కృష్ణమూర్తి, నూకల చినసత్యనారాయణ, డొక్కా శ్రీరామమూర్తి, శ్రీరంగం గోపాలరత్నం మొదలైనవారి వ్యాసాలు ఇందుకు ఉదాహృతాలు.

మంచాళ వారు స్వయంగా కూర్చిన 'ప్రస్తావనలు' వారి సంగీత సాహిత్య సమన్వయ భావానికి చక్కని ప్రతీకలు. ఈ ప్రస్తావనలలో ఆ వాగ్గేయకారుని గూర్చిన వివరాలు, జీవిత విశేషాలు, సంగీతసాధన, ఆయన జీవిత లక్ష్యాలకు వాగ్గేయకారికతకు ఉండే సంబంధం, ఆయన రచనల్లోని సంగీత విభావరి సాహిత్య గరిమ ఆ రెంటి అవినాభావ సంబంధం- యీ విధంగా ఒక్క ప్రస్తావనలో ఒక వాగ్గేయకారుని జీవిత చరిత్ర చెప్పడమే కాక ఆనాటి సాంఘిక, సాంస్కృతిక చరిత్రలను కూడా మేళవించి మనకందించారు, మంచాళ వారు.

ఈ ఉపోద్ఘాతాలన్నీ దేనికవి స్వయం సమృద్ధమై ఆయా సంగీతజ్ఞుల జీవితానికి, శాస్త్రానికి అద్దంపడుతున్నాయి. నిజానికి వీనినన్నింటినీ ఒకచోట కూర్చి వేరుగా ప్రకటించి, సంగీత విద్యార్థులకు పాఠ్యగ్రంథంగా నిర్దేశించవలసిన అవసరం ఎంతైనా వుంది బాలాంత్రపు రజనీకాంతరావుగారి గ్రంథం తరువాత వాగ్గేయకారుల జీవిత, శాస్త్ర విధానాలను ఆ తరువాత విపులంగా, సమగ్రంగా అధ్యయనం చేసిన ప్రతిభ మంచాళ వారిది.

ఈ ప్రస్తావనలలో శాస్త్ర గ్రంథాలు వ్రాసే సంగీత ప్రకాండుల్లో మామూలుగా కనుపించని ఒక లక్షణం మంచాళ వారిలో కనిపిస్తుంది. అది వారి సౌజన్యం, ఆయన నిగర్వి; అలా అని చెప్పదలచుకున్న విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పలేదని కాదు; దానిని చక్కని మాటల్లో పొదిగి, కాంతా సమ్మితంగా చెప్పగల చతురుడు. తాను స్వీకరించిన విషయాలను ఎవరి నుంచి గ్రహించినా వారికి సవినయంగా కృతజ్ఞతలు చెప్పుకుంటూనే, వారికీ, తనకూ

అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు ధైర్యంగా తన అభిప్రాయాలను వెలువరించగల ధీశాలి, నిజమైన విమర్శకుడికి ఉండవలసిన లక్షణం ఇది! ఈనాడు విమర్శకుల్లో మృగ్యమైన లక్షణమూ యిదే!

## అవతారిక

ఈ సంపుటాలకు ముందు వెలువరించిన ప్రస్తావనలు, ఉపోద్ఘాతాలు, ఆయా వాగ్గేయకారుల రచనా విశేషాలను గురించిన సర్వలక్షణాల క్రోడీకరణ అనుకుంటే, ప్రతి కీర్తనకు ముందు మంచాళవారు కూర్చిన అవతారికలు సంగీతజ్ఞుడిగా, గురువుగా ఆయన విశ్లేషణా విధానాన్ని చూపుతాయి. ప్రతి కీర్తనను పరిచయం చేసే యీ అవతారిక భావ, రాగ, తాళ విశేషాలను ప్రతిపాదించే వివరణ ముఖ్యంగా అన్నమయ్య ఆధ్యాత్మ, శృంగార కీర్తనలకు, క్షేత్రయ్య పదాలకు జగన్నాథరావుగారిచ్చిన వివరణలు, సాహిత్యం, సంగీత విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా వున్నాయి. ముందు భావం, ఆ తరువాత రాగం- రాగ లక్షణం, కర్ణాటక సంగీతంలో దాని విశిష్టత, ఆ రాగానికి దగ్గరలో ఉండే హిందుస్తానీ రాగం, దాని లక్షణం, వాని విభేదాలు- చివరకు రాగ, భావ సమన్వయం- ఈ విధంగా సాగిపోతుంది అవతారిక. అలవోకగా శిష్యులకు అర్థమయ్యే పద్ధతిలో చూపిన యీ విశ్లేషణా చాతుర్యం గురుకుల గురువుల శిక్షణా పద్ధతులను జ్ఞప్తికి తెస్తుంది.

## సంగీత బాణీల స్థిరీకరణం

ఒక్కొక్క వాగ్గేయకారుడి రచనలని సంగీత బాణీలు కూర్చేవారి ఉపజ్ఞను బట్టి ఎన్నో విధాలుగా బాణీలు కట్టి పాడుకోవడానికి అవకాశం వుంది. అన్నమాచార్యులవారి కీర్తనల సంపుటానికి పీఠిక వ్రాస్తూ, ప్రముఖ సంగీత శాస్త్రజ్ఞులు ఈమని శంకరశాస్త్రిగారు ఆ కీర్తలలో—

సామాన్యమైన సులభ సంగీత బాణీలను కూర్చుకొని, యిప్పుడు మనం వింటున్న లలిత సంగీతంలాగా పాడుకోవడానికి అనువైనవీ, జానపద బాణీలలో స్వరపరచి పాడుకోవడానికి వీలైనవీ, భజనకూటములలో బృందగానాలుగా పాడుకోవడానికి అనువైనవీ, చిన్న చిన్న కీర్తనలుగా పాడుకోవడానికి అనువైనవీ,విలంబకాలంలో తమ తమ సంగీత ప్రతిభను ప్రదర్శిస్తూ విశృంఖలంగా విన్యాసాలుచేస్తూ పాడుకోదగినవీ, పదసంప్రదాయంలో విలంబంగా పాడుకోదగినవీ- కోకొల్లలుగా వున్నాయి"-అంటారు. వారే "సంగీత బాణీలను కూర్చేవారి సంగీతజ్ఞాన పరిపక్వతనుబట్టి ఆయా సంగీత రీతులకు అనువైన కీర్తనలను ఎంపికచేసుకొని వరుసలు కట్టి పాడుకోవడం సమంజసం'' అన్నారు.

అయితే ఏ పదాన్ని, ఏ కీర్తనని ఏ విధంగా పాడుకోవాలి? ఇప్పటి పద్ధతి ఎలావుంది? పూర్వ సాంప్రదాయం ఏమిటి? అనే మీమాంస చేసుకొని ఆయా కీర్తనలకి సంగీత బాణీలను స్థిరీకరించడం ఎంతైన అవసరం. ముఖ్యంగా భావితరాలవారికి అది ఎంతో ఉపకరిస్తుంది ఆ పనిని,

మంచాళవారు ప్రారంభించారు. అన్నమయ్య సూచించిన అపురూపరాగాల నెన్నింటినో పరిశోధించి, వాటి స్వరూపాలను పునరుజ్జీవింపచేసి, ఆ రాగాలలోనే కీర్తనలను స్వరపరిచారు మంచాళవారు.

## వివిధ వాగ్గేయకారుల హృదయ ఆవిష్కరణ

మనకు మహామహులైన సంగీతశాస్త్ర పారంగతులైన వాగ్గేయకారులు నలుగురున్నారు. వీరి రచనలని చదివి, అర్థంచేసుకొని, నేర్చుకొని, సాధన చెయ్యడానికి ఒక జీవితకాలం చాలదు. అయినా వారందరి రచనలని విశ్లేషించి, రాగభావ సమన్వయంచేసి, వారి హృదయగత భావాల్ని, అనుభూతుల్ని, ఉద్వేగాలని వివరించి ఆ వాగ్గేయకారుల హృదయాలను మనముందు ఆవిష్కరింప చేశారు - మంచాళవారు, మనల్ని ఆయా రచనల్లో తాదాత్మ్యం చెందేట్లు చేశారు. ముందుగా వారి హృదయాలను తాను అవగతంచేసుకుంటే కాని పాఠకుల ముందు వానిని ఆవిష్కృతం చేయడం కుదరదు అలా ఆత్మపారంగత్యం ద్వారా భగవంతుని చేరుకోవడానికి సంగీత సాధనను అవలంబనం చేసుకొన్న ఉత్తమ వాగ్గేయకారుల భావ, రాగ సంపదను తరువాతి తరాలకోసం వెన్నముద్దల్లా, రసగుళికల్లా కూర్చి అందించిన మంచాళవారు అభినందనీయులు.

సర్వశక్తిమయ సాగరాన్ని మథించి ఆత్మానందాన్ని, తద్వారా బ్రహ్మానందాన్ని సాధించినవారు వాగ్గేయకారులు.

వారి వారి రచనా సాగరాన్ని మథించి, అందులోని అమృతకలశాన్ని మనకందించిన వారు 'జగన్నాథ'రావుగారు.

ఎవరికి తోచినంత మేరకు - ఎవరి యోగ్యత మేరకు, వారికి అమృతోపమానమైన విందు జరుగుతుంది

అది అందించడానికి ఆయన చేసిన ప్రయత్నం మాత్రం తెలుగు పాఠకుల మన్ననలకు పాత్రమైనది. సంగీతంలో ప్రవేశంవున్నా లేకున్నా అభినివేశం వున్న సామాన్య తెలుగు పాఠకుల తరఫున మంచాళవారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను.

మంచాళవారు ఇంత శ్రమపడ్డా, వానిని వెలువరించ లేకపోతే యీ శ్రమకు తగిన ఫలితం ఉండేదికాదు. ఈ గ్రంథాలను వెలుగులోకి తెచ్చి తెలుగు విద్వల్లోకానికి సేవచేసిన తిరుమల తిరుపతి దేవస్థానం వారికి, ముఖ్యంగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ గారికి సంగీతజ్ఞుల అభివందనలు.

## Lavili

ఇంతటి మహాకార్యానికి పూనుకున్న మంచాల వారికి - రాముడికి లక్ష్మణుడిలా - నిరంతరం చేదోడు వాదోడుగా పూర్తి శ్రమించిన, వారి తమ్ముడు శ్రీ వాగ్రేవు పురుషోత్తం గారికి, వారికి సహకరించిన యితర మిత్రులకు, విద్యార్థినీ విద్యార్థులకు తెలుగుదేశం ఋణపడి యున్నది.

ఇంతటి బృహత్కార్యాన్ని నిర్వహించడానికి దేవస్థానంవారు శ్రీ మంచాల జగన్నాథ రావుగారిని ఎన్నుకోవడం ప్రశంసాపాత్రం ఆయన—అవుల సాంబశివరావుగారు అన్నట్లు— "సంగీతం తప్ప మరొక జీవితం ఎరుగని ఋషిపుంగవుడు". బాహిరమైన దృష్టికొరవడినకొద్దీ అంతరదృష్టిని పెంపొందించుకొన్న శాస్త్రీకుడు, గాయకుడు, వైణికుడు అయిన భక్తుడు, అన్నిటినీ మించి మంచిమనిషి – మనీషి.

తెలుగు వాగ్గేయకార వైభవం, అటువంటి సహృదయునిచేత ఆవిష్కరింపబడడం ఎంతో సముచితం.

డాక్టర్ మొదలి నాగభూషణ శర్మ,
ఎమ్ ఏ.ఎమ్ ఎఫ్ ఏ. (U.S.A.) పి హెచ్.డి.,
రీడర్, ఆంగ్లశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం,
హైదరాబాదు.

# ఒకి మాట

అనేక వత్సరముల నుండి నేను నా సోదరులగు జగన్నాథరావుగారితోనే ఉండి వారికి చేదోడువాదోడుగా సర్వకార్యముల యందును ఓపినంతవరకు సహకరించుచు నుంటిని. వ్రాయుట చదువుటయందు వారికిగల ఇబ్బందిని వారికే తెలియకుండునట్లు చేయటమే నా ధ్యేయము. కొన్ని ఏండ్లనుండి మహానుభావులైన వాగ్గేయకారుల కృతి రత్నములను సంపాదించి చిరంజీవులయిన తన విద్యార్థులకుచెప్పి వాటిని లిపిబద్ధముగా వ్రాయించి యుంచుట వారిపని వాటిని తిరిగి శుద్ధప్రతిని తయారుచేసి అచ్చునకు పంపుట అచ్చయిన వాటియందలి లోపములు తిరిగి తీర్చి వీలయినంతవరకు తప్పులు లేకుండ గ్రంథములను ముద్రింపించుట యనునవి నాపని. ఎంత నిర్దుష్టముగా యీ పనులను నిర్వహించుకొను చున్నను అక్కడక్కడ చిన్న చిన్న దోషములు దొరలక తప్పుటలేదు ఇప్పటికి వెలువరించిన గ్రంథములన్నియు అన్నగారు చెప్పుట, ఎవరెవరో విద్యార్థులు వ్రాయుట నేనే తక్కిన పనులన్నియు చేయుటతప్ప మాకు సాంకేతిక నిపుణులు సహృదయులు అయిన వారి సహాయము అంతగా లేదనియే చెప్పవలసియున్నది. కొన్ని వేల పుటల గ్రంథములు అందునను సంగీత సాహిత్యముల కలయికతో వ్రాయబడెడి గ్రంథములు ఎట్టి పరిశ్రమను ఆకాంక్షించునో చెప్పనక్కరలేదు కదా ! సాహిత్య విషయమున కొంతవరకు మిత్రులు డా. రావూరి భరద్వాజగారు, సహాయపడినారు. ఈ గ్రంథముల యందు తమ అమూల్యములగు అభిప్రాయముల నిచ్చిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు శ్రీ అవుల సాంబశివరావుగారు సంగీతకళానిధి ఇత్యాది అనేక బిరుదాంకితులు శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణగారు, బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ రామమూర్తిగారు, శ్రీయుతులు నేదునూరి క్రిష్ణమూర్తి గారు. నూకల చిన సత్యనారాయణగారు, కుమారి శ్రీరంగం గోపాలరత్నంగారు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్ల విభాగమున రీడరుగా వుంటున్న డా ముదిలి నాగభూషణ శర్మగారు, మొదలగువారికి నా కృతజ్ఞతాపూర్వక వందనములను చెప్పుకొను చున్నాను. ఇంకను వర్ధిష్ణు కళాకారులు ఆకెళ్ళ మల్లికార్జునశర్మ మొదలగువారికి నా కృతజ్ఞతలు. సమస్త సౌకర్యములను అడిగిన వెంటనే సమకూర్చుచు చేయూతనిచ్చి గ్రంథములను సర్వాంగ సుందరముగా ముద్రించుటకు చేయూతనిచ్చిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల నిర్వహణ అధికారి శ్రీ పి వి ఆర్ కె ప్రసాద్ I.A.S గారికి తెలుగువారి సంస్కృతి వైభవము కొంతవరకైనను ఉద్ధరింపబడెడి ఇట్టి పనులు చేయుటకు ఇతోధికములగు అవకాశములను భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించు గాకయని వేడుకొను చున్నాను. నాట్యకళ ముద్రణాలయము వారు ఈ గ్రంథములను సర్వాంగ సుందరముగా ముద్రించుటకు ఎంతయో శ్రమపడి తోడ్పడి నందుకు వారికి నా ప్రేమపూర్వకములగు ఆశీస్సులతో అభినందనములను చెప్పుకొనుచున్నాను.

ఇట్లు
సంపాదకుడు

# విషయసూచిక


| | | | | |
|---|---|---|---|---|
| 1. | భవనసన్నుత నాదమ మెంత ఘనీభవమో | వరాళి | ఆది | 1 |
| 2. | ఈమేను కలిగినందుకు సీతారామ | వరాళి | ఆది | 5 |
| 3. | నాయెడ వంచన సేయకురా ఓ | నభోమణి | ఆది | 8 |
| 4. | లేమిదెల్ప పెద్దలెవరు లేరో | పావని | ఆది | 11 |
| 5. | శశివదన భక్తజనావన శంకర నే | చంద్రజ్యోతి | ఆది | 14 |
| 6. | బాగాయనయ్యా నీ మాయ లెంతో | చంద్రజ్యోతి | ఆది | 17 |
| 7. | శ్రీకాంత నీయెడ బలాతి బల చెంగంగ | భవప్రియ | ఆది | 20 |
| 8. | నే పొగడకుంటే నీకేమి కొదవో | శుభపంతు వరాళి | ఝంపె | 23 |
| 9. | పాహిరామ దూత జగత్ప్రాణ కుమార | షడ్విధ మార్గిణి | రూపకం | 28 |
| 10. | సరిజేసి వేడుక జూచేది సాకేతరామా | తీవ్రవాహిని | ఆది | 31 |
| 11. | వరనారద నారాయణ స్మరణానందానుభవము | విజయశ్రీ | ఆది | 35 |
| 12. | లీలగాను జూచే గుణశీలుల నాపాల గల్గ | దుందుభి | ఆది | 39 |
| 13. | ఎన్నాళ్ళూరకే యుందువో జూతాము | పంతు వరాళి | చాపు | 42 |
| 14. | నిన్నే నెరనమ్మినానురా ఓ రామయ్య ([illegible]) | పంతువరాళి | రూపకం | 45 |
| 15. | పరమ పావన గుణశాలీ నన్ను పాలింప (ది) | పంతువరాళి | చాపు | 48 |
| 16. | రఘువర నన్ను మఱవతగునా | పంతువరాళి | ఆది | 50 |
| 17. | అప్పరామ భక్తి యెంతో గొప్ప రామా | పంతువరాళి | రూపకం | 53 |
| 18. | అందుండక నే వేగవచ్చెదనని నాపై (ప్రభ) | పంతువరాళి | త్రిపుట | 56 |
| 19. | వాడేరా దైవము మనసా | పంతువరాళి | ఆది | 59 |
| 20. | శంభోమహదేవ శంకరగిరిజా రమణ | పంతువరాళి | రూపకం | 62 |
| 21. | శివ శివ శివ యనరాదా | పంతువరాళి | ఆది | 65 |
| 22. | శోభానే శోభానే (ఉ) | పంతువరాళి | ఆది | 67 |
| 23. | చూడరే చెలురా యమునాదేవి (నౌ) | పంతువరాళి | చాపు | 69 |
| 24. | నారదముని వెడలిన సుగుణాతి శయము (ప్రభ) | పంతువరాళి | చాపు | 72 |
| 25 | సారమేగాని యన్యమార్గ విచారమేటికే | పంతువరాళి | ఆది | 75 |
| 26 | విధి ఏమి చేయుదురా పశుపతి | పంతువరాళి | చాపు | 80 |
| 27. | పరలోక భయములేక భవపాశ బద్ధులయ్యేరు | మందారి | ఆది | 83 |
| 28. | కళల నేర్చిన మునుజేసిన్నది గాకేమి | దీపకం | ఆది | 86 |
| 29. | సందేహమును దీర్పవయ్యా సాకేత నిలయ | రామప్రియ | ఆది | 89 |
| 30 | సీతామనోహర శృంగార శేఖర | రామమనోహరి | ఆది | 92 |
| 31. | పరలోక సాధనమే మనసా | పూర్వకల్యాణి | ఆది | 96 |
| 32. | పరిపూర్ణ కామ భావమును పరచి | పూర్వీకల్యాణి | రూపకం | 100 |
| 33. | జ్ఞానమొసగ రాదా గరుడగమన వాదా | పూర్వీకల్యాణి | రూపకం | 103 |
| 34. | వేదపురీశ శోధన చేయకు | పూర్వీకల్యాణి | ఆది | 107 |
| 35. | నీ చిత్తము నా భాగ్యమయ్యా | విజయ వసంతం | ఆది | 110 |

| | | | | |
|---|---|---|---|---|
| 36. | వద్దనేవారు లేరు | షణ్ముఖప్రియ | ఆది | 113 |
| 37. | నీ పరాక్రమము ఎవరి కున్నదయ్యా | షణ్ముఖప్రియ | మిశ్రచాపు | 116 |
| 38. | నీదు చరణములే రామ | సింహేంద్రమధ్యమము | త్రిపుట | 119 |
| 39. | నతజన పరిపాలమున నన్ను | సింహేంద్రమధ్యమము | త్రిశ్రఏక | 123 |
| 40. | నీ సరిసాటి ఎవరు లేదనుచు | హేమవతి | ఆది | 127 |
| 41. | పరిపూర్ణ కామ సరిలేనివాడ | హంసభ్రమరి | ఆది | 130 |
| 42. | దుర్మార్గ చరాధము లదొరనీ వన | రంజని | రూపకం | 133 |
| 43. | ఇంటు రీతి కొలువీయవయ్యా | హంసనాదం | ఆది | 136 |
| 44. | వాదామ గోచరమే మనసా | కైకవశి | ఆది | 139 |
| 45. | ఏ దారి సంచరింతురా ఇక బల్కరా | కాంతామణి | ఆది | 144 |
| 46. | పాలింతువో పాలించరావో | కాంతామణి | ఆది | 147 |
| 47. | మహిమ దక్కించుకోవయ్యా | ఋషభప్రియ | ఆది | 150 |
| 48. | దినమే సుదినము ఈశ్వర నీ కృప | లతాంగి | త్రిపుట | 153 |
| 49. | కంట జూడుమీ ఓపారి | వాచస్పతి | ఆది | 157 |
| 50. | తనమీదనే చెప్పుకోవలె గాకను | భూషావళి | ఆది | 162 |
| 51. | అనురాగములేని మనసున సుజ్ఞానము | సరస్వతి | రూపకం | 165 |
| 52. | సందేహము ఏల రామస్వామి నాపై | కల్యాణి | రూపకం | 168 |
| 53 | అమ్మరా వమ్మా తులశమ్మనను | కల్యాణి | ఝంపె | 172 |
| 54. | ఏ తావునరా నిలకడ నీకు | కల్యాణి | ఆది | 175 |
| 55. | ఏ వరమడుగుదురా శ్రీరాముని | కల్యాణి | రూపకం | 182 |
| 56. | నమ్మి వచ్చియున్న నన్ను నయముగాను | కల్యాణి | రూపకం | 187 |
| 57. | భజన సేయవే మనసా పరమభక్తితో (ది) | కల్యాణి | రూపకం | 1[illegible]2 |
| 58. | నిధి చాల సుఖమా రాముని సన్నిధి | కల్యాణి | త్రిపుట | 196 |
| 59. | భజరే రఘువీరం శరభరిత (ది) | కల్యాణి | ఆది | 202 |
| 60. | రామ రామ రామ నాపై నీ దయ (ది) | కల్యాణి | చాపు | 204 |
| 61. | వచ్చును హరి నిన్ను జూడ (ప్ర భ) | కల్యాణి | చాపు | 206 |
| 62. | సుందరి నీ దివ్యరూపమును జూడ | కల్యాణి | ఆది | 209 |
| 63. | శివేపాహిమాం అంబికే శ్రితఫలదాయికి | కల్యాణి | ఆది | 213 |
| 64. | తరమా నీ మహిమ పొగడ | కల్యాణి | రూపకం | 216 |
| 65. | ఈశపాహిమాం జగదీశ | కల్యాణి | రూపకం | 220 |
| 66. | ఎందుకో నీ మనసు కరుగదు | కల్యాణి | ఆది | 223 |
| 67 | కమలభవుడు వెడలె కనుగొనవే (ప్ర భ.) | కల్యాణి | చాపు | 227 |
| 68. | కారు వేల్పులు నీకు సరి | కల్యాణి | ఆది | 230 |
| 69 | నిన్ననవలసినదేమి రామ | కల్యాణి | చాపి | 235 |
| 70. | రామ నీ వాదుకొందువో కొనవో | కల్యాణి | రూపకం | 239 |
| 71. | వాసుదేవ యని వెడలిన యీ (ప్ర.భ.) | కల్యాణి | ఆది | 244 |
| 72. | బ్రహ్మ శిరఃఖండనము చేసినది గని | కల్యాణి | రూపకం | 248 |
| 73. | నారాయణ హరి నారాయణ హరి | యమునాకల్యాణి | ఏక | 253 |
| 74 | రామ రామ రామ మాంపాహి (ది) | యమునాకల్యాణి | ఆది | 256 |

| | | | | |
|---|---|---|---|---|
| 75. | విధి శక్రాదులకు దొరుకునా ఇటువంటి | యమునాకల్యాణి | రూపకం | 258 |
| 76. | సాగరుండు వెడలే ముచ్చట గని (ప్ర భ.) | యమునాకల్యాణి | ఆది | 262 |
| 77 | హరిదాసులు వెడలే ముచ్చటగని (ది) | యమునాకల్యాణి | ఆది | 265 |
| 78. | మానములేదా తనవాడని | హమీర్‌కల్యాణి | ఆది | 267 |
| 79. | నీ దాసానుదాసుడనని పేరే | హమీర్‌కల్యాణి | ఆది | 271 |
| 80. | ఎవరురా నినువినా గతి | మోహన | త్రిపుట | 276 |
| 81. | నను పాలింప నడచి వచ్చితివో | మోహన | ఆది | 281 |
| 82. | భవనుత నా హృదయమున | మోహన | ఆది | 287 |
| 83. | మోహన రామ ముఖజిత సోమ | మోహన | ఆది | 291 |
| 84. | రామ రామ రామ రామా యనినంత | మోహన | చాపు | 297 |
| 85 | ఎందుకో బాగ తెలియదు | మోహన | ఆది | 300 |
| 86 | దయరానీ దయరానీ (ది) | మోహన | ఆది | 304 |
| 87. | మాటి మాటికి దెల్పవలెనా (ది) | మోహన | త్రిపుట | 306 |
| 88. | రామా నిను నమ్మిన వారము | మోహన | ఆది | 310 |
| 89. | వేనవాక్యమని యెంచిరి (నౌ) | మోహన | చాపు | 314 |
| 90. | జయమంగళం నిత్య శుభమంగళం (ఉ) | మోహన | ఝుంపె | 317 |
| 91. | దరిశించుట తెలిసెనురా ఠక్కులన్నిటను | మోహన | రూపకం | 319 |
| 92. | నీవాడనేగాన నిఖిలలోక నిదాన | సారంగ | ఝుంపె | 322 |
| 93. | ఏమి దోవ బల్కుమా ఇక నేనెంచు | సారంగ | ఆది | 326 |
| 94. | ఏహి త్రిజగదీశ శంభో మాం పాహి పంచనదీశ | సారంగ | చాపు | 330 |
| 95 | ఎంతభాగ్యము మా పాలగల్గితివి | సారంగ | ఆది | 333 |
| 96. | మామవ రఘురామా మరకత మణి (ది) | సారంగ | రూపకం | 337 |
| 97. | ఓడను జరిపే ముచ్చటగనరే వనితలార (నౌ) | సారంగ | ఆది | 339 |
| 98 | కరుణ జూడవయ్యా మాయయ్యా | సారంగ | ఆది | 342 |
| 99 | మారవైరి రమణీ మంజుభాషిణి | నాసికాభూషణి | రూపకం | 345 |
| 100 | సరసీరుహ నయనే సరసిజాసనే | అమృతవర్షిణి | ఆది | 348 |
| 101 | అడుగు వరముల నిచ్చెద | ఆరభి | చాపు | 352 |
| | కర్ణాటక సంగీతానికి త్యాగరాజు సేవ | | | 356 |
| | నౌకా చరిత్రము-యక్షగానము | | | 371 |
| | ప్రహ్లాద భక్తి విజయము | | | 401 |
| | అనుబంధము-1 కృతజ్ఞతలు | | | 456 |
| | అనుబంధము-2 అకారాది పట్టిక | | | 457 |
| | అనుబంధము-3 రాగ వివరణ పటిక | | | 483 |

అవతారిక :

ఈ కీర్తనమునందు 'నీవు భక్తుల పాపములను హరించెడి వాడవు, మృదు సుభాషుడవు, దీనజనులకు నీవే సంపదవు, నీదాపును సంపాదించుటకు పరితపించుచుంటిని. అదియే దొరక దాయె. నీమనసు కరుగదాయె ! శాపవశమున రాతిగనై పడియున్న అహల్యను నీవు కాపాడితివి. దూర్తుడగు కాకాసురుని పై బ్రహ్మాస్త్రమును వేసియు, వాడు నిన్ను శరణని వేడగా రక్షించితివి. నీ భక్తుడనై యుండియు నేను పడుచున్న కష్టములను జూచి యౌవన మదాంధులగు నరులు నన్ను పరిహసించుచు డగా నీ కొంతయైన యవమానము తోచలేదాయె ! నేనెవరితో మొఱబెట్టుకొందును ! నీ జపమునకు విఘాతమును కలిగించెడివైన సాంసారిక విషయములు, ఇతర చింతలు మరచి నిన్నే వేడుచుంటిని. ఐనను నాపై దయరాకున్నది. ఇందుకు కారణము ఘటిల్లించిన నా పూర్వజన్మ దుష్కృతములే కావచ్చునేమో. భవ నీరధి దాటించవే, సుగుణ ఖనీ!'' అని అయ్యవారు అబ్జభవుడగు బ్రహ్మచే నుతింపబడెడి శ్రీరామచంద్రుని వేడుకొను చున్నారు అబ్జభవ సన్నుతుడని స్వామిని కీర్తించుటలో 'నీకునూరునివంటి వాడనుసుమా ! నన్ను కాపాడుట నీ భారముగాదా ? అని అయ్యవారి భావ మనుకొనవచ్చును.

రాగ లక్షణము :

వరాళి అతి ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 49వ మేళము. సంపూర్ణ సంపూర్ణము. మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వము నుండియు, వాడుక యందుండుటచే దీనిని ఝాలవరాళి యను పేరుతో మేళకర్తల యందు చేర్చుకున్నారు. కాని వరాళిరాగమును ప్రాచీన కాలములో ప్రచారమునందున్న ఒక భాషాంగముగా చెప్పుకొనవలెసియున్నది. పలనన మహానుభావులైన క్షేత్రజ్ఞులవారు, భక్తిశిరోమణి యగు భద్రగిరి రామదాసులవారు చెప్పిన రచన లనేకములు నేటికినీ సంప్రదాయ సిద్ధముగా వాడుక యందున్నవి. అందు స గ రి గ మ ప ద ని సా అను అరోహణము సుస్పష్టముగా నున్నది. 'స గ రి గ' అను నప్పుడు సాధారణ గాంధార చతుశ్రుతి రిషభములను స్పృశించెడి వాడుక ప్రాచీనముగా కనబడుచున్నది. తిరిగి అవరోహణమునందు 'స మ గా రి స' అనునప్పుడు శు. గ, చ. రి స్థానమునందు కంపిత ముతో సాధారణ గాంధారమును స్పృశించుచు దిగుచున్నది. ఘనరాగ పూర్వపంచకమునందలిది నీ రాగమున చిట్టతానములు, మొదలగునవియు గలవు. వాని యందునూ 'స గ రి గ మ ప' ప్రయోగము యిల్లే యున్నది. ఇందలి గమక వరిశాదులు కొంత కష్టసాధ్యములే. దీనిని శిష్యులకు పాఠము చెప్పరాదని ప్రతీతియు గలదు.

## వరాళి - ఆది

ప. భవ సన్నుత నా దయ మెంత ఘనీభవమో ! ||భ||

అ. ప. భవ నీరధి తారక సుగుణ నా క
భయ మియ్యను దోచనందు కబ్జ ! ||భ||

చ. పాప హరణ శ్రీ రఘువర మధురా
లాప దీనజన భవ పావన నీ
దాపు గలుగగోరి దొరకని వరి
తాపము గని మనసు కరగనందుకు ! ||భ||

2. కరుణాకర నీ చరణము శిలను
వర నారిగ జేసినది గాకను
శర మసురునిగా చేసే నీకు నా
దరితములను బోగొట్టి బ్రోచుటకు ! ||భ||

3. ఇవ్విధమున నుండు నను జూచి
యౌవన గర్వము మించిన నరులు
నవ్వగాను రోనమేల రాదో
యెవ్వరి తోడను విన్నవింతును రాదని ; ||భ||

4. ఈ జన్మమునను మోసబోకను
నీ జపములకు విఘాతమైన భవ
వ్యాజము లెల్లను రోసిన త్యాగ
రాజుని సైని దయరానందు కబ్జ ! ||భ||

ప. స స పా - మ ప ద ధ ప ఘా | ప ద ప ద ని | సా ని ద ప మ ||
భ వ స - - న్ను త నా - - | ధ ఘ - మెం - | - తో - - - ||

గా గ మ పా ప ద ప మ గా గ రి రీ | పా - - | ప ద ప మ గ గ రి స ||
ఘ నీ - - భ - వ - - మో - - | - - - | అ - - - బ్జ - - - ||

2. స స పా - మ ప ద ద ప ఘా | ప ద ని స రి స ని ద | ని ద ప మ ప ద మా ||
భ వ స - - న్ను త నా - - | ద - ఘ - - - మెం - | - - - - తో - - ||

గా గ మ పా ప ద ప మ గా గ రి రీ | సా రి రి స ని | ద ప ప మ గ గ రి స ||
ఘ నీ - - భ - వ - - మో - - | - అ - - - | - - బ్జ - - - - - ||

స స పా - ప మ దా | పా - - | - - - - ||
భ వ స - న్ను - త | - - - | - - - - ||

అ.ప ప ద నీ ద ప మా దా | సా స ని స రి గా | రి సా స ||
భ వ నీ ర - ధి శా | ర క - సు - గు | ణ నా క ||

ని ద ని స రి స రి ద ద ప మ ప ద ని స | ని ద పా ప మ |
క - య - మి - - - య్యా - ను - దో - చ - | నం - - దు - |

ద ద ప మ గ గ రి రి ||
క - - - బ్జ - - - ||

స స పా - ప మ దా | - - - - | - - - - ||
భ వ స - న్న - తా | - - - - | - - - - ||

చ. గా గా ప మ పా ప ద పా ప మ | ప ద పా ప మ గ | - గ రి సా ||
ఈ జ - - న్మము - న ను - | మో - - స - బో | - క - ను ||

స రి గా రి స స ని̣ ధా ధ ని̣ | సా - ని̣ ప స గ | రి గ మ ప ప ||
నీ - - జ ప ము - ల కు వి | ఘూ - - త మై - | - న - ళ వ ||

ప ద నీ ద ప మా దా | సా స̇ ని స̇ రి̇ గా | రి̇ రి̇ స̇ స̇ ||
హ్యా - జము - - లె | ల్లి - ను రో - - | సి న త్యా గ ||

స̇ ని ద ని స̇ రి̇ స̇ ని ద ద ప మ ప ద ని స̇ | ని ద పా ప మ |
రా - - - జు - ని - పై - ని - ద - య - | రా - నం దు - |

ద ద ప మ గ గ రి రి ||
క - - - జ్జ - - - ||

స స పా - ప మ దా | - - - - | - - - - ||
భ వ స - న్ను - తా | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు తమ తమ సంసారములను రక్షించుకొనుటకు పర హింసలకు పాల్పడుచున్నారు. కొందరు కిరాతకులు. వీరు హంస రూపులైన భక్తులను ప్రార్థించి రామ తారకమును సంపాదించుకొనినచో సుఖపడుదురు గదా ! ఒకప్పుడు ఒక ఋషి శాపమునకు గురియైన దుష్టుడు జగ రూపమున బహుకాలము పడియుండి రామనామ స్మరణమును విని నంతనే శాపముక్తుడై సుఖమును పొందెనట అల్లే. గజేంద్రుడను మహాసత్త్వుడు మకరిచే చిక్కి గాసి చెంది తారక నాముడగు శ్రీహరిని కీర్తించి "నీవే తప్ప నితఃపరంబెఱుగ" నని మొరలిడగా రక్షింపబడి నాడు గదా ! ఒకప్పుడు ఆగమములగు వేదములను బ్రహ్మకడ నుండి దానవుడొకడు గొంపోయినపుడు విధి మొరవిని హరివకు నీవు వానిని రక్షింప లేదా ! కామాది దుర్గుణ స్తోమపూరితమైన జీవనమును గడుపుచూ నేమముతో నుండని వారగు నరులకు ఈ మేను కలిగినందుకు సీతారామా ! నీ నామస్మరణ తప్ప వేరు దారి యేమున్నది?" అని అయ్యవారు శ్రీరామ చంద్రుని కొనియాడుచున్నారు.

వరాళి - ఆది

ప. ఈ మేను గలిగినందుకు సీతా రామ నామమే బల్కవలెను ! ॥ఈ॥

అ. ప. కామాది దుర్గుణ స్తోమ పూరితమైన
పామరత్వమే గాని నేమమున లేనట్టి ! ॥ఈ॥

చ. సంసారమును బ్రోవ దారిని పర
హింస జేయుకిరాతుడు
హంసరూపులగని నడుగ రామనామ ప్ర
శంస జేసి యుపదేశించ ధన్యుడు గాదా ! ॥ఈ॥

2. తాపసి శాపమిడగా జలోరగ
రూపము గొనియుండగా
తాపము సైరించక తల్లడిల్లగ శర
చాప ధరుని నామ శ్రవణము బ్రోవలేదా ! ॥ఈ॥

3. కరిరాజు తెలియలేక బలుడైన
కరిచేత గాసి చెందగా
అరలేక నిజమున నాదిమూలమనగ
వరదుడు వేగమె వచ్చి బ్రోవగ లేదా ! ॥ఈ॥

ఆగమ వేదములను దానవుడు గొంపో
వగా చతురాననుడు
త్యాగరాజనుత తారకనామ యని
బాగుగనుతింప భయము దీర్చగలేదా ! ॥ఈ॥

౧. - స ని సా రి గ రి స స ని స గ రి | గా గ మ పా ప మ | ప ద ద ప పా ||
- ఈ - మే - - ను - క - లి గి - | నం - - దు కు - | సీ - తా - - ||

- ప ద ప ద ద ని సా స ని సా | స ని ద ని ద ప | ప మ గ మ ప మ గ గ ||
- రా - మ - నా - - మ - మే | బ - - - - ల్క | వ - లె - ను - - - ||

౨. రి స స ని సా రి గ రి స స ని స గ రి | గ గ మ మ ద ద ని ని | గ గ రి సా ||
- - ఈ - మే - - ను - క - లి గి - | నం - - - దు - కు - | సీ - - తా ||

- స ని స రి స ని స రి స ని ద ద ప మ | గ మ పా ద ని ద ప మా |
- రా - ను - - - నా - - - మ - మే - | బ - - - - ల్క - - |

గ గ ప మ గ గ రి ||
వ - లె - ను - - ||

౩. స ప ని సా రి గ రి స స ని స గ రి | గ గ మ మ ద ద ని ని | గ గ రి సా ||
- ఈ - మే - - ను - క - లి గి - | నం - - - దు - కు - | సీ - - తా ||

ని స రి ని స ద ద ని ద మ ద మ ద ని సా | గ మ ప ద ని స రి స |
రా - - మ - - నా - - మ - - మే - - | బ - - - - - ల్క - |

ని ద ప మ గ గ రి ||
వ - లె - ను - - ||

స స ని సా రి గ రి స స ని స గ రి | గా - మ | పా - - ||
- ఈ - మే - - ను - క - ల - గి | నం - దు | కు - - ||

అ.ప - గా గ మ ప ద ప ద ప మ గ గ రి రి | రి సా స ని | స గ రి గ మ పా ||
- కా మా - - - ది - దు - గ్గు - ణ - | స్తో మ పూ - | రి - త మై - న ||

పా - మ ద ద నీ సా స ని దా | ప ద ని స రి స ని ద | ప మ గా గ రి రి ||
పా - మ ర త్వ మే గా ని - - | నే - మ - ము - న - | తే - - న - - ||

స స ని సా రి గ రి స స ని స గ రి | గా - మ | పా - - ||
ట్టి ఈ - మే - - ను - క - ల - గి | నం - దు | కు - - ||

చ. - పా - ప మా పా ద ని ద ప మా | గ గ ద ద ప మ | గ గ రి స స ||
- ఆ - గ మ వే - - ద - ము | అను దా - న - | వు - డు గోం పో ||

- స రి స స ని స గ రి గా గ మ | పా - - | - - - - ||
- వ గా చ తు - రా - - న ను - | డు - - | - - - - ||

- గా గ మ ప ద ప ద ప మ గ గ రి రి | రి ప స స ని | స గ రి గ మ పా ||
- త్యా గ - రా - - - జ - ను - త - | తా ర క బా - | మ - - య - ని ||

పా - మ ద ద ని సా స ని దా | ప ద ని స రి స ని ద |
బా - గు గా - ను తె యిం - ప | త య ము - దీ - ర్ప గ |

ప మ గా గ రి రి ||
తే - - దా - - ||

స స ని సా రి గ రి స స ని స గ రి | గా - మ | పా - - ||
- ఈ - మే - - ను - క - ల - గి | నం - దు | కు - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు 'నలుగురిలో మెప్పులకై నిన్ను నమ్మి యుండలేదు శ్రీరామ చంద్రా ! నేను మాయలతో జీవించెడి మానవులవెంట మత్సరమును పెంచుకొనుచు తిరుగలేదు. దాయాదుల పోరు భరించలేక నీకు దాసుడను గనుక రక్షింపుమని వేడుకొనుచున్నాను. మానవ సహజ మగు బాల్య చాపల్యమున నీపై కోపపు వాక్యములను పలికినను, తనయు లాడు కఠి నజు మాటలను తల్లి దండ్రులు సహించెడి విధముగ నన్ను నీవు మన్నించ వలెనుగదా ! కనికర ముతో భక్తులను తల్లి దండ్రులు తమ బిడ్డలను ముద్దిడుకొని లాలించెడి విధముగ నీవును పాలించి, లాలించవలెను గదా ! నాయెడ వంచన సేయకురా, ఓ రాఘవా !" అని అయ్యా వారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు. విచిత్రమేమనగా నభోమణి వంశ తిలకుడగు రాముని కీర్తించుటకు అయ్యవారు నభోమణి అను రాగమునే ఎంచు కొన్నారేమోనని తోచు చున్నది.

రాగ లక్షణము :

నభోమణి ఇప్పటి వాడుక ప్రకారము 40 వ మేళమగు నవనీతము జన్యము

ఆరోహణ : స గ రి గ మ ప స

అవరోహణ : స ని ద ప మ గ రి స

ఇది ప్రాచీనముకాదు ఇందు ఇతర వాగ్గేయ కారుల రచనలు దొరుకుటలేదు. బహుశః ఇదియు అయ్యవారు సృష్టించుకొనిన రాగము లలో నొకటి యనుకొనవచ్చును.

నభోమణి - ఆది

ప. నాయెడ వంచన సేయకురా ఓ రాఘవ ! ॥నా॥

అ. ప. నలుగురికై నమ్మలేదురా శ్రీరామచంద్ర ! ॥నా॥

చ. మాయపు మానవులను జేరి మత్సరుడై తిరిగితినా
దాయాదుల పోరైనగాని దాసుడని వేడుకొన్న ! ॥నా॥

2 వాదాడుచు బాలురు యెచ్చటివాడౌ నిలురా బుద్ధి
లేదాయెన ఓరిమి గలవారై తల్లిదండ్రులు జూచి ! ॥నా॥

3. మోదముతో దనయులనుచును ముద్దుబెట్టి కౌగిలిగూర్చ
లేదా యటునే గాదా ప్రోవవే త్యాగరాజపన్నుత ! . ॥నా॥

ప. సా - రి గ రి సా - గ రి స | స ని నీ ధ ధ | సా - - ||
నా - - యెడ వం - - చన | సే - - యకు | రా - - ||

స గ రి గ మ పా - - | ప మ గా గా | రి సా - ||
ఓ - - - - - - - | రా - - - | ఘ వ - ||

2. సా - రి గ రి సా - గ రి స | స ని నీ ధ ధ | సా - - ||
నా - - యెడ వం - - చన | సే - - యకు | రా - - ||

స గ రి గ మ పా ద ప | స ని ని ద ద ప ప మ | గా రి స ||
ఓ - - - - - - - | రా - - - - - ఘు - | వ - - ||

సా - రి గ రి సా - రి గ రి | సా - - | - - - - ||
నా - - యెడ వం - - - చ | న - - | - - - - ||

అ. ప. ప మ పా ద ప ప ద నీ ద ప | సా - స | స ని ని ద ద ప ప మ ||
న - లుగురికై - - - - | న - మ్మ | లే - - - దు - రా - ||

ప ద ని ద ప స సా రి స ని ద ద ప దా | పా - మ గా | గ రి రి సా ||
శ్రీ - - - - రా - - - - - - - మ | చం - - - | ద్ర - - - ||

సా - రి గ రి సా - రి గ రి | సా - - | - - - - ||
నా - - యెడ వం - - - చ | న - - | - - - - ||

చ. పా ప ప పా మ ప దా | ప ద నీ ద ద | పా - మ పా ||
మోదముతో త - న | యు - - లను | చు - - ను ||

స గ రి గా గ ప పా ప ద ప | ప మ గా గ రి రి | స గ రి గ మ ప ||
ము - - ద్దు బె - - ట్టి కౌ - | గి - - లి - - | గు - - - - చ్చి ||

ప మ గా ద ప ప ద నీ ద ప | సా సా | సీ ని ని ద ద ప ప మ ||
తే - - దా - య - టు నే - | గా దా | బ్రో - - - వ - వే - ||

ప ద ని ద ప స సా రి స ని ద ద ప దా | పా - మ గా | గ రి రి సా ||
త్యా - - - - గ రా - - - - - - - జ | స - - - | న్ను - - త ||

సా - రి గ రి సా - రి గ రి | సా - - | - - - - ||
నా - - యె డ వం - - - చ | న - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "నాదైన్యమును నీకు విన్నవించెడి వారే లేరా ! మహిమ గల దేవతాంశ సంభూతులు నీ కొఱకై భువియందవతరించి నీయందు సారూప్యతను సాధించు కొన్నారు గదా ! అట్టి వారెవ్వరును నేడు లేరా ? నీ రూపమును మనసునందు నిలుపుకొని నీ యందే లయమగుటను కాంక్షించెడి నా వంటివారికి సన్మార్గమును జూపి నీ సన్నిధికి జేర్చి పుణ్యమును కట్టుకొనెడి పెద్దలే కరువైనారని అయ్యవారు శ్రీరామచంద్రునికి ఆర్తితో విన్నవించు కొనుచున్నారు.

ప్రహ్లాద, నారద, పరాశర, పుండరీక, విభీషణ, సుగ్రీవ అంజనేయాది భక్తులను తలచు కొని భగవత్ సాక్షాత్కారమును పొందిన యట్టి ఘనులు నేడు కరవైనారని అయ్యవారు తలచు కొనుచున్నారేమో !

రాగ లక్షణము :

పావని 41 వ మేళకర్త, ఇందు శు. రి, శు. గాం, ప్ర. మ, పం, చ. ధ, కా. ని స్వరములు వచ్చుచున్నవి. ఇది సంపూర్ణసంపూర్ణము ఇందు అయ్యవారు చెప్పిన యీ రచన యొక్కటి తప్ప ప్రాచీన వాగ్గేయ కారుల రచనలు ఇతరములేవియు దొరకుటలేదు. బహుశః పూర్వాంగమునందు వరాళి ఉత్తరాంగమునందు కల్యాణి, వచ్చుచుండుటచే పాడుటకు కొంత సాధ్యముగా నుండుటయే యీ రాగము ప్రచారమునుండి కొంత దూరముగా తొలగుటకు కారణము కావచ్చును. ఈ కీర్తనమును కొందరు 40 వ మేళకర్తయగు నవనీతమునందును పాడుటకలదు.

### పావని (నవనీతం) - ఆది

ప. లేమిదెల్ప పెద్దలెవరు లేరో ! ॥లే॥

అ. ప. ఆమహిమ లెల్ల మాని ఈ మహిలో బుట్టిరో ! ॥లే॥

చ. నీరూపమున బూని మనసు నిర్మలులై యుండలేదా
ధారాధరాభ శరీర త్యాగరాజవినుత ! ॥లే॥

ప. - - - దదపాపమ | పా - పమ | గా గరిరీరి ||
- - - లేమి దెల్ప - | పె - ద్ద - | - - - - - - ||

పా - సస నీ గా - | పమ దా - | సని రీ - ||
- - లెవరు లే - | - - - - | రో - - - ||

2. సనినిదదపదదపాపమ | మపదనిసనిదప | పమగా రి ||
రా - మ - - - లేమి దెల్ప - | పె - - - ద్ద - - - | - - - - ||

సా - సస నీ గా - | పమ దా - | సని రీ - ||
- - లెవరు లే - | - - - - | రో - - - ||

రిసనిదపమదదపాపమ | పా - - | - - - - ||
రా - - మ - - లేమి దె - - | ల్ప - - | - - - - ||

అ. ప - - - దపపదనీ స | సా నిరీ - సరి | గా గరిరీ రి ||
- - - అ - మ - హిమ | లె - - - - ల్లి | - మా - - - ||

2. సా - దపపదనీ స | సరిగరిసనిగ | గప మగగరిస ||
ని - అ - మ - హిమ | లె - - - - - ల్లి | - మా - - - - - ||

సా - గగరీ సా సని | ద - దా - పద | నిదపమగగరీ ||
ని - ఈ - మహిని - | పు - - - ట్టి - | - - రో - - - - ||

సగరిగమపదదపాపమ | పా - - | - - - - ||
రా - - మ - - లేమి దె - - | ల్ప - - | - - - - ||

చ. - - - పాపాప | మపదపదాపద | పమగగరి ||
- - - నీ రూప | ము - - - న బూ - | ని - మనసు ||

సా - రి గ స ని ధా । ని స రి స రి పా । ప మ ప ద ని స ని ద ॥
- - నిర్మ లు - - । లై - - - - యుం । ద - లే - దా - - - ॥

పా - ద ప ప ద నీ । సా - స ని । గా గ రి రి ॥
- - రా - ధ - రా । క - - - । - - - - ॥

సా - రి రి సా స ని । ద పా దా - ప ద । ని ద ప మ గ గ రి ॥
- - త్యా గ రా జ - । వి - ను - త - । - - - - - - - - ॥

స గ రి గ మ ప ద ద పా ప మ । పా - - । - - - - ॥
రా - మ - - - లే మి దె - - । ల్ప - - । - - - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "నీవు పసితనమునందే మహా బలవంతుడవై తమ్మునితో చని విశ్వామిత్రుని యాగ సంరక్షమును గావించుటకు మారీచుని వాయవ్యాస్త్రముతో పడగొట్టితివి. దిన దినముల జపతపములను చేసి కొనుచూ, నిన్నారాధించెడి భక్తులను కాపాడుచుండెడి ఓ పూర్ణ చంద్ర వదనా! త్యాగరాజనమ్నుతుడా! నన్ను కాపాడుము, నేనిక తాళజాలను" అని అయ్యవారు ఆర్తితో శ్రీరామచంద్రుని దర్శనాపేక్షతో వేడుకొనుచున్నారు.

రాగ లక్షణము :

చంద్రజ్యోతి యిప్పటి వాడుక ప్రకారము 41 వ మేళకర్తయగు పావనిజన్యము

ఆరోహణ : స రి గ మ ప ద స

అవరోహణ : స ద ప మ గ రి స

ఇది ప్రాచీనముకాదు. ఇందు యితర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుటలేదు ఈ రాగము కూడ అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి యనుకొనవచ్చును.

చంద్రజ్యోతి - ఆది

ప. శశివదన భక్తజనావన శంకరనే దాళగలనా! ॥శశి॥

అ. ప. పసితనమందే మునియాగమున నీ
బాహుపరాక్రమమును నెఱంగనా రాకా! ॥శశి॥

చ. దిన దిన మౌపాసన జపతప ధ్యానమను
యాగమువేళ మనసున బుట్టిన
మదుడంభునితోడను మారీచుని
పని చెఱిచిన యాత్యాగరాజార్చిత! ॥శశి॥

ప. ధ ధ స స స రి గా గ రి | స రి గ రి స రి గ రి | గ రి స స ||
శ శి వ ద న - - - - | శ - - - క్త - జ - | నా - వ న ||

గా పా ప ఘ ద ద పా | ప ద నీ ద ద | పా ప మ ద గ రి స ||
శం క ర - నే - - | శా - - శ గ | ల - - నా - - - ||

2. స ధ రి స గ గ రీ సా | రి మ ప ద స ద ప మ | గా రి స ||
శ శి వ ద న - - - | శ - - - క్త - జ - | నా వ న ||

ద ద ప మ ప ద సా - ద సా | ద స రి స ప ద స ద | స ద ప మ గ గ రి స ||
శం - - - క ర నే - - - | శా - - - శ - గ - | ల - - - నా - - - ||

ధ ధ స స స రి గా రి | సా - - | - - - - ||
శ శి వ ద న - - - | - - - | - - - - ||

అ ప. ప ద సా స ద సా రీ రి స | స రి స రి గా | గ రి రీ స స ||
ప సి త న - మం దే - - | ము ని యా - - | గ - ము న నీ ||

2. స ద ప మ గ మ ప ద స ద సా రీ రి స | స రి గా గా ప మ |
ప - సి - త - న - మం - - దే - - | ము - ని యా - - |

గ గ రీ స స ||
గ - ము న నీ ||

గా గ గ గ రి రి స గా గ రి | రి స ద స ద పా మ | ప ద ప మ గ గ రి స ||
బా హు ప రా - - - క్ర - మ | ము - ను - నె ఱుం గ | నా - - - రా - శా - ||

ధ ధ స స స రి గా రి | సా - - | - - - - ||
శ శి వ ద నా - - - | - - - | - - - - ||

చ. ప ప ప ప ప మ గా గ రి రీ | గ గ రి రి | స రి గా గ రి రి స ||
ది న ది న మౌ - - పా . - | స న జ న | త - స ధ్యా - న - ||

ధ ధ స రి గా గ మ పా మ ప దా | ప ద ప మ గ గ | గ రి రీ స స ||
ము ను యా - గ ము - - వే - శ | మ - న - సు న | ఋ - - ట్టి స ||

ప ద సా స̇ ద సా రీ̇ రి̇ స̇ | స̇ రి̇ స̇ రి̇ గా̇ | గ̇ రి̇ రీ̇ స̇ స̇ ||
ఘ న డిం - ఛు ని తో - - | ద ను మా - - | రి - - చు ని ||

గ̇ గ̇ గ̇ గ̇ గ̇ రి̇ స̇ రి̇ గా̇ గ̇ రి̇ | రి స̇ ద స̇ ద పా మ |
ప ని చె ఱి చి - న - యా - - | త్యా - గ - రా - - |

ప ద ప మ గ గ రి స ||
జా - - - ర్చి - త - ||

ధ ధ స స స రి గా రీ | సా - - | - - - - ||
శ శి వ ద న - - - | - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు శ్రీరామ చంద్రుడే కృష్ణావతారమునందు పార్థునకు సారథియై, కురు పాండవుల యుద్ధమును ప్రారంభించెడి సమయమున తన వారైన బంధువర్గమును సంహరించుటకు చేతులాడక మనసు రాక, దుఃఖముతో పార్థుడు నిర్విణ్ణుడై యుండగా అతనికి గీతోపదేశమును చేసెను జీవులు చేసెడి కర్మలన్నియు మొదట నాచే నిర్ణయింపబడి యున్నవి కర్మఫలము వారికి యుండదని బోధించి, క్రీడికి యోగశాస్త్ర మర్మములను కూలంకషముగ బోధించి విశ్వరూప దర్శనమిచ్చి కాపాడిన ఆ పరమాత్ముని లీలలను స్మరించుకొనుచు "బాగాయె నయ్యా నీ మాయలెంతో బ్రహ్మకైనను తెలియ వశమా? ఈ గారడమును చేయుచూ, నేను గాదని పల్కెదవు, ఏమి చోద్యము?" అని అయ్యవారు భగవంతుని విచిత్రమగు చర్యలను కొనియాడుచున్నారు.

గీతా రహస్యమును బోధించెడి యీ కీర్తనము చంద్రజ్యోతి అను రాగమునందు చెప్పుట అయ్యవారి చమత్కారమునకు ఒక నిదర్శనము. పరమాత్ముడగు సూర్యవంశ ప్రభువు పార్థునకు గీతోపదేశము చేసెడి వేళ చంద్ర వంశమున జన్మించియున్నాడు గదా! దీనిని జ్ఞాపకము నందుంచుకొని అయ్యవారు యిట్లు చెప్పినారని తోచుచున్నది.

చంద్రజ్యోతి - ఆది

ప బాగాయెనయ్యా నీ మాయలెంతో
బ్రహ్మకైన గొనియాడ దరమా! ॥బా॥

అ. ప. ఈ గారడమును నొనరించుచును
నే గాదనుచు బల్కెదియును! ॥బా॥

చ. అలనాడు కౌరవుల నణచమన
అలరి దోసమనే నరుని జూచి పాప
ఫలము నీకు తనకు లేదని చక్కగా
బాలనము సేయలేదా త్యాగరాజనుత! ॥బా॥

ప. - - - గా గ రి రీ రి | సా - సా - ద | - సా రి ||
- - - శా గా - - య | న - య్యా - నీ | - మా య ||

స రీ గా రి గ మ పా ద | ద పా దా - ప ద | పా ప మ గా గ ||
తెలం - తో - బ్రహ్మకైన | కొ - ని - యా - | డ త - ర మా ||

గ రీ రి సా గా గ రి రీ రి | సా - సా - సా రి ప | స ధ సా రి ||
రా - మా - శా గా - - య | న - య్యా - నీ - - | - - మా య ||

రి స రి గా - ప ద సా స ద | సా - సా - ప మ | ప ద స ద ప మ గ గ ||
తెలం - - తో - బ్రహ్మకైన - | కొ - ని - యా - | డ - ద - ర - మా - ||

రీ - సా - గా గ రి రీ రి | సా - - | సా - - ||
రా - మ - శా గా - - య | న - - | య్యా - - ||

ప. - - - పా ప మ పా ద | సి దా సా - సా | స రి గా రి ||
- - - ఈ - - గా ర | డ ము ను - ము | న - రిం చు ||

2 పా - సా - ద ద ప మ ప ద ప మ ప ద | సి దా సా - సి రి | స రి గా రి ||
చు - ను - ఈ - - - గా - - - ర - | ద ము ను - యొ - | న - రిం చు ||

సా - సా - గా గ రి రీ రి | సా - సా - ద స | ద పా ప మ ||
చు - ను - నే గా - - ద | ను - చు - ఖ - | - లే్క ది - ||

గా - రి సా గా గ రి రీ రి | సా - - | సా - - ||
యు - ను - శా గా - - య | న - - | య్యా - - ||

చ. - - - ప ప పా ప మ | పా - పా - ప ద | సి ద ద ప ||
- - - అ ల నా డు - | కా - ర - వు - | ల న ఱ చ ||

పా - మ పా ప ద పా ప మ గా గ | గ రి సా - న స | ధ సా స రి ||
మ - - న అ - రి దో - - స | మ - నే - వరు | ని జూ చి - ||

గా - మా - ప ధ ప మ పా ద | స దా సా - సా | స రి గా రి ||
పా - వ - ఫ ల ము - నీ కు | త న కు - తే | ద - ని చ ||

సా - సా - గా గ రి రి రి | సా - సా - ద స | ద పా ప మ ||
కృ - గ - బా ల - న ము | నే - య - లే - | దా త్యా గ - ||

గా - రి స రి గా గ రి రి రి | సా - - | సా - - ||
రా - జ ను త రా గా - - య | వ - - | య్యా - - ||

అవతారిక :

"శ్రీరాముడవై యవతరించినపుడు దేవతలందరు భూ భారమును తీర్చుటయందు నీకు సహాయములై వేరు వేరు రూపములందు భూమియందు అవతరించినారు. వారికి నీ బలా బలములు తెలుసును కదా. విశ్వామిత్రుడు తన యాగ రక్షణమునకై నిన్నూ లక్ష్మణుని సహితునిగా గొనిపోయినప్పుడు నీకు నిద్రాహారముల బాధ కలుగకుండునట్లు బలాతిబలములను మహిమ గల మంత్రములనుపదేశించినాడు కదా. అలనాడు అరణ్యమున సీతామహాదేవి యంకమున తలనిడుకొని నీవు నిద్రించుచుండగా కాకదైత్యుడు అమ్మవారిపై అత్యాచారమునకు పాల్పడగా, మేలుకువై నీవు దర్భను మంత్రించి వేయగా అది బ్రహ్మాస్త్రమై వానిని వెంట తరుమలేదా? వాడు ముల్లోకములు తిరిగి యెవరికడనూ రక్షణ పొందలేక నిన్నే శరణని రక్షింపబడినాడు కదా. ఇట్టి మహిమలు గల తారకరూపుడవగు నిన్ను భూసురులై యుండియు వేదవేదాంగ పురాణాదులు తెలిసియు, మంత్ర తంత్ర యంత్ర విధుల నెరిగినవారై యుండియు నిన్ను తెలిసి కొను మార్గము తెలియనివారైనారు గదా త్యాగరాజనుతా" అని అజ్ఞానులై తనచుట్టునుండెడి వారిని తలచుకొనుచు అయ్యవారు శ్రీరామ చంద్రునికి విన్నవించుకొనుచున్నారు. ఇందు కంజ శాస్త్రము అనుటలో అయ్యవారి చమత్కారమగు వాక్చాతుర్యము కనబడుచున్నది.

రాగ లక్షణము :

భవప్రియ యిప్పటి వాడుక ప్రకారము 44వ మేళము. షడ్జ, శు.రి, సా.గ, ప్రమ, ప, శు.ధ, కై ని అను స్వరములు యిందు పలుకుచున్నది. ఈ రాగమునందు అయ్యవారి రచన తప్ప వేరొకటి ఇంతదనుక కానవచ్చుట లేదు. ప్రాచీన వాగ్గేయకారులెవ్వరును యిందు రచనలు చెప్పినట్లు కానరాదు.

భవప్రియ - ఆది

ప. శ్రీకాంత నీ యెడ బలాతిబల చెలగంగలేదా వాదా! ॥శ్రీ॥

అ. ప. పాకారి నుత నీ వారి బలా బలమును తెలియగ లేదా! ॥శ్రీ॥

చ. కాక దైత్యునొక్క కలమున సేయ కంజ శాస్త్రమై బరగంగలేదా
శ్రీకర ద్విజులై తా వెరుంగలేని
చింత నీకు తోచదేమి త్యాగరాజనుత! ॥శ్రీ॥

ప. - - - ప ప ద ని ద ద | పా - ద | ప ద పా ||
- - - శ్రీ - - కాం - త | నీ - యె | ద ళ లా ||

ప మ గ మ ప ద ప మ గా రి | సా - స ని | స రి గా గ మ ||
లి - ల ల చె - ల - గం గ | తే - దా - | - - వా దా - ||

ప ద ని ద ప మ ప ద ప ద ని ద ద | ప ద ని సా - స ని | ద ప పా ||
- - - - - - శ్రీ - - - కాం - త | నీ - - - - యె - | ద ళ లా ||

ప మ ప మ ప మ ప ద ప మ గా రి | సా - స ని | స రి గ మ ప ద ని స ||
లి - ల - ల - చె - ల - గం గ | తే - దా - | - - వా - - - దా - ||

రి స ని ద ప మ ప ద ని ద ద | పా - - | - - - - ||
- - - - - - శ్రీ - కాం - త | నీ - - | - - - - ||

అ. ప. - - - ప ద ని ద ని | స సా స | - సా స ని ||
- - - పా - కా - రి | ను త నీ | - వా రి - ||

2. రి స ని ద ప మ ప ద ప ద ని ద ప | ద ని సా - ద ని | స రి గా రి ||
ల - - ల - - పా - - - కా - రి | ను - త - నీ - | - - వా రి ||

3. స రి గ రి స స ద ని సా రి స ని ద పా ప మ | ప ద ని సా - ద ని |
ల - ల - - - పా - - - - కా - - రి - | ను - - త - నీ - |

స రి గా ప మ ||
- - వా రి - ||

గా - రి సా స గ రీ సా స ని | ద ప ద ని సా స ని | ద పా ప మ ||
ల - ల - ల - ల ములు - | తె - - - - లి - | యం - గ - ||

గ రి స రి గ మ ప ద ప ద ని ద ద | పా - - | - - - - ||
తే - దా - - - శ్రీ - - - కాం - త | నీ - - | - - - - ||

చ. - - - పపపాప | పా - మా - పద | పమ గా రి ||
- - - శాకదైత్యు | నొ - క్క - క - | ల - ముల ||

సా - సా - ధ ని సా స రి గా రి | గా - గమ | పదనిదద ||
వే - య - కం - జ జా - - స్త్ర | మై - ల - | ర - గం - గ ||

౨. పా మ పా - పపపా పమ | పదనిదపమపద | పమగమపదప మ ||
తే - దా - శాకదైత్యు - | నొ - - క్క - - క - | ల - ము - - - ల - ||

గా - రి సా ధ ని సా స రి గా రి | గా - గ మ | పదనిస రి స ని ద ||
నే - - య కం - జ జా - - స్త్ర | మై - ల - | ర - గం - - - గ - ||

రి స ని ద ప మ ప ద ని ద ని | సా - సా - సి | స సా స ని ||
తే - - - దా - శ్రీ - క ర ద్వి | జు - లై - శా | వె రుం గ - ||

౨. రి స ని ద ప మ ప ద ప ద ని ద ప | ద సి సా - ద ని | స రి గా రి ||
తే - - - ని - శ్రీ - క - ర - ద్వి | జు - లై - శా - | వె - రుం గ ||

౩. స రి గ రి స ని ద ని సా రి స ని ద పా ప మ | ప ద ని సా - ద ని |
తే - - ని - - శ్రీ - క - - ర - - ద్వి - | జు - - లై - శా - |

స రి గా ప మ ||
వె - రుం గ - ||

గా - రి సా స గ రి సా స ని | ద ప ద ని సా స ని | ద పా ప మ ||
తే - - దా చిం - త నీ కు - | తో - చ - - దే - | మి త్యా గ - ||

గ రి స రి గ మ ప ద ప ద ని ద ద | పా - - | - - - - ||
రా - జను - త శ్రీ - - - కాం - త | వి - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నిన్ను పొగడుటకు మహామహులైన ఋషులు, మునులు, ఇంద్రాది దేవతలు, బ్రహ్మ, పరమేశ్వరుడు మొదలగు వారున్నారు. నీకు పరిచర్యలు చేయుటకు తమ్ములు, పవనసూనుడు మొదలగు వారున్నారు. అరగింపులు బెట్టి ఆదరించుటకు ఇల్లాలు గలదు. ఇందరుండగా నేను పొగడకున్న నీకేమి కొదువ? బాలుడనగు నా మొర విని రక్షించుటకు నీ మది కరుగవలె గాని, లేకున్న దిక్కెవరు?" అని శ్రీరామ చంద్రునికి త్యాగరాజస్వామి విన్నవించుకొనుచున్నారు. బాలుడనని అయ్యవారనుటలో తాను చెప్పిన బ్రహ్మాది దేవతలు, మునులు మొదలగు వారందరి కన్న, వయసు, జ్ఞానము, నిశ్చలత మొదలగు వానియందు తాను చిన్నవాడనని చెప్పుకొనుట మాత్రమే యనుకొనవచ్చును. ఇందు బిడాజుడని ఇంద్రునికి చెప్పుకున్నారు.

**రాగ లక్షణము :**

శుభ పంతువరాళి 45వ మేళము. సంపూర్ణ సంపూర్ణము. ఇందు ష, శు.రి, సా.గ. ప్ర.మ, ప, శు ధ, కా ని స్వరములు పలుకును. ఇందు గల సాధారణ గాంధారమును గుర్తెరిగి ప్రయోగించినచో రాగస్వరూపము చక్కగా యేర్పడును. ఇందు ప్రాచీనుల రచనలు అంతగా దొరకుట లేదు. గాంధారమును పట్టుట యందు జాగ్రత్త వహించనిచో దీనికిని, వరాళికిని భేదమును చూపజాలము. ఉత్తరాది సంగీత సంప్రదాయమున తోడి యని దీనిని పిలుచుచుందురు. ఇందుగల స్వరములను స్వస్థానముల యందు పలికించుచువానియందు స్వభావ సిద్ధముగా పలుక వలసిన గమక వరికాదులను పలుకక కొందరు విద్వాంసులు శుభ పంతువరాళిని ఉత్తరాది పద్ధతిలోని తోడి వలె వినిపించుచున్నారు. ఇది న్యాయము కాదు. ప్రసిద్ధములగు లక్షణములతో రెండు సంగీత పద్ధతులునూ కొన్ని వందల సంవత్సరముల నుండి తమ ప్రత్యేకతను కాపాడు కొనుచు నిలిచియుండగా ఆయా పద్ధతుల యందలి జట్టుబాట్లను పాటించి వాటి వాటికి గల రూపముల యందలి ఆనందమును పొందవలెగాని కలగలుపు జేయుట న్యాయము గాదు; అని కొందరు భావించుదురు.

నేడు భారతీయ సంగీతమంతయూ నొకటియే' వెనుకటి కాలముననిట్లే యుండి యుండునని వాదించెడు వారునూ కలరు. మానవ జాతియంతయూ నొకటియే యను సూత్రము అతి విశాలమగు దృక్పథముతో చెప్పబడినదైయైనను ఆయా జాతుల వారి ఆచారములు, భాషలు, అలవాట్లు, ఆలోచనలు, ఆహారాదినియమములు, అభిరుచులు ఒకటియననేల - అన్నియు వేరు

వేరు విధముగనేయున్నవి కదా. పువ్వు అనువడి పరమాత్ముని సృష్టియందు ఒక రకమైన సౌందర్యము. ఏల యిన్నిరకముల పువ్వులను సృష్టించవలెనని ఆ మహాశక్తి తలచినచో గులాబులు, సంపెంగలు, జాజులు, మొల్లలు మొదలగు పుష్పజాతులు మనకు లభ్యములై యుండెడివా? దేనియందము దాని యందే గుర్తించి యానందించుట యుచితము, న్యాయము అనుకొనుటలో తప్పులేదు కదా! అట్లే స్థూలములగు పంౘ్రెండు స్వరములతో కూడిన స్థాయిల యందు ప్రపంచమునందలి సంగీతమంతయు పుట్టుచున్నది. ఆయా జాతుల సంస్కార విశేషమున అది రూపులు దిద్దుకొనుచున్నది. కనుక సంగీతమంతయు నొకటియే యనవచ్చును. ఇట్టి సూత్రమును దృష్టియందుంచుకొనియే ఓంకారమను మహాధ్వనియందు సంగీతము పుట్టుచున్నదని మహానుభావులైన వేదఋషులు చెప్పకొన్నారు. అంతవరకే దానిని మనము గ్రహించవలసియున్నది

శుభ పంతువరాళి - ఝంపె

ప. నే పొగడకుంటే నీకేమి కొదువో
నీ మనసు తెలిసె గదరా ఓ రామ! ॥నే॥

అ. ప. ప్రాపు గల శుక సనక ప్రహ్లాద నారద
పరమేశ రుద్రాది భక్తులర్చింపగ! ॥నే॥

చ. భుజియింప జెట్టి నతి బుధులు సామాజికులు
భుజియింప సోదరులు పవన సూను
రజ విడౌ జాది సురలా పులైనారు నీ
రజ నయన శ్రీత్యాగరాజనుత బాలుడగు! ॥నే॥

ప. పా ప ప ప || ద ప మ గ మ పా ||
నే పొ గ డ || కుం - - - చే - ||

- గ మ పా ప ద || ప మ గా గ రి రి స సా ||
- నీ - కే మి - || కొ - దు వో - - - - ||

2. ద ని దా పా ప ద ప మ || పా ద ప మ గ మ పా ||
నే - - పొ గ - డ - || కుం - - - - చే - ||

- గ మ పా ప ద || ప మ గా గ రి రి స సా ||
- నీ - కే మి - || కొ - దు వో - - - - ||

3. ద ని సి రి గ రి స ని ద ప || ద ద ప మ గ మ పా ||
నే - - - పొ - గ - డ - || కుం - - - చే - - ||

- గ మ పా ప ద || ప మ గా గ రి రి స సా ||
- నీ - కే మి - || కొ - దు వో - - - - ||

- స ని స రి గ రి గా || మ ప ద సి సి ని ||
- నీ - మ - న - సు || తె లి సె గ ద - ||

సా సా - || ని ద ప మ గ మ ప ||
రా ఓ - || రా - - - - - ము ||

2. - స ని స రి గ రి గా || మ ప ద సి సి ని ||
- నీ - మ - న - సు || తె లి సె గ ద - ||

సి రి గా రి సి ని ప దా || ని ని దా ప మ గ మ ||
రా - - ఓ - - - - || రా - - మ - - - ||

౩. - స ని స రి గ రి గా || మ ప ద ప ద ని స రి స రి ||
- నీ - మ - న - సు || తె - లి - సె - గ - ద - ||

గా రి స ని ప దా || స ని ద ప ప మ గ మ పా ||
రా ఓ - - - - || రా - - - మ - - - - ||

అ. ప. - ప ప ప ప మ || ప ప ప ద ని ద ప మా ||
- ప్రా పు గ ల - || శు క స న - క - - ||

- ప ద ని ద రి || స ని దా ని సా ||
- ప్ర హ్లా - ద - || నా - - ర ద ||

- ప ద ద ని స రి గ రి || స ని దా స ని గ రి సా ||
- ప ర మే - - - శ - || రు - - ద్రా - - - ది ||

1. - ద ని స రి స ని దా || ప ద ప మ గ మ ప ద ||
- భ - క్తు - ల - - || ర్చిం - - - ప - గ - ||

- ప ద ని స రి గ ప మ || గ రి స ని గ రి స ని ||
- ప ర మే - - - శ - || రు - ద్రా - - - ది - ||

2 - ద ని స రి స ని దా || ప ద ప మ గ మ ప ద ||
- భ - క్తు - ల - - || ర్చిం - - - ప - గ - ||

స ని దా ప ప ప మ || ప గ మా పా - ||
నే - - పొ గ డ - || కుం - - లే - ||

చ. - ప ప పా మ || పా ద ని ద ప మా ||
- భు జి యిం ప || బె ట్టు - స - తి ||

- ప ద ప మ ద ప మ గ || గా - రి రి స స స ||
- బు ధు లు - పా - - - || మూ - - ఱ - కు లు ||

- స ని స రి గ రి గా || గ ప ప మ పా ద ని ద ప ||
- భ జి యిం - - - ప || సో - - - ద రు - లు - ||

- మ ప గ మ ప ద || ని ద ప ద పా - ||
- ప వ న - సూ - || ను - - - డు - ||

- ప ప ప ప ప మ || పా పా ద ని ద ప మా ||
- అ జ వి డౌ - - || జా ది సు - ర - - ||

- ప ద ని ద రి || ని ని దా సి సా ||
- లా - ఫ్రులై - || నా - - రు నీ ||

- ప ద ద ని స రి గ రి || స ని దా స ని గ రి సా ||
- ర జ న - యు - న - || ఠ - - ణ్యా - - - గ ||

- ద ని స రి స ని దా || ప ద ప మ గ మ ప ద ||
- రా - జ - ను - త || రా - లు - డ - గు - ||

స ని దా ప ప ప మ || ప గ మా పా - ||
నే - - పొ గ డ - || కుం - - చే - ||

అవతారిక :

రామ దూతయగు వాయునందనుని మహిమాతిశయములను చెప్పుచూ "నీవు కుంభతనయుఁడగు అగస్త్యునివలె యసురులకును, సముద్రునకును గర్వభంగము చేసితివి. యెల్లప్పుడును పారిజాత వృక్షము పై నుండి రామ నామమును చేసితివి నీవు నీ తండ్రియగు వాయుదేవుని వంటి వేగము గల వాడవు నీ నామస్మరణ వలన దుష్ట గ్రహముల నుండి మానవులకు విముక్తి కలుగుచున్నది. నవ వ్యాకరణ పండితుడవగు నీవు వేదవేదాంగముల నెరిగినవాడవు. బాల సూర్యుని వంటి ముఖము గల నీవు కోటి సూర్యుల వంటి తేజోవంతుడవు. ఈ కలియుగమునందలి కలుషములన్నియు నిన్ను స్మరించిన తోడనే పోవుచున్నవి నిరంతరము రఘునాధుని పదసేవ చేసెడి ఓ రామదూతా! జగత్ప్రాణ కుమారా! నన్ను రక్షింపుము" అని మహానుభావుడైన అంజనేయుని అయ్యవారు కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

షడ్విధమార్గిణి యిప్పటి వాడుక ప్రకారము 46వ మేళము. ఇందు పూర్వుల రచనలు కానవచ్చుట లేదు. ఇది సంపూర్ణ సంపూర్ణము ఇందు స, శు రి, సా-గ, ప్ర మ, ప, చ.ధ, కై.ని, స్వరములు పలుకుచున్నవి.

షడ్విధమార్గిణి - రూపకం

ప పాహి రామ దూత జగత్ప్రాణ కుమార మాం! ॥పా॥

అ ప వాహినీ శతరణ దశవదన సుత తను దహన! ॥పా॥

చ. ఘోరాసుర వారాం నిధి కుంభతనయ కృతకార్య
పారిజాత తరు నివాస పవన తుల్యవేద ॥పా॥

2. పాద విజిత దుష్టగ్రహ పతితలోకపావన
వేదశాస్త్ర నిపుణ వర్య విమల చిత్త సతతం మాం! ॥పా॥

3. తరుణారుణ వదనాబ్జ తపనకోటి సంకాశ
కరధృత రఘువర సుచరణ కలిమలాభ్ర గంధవహ! ॥పా॥

4. కరుణారస పరిపూర్ణ కాంచనాద్రి సమదేహ
పరమ భాగవత వరేణ్య వరద త్యాగరాజ నుత! ॥పా॥

ప. - ప । ప ప మ గ రి ॥ సా స రి । గ రి సా ॥
- పా । హి రా - - మ ॥ దూ - - । త జ గ ॥

- స రి । గ గ మా ॥ పా । - - ప మ గ రి ॥
- (త్యా) - । ణ కు మా ॥ రా । - - - - - - - ॥

2 గ మ ప ని । దా ప మ గ రి ॥ స రి స రి । గ్గా మ ప ద్ద ని సా ॥
- - పా - । హి రా - - మ ॥ దూ - - - । త జ - గ - - ॥

స స ని ద । ప మ ప ద ని ద ప మ ॥ గ మ ప మ । గ రి స రి గ రి గ మ ।
(త్యా) - - - । ణ - కు - - మా - - ॥ రా - - - । - - - - - - - - - ।

3. ప ద స ప । రి స ని స న్ని ద ప మ ॥ గ మ ప ద । ని ద ప మ గ రి గ రి ॥
పా - - - । హి - రా - - - మ - ॥ దూ - - - । త - జ - గ - - - ॥

స రి స రి । గ గ మ ప దా ॥ పా । - - - - ॥
(త్యా) - - - । ణ కు మా - - ॥ రా । - - - - ॥

గ మ ప । ప ప మ గ మ ॥ ప ద । పా - - ॥
- - పా । హి రా - - మ ॥ దూ - । త - - ॥

అ. ప. - ప ద । ని న్ని ద ద ని ॥ స రి । సా రి స ॥
- వా - । హి నీ - - శ ॥ త ర । ణా ద శ ॥

స రి గా । రి స సా ॥ ద ని స రి । స ని దా ప మ గా మ ॥
వ - ద । న సు తా ॥ త - ను - । - - ద హ - న - ॥

గ మ ప । ప ప మ గ మ ॥ ప ద । పా - - ॥
- - పా । హి రా - - మ ॥ దూ - । త - - ॥

చ. ప ప | పా ప ప మ || గ మ | ప ద ప మ గ గ ||
క రు | ణా ర స - || ప రి | పూ - - - ర్ణ - ||

స స రి | గ మ గ గ రి స || ప రి | గ మ పా ||
కాం - - | చ - నా - ద్రి - || ప మ | దే - హా ||

- ప ద | ని ని ద ద ని || స స || రి సా స ని ||
- వ ర | ము ణా - - గ || వ త || వ రే ణ్య - ||

స రి గా | రి సా స ని || ద ని స ని | స ని ద స ని ద ప మ ||
వ - ర | ద శ్యా గ - || శా - - - | జ - వి - ను - త - ||

గ మ ప | ప ప మ గ మ || ప ద | పా - - ||
- - పా | హి రా - - మ || దూ - | త - - ||

అవతారిక :

ఈ కీ_ర్తనమునందు అయ్యవారి కాలమున ధనవంతులు, ప్రభువులు ఎట్లు కాలమును వెళ్ళబుచ్చుచుండిరో చెప్పుచూ "నీవు సర్వశక్తిసంపన్నుడవు. కందర్పుడు, వాని పరివారములు నీకు దాసులేగదా ! వారిని అల్పమానవులపై ప్రయోగించి వారిని తల్లిబుబ్బు చేసి వేడుకచూచు చున్నావు. నేడు కామశాస్త్ర విదులకు ఘన సన్మానములు, గౌరవములు జరుగుచున్నవి. భక్తి శాస్త్ర పండితులకు దిక్కా, మొక్కా ? వీరిని చూచి గౌరవించెడి వారు లేరు, పరిహదా హేళనము చేయుచున్నారు." అని శ్రీరామచంద్రునికి అయ్యవారు విన్నవించుకొనుచున్నారు

ఇందు కొక్కోకమనునది ఒక శాస్త్రము. అట్లే భక్తినికూడ ఒక శాస్త్రముగానే అయ్యవారు చెప్పుట కొంచెము చిత్రముగానే యున్నది నిజమునకు మనసునందు పుట్టెడివే యీ రెండు గుణములును, ఒకటి మానవుని అదుపునందుండక దాని యదుపునందు మానవుడున్నచో అధఃపతనమునకు దారి జూపునదియగుచున్నది. రెండవది దాని యధీనమునందు మానవుడు వుండినచో ఊర్ధ్వపథమునకు గొని పోయెడి సాధనముగా నగుచున్నది.

అయ్యవారు ద్రష్టులు గనుక కామినీ కాంచనముల యాకర్షణమునపడి చెడిపోవుచున్న తోటి మానవులను భక్తి శాస్త్ర చింతనులుగా చేయుమని పరమాత్ముడగు శ్రీరామచంద్రుని యిట్టి రచనలలో ప్రార్థించు చున్నారేమోనని తోచుచున్నది. ఆధ్యాత్మ చింతనుల దృష్టి యెప్పుడును 'సర్వేజనాస్సుఖినోభవంతు' అనియేకదా !

రాగ లక్షణము :

తీవ్రవాహిని యిప్పటివాడుకప్రకారము 46 వ మేళమగు షడ్విధమార్గిణి జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ద స ని సా

అవరోహణ : సా ని ద ప మ గ రి గ మ రి స

ఇది ప్రాచీనముకాదు. ఇందు యితర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుటలేదు. అయ్యవారు తీవ్రమగు సంసార బంధములయందును, కామ వాంఛలయందును చిక్కుపడి యున్న వారిని గూర్చి చెప్పుటకు చిత్రముగా 'తీవ్రవాహిని' యని పేరు పెట్టి యీరాగమును సృష్టించి వారనుకొన్నను ఆశ్చర్యము లేదు.

## తీవ్రవాహిని - ఆది

ప. సరిజేసి వేడుక జూచేది - సాకేతరామ న్యాయమా ! ॥స॥

అ. ప. ధరలోన నీ పరివారులను
దర్పకాదుల నిజదాసులను ! ॥స॥

చ. కొక్కశాస్త్రవిదులు నరసన్నుతిచే
గొప్ప బహుమతుల నందేరయ్యా
చక్కగాను భక్తిశాస్త్ర విదులు
చాలరని నవ్వేరు త్యాగరాజవినుత ! ॥స॥

ప - - - స రి సా స | సా రి స ని స రి | స రి గా మ ||
- - - స రి జే సి | వే - - - డు - | క - జూ చు ||

పా - స రి గ మ పా ద | ద పా నీ - నీ ని | ద పా ప మ ||
ట - సా - - - కే త | రా - మా - న్యా - | - - య - ||

2. గ రి గ మ రి స రి సా స | సా రి స నీ స రి | స రి గా మ ||
మా - - - - స రి జే సి | వే - - - డు - | క - జూ చు ||

ప ద ప గ మ ప ద ని ద పా ప మ | ప ని ప ని సా ని ద |
ట - - సా - - - కే - - త - | రా - - మ - న్యా - |

ప మ ద ప మ గ ప మ ||
- - - - య - - - ||

గ రి గ మ రి స రి సా స | సా - స ని | దా ప ని స ని దా ||
మా - - - - స రి జే సి | వే - డు - | క చూ - - - చు ||

పా - మ ప ద ప ప ద ని ద నీ | ప ని సా సని | ద ప ని స ని ద ప మ ||
ట - సా - - - శే - - - త | రా - మ న్యా - | - - - - య - - - ||

గ రి గ మ రీ ప రి పా స | సా రి స నీ రి | పా - - ||
మా - - - - స రి జేసి | వే - - - డు | క - - ||

ప. - - - ప ద పా ప మ | ప ద ని ద నీ ప | ని సా స ని ||
- - - ధ ర లో న - | నీ - - - - వ | రి వా రు - ||

రి స ని ద ప మ ప ద ధా ని ద ప మ గ మ | రి గ మ ప ధా పా |
అ - ను - - - ధ ర లో ని - - - న - | ని - - - - స |

ప ని సా స ని ||
రి - వా రు - ||

సా - సా - స ని స రి స రి గా మ మ | రి - సా - రి స |
అ - ను - ద - ర్ప - కా - - డు - | అ - ని - జ - |

ని ద ని ద ప మ ప మ ||
- - దా - - సు - ||

గ రి గ మ రీ స రి సా స | సా రి స నీ రి | సా - - ||
అ - ను - - స రి జే సి | వే - - - డు | క - - ||

చ. · - - ప ప పా ప | మ ప ద ప ధా ప ద | ని ద ప ని సా రి స ని ద ||
- - - కొ క్క కా స్త్ర | వి - దు - లు న - | ర - స - - - - మ్న - ||

ప మా ప ప ప మ గ మ రి | గ మా స రి | గ మ ప ద ని ద నీ ||
తి చే గొ ప్ప జ - ఫా ల - మ | తు అ నం - | - - దే - - - ర ||

ద తా పద పా వమ । పదనిదనీప । నిసా సని ॥
య్య - చక్కగాను - । భ - క్తి - - శా । - స్త్ర వి - ॥

పా - సా - సనిసరిసరిగామమ । రీ - సా - రిస ।
దు - లు - దా - ల - ర - నిన - । వ్వే - రు - ల్యా - ।

నిదని దపమపమ ॥
గ - రా - జ - వి - ॥

గరిగమరిపరిసాస । పారిపస్నీరి । సా - - ॥
ను - త - - సరి తేసి । వే - - - డు । క - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు శ్రీ నారద గురుస్వామిని కీర్తించుచు "నీవు సకల లోక గురుడవు, శరత్కాల చంద్రికల వంటి దేహచ్ఛాయ కలిగిన ఓ మహానుభావా! నీ కరుణా కటాక్షము నాపై ప్రసరింపుము. నీ కృప వలననే నేను సత్కీర్తిని పొందగలిగితిని. సదా నారాయణ నామ స్మరణమును చేసుకొనుచు సద్భక్తులను కాపాడుచుండెడి నిన్ను భావుకుడగు త్యాగరాజు నుతించుచున్నాడు." అని అయ్యవారు సద్గుణవందనమును గావించుకొను చున్నారు.

అయ్యవారికి నారద గురుస్వామి 'స్వరార్ణవము' అను సంగీత శాస్త్ర గ్రంథమును ప్రసాదించిరన్నది లోక విదితమే కదా!

**రాగ లక్షణము :**

విజయశ్రీ యిప్పటి వాడుక ప్రకారము 47వ మేళమగు సువర్ణాంగి జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ని స

అవరోహణ : స ని మ ప గ రి స

ఇందు అయ్యవారి రచనయొకటి మాత్రము కనబడుచున్నది. ప్రాచీన వాగ్గేయకారుల రచనలు దొరకుట లేదు. ఈ రాగమునందు శు.రి, సా.గ, ప్ర.మ, ప, చ.ధ, కా.ని స్వరములు పలుకుచున్నవి. విజయశ్రీ రాగము కూడ అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటియను కొనవచ్చును.

విజయశ్రీ - ఆది

ప. వరనారద నారాయణ స్మరణానందానుభవముగల! ॥వ॥

అ. ప. శరదిందు నిభాప ఘనానఘ సారముగాను బ్రోవుమిక! ॥వ॥

చ. సకలలోకములకు సద్గురువనుచు
సదా నే నతడుచు హరియు
ప్రకటంబుగ కీర్తి నొసంగినే
భావుక త్యాగరాజనుత! ॥వ॥

ప. పపనీ - - పద | పమరిగా | రిస సరి ||
వరనా - - రద | నా - - రా | యణస్మర ||

గా గరి సా - - | - - గరి | గమపమ ||
ణా - నందా - - | - - నుఖ | వముగల ||

౨ పపమపనీ - - పమ | పమరిగా | రిసరిస ||
వరనా - - - - రద | నా - - రా | యణస్మర ||

గా గరి సా - - | - - గరి | గమపమ ||
ణా - నందా - - | - - నుఖ | వముగల ||

౩. పపమపనీ - - పప | పమపనిప నిపమ | గగరిస ||
దరనా - - - - రద | నా - - - రా - - - | యణస్మర ||

పరిగా రిససా | - - గరి | గమపమ ||
ణా - నందా - - | - - నుఖ | వముగల ||

4. పపమపనిపనిసరిససనిపా | పమపనిప నిపమ | గగరిస ||
వదనా - - - - - - - - ర - ద | నా - - - రా - - - | యణస్మర ||

సరిగా రిససా | - - గరి | గమపమ ||
ణా - నందా - - | - - నుఖ | వముగల ||

పపమపనిపనీ - రి | సా - - | - - - - ||
వరనా - - - - - - - | ద - - | - - - - ||

అ. ప. పపనీ - - సని | గా రిస | సనిసని ||
శరదిం - - దుని | భా వఘ | నా - - - ||

సా - - - - - - | పనిసరిసరిసని | పసనినిసా ||
- - - - - - - | - - - - - - - - - | - - - - - - ||

౨. ప ప నీ - - స ని | గా రి స | స ని స రి ||
శ ర దిం - - దు ని | భా వ ఘ | నా - - - ||

సా - - - - స ని ప మ | గ గ రి స గ గ ప మ | ని స స ని రి రి స ని ||
- - - - - - - - - - | - - - - - - - - | - - - - - - - - - ||

౩. ప ప నీ - - స రి | గా రి స | స ని స రి ||
శ ర దిం - - దు ని | భా వ ఘ | నా - న ఘ ||

సా - - - - స ని | పా మ గ | రి గ మ ప ||
సా - - - ర ము | గా ము బ్రో | - వు మి క ||

౪. ప ప నీ - - స రి | గా రి స | స ని స రి ||
శ ర దిం - - దు ని | భా వ ఘ | నా - న ఘ ||

సా - - - - స రి స ని | పా మ గ | రి గ మ ప ||
సా - - - - ర - ము - | గా ను బ్రో | - వు మి క ||

౫. ప ప నీ - - స రి | గా రి స | స ని స రి ||
శ ర దిం - - దు ని | భా వ ఘ | నా - న ఘ ||

ప ని స రి స రి గా రి స రి స ని | ప ని స ని ప మ గా | రి గ మ ప మ ||
సా - - - - - - - - ర - ము - | గా - - - ను - బ్రో | - వు - మి క ||

ప ప మ ప ని ప నీ - రి | సా - - | - - - - ||
ప ర నా - - - - - ర | ద - - | - - - - ||

చ. ప ప ప ప మ రి గ రి స | స రి గా - - | రి స స రి ||
స క ల లో - - క ము ల | కు - న - - | ద్గు రు య ను ||

సా స రి గా - - రి స | గ రి గ మ | ప ప స ని సా ||
చు - ప దా - - నీ - | త ద న - | చు హ రి - - ||

ప పనీ - - స రి | గా రి స | స ని స రి ||
ప్ర క టం - - బు గ | కీ ర్తి నా | సం - గి వ ||

సా - - - - స రి స ని | పా మ గ | రి గ మ ప ||
ళా - - - - వు - క - | త్యా గ రా | - జ ను త ||

2. ప ప నీ - - స రి | గా రి స | స ని స రి ||
ప్ర క టం - - బు గ | కీ ర్తి నా | సం - గి వ ||

ప ని స రి స రి గా రి స రి స ని | ప ని స ని ప మ గా | రి గ మ ప మ ||
ళా - - - - - - - - వు - క - | త్యా - - - గ - రా | - జ - ను త ||

ప ప మ ప ని ప నీ - రి | సా - - | - - - - ||
వ ర నా - - - - - ర | ద - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "పరమాత్ముఁడవగు ఓ శ్రీరామచంద్రా! నీచే సృష్టింపబడిన చరాచరమయమగు ప్రపంచమునందు గల నర కిన్నెర కింపురుష సురాసుర నిర్జరగణములను, వనస్పతులగు వృక్షరాజములను, గిరులు, నదీనదములను, ఒకటి యననేల? బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సహితముగా గల యండ కోట్లన్నియు సమదృష్టితో జూచుచూ, నీ లీలలను తెలుసుకొనలిగిన విజ్ఞుల చెలిమి నాకీయవే! పామరులగు నరులతో విసిగి వేసారుచున్నాను. వీరి సహవాసము నాకు వలదు" అని అయ్యవారు త్రిమూర్తులకు అతీతుడగు పరమాత్మ తత్త్వముగా తాను గుర్తించి యారాధించు శ్రీరామచంద్రుని వేడుకొనుచున్నారు.

రాగ లక్షణము :

దుందుభి యిప్పటి వాడుక ప్రకారము 48వ మేళమగు దివ్యమణి జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స

ఇది ప్రాచీనము కాదు. ఇందు యితర వాగ్గేయకారుల రచనలు దొరకుట లేదు. బహుశః ఇదియు అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి గావచ్చును. ఈ రాగము నందు శు.రి, సా.గ, ప్ర.మ, ప, ష ధ, కా.ని స్వరములు పలుకుచున్నవి.

దుందుభి - ఆది

ప. లీల గాను జూచే కులశీలుల నా పాలగల్గ జేసి పాలింపవయ్య! ॥లీ॥

అ.ప. పాలుమాలిన పామరుల నొల్ల పరమాత్మ ఈ లోకములను! ॥లీ॥

చ. నర కిన్నర కింపురుషాసుర నిర్జరరాజ శివాది రమాపతుల
తరుభూధరా నేకాండముల త్యాగరాజనుత శ్రీరామ నీ! ॥లీ॥

చ. - - - పా ప ని ప మ గా రి | సా - సా - సా రి స | స్రీ ని రి గా గ రి ||
- - - లీ ల - గా - - ను | జూ - చే - కు - - | ల కి - - లు - ||

2. గా - గ ప మ పా ప ని ప మ గా రి | ప రి గ రి స ని స రి | గా గ మ పా పా ||
ల - - - - లీ ల - గా - - ను | జూ - - చే - - కు - | ల కి - - లు ||

ద ని స నీ - ప మ ప ద ప ద ప మ గా | గ రి పా - స ని | స రి గ రి గ మ పా ||
ల - - నా - పా - ల - గ - - - ల్గ | జే - సి - పా - | - - లిం - - - వ ||

స ని వ మ గ మ ప స స ని ద ని స ని ప మ | ప ద ప మ గ రి స రి |
వ - య్యా - - - లీ - ల - గా - - - ను - | జూ - చే - - - కు - |

గా గ మ పా ప ||
ల కి - - లు ||

ద ని స నీ - ప మ ప ద ప మ గ మ ప మ | గ రి సా - ప |
ల - - నా - పా - ల - గ - - - ల్గ - | జే - సి - పా |

స స ని ద ని స ని ||
లిం - - - - వ - ||

ప ద వ మ గ మ పా ప ని ప మ గా రి | సా - - | సా - - ||
వ - య్యా - - - లీ ల - గా - - ను | జూ - - | చే - - ||

అ. చ. - - - స స సా స ని | ద ని స ని పా ప మ | పా ద ద ద ||
- - - పా లు మా లి - | న - - - - పా - | - మ రు ల ||

నీ - సా - స రీ స రి గా ప మ | గా - స రి | గ రి స ని ద ని ||
నొ - ల్ల - వ - ర - మా - త్మ - | యా - లో - | - క ము - ల - ||

సా - స నిపద పమగమపా | మపదపదా దప | మపదద ||
ను - పా - లు - మా - - - రి | న - - - - పా - | - మరుల ||

నీ - సా - స రి స రి గా పమ | గ రీ గా - స రి | గ రి స ని ద ని ||
నొ - ల్ల - వ - ర - మా త్మ - | యీా - - - లో - | - క ము - ల - ||

స ని ప మ గ మ పా ప ని ప మ గా రి | సా - - | సా - - ||
ను - - - - - రి ల - గా - - ను | జూ - - | చే - - ||

చ. - - - ప ప మ ప ద ప దా | ద పా పా - ప మ | గ మ ప మ గా రి ||
- - - న ర కి - - - న్న | ర కిం - - పు - | రు - షా - - సు ||

సా - సా - ప రి గా గ రి రీ స | స ని పా ధ ని | స స రి గ ||
ర - ని - ర్జ - ర రా - - జ | శి - వా - ది | ర మా - ప ||

మ పా స స సా స ని | ద ని స ని పా ప మ | ప ద ద ద ||
తు ల త రు భూ ధ - | రా - - - - నే - | - కాం - డ ||

నీ - సా - స రి స రి గా ప మ | గ రీ గా - స రి | గ రి స ని ద ని ||
ము - ల - త్యా - గ - రా జ - | ను - త - శ్రీ - | - - రా - - - ||

స ని ప మ గ మ పా ప ని ప మ గా రి | సా - - | సా - - ||
మ - - - - - రి ల - గా - - ను | జూ - - | చే - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "నీవు సీతామహాదేవి మాట విని వెఱుక నీ భక్తుడగు రామదాసును శీఘ్రమే రక్షించలేదా? మతిమంతులైన నీవే పరమాత్ముడవని తెలుసుకొన్న వారిని సంరక్షించెడి మతము నాదని పలుమారులు పలికితివి కదా! సతతము నిన్నే నమ్మియున్న నన్ను రక్షించక ఎన్నాళ్లూరకే యుందువో చూతము ఎవరడిగే వారు లేరనుకున్నావా శ్రీరామా?" అని శ్రీహరి భక్తులను రక్షించిన తొల్లిటి గాధలను అయ్యవారు చెప్పుచున్నారు. ఇదియు దివ్యనామ సంకీర్తనముల యందలి ఒక రచనయే!

**రాగ లక్షణము :**

పంతువరాళి ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము 51 వ మేళము. సంపూర్ణ సంపూర్ణము. ఇందు ష, శు రి, అం.గ, ప్ర.మ, ప, శు ధ, కా.ని, అను స్వరములు పలుకుచున్నవి. దీనికి పంతువరాళి యను పేరు ఎప్పుడు వచ్చినదో నిర్ధారణగా చెప్పుటకు వలను పడకున్నది. దీనిని కాశిరామక్రియ, కామవర్ధని, అను పేర్లతో పిలిచెడి వాడుక ప్రాచీనము ఏది యెట్లైనను ఒకే రాగమునకు మూడు పేర్లు ఇప్పుడు కనబడుచున్నవి. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలు కొన్ని యింకను వినబడుచున్నవి.

పంతువరాళి - చాపు

ప. ఎన్నాళ్ళూరకే యుందువో జూతాము
యెవరడిగే వారు లేరా శ్రీరామా!
కొన్నాళ్ళు సాకేతపురమేల లేదా
కోరిక మునులకు గొనసాగ లేదా! ॥ఎ॥

చ. సతి మాటల నాలకించి
సద్భక్తకోటుల సంరక్షించగ లేవా
మతిమంతుల బ్రోచే మతము మాదన లేదా
సతతము శ్రీ త్యాగరాజు నమ్మగ లేవా! ॥ఎ॥

చ. - - స రి | గ రి గ మ || ప ప మ | గ రి రి స ||
- - ఎ - | న్నా - ళ్లూ - || ర కే - | యుం - దు - ||

సా - | - - సా - ని || సా - రి గ రి | గా - - ||
వో - | - - చూ - - || తా - - - - | ము - - ||

- - గ మ | పా ద ప ద ద || ని సా | స గ రి సా ||
- - ఎ వ | ర డి - - - || గే - | వా - - రు ||

సా ద నీ - | పా - - || ప ద ని స రి స | స ని ద ప ప మ గ రి ||
శ్రీ - - - | రా - - || (శ్రీ) - - - - - | రా - - - మా - - - ||

గ రి స ని స రి | గా గ మ || ప ప మ | గ రి గ రి || సా - | - - - - ||
- - - - ఎ - | న్నా ళ్ళూ - || ర కే - | యుం - దు - || వో - | - - - - ||

- - స | స ని ద ని ద ప ప మ || ద మ ద | ద స నీ సా ||
- - కొ | న్నా - - - ళ్లు - - - || సా - - | కే - - త ||

- - స స | స ని గ రి సా - - || ని స ద ద స ని | సా - - ||
- - పు ర | మే - - - అ - - || లే - - - - - | దా - - ||

- - స | స ని స రి సా రి ని || ద ని స రి స ని | స ప ప మ ||
- - కో | రి - - - క - - || ము - ను - - - | ఐ - కు - ||

పా గ మ | ప ద ని స రి స ని ద || ప మ ప ద ప మ | గ రి గ రి సా ||
- కొ న | సా - - - గ - - - || లే - - - - - | దా - - - - ||

- - స రి | గా గ మ || ప ప మ | గ రి గ రి || సా - | - - - - ||
- - ఎ - | న్నా ళ్లూ - || ర కే - | యుం - దు - || వో - | - - - - ||

చ. - - ని స | స నిదనిదపపమ || దమద | దనినీసా ||
- - మ తి | మం - - - తు , ల - || లో - - | - - - చే ||

- - ని స | నినిగరిసా || నిపదదనిని | సా సా ||
- - మ త | ము - - - మా || ద - - న - - | లే దా ||

- - ని స | సనిసరిసారిని || ద నిసరిసని | దపపమ ||
- - స త | త - - - ము - - || త్యా - గ - - - | రా - జు - ||

పా గ మ | పదనిసరి సనిద || పమపదపమ | గరిగరిసా ||
- న - | - - - - మ్మ - - - || గ - - - - - - | లే - - - దా ||

- - స రి | గ రి గ మ || పపమ | గ రిరిస ||
- - ఎ - | వ్వా - ర్వా - || ర లే - | యుం - డు - ||

సా - | - - - - ||
వో - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు 'చరాచరమయమగు ప్రపంచము నందు కనబడెడివన్నియు అశాశ్వతములని యెంచితిని. భోగలాలసులై ఇహ పరములయందు వాటిని సంపాదించ కొనుటకు యజ్ఞ యాగాదులను చేసెడి వారికి దూరముగా నుంటిని. వేదశాస్త్ర పురాణాదులను చదివియు, మత భేదములతో కలహించుకొనెడి వారికి ఎడమైయుంటిని. మానవ జన్మమున నిన్ను తెలుసకొని నీ యందు భక్తి కలిగి తరించుటకు యత్నము చేయనిచో దొరికిన మృష్టాన్నమును కాలదన్నుకొన్నట్లే కదా కనుక నిన్నే నెఱనమ్మినాను సుమా ఓ రామయ్యా!" అని అయ్యవారు శ్రీరామ చంద్రుని ప్రార్థించుచున్నారు.

ఇదియు దివ్యనామ సంకీర్తనముల యందలి రచనయే.

### పంతువరాళి - రూపకం

ప. నిన్నే నెఱ నమ్మినానురా ఓ రామరామయ్య! ||ని||

చ. అన్ని కల్లలనుచు ఆడిపాడి వేడి
పన్నగశయన చిన్నతనము నాడే! ||ని||

2. వేదశాస్త్ర పురాణ విద్యలచే
భేద వాదములు తీరక భ్రమసే వారల జూచి! ||ని||

3. భోగముల కొరకై భువిలో రాజసమున
యాగాదులొనరించే యలము వారల జూచి! ||ని||

4 ఈ జన్మమున నిన్ను రాజి చేసుకోలేక
రాజిల్లరని త్యాగరాజ వంద్య రాఘవ! ||ని||

ప. - సీ స ని దా పా ప మ || గా ప మ గా స రి ||
- ని న్నే - - నె ఱ - || న మ్మి - నా - ను ||

సా - - గ రి స ని || ప రి గ రి గ మ ప ||
రా - - ఓ - - - || రా - మ - రా మ య్య ||

2. ద ని స సి ని దా పా ప మ || గ మ ప ద ని ద ప మ గ రి గ రి ||
- - ని న్నే - - నె ఱ - || న - - - మ్మి - నా - - - ను - ||

సా - - గ రి స ని || ద ని స రి ని ద ప మ ద ప ||
రా - - ఓ - - - || రా - మ - - రా మ - య్య - ||

3 ద ని స ని రి స ని ద పా ప మ || గ ని ద ద ని ద ప మ గ గ రి |
- - ని న్నే - - - - నె ఱ - || న - - మ్మి - - నా - - - ను |

సా - - గ రి స ని || ద ని స రి స ని ద ప మ గ మ ప ||
రా - - ఓ - - - || రా - మ - - - రా - మ - య్యా - ||

ద ని స స ని దా పా ప మ || గా ప మ గా స రి || సా - - - - ||
- - ని న్నే - - నె ఱ - || న మ్మి - నా - ను || రా - - - - ||

చ. - ప ప ప మ ద ప దా || ద ని సా రి స ని ద ని స స ||
- అ న్ని క - ల్ల - - || ల - - - - - మ - - చు ||

- స స స ని గ రి సా || సా రి స ని ద ప మ ద ని స ||
- అ డి పా - - - డి || వే - - - - - - డి - న ||

- స స స ని గ రి సా || రి స ని ద ప మ ద ని స ||
- ఫ న్న గ - - శ - || య - - - - - న - - ||

- సి సి రి̇ సి ని దా ప మ || ని ద ప మ గ రి గ మ ప ద ని ప ||
- చి న్న - త - న ము - || వా - - - దే - - - - - - - ||

ద ని సి స ని దా పా ప మ || గా ప మ గా స రి || సా - - - - ||
- - ని న్నే - - నె ఱ - || న మ్మి - నా - ను || రా - - - - ||

2. - ప ప ప మ ద ప దా || ద ని సా రి̇ స ని ద నీ సా ||
- ఈ జ న్మ - ము - - || న - - - - - - ని న్ను ||

- సి స స ని గ రి̇ సా || సా రి̇ సి ని ద ప మ ద ని సి ||
- రా జి చే - - - సు || కో - - - - - - లే - క ||

- సి సి ని గ రి̇ పా || రి̇ సి ని ద ప మ ద ని సి ||
- రా జి - - - ల్లి || ర - - - ని - త్యా - గ ||

- సి సి రి̇ సి ని దా ప మ || ని ద ప మ గ రి గ మ ప ద ని ప ||
- రా జ - వం - - ద్య - || రా - - - - - - ఘు - వ - - - ||

ద ని సి సి ని దా పా ప మ || గా ప మ గా స రి || సా - - - - ||
- - ని న్నే - - నె ఱ - || న మ్మి - నా - ను || రా - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "ఓ పరమ పావన గుణశాలీ, నీవు అఖిలాండములను బ్రోచెడి వాడవు. నీవే అన్నిటిలోనూ నిండియున్న వాడవు. నిన్నే నమ్మియున్న వాడను. నన్నేచేది న్యాయమా ? ఇతర దైవములను భావమునందైన నను తలచను. నాకు నీవే దైవమవు. వనమాలివైన భానుకుల తిలకా నీవే నాకు దేవుడవు. నీకు నేను లోనైతిని. ధనధాన్యములిమ్మని, భోగభాగ్యముల కాశించి, నిన్ను కొలుచుట లేదు. భక్తులను రక్షించుటకును, దుష్టులను పరిహరించుటకును, పరమ పురుషుడవై వెలసినావు గదా, యీ రాజసపు చూపు నీకేలనయ్యా, త్యాగరాజనుతా !" అని అయ్యవారు శ్రీరామ చంద్రుని ప్రార్థించుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనముల లోనిదియగు ఒక రచన.

పంతువరాళి - చాపు

ప. పరమ పావన గుణశాలీ - నన్ను బాలింపవే వనమాలీ ! ||ప||

చ. అన్ని నీవై యుండలేదా నీ - వఖిలాండముల బ్రోవ లేదా ! ||ప||

2. అన్న నీకిక దయ రాదా నిన్ననుసరించిన వాడ గాదా ! ||ప||

3. నీ వాడనై యారుదూరరామ - నీవు నన్నేచేది మేర ! ||ప||

4. భావమునను నీవేరా మహానుభావ మాకితరులై యేరా ! ||ప||

5. దేవుడైన యాభాను-కుల తిలకా నీ వాడను నేను ! ||ప||

6. దైవములను వేడలేను - నీకు దగినట్టు లోకువైనాను ! ||ప||

7. విత్తములేల వెయివేలు - రామ సత్తమాత్రము నీవె చాలు ! ||ప||

8. భక్తుల కోసము నీవు - రామ శక్తుడవై వెలసినావు ! ||ప||

9 రాజసపు జూపు సేయకురా - త్యాగరాజ పూజిత మరువకురా ! ||ప||

చ. ప ద ని | పా స ని || ద ద స ని | ద ద ప మ ||
పరమ | పా వ న || గు ణ - - | శా - లి - ||

ప మ గ రి గ మ | పా - - || పా మ | గ రి గా ||
న - - - - - | న్ను - - || పా - | లిం - ప ||

రి గ మ ద ప మ | గ రి గ రి సా || ప ద ని స రి స | ని ద ప మ గ రి గ మ ||
వే - - - - - | వ - - - న || మా - - - - - | లి - - - - - - - ||

2 ప ద ని | సా స ని || ద ద స ని | ద ద ప మ ||
అ - న్ని | నీ వై - || యుం - డ - | లే - దా - ||

ప మ గ రి గ మ | పా పా || ప ప మ | గ రి గా ||
నీ - - - - - | వ ల || లాం - - | ద - ము ||

రి గ మ ద ప మ | గ రి గ రి సా || ప ద ని స రి స | ని ద ప మ గ రి గ మ ||
అ - - - - - | బ్రో - - - వ || రే - - - - - | దా - - - - - - - ||

ప ద ని | సా స ని || ద ద స ని | ద ద ప మ ||
రా - జ | న పు - || జా - పు - | సే - య - ||

ప మ గ రి గ మ | పా - - || పా మ | గ రి గా ||
కు - - - - - | రా - - || త్యా గ | రా - జ ||

రి గ మ ద ప మ | గ రి గ రి సా || ప ద ని స రి స | ని ద ప మ గ రి గ మ ||
పూ - - - - - | జి - - - త || మ - ర - వ - | కు - - - రా - - - ||

ప ద ని | సా ద ని || సా - | - - - - ||
పరమ | పా వ - || న - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నేను చేసిన పుణ్యములకు బ్రహ్మణ్యుడవైన నీ దర్శన లాల సత్వమను యాస నొసంగితివి. రఘువరా, నన్ను మరువతగునా ? పొలతికి తల్లిదండ్రులు, అన్నదమ్ములు, మొదలగువారెందరున్నను భర్తకు సాటియాదుగా ? అట్లె ఆభరణములు, అలంకారములు ఎన్నియున్నను మంగళసూత్రమునకు సాటివచ్చునా ? లోకమునందలి యనుభవములు, భోగభాగ్యములు ఎన్నియున్నను, నీదర్శనానందమునకు అవి యన్నియు సాటియగునా, నగధరా ! భక్తజనాఘ విమోచనుడవైన నీకు నా యందు యేల దయరాకున్నది ? మనసున నీకే మరులు కొన్నానురా" అని అయ్యవారు పరబ్రహ్మస్వరూపుడగు శ్రీరామచంద్రునికి మధురభక్తిభావముతో ఆత్మార్పణము చేసుకొనుచు వేడుకొనుచున్నారు.

పంతువరాళి - ఆది

ప. రఘువర నన్ను మఱవదగునా ! ॥ర॥

అ. ప. జగధర భక్తజనాఘ నివారణ ! ॥ర॥

చ. తల్లిదండ్రులన్నతమ్ములు ఉన్నపొలతికి ఒకడు పురుషుడౌనా ! ॥ర॥

2. పరదైవములు బాగు సొమ్ములు సురనుత మంగళసూత్రమౌనా ! ॥ర॥

3. చేసిన పుణ్యచయము బ్రహ్మణ్య ఆననొసంగితి అనుపమ లావణ్య ! ॥ర॥

4. మనసున నీకేమరులుకొన్నను సజ్జనహిత త్యాగరాజ వినుత రామ ! ॥ర॥

NR44'L67
35M82·6;1

ప. - - ని సని ద ప మ | గ మ ప మ | గ రి గ రి ||
- - ర ఘు - వ ర - | న - - - | - - - - ||

పా ప స రి గ మా | పా - - | - - గ మ ||
న్నమ ర - వ త | గు - - | - - నా - ||

2. ప ద ని స ని ద ప మ | గ మ ప మ | గ రి గ రి ||
- - ర ఘు - వ ర - | న - - - | - - - - ||

సా స స రి గ మా | పా - - | - - ప మ గ రి ||
న్నమ ర - వ త | గు - - | - - నా - - - ||

3. గ మ ప ద ని స రి ని ద ప మ | గ మ ప ద ప ద ప మ | గ రి గ రి ప మ గ రి ||
- - - - ర ఘు - వ - ర - | న - - - - - - - | - - - - - - - - ||

సా స స రి గ మా | పా - - | - - ప మ గ రి ||
న్నమ ర వ త - | గు - - | - - న - - - ||

4. గ మ ప ద ని స రి ని ద ప మ | గ మ ప ద ని స రి స | ని ద ప మ గ రి గ రి ||
- - - - ర ఘు - వ - ర - | న - - - - - - - | - - - - - - - - ||

సా స రి గ రి స ని సా రి గా మ | పా - - | ద ద ప మ గ రి స రి ||
న్నమ - - ర - - వ - త - | గు - - | న - - - - - - - ||

గ మ ప ద ని సా ని ద ప | ప గ మా పా | - - - - ||
- - - - ర ఘు - వ ర | న - - న్న | - - - - ||

అ. ప. - - గ మా ప దా | ని స స ని పా | ద ని పా ||
- - న గ ధ రా | ధ - - - - | కృ - - ||

- - పా - రి సా | స ని ప ద ని సా రి స | ని ద ద పా ||
- నా - ఘ ని | వా - - - - - - - | - - ర ణా ||

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE, TIRUPATI. 9791
Date ... 9791

2\. ప మ గ రి ప మ గ గ గ ప మ ప దా | ద ని స రి గ రి స ని | స ద ని సా ||
\- - - - న - - గ - - ధ రా | ధ - - - - - - - - | త్రు - - జ ||

\- - సా - రి సా | స ని పా ద ని సా రి స | ని ద ద పా ||
\- - నా - ఘు ని | వా - - - - - - - - | - - ర జా ||

గ మ ప ద ని సా ని ద ప | ప గ మా పా | - - - - ||
\- - - - ర ఘు - వ ర | న - - న్న | - - - - ||

చ. - - గ మా ప దా | ని స స ని పా | ద ని సా ||
\- - మ న సు న | నీ - - - - | - - కే ||

\- - స సా రి సా | స ని ప ద ని సా రి స | ని ద దా పా ||
\- - మ రు లు కొ | న్నా - - - - - - - - | ను - - రా ||

2\. ప మ గ రి ప మ గ గ గ ప మ ప దా | ద ని స రి గ రి స ని | స ద ని సా ||
\- - - - మ - - న - - సు న | నీ - - - - - - - - | - - - కే ||

\- - స సా రి సా | స ని ప ద ని సా రి స | ని ద దా పా ||
\- - మ రు లు కొ | న్నా - - - - - - - - | ను - - రా ||

\- - గ గ మ ప ప మ | గ రి గ రి | సా - రి గ రి ||
\- - స - - జ్జ న - | హి - త - | క్యా - - - - ||

గా - గ మ ప ద ద | ని స స ని దా | పా ప మ గ రి ||
గ - రా - జ ను త | శు భ క - - | రా కా - - - ||

గ మ ప ద ని సా ని ద ప | ప గ మా పా | - - - - ||
మ - - - ర ఘు - వ ర | న - - న్న | - - - - ||

**అవతారిక :**

శ్రీ కీర్తనమునందు "భక్తులగు వారిని కంటికి రెప్పవలె రక్షించెడి వాడగు రాముని భక్తియెంత గొప్పదో తెలుసునా ? ఇది యిట్టిది గనుకనే లక్ష్మీదేవి ఆ మహాత్ముని వలచి యున్నది. కోవిదుడగు లక్ష్మణుడు కొలుచుచున్నాడు. సూక్ష్మబుద్ధియగు భరతుడు సేవించు చున్నాడు. చంద్రశేఖరుడైన శివుడు తలచుచున్నాడు. భక్తిభావమున పరాకాష్ఠ నందుకొన్న శబరి యెంగిలిచ్చినది. విశ్వరూపసాక్షాత్కారమును నదృష్టము పొందిన యశోద ఆతనిని రోట గట్టినది. వానరుడగు ఆంజనేయుడు రామ మంత్రమహిమచే సముద్రమును లంఘించినాడు. భవబంధములయందు తగిలి యుపచారములను చున్నాను. నాకు ఆనందము హెచ్చు చున్నది. అప్ప ! రామభక్తి యెంత గొప్పరా?" అని అయ్యవారు ఆనందపారవశ్యమున పాడుకొను చున్నారు.

### పంతువరాళి - రూపకం

ప. అప్పరామ భక్తియెంతో గొప్పరా మా ! ॥అ॥

అ. ప. త్రిప్పటలను నిల్పి కంటి రెప్పవలెను గాచుచు ! ॥అ॥

చ. లక్ష్మీదేవి వలచునా లక్ష్మణుండు గొలచునా
సూక్ష్మబుద్ధి గల భరతుడు చూచి చూచి సొలసునా మా ! ॥అ॥

౨, శబరి యెంగిలిచ్చునా చంద్రధరుడు మెచ్చునా
అబల స్వయంప్రభకు దైవముచల పదవి నిచ్చునా మా ! ॥అ॥

౩. కపి వారధి దాటునా కలికిరోట గట్టునా
అపరాధి త్యాగరాజు కానందము చాలునా మా ! ॥అ॥

1. - ప | ప మ గా ప మ || గ రి | రి సా స ని || 
- అ | ప్ప - రా మ - || భ - | క్తి ఎం తో - ||

స రి గ | రి గా - || - - | - - ప మ గ రి ||
గొ - - | ప్ప రా - || - - | - - మా - - - ||

2. గ మ ప | ప ద మ గా - ప మ || గ రి | రి సా స ని ||
- - అ | ప్ప - - రా - మ - || భ - | క్తి ఎం తో - ||

స రి గ | రి గా - || - - | ద ద ప మ గ రి స రి ||
గొ - - | ప్ప రా - || - - | మా - - - - - - - ||

3. గ మ ద | స ని ద దా - ప మ || గా | ప మ గ రి రి స ని ||
- - అ | ప్ప - - రా - మ - || భ | క్తి - ఎం - - తో - ||

స రి గ | రి గ మా ప మా || ద ని స రి | స ని ద ప ప మ గ రి ||
గొ - ప్ప | - రా - - - || మా - - - | - - - - - - - - ||

4. గ మ ద ని | స రి ని ద పా ప మ || గ మ ప ద | ప మ గ మ ప మ గ రి ||
- - అ - | ప్ప - - రా - మ - || భ - - - | క్తి - ఎం - - - త - ||

స రి గ రి | గ మ గ మ ప మ ప ద || ప ద ని స | రి స ని ద ప మ గ రి ||
గొ - - - | ప్ప - రా - - - - - || మా - - - | - - - - - - - - ||

ద స ని | ద పా ప మ || గా | ప మ గ రి గ రి స రి ||
అ ప్ప - | రా - మ - || భ | క్తి - యెం - - - తో - ||

గా | మ పా - || - - | - - - - ||
గొ | ప్ప రా - || - - | - - - - ||

అ ప. - ప గ | మా పా ద ప ద || స ని ద | ప ద ని స ||
- త్రి - | ప్ప ట ల - ను || ని - - | ల్పి కం - టి ||

- స | స స ని ద ప || మ ద ప మ | గ రి స రి స రి గ రి || గ మ
- రె | ప్ప వ - లెను || గా - - - | చు - మా - - - - - - || - -

2. - ప గ | మా పా ద ప ద || స ని ద | ప ద ని స రి గ ||
- త్రి - | ప్ప ట ల - ను || ని - - | ల్పి కం - టి - - ||

- గ | ప మ గ రి రి స || స ని ద రి | స ని ద ద ప మ గ రి || గ మ
- రె | ప్ప - వ - లెను || గా - - - | చు - రా - - - మ - || - - అప్ప

చ. - ప ద | ని ద ప పా ప ప మ || పా | ప మ మ ప ద ప ప ద ||
- క పి | - వా - - ర ధి - || దా | టు - నా - - - - - ||

మ ద ప | ద నీ స || స ని దా | ప ప మ గ రి స రి ||
- క లి | కి రో ట || గ - - | ట్టు నా - - - - - ||

గ మ ప గ | మా పా ద ప ద || స ని దా | ప ద ని స రి గ ||
- - అ - | ప రా - - ధి || త్యా - - | గ రా - - - జు ||

- గ | ప మ గ రి రి స || స ని ద రి | స ని ద ద ప మ గ రి || గ మ
- శా | - - నం - ద ము || సౌ - - - | చ్చు - నా - - - - - - || - - అప్ప ||

౯.

అవతారిక :

ప్రహ్లాద భక్తవిజయమను యక్షగానమునందలిదని యనుకొనవలసిన యీ కీర్తనము నందు శ్రీహరిని ప్రహ్లాదుడు వేడుకొనుచున్నట్లు చెప్పుచూ "నీవు వైకుంఠమునకు పోయి తిరిగి రాకున్నచో నేనే మగుదును ? అచ్చట నీవారందరును గలరు కదా ! ఆనందడిలో నన్ను మరువకుమీ, నీకై నిద్రాహారములను వదలి నిన్ను తలచి కన్నీరు నింపుచు నే నెదురు చూచు చుండును సుమా, నా యునికి, నా వయసు, నా మనికి రాక్షసులపాలై పోవును కదా! నీ వియోగ మనునది జలధివలె నాయెదుట నున్నది. ఓ శ్రీహరీ, శీఘ్రముగ తిరిగి వచ్చెదనని నాపై ఒట్టిడుకొనిపోరా" అని ప్రహ్లాదుడు నరహరియగు స్వామిని ప్రార్థించుచున్నాడని అయ్యవారు చెప్పుచున్నారు.

పంతువరాళి - త్రిపుట

ప. అందుండక నేవేగ వచ్చెదనని నాపై ఆనబెట్టిపోరా ! ॥అం॥

అ. ప. మందరధర నీవు ఆప్తులతో కూడి
మరచితే ఏమిసేతునే ఓరాఘవ ! ॥అం॥

చ. కనవలెనను వేళ లేకున్న కన్నీరు కాల్వగా పారునే
ఇనకులాధిప నీవురాను తామసమైతే
ఇల్లు వాకిలియౌనే ఓరాఘవ ! ॥అం॥

చ. 2. నిరుపమానంద శయ్యపై లేకుంటే నిముషము యుగమౌనే
పరమాత్మనీవు గానక భ్రమసినవేళ
విరులు నవ్వుట కౌనే ఓ రాఘవ ! ॥అం॥

చ. 3. పరమభక్తియు నా ప్రాయము లెల్ల దనుజుల పాలుగాబోనౌనే
వరద శ్రీ త్యాగరాజార్చిత పాదయుగ
వీరిధి ముందరనే ఓ రాఘవా ! ॥అం॥

వ. - - స | స ని దా పా ప మ || పా ప మ | పా ద ని ద ప ప మ ||
- - అం | దుం - - డ క - || వే వే - | - - - గ - - - ||

౭. - - ప | స ని దా పా ప మ || గ మ ప ద ని స | రి స ని ద పా ప మ ||
- - అం | దుం - - డ క - || నే - - - - - - | వే - - - గ - - ||

ప గ ప మ గా | గ రి గ రి సా - ని || స రి గ రి ప ని | పా ప రి గా ||
వ - - - - | చ్చె - - - ద - - || న - - ని - - | నా - - పై ||

- - గ మ | పా ప మ ద ప || దా - | స ని ద ని సా ||
- - అ - | న బె - - - || ట్టి - | పో - - - రా ||

ని స | స ని గ రి రి స || ని స ద ద ని | సా - - ||
- అం | దుం - - - - డ || క - - - - | నే - - ||

చ. - - స స | స ని దా పా ప మ || పా ప మ | పా ద ని ద ప ప మ ||
- - వ ర | మ - - భ - - || క్తి యు - | నా - - - - - - ||

ప గ ప మ గా | గ రి గ రి సా - ని || స రి గ రి స ని | స రి స రి గా ||
ప్రా - - యి - | మె - - - ల్ల - - || ద - - ను - - | జు - - - లు ||

- - గ మ | పా ప మ ద ప || దా - | స ని ద ని సా ||
- - పా - | లు గా - - - || బో - | నౌ - - - నే ||

- - స ని | దా పా ప మ || ప మ ద ప దా | స ని ద ని సా ||
- - వ ర | ద శ్రీ - - || త్యా - గ - - | రా - - - జా ||

- - రి | సా రి గ రి స స ని || స రి స రి గ | గ రి మ గ గ రి
- - ర్చి | త - - - - - - || పా - - - ద | యు - - - గ -

సా సని దా । నీ సా ॥ ద సని దపమ । పగ పమ గరి ॥
వా - - - । రి ధి ॥ ముం - - - - - । ద - - - ర - ॥

సా - । సరి సరి గా ॥ గమ పద నిప । రిం స ని దప దప ద ॥
నే - । ఓ - - - - ॥ రా - - - - - । ఘ - - - వ - - - ॥

నీ సీ । స నిగ రిం రిం స ॥ నిస దద నీ । సా - - ॥
- అం । దుం - - - - డ ॥ క - - - - । నే - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "ప్రద్యోతనుడగు సూర్యుని వంశమునందు జన్మించిన వాడును, దేవతలు, మునులు, మానవులు మొదలగు వారికి రాక్షసుల బాధలనుండి విముక్తి కలిగించుటకు కోదండపాణియై భూమియందవతరించి సంచరించినవాడును, నీరజారియైన చంద్రుని కళను ధరించెడి పరమశివునికి అనుక్షణము ధ్యానింపదగిన తారక నామముతో వెలసినవాడును, ఆడినమాట తప్పడనుచు ఆ చంద్రార్కము కీర్తికలిగిన వాడును అగు శ్రీరామచంద్రుడు తప్ప వేరొక దైవము లేదు సుమా !" అని తన మనస్సునకు అయ్యవారు బోధించుకొనుచున్నారు.

పంతువరాళి - ఆది

ప. వాడేరా దైవము మనసా ! ॥వా॥

అ. ప. ఆడిన మాటలు తప్పడనుచును
ఆచంద్రార్కముగ కీర్తిగలిగిన ! ॥వా॥

చ. దండి రక్కసుల మదమణచను ఆ
ఖండలాదిసురకోటులను భూ
మండల సుజనుల బాలింపను గో
దండపాణి రూపముతో వెలసిన !

2. దారి తెలియలేని అజ్ఞులకు భవ
నీరధి దాటి మోక్షమందుటకు
నీరజారి ధరుడుపదేశించే
తారకనామముతోను వెలసిన ! ॥వా॥

3. ధాతృవినుతుడైన త్యాగరాజుని
చేతి పూజలంది బాగుగ ప్ర
ద్యోత వాన్వయమునను జనించి
సీతాపతి యని పేరు కలిగిన ! ॥వా॥

ప. నీ సా స̇ ని ద ప ప మ | గ రి స రి | గ మ ప ద ||
వా దే రా - - - - - | దై - వము | మ న సా - ||

౨. నీ సా స̇ ని ద ప ప మ | గ మ ప ద ప మ గ రి | ప మ గ రి గ మ ప ద ||
వా దే రా - - - - - | దై - - - వ - ము - | మ - న - సా - - - ||

౩. నీ సా ని స̇ రి̇ స̇ ని ద ప మ | గ మ ప ద ప మ గ రి | ప మ గ రి గ మ ప ద ||
వా దే రా - - - - - - - - | దై - - - వ - ము - | మ - న - సా - - - ||

అ.ప. దా ప ద నీ స̇ స̇ | ద ని స̇ రి̇ స̇ స̇ ని | ద స̇ ని ద ద ప మ ||
ఆ డిన మా ట లు | త - - - ప్ప డ - | ను చు - ను - - - ||

2. దా ప ద ని స̇ రి̇ గా̇ రి̇ స̇ ని | ద ని స̇ రి̇ స̇ స̇ ని | ద స̇ ని ద ద ప మ ||
ఆ డి న మా - - - - ట లు | త - - - ప్ప డ - | ను చు - ను - - - ||

1. ప ద ద ని సా స̇ ని ద ద ని | స̇ స̇ ని ద ప మ | ప గ మా ప ద ||
ఆ - చం - - | దా - - ర్క ము | గ కీ - - ర్తి - | క - లి గి న ||

2. ప ద ద ని సా స̇ ని ద ద ని | స̇ స̇ ని ద ప మ | గ రి స రి గ మ ప ద ||
ఆ - చం - - | దా - - ర్క ము | గ కీ - - ర్తి - | క - లి - గి - న - ||

నీ ని స̇ గ̇ రి̇ స̇ ని ద ప ద | - ని సా | - - - - ||
వా దే - - - రా - - - దై | - వ ము | - - - - ||

చ. - పా ప పా - ప ద స̇ ని ద | ద స̇ ని ద ప మ | గ ప మ గ రి గ మ ||
- ధా తృ వి - ను తు డై - - | న త్యా - - గ - | రా - - జు - ని - ||

ప ద నీ ద ప మ గ రి స రి గ | రి గా మ | పా - - ||
చే - - త పూ - - జ లం - - | ది బా గు | గా - - ||

2. ప ద నీ ద ప మ గ రి స రి గ | రి గా మ | ద ద ప మ గ రి గ మ ||
చే - - త పూ - - జ లం - - | ది శా గు | గా - - - - - - - - ||

3. ప ద నీ ద ప మ గ రి స రి గ | రి గా మ | పా - ద ||
చే - - త పూ - - జ లం - - | ది శా గు | గా - ద్ర ||

ప ద ప ద నీ సి సి | ని సి గి రి సి సి ని | సి ద నీ సి సి ||
ద్యో - - త నా న్వ య | ము - న - ను జ - | నిం - - చి న ||

ప ద ని సి రి సి సి ని ద ని సి | - సి ని ద ప మ | ప గ మ ప ద ||
పీ - శా - - - ప - తి య ని | - పే - - రు - | క - లి గి న ||

నీ ని సి గి రి సి ని ద ప ద | - ని సా | - - - - ||
వా డే - - - రా - - - దై | - ప ము | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు భూభారమును వహించెడి వాడగు శేషుని భూషణముగా ధరించెడి పరమశివుని కీర్తించుచు "నీవు అత్యంతపుణ్యవతియగు గంగను జటాజూటమునందు నిలుపుకొన్నవాడవు. చంద్రకళాధరుడవు. మృగశాబకమును హస్తమునందుంచుకున్న వాడవు. దేవతలు నీకు పాదాభివందనము చేయునప్పుడు వారి కిరీటములయందలి మణుల కాంతులతో నీ పదములు మెరిసి పోవుచున్నవి. సుందరేశ్వరుడా ! భక్తుల భవములను హరించెడివాడవు నాయందు కృపాకటాక్షమును బరపుము" అని అయ్యవారు శంకరుని ప్రార్థించుచున్నారు

### పంతువరాళి - రూపకం

ప. శంభో మహాదేవ శంకర గిరిజారమణ ! ॥శం॥

అ. ప. శంభోమహాదేవ శరణాగత జనరక్షక
అంభోరుహ లోచన పదాంబుజ భక్తిందేహి ! ॥శం॥

చ. పరమ దయాకర మృగధర వరగంగాధర ధరణి
ధర భూషణ త్యాగరాజ వరహృదయనివేశ
సుర బృంద కిరీట మణివర నీరాజిత పద గో
పుర నివాస సుందరేశ గిరీశ పరాత్పర భవహర ! ॥శం॥

ప. సా | - స ని ద ద || పా | మ ప ద ని ||
శం | - భో - - మ || హో | - దే - వ ||

2. సా | - స ని ద ద || ప ద ని ద | ప మ ప ద ని ||
శం | - భో - - మ || హో - - - | - - దే - వ ||

3. స ని స రి | స రి స ని ద ద || ప ద ని ద | ప మ ప ద ని ||
శం - - - | - - భో - - మ || హో - - - | - - దే - వ ||

- గ మ | - ప ప మ గ రి గ రి || స రి గ రి | గ గ ప మ ప ద ని ||
- శం - | - క ర - గి - రి - || జా - - - | - ర - - మ - ణ ||

సా | - స ని ద ద || పా మ ప | - దా ని ||
శం | - భో - - మ || హో - - | - దే - ||

సా | - - - - || - - | - - - - ||
వ | - - - - || - - | - - - - ||

అ ప. - ప | ప మ ప ద ప మ ప ద || ని స రి స | ని ద ని స స ||
- శం | భో - - - - - మ - || హో - - - | - - దే - వ ||

- ద ని | సా స స ని || ప ద ప ద | రి స ని ద ద ప ||
- శ ర | ణా గ త - || జ - న - | ర - - - క్ష క ||

- ప ద | ని స రి గా రి సా || స ని ద | ప ద ని స ||
- అం - | భో - - - రు హ || లో - - | చ నా - వ ||

స ని దా | ద పా ప || ప మ ప మ | ప ద ప ద ని ||
దాం - - | బు జ శ || శ్రీం - - - | - - దే - హి ||

సా | - స ని ద ద || పా మ ప | - దా ని ||
శం | - భో - - మ || హో - - | - దే - ||

సా | - - - - || - - | - - - - ||
వ | - - - - || - - | - - - - ||

చ. - పద | పా పప || పమ | దపదద ||
- సుర | బృందకి || రీ - | ట - మణి ||

- పద | నీ సా - ని || పదపద | ర్ సనిదదప ||
- వర | నీ రా - - || జి - త - | ప - ద - గో - ||

- పద | నిస్ర్ గా ర్ సా || స్ నిద | పదనిస్ ||
- పుర | వా - - - - స || సుం - - | ద రే - శ ||

స్ని | దదపా || ద దపమ | పగపా పదనీ ||
గిరి | శ వ రా || త్ర - ర - | థ - వ హా - ర ||

సా | - స్ నిదద || పా మప | - దా ని ||
శం | - భో - - మ || హో - - | - దే - ||

సా | - - - - || - - | - - - - ||
వ | - - - - || - - | - - - - ||

చిట్టస్వరము :

సా - రి | స్నిదస్నిదపమ || పా - ద | పమగమగరిసని |
సా - రి | సనిధనిసరిగమ || పా - ద | పదనీ - నిదని ||
సా - ని | గరిసా - ర్ స్ని || దనిస్ర్ | గా ర్ స్నిదని ||
స్నిదప | మగరిసాగర్స్ || నిదర్స్ | నిదపగమపదని ||

సా | స్ నిదద || పా మప | - దా ని ||
శం | భో - - మ || హో - - | - దే - ||

సా | - - - - || - - | - - - - ||
వ | - - - - || - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "కామాదులు తెగగోసి, పరుల భామలను, ధనములను కాంక్షించెడి బుద్ధి విడచి, పామరుడవై తిరుగాడక, సజ్జనుల గుణములను సంపాదించుకొని ముజ్జగదీశ్వరుడగు శివుని కీర్తించుట యందు లజ్జపడక బిల్వార్చనతో ఆగమ సన్నుతుడగు ఆ మహాత్ముని పూజించి కీర్తించి అప్రస్తుతములగు పనికిరాని మాటలను వదలి భాగవతులగు వారిని సేవించి త్యాగరాజ సన్నుతులని యెంచి శివశివ యనరాదా! భవభయ బాధలను అణచుకోరాదా!" అని అయ్యవారు పరమేశ్వరుడగు శివుని కీర్తించుచు మనస్సుకి బోధించుకొనుచున్నారు.

**పంతువరాళి - ఆది**

ప. శివ శివ శివ యనరాదా ఓరి
భవ భయ బాధల నణచుకోరాదా ! ॥శి॥

చ. కామాదుల తెగగోసి (ఓరి) పరభామల ధనముల రోసి
పామరత్వమును నెడబాసి అతి నేమముతో బిల్వార్చన జేసి ! ॥శి॥

2. సజ్జన గణముల గాంచి ఓరి ముజ్జగ దీశ్వరులని మతినెంచి
లజ్జాదుల దొలగించి తన హృజ్జలజమున పూజించి ! ॥శి॥

3. ఆగమముల నుతియించి బహుబాగులేని భాషలు చాలించి
భాగవతుల పూజించి వరత్యాగరాజ సన్నుతుడని యెంచి ! ॥శి॥

ప. - సి సా ని దా పా ప మ ప గ మా | ప మ దా పా | - - - - ||
- శి వ శి వ శి వ - య - న | రా - - దా | - - - - ||

౨. - సి సా ని దా పా ప మ ప గ మా | ప మ దా పా | - - గ మ ప ద ||
- శి వ శి వ శి వ - య - న | రా - - దా | - - ఓ - రీ - ||

౩. ని సి సా ని దా పా ప మ ప గ మా | ప మ దా పా | - - ప మ గ రి ||
- శి వ శి వ శి వ - య - న | రా - - దా | - - ఓ - రీ - ||

ప ని స రి గ రి గ మ ప ద | ని స గ రి స స ని | ద స ని ద ప ద ని ||
- - భ వ భ య బా - ధ ల | న - ణ - చు కో - | రా - - దా - - - ||

స రి స సా ని స రి ని ద ప మ గ మా | ప మ దా పా | - - - - ||
- - శి వ శి వా - - శి వ - య న | రా - - దా | - - - - ||

చ. - దా - పా - పా ప ద పా ప మ | ప ద ప ద స ని ధ | ప ద ని స రి సి ని ద ||
- కా - మా - దు ల - తె గ - | కో - - - సి - - | ప - - - ర - - - ||

1. ప మా పా ప ప మ గా ప మ గ రి స రి | గా ప మ దా | పా ప ప ||
- - - భా మ ల ధ న - ము - ల - | రో - - - | సి ప ర ||

ప మా పా ప ప మ గా ప మ గ రి స రి | గా ప మ ద | పా - - ||
- - భా మ ల - ధ న - ము - ల - | రో - - - | సి - - ||

- ప గ మ ప ద ప దా ని సి | ని సి స ని దా | స ని గ రి రి సా ||
- పా - మ ర - - త్వ ము ను | ఎ డ బా - - | సి - - - అ తి ||

- సి సి స స ని దా ప ద ప ద | రి ప ని ద ద ప | ప మ గ రి గ మ ప ద ||
- నీ మ ము తో - - - - బి - | ల్వా - - - ర్చ న | చే - - - సి - - - ||

ని సి సా ని సి రి సి ద ప మ గ మా | ప మ దా పా | - - - - ||
- శి వ శి వ - - శి వ - య న | రా - - దా | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు వారిజ సంభవునికి తండ్రియు, చంద్రుని వల్ల దశముమ మించిన వెలుగులు గల ముఖము గల వాడును, దుర్జనులై మదించిన వారిని భీమ పరాక్రములై దండించెడి వాడును జామదగ్నియగు పరశురాముని గర్వమును అణచిన వాడును, జనక సుతయగు జానకీ హృదయ వల్లభుడును, భక్తుల పాపములనెడి యగ్నిని చల్లార్చెడి జలముల వంటి వాడును, భవబంధములను పోగొట్టెడివాడును యగు శ్రీరామచంద్రునికి అయ్యవారు శోభనములను పాడుచున్నారు.

ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తనముల యందలిది యగు ఒక రచన.

పంతువరాళి - రూపకం

ప. శోభానే శోభానే ! ॥శో॥

చ. వదన ద్యుతి జిత సోమ - వసుధా మానసధామ
మద మానవగణ భీమ - మాంపాహి శ్రీరామ ! ॥శో॥

2. జనక సుతా హృద్రమణ - జమదగ్నిజ మదహరణ
ప్రణతాఘా నలవరుణ - విధుకోటి సంకాశ ! ॥శో॥

3. విగళిత మోహ పాశ - విధుకోటి సంకాశ
భగవన్ సకలా ధీశ - పాహిపాప వినాశ ! ॥శో॥

4. వర త్యాగరాజ నుత - వారిజ సంభవతాత
పరమ కల్యాణయుత - పాహిమాం శుభ చరిత ! ॥శో॥

ప. ప మ | గ మ పా || - - | - - మ ప ద ని ||
శో - | - భ నే || - - | - - - - - - ||

సని | దని సా || - - | - - రి సని ద ||
శో - | - భ నే || - - | - - - - - - ||

చ. ప రి | గా గ రి || గ మ | పా ప ద ||
వ ద | న ద్యు తి || జి త | సో - మ ||

స స | స ని ద ప || ప మ | గ రి గా ||
వ సు | ధా - మా - || న న | శా - మ ||

స స | ని ధ ని స || ప రి | గ రి గ మ ||
మ ద | మా - న వ || గ ణ | భీ - - మ ||

ప ద ని స | రి స స ని ద ప || ప మ గ రి | స రి స రి గా ||
మాం - - | - - పా - - హి || శ్రీ - - - | రా - - - మా || శో ||

చ. 4. ప రి | గా గ రి || గ మ | పా ద ప ||
వ ర | త్యా - - || రా - | జ ను త ||

సా | స ని దా పా || ప మ | గ రి గా ||
వా | రి జ - పం || భ వ | తా - త ||

స స | ని ధ ని ప || ప రి | గ రి గ మ ||
ప ర | మ - శ - || ల్యా - | ణ యు త - ||

ప ద ని స | రి స స ని ద ప || ప మ గ రి | స రి స రి గా ||
పా - - - | హి - మాం - - - || శు - భ - | చ - రి - త ||

ప మ | గ మ పా || - - | - - - - ||
శో - | - భ నే || - - | - - - - ||

**అవతారిక :**

'నౌకా చరిత్ర'మను యక్ష గానమునందలిది యగు ఈ కీర్తనము నందు యమునా నది తీరమునందలి పుణ్య భూములను, అచ్చటి ప్రకృతి సౌందర్యమును వర్ణించుచూ "ఇందు ఎఱ్ఱతామరలు వికసించి యున్నవి. వానియందు భ్రమరములు తిరుగుచున్నవి. ఈ నదీ సైకతములు తెల్లని తిన్నెల వలెనున్నవి. నదీమ తల్లి మేను ఇంద్ర నీలము వంటి ఛాయతో నొప్పుచున్నది. వజ్రపు సోపానములు అమరియున్నవి. వానిని తాకుచు చిన్న చిన్న యలలు ఆడుకొనుచున్నవి. యమునా దేవి నవ్వులవలె హంసల రవళులు వినబడుచున్నవి. తీరమునందలి పొదరింద్లలో ఖర్జూరములు, ద్రాక్షలు, తేనెలొలికించు ఫలములతోను ఉన్నవి అందు అచ్చటచ్చట చిలుక దంపతులు ఆనందముతో నలరారుచున్నవి. పుష్ప వర్ణమువలె విరులు మనసులకు ఇంపులు నింపుచూ కురియుచున్నవి. మన్మథుని బాణములవలె కోకిలములు తమ గానముతో పులకరింతలు కలిగించుచున్నవి. చంద్రుని వంటి వదనములు గల చెలులారా ! త్యాగరాజసఖుడైన కృష్ణస్వామి పాటను వినరే ! అతనిని మనము తప్పక నేడు కలుసుకొందము గదే!" అని గోపికలు తమలో తాము ముచ్చటించుకొనుచున్నారని అయ్యవారు చెప్పుచున్నారు.

పంతువరాళి - చాపు

ప. చూడరే చెలులార యమునాదేవి
సొగసెల్ల సంతోషమున ! ॥చూ॥

చ. యెఱ్ఱని పంకేరుహములే అందు యిం
పైన భృంగనాదములె ! ॥చూ॥

2. ఇసుక దిన్నెలెంత తెలుపే మేను
ఇంద్ర నీలము వంటి నలుపే ! ॥చూ॥

3. మేటికలు వజ్రంపు శిలలే అందు
కుటిలమైన చిన్న యలలే ! ॥చూ॥

4. హంసల రవళిచే జాలదేవి
యదిగో చెలంగె నీవేళ ! ॥చూ॥

5. పొలతులార పొదరిండ్లే తేనె
లొలుకు ఖర్జూరపు పండ్లే ॥చూ॥

6 ఫలముచే వ్రాలులతలే అందు
పచ్చని చిలుకల జతలే ! ॥చూ॥

7. చెంతవింత విరుల వాన మది
కెంతెంతో ముదమయ్యెనే ! ॥చూ॥

8. కోకిలములు మ్రోసెనే మరుడు
కుసుమ శరంబు చేసెనే ! ॥చూ॥

9. ఫుల్లనిములందు మారుతమే కృష్ణ
స్వామిని గూడునది హితమె ! ॥చూ॥

10. రాజవదనలార గనరే త్యాగ
రాజ సఖుని పాట వినరే ! ॥చూ॥

అ. పా - | పా ప మ || ప ద స | ని ద ప మ ||
చూ - | డ రే - || చెలు - | లా - ర - ||

గ ప మ | గ రి స ని || గా - | - - - - ||
యా ము - | వ - దే - || వి - | - - - - ||

గ ప మ | గ రి గా || పా మ | గ రి గ రి ||
వా గ - | సె - ల్లి || నం - | తో - - - ||

పా - | స ని ధా నీ || సా - | - - - - ||
వ - | ము - - - || న - | - - - - ||

చ. పా - | ప మ గ మ ప || ప ద ప | ద ని సా ||
రా - | జ - - వ - || ద న - | లా - ర ||

స స రి | గా గ రి || గా - | గా - - ||
గ న - | రే - - || వ్యా - | గ - - ||

సా ని | గ రి స ని || స ని ద | ద ప మ ||
రా - | జ - స - || ఖు ని - | పా - ట - ||

గ మ ప ద ని స | రి స ని ద పా || గ మ ప ద ప మ | గ రి గ రి సా ||
వి - - - - - | న - - - - || కే - - - - - | - - - - - ||

పా ప మ | దా పా || - - - | - - - - ||
చూ - - | డ రే || - - - | - - - - ||

అవతారిక :

ప్రహ్లాద భక్తవిజయమను యక్షగానమునందలిదియగు ఈ కీర్తనమునందు నారదముని రాకను వర్ణించుచూ. "నారదముని శ్రీహరి నామసారమును నారాయణ నారాయణయని తన మహతిని మీటుచూ గానము చేయుచూ, ప్రహ్లాదునికి శుభము తెలుపుటకు భేదాభేదరహితమైన మనసుతో వచ్చుచున్నాడు ఆతడు తెల్లనిదేహముగలవాడు. మహతియను నామహాత్ముని వీణ బంగారు రంగుతో మెరయుచున్నది. అడుగడుగునకు హరి నామమును వీణపై పలికించు కొనుచూ, త్యాగ రాజసఖుడగు శ్రీహరి మర్మములను వినిపించుచూ యివి విన్నవారికి ముమ్మాటికి జయము అని పాడుచూ వచ్చుచున్నాడు. ఈతని సుగుణాతిశయమును జూడరే" అని అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

పంతువరాళి - చాపు

ప. నారదముని వెడలిన సుగు-ణాతిశయము వినరే ! ॥నా॥

చ. సారెకు శ్రీ హరిపద - సారసముల ధ్యానించుచు

నారాయణ నామములను - నారాయణ వెలువరించుచు ! ॥నా॥

2. భేదాభేదరహితమగు - వేదాంతరస భరితుడా
హ్లాదము మీఱగను - ప్రహ్లాదునకు శుభము దెలుపను ! ॥నా॥

3. కడుతెల్ల దేహమున బ-స్సిడి వీణె మెఱయగ దా
నెడబాయని ప్రేమతో - నడుగడుగుకు వాయించుచు ! ॥నా॥

4. రాజిల్లిన శ్రీత్యాగరాజసఖుని మర్మములను
ఈ జగతిని విన్నవారికి జయము జయము జయమని ! ॥నా॥

అ. - - స | స ని దా పా ప మ || గ గ రి | గ మ ప మ ||
- - నా | ర - - ద - - || ము ని - | వె డ లి న ||

గ రి స రి | పా స ని || స రి గ రి | గ మ పా ||
సు గు ణా - | లి క య || ము - - - | వి న రే ||

మ ప ద ని స ని | ద ని స రి స ని దా || ప ద ని ద ప మ |
- - - - నా - | ర - - - ద - - || ము - - - ని - |

గ మ ప ద ప మ గ రి ||
వె - డ - లి - న - ||

ప మ గ రి స రి | పా స ని || స రి గ మ పా | గ మ ప ద ని స రి స
సు - గు - ణా - | లి క య || ము - - - - | వి - న - రే - - -

ని ప ద ని స | స ని దా పా || పా - గ మా | పా - - ||
- - - - నా | ర - - ద || ము - - - | ని - - ||

చ. - - ప | పా పా ప మ || గ మ ప ద ప మ | గ రి సా ||
- - రా | జి ల్లి న - || శ్రీ - - - - - | త్యా - గ ||

స ని స రి | గ గ గ రి || గ గ మ | ప మ దా ||
- - రా - | జ స ఖు - || ని మ - | ర్మ ము ల ||

పా గ మ | ప ద స ని దా || స ని సా | స గ రి సా ||
మ ఈ - | జ గ తి - ని || వి - న్న | వా - - రి ||

స ని దా ద ని । స రి స ని స ని ద ప ॥ పా స స స ద ।
కే - - జ య । ము - - - జ - రా - ॥ ము - - జ య ।

ప మ గ రి స రి గ మ ॥
ము - - - జ - - య ॥

ప ద నీ స । స రి దా పా ॥ పా - గ మా । పా - - ॥
మ - ని నా । ర - - ద ॥ ము - - - । ని - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు శ్రీరామచంద్రుని తారకనామమహిమను కొనియాడుచూ రఘువీరుడు మారకోటి లావణ్యవంతుడు. అతని నామస్మరణమును చేసెడివారికి జన్మరాహిత్యము కలుగును శరత్కాలమునందలి తెల్లని మేఘముల వంటి దేహచ్ఛాయ గలనారదముని నారాయణ నారాయణ యనుచు వల్మీకజాతుడైన వానికి తారకమంత్రము నుపదేశించగా నతడు వాల్మీకి ఋషియైనాడు. శుకమహర్షి సతతము హరిహరియని జపించుచూ సీతానాయకుడగు శ్రీరామచంద్రుడు పరబ్రహ్మస్వరూపుడని తెలిసి, పరీక్షిత్తుడగు భరత వంశపురాజునకు భాగవతమును పదేశించి తరింపజేసెను. సతతము రామ నామస్మరణము చేసెడి నామ గాన ప్రియుడగు పరమశివుడు తన యర్ధ శరీరయగు పార్వతికి రామనామ మంత్రరహస్యమును మహిమలను, ఉపదేశించి, ఆనందముతో శాశ్వతులై వెలుగుచునుండలేదా ! వారు వీరు పలికెడి వార్తలను విని చెడిపోక సారమైన రామనామమును జపించి ఆనందించి తరించవే "ఓ మనసా!" అని అయ్యవారు తన మనస్సునకు బోధించుకొనుచున్నారు.

పంతువరాళి - ఆది

ప. సారమేగాని యన్యమార్గ వి
చారమేటికే ఓ మనసా ! ॥సా॥

అ.ప. వారు వీరు దెలియలేక బల్కు
వార్తలు విననేలే రామనామము ! ॥సా॥

చ. మారకోటి లావణ్యుడైన రఘు
వీరుని నామ సుధారసమును
సారెకు పానము చేసి జగద్వి
హారుడై వెలయునారాయణ
నారాయణ యనుచును
వారము శరదంబుద నిభుడౌ శ్రీ
నారదముని వల్మీక జాతునికి
గూరిమి నుపదేశించలేదా ! ॥సా॥

2. పరమ పావనుని శరణాగతజన
పరి పాలన బిరుదాంకితుని సీతా
వరుని నామసుధారస పానము
నిరతమునను జేసి హరి హరి
హరి యనుచు సంత తంబును
సరియు లేని కీర్తిగాంచి దేహము
పరవశంబు చెంది శుక బ్రహ్మ
పరీక్షిత్తు కొనగలేదా వాదా ! ॥సా॥

3. సామగాన లోలుడౌ రజతగిరి
ధాముడైన త్యాగరాజ శివుడతి
నేమముతో నామామృత పానము
ఏమఱకను జేసి రామ రామ
రామ యనుచు సతతము
శ్రీమదాది గౌరికి శృంగారికి
యా మహిమల నా రహస్యముల నతి
ప్రేమను నుపదేశించలేదా ! ॥సా॥

ప. సా సీ ని ద ప పా ప మ గ మ ప ద । ప మ గా మ । గ రి స ని ॥
సా ర - మే - - - - గా - - - । ని - య న్య । మా - ర్గ వి ॥

సా రి గా మ రి గ । పా - మ గ రి । గా మ ప ద ని ॥
దా ర మే టి కే - । ఓ - - మ న । సా - - - - ॥

2. స ని స రి స ని ద ని స ని ద ప మ ప ద ప ।
సా - ర - - - మే - - - - - గా - - - ।

ప మ గ మ ప ద మా । గ రి స ని ॥
ని - య - - - న్య । మా - ర్గ వి ॥

స రి స రి గా గ రి గ మ పా గ మ ప ద । ని ద ప మ గ । మ ప ద ప ద ని ॥
దా - - - ర మే - - - టి కే - - - । ఓ మ - న - । సా - - - - - - ॥

స రి గ రి స రి ద ని స రి స ని రి స ని ద । ప మ గ స ని ద ప మ ।
సా - - - ర - మే - - - - - గా - - - । ని - య - - న్య - - ।

గ మ ప మ గ రి స ని ॥
మా - - - ర్గ - వి - ॥

స రి స రి గా గ రి గ మ పా గ మ ప ద । ని స రి స ని ద ప మ ।
దా - - - ర మే - - - టి కే - - - । ఓ - - - మ - న - ।

ద ప మ గ మ ప ద ని ॥
సా - - - - - - - ॥

సా సీ ని ద ప పా ప మ గ మ ప ద । పా - - । - - - - ॥
సా ర - మే - - - - గా - - - । ని - - । - - - - ॥

అ. ప. పా ద పా ప మ మ గ మా | మ ధ మ ద | మీ సా ||
వా రు వీ రు - తె - లి | య లే - క | ఖ ల్కు ||

స రి గ రి సా స ని ద ని ప రి స ని ధా | ద ద ప మ గ రి గ మ |
వా - - - ర్త లు - వి - న - నే - - | లే - - - రా - మ - |

ప మ ద ప ద ని ||
నా - - - మ ము ||

2. ప దా నీ - రి స ని ద ప మ ప గ మా | మ ద మ ద | స ని ద ని సా ||
వా - రు - వీ - - - రు - తె - లి | య లే - క | ఖ - - - ల్కు ||

స రి గా గా ప మ గ రి సా స ని ద ని | సా రి స స ని ద ద ప మ |
వా - - ర్త లు - వి - న నే - - - | లే - - - - రా - మ - |

గ మ ప ద మ ప ద ని ||
నా - - - మ - ము - ||

సా స ని ద ప పా ప మ గ మ ప ద | పా - - | - - - - ||
సా ర - మే - - - - గా - - - | ని - - | - - - - ||

పా ద ని ద ప పా ప మ పా | ద ని ద ప పా ప మ | ద ప ప మ ||
సా మ - - - గా - న లో | లు - డౌ - - ర - | జ త గి రి ||

ద ప ద నీ స ద ని సా | స ని దా పా ప మ | ద ద ప మ ||
ధా - ము దై న త్యా - - | గ - రా జ - - | శి వు డ తి ||

గ మ ప ద ని ద ప మ | గ మ ప ద ప మ గా | ప మ దా రి స ||
నే - ను ను తో - నా - | మా - - - మ్ము - త | ఫా - - ఫ ము ||

సా స రి గా గ రి గ మ ప ద । స ని దా పా ప మ । ప గ మా పా ॥
మ - - మ్మ అ న్ను ను లే - । సి - - దా మ - । రా - - ము ॥

ద ప దా ప ని పా । సా గ రి సా - ని । స ద ని పా ॥
రా - మా యను ను తు । స - - త - - । త - - ము ॥

స రి స రి గ గ రి గ ప మ గా । రి స సా రి స ద ని । స ద నీ స స ॥
శ్రీ - - - మ దా - ది గా - - । రి క శ్యం - - - - - । గా - - రి క ॥

ప దా ని - రి స ని ద ప మ ప మ గా । ప ద ప ద । స ని ద ని నీ స ॥
యా - మ - హి - మ - ల - నా - - । ర హా స్య - । ము - ల - న రి ॥

స రి గా గా ప మ గ రి సా స ని ద ని । సా రి స స ని ద ద ప మ ।
పె - - మ ను - ను - ప దే - - - । సి - - - - - చో - - - ।

గ మ ప ద మ ప ద ని ॥
తే - - - దా - - - ॥

సా స ని ద ప పా ప మ గ మ ప ద । పా - - । - - - - ॥
సా ర - మే - - - - గా - - - । ని - - । - - - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "త్యాగరాజగు పరమశివుని భక్తులై మనసున నిశ్చలులై యుండెడి మహనీయులను విధి ఏమి చేయును ? అతడు స్మృతిపథమునందలి మార్గములగు యోగమును నాదవిద్యగ నుపాసించెడి మహాత్ముడు, అతనిని సేవించెడి భక్తులను ఎల్లప్పుడును బ్రోచెడివాడు అతడే" అని అయ్యవారు ప్రణతార్తిహరుడగు శివుని మహిమలను పొగడు చున్నారు.

ప్రక్షిప్తములై మరుగున పడియుండి యిప్పుడు దొరకుచున్న కొన్ని అయ్యవారి రచనలయందలిదియగు యీ రచనయందు సాహిత్యముకొంత నిర్దుష్టముగానున్నట్లు తోచుటలేదు. ఇందుగల చరణమునకు పంక్తిరెండావర్తములు ఒదుగుచున్నవి. అనగా నాలుగావర్తములకువచ్చెడి పంక్తి ఏదో లోపించి యుండును. ఎల్లవి, అనుపల్లవులయందు నాల్గేసి ఆవర్తములు వచ్చుట సంప్రదాయముగదా ! ఇందు అట్లు కనబడుటలేదు, కనుక యిట్లు భావించవలసియున్నది.

పంతువరాళి - చాపు

ప. విధియేమి జేయుదురా పశుపతి నీవుండగ ! ॥వి॥

అ. ప. మదిలో సుగతులై నిలచిన
మహనీయులగు వారిని ! ॥వి॥

చ. శృతి బోధగ సుఖభోగము
శృతి చేసిన పతినీకు
ప్రతి జేయక బ్రోవరప్రణతార్థిహర
అతిప్రేమతోను శ్రీ త్యాగరాజభక్తులను ! ॥వి॥

ప. - - గ గ | గా ప మ పా || ప మ పా ద ని | ద ప మా పా ||
- - వి ధి | ఏ - - మి || జే - - - - | యు - దు రా ||

- - ప ద | నీ సా || స ని ద ని దా | ప మ గ రి ||
- - ప శు | ప తి || నీ - - - - | వుం - డ - ||

స రి గ గ | గా ప మ పా || ప ద ని స రి స | ని ద దా పా ||
గ - వి ధి | ఏ - - మి || జే - - - - - | యు - దు రా ||

ద ప మా గ మ | ప ద ని స ని ద ప మ || గ ని ని ద ప మ |
- - - ప శు | ప - - - తి - - - || నీ - - - - - |

గ మ గ రి స రి ప ని ||
వుం - - - డ - - - ||

స రి గ రి గ గ | గా ప మ పా || పా ప మ | ప మ దా పా ||
గ - - - వి ధి | ఏ - - మి || జే - - | యు - దు రా ||

పా - | - - - - ||
- - | - - - - ||

ప. - - ప ద | పా ద ద ప మ || ద ప దా | స ని దా దా స ని ||
- - మ ది | లో ను - గ - || తు - లై | ని - ం చి - - ||

సా స రి | గా ప మ గ రి రీ | స ని స రి స ని | దా పా ప మ గ రి ||
న మ హ | నీ - - - - యు | ల - గు - - - | వా - రి - - - ||

స రి గ రి గ గ | గా ప మ పా || పా ప మ | ప మ దా పా ||
వి - - - వి ధి | ఏ - - మి || చే - - | యు - దు రా ||

పా - | - - - - ||
- - | - - - - ||

చ. - - గ మ | పా పా || మ ప త వ దా | పా ప మ గ రి ||
- - శృ తి | లో ధ || గ - - - - | సు ఖ - భో - ||

సా స ని స రి | గా ప మ గ రి రి || గ మ ప ద ని | ద ని దా పా ||
గ ము - శృ తి | చే - - సి - వ || ప - - - తి | నీ - - కు ||

- - ప ద | పా - మ గ గ దా || స ని దా | దా స ని పా ||
- - ప్ర తి | జే - - య - క || శ్రో - - | వ - - ర ||

- - స రి | సా సా స ని || ద ని సా రి స ని ద | ద ని దా పా ||
- - ప్ర ణ | తా ర్థి - - || హ - ర - - - - | హ - - ర ||

- - స రి | గా ప మ గ రి || స రి గ రి స ని | స ద ని సా ||
- - అ తి | ప్రే - - మ - || తో - - - - - | - - - ము ||

సా స ని | స రి స ని ద ని దా || ప ప మ గ రి | స రి ప ని స రి స రి ||
శ్రీ త్యా - | గ - - - రా - - || జ ర - - - | స్తు - - - తి - - - ||

గ రి గ గ | గా ప మ పా || పా ప మ | ప మ పా దా ||
ము - వి ధి | ప - - మి || జే - - | యు - దు రా ||

పా - | - - - - ||
- - | - - - - ||

అవతారిక :

"ప్రానవులు తాము ధనములనిచ్చి కొన్న కాంతలను, వారియందు కన్నబిడ్డలను, ఏనుగులు, గుఱ్ఱములు, అందమగు భవనములు, పల్లకీలు, మొదలగు వైభవములను చూచుకొని మురిసిపోవుచు చెడిపోవుచున్నారు. వీరికి పరలోకమనునది యొకటి యున్నదను భయమే లేకున్నది. భవ పాశయములయందు తమను తాము బంధించుకొని తెలివి లేని వారై యున్నారు." అని అయ్యవారు తమ కాలము నాటి జనులను వారి వ్యామోహములను తలచుకొని చింతించుచున్నారు.

రాగ లక్షణము :

మందారి ప్రాచీన రాగము కాదు. ఇప్పటి వాడుక ప్రకారము ౬౹ వ మేళమగు కామవర్ధని (పంతువరాళి) జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ని స

అవరోహణ : స ని ప మ గ రి స

ఇందు ప్రాచీనుల రచనలు కానవచ్చుట లేదు. ఇదియు అయ్యవారు సృష్టించుకొనిన రాగములలో నొకటి కావచ్చును.

మందారి - ఆది

ప. పరలోక భయము లేక భవపాశ బద్ధులై యేరు ! ॥ప॥

అ. ప. కరివాజి శృంగారారామ శివి కాదు లెల్ల మనకే చాలగ్గెనని ! ॥ప॥

చ. కొన్నకాంతలను కన్నబిడ్డలను వన్నె చీరలను వాస గుడిసెలను
తిన్నగాకనే దైవలోకమని తమ్మికొళ్ళలో త్యాగరాజనుత ! ॥ప॥

ప. - - - ప స ని పా ప మ | గ మా గా - గ రి | గ రి సా రి ||
- - - ప ర - లో క - | భ - య - ము - | - - లే క ||

గ ప మ రి గ మ ప ని స రి ని ప | ప మ గ మ మ గ గ రి |
భ - - వ - - పా శ బ - - ద్ధు | లై - - - - - - య్యే - |

గ రి ప ని ప రి గ రి ||
- - - - రు - - - ||

గ ప మ రి గ మ ప స ని పా ప మ | గ మా గా - గ రి | గ రి సా రి ||
- - - - - - - ప ర - లో క - | భ - య - ము - | - - లే - ||

గా - - - - - - - | ప మ గ రి రి | సా - - ||
క - - - - - - | - - - - - - | - - - ||

అ. ప. - - - పా ప నీ సా - - స | సా రి స నీ రి | రి రి రి ||
- - - క రి - వా - - జి | శ్రీ - - - గా | ర రా మ ||

2. స రి గ రి స ని పా ప నీ సా - - స | స ని ప మ ప ని రి - | రి రి రి ||
శ్రీ - బి - - - క రి - వా - - జి | శ్రీ - - - - - - - గా | ర రా మ ||

సా రి గా - గ ప మ గ రీ - రి | స స ని సా - ప | స ని పా ప మ ||
శ్రీ - బి - కా దు - తె - - ల్ల | మ న - శే - దా | అ - క ల్లె - ||

గ ప మ రి గ మ ప స ని పా ప మ | గ మ గా - గ రి | గ రి పా రి ||
వ - - ని - - ప ర - లో క - | భ - య - ము - | - - లే - ||

గా - - - - - - - | ప మ గ రి రి | సా - - ||
క - - - - - - - | - - - - - | - - - ||

చ. - - - ప ప పా ప | పా - మా - ప | స నీ పా - మ ||
- - - కొ న్న కాం త | ల - ను - క | న్న - వి - డ్డ ||

గ మా గా - ప ప మ గా ప మ | గ రి సా - స రి | - గ గ రి గ మ ||
అ - ను - వ న్నె - చీ ర - | అ - ను - వా - | - న గు - డి క ||

పా - పా - ప ని సా స | సా రి స ని రి | రి రీ రి ||
ల - ను - తి న్న గా క | నీ - - - దై | వ లో క ||

స రి గ రి స ని ప ని సా స | స ని ప మ ప ని రి | రి రీ రి ||
మ - ని - - - తి న్న గా క | నీ - - - - - దై | వ లో క ||

సా రి గా - గ ప మ గ రీ - రి | సా ని పా - ప | స ని పా ప మ ||
మ - ని - త న్ను - కో ళ్ళ - - | లో - - ణ్యా | - గ రా - జ ||

గ ప మ రి గ మ ప స ని పా ప మ | గ మా గా - గ రి | గ రి సా రి ||
ను - - త - - వ ర - లో క - | భ - యు - ము - | - - లే - ||

గా - - - - - - | ప మ గ రి రి సా ||
క - - - - - - | - - - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "మానవులు కళలు నేర్చుట, విద్యలభ్యసించుట, మొదలగునవి తన్ను తాను పోషించుకొనుటకే పనికి వచ్చుచున్నవి. 64 కళలకు అనంతములగు విద్యలను సృష్టించి జగములను పాలించెడి వాడవగు నిన్ను తెలిసికొనక, నీ శరణనక వీనిని నేర్చుట వలన ఉపయోగమేమి?" అని చెప్పుచూ అయ్యవారు శింగిలిముని వృత్తాంతమును దృష్టాంతముగా చెప్పుకొన్నారు. ఇది ఏదో లుప్తమైపోయిన ఇతిహాసపు భాగము వలె తోచుచున్నది. "రంగని యిల్లు చేర్చుట" అనినారు ఇది బహుశః విభీషణుని కథ గావచ్చును. కాని యిందలి శింగిలి ముని యెవరో, నూలకొండ సంగతి యేమో తెలియరాకున్నది.

**రాగ లక్షణము :**

దీపకము ప్రాచీన రాగము కాదు. ఇప్పటి వాడుక ప్రకారము 51వ మేళమగు పంతువరాళి లేక కామవర్ధని అను దాని జన్యము.

ఆరోహణ : స గ మ ప ద ప స

అవరోహణ : స ని ని ద ని ప మ గ రి స

ఇందు అయ్యవారి రచన యొక్కటి మాత్రము కనబడుచున్నది. ఇతర వాగ్గేయకారుల రచనలు కనబడుట లేదు. కనుక నిదియు అయ్యవారు సృష్టించుకొనిన రాగములలో నొకటి కావచ్చును.

దీపకం - ఆది

ప. కళలనేర్చిన మును చేసినది
గాక నేమి యరవై నాలుగు ! ॥క॥

అ. ప. కలిమి లేములకు గారణంబు నీవే
కరుణ జూపవే కడుపు కోసమై ! ॥క॥

చ. కోరి నూలకొండ తీసి శింగిలి ముని
కూర్మితో భుజించెనా వైరి తమ్ముడు
సారమైన రంగని ఇల్లు చేర్చెనా
పరవ త్యాగరాజ నుత ప్రోవవే !

ని. - - - స గా మ పా ప మ | గ మ గా పా | ప మ గ మ గా రి ||
- ఓ - క ళ ం నే ర్చి - | న - - ము | ను - జే - - సి ||

2. సా - సా - స గా మ పా ప మ | గ మ ప మ గా పా | ప మ గా ప మ ||
న - డ - క ళ ం నే ర్చి - | న - - - - ము | ను - జే సి - ||

గ మ గ రి స ని స గా మ పా ప మ | ప ద ప సా - స ని | ద ని పా ప మ ||
న - డి - - - క ళ ం నే ర్చి - | న - - - - ము - | ను - జే సి - ||

గ మ గ రి స ని స ని ద ని పా సా స ని | గ రి స రి సా |
న - డి - - - గా - క - నే మి - - | య - ర - వై |

గ మ ప ద ప మ గ మ ||
నా - - - లు - - - ||

3. గ రి స రి స ని స గా మ ప ద ప మ గ మ | ప ద ప సా ని స రి |
గు - - - - - - క ళ ం వే - - - ర్చి - | న - - - - ము - |

స ని ద ని పా ప మ ||
ను - జే - - సి - ||

గ మ ప మ గ రి స రి సా సా రి స ని స | ప ద ప మ గ మ ప ద |
న - డి - - - గా - క నే - - - మి | య - ర - వై - - - |

ప స ని స రి స ని స ||
నా - - - లు - - - ||

ప ద ప మ గ రి స గా మ పా ప మ | గ మ గా - | రి సా ||
గు - - - - - - క ళ ం నే ర్చి - | న - - - | - - ||

అ. ప. - - - ప దా ప సా స ని | స గ రి గా - స గ | రి సా స ని |
- - - క రి మి తే ము - | అ - - కు - శా - | ర ణా ఋ - |

ప ద ప సా - స గ రి సా స ని | ద ని ప సా - స ని | ద ని పా ప మ ||
నీ - - వే - క రు ణ జూ డ - | వే - - - - క - | దు పు లో న - ||

ప ద ప మ గ రి స గా మ పా ప మ | గ మ గా - | రి సా ||
మై - - - - - క ళ ల నే ర్చి - | న - - - - | - - ||

చ. - - - ప ప పా ప మ | ద పా దా - ప ద | ప మ గా ప మ ||
- - - కో రి నూ ల - | కొం - ద - తి - | సి - రిం గ రి ||

గ రి సా - స రి ప ని ధ ని ప | సా - సా - స ని | స రి స గ రి గ మ ||
ము - ని - కూ - ర్చి - క జి యిం | చి - నా - వై - | రి - త - - మ్మ - ||

పా ప దా ప సా స ని | స గ రి గా - స గ | రి సా స ని ||
దు సా - ర మై న - | రం - - గ - ని - | - యి ల్లు - ||

ప ద ప సా - స గ రి సా స ని | ద ని ప సా - స ని | ద ని పా ప మ ||
చే - ర్చి నా - స ర స త్యా గ - | రా - - జ - ను - | త - త్రో ప - ||

ప ద ప మ గ రి స గా మ పా ప మ | గ మ గా - | రి సా ||
వే - - - - - క ళ ల నే ర్చి - | న - - - | - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు శ్రీరామ చంద్రుని పదయుగములను ధ్యానించి అర్చించి తరించిన మహర్షులు మొదలగు వారిని స్మరించుకొనుచూ, భరతాదులర్చించిన శ్రీరామ పాదుకల ప్రభావమును కీర్తించుచూ, "ఇందు ఏది గొప్పది, నీవే యానతియ్యవయ్యా" అని అయ్యవారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

రాగ లక్షణము :

రామప్రియ యిప్పటి వాడుక ప్రకారము 52వ మేళము. ఇందు అక్కడక్కడ పూర్వాచార్యుల రచనలు ఒకటి రెండు కనబడుచున్నను, ఇది కొంతవరకు ఉపేక్షింపబడిన రాగములలో నొకటిగా తోచుచున్నది. ఇది సంపూర్ణ సంపూర్ణము.

ఇందు శు.రి, అం-గ, ప్ర-మ, ప, చ-ధ, కై-ని స్వరములు వలకుచున్నవి. పూర్వాంగ ఉత్తరాంగముల కలయిక దానికొక వింత శోభను మాధుర్యమును యిచ్చుచున్నది. దీనిని స్వతంత్రమగు రూపములో విస్తరించుట కొంత కష్టసాధ్యము. ఉత్తరాంగమునందు కొన్ని, పూర్వాంగమునందు కొన్ని దగ్గర దగ్గిర రాగముల ఛాయలు వినబడకుండునట్లు ప్రస్తరించుటకు కొంత అనుభవము కావలసియున్నది.

రామప్రియ - ఆది

ప. సందేహమును దీర్పవయ్యా సాకేత నిలయ రామయ్య ! ॥సం॥

అ. ప. సందార్చిత పదయుగములు మేలో
నాగరకమగు పాదుకాయుగము మేలో ! ॥సం॥

చ. వరమౌనులెల్ల శరణమ్ములను
స్మరియింప నీదు పద మొసంగెనే
భరతార్చనచే పాదుకలు
ధర నిన్నొసంగె త్యాగరాజ భాగ్యమా ! ॥సం॥

ప. - - - ద ని దా ద | పా - ప | - పా ప మ ||
- - - నం - దే హా | ము - ను | - దీ ర్చ - ||

2. గా - మా - ప ధ ని దా ధ | పా - ప | - పా ప మ ||
వ - య్యా - సం - - దే హా | ము - ను | - దీ ర్చ - ||

3. పా గ మా - ప ద నీ ద ని సా ని ద | ప ద ని ద ప మ పా | - పా ప మ ||
వ - య్యా - సం - - దే - - హా - | ము - - - - - - ను | - దీ ర్చ - ||

4. గ రి ప రి గ మ ప ద ని సి సా రి స ని ద | ప ద ని ద ప మ గ మ |
వ - య్యా - - - నం - - - దే - - హా - | ము - - - - - - ను - |

ప మ ని ద ప మ గ రి |
దీ - - - - - ర్చ - |

1. సా రి గా - గ మ పా ప మ గ రి | ప స ప స ని | ధ ని స రి గా ||
వ - య్యా - సా - - కే - త - | ని ల య రా - | - - మ - - ||

2. రి గ మ గ మ పా ప మ గ రి | ప ప స ప ని | ద ని స రి గ మ ప ద ||
- - య్య సా - - కే - త - | ని ల య రా - | - - మ - - - - - ||

ని స ని ద ప మ పా స ని ని ద ద ద | పా - - | - - - - ||
య్య - - - - - నం - - దే - - హా | ము - - | - - - - ||

అ. ప. - - - ప ద నీ ద ని సా స ని | సా - రి స | రి రి రి స ||
- - - నం - - దా - - ర్చి - | తా - ప ద | యు గ ము లు ||

2. సా ని ద ప మ ప ద నీ ద ని సా ని ద | ప మ గ రి గ మ ప ధ |
మే తో - - - నం - - దా - - ర్చి - | త - - - - - ప ద |

ని ద ని సా ప ని ||
యు - గ ము - లు ||

రి సా రీ - స రి గా గా ప మ | గ రీ సా - ద ని | సా సా రి స ని ద ||
మే - లౌ - నా - గ రి క - | ము - గు - పా - | దు క - - లు - ||

ప ద ని ద ప మ పా స ని ని ద ద ద | పా - - | - - - - ||
మే - లౌ - - - సం - - దే - హ - | ము - - | - - - - ||

చ. - - - ప ప పా ప మ | పా - పా - ప ని | దా ప మ గా గ రి ||
- - - వ ర మౌ ను - | తె - ల్ల - చ - | ర ణ - - మ్ము - ||

సా - సా - ప ని దా పా ప మ | మ ప ద ని సా ని ద | ప ద ప మ గా గ రి ||
ల - ను - వ - ర మౌ ను - | తె - ల్ల - - చ - | ర - ణ - మ్ము - - ||

సా - సా - ప స స ని ని ధ ని | సా - సా - స రి | గా గ రి గ మ ||
ల - ను - స్మరి యిం - - - వ | నీ - దు - ప - | ద ము - సం గె ||

పా - ప ద ని ద ని సా స ని | రి సా రీ - రి | రి రీ రి ||
నే - థ - ర ణా - - ర్పు - | న - చే - పా | దు క లు ||

సా - సా - స రి గా గా ప మ | గ రీ సా - ద ని | సా సా రి స ని ద ||
ధ - ర - ని - న్నొ సం గే - | త్యా - గ - రా - | జు ణా - - గ్య - ||

ప ద ని ద ప మ పా స ని ని ద ద ద | పా - - | - - - - ||
మా - - - - - నం - - దే - - హ | ము - - | - - - - ||

అవతారిక

ఈ కీర్తనము నందు శ్రీరామచంద్రుని కృపాకటాక్షమునకు పరమానందభరితుడై "శ్రీరామచంద్రా! తొలి జన్మముల నేను చేసుకొనిన సుకృత పూజాఫలమో, లేక కారుణ్య సముద్రుడవగు నీ కటాక్ష బలమో యేమో! ఏమైన నేమి నీ వాడనని లోకులు యిప్పుడు పలుకుచున్నారు. ఇది విని ధన్యుడనైతినయ్యా! దీనలోక రక్షకుడవగు నీ రూపము నా హృదయమునందు నిలిచియున్నది. ఇదియు దైవమవగు నీ కృపయే. ఇట్టి యానందమునకు నోచుకున్న నేనెంతటి భాగ్యశాలినో కదా! నాయందు ధైర్యమును కలిగించి నీ భక్తిని నా హృత్కమలమున స్థిరముగ నుంచుకొను శక్తిని ప్రసాదించి, నా చేయి బట్టి రక్షింపవే! నీవు వారిజాసనాది దేవతలచే అనునిత్యము పూజింపబడెడి వాడవు. నాకును అట్లు పూజించుకొనెడి భాగ్యమును ప్రసాదించితివి" అని అయ్యవారు శృంగార శేఖరుడగు సీతామనోహరుని కీర్తించుచున్నారు.

తాను రామభక్తుడవని రామ సాక్షాత్కారమునకు ఆరాటపడుచుంటినని లోకులు తన్ను భక్త వేషధారిగా నెంచి పరిహసించి బాధలు పెట్టుచున్నారని అయ్యవారు ఎన్నియో కీర్తనలలో రామభద్రునికి విన్నవించుకొన్నారు. నిజమునకు ఆ మహాత్మునిపై శ్రీరాముని కృపాకటాక్షము పరిపూర్ణముగా నున్నదను విషయము వారికే తెలియదేమోనని రచనలను చదివిన వారికి తోచుచుండును. ఇందు ప్రత్యేకముగా లోకులు తన భక్తి తత్పరతను తెలుసుకొని తన్ను రామభక్తుడని చెప్పుకొనుచుండుటను తాను తెలుసుకొని ఆ సంతోషమును వెల్లడించుకొన్నట్లు అర్థమగుచున్నది. ఏలనో యీ కీర్తనమునకు రావలసినంత ప్రచారము రాకుండుట శోచనీయము.

రాగ లక్షణము :

రామ మనోహరి యిప్పటి వాడుక ప్రకారము ౫౨వ మేళమగు రామప్రియజన్యము.

ఆరోహణ : స గ మ ప ని స

అవరోహణ : స ని ద ప మ గ స

వెంకటమఖి సంప్రదాయమున ౫౨వ మేళమునకే రామమనోహరి లేక రమామనోహరి యను పేరు పెట్టుకొన్నారు. రామ మనోహరి అను పేరు గల యీ రాగమునందు పూర్వుల రచనలు కానవచ్చుటలేదు. ఇదియు బహుశః అయ్యవారు సృష్టించుకొనిన రాగములలో నొకటి యనుకొనవచ్చును.

## రామమనోహరి - ఆది

ప. సీతా మనోహర శృంగార శేఖర ! ॥సీ॥

అ॥ప. వాతాననారి వరవాహన - వార జాసనాది వందిత పద ! ॥సీ॥

చ. తొలి జన్మములను జేసిన పూజాఫలమో లేక నీదు కటాక్ష
బలమో నీవాడను నేనని లోకులు - బల్కెరుగా ధన్యుడనై తిని ! ॥సీ॥

2. దీన లోకవం రక్షకదైవా - ధీనముగా నీ రూపము నాదు
మాన సాబ్జమున నాటి యుండగా నేనెంతటి భాగ్యశాలినో ! ॥సీ॥

3. దిట్ట తనమునను భక్తి స్థిరమౌ నట్టుగా శ్రీరామ ఎన్నటికో
గట్టిగాను త్యాగరాజుని చెయి బట్టి రక్షించేలుకోవయ్య ! ॥సీ॥

ప. - - - పా ప మ గ మ | పా - ప మ | ప దా ప ద ||
- - - సీ తా - - మ | నో - హా - | - ర రా - ||

ని ద ప ప ద ప ద ప మ గా మ | ప మ గ మ పా గ మ | పా మ ప దా ప ని ||
మ - - సీ - - - తా - - మ | నో - - - - హ - | - ర - - రా - ||

ని ప ని ద ప మ పా ప మ గ మ | పా - ప మ | పా - - ||
- - మ - - - సీ తా - - మ | నో - హ - | రా - - ||

అ. ప. - - - ప ద ని ద పా ని | పా - గా - గ మ | గ పా ప ని ||
- - - వా - - - తా శ | నా - రి - వ - | ర వా హ - ||

ప ని ని ద ద ప ని ద ప మ గ మ ప ద పా | ని ప ని స గా గ మ |
నా - - - - - వా - - - తా - - - శ | నా - - - రి వ - |

ప మ గ మ గా ప ని ||
ర - వా - - హ - ||

సా - స స స ని ని ద | ద పా దా - ప మ | గా మ ప దా ప ||
న - వా రి జా - - స | నా - ది - వం - | - ది - త ప ||

స ని ని ద ప మ పా ప మ గ మ | పా - ప మ | పా - - ||
ద - - - - - సీ తా - - మ | నో - హ - | రా - - ||

చ. - - - ప ప ప ప ప మ | ప ద ని ద నీ ప ని | దా పా ప మ ||
- - - దిట్ట త న ము - | న - ము - - భ - | క్తి స్థి ర - ||

గా - సా - స స ప ని ని ధ ధ ధ | నీ - సా - గ మ | ప ద ని ద ని ని ||
ఘా - - - నట్లుగా - - - శ్రీ - | రా - ఘ - వ - | - - న్న - - టి ||

పా - పదనిదపాని | సా - గా - గమ | గా సా సని ||
కై - క - ట్టి - నా ము | త్యా - గ - రా - | జా ని తి - ||

సా - ససస నినిద | దషా దా - పమ | గా మ ప దా ప ||
యి - ఐ ట్టి ర - - - | ఉం - చి - ఏ - | లు కో - - వ ||

స నినిదపమపాపమగమ | పా - వ మ | పా - - ||
య్య - - - - - సీ తా - - మ | నో - హ - | రా - - ||

అవతారిక :

త్యాగరాజును పరమ శివుడు స్మరించెడి తారకమంత్ర మహిమను చెప్పుచూ "దీనిని జపించుటచే మానవులకు తరుణోపాయము కలుగుచున్నవి. జనవాది రోగ భయములు, లోకము నందలి విషయ వాంఛలు, సతీసుతులు, మొదలగు అనుబంధములు తొలగి శాశ్వతానందమును కలిగించుచున్నది." అని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

పూరీ కల్యాణి లేక పూర్వి కల్యాణి యను నీ రాగము యిప్పటి వాడుక ప్రకారము 53వ మేళకర్త. సంపూర్ణ సంపూర్ణము. ఇందు శు.రి, అం.గ, ప్ర.మ, ప, చ.ధ, కా ని, స్వరములు పలుకుచున్నవి. ఇది ప్రాచీనమైనను కావచ్చును. ఇందు సుప్రసిద్ధ వాగ్గేయకారుల రచనలు ఇతరులవి దొరకుట లేదు. మనోజ్ఞమగు ఈ రాగమునందు రచనలు లేకపోవుటకు కారణము తెలియకున్నది. శుద్ధరిషభము తప్ప తక్కిన స్వరములన్నియు కల్యాణి మేళము నందలివియే యగుట వలన దీనిని పూర్వి కల్యాణి యని పేరు పెట్టుకున్నారో యేమో! ప రి గ ప మ గ ప ద సి ద ని యను దాటు ప్రయోగములును సందర్భానుసారముగ నిందు కానవచ్చుచున్నవి. ఇప్పుడు భద్రగిరి రామదాసుల వారి రచన యొకటి 'ఓ రామ నీ నామమేమి రుచిరా' యనునది యీ రాగమున పాడుచున్నారు.

పూరీకల్యాణి - ఆది

ప. పరలోక సాధనమే మనసా! ॥ప॥

అ. ప. స్మరలోభ మోహాది పాపులను
స్మరియించకే శ్రీరామ భజన! ॥ప॥

చ. జనవాది రోగ భయాదులచే
జగమందు కల్గు దురాసలచే
తనయాది బాంధవుల భ్రమచే
తగలనీదు త్యాగరాజనుతుని భజన! ॥ప॥

ప. - - - స స ని ధ సా - స రి | గా - ప | ప పా ప మ ||
- - - వ ర - - లో - క - | సా - ధ | న మే మ - ||

2. గ ప మ గ రి స స ని ధ సా - స రి | గ ప ద ప ద | స స ని ద ప ||
న - - సా - వ ర - - లో - క - | సా - - - ధ | న మే - - మ ||

3. ప మ గ గ రి స గ రి స స ని ధ సా - స రి | గ ప ద ప ద | స స ని ద ప ||
న - - సా - వ - ర - - - - - లో - క - | సా - - - ధ | న మే - - మ ||

4. ప మ గ గ రి ప గ రి స స ని ధ సా - స రి | గ రి ప రి గ ప ద స |
న - - సా - వ - ర - - - - - లో - క - | సా - - - - - - ధ - |

రి స స రి గ రి స ని ||
న - మే - - - మ - ||

5. ద ప మ గ రి స గ రి స ప ని ధ సా - స రి |
న - - సా - వ - ర - - - - - లో - క - |

స రి గ ప ద స స రి | గ రి స ని ద రి స ని ||
సా - - - - - - ధ - | న - మే - - - మ - ||

ద ప ప మ గ రి
న - - సా - - ||వర||

అ. ప. - - - పా ద పా సా - సా | ద స రి స రీ స గ | రీ సా స ని ||
- - - స్మ ర - లో - క | మో - - - - హా - | ది పా పు - ||

2. ద స ని ప దా పా ద పా సా - సా | ద స రి స రీ స రి |
ల - - ను - స్మ ర - లో - క | మో - - - - - హా - |

గ స గ రి సా స ని ||
ధి - పా - - పు - ||

3\. ద సి ని వ దా వ ద వ మ ద మ గ రి వ రి । గ వ ద పా ద సి రి ।
అ - - ను - స్మ - ర - లో - - - భ - । మో - - - - హా ది ।

స రి గా వ మ ॥
ది - పా పు - ॥

గ రి సా - స గ రి సా స ని । ద పా దా - సి । - స ని దా స ని ॥
అ - ను - స్మ - రియిం చ - । కే - - - శ్రీ । - రా - - మ - ॥

ద వ వ మ గ రి స గ రి సా స ని । ద పా దా - స రి । గ రి ద సి రి స వ ద ॥
భ - జ - వ - స్మ - రియిం చ - । కే - - - శ్రీ - । - - రా - - - మ - ॥

స ద వ మ గ రి స స ని ధ సా - స రి । గా - వ । వ పా - ॥
భ - జ - న - వ ర - - లో - క - । స్తా - ధ । వ మే - ॥

చ. - - - వ వ పా వ మ । గ రి గా - గ ద । వ మ గా వ మ ॥
- - - జ న నా ది - । రో - గ - భ - । - - య్యా ధు - ॥

గ రి సా - స వ రి స ని ధ ధ । ధ ధా ధా - ధ స । రి స రి స రి ॥
అ - చే - జ గ - మా - - దు । క - ల్ల - దు - । - - రా న - ॥

2\. గ మా పా - ద సి ని వ ద వ । వ మ గ రి స రి గ ద । వ మ గా వ మ ॥
అ చే - - జ న - నా - ది । రో - గ - - - భ - । - - యా దు - ॥

గ రి పా - వ స రి స ని ధ ధ । ధ ధా ధా - ధ స । రి స రి స రి ॥
అ చే - - జ గ - మ్మం - - దు । క - ల్లు - ద్దు - । - - రా న - ॥

1\. గ మా పా - ద వ సా సి । ద స రి స రి స గ । రి స్తా సి ధి ॥
అ - చే - త న యా ది । కాం - - - - - ధ - । వు ణ్య శ్రీ - ॥

2. ద సౕ ని ప దా పా ద పా సా - సా | ద సౕ రిౕ సౕ రీౕ సౕ రిౕ |
మ - - చే - త న - యా - ది | కాం - - - - - ధ - |

గౕ పౕ గౕ రిౕ సా సౕ ని ||
పు - ల - - క్ర - ||

ద సౕ ని ప దా సౕ గౕ రీౕ సా సౕ ని | ద పా దా - సౕ | సౕ సౕ ని దా సౕ ని ||
మ - - చే - త గ ల నీ దు - | త్యా - గ - రా | జను - తు ని - ||

3. ద ప ప మ గ రి ప ద ప మ గ మ గ రి స రి |
భ - జ - ని - త - న - యా - - - ది - |

మ ప ద ప దా సౕ రిౕ | సౕ రిౕ గా పౕ మౕ ||
కాం - - - - ధ - | పు - ల క్ర - ||

గౕ రీౕ సా - సౕ గౕ రీౕ సా సౕ ని | ద పా దా - సౕ రిౕ | గౕ రిౕ ద స రిౕ సౕ ప ద ||
మ - చే - త గ ల నీ దు - | త్యా - గ - రా - | జ - ను - తు - ని - ||

సౕ ద ప మ గ రి స స ని దా సా - స రి | గా - ప | ప పా - ||
భ - జ - న - ప ర - - లో - క - | సా - ధ | న మే - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "హీనజాతి వారగు మానవులు కలిగించెడి చీకాకులు పడక తప్పదు గదా! ఐననూ పరిపూర్ణ కాముడవగు నిన్ను భావమునందు తలచక మానితినా, ఓ సాకేతాధిపా! శ్రీరామచంద్రా! నీ ముఖ సరసీరుహమును చూచుటకు సందేహ మేలనయ్యా! నా యెడ నీ భావమును సవరించుకొంటివా దేవా!" అని అయ్యవారు కలియుగమునందలి కష్టములను చెప్పుకొనుచూ శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

పూరీకల్యాణి - రూపకం

ప. పరిపూర్ణ కామ భావమున మరచి నామ ! ॥ప॥

అ. ప. పరమ కారుణికోత్తమ
భవ శివనళ భవార్చిత ! ॥ప॥

చ. సాకేతాధిప నీ ముఖ సరసీరుహమును జూపి
సాకే మదిలేదేటి సవరణరా రామ
ఈ కలి ననుసరించి హీనజాతి మర్త్యులచీ
కాకు బడగ తరమె శ్రీకర త్యాగరాజనుత ! ॥ప॥

ప. స రి గా గ రి గా || పా ప మ గ మ గ రి స ధ ||
ప రి పూ - - ర్ణ || కా - - మ - - - - - ||

2. స రి గా గ రి గ మ || ప మ గ మ ని ద ప మ గ రి స ధ ||
ప రి పూ - - - ర్ణ || కా - - - - - - మ - - - - - - ||

3. స రి గా గ రి గ మ || ద ప స ని రి స ని ద ప మ గ రి ||
ప రి పూ - - - ర్ణ || కా - - - - - - మ - - - - - - ||

గ మ ప ద ప స || రి రి స ని ద ప మ గ రి స ధ ||
భా - వ ము - - || మ - ర - చి నా - - - మ - ||

4 స రి గా గ రి గ మ || ద ప స ని రి స ని ద ప మ గ రి ||
ప రి పూ - - - ర్ణ || కా - - - - - - మ - - - - - - ||

గ మ ప ద పా స ద రి స రీ || గ రి స ని దా ప మ గ రి స ధ ||
భా - - - వ ము - - - న || మ - ర - చి నా - - - మ - ||

స రి గా మ ప || ప మ ని ద పా - - ||
ప రి పూ - ర్ణ || కా - - - మ - - ||

అ. ప - ద పా ద సా స || స ని రీ రి సా ||
- ప ర మ కా రు || ణి - కో త్త మ ||

2. - ద పా ద సా స || స రి గ రి ప మ గ రి రి స ||
- ప ర మ కా రు || ణి - - - కో - - - త్త మ ||

స రి గ రి స ని ద రి స ని దా || ప ద స ని ద ప మ గ రి స ని ధ ||
భ - వ - జీ - - - వ - న || జ - భ - వా - - - ర్చి - త - ||

చ. - ప పా ప మ గ మ || ప ద స̇ ని ధా ప ప మ ||
- సా కే త - - - || ధి - ప - నీ ము ఖ - ||

గ ప ద స̇ రి̇ స̇ ని ద ప మ గ రి || స రి గ ప ద ని ద ప మ గ రి స ||
స - ర - సీ - - - రు - హా - || ము - ను - చూ - - - చి - - - ||

సా రి గ రీ పా స ని̣ || ధ̣ స ఫ̣ ధ̣ ఫ̣ స̣ ||
సా కే - - మ ది - || లే - దే - - టి ||

స స రి గ గ రి గా || గ మ ప మ గ మ గ రి సా ||
స వ - ర ణ - రా || గా - - - - - - - మ ||

ద ప స̇ స̇ స̇ స̇ || స̇ ద రి̇ రి̇ రి̇ స̇ ||
ఈ - క లి న ను || స - రిం - చి న ||

స̇ రి̇ గ మ గ రి̇ సా - రి̇ || స̇ ని దా స̇ ని పా ద ప ||
హీ - న - జా - - తి - || మ - - ర్త్య - ల చే - ||

ద స̇ రి స̇ రీ̇ స̇ రి̇ గ రి̇ సా || స̇ ని ద స̇ ప ద పా ||
కా - - - కు వ - డ - క || త - ర - మే - (శ్రీ) ||

స̇ రి̇ గ రి̇ రి̇ స̇ ని ద ద ప దా || గ రి̇ స̇ ని ద ప ప మ గ రి స ధ ||
క - ర - ణ్యా - - - - - గ || రా - - - జ - ను - త - - - ||

ప రి గా మ ప || ప మ ని ద పా - - ||
ప రి పూ - ర్ణ || కా - - - మ - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "పరమాత్ముడవగు నీవు జీవాత్ముడవై పదునాలుగు భువనముల యందు నిండియుండి, నరులు కిన్నెరలు, నారదాది మునులు మొదలగు రూపములలో వెలయుచుండి పరిపూర్ణుడవై, నిష్కళంకుడవై యొప్పుచున్నావను జ్ఞానమును యీయరాదా. నా మనసు నీ నామముచే ఇప్పుడు నిర్మలమై యున్నది కదా" అని సర్వ భూతాత్మకుడవగు పరతత్త్వమును శ్రీరామచంద్రునిగా భావించి అయ్యవారు ప్రార్థించుచున్నారు.

పూరీకల్యాణి - రూపకం

ప. జ్ఞానమొసగరాదా గరుడ గమనవాదా ! ॥జ్ఞా॥

అ. ప. నీ నామముచే నా మది నిర్మలమైనది ! ॥జ్ఞా॥

చ. పరమాత్ముడు జీవాత్ముడు పదునాలుగు లోకములు
నరకిన్నెర కింపురుష నారదాది మునులు
పరిపూర్ణ నిష్కళంక నిరవధి సుఖదాయక
వర త్యాగరాజార్చిత వారము తాననే ! ॥జ్ఞా॥

ప. - స ని | ధ స రి గ ప మ || గ రి గ రి | సా - - ||
- జ్ఞా - | - న మొ స గ - || రా - - - | దా - - ||

2. - స ని | ధ స రి గ ప మ || గ రి గ రి | సా ని స రి స ||
- జ్ఞా - | - న మొ స గ - || రా - - - | దా సు - - - ||

3. రి ధ స ని | ధ స రి గ ప మ || గ రి గ రి | సా - - ||
- - జ్ఞా - | - న మొ స గ - || రా - - - | దా - - ||

4. - స రి | గ ప ప ప మ || పా | - - ప మ గ రి ||
- గ రు | డ గ మ న - || వా | - - దా - - - ||

5. స ని స ని | ధ స రి గ ప మ || గ రి గ రి | సా - - ||
- - జ్ఞా - | - న మొ స గ - || రా - - - | దా - - ||

- గ ప | ద స స స ని || ద ని ని ద | ప మ గ రి గ రి స రి ||
- గ రు | డ గ మ న - || వా - - - | - - - - దా - - - ||

6. స ని స ని | ధ స రి గ ప మ || గ రి గ రి | సా - - ||
- - జ్ఞా - | - న మొ స గ - || రా - - - | దా - - ||

స ని గ ప | ద స రి గ రి స ని || ద రి స ని | ద ప ప మ గ రి గ రి ||
- - గ రు | డ గ - మ - న - || వా - - - | - - - - దా - - - ||

స ని స ని | ధ స రి గ ప మ || గ రి గ రి | సా - - ||
- - జ్ఞా - | - న మొ స గ - || రా - - - | దా - - ||

అ.ప. - ప | ద ప స స || స ని దా | ద స రి స రి రి ||
- నీ | నా - మ ము || చే - - | నా - - - మ ది ||

గా । ప మ గ రి రి స ॥ స ని దా । స ని ద ప మ గ రి ॥
ని । ర్మ - ల - మై - ॥ యు - - । న్న - ది - - గ ను ॥

2. స ని మ ప । ద ప స స ॥ స ని దా । స రి స రి గ గ ॥
క - నీ - । నా - మ ము ॥ చే - - । నా - - - మ ది ॥

గ ప ద స । రి గ రి స స ని దా ॥ ప ద స ని । ద ప ప మ గ రి గ రి ॥
ని - - - । ర్మ - ల - మై - - ॥ - - - - । న్న - ది - గ - ను - ॥

స ని స ని । ధ ప రి గ ప మ ॥ గ రి గ రి । సా - - ॥
క - జ్ఞా - । - న మొ స గ - ॥ రా - - - । దా - - ॥

చ. - ప ప । పా పా ప మ ॥ గ రి । గా ప మ గ రి సా ॥
- ప ర । మా త్మ డు - ॥ జీ - । వా - - త్మ - డు ॥

- స రి । సా స ని ధా ॥ స రి స రి । గ రి గా ॥
- ప దు । నా లు - గు ॥ లో - - - । క ము లు ॥

- గ ప । దా స ని దా ॥ పా । ప మ గ రి స రి స రి ॥
- న ర । కి న్నె - ర ॥ కిం । పు - రు - ష - - - ॥

స రి స । రి గా ప మ ॥ గ రి । సా - - ॥
- - నా । ర దా ది - ॥ ము ను । లు - - ॥

- గ ప । ద ప స స ॥ సా । రి గ రి స స స ॥
- ప రి । పూ - - ర్ణ ॥ ని । ష్క - ళం - - క ॥

- స రి । - గ రి సా స రి ॥ స ని దా । స ని ప ద ప ॥
- ని ర । - వ ధి సు ఖ - ॥ దా - - । ప్ర - మే - య ॥

1. - ద ద | సా - రి గ రి || గా | ప మ గ రి స ||
- వ ర | త్యా - - - గ || రా | జా - - ర్చి త ||

సా | స రి స ని ద ప || ప మ గ మ | గ రి గ రి స రి స ని ||
వా | ర - ము - శా - || న - నే - | - - సు - - - - - ||

2. - ద ద | సా - రి గ రి || గా | ప మ గ రి స ||
- వ ర | త్యా - - - గ || రా | జా - - ర్చి త ||

గ ప ద స | రి గ రి స స ని దా || ప ద స ని | ద ప ప మ గ రి గ రి
వా - - - | ర - ము - శా - - || న - నే - | - - - - - - సు -

స ని స ని | ధ స రి గ ప మ || గ రి గ రి | సా - - ||
- - జ్ఞా - | - న మొ స గ - || రా - - - | దా - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "ఓ వేద పురీశా! నీవు తెలిసిన వారికి ఆధార విద్యా స్వరూపుడవు (అనగా బ్రహ్మ విద్యా స్వరూపుడు పరమశివుడని యర్థము) ద్వైతమని, అద్వైతమని యిందులో ఉత్తమమైనదని ఏది యనువాద వివాదములను పెంచుకొనుచూ, కుతర్కములు చేయువారు అనుసరించునది సాధన గాదని బోధించెడి విజ్ఞులను కాపాడుచుండెడి వాడవు "అహం బ్రహ్మ"మను అద్వైత సూత్రమునకు ఆధార భూతుడవు నీవే! ఆత్మకోటులయందు ప్రకాశించు చుండెడి జ్ఞాన స్వరూపుడవు నీవే! నీ యందు భక్తి గలిగిన వారికి ఇహ పరముల యందు దిక్కై కాపాడుచుందువు. నన్నును అట్లు రక్షింపవే! శివా!" అని అయ్యవారు తత్వ స్వరూపుడవగు పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు.

ఇదియు యిటీవల బయలు పడిన కీర్తనములలో నొకటి. ఇందు తత్వోపదేశమును చక్కగా అయ్యవారు చేసియున్నారు. ఇట్టి కీర్తనములు మరుగున పడియుండుట శోచనీయము. కొన్ని సంవత్సరముల నుండి భాష తెలియని వారి సంరక్షణమున నుండినవి యగుటచే కొన్ని సందర్భముల యందు కొంత అక్షర స్ఖాలిత్యములు జరిగినవేమోనని యనిపించుచున్నను, అర్థవంత మగు యిట్టి రచనలు అయ్యవారి ప్రతిభకు నిదర్శనములనియే యనుకొనవచ్చును.

పూరీకల్యాణి - ఆది

ప. వేద పురీశ శోధన చేయకు
విదులకు ఆధార విద్యాస్వరూపుడవు ! ॥వే॥

అ. ప. నాద తర్కములు సాధనగాదను
వారి బ్రోచు సద్గుణ సంపన్న ! ॥వే॥

చ. అహం బ్రహ్మతత్వ మంతర్యామిని
ఆత్మ కోటులకు జ్ఞానప్రకాశుడవు
ఇహ పరములను ఈడేరజేయవె
సహజగుణ త్యాగరాజు నేలవె ! ॥వే॥

ప. - స ధా స రి గ రి గా | గ మ పా పా ప మ | గ మ గా రి స ||
- వే - ద పు రీ - శ | శో - - ధ - న | సే - - య కు ||

- గ పా ద సా సా - ని ద ప | ద పా ప మ | గ ప గ రి సా ||
- వి దు ల కు అ - - ధా ర | వి ద్యా స్వ - | రూ - - - ప ||

2. - స ధా స రి గ రి స రి గా | గ ప గ రి స ని ద ప | ద ద ప మ గ రి సా ||
- వే - ద పు రీ - - - శ | శో - - - ధ - న - | సే - - - య - కు ||

- గ పా ద పా సా స రి సా | గ రి స ని ద ద స ని | ద ప ద ద ప మ గ రి ||
- వి దు ల కు అ ధా - - | వి - ద్యా - - - స్వ - | రూ - - - ప - - - ||

స స ధా స రి గ రి గా | రి - - | సా - - ||
- వే - ద పు రీ - శ | - - - | - - - ||

అ. ప. - ప గా ప దా స స రి స | స రి స రి గ రి | స ని దా స స ||
- వా - ద త - ర్కములు | సా - - - ధ న | గా - - ద ను ||

- స గ రి సా స ని ద ప | దా స ని ద ప | ద ద ప మ గ రి సా ||
- వా - రి క్రో చు - స - | ద్గు ణ - సం - | ప - - - న్న - - ||

- స దా స రి గ రి గా | రి - - | సా - - ||
- వే - ద పు రీ - శ | - - - | - - - ||

చ. - ప ప పా ప మ గ రి | గ గ దా ప మా | గ రి స స ||
- అ హం బ్ర హ్మ - త - | త్వ మం - త - | ర్యా - మి వి ||

- స రి గ గా ప మ గా గ రి సా | సా - రి స ధ | స రి గ రి ||
- అ - త్మ కో టు - ల కు - - | జ్ఞా - - న ప్ర | కా - శు డ ||

గ ప గా ప దా స̇ స̇ రి̇ స̇ | స̇ రి̇ స̇ రి̇ గ̇ రి̇ | స̇ ని దా స̇ స̇ ||
వు ఇ హా ప ర ము ల ను - | ఈ - - - డే ర | తే - - య వె ||

స̇ గ̇ రీ̇ సా̇ స̇ ని ద ప | దా స̇ ని ద ప | ద ద ప మ గ రి రీ ||
స హ జ గు ణ - త్యా గ | రా - - జు నే | - - ల - వె - - ||

- ప ధా స రి గ రి గా | రి - - | సా - - ||
- వే - ద పు రి - శ | రి - - | - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "నేను వందరు దేవీదేవతలను దర్శించినను వారియందు నిన్నే చూచుకొనుచున్నాను. యోచనలన్నియు కట్టిపెట్టి ఒక్కసారే నిన్ను శరణని నమ్ముకొన్నాను. సరివారలలో నన్ను చులకన చేయక కాపాడరాదా? నీ చిత్తము నా భాగ్యము, నిరుపాధికుడవగు శ్రీరామ చంద్రా!" అని అయ్యవారు శ్రీహరిని ప్రార్థించుచున్నారు.

రాగ లక్షణము :

విజయవసంతము యిప్పటి వాడుక ప్రకారము 54వ మేళమగు విశ్వంభరి జన్యము.

ఆరోహణ : స మ ప ద ని స

అవరోహణ : స ని ప మ గ స

ఇందు అం.గ, ప్ర.మ. ప, ష-ధ, కా.ని స్వరములు పలుకును. విజయవసంతము పేరును బట్టి ప్రాచీనముగా తోచుచున్నను ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు కనబడుట లేదు. కనుక, ఇదియును అయ్యవారిచే సృష్టింపబడిన రాగములలో నొకటి కావచ్చును.

విజయవసంతము - ఆది

ప. నీ చిత్తము నా భాగ్యమయ్యా
నిరుపాధిక నీ వాడనయా! ॥నీ॥

అ.ప. యోచించి కార్యము లేదనుచు
ఒకసారి శరణను కొంటినయ్య! ॥నీ॥

చ. పర దైవముల జూచినంతనే
భావమందు నీవై బరగెదయ్య
ధరలోన నాసరి వారలలో
దయజూడవయ్యా త్యాగరాజనుత! ॥నీ॥

ప. ‐ ‐ ‐ పమపమససనిని | నిసాప | ‐ షాప్తము ||
‐ ‐ ‐ నీ ‐ ‐ ‐ చి ‐ ‐ త్త | ము ‐ నా | ‐ భా గ్య ‐ ||

గ స ప మ ప ప మ గా గ | గ స ప స ని | స పా ప ||
ము ‐ య్యా ‐ నిరు ‐ పా ధి | క ‐ ‐ ‐ నీ | ‐ వా డ ||

2. ద ని స ని ద ని ప మ ప మ పా స ని | ని స గ గ స ని ద ని |
న ‐ య్యా ‐ ‐ ‐ నీ ‐ ‐ ‐ చి త్త ‐ | ము ‐ ‐ ‐ ‐ ‐ నా ‐ |

స ని ని ప ప ||
‐ ‐ భా ‐ గ్య ||

మ ప ద ద ప మ ప ద ప ద ప మ గ గ | గ స ని స గ మ మ |
మ ‐ య్యా ‐ ‐ ‐ ని ‐ రు ‐ పా ‐ ‐ ధి | క ‐ ‐ ‐ ‐ ‐ నీ ‐ |

ప ని స ని స గ స మ ||
‐ ‐ వా ‐ ‐ ‐ డ ‐ ||

గ స ని ద ని ప ప మ ప మ పా స ని | నీ పా | ‐ ‐ ‐ ‐ ||
న ‐ ‐ య్య ‐ ‐ నీ ‐ ‐ ‐ చి త్త ‐ | ము ‐ | ‐ ‐ ‐ ‐ ||

అ. ప. ‐ ‐ ‐ ని ద ని సా స ని | సా ‐ స ని | ద ని సా స ని ||
‐ ‐ ‐ యో ‐ ‐ చిం చి ‐ | కా ‐ ర్య ‐ | ము ‐ లే ద ‐ ||

సా ‐ గా ‐ స ప మ గ గ స | స ని ద ని స స ని | ని ని ప ప మ మ గ గ ||
ను ‐ చు ‐ ‐ క ‐ సా ‐ రి | క ‐ ర ‐ ‐ ణ ‐ | ను ‐ కొం ‐ ‐ ‐ ‐ టి ||

సా ‐ పా మ ప మ ప మ పా స ని | నీ పా | ‐ ‐ ‐ ‐ ||
న ‐ య్యా ‐ నీ ‐ ‐ ‐ చి త్త ‐ | ము ‐ | ‐ ‐ ‐ ‐ ||

చ. - - - ప ప పా ప | మ ప ద ద ప మ ప | ప మ గ గ గ ||
- - - ప ర దై వ | ము - - - అ - చూ | చి - నం - త ||

గ ప స స ని ధ ని పా ప ని | పా ప పా మ స ని | ద ని స ని ద ని స ని ||
నే - - ళా - వ - మం దు - | నీ - వే - వ - | ర - గే - - - వ - ||

నీ - పా - ని ద ని సా పీ ని | పా - స ని | ద ని పా స ని ||
య్యా - - - ధ - ర లో న - | నా - స - | రి - వా ర - ||

పా - గా - సి పి మ గ గ స | స ని ద ని స స ని |
అ - లో - ద య - జా - డ | వ - య్యా - - ళ్యా - |

ని ని ప ప మ మ గ గ ||
గ - రా - - - జ - ||

స పా - మ ప మ ప మ పా స ని | నీ పా | - - - - ||
ను ళా - - నీ - - - చి త్ర - | ము - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "ఇహ పరములలో కోరికలు లేక అద్దంపు మోముకల దివ్య మంగళ విగ్రహుడవగు నీ దర్శనము మాత్రము కాంక్షించు చు అనయము అంగలార్చెదు నన్ను నీవు కరుణించదలచినచో వద్దనే వారెవరైన వున్నారా" అని శ్రీరామచంద్రుని దర్శనాపేక్షతో అయ్యవారు ప్రార్థించుచున్నారు.

రాగ లక్షణము :

షణ్ముఖప్రియ ఇప్పటి వాడుక ప్రకారము 56 వ మేళము. ఇది సంపూర్ణ సంపూర్ణము. ఇందు స, చ.రి, సా గ, ప్ర.మ, శు ధ, కై.ని స్వరములు పలుకుచున్నవి. ఇది ప్రాచీనము కాదు. ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుట లేదు. ఇటీవలి వారగు కొందరు వాగ్గేయ కారులు మనోజ్ఞములగు కొన్ని రచనలు చెప్పియున్నారు.

షణ్ముఖప్రియ - ఆది

ప. వద్దనే వారు లేరు ! ॥వ॥

అ. ప. అద్దంపు మోము చూడనే ననయ మంగలార్చితే జూచి ! ॥వ॥

చ. కోరిక లిలలో దివిలో కొంచెమైన లేని నా మనసు
దారి తెలియు దైవము నీవు సుమా
త్యాగరాజ హృద్భూషణ నిను వినా ! ॥వ॥

ప. - స రి గా ప మ గా రి ప | రి సా | - గ రి రి స స ని ||
- వ ద్ద నే వా - - రు - | లే రు | - - - - - - - ||

2. ని స రి గ మ పా ప ద ని ద ని | సా - ని సా | - ని ద ప మ గ రి ||
- వ ద్ద నే - - వా - - రు - | లే - - రు | - - - - - - - - ||

3. స ని స రి గ మ ప ద ని ద ప మ గ రి | రి స రి సా | - - - - ||
- - వ ద్ద నే - - - వా - - - రు - | లే - - రు | - - - - ||

అ. ప. - స స ని స ని ద ప ద మా - ప ద | ని ద ద ని | సా - ని సా ||
- అ ద్దం - - - పు - - - - మో - | ము - జూ - | డ - - నే ||

- స రి గ గ రి రి స ని ద దా | నీ సా | ని ద ప మ గ మ ప ద ||
- అ న య మం - - గ లా - - | ర్పి తే | జూ - - - చి - - - ||

2. ని స రి గ రి స ని రి స ని ద ప మ ప ద | ని ద ద ని | సా - ని ని స రి
- అ ద్దం - - - - - - పు - - - మో - | ము - జూ - | డ - - నే - -

స స రి గ రి గ ప మ గ రి స ని స | రి స రి గ రి గా |
- అ న య మం - - - గ లా - - - | ర్పి తే - - - - |

రి స ని ద ప మ గ రి ||
జూ - - - చి - - - ||

ప ని స రి గ మ ప ద ని ద ప ప గ రి | రి స రి సా | - - - - ||
- - వ ద్ద నే - - - వా - - - రు - | లే - - రు | - - - - ||

చ. - ప దా ని దా పా ప మ ద ప | ప మ గ రి | స రి గ మ పా ||
- కో - రి క లు యి - ల - | లో - - - | ది వి లో - - ||

- ప ప ప మ గ రి రి సా స | గ రి రి స ని̣ స రి గ | మ ప ద ని ద ప మా ||
- కొం చ మై - న - లే - ని | - - నా - - - మ - | న - సు - - - - ||

2 - ప దా ని దా పా ప మ ద ప | ప మ గ రీ | స రి గ మ పా ||
- కో - రి క లు యి - ల - | లో - - - | ది వి లో - - ||

- ప ప ప మ గ రి రి సా స | గ రి రి స ని̣ స | రి గ మ ప ద ని ||
- కొం చ మై - న - లే - ని | - - నా - - - | మ న సు - - - ||

1. స స̇ స̇ ప̇ ని స̇ ని ద ప ద ప ద మ | ప ద ని ద | ద ని సా ని స̇ రీ̇ ||
- దా రి తె - లి - యు - దై - - - | వ ము నీ - | వే - సు మీ - - ||

- స̇ రీ̇ గ̇ గ̇ రి̇ రీ̇ స̇ ని దా ద | నీ స̇ సా | ని ద ప మ గ మ ప ద ||
- త్యా - గ రా - - జు హృ - ద్భూ | - ష ణ | ని - ను - వి నా - - ||

2 ని స̇ రీ̇ గ̇ రి̇ స̇ ని రి̇ స̇ ని ద ప మ ప ద | ని ద ద ని | సా - ని ని స̇ రీ̇
- దా రి - - తె - లి - యు - దై - - - | వ ము నీ - | వే - సు మీ - -

స̇ స̇ రీ̇ గ̇ రి̇ గ̇ ప̇ మ̇ గా̇ రి̇ స ని స̇ | రీ̇ స̇ రి̇ గ̇ రి̇ గా̇ |
- త్యా - గ రా - - - జా హృ - - ద్భూ | - ష - ణ - - |

రి̇ స ని ద ప మ గ రి ||
ని - ను - వి - నా - ||

స ని̣ స రి గ మ ప ద ని ద ప మ గ రి | రి స రీ̇ సా | - - - - ||
- - వ ద్ద నే - - - వా - - - రు - | లే - - రు | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు పంచనదీశుడగు ఈశ్వరుని పరాక్రమ వైభవమును కొనియాడుచు "పాపహారుడవగు నీ నామ మహిమను పొగడుటకు యెవరి వశము? తొల్లి బాణ రావణాదులు నిన్నారాధించి వరముల నంది పరమ మహేశ్వరులైనారు. అట్లే సవ్యసాచియగు అర్జునుడు నీ దయకు పాత్రుడై, పాశుపతాస్త్రమును పొంది భారత యుద్ధమునందు విజయమును సాధించినాడు. భానుకోటి ప్రకాశము గల నీవు భక్తులకు సులభుడవు. నీ నామ భజనమును ఏమఱక చేయు చున్న నా యెడ దయ లేదా? నా తప్పులను మన్నించి కాపాడవే, జగదీశ్వరా! మునులు, సురలచే నీవు సకల దిక్కులయందును నిండియున్నావు." అని అయ్యవారు చంద్రశేఖరుని కీర్తించుచున్నారు.

ప్రక్షిప్తములై మరుగున పడి యుండి యిప్పుడు లభ్యములగుచున్న అయ్యవారి కీర్తనములలోనిది యొకటి. ఇందు గల రాగ భావములు మనోజ్ఞములు. సాహిత్యము కొంత వరకు అయ్యవారి ధోరణికి భిన్నముగా తోచుచున్నది.

షణ్ముఖప్రియ - మిశ్రచాపు

ప. నీ పరాక్రమము ఎవరి కున్నదయ్యా! ॥నీ॥

అ. ప. నాపై దయ జేయవే నాథ జగదీశ్వరా! ॥నీ॥

చ. పాప హర నీ నామముచే బాణ రావణాదులు
ఏ పగిదిని మును వరముల నందిరి
ఏపున వర సవ్యసాచియును నిను
మెప్పించి నీ శరమును పొందగ లేదా!

2. భానుకోటి ప్రకాశ ప్రణతార్తి హర నిన్నే
మానక నే భజించి మీరితినో జగదీశ
దీనుడగు త్యాగరాజ హృదయ నివాస
సన్నుత మునిజన సురపాలక శంకర! ॥నీ॥

ప. - - ప ద । ని ద ద ప ॥ ప మ గ మ । పా - - ॥
- - నీ - । వ - రా - ॥ క్ర - మ - । ము - - ॥

ని ద ప మ ప ద । ని ద ద ని ॥ సా - । రి స ని ద పా ॥
- - - - ఎ వ । రి - కు - ॥ న్న - । ద - - - య్యా ॥

2. ద ప ప మ ప ద । ని ద ద ప ॥ ప మ గ రి గ మ । ప ద ని ద ద ప ప మ ॥
- - - - నీ - । వ - రా - ॥ క్ర - మ - - - । ము - - - - - - - ॥

ని ద ప మ ప ద । నీ సా ॥ రీ గ రి సా । గ రి రి స నీ ॥
- - - - ఎ వ । రి కు ॥ న్న - - - । ద - - - య్యా ॥

3. ని ద ప మ ప ద । ని స రీ గ రి స ని ద ప ॥ ప మ గ రి స రి ।
- - - - నీ - । వ - - - - రా - - - ॥ క్ర - మ - - - ।

గ మ ప ద పా ॥
ము - - - - ॥

ద ప ప మ ప ద । ని స రీ గ రి సా ॥ రి గ ప మ గ రి ।
- - - - ఎ వ । రి - - - - కు ॥ న్న - - - - - ।

గ రి రి స స ని ని ద ॥
ద - - - య్యా - - - ॥

ద ప ప మ ప ద । ని ద ద ప ॥ ప మ గ మ । పా - - ॥
- - - - నీ - । వ - రా - ॥ క్ర - - - । ము - - ॥

అ. ప. - - ప ద । ని ద ద ని ॥ సా । రీ గ రి స ని సా ॥
- - నా - । పై - ద - ॥ య । చే - - - - య ॥

రి రి గ | ప మ గా రి స || ని స రి గ రి సా | స ని ద ప ప మ గ రి ||
వే నా - | థ - జ - గ || దీ - - - - - | శ్వ - - - రా - - - ||

స రి గ మ ప ద | ని ద ద ప || ప మ గ మ | పా - - ||
- - - - నీ - | ప - రా - || క్ర - మ - | ము - - ||

చ. - - ప | పా పా ప మ || ప ద ని ద ప మ | గా గ రి రీ ||
- - భా | ను కో - - || టి - - ప్ర - - | కా - - - ||

సా గ రి | సా సా గ రి రి స || ని ధా ధ నీ | సా సా ||
శ ప్ర ణ | శా ర్థి - - - - || హ - రా - | ని న్ను ||

- - రి గ రి | సా - ని సా || స గ రి రి గ రి | గ మ పా ||
- - మా - - | న - - క || నే - - శ - - | జిం - చి ||

- - గ మ | పా - ద ని ద || ప ద ని సా - | స ని దా పా ప మ ||
- - మీ - | రి - - తి - || నో - - - - - | జ - గ దీ - - ||

పా ప ద | ని ద ద ప || ప మ గ మ ప ద | ప మ గా రి ||
శ దీ - | ను - డ - || గు - - - - - | శ్యా - - - ||

సా గ రి | గా మ మ || పా ద నీ ద | ద ప ప మ పా ||
గ రా - | జ హృ ద || య - ని - | వా - - - స ||

- - ప ద | ని ద ద ని || సా - | రి గ రి స ని సా ||
- - ప - | న్ను - త - || ము - | ని - - - - జ ||

రి రి గ | ప మ గా రి స || ని స రి గ రి సా | స ని ద ప ప మ గ రి
న సు ర | పా - - ల క || శం - - - - - - | క - - - ర - - -

స రి గ మ ప ద | ని ద ద ప || ప మ గ మ | పా - - ||
- - - - నీ - | ప - రా - || క్ర - మ - | ము - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "పాప కర్మములతో నిండిన కూపము ఈ నర జన్మము. ఇందు బాధ పడ లేక నిన్నే శరణమని, వేడుకొనుచున్నాను. శ్రీరామ చంద్రా, నీవు వేదవేదాంత విదితుడవైన సర్వేశ్వరుడవు. నే నపరాధినైతే ఆదుకొనలేవా?" అని అయ్యవారు శ్రీరామ చంద్రుని చరణములే గతియని చెప్పుకొనుచున్నారు.

10. గ మ గ రి గ రి ని రి స ని స ని ద స ని ద || ని ద ప మ గ రి సా |
కా - - - - - - రు - - - - - - వే - - - || ల్పు - లు - నీ - - |

రి గ మ ప ద ని స రి ||
కు - - - స - రి - ||

రీ గ మ గ రి ని రి గ రి ని దా ని రి ని ద పా ద ని ద ప |
కా - - - - - - - - - - రు - - - - వే - - - - |

ప మ గ రి సా - ని | ద ప మ గ మ ప ద ని ||
ల్పు - లు - నీ - - | కు - - - స - రి - ||

సా స ద ని సా - - | - - - - | - - - - ||
కా - - - రు - - | - - - - | - - - - ||

అ. ప. సా స ని ని ద ని ని పా ద ప మ గ | మ పా ద పా ప ద | ని సా - సా ||
కా - - - - రు - - జీ - - - | లం - క - ర - | నం - - కా ||

గ మ గ గ రి రి గ రి రి సా స ని ని ద | రి సా ని ద పా మ |
కం - - - - త - - - ర మై - - - | న - - ట్టు - - |

గ మ ప దా ని స రి ||
గా - - - ని - - ||

సా స ద ని సా - - | - - - - | - - - - ||
కా - - - రు - - | - - - - | - - - - ||

చ. పా - మ గ మ ప మ పా మ ప ద ప దా |
సా - - - - - - - - గ - - - - |

పా ద ని ద ని ద ప పా ప మ | ప మ గ రి ప రి గ మ ||
రా - - - - - - - - - - | ని - - - కి - - - ||

పా ద మ మ గ గా గ రి రి స ని రి | సా స ని గ గ రి | గా ప మ ద ప ని ద ||
స - - - - - ర - - సు - - | రీ - - - - - | తి - - - - - - ||

౭. పా - మ గ రి గ మ ప ద ని స ని ద ప మ | ని ద ప ద ప మ ప మ |
సా - - - - - - గ - - - - - - - | రా - - - - - ని - |

గ మ గ రి ప ని రి ||
- - - - కి - - ||

మ మ గా మ మ రి గ గ రి స ని స రి | గ మ ప మ ప ద ప ధ |
ప - - - - - ర - - సు - - - | రి - - - - - ని - |

ని ద ని స ని ప ధ ని ||
- - - - - - - - ||

స నినిదదపనిదదపపమదపమగ | గ రి సా ని స రి |
త్యా - - - - - గ - - - - - రా - - - | జ - - ను - - |

గ మ పా మ ప ద ని ||
త - - - - - - ||

గ రి గ రి స ని రి స రి స ని స స ని స ని | ద ప స ని ద ప మ |
ధ - ర - - - లో - - - - - రా - - - | మ - నీ - శు - - |

గ మ ప దా ని స రి ||
స - - - రి - - ||

సా ని ద నీ సా - - | - - - - | - - - - ||
శా - - - రు - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "కన్నతండ్రివైన నీకన్న వేల్పు లెవరున్నారయ్యా? యని పలికిన వారి పలుకులు చెవినిడక నిన్ను నేను జూడలేదుగదా! వినయముతో సజ్జనసేవ జేసి నిన్నుగని యానందించలేదుగదా! ధనమును గొనిన భామను పొందుటకు పాటు పడితినిగాని సనకాది వినుతుడవగు నీ దయకు పాత్రుడనగుటకు పాటుపడలేదుగదా! నా హృదయకమలమున నిర్మలమగు భక్తితో నిన్నుంచి నీ పాదములకు పూజ గావింపలేదు గదా! కలియుగము నందలి మానవులుచేయు చంచలములగు కార్యముల యందు నిమగ్నుడనై యుండి వీటిని కలలో గనిన విభవముల వంటి యశాశ్వతములని తెలుసుకొని తపముచేయనైతిని గదా! నీ కథలు వీనులార వినుటవలన పాపములు పోవునని తెలుసుకొనలేనైతిని గదా! కలుముల పలుకులు పలికిన, వనితలు వశ్యులగుదురని యోచితినిగదా! తొలిజన్మపు సంచితములకు యివియే మూలములని తెలిసికొననైతినిగదా! నీవు సురభూసురులను కాపాడెడివాడవు. శరచాపధరుడవగు సౌందర్యమూర్తివి, నరరూపమున మానవుల నుద్ధరించుట కవతరించిన పర బ్రహ్మ స్వరూపుడవు అని తెలుసుకొనలేనైతిని గదా! గనుక నిన్ననవలసినదేమి? తప్పంతయు నాయందే కలదు భక్తులను కరుణించే బిరుదు నీకతమున గలదు రామచంద్రా! నన్ను కాపాడుము." అని అయ్యవారు ఇనకుల తిలకుడైన శ్రీరామచంద్రునికి మానవ సహజముగా తాను సంచరించిన విధములను చెప్పుకొనుచూ శరణు వేడుచున్నారు.

కళ్యాణి - చాపు

ప   నిన్ననవలసిన దేమి రామ నన్ననవలెగాక ! ॥ని॥

అ. ప. కన్నతండ్రి నీకన్న వేల్పులెవ
రున్నారురా యాపన్న రక్షక నే ! ॥ని॥

చ. కనసైరించని దుర్జనుల భాషణలేక
మనసున నెనరున నిను జూచి నాకా
అనుదినమును నినుగన సజ్జనసేవ
వినయమునను నిజమున జేసిన్నావా ! ॥ని॥

2. వినవయ్య మనవిని సనకాది వినుత నే
ధనమును గొనిన భామను ప్రేమ మీఱ
యొనయక మనసను సహజమున నెఱి నే
గన పాదమున పూజ నొనరించినానా ! ॥ని॥

3. కలిమానవులు సేయు చలకార్యములను నే
నిలలోను దెలియక వలచితిగాని
కలలోను గలిగిన కలుములవలె నెంచి
వలచక బలువతములు చేసివావా ॥ని॥

4. జలజాప్తకులవర తిలక వీనుల నీ క
థలు విన్న బలుపాపములు పోనుగాని
కలుముల పలుకుల చెలులు వశ్యులుగాని
తొలిజన్మముల పూజాఫలమేమో తెలియ ! ॥ని॥

5. శరచాపధర యోగి వరనుత పరిపూర్ణ
నరరూప నిరతము వరత్యాగరాజ
పరిపాలసుర భూసురులను స్థిరముగ
కరుణించే బిరుదు నీ కరమున మెఱయ ! ॥ని॥

ప. - - గ మ | పా పా || ప మ గా | రి రి స ని ||
- - ని - | న్న న || వ - ల | సి - న - ||

స రి | గా - - || రి - | గా - - ||
దే - | మి - - || రా - | మా - - ||

2 - - గ మ | ప ద ని ద ప మ గ రి || ప మ గ రి గ రి | సా ని ||
- - ని - | న్న - - - న - - - || వ - ల - - - | సి న ||

ని స రి స | రి - - || ప మ గ మ | పా - - ||
దే - - - | మి - - || రా - - - | మ - - ||

- - గ మ | ప ద ని ద పా || ప మ గ రి | రి స రి ||
- - న - | న్న - - - న || వ - తె - | గా - క ||

సా - | స ని దా పా ప మ || గ ద ప మ గ రి | రి సా ||
రా - | మ - - య్య - - || రా - - - - - - | మ - ||

అ.ప. - - సి | సా సా || సి ని ద ని ని ప | ప ద నీ సా ||
- - శ | న్న తం || ద్రి - - - - | ని - - - ||

- - ని సి | గ రి సా || సి ని ద ని | సా సా ||
- - శ - | న్న - వే || ల్వ - - - | ల వ ||

- - ద ని | సి రి సా || సి ని దా | పా - - ||
- - ఢు - | వ్వా - రు || రా - - | అ - - ||

- - గ మ | పా ని ద పా || ప మ గ మ మ రి | రి గ రీ సా ||
- - త - | న్న - - ర || త - - - - - | శ - - - ||

రి గ మ | ప ద ని ద ప మ గ రి || ప మ గ రి గ రి | సా ని ||
వేని - | న్న - - - న - - - || వ - ల - - - | సి వ ||

స రి స | రీ సా ||
దే - - | - మి ||

చ. - - ప ప | పా పా || ప పా | ప గ మా పా ||
- - శ ర | చా ప || ధ ర | యో - - గి ||

- - ప ద | ని ప ద ప || ప పా - మ | గ రి గా ||
- - ప ర | ను - త - || ప రి - - | పూ - ర్ణ ||

- - గ మ | ప ని దా పా || ప మ గ రి | రి రి సా ||
- - న ర | రూ - - పా || ని - ర - | త - ము ||

- - ని స | రి గా || గ మ ప ద ని సి | ని ద పా ||
ప ర | త్యా గ || రా - - - - - | జ ను త ||

- - ప మ | పా ద ప || పా ప ద ని | పా సా ||
- - ప రి | పా - లి || సు ర - - | భూ మి ||

- - ని స | నీ దా || పా ప ద ని | సా సా ||
- - సు ర | లు ను || స్థి - ర - | ము గ ||

- - స ద | నీ స రి || గా గ రి గ రి | సా స ని దా ||
- - క రు | ణిం చే - || వి రు - - - | దు నీ - - ||

పా గ మ | పా ని ద పా || ప మ గ మ మ రి | రి గ రి సా ||
- క ర | ము - - న || మె - అ - - - | య - - - ||

రి గ మ | ప ద ని ద ప మ గ రి || ప మ గ రి గ రి | సా సా ||
నే ని - | న్మ - - - న - - - || వ - లె - - - | సి న ||

స రి స | రి సా ||
దే - - | - మి ||

అవతారిక :

శ్రీ త్యాగరాజస్వామి "ఓ శ్రీరామచంద్రా! అవివేకులగు మానవుల చెలిమి యంట కుండుటకును, భవసాగరము నందలి బాధలు కలుగకుండుటకును, అవని యందు గలిగియున్న వేదాగమముల సారమును తెలుసుకొనుటకును, నీ భజనే మార్గమని పెద్దలవలన వినియుంటిని. సద్భక్తవృత్తి నిన్ను కొలుచుచుంటిని, భక్తులను బరిపాలించుటకు నీవేగదా దిక్కు. ముద్దుగారు మోముగల ఓ పూర్ణచంద్రవదనా, శ్రీరామచంద్రా! నీ జపమే మాకు దిక్కుగాదా! మాకు ధనములు, యశ్వములు, మొదలగునవి యిచ్చుట వరముగాదు సుమా! భూజామనోహర! నా తప్పుల నెంచక నన్నాదుకొందువో లేదో! నా మనసును ప్రేమతో నిన్నే నింపుకొన్నాను." అని అయ్యవారు శ్రీరామచంద్రుని దర్శన లాలసులై భవమునందలి బాధలను భరింపలేక వేడు కొనుచున్నారు

కల్యాణి - రూపకం

ప. రామ నీవాదుకొందువో కొనవో తె
లి మానోము ఫలమెటులదో ! ॥రా॥

అ. ప. నా మనసున నీ యందు ప్రేమ మీఱగను
నమ్మినా మనుచు చాలతిరిగేముగాని నిజమనుచు ! ॥రా॥

చ. భవసారమున గలుగు బాధలంటక యుండుట
కవివేక మానవుల చెలిమి యబ్బకుండుటకు
అవనియందు గలుగు వేదాగమ మర్మము దెలిసి
నవనీరద నిభ నమ్మినది చాలు ననుచు ! ॥రా॥

2. సద్భుపత్తికను ఉండే భక్తులకు నిత్యసుఖము
కద్దనుచు బలికిన పెద్దలనమ్మి
ముద్దుగారు నీ రూపమును మోదమున ధ్యానించుచు నే
ప్రొద్దుపోగడినాముగాని పూర్ణశశివదన శ్రీ ! ॥రా॥

3. నీ జపమె దిక్కుగాని నీరజలోచన మాకు
వాజికరి ధనములు వరముగాదురా
రాజీవసుమశర భూజా మనోహర శ్రీ త్యాగ
రాజనుత జహారవిలోల నా తప్పు లెంచక ! ॥రా॥

ప. - రి గ రి స సా - స ని ధా | ని స రి రి గ మ పా ప మ ||
- రా - మ - - - నీ - - | వా - - దు కొం - - దు - ||

పా - - - - || గ ద ప మ గ రి స రి ||
వో - - - - || కొ - న - వో - (ఁ) - ||

2. - రి గ రి స సా - స ని ధా || ని స రి రి గ మ పా ప మ ||
- రా - మ - - - నీ - - || వా - - దు కొం - - దు - ||

ప ద నీ ప ద పా | ప మ గ ద ప మ గ రి స రి స రి ||
వో - - - - - | కొ - న - - - వో - - - (ఁ) - ||

3. - రి గ రి స సా - స ని ధా || ని స రి గ రీ గ మ ప ద నీ ||
- రా - మ - - - నీ - - || వా - - - దు కొం - - - దు ||

ప ద ని సే రే సే ని సే పా || ని ద ప మ గ ద ప మ గ రి సా ||
వో - - - - - - - - - || కొ - న - - - వో - - - (ఁ) ||

4. రి రి గ రి స సా - స ని ధా || ని స రి గ రీ గ మ ప ద ని సే ||
- రా - మ - - - నీ - - || వా - - - దు కొం - - - - - ||

రే గ రీ సే ని దా || ని రే సే ని ద ప మ ద ప మ గ రి ||
వో - - - - - || కొ - - - - - - న - వో - - - ||

5. స రి రి గ రి స సా - స ని ధా || ని స రీ ప గ మా పా ||
(ఁ) - రా - మ - - - నీ - - || వా - దు కొం - - దు ||

ప ని దా పా - - ||
వో - - - - - ||

6. - రి గ రి స సా - స ని ధా || ని స రి గ రి గ మ ప ద నీ ||
- రా - మ - - - నీ - - || వా - - - డు గొం - - - డు ||

ప ద నీ స ని దా - - || ప మ గ మ పా ని ద పా - ||
వో - - - - - - - - || గొ - న . - - - వో - ||

గ రి గ రి గ మ ప ద ప || ద ప మ ప ద ని స రి స
తొ - లి - మా - - - - || నో - - - - - ము - -

ని స ని దా ని ద ప మ పా ద ని ద ప మ గ || రి గ రి సా ని స రి స రి ||
ప - - ల - - - - మె - - టు - - - || ల - - - దో - - - (రి) ||

- రి గ రి స సా - స ని ధా | ని స రి రి ప గ మా పా || పా - - - - ||
- రా - మ - - - నీ - - | వా - - డు గొం - - డు || వో - - - - ||

అ. ప. సా స ని ని ద ప ద || నీ స రి దా ని ద పా ని ద ప మ గా ||
నా మ - న - సు న || నీ - - - - - - - యం - - - డు ||

ప మ పా ప ని దా ప || ప ద నీ స ద నీ సా ||
ప్రే - మ మీ - - అ || గ - ను న - - మ్మి ||

2. - ని రి స నీ ద ని || ప ద ని ద ని స ని ద ప మ గ రి ||
- నా - మ న సు న || నీ - - - - - యం - - - డు - ||

గ మ పా మ ప దా ప || ప ద ని స రి ద నీ సా ||
ప్రే - మ మీ - - అ || గ - ను - - న - మ్మి ||

3. ని స రి గ రి స ని ని ద ని || ని రి స ని ద ప ద ని స ని ద ప మ గ ||
నా - మ - - న - సు - - || నీ - - - - - - - యం - - - - డు - ||

గ మ పా మ ప దా ప || ప ద ని స రి ద నీ సా ||
ప్రే - మ మీ - - అ || గ - ను - - న - మ్మి ||

గ రి ని ద మ ద ని రి ని ద ప మ || గ రి స రి గ మ ప ద ని స రి ||
వా - మ - ను - చు - దా - అ - - || శ్రీ - రి - గే - - - - - - - ||

సా - ని ద ప పా - మ గ రి || ని ద ప మ గ రి స ని రి ||
ము - - గా - - - - ని - || ని - జ - మ - ను - చు ||

- రి గ రి స సా - స ని ధా || ని స రి ప గ మా పా || ప ని దా పా - - ||
- రా - మ - - - నీ - - || వా - దు కొం - - దు || వో - - - - - ||

చ. - ప ప ప పా || మ ప ద ప దా ప ద ని ప దా ||
- నీ జ ప మె || ది - - - క్కు గా - - - ని ||

ని రి స ని ద ద పా || మ ద ప మ గ రి గ మ పా ||
నీ - - - ర జ లో || చ - న - మా - - - కు ||

గ గ స ని దా ప మ || గ ద ప మ గ గ రి ||
వా జి శ - రి ధ - || న - - - - - ము ||

గ మ ప ద ని ద ప మ గ రి || సా - - - - ||
వ - ర - ము - గా - - దు || రా - - - - ||

- స స స ని ని ద ప ద || ని స ని దా ని ద పా ని ద ప మ గా ||
- జా జి సు - మ - ధ - || ర - - - - - - భూ జా - - - మ ||

- ప మ పా ప ని ద ప || ప ద నీ స ద నీ సా ||
- నో - - హ - - ర || శ్రీ - - త్యా - - గ ||

గ రి ని ద మ ద ని రి ని ద ప మ || గ రి స రి గ మ ప ద ని సి రి ||
రా - ఇ - ను - త - ల - హు - || ర - వి - - - తే - - - ఇ ||

సా - ని ద ప పా - మ గ రి || ని ద ప మ గ రి స ని రి ||
వా - - త - - - - - వ్వు - || లెం - - - - - - చ - ర ||

- రి గ రి స సా - స ని ధా || ని స రి ప గ మా పా ||
- రా - మ - - - నీ - - || వా - దు కొం - - దు ||

ప ని దా పా - - ||
వో - - - - - ||

**అవతారిక :**

ప్రహ్లాద భక్తవిజయమను యక్షగానము నందలిది యగు యీ కీర్తనము నందు "దౌవారికుని యాగమనమును వర్ణించుచూ" ఈతడు నీరుకావి దోవతులను గట్టినాడు, త్రిపుండ్ర ములను ఫాలమునందు ధరించి యున్నాడు బంగారు దండమును పట్టుకొని యున్నాడు. సారెకుహరి నామమును జపించుచున్నాడు, మీసములు దువ్వుచు, త్రుళ్లిపడుచు తానతి సౌందర్య వంతుడనని గర్వమును చూపుచూ, నవ్వుచూ, బాగుగ నటనము చేయుచూ పతితపావనుడగు శ్రీహరిని వేడుచూ, వాసవాది సురలచే నుతియింపబడుచూ, సభాస్థలమునకు వచ్చుచున్నాడు. రాగతాళములతో వీడు హరిసంకీర్తనమును పాడుచున్నాడు. హరిభక్తుడగు వీని వైఖరిని కన్నులార జూచి ఆనందింతము." అని అయ్యవారు ద్వారపాలకుని ప్రవేశమును వర్ణించు చున్నారు.

కల్యాణి - ఆది

ప. వాసుదేవ యని వెడలిన యీ దౌ-వారికుని గనరే ! ॥వా॥

అ. ప. వాసవాది సురపూజితుడై
వారిజ నయనుని మదిని దలచుచును ! ॥వా॥

చ. నీరుకావి దోవతులను గట్టి
నిటలముునను శ్రీచూర్ణము బెట్టి
సారి వెడలి యీ సభలో జుట్టి
సారెకు బంగరుకోలను బట్టి ! ॥వా॥

2. మాటి మాటికిని మీసము దువ్వి
మన్మథరూపుడు తానని క్రొవ్వి
దాటిదాటి పడుచును తా నివ్వి
ధంబున బలుకుచును పకపక నవ్వి ! ॥వా॥

3, బాగుమీఱ నటనము చేయుచును
పతితపావనుని తా వేడుచును
రాగతాళ గతులను బాడుచును
త్యాగరాజ సన్నుతుని పొగడుచును ! ॥వా॥

౧. సా స స ని ని ద ప పా ప మ | గ స ని దా ప మ | గ ద ప మ గ రి ||
వా సు దే - - - వ య ని - | వె ఢ - లి న - | యూ - - - దా - ||

గ రి గ రి స స ని స రి గ మ | పా - - | - మ పా ద ని ||
వా - - - - రి కు - ని గ వ | రే - - | - ◡ - - - ||

2. సా స ని స రి స ని ద పా ప మ | గ స ని దా ప మ | గ ద ప మ గ రి ||
వా సు దే - - - వ - య ని - | వె ఢ - లి న - | యూ - - - దా - ||

గ ద ప మ గ రి గ మ పా - ద ని | సా - - | - స ని ప ద ని ||
వా - - - రి - కు ని గ - న - | రే - - | - ◡ - - - - ||

3. స రి గ రి స ని స రి స ని ద పా ప మ | ప ద ని రి ని ద పా |
వా - - - సు దే - - - వ - య ని - | వె - ఢ - లి - న |

మ ద ప మ గ రి ||
యూ - - - దా - ||

గ గ ప మ గ రి గ మ ప ప ద ని | స రి గ రి స ని ద రి |
వా - - - - - రి కు - గ - న | రే - - - - - - - - |

స ని ద ప మ ప ద ని ||
- - ◡ - - - - - ||

4. స రి గ రి స ని స రి స ని ద పా ప మ | గ స ని దా ప మ | గ ద ప మ గ రి ||
వా - - - సు దే - - - వ - య ని - | వె ఢ - లి న - | యూ - - - దా - ||

గ రి గ రి పా ని ద ని ద పా గ రి గ రి | సా ని రి స ని |
వా - - - రి కు - ని - - గ - వ - | రే - - - - |

ద ప మ గ మ ప ద ని ||
- - - ◡ - - - - ||

సా స స ని ని ద ప ప ద నీ | సా - - | - - - - ||
వా సు దే - - - వ య - - | ని - - | - - - - ||

అ. ప. సా స స ని ని ప పా - ద నీ | సా స ద నీ | సా - - ||
వా స వా - - - ది - సుర | పూ జి - తు | డై - - ||

2. - ని రీ స స స ని ద పా - ద నీ | సా స ద నీ | ని రి రీ ||
- వా - స వా - - - ది - సుర | పూ జి - తు | డై - - ||

3. - ని రీ స స స ని ద ప మ గ మ పా | ప ద నీ సా స ని | సా - రి గ రి ||
- వా - స వా - - - ది - సు - ర | పూ - - జి - తు | డై - - - - ||

1. గ రి ప మ గ రి సా స ని దా పా ప మ | గ స ని ద గ | మ ప ద ని ||
వా - - - రి - జ న - య ను - ని | మ ది - ని ద | ం చు చు ను ||

2. గ రి ప మ గ రి సా స ని ద ప మ ప ద ని | స రి గ రి స ని ద రి |
వా - - - రి - జ న - య - ను - ని - | మ - ది - ని - ద - |

స ని ద ప మ ప ద ని ||
ం - చు - చు - ను - ||

సా స స ని ని ద ప ప ద నీ | సా - - | - - - - ||
వా సు దే - - - వ య - - | ని - - | - - - - ||

చ. - ద ద దా ద ద మ దా | ని రి స స ని ద ప | - ప మ గ రి ||
- బా గు మీ అ న - ట | న - - ము - - సే | - యు - చు ను ||

గ స ని దా ప మ గ రి స రి | గ రి గ మ ప ద | ని స ని ద పా ||
ప రి - త పా - వ ను ని - | శా - వే - - - | డు - చు - ను ||

- స స స ని ని ద పా - ద నీ | సా - సా - స ద | ని రి గ రి ||
- రా గ శా - - - శ - గ తు | ల - ను - శా - | - డు చు ను ||

గ రి ప మ గ రి సా స ని దా పా ప మ | గ స ని దా గ | మ ప ద ని ||
శ్యా - - - గ - రా - - జ స - - | న్ను తు - ని పొ | గ డు చు ను ||

సా స స ని ద ని ప ప ద నీ | సా - - | - - - - ||
వా సు దే - - - వ య - - | ని - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు మనోజ్ఞమగు పార్వతీపరమేశ్వరుల కల్యాణ ఘట్టమున జరిగిన ఒక విచిత్రమగు సన్నివేశమును చెప్పుచూ "గిరిరాజకుమారి నీతోకలిసి సప్తపది యను ప్రదక్షిణములు చేయుచుండగా ఆమె సౌందర్యమును లాలసుడై పౌరోహిత్యమును నెరపుచున్న పంచముఖబ్రహ్మ తన ఐదవముఖముతో తిలకించుటగని జగన్మాతయగు గిరిజ నీకు సంజ్ఞ చేయగా అప్పుడు నీవు బ్రహ్మదేవుని ఐదవ శిరస్సును ఖండించితివి, తన తప్పును తెలుసుకొని అతడు నిన్ను శరణనగా చతుర్ముఖ బ్రహ్మవై సుఖముగా నుండుమని దీవించితివి అదిగని ఆ గిరిరాజసుత సుందరములగు పుష్పములతో నిన్ను పూజించినదట. బ్రహ్మకపాలమును, బ్రహ్మహత్యాపాతక మైన నీచేత నిలచిపోవగా హరి నీ సంశయములుదీర్చి బ్రహ్మకపాలమను క్షేత్రమునందు దానిని నీచేతి నుండి విడిపించెనట శాంతమూర్తివగు నీవు హరిహరరూపుడవై జగములను పాలించెడి వాడవట. నీవు బృహత్కరుణా సాగరుడవు, మృగ గజ చర్మాంబరధరుడవు సహజ శాంతముఖ విలాసుడవగు సాంబసదాశివా! నన్ను దయతో బ్రోవవే!'' అని అయ్యవారు కరుణాసముద్రు డగు పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు.

ఇదియు బహుకాలము మరుగునపడి దొరికిన రచనల యందలిదియే ఇందుగల సాహిత్యము అన్వయమగుటకు కొంత కష్టముగా నున్నను, శివపురాణము నందలి కొన్ని గాథలను చెప్పెడి రచనలలోనిది యొకటియని తోచుచున్నది ఇందు అయ్యవారు వర్ణించిన ఘట్టమును సుమారు రెండువందల యేండ్లకు పూర్వము యక్షగానములుగా ప్రదర్శించుచుండెడి వారని తోచుచున్నది. శివలీలావిలాసములను వర్ణించెడి కొన్ని ప్రాచీన యక్షగానముల యందు యిప్పటికిని కనబడుచున్నవి. ఈకథ "బ్రహ్మకపాల"మను క్షేత్రపురాణమున చక్కగా వర్ణించ బడియున్నది.

కల్యాణి - రూపకము

ప. బ్రహ్మ శిరఃఖండనము చేసినదిగని
రమణీయ కుసుమముల గిరిరాజసుత పూజించెనట! ॥బ్ర॥

అ. ప. బృహత్కరుణాసాగర మృగగజ చర్మాంబరధర
సహజ శాంత ముఖవిలాస సాంబ మనోహర ! ॥బ్ర॥

చ. హర నీ వరశాపములను పరసముగా హరియించిన
హరితో నొకటై తివి మరి హరిహర రూపము నిలిపి
పరమేశ్వర నీ సంశయభావము తీర్చెనట
ధరను త్యాగరాజుని గని దయను బ్రోవరాదా! ॥బ్ర॥

ప. - స స స ని దా || ప మ గా స ని దా ప ||
- బ్ర హ్మ శ్రీ - రః || ఖం - - డ - న ము ||

మ ద ప మ గ రి స రి || ప గ మా పా మ ప ద ని ||
చే - - - - సి న ది || గ - - ని - - - - ||

2. స రి స స రీ గ రి స ని ని ద నీ || రి స ని ద పా స ని ద ప మ గ ||
- - బ్ర - హ్మ - - శ్రీ - - - రః || ఖం - - - - డ - న - ము - ||

మ ద ప మ గ రి స రి || ప గ మా పా మ ప ద ని ||
చే - - - - సి న ది || గ - - ని - - - - ||

3. స రి స స రీ గ రి స ని ని ద నీ || రి స ని ద స ని ద ప ని ద ప మ ||
- - బ్ర - హ్మ - - శ్రీ - - - రః || ఖం - - - డ - న - ము - - - ||

గ మ పా ద ప మ గ రి స రి || గ మ పా మ ప దా ప ద ని స ||
చే - - - - - - సి న ది || గ - - ని - - - - - - ||

4. రి ని స రీ గ రి స ని ని ద ని || గ రి స ని ద ని స రి ని ద ప మ ||
- బ్ర - హ్మ - - శ్రీ - - - రః || ఖం - - - డ - న - ము - - - ||

గ ని ద స ని ద ప మ గ రి || ని స రి గ మ పా మ ప ద ని ||
చే - - - - - సి - న ది || గ - - ని - - - - - - ||

ని రి సా స ని దా పా ప మ || గా స ని దా ప మ గ రి ||
ర - మ ణి - - య కు - || సు మ - ము ల - గి రి ||

ని॒ స రి స రి రి గ || రి గ మ ప ప మ ప ద ని || స రి స సా - - ||
రా - - జ సు త పూ || - జిం - - చె న - ట - || - - బ్రహ్మ - - ||

అ. ప. - ని స రి గ రి || స రి గా రి రి స స ||
- బృ - హ త్కు రు || ణా - - సా - గ ర ||

స రి సా స ని దా పా || ని ద ప మ ప గ మా ప ప ||
మృ - గ గ - జ చ || ర్మాం - - - బ - ర ధ ర ||

2. - ని స రి గ రి || గ మ ప మ గ రి స స ||
- బృ - హ త్కు రు || ణా - - - సా - గ ర ||

ని రి స రి ని స ద ని ప ద ని రి || స స ని ద ప గ మా ప ప ||
మృ - గ - గ - జ - చ - - - || ర్మాం - - - బ - ర ధ ర ||

ప మ గా గా స ని ద ద || గ రి సా స ని దా పా ప మ ||
స - హ జ శాం - - త || ము - ఖ వి - లా - స - ||

గ మ ప ద ని ద ప మ గ రి || ని॒ స రి గ మ ప ద ని స ||
సాం - - - బ - మ - నో - || హ - ర - - - - - - ||

రి స సా - - || - - - - - - ||
- బ్రహ్మ - - || - - - - - - ||

చ. - ప ప పా ప మ గా || గ ని దా ద ని దా ప మ గా ||
- హ ర నీ వ - ర || శా - - వ - ము ల - మ ||

- గ మా ప దా పా || ప మ గా గ రి రి స ప ||
- స ర స ము గా || హ - రి యిం - - చి న ||

- ని స రి గ రి || గ మ ప మ గ రి ||
- హా రి తో నొ క || కై - లి వి ము రి ||

- గ ని ద స ని పా || ని ద ప మ ప గ మా పా ||
- హా రి హా ర - రూ || ప - ము - ని - లి పి ||

- ని స రి గ రి || స రి గా రి రి స స ||
- ప ర మే శ్వ ర || నీ - - నం - శ య ||

ని రి సా స ని దా ప ప || ని ద ప మ ప గ మా పా ||
ధా - - వ - ము హా రి || శి - - - ర్పా - న ట ||

ప మ గా గా స ని ద ద || గ రి సా స ని దా పా ప మ ||
ధ - ర ను శ్యా - - గ || రా - - జు - ని గ ని - ||

గ మ ప ద ని ద ప మ గ రి || ని స రి గ మ ప ద ని స ||
ద - య - ను - బ్రో - - వ || రా - - దా - - - - - ||

రి స పా - - || - - - - - - ||
- బ్ర హ్మ - - || - - - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు నారాయణ నారాయణ యని హరినామముతో నారంభించి "లోకములకు ఆధారుడవగు నిన్ను నేను ధనములను, గుఱ్ఱములను, భోగములను అడుగను. నా రచనలతో గూడిన పలుకుల తల్లిని కోటీశ్వరు లగువారి ధనములకు ఆశపడి అమ్ముకొనను. ఆశాపిశాచమునకు దాసులైన ధనవంతులను అదుపునందుంచగల దేశమును నేను పరిపాలించెదను. నిన్ను నాలో నింపుకొని నేను నీ చేతికి చిక్కియున్నాను. ఇంకను నీవేల నాశవమును కావ కున్నావో తెలియకున్నది. ఈ భూలోకమునందు యితరుల మేలునుచూచి ఓర్చెడివారు కాన రాకున్నారు, ఇది నీ మాయాశవచమో యేమో ననుకొనుచున్నాను. ఇతరులు తమను నిందించెడి పనులను చేయుటకు వెనుకాడరు, ఏ పనులవలన ఇహము కడతేరునో వానిని చేయుటకై ముందంజవేయరు. తొలిజన్మముల యందు తాము చేసుకొన్నది తమకు కలుగునే గాని, యనగా, 'పెట్టినమ్మకు పెట్టినంత' యనునది తెలియక ఆశించెడి నరులతో చెలిమిచేయను. నిన్ను దూషణభూషణ తిరస్కారములకు అతీతుడవని తెలిసికొనియున్నాను. నీవు విభీషణునకు శరణాగతిని యిచ్చినదియు, తెలిసికొని యున్నాను. నా నోరు నీ నామస్మరణకే వశమైయుండు గాక. వేరేమియు పలుకుటకు, చెప్పుటకు ఉపయోగించను. సూర్యుని కులమునందు పుట్టిన శ్రీరామచంద్రా ! నీవు ఇంద్రునిచే నుతింపబడువాడవు. భగవన్నామ రసికజనులకు మిత్రుడవు. గరుడవాహనుడవైన నీవు ద్రష్టలగు కవుల హృదయములందు నివశింతువు. సంతోషముగా నా బహిరంతర్ దృష్టులతో నిన్ను చూచుకొననీ, త్యాగరాజవినుత!" అని అయ్యవారు శ్రీమన్నా రాయణుని నామస్మరణమును చేయుచు లోకవ్యవహారముల నుండి విముఖతను, విముక్తిని సాధించుటకు తనమనస్సునకు బోధించుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనములలోని దగు ఒకరచన.

**రాగ లక్షణము :**

యమునా కల్యాణి యిప్పటి వాడుక ప్రకారము 65వ మేళమగు కల్యాణి జన్యము. దేశీయము.

ఆరోహణ : 'స రి గ ప ద సే'

అవరోహణ : 'స ని ద ప మ గ రి స' అని చెప్పుకొనవచ్చును. 'గ మ గ రి స' అనునప్పుడు శుద్ధమధ్యమము పలుకుచున్నది. గనుక యిది భాషాంగము. కొన్ని ప్రయోగముల యందు 'ద ని సా', 'గ మ పా' వంటివియు కనబడుచుండుటచే ఆరోహణావరోహణములను నిశ్చితగాము పాటించుటకు వలనుపడదు. ఉత్తర దేశీయులు దీనిని 'యమన్' అనియు చెప్పుదురు.

ప్రాచీన వాగ్గేయకారుల రచనలీ రాగమున కనబడకున్నను యిది బహుకాలము నుండియు కర్నాటక సంగీతము నందు చోటు చేసుకొన్నట్లు తెలియుచున్నది. మహానుభావులైన అయ్యవారు, దీక్షితులవారు యిందు రచనల నెన్నిటినో చెప్పుకొనుటవలన యిది యిప్పుడు కర్నాటక పద్ధతి యందలి గమకవరికాదులను సంతరించుకొని తన దేశీయతను కొంత విస్మరించుకొని యున్నట్లు కనబడుచున్నది. మేళకర్తల యావిర్భావమునకు పూర్వము నుండియు వాడుక యందున్న కొన్ని రాగముల స్వరూపములు యిట్లే కనబడుచుండుట విజ్ఞులకు విదితమే.

## యమునా కల్యాణి - ఏక

ప. నారాయణ హరి నారాయణ హరి
నారాయణ హరి నారాయణ హరి ! ॥నా॥

చ. నశ్వరమైన ధనాశ్యములను నే
విశ్వసించ భూతేశ్వర హరి హరి ! ॥నా॥

2. కోటికుల గని సాటిలేని పలు
కోటి నొసగి ముమ్మాటికి వేగను ! ॥నా॥

3. ఆశ పిశాచా వేశము గలుగు ధ
నేశుల గాచే దేశము నేలుదు ! ॥నా॥

4. నాలోనే నీ చేలో జిక్కితి
నీ లోభము విడవేలో తెలియను ! ॥నా॥

5. భూలోకములో మేలోర్వరు విధి
వ్రాలో నీ కౌచాలో తెలియను ! ॥నా॥

6. దూరే పనులకు దూరేరు కర
తేరే పనులను తేరే మనసుకు ! ॥నా॥

7. తొలి శాశేసిన ఫలమే గలదని
ఇలనెంచని మర్త్యుల చెలిమెందుకు ! ॥నా॥

8. దూషణ హర వరదూషణ అనగణ
భీషణ సుగుణ విభీషణ పన్నుత ! ॥నా॥

9. నోరెప్పుడు నీపేరే బల్కని
వేరే యెవరున్నారే రాఘవ ! ॥నా॥

10. మిత్రకులేశ చరిత్ర రసికజన
మిత్రము కోరుదు వృత్రారి వినుత ! ॥నా॥

11. వీన విమాన కవీశ హృదాలయ
దీనజనావన దానవహర శ్రీ ! ॥నా॥

12. నా జాపుల మీ నాజాకు తనము
వే జూడని త్యాగరాజుల్ల మలరు ! ॥నా॥

ప. గ వ వ ద స ని ‖ ద ద వ వ మ ‖
నా - రా - - - ‖ య ణ హ రి - ‖

గా రి ‖ స స ని ధ ధ ‖
నా రా ‖ య ణ - హ రి ‖

సా రి ‖ గ గ రి రి రి ‖ గ గ ద వ మ గ ‖
నా రా ‖ య ణ హ - రి ‖ నా - - రా - - ‖

రి రి సా ‖ గ వ వ ద స ని ‖ ద ద పా ‖
- య ణ ‖ నా - రా - - - ‖ - య ణ ‖

చ. గ వ వ ద స ని ‖ ద ద పా వ మ ‖
న - శ్వ - ర - ‖ మై - న ధ - ‖

గా రి రి ‖ స వ స ని ధా ‖
నా శ్వము ‖ ల ను నే - ల ‖

పా రీ || గ గ రి రి రి || గ గ ద ప మ గ || రి రి సా ||
వి శ్వ || సిం చ భూ - - || తే - - శ్వ ర హ || రి హ రి ||

గ ప ప ద స ని || ద ద పా ||
నా - రా - - - || - య ణా ||

చ.12. గ ప ప ద సి ని || ద ద పా ప మ || గా రీ || సా స ని ధ ధ ||
నా - జూ - - - || పు ల మీ - - || వా జు || కు త - న ము ||

సా రీ || గ గ రి రి రి || గ గ ద ప మ గ || రి రి సా ||
నే జూ || ద నీ ళ్యా - గ || రా - - జు - ల్లి || మ ల ర ||

గ ప ప ద స ని || ద ద పా ||
నా - రా - - - || - య ణ ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "ఓ శ్రీరామచంద్రా! భగవద్భక్తులు, సజ్జనులు నగువారికి కష్టములు కలుగుచుండగా నీవు భూమియం దవతరించి తండ్రి యానతిచే వనవాసమునకు చని యచ్చటి మునులను రాక్షస బాధలనుండి విముక్తులనుచేసి వారి కానందమును గలుగునట్లు ఘనముగా పరిపాలించితివి. వనజయనయనుడవైన నిన్ను దిన దినమును నా మనసున కనుగొను చున్నవాడను. నన్నునూ అట్లు పరిపాలింపవే. పురహరుడగు శివుడు, సరసిజభవుడగు బ్రహ్మ, ఇంద్రుడు మొదలగువారు నిన్ను నుతించి తరించు చున్నారు. అట్లే నాయందునూ కృపజూపవే" అని అయ్యవారు శ్రీరామచంద్రుని వేడుకొనుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనములలోని దగు ఒకరచన.

### యమునాకల్యాణి - ఆది

ప. రామ రామ రామ మాం పాహి

చ. వనమున జని ముని జనగణమును గను
గొని నెనరున ఘనమున బాలించిన ! ॥రా॥

2. వనజ నయన నిను మనసున దిన దిన
మును గనుగొనునను ననఘుని సేయవే ! ॥రా॥

3. సరసిజభవ సురపతి వందిత పద
పురహర నుతపాలిత త్యాగరాజ! ॥రా॥

ప. గ వ ద సా స ని ద వ | వ ద వ మ గా | రి స రి ||
రా - మ రా మ - రా - | మా - - - మాం | పా - హి ||

స ని ధ ధ సా స రి స | రి గా గ ద | వ మ గ రి రి స ||
రా - - మ రా మ రా - | మా మాం - - | పా - - - హి - ||

గ వ ద సా స ని ద ద | సా - - | - - - - ||
రా - మ రా మ - రా - | మా - - | - - - - ||

చ. గ వ ద స ని ద ద వ | వ ద వ మ | గ రి స రి ||
వ న ము న జ ని ము ని | జ న గ ణ | ము ను గ ను ||

వ ని ధ ధ స స రి రి | గ ద వ మ | గ రి స రి ||
గొ ని నె న రు వ ఘ న | ము న పా - | లిం - చి న ||

గ వ ద సా స ని ద ద | సా - - | - - - - ||
రా - మ రా మ రా - | మా - - | - - - - ||

చ. 8. గ వ ద స స ని దా ద వ | వ ద వ మ | గ రి స రి ||
స ర సి జ భ - వ సు ర | వ తి వం - | ది త వ ద ||

స ని ధ ధ స స రి | గ ద వ మ | గ రి స రి ||
పు ర హ ర ను త పా | లి త త్యా గ | రా - జ - ||

గ వ ద సా స ని ద ద | సా - - | - - - - ||
రా - మ రా మ - రా - | మా - - | - - - - ||

**అవతారిక :**

శ్రీ కీర్తనము నందు పంచనద పురమున వెలసిన ధర్మాంబికను కొనియాడుచూ "ఈ తల్లి వైభవమును చూచి తరించుటకు పుణ్యవంతులైన వారికేగాక యెవరికి దొరకును? చంద్రవదనలగు భామినులు అమ్మవారి బిరుదులను అడుగడుగునకు పట్టుచున్నారు. దేవ వనితల వంటి వారగు ఆటవెలదులు తమ నాట్యమును ప్రదర్శించు చున్నారు. పసిడిపువ్వుల వర్షములు దేవతలు కురిపించు చున్నారు తడబడుచూ దండముల నిడుచున్నారు. అమ్మవారు భక్తులను, ఆశ్రితులను కడగంటి వీక్షణములతో కటాక్షించు చున్నది. ఆమె చిరునవ్వు తొణికిసలాడు చున్నది. నవరత్నములతో కూర్చిన హారములు కదలాడుచున్నవి. గౌరవమయ మూర్తి యగు ఆమెను సనకసనందనాదులు కీర్తించుచున్నారు నారదాదు లామె గుణ గణములను గానము చేయుచున్నారు. ఆమె సరిగంచు చీరగట్టి శుకరాజును కేలబూని తన శుక్రవారపు కొలువు శోభను ఇనుమడింప జేయుచున్నది. తరుణారుణ వదన కమలినియగు ఆమె కరుణారస పూరిత దృష్టులతో నున్నది. పంచనద పురీశ్వరుడగు త్యాగరాజుని యిల్లాలగు ఆమె ధగ ధగ మెరయు కంకణాది యితర భూషణములను ధరించి శోభతో మెరయుచు కొలువున్న విధము చూచుటకా విధి శక్రాదులకుగూడ తరమా?" అని అయ్యవారు కొనియాడుచున్నారు.

శ్యామలాంబ యగు అమ్మవారిని కీర్తించుటకు యమునాకల్యాణి రాగమును అయ్యవారెన్నుకొనుటలో నల్లనిదియగు యమున, నీలఘనవర్ణుడగు కృష్ణపరమాత్ముడు అయ్యవారికి జ్ఞాపకమునకు వచ్చిరేమో ననిపించుచున్నది.

### యమునాకల్యాణి — రూపకం

ప. విధి శక్రాదులకు దొరకునా ఇటువంటి స
న్నిధి వేడుక జూతాము రారె ॥వి॥

అ. ప. సుధీజనరతుకి ధర్మాంబుధికాయి సేవజూడ ! ॥వి॥

చ. ఉడుపతి ముఖులెల్ల వరుసగా బిరుదులను బట్టి
అడుగడుగు జయ జయమనగా యావేల్పుల వెల
పడుచులు నిజనాట్యమాడగా సమయమున బ
సిడి సుమవర్షము గురియగ వడి వడిగా సురకోటులు
తడబడ భూమిని దండము విడగా నం
తోషముననను కడకంటిని జూచు సొగసు ! ॥వి॥

2 శ్రీ రమణిని జూచి ఉల్కగ నవరత్నాల
హారపు సరులల్లాడగ ఆ మొలక నగవు
గౌరవ మంతటను మెఱయగ నావేళ సనక
నారదాదులెల్ల పొగడగా శ్రీరమ నను
బూని పరిగ చీరకాంతి మెఱయగా శృం
గారి కొలువుండు శుక్రవారపు సొగసెల్ల జూడ ||వి||

3. తరుణారుణవదన కమలిని అత్యంతమైన
కరుణారస పూర్ణ నేత్రిని శ్రీ పంచనద
పురమున నెలకొన్న తల్లిని శ్రీ త్యా
గరాజ పరిపాలిని సర్వరూపిణి
శరణాగతవత్సలిని వరమణులు ధగ ధగయని
మెఱయు కంకణయుతకర పరదేవిని సేవింప ||వి||

ప. - స నీ ద దా పా - మ || గ గ మ రి రి స ||
- వి ధి శ - క్రా - - || దు ల కు దొ ర కు ||

పా స ని ధా సా || రి గా రి గ పా ద ||
నా ఇ - టు వం || టి స న్ని ధి - - ||

దా సా - ని ద ద || స రి గా రి రి పా ||
వే - - - డు క || చూ - - - - - ||

స ని ద రి స ని దా పా || గ ప దా ని ద ప మ గ రి గ ప ద రి ||
తా - - - - - - ము || రా - - - - - - - - రే - - - ||

- స నీ ద దా పా - మ || గ గ మ రి రి స || సా - - - - ||
- వి ధి శ - క్రా - - || దు లకు దొ రకు || నా - - - - ||

అ.ప. - సా స ని దా స స || రి గ గ రి రి ||
- సు ధీ - - జ న || ర క్ష కా - ధ ||

స ని ద స రి గ రి స ని ద ద || ప మ గ రి గ ప ద ||
రా త్రిం - - - బు - - వి - గా యి || పే - - వ ళా - ధ ||

- స ని ద దా పా - మ || గ గ మ రి రి స || సా - - - - ||
- వి ధి శ - క్రా - - || దు ల కు దొ ర కు || నా - - - - ||

చ. - ప ప పా పా ప మ || గ ప దా స ని దా ప మ ||
- త రు ణా రు ణ - || వ ద న క - మ లి - ||

ప ద ప మ గా రి || స ని ధా ప రి గ ||
ని - - - అ త్యం || త - మై - - న ||

గ ప దా ద ద || ప ద సా స ని దా దా ప మ ||
క రు ణా ర స || పూ - - ర్ణ - నే త్రి - - ||

గ మ రి - - || గ ప దా ని ద పా ||
ని రం - - - || పం - చ - న ద ||

దా స ని ద ద పా || గ ప దా ని ద ప మ గా రి ||
పు ర - ము - న || నె - - - - ల - - - ||

స ని ధా సా రి || గ రి గ ప దా పా ||
కొ - - - న్న || రం - - - - క్యా ||

గ గా గ గ రి || గ ప ద ని దా ||
గ రా జ వ రి || పా - - లి ని ||

ప మ గ ప ద ప ద || సా - - - - ||
ప - - ర్వ రూ - పి || ణి - - - - ||

స ని దా పా రి రి || గ రి స రి గా రి ||
శ - ర ణా గ త || వ - త్స - లి ని ||

ద స రి గ రి సా || స ని ద ప ద ద స స ||
వ ర మ ణు - లు || ధ - గ - ధ గ య ని ||

స రి గ మ గ రి స రి స ని దా || ప ద స రి గ రి స ని ద ద ||
మె ర ర - యు - శం - - - శ || [illegible] - [illegible] యు - శ - శ శ ||

ప మ గ మ దా ని ద ప మ గ రి || స రి గ ప ద స రి గ రి స ని దా ||
ప - ర - దే - - - - వి ని || సే - - విం - - - - - - ప ||

- స నీ ద దా పా - మ || గ గ మ రి రి స || సా - - - - ||
- వి ధి శ - బ్రా - - || దు ల కు దొ ర కు || వా - - - - ||

అవతారిక :

'ప్రహ్లాద భక్తవిజయము'ను యక్షగానము నందలిదియగు యీ కీర్తనము నందు "హిరణ్యకసిపునిచే సముద్రమున త్రోయబడిన ప్రహ్లాదుని ప్రేమ, భక్తి, వాత్సల్యములతో సాగరరాజు తనకౌగిటచేర్చి ముద్దాడి యెత్తుకొని తీరమునకు కొనివచ్చి, ఏనుగుపై నెక్కించి దేవతలు పుష్పవర్షములు కురియించుచుండగా, భేరీ మృదంగాది వాద్యములు మ్రోయుచుండగా, రంభాద్యప్సరసలు నాట్యగానములతో కొనియాడుచుండగా, మందరధరుడైన మాధవునకు భక్తుడైన ప్రహ్లాదకుమారుడు నావలెనే హరికి అత్యంత ప్రియమైనవాడుగదా' అని తన హృదయము నందు హరికి మ్రొక్కులిడుకొనుచూ వచ్చుచున్నాడు". అని అయ్యవారు శ్రీహరికి మామయై, ఆదిలక్ష్మికి కన్నతండ్రియై, దేవతలకు అమృతదాతయై కామధేను కల్పవృక్షాదులకు పుట్టినిల్లై యొప్పుచుండెడి సాగరరాజుని రాకను కొనియాడుచున్నారు.

యమునాకల్యాణి - రూపకం

ప. సాగరుండు వెడలె నిదో సారెకు గనరారె ! ॥సా॥

అ. ప. బాగుగ ప్రహ్లాదునివర యోగిని గౌగిటజేర్చి ! ॥సా॥

చ. మందరధరు డానంద కందుడు తన హృదయార
విందమున నెలకొన్న సౌందర్యములను దలచుచు ! ॥సా॥

2. వారణములపై భేరీవాద్యంబులు మ్రోయగ సుర
వార స్త్రీలు నాట్యపు వరుసల జూచుచు వేడ్కగ ! ॥సా॥

3. రాజిల్లిన శ్రీ త్యాగరాజ సఖుని మనసార
బూజించుచు నుండు దనుజ రాజకుమార సహితుడై ! ॥సా॥

ప. గా । గ పా ప మ || గ ప । దా సీ ని ద ప పా - ||
సా । గ రుం డు - || వె డ । లె ని - దో - - - ||

గా గ మ । రి రి స రి || సా । - గ మ రి ||
సా - - । రెకు గ న || రా । - రె - - ||

2. గ ప । ద సా స ని || ప ద స ని || ద ద పా ||
సా - । గ రుం డు - || వె - డ - || లె ని దో ||

గ ప దా । పా ప మ గ మ గ రి || సా గ రి । స గ మ రి ||
సా - - । రె కు - గ - న - || రా - - । - రె - - ||

గా । గ పా ప మ || గ ప దా । పా - - ||
సా । గ రుం డు - || వె - డ । లె - - ||

అ. ప. పా । ప ప ద ప || దా । సీ స స స ||
బా । గు గ ప్ర - || హ్లా । దు ని వ ర ||

స రి గా । రీ స స ని దా || ప ద స ని । ద ప ప మ గ రి ||
యో - - । గి ని గా - - || గి - ట - । చే - - - రి - ||

గ ప దా । రి రి స రి || సా । సా - - ||
సా - - । రెకు గ న || రా । రా - - ||

చ. గా । పా ద ప || ద స రీ గ రీ । సా - ని ద ద ||
రా । తి ల్లి న || శ్రీ - - - - । ల్యా - - - గ ||

ప మ గా । గ ద పా ప మ గా || గ రి స రి । గ ప దా పా ||
రా - - । జ - స ఖు - వి || మ - న - । సా - - ర

ప మ గా । ప ప ద ప ॥ దా । సి సి సి సి ॥
ఖా - - । ఱిం - చు చు ॥ నుం । డు ద ను జ ॥

సి రి గా । రి స స ని దా ॥ ప ద స ని । ద ప ప మ గ రి ॥
రా - - । జ కు మా - - ॥ ర - స - । హి - తు - డై - ॥

గ ప ద స । రి గ రి స ని ద దా ॥ ప ద స ని । ద ద పా ॥
సా - - - । గ - రుం - - - డు ॥ వె - డ - । లె ని దో ॥

గ ప దా । పా ప మ గా గ రి ॥ స ని ధా । సా - - ॥
సా - - । రె - కు గ న - ॥ రా - - । రే - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "హరినామ స్మరణచేయుచూ భక్తిపారవశ్యమున తాళగతుల ననుసరించి యడుగులు గజ్జెలసవ్వడితో నిండుగ అందముగ వేయుచూ, నడుములకు మంచి ఉత్తరీయములను బిగించి కట్టుకొని తంబుర మీటుచూ శ్రీహరినామ సంకీర్తనములను స్వరముతో రాగతాళములతో గానముచేయుచూ, కృష్ణార్పణమని ఉంఛవృత్తికై వెడలిన హరిదాసులను గని ఆనందమాయె దయాళో! వీరు "చక్కని హరికి చిక్కితిమి. యాతని నామమే దిక్క"ని జాజులు హరిపై జల్లుచు త్యాగరాజ నుతునిపై కీర్తనములు పాడుచున్నారు. తమ సర్వస్వమూ ఆ హరికే కైంకర్యమును చేసుకొన్న వీరు ధన్యులు." అని అయ్యవారు హరిదాసులను గని యానంద పారవశ్యముతో స్తుతి చేయుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనములలోని దగు ఒక ద్విధాతుక రచన.

యమునాకళ్యాణి - ఆది

ప. హరిదాసులు వెడలే ముచ్చటగని ఆనందమాయె దయాళో! ॥హ॥

చ. హరిగోవింద నరహరి రామకృష్ణయని
వరుసగ నామము కరుణతో జేయుచు ! ॥హ॥

౨. సంగతిగాను మృదంగ ఘోషములచే
బొంగుచు వీధుల కేగుచు మెఱయుచు! ॥హ॥

౩. చక్కని హరిచే జిక్కితిమని మది
జొక్కుచు నామమె దిక్కని పొగడుచు! ॥హ॥

౪. దిట్టముగా నడుకట్టుతో నడుగులు
బెట్టుచు తాళముబట్టి గల్ గలనగ ! ॥హ॥

౫. జ్ఞానముతో రామధ్యానముతో మంచి
గానముతో మేను దాన మొసంగుచు ! ॥హ॥

౬. రాజ రాజునిపై జాజులు చల్లుచు
రాజిల్లుచు త్యాగరాజునితో గూడి ! ॥హ॥

ప. - గ గా గ మా రి రి స స | స ని ధా సా | రి రి గ రి ||
- హ రి దా - సు లు వె డ | లే - - ము | చ్చ ట గ ని ||

- గ పా ద స ని ద ద పా - మ | గ రి గా | గ గ రి స ని ధ స ని
- ఆ - నం - - - ద మూ - - | యె ద యా | లో - - - - - - -

అ. రి గ సా పా మ ప మ గ రి గ రి | స ని ధా సా | రి రి గ రి ||
- హ రి దా - సు - లు - వె డ | లే - - ము | చ్చ ట గ ని ||

- గ పా ద స ని ద ద ప ద ప మ | గ మ గ రి ప మ గ రి |
- ఆ - నం - - - ద మూ - - - | యె - ద - యా - - - |

స ని ధా స ని రి ||
లో - - - - - ||

- గ మా రి - రి రి సా | - - - - | - - - - ||
- హ రి దా - సు లు - | - - - - | - - - - ||

చ. - స ని దా సా స స స స | స ని రీ సా స ని | ద ద ప ప ||
- హ - రి గో విం ద న ర | హ - రి రా మ - | కృ ష్ణ య ని ||

- ప మ గా ప ప దా దా ని ద ప ప | ప మ ప మ మ గ మ గ |
- వ - ర న గ నా - - - మ ము | క - రు - ణ - తో - |

గ రి గ రి స ని రీ ||
జే - - - యు - చు ||

- గ మా రి - రి రి సా | - - - - | - - - - ||
- హ రి దా - సు లు - | - - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "నిన్నుగాన రుచి తెలిసినవాడవని నమ్మి సంగీతముతో పూజించు చుంటిని. కుశలవ జనకుడవైన శ్రీరామచంద్రా! నీకు ఆత్మగౌరవము (మానము), తనవాడను యభిమానము లేవా? నిన్ను శరణని నీ బలమును శంకించుచు రవి తనయుడగు సుగ్రీవుడు ప్రతినలుసేయగా నీకు రోసమువచ్చి వాలి సంహారమునుచేసి కిష్కింధను సుగ్రీవున కిచ్చితివి. అట్టివాడవగు నీ దాసుడను నేను అని నాయందు అభిమానవమును జూపవయ్యా!" అని రామచంద్రుని నిష్ఠూరములాడుచూ అయ్యవారు ప్రార్థించు చున్నారు.

ఇందు అయ్యవారు ఒక విచిత్రమగు సంఘటనను ఎత్తిచూపి "నీవు నిర్మోహివి గనుకనే గర్భవతియగు సీతమ్మను సహితము అడవులకు పంపి లోకనిందను పోగొట్టుకుంటివి న్యాయము, ధర్మము, నీవలె పాటించిన దొరయేడీ?" అని చెప్పుటకు కుశలవుల ప్రసంగమును ఉదహరించుకున్నారు. తిరిగి గానరుచి తెలియువాడని యనుటలో 'కుశలవుల గానమువిని ముగ్ధుడవైనావే!" అని ఉత్తరరామచరిత్ర యందలి విషయములను మనసు నందుంచుకొని అయ్యవారు యీ రచన చెప్పినట్లు తోచుచున్నది.

రాగ లక్షణము :

హమ్మీరు యిప్పటి వాడుక ప్రకారము 65 వ మేళమగు కల్యాణిజన్యము. సంపూర్ణ సంపూర్ణముగా శాస్త్రకారులు చెప్పియున్నారు. కొన్ని స్వరసంచారములను తెలుసుకొనినచో యీ రాగము ప్రస్ఫుటముగా తెలియగలదు ఇది భాషాంగము, దేశీయము. దీనిని ఉత్తర దేశస్థులు హమ్మీర్, హమీర్ కల్యాణి అని యందురు

'ప మ గ మ దా' అనునప్పుడు 'గ మ దా' యందు శుద్ధమధ్యమము పలుకు చున్నది. "ద ని స రి స - ద ద ప - ప మ గ మ - రి స" ఇందు 'గ మ' యనునప్పుడు 'శు - మ' పలుకుచున్నది. ఇందుగల రచనలు అభ్యసించి సద్గురువులవలన రాగ రహస్యములను తెలుసుకొన వలసి యున్నది. మేళకర్తల యావిర్భావమునకు పూర్వమునుండి వాడుక యందున్న యిట్టి రాగములకు ఆరోహణావరోహణములు, జన్య జనకములు అంత స్పష్టముగా నుండవన నది విజ్ఞులకు విదితమే.

అయ్యవారు, ముత్తుస్వామి దీక్షితులవారు ఇందు కొన్ని రచనలు చెప్పియున్నారు. కాని వీరికి పూర్వులైన వాగ్గేయకారుల రచనలు కనబడుటలేదు. గనుక దీనిని ఔత్తరాహుల సంప్రదాయము నుండి గ్రహించి యెక్కువ కాలము కాలేదని తోచుచున్నది.

ఆరోహణ : స రి గ మ ప గ మ ద ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స అనుకొనవచ్చును.

### హమ్మీరు కల్యాణి - ఆది

ప. మానము లేదా తన వాడని యతి ! ॥మా॥

అ. ప. కానమురా నీవలె నిర్మోహిని
గాన రుచి తెలియు కుశలవ జనక ! ॥మా॥

చ. నీ సుఖము నను రవితనయుడు నిన్ను
కానలు జిక్కగ రోసముతో సిం
హాస నాధిపతి జేసిన నీకు
దాసుడైన త్యాగరాజ కరార్చిత ! ॥మా॥

ప. - - గా - ని ద పా - మ | గ మ రి రి | సా - - ||
- - మా - న - ము - - | లే - - - | దా - - ||

- - సా - ని రి స నీ సా | పా - ప మ | ని ద పా ప మ గ మ ||
- - త - - - - - - న | వా - డ - | ని - - య - - - ||

2. రి గా - ని ద పా - మ | గ మ రి రి | సా - - ||
తి మా - న - ము - - | లే - - - | దా - - ||

- - సా - ని రి స నీ సా | స ని స రి ని ద దా | పా - మ గ మ ||
- - త - - - - - - న | వా - - - - - - డ | ని - - య - ||

రి గ మ గ ని ద పా | మ ప ద ని స ద ప మ | గ మ రి సా ||
తి మా - - న - ము | లే - - - - - - - - | - - - రా ||

అ.ప. - - సా - సి సా | ద ని సి ని ద పా మ | గ మా గ పా - మ ||

- - శా - న ము | రా - - - - - - - | నీ - - - - - ||

ప ప ద ని ప ద ని సి ని | సా - - | స ని రి స ని దా ప ||

వ లె ని - - ర్మో - - హి | ని - - | - - - - - - - ||

మ ప ద ని సా - గ రి సా | స రి ని ని స దా | ద ని ప ప ద ని స ||

- - - - గా - న - రు | చి - - తె - - | లి - - యు - - - ||

ని స ద ని రి సా స ని దా ద ప | గ మా గ మ పా మ |

- - - కు - శ ల - - వ - | జ - - న - - |

మ ప ద ని స ద ప మ ||

క - - - - - - - ||

- - గా - ని ద పా - మ | గ మ రి రి | సా - - ||

- - మా - న - ము - - | లే - - - | దా - - ||

చ. - - గా - మ ప ప పా | పా పా | - ప పా ||

- - ని - - - న ము | ఖ ము | - న ను ||

- - ప ని ద ద స ద ద పా - మ | గ మా గ మ పా మ | గ మా గ రి ||

- - ర - - వి - - త న - - | యు - - - - - | డు - - ని ||

సా గా - ని ద పా - మ | గా ప మ మ రి - | - రి సా ||

న్న శా - స - లు - - | వి - - - - - | - ల్క గ ||

- - గ గ మ ప పా | ప ప మ స ద | ని సా ని ద ప పా ||

- - రో - - స ము | తో - - - - | - - - సిం - - ||

స ద నీ సా - సఁ సా । ద ని స ని ద పా మ । గ మా గ పా - మ ॥
- - - హా - స నా । ధి - - - - - - । వ - - శి - - ॥

పా ద ని ప ద ని సఁ ని । సా - - । సఁ ని రిఁ సఁ ని దా ప ॥
చే సి - - న - - - । సి - - । - - - - కు - - ॥

మ ప ద ని సా - గఁ రిఁ సా । సఁ రిఁ నీ ని సఁ దా । ద నీ ప ప ద ని స ॥
- - - - దా - సు - డై । న - - - - - । ళ్యా - - గ - - - ॥

నీ సఁ ద ని రిఁ సా సఁ ని దా ద ప । గ మా గ మ పా మ । మ ప ద ని సఁ ద ప మ
రా - - జ - - - - - - - । క - - రా - - । ర్పి - - - - - - -

గ మ రి గ మ గ సఁ ని దా । పా - మ గ మ । రి సా ॥
త - - మా - - న - ము । లే - - - - । - దా ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "ఓ శ్రీరామచంద్రా! నీకు పేదలు, ప్రభువులు, అను భేదము లేదుకదా. నిన్ను నమ్మిన భక్తులైన వారియందు సమదృష్టితో నీవు కరుణ జూపెడి వాడవని నీకు బిరుదుగదా. నీ దాసాను దాసుడనై యున్న నాయందు కృపా కటాక్షమును జూపక పరివారిలో నన్ను చౌకచేయుట న్యాయమా? నా కష్టములన్నియు పూర్వకర్మ ఫలము అనియెదవు. నీ భక్తుడనైన నన్ను లోకులు కించపరచు చుండగా నీకు రోసము రాదాయె! నన్ను ఊరడించుటకు చల్లనివాక్కునైనను పలుకవాయె నావంటి దాసులను ఎందరినో, వారి వారి కర్మబంధములను పోగొట్టి బ్రోచితివని వినియుంటిని. నాయందు నీకు కృప కలుగదా?" అని అయ్యవారు శ్రీరామభద్రునితో మొరబెట్టుకొను చున్నారు.

హమ్మీర్ కల్యాణి - ఆది

ప. నీ దాసాను దాసుడ నని పేరే యేమి ఫలము! ॥నీ॥

అ. ప. పేద దాసులందు నీకు ప్రేమ లేకపోయె! ॥నీ॥

చ. పరివారిలో నన్ను చౌక జేసితివి గాని
కరుణించలేక నీదు కర్మమనేవు గాని
రోసము లేశము లేదాయె రుచిర వాక్కులు పోయె
దాసుల బ్రోచితివట త్యాగరాజు ఇలలో! ॥నీ॥

ప. సా - ని దా ద ప పా మ ప ప | మా - గ ప ప | ప మ పా ప ద నీ ||
నీ - - దా పా - - - - ను | దా - - - సు | ద - - వ - ని ||

2. స ని రి స ని స దా మ ప ద ని స ద పా | మా - గ ప ప | ప మ పా ప ద నీ ||
నీ - - - దా - - సా - - - - - - ను | దా - - - సు | ద - - వ - ని ||

3. స ని రి స ని స ద ని స దా - ప ప | ప మ ద పా మ గ మ |
నీ - - - - - - దా - - సా - - ను | దా - - - - - సు - |

గ పా ప మ ప ద ని ||
- ద - వ - ని - ||

4. స ని రి స ని స ద ని స రి ని స ద ప | ప మ ద ప మ ప గ మ |
నీ - - - - - - దా - - - - సా - - ను | దా - - - - - - సు - |

గ పా ప మ ప ద ని ||
- ద - వ - ని - ||

5. ద ని స ద ని స ద ని సా రి స ని స ద ప | ప మ గ మ ద ద |
నీ - - - - - - దా - - - - సా - - ను | దా - - - - - సు |

ప మ పా మ ప ద ని ||
ద - - వ - ని - ||

6. రి రి నీ స స దా ని ని పా ని ద పా | ని ద ప ద ప మ ప మ |
నీ - - దా - - సా - - - - - ను | దా - - - - - - - సు - |

గ మ గా మ ప ద ని ||
ద - - వ - ని - ||

7. రి̇ గ రి̇ ని రి̇ ని ని స̇ దా ద ని పా | ని ద ప ద ప మ ప మ |
నీ - - దా - - సా - - - - - మ | దా - - - - - సు - |

గ మ గా మ ప ద ని ||
డ - - న - ని - ||

8. ని రి̇ గ రి̇ ద ని రి ని ప ద ని స̇ ద ప | మా ప ద ప మ గ మ గ మ |
నీ - - - దా - - - సా - - - - ను | దా - - - - - - - ను - |

దా మ ప ద ని ||
డ న - ని - ||

9 గ రి̇ స̇ ని రి̇ స̇ ని ద స̇ ని ద ప ని ద ప మ | గ మ దా ద ని స̇ రి̇ |
నీ - - - దా - - - సా - - - ను - - - | దా - - సు - - - |

ని స̇ దా మ ప ద ని ||
- - డ న - ని - ||

10. స̇ ని ద ప మ ప ద ని స̇ రి̇ ని స̇ ద ని పా | మ ప ద ని స̇ ని ద ప |
నీ - - - దా - - - సా - - - - - - ను | దా - - - - - - సు - |

మ పా మ గ మ రి స ||
డ - - న - ని - ||

పా స̇ ని దా ని స̇ రి̇ || గ మ రి గ మ | దా మ ప ద ని ||
పే రే - - - - - - || మి - - ఫ - | ల ము - - - ||

స̇ గ రి̇ స̇ ని స̇ ద ని స̇ రి̇ ని స̇ ద ప | పా - మ గ మ | ని ద పా ||
నీ - - - - - - దా - - - సా - - ను | దా - - సు డ | న - ని ||

1\. ప. - ని స దా ని స రి స | స రి సా | దా ని సా ||
- వే - ద దా - సు - | లం - దు | ని - కు ||

స రి ని ని స దా ద ని దా ప మ పా | గ మా గ పా | మ ప ద ని ||
ప్రే - - మ - - తే - - క - - | పో - - - | యె - - - ||

2\. ద ప మ ప గ మ దా ద ని స రి ని స దా | ని స గా గ మ రి |
వే - - - ద - - దా - - - సు - - | లం - - దు - - |

స ని రి సా ||
ని - - కు ||

గ రి స ని దా రి స ని ద పా ద ప మ ప | గ మ గ మ దా |
ప్రే - - - మ తే - - - - క - - - | పో - - - - |

ని ని పా మ ప ద ని ||
యె - - - - - - ||

స గ రి స ని స ద ని స రి ని స ద ప | పా - మ గ మ | ని ద పా ||
నీ - - - - - దా - - - సా - - ను | దా - - సు డ | న - ని ||

చ. - ని ద పా పా పా - మ | గ మా గ పా | - - పా ||
- స రి హా రి లో - - | న - - - | - - న్న ||

- ప పా పా - మ గ మ | రి సా | రి గ మ పా ||
- చౌ క చే - - సి - | తి వి | గా ని - - ||

- గ మ పా పా - మ ప మ గ మ | రి సా | ని స ధ ని సా ||
- క రు ణిం చ - - తే - - - | క వి | - - - - డు ||

- స్ సరి రి రి మ | పా మ ప ద ని | స ద పా || స ద పా ||
- క - ర్మ ము నే - | వు గా - - - | - - వ || - - ని ||

- గ మ దా ద ప పా - మ | గ మ రి | పా సా ||
- రో - స ము - తే - - | శ ము తే | దా యె ||

- ధ్ స రి రి స రి | మ ప ద ని సా | దా పా ||
- రు చి ర వా - - | క్కు - లు - - | పో యె ||

- ని స దా ని స రి స | స రి సా | ద ని సా ||
- వా - సు - ల - శ్రో - | చి - త | వ - ట ||

స రి ని ని స దా ద ని పా ప మ పా | గ మా గ పా | మ ప ద ని ||
క్యా - - గ - - రా - - - - - | జ - - ల | తో - - - - ||

ప గ రి స ని స ద ని స రి ని స ద ప | పా - మ గ మ | ని ద పా ||
నీ - - - - - దా - - - సా - - ను | దా - - సు డ | న - ని ||

**అవతారిక :**

ఇందు అయ్యవారు విశ్వామిత్రుని యాగమును రక్షించినవాటి శ్రీరాముని తలచు కొనుచూ "ఎవరు రా మాకు దిక్కు, రాజాధిరాజువైన నీవే విగువుచేసితే ఎవరితో మొరలిడు కొందుము. శ్రీరామచంద్రా ! నీ దయరాదా ! నాతో ఒకసారి పలుకరాదా ? నీకిది మరియాదా? లేక పరాకా? నాకడకు రాక నన్నేచుట న్యాయమా ? నీకాశించినయ్యా ఓ రాకాశశివదనా! నీవే కదా మాకు పుణ్యలోకమవు. ఓ లక్ష్మీపతీ! శత్రువులకు భయంకరుడవగు నీవు మావంటి వారిని రక్షింపకుండుట తగునా" అని అయ్యవారు అనుప్రాసాలంకార శోభితములగు చక్కని మాటలతో శ్రీరామచంద్రుని వేడుకొను చున్నారు.

**రాగ లక్షణము :**

మోహన ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు కల్యాణిజన్యముగా చెప్పుకొనవలసి యున్నది.

**ఆరోహణ :** స రి గ ప ద సే

**అవరోహణ :** సే ద ప గ రి స

ఈ రాగము వేంకటమఖి కాలమునాటికే భాషా గమువలె శోపజేయునట్లు పాడెడి యొక అలవాటు ప్రారంభమై యుండినట్లు కనబడుచున్నది. కాని మహానుభావులైన క్షేత్రజ్ఞుల వారి పదముల యందు అట్టి సందర్భములు కానరావు. ఇప్పుడు 'స దా' యనునపుడు కించిత్ కాకలి నిషాదమును, 'ప గా' అనునప్పుడు కించిత్ ప్రతిమధ్యమమును 'పరిగా' యనునప్పుడు గాంధారము నందు శుద్ధమధ్యమచ్ఛాయలును వచ్చునట్లు పాడుచున్నారు. ధాతుస్వరములతో కూడిన రాగముల యందు నిషిద్ధములైన స్వరముల ఛాయలు వినబడునట్లు పాడినచో సంగీత సంప్రదాయములకు విలువలే నశించిపోవును. దీనిని దృష్టియందుకొనియే కాబోలు, అయ్యవారు తమ శంకరాభరణ రాగము నందలి కీర్తన 'స్వరరాగ సుధారసయుత' యందు "కోలాహల సప్తస్వరముల గృహముల గురుతే మోక్షమురా" అనియు జగన్మోహిని రాగమునందు 'శోభిల్లు సప్తస్వర సుందరుల భజింపవె మనసా' యనియు చెప్పుకొన్నారు. నిజమునకు శ్రవ్యవిద్య యగు సంగీతమును వ్రాయుట యను దిగ్బ ధమునందు బిగించుటయే తప్పు. కాని మానవుని జ్ఞాపక శక్తి కొంత పరిమితము గదా. వ్రాసినది చూచి సంప్రదాయములను మనసు నందుంచుకొని పలుకుట, పలికించుట యనునవి సుమారు వంద సంవత్సరముల నుండి వాడుకలోనికి వచ్చినవి. కనుక యిట్టి నియమములను మనము పాటించి మన తరువాతి తరములవారికి అందించవలసిన గురుతరమగు బాధ్యత మనయందు మనపూర్వులు వుంచియున్నారను విషయమును మనము మరువరాదు.

## మోహన - త్రిపుట

ప. ఎవరురా నిను వినా గతి మాకు ! ॥ఎ॥

అ. ప. సవన రక్షక నిత్యోత్సవ సీతాపతి ! ॥ఎ॥

చ. రాదా నాదుపై నీదయ విన
రాదా మురవైరి గాదా దయజల్క
రాదా యిది మరియాదా నాతో
వాద మానే భేదమా మాకు ! ॥ఎ॥

2. రాక నన్నేచ న్యాయమా ప
రాకా నేనంటే హేయమా రామా
రాకా శశిముఖ నీ కాసించితివి
సాకుమా పుణ్యశ్లోకమా మాకు ! ॥ఎ॥

3. శ్రీ శారి గణా రాతివి నా
దాశా తెలియక బోతివి అప
గే శార్చిత పాలితేశా నవ
కాశమా స్వప్రకాశమా మాకు ! ॥ఎ॥

4 రాజా విగు నీకేలరా త్యాగ
రాజార్చిత కాశజాలరా
ఈ జాలము సేయ రాజా ప్రోవ సం
కోచమా సురభూజమా మాకు! ॥ఎ॥

వ. - గ వ | దా సా || సా ద ద రి సి | ద వ వ ద ||
- ఎ వ | రు రా || ని - ను - - | వి - నా - ||

2. - గ వ | దా సా || సా ద ద రి సి | ద వ వ ద ||
- ఎ వ | రు రా || ని - ను - - | వి - నా - ||

వ గా | రి గ వ ద సా || పా గ గ ద వ | గ రి సా ||
- గ | శి - - - - || మా - - - - | కు - - ||

3. రి గ వ | ద సి రి గ సా || సా ద ద రి సి | ద వ వ ద ||
- ఎ వ | రు - - - రా || ని - ను - - | వి - నా - ||

వ గా | రి గ వ ద సా || పా గ గ ద వ | గ రి సా ||
- గ | శి - - - - || మా - - - - | కు - - ||

4. రి గ వ | ద సి రి గ సా || సా ద ద రి సి | ద వ వ ద ||
- ఎ వ | రు - - - రా || ని - ను - - | వి - నా - ||

రి గా | రి గ వ ద సి రి గ రి || సి ద రి సి రి స | ద వ గ వ ద వ గ రి ||
- గ | శి - - - - - - - || మా - - - - - | కు - - - - - - - ||

5. వ రి గ వ | దా గ రి సా | సి ద రి సి రి సి | ద వ వ ద ||
- - ఎ వ | రు - - రా | ని - - ను - - | వి - నా - ||

వ గా | రి గ వ ద సి రి గ వ || గ రి గ రి సి ద | రి సి రి సి ద వ గ రి ||
- గ | శి - - - - - - - || మా - - - - - | కు - - - - - - - ||

వ రి గ వ | దా గ రి సా || - - - | - - - - ||
- - ఎ వ | రు - - రా || - - - | - - - - ||

అ. ప. - - దద | రి గ రి గ || రి సా రి గా | సా సా ||
- - సన | న - ర - || హ - క - | విశ్వో ||

- దా | ని రి గ రి ద స రి స || పద ని ద గ ప | ద ప ద ప గ రి గ రి
- త్స | వ - - - సీ - - - || తా - - - - - - | వ - - - తి - - - |

2. స రి గ ప ద ద | గ రి రి గ సా || సా రి గా ప | గ రి గ రి సా ||
- - - - సన | న - - - ర || హ - క - | ని - - - శ్వో ||

- దా | గ రి గ రి సా || ద ని రి స | ద ప దా ||
- త్స | వ - - - సీ || తా - - - | వ - తి ||

స ద రి స ద ప | ద ప గ ప ద ప గ రి ||
మా - - - - - | కు - - - - - - - ||

స రి గ ప | దా గ రి సా || - - - | - - - - ||
- - ఎవ | రు - - రా || - - - | - - - - ||

చ. - - ప గ | రి గ గా || - గ రి | రి గ పా ||
- - రా - | దా - - || - నా - | దు - పై ||

- ప గ | గా ద ప ప ద || ప గ ప | గ రి స ధ ||
- నీ - | దు - - ద - || - య - | వి - వ - ||

పా ప గ | రి గ గా || రి గా పా - | పా ద ప ప గ ||
- రా - | దా - - || మా - ర - | వై రి - - - ||

- గా | ద ద ప గ || ప గ రి | పా - - ||
- గా | ద ద - య || - జ - | ల్లు - - ||

- - ప ద | సా - - || స రి గ రి ని ని ద | ద ని రి గ ||
- - రా - | దా - - || యి - ది - - - - | మ - రి - ||

- గ రి | గ ప గ రి || సా - | ద ప దా ||
- యా - | - - దా - || నా - | తో - - ||

- సా | ని ధ ద ప || గ ప ద రి సా | గా గా ద ప ||
- వా | ద - మ - || నే - - - - | నే ద - - ||

గ రి సా | రి గ ప ద స రి గ ప || గ రి గ రి ప ద | రి ని ద ప ద ప గ రి ||
మా - - | - - - - - - - - || మా - - - - - | కు - - - - - - - ||

స రి గ ప | దా గ రి సా || - - - | - - - - ||
- - ఱ వ | రు - - రా || - - - | - - - - ||

**అవతారిక :**

మహావిద్వాంసులగు వాలాజీపేట వెంకటరమణ భాగవతులు శ్రీరామ పంచాయతన చిత్రపటమును తలపై నిడుకొని కాలినడకను తిరువయ్యారుకు విచ్చేసి అయ్యవారికి సాష్టాంగ వందనాదులు గావించి యా చిత్రమును సమర్పించినారట. అందు నీలమేఘశ్యాము డగు శ్రీరామచంద్రుని సీతాసహితునిగా చిత్రించియున్నారట. ఉరమున ముత్యపుసరులు, కరమున శరచాపములు, గల ఆ వనజనయనుని చిత్రపటమును జూచి "నాయందు కరుణగలిగి నాకు నీ మోమును జూచెడి యాశ మనసున గలిగినదని తెలిసి నన్నుపాలింప నడచి వచ్చితివా నా ప్రాణనాథా!" అని అయ్యవారు ఈ రచనను పాడుకొన్నారని అను కృతముగా నొక యితి హాసము వినవచ్చుచున్నది. తరువాత యీ వాలాజీపేట వెంకటరమణ భాగవతులు అయ్యవారి శిష్యులలో అగ్రగణ్యులై నేటికిని మనము వినుచున్న అయ్యవారి రచన లనేకములకు సంగీత సాహిత్యములను భద్రపరచి శిష్యప్రశిష్యుల ద్వారా నిలబెట్టియుంచినారని చెప్పుకొందురు మా గురువులుకూడ ఈ విషయమును ధృవపరచినారు.

మోహన - ఆది

ప. నను పాలింప నడచి వచ్చితివో నా ప్రాణనాథ ॥న॥

అ. ప. వనజనయన మోమును జూచుట జీ
వనమని నెనరున మనసు మర్మము దెలిసి ! ॥న॥

చ. సురపతి నీలమణి నిభ తనువుతో
ఉరమున ముత్యపుసరుల చయముతో
కరమున శరకోదండ కాంతితో
ధరణి తనయతో త్యాగరాజార్చిత ! ॥న॥

౧. - - గ పా గ రి స । సా - - । - - స ధ ॥
- - న ను పా - - । లిం - - । - - - - ॥

ఫా - - - ధ స రి । గా గా । గ రి రీ గ రి ॥
వ - - - న డ చి । వ చ్చి । తి - వో - - ॥

2 స రి గ గ ద పా గ రి స । సా - - । - - స ధ ॥
- - న ను - - పా - - । లిం - - । - - - - ॥

ఫా - - - ధ స రి । గా గా । గ రి రీ గ రి ॥
వ - - - న డ చి । వ చ్చి । తి - వో - - ॥

3. స రి గ గ ద పా గ రి స । స రి గ ప గ రి । స ధ ధా ॥
- - న ను - - పా - - । లిం - - - - - । - - - ॥

ఫా - - - ధ స రి । గా గా । గ రి రీ గ రి ॥
వ - - - న డ చి । వ చ్చి । తి - వో - - ॥

4. - - గ ద ప ద ప గ రి స । స రి గ ప గ రి గ రి । స రి గ రి స ధ స ధ ॥
- - న ను - - - పా - - । లిం - - - - - - - । - - - - - - - - ॥

ఫా - - - ధ స రి । గా గా । గ రి రీ గ రి ॥
వ - - - న డ చి । వ చ్చి । తి - వో - - ॥

5. స రి గ ప ద సా ద ప గ రి సా । స రి గ ప గ రి గ రి । స రి గ రి స ధ స ధ ॥
- - న ను - - పా - - - - । లిం - - - - - - - । - - - - - - - - ॥

పా - - - ధ స రి । గా గా । గ రి రీ గ రి ॥
వ - - - న డ చి । వ చ్చి । తి - వో - - ॥

1. స రి గ మ ద ని ని | సా రి ని దా ని ద | పా ఢ మ గ రి ||
- - నా - ప్రా - ణ | నా - - - - - | థా - - - - ||

2. స రి గ మ ద ని ని | ని రీ గా రి ని | ద మ గ రి ||
- - నా - ప్రా - ణ | నా - - - - | థా - - - ||

3. స రి గ మ ద ని ని | ని రి గ ని గ రి సా | ద మ గ రి ||
- - నా - ప్రా - ణ | నా - - - - - - - | థా - - - ||

4. స రి గ మ ద ని ని | ని రి గ రి ద ని రి ని | మ ద ని ద గ మ ద మ ||
- - నా - ప్రా - ణ | నా - - - - - - - - | థా - - - - - - - - ||

గ రి స రి గ ఢ మ ని ద మ | రి ని ద మ | గ రి స ఢ ||
- - - - న ను - పా - - | లిం - - - | - - - - ||

ఫా - - - ఢ స రి | గా గా | గ రి రి గ రి ||
పా - - - న డచి | వ చ్చి | తి - నో - - ||

స రి గ పా గ రి | పా - రి ఢ | పా - - ||
- - న ను పా - | లిం - - | పా - - ||

అ. ప. - - - గ గ మ దా | పా పా - ద | సా - - ||
- - - వ న జ వ | య న - - | నీ - - ||

- - సా - రి గ రి సా | ని ద రి ని | ఢ మ ని ద ||
- - మో - - - ము జూ | చు - - - | చే - - - ||

2. ద ద మ గ గ మ దా | పా పా - ద | సా రి ని రి గ ||
- - - వ న జ వ | య న - - | నీ - - - - ||

రి స రి గ ప గ రి సా | స ద రి స | ద ప ప ద ||
- మో - - - - ము జూ | చు - - - | చే - - - ||

3. ద ద ప గ గ ప దా | పా పా - ద | సా రి గ రి గ ||
- - - వ న జ న | య న - - | నీ - - - - ||

రి స రి గ ప గ రి సా రి గ | రి స దా స రి | స ద పా ద స ||
- మో - - - - ము జూ - - | - - చు - - | - - చే - - ||

4. ద ద ప గ గ ప దా | పా పా - ద | స రి స రి గా ||
- - - వ న జ న | య న - - | నీ - - - - ||

గ రి స రి గ ప గ రి సా | స రి గ రి ద స రి స | ప ద స ద గ ప ద మ ||
- - మో - - - - ము జూ | చు - - - - - - - | చే - - - నా - - - ||

1. ప ద ప గ గ గ గా | గా గ రి | రి గ పా - గ ||
జీ - - వ న ము ని | నె న - | రు - న - - ||

పా - ద సా స ద ద రి స ద | పా పా - గ | గ ద పా గ రి ||
నా - - - మ - న - - సు | మ ర్మ - - | ము - - తె లి ||

2. ప పా - గ గ గ గ గా | గా గ రి | రి గ పా - గ ||
ని జీ - - వ న ము ని | నె న - | రు - న - - ||

ప ద స రి గ రి స రి గ సా - ప ద | స పా - గ ప ద స | ద ప గ రి గ రి ||
నా - - - - - మ - - న - సు - | - మ - ర్మ - - - | ము - - - తె లి ||

స రి గ పా గ రి | పా - - | - - ప ధ ||
సి - న మ పా - | లిం - - | - - - - ||

ఫా - - - ధ ప రి | గా గా | గ రి రీ గ రి ||
ప - - - న ద చి | వ చ్చి | తి - వో - - ||

ప రి గ పా గ రీ | పా రి ధ | పా - - ||
- - వ ను పా - | లిం - - | ప - - ||

చ. - - - ద ప ద పా | ప గ ద ప | దా ద ప ||
- - - సు ర వ తి | నీ - - - | ల - - ||

పా - గ ప ద సా | పా ద స ద ప | గ రి సా - రి గ ||
- - మ ణి ని భ | త - - ను | వు - తో - - - ||

రీ - గ ప ద సా | సా రి స దా స ద | పా ద ప గా ప గ ||
- - యు ర ము న | ము - - - - - | త్య - - పు - - ||

రీ గ రి ప రి గ సా - స ధ సా | రి రీ | గా ద ప గ రి ||
- - - న - - రు - ల - చ | య ము | తో - - - - ||

1. సా - గ గ ప దా | సా సా - ద | సా - - ||
- - క ర ము న | శ ర - - | కో - - ||

- - సా - రి గ రి సా | స ద రి స | ద ప ప ద ||
- - దం - - - ద శాం | తి - - - | తో - - - ||

2. ద ద ప గ గ ప దా | సా సా - ద | సా రి గ రి గ ||
- - - క ర ము న | శ ర - - | కో - - - - ||

రి స రి గ ప గ రి సా | స ద రి స | ద ప ప ద ||
- దం - - - - ద శాం | తి - - - | తో - - - ||

3. ద ద ప గ గ ప దా | సా సా - ద | సా రి గ రి గ ||
- - - క ర ము వ | శ ర - - | కో - - - - ||

రి స రి గ ప గ రి సా రి గ | రి స దా స రి | స ద పా ద స ||
- దం - - - - ద శాం - - | - - లి - - | - - తో - - ||

4. ద ద ప గ గ ప దా | సా సా - ద | స రి స రి గా ||
- - - క ర ము న | క ర - - | తో - - - - ||

గ రి స రి గ ప గ రి సా | స రి గ రి ద స రి స | ప ద స ద గ ప ద ప ||
- - దం - - - - | ద శాం | లి - - - - - - - | తో - - - - - - ||

1. ప ద ప గ గ గ గా | గా గ రి | రి గ పా - గ ||
- - - ధ ర ణి త | న య - | తో - - - - ||

పా - ద సా స ద ద రి స ద | పా పా - గ | గ ద పా గ రి ||
- - - - త్యా - - - - గ | రా జా - - | - - - - రి - ||

2. ప రి గ గ గ గా | గా గ రి | రి గ పా - గ ||
త - ధ ర ణి త | న య - | తో - - - - ||

ప ద స రి గ రి స రి గ సా - ప ద | స పా - గ ప ద స | ద ప గ రి గ రి ||
- - - - - - త్యా - - - - గ - | రా - - జా - - - | రి - - - త - ||

ప రి గ పా గ రి | సా - - | - - స ధ ||
- - వ ను పా - | లిం - - | - - - - ||

పా - - - ధ స రి | గా గా | గ రి రి గ రి ||
వ - - - న ద చి | వ చ్చి | లి - వో - - ||

స రి గ పా గ రి | సా రి ధ | సా - - ||
- - వ ను పా - | లిం - - | వ - - |||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు భక్తపరాధీనుడవై నీవు తిరుగుచునే యున్నావు. నా హృదయ మను భవనమున కొంత విశ్రమింపగా రాదా! నీవు భవుడవు. ఈశ్వరునిచేతను, కమలభవుడగు బ్రహ్మచేతను కీర్తింపబడుచున్నావు. సమయమునకు నీకు భక్తులు నైవేద్యముల నీయకుండుటచే బడలియున్నావేమో కదా! కరిరాజును రక్షించుటకు సర్వమును వదలి మాతల్లి లక్ష్మీదేవి చేలాంచలమైనను వదలక పరుగిడి పోయినావే! ఆ బడలికదీర, సీతమ్మను రక్షించుటకై యలనాడు అరణ్యముల యందు సంచరించి సముద్రమును దాటి రాక్షస సంహారమును చేసిన బడలికదీర, భక్తుల భవములను దీర్చెడివాడవగు నీవు నావంటి వారిని పూరడించుటకు పలికిన బడలికదీర, నీ భక్తుడనగు నా కీర్తిని ప్రబలము చేయుటయందు నీకు కలిగిన బడలికదీర పవ్వళింపవే" అని శ్రీరామచంద్రుని తల్లి తనబిడ్డలను లాలించెడి విధముగా తనస్వామికి యుపచారములు చేయుచున్నారు.

ఈ కీర్తనము నందలి కొన్ని సందర్భములు అన్వయమునకు వచ్చుటలేదు ఇది బహుళ ప్రచారము నందుగల అయ్యవారి రచనలలో నొకటి. ఇందు ఏయే ఇతిహాసములను మనసు నందుంచుకొని అయ్యవారు చెప్పుకొన్నారో తెలియుటలేదు. భాష తెలియనివారి యజ్ఞానము వలన వాక్యము లేవైన మారిపోయినవో యేమో తెలియరాకున్నది.

మోహన - ఆది

ప. భవనుత నా హృదయమున రమింపుము బడలికదీర ! ॥భ॥

అ. ప. భవతారక నాతో బహు పల్కిన బడలికదీర కమల సం ! ॥భ॥

చ. పవనసుతప్రియ తనకై తిరిగిన బడలిక దీర
భవనము జేరి నన్ను వెలపించిన బడలికదీర కమల సం! ॥భ॥

2. వరమగు నైవేద్యములను సేయని బడలికదీర
పరవశక పరిపోయి నట్టాడిన బడలికదీర కమల సం ! ॥భ॥

3. ప్రబలచేసి నను బ్రోచె నముకొన్న బడలికదీర
ప్రభు నీవు త్యాగరాజునికి బడలికదీర కమలసం ! ॥భ॥

ప. గ గ రి రి స రి గా గ రి సా | స రి - స ధా | సా రి రి ||
భ వ ను త నా - - హృ - ద | య ము - న ర | మిం పు ము ||

౨. గ పా - గ రి ప రి గ ప గ రి సా | స రి - స ధా | సా రి రి ||
భ వ - ను త నా - - - హృ - ద | య ము - న ర | మిం పు ము ||

౩. గ ద ప ద ప గ రి ప రి గ ప గ రి స | స రి - స ధా | సా రి రి ||
భ వ - - ను త - నా - - - హృ - ద | య ము - న ర | మిం పు ము ||

౪. ప గ ప ద ద ప గ రి గ రి ప గ ప గ రి స | ప ధ గ రి గ రి స ధ | సా రి రి ||
భ - వ - - ను త - నా - - - - హృ ద - | య - ము - - న ర - | మిం పు ము ||

౫. గ ప ద సా ద ప గ రి గ రి ప గ ప గ రి స | స ధ గ రి గ రి స ధ | సా రి రి ||
భ - వ - ను - త - నా - - - - హృ ద - | య - ము - - న ర - | మిం పు ము ||

1. గ గ ప ప గ ప దా ప ద ప ప | గా - రి రి | స రి ప రి ||
బ డ లి క దీ - - - - - - | ర - - - | రా - - మా ||

౨. గ గ ప ప గ ప ద స ద ద ప ప | గా - రి రి | ద పా ప గ రి స రి ||
బ డ లి క దీ - - - - - - - - | ర - - - | రా - - మ - - - ||

౩. గ గ ప ప ద ద ని ని రి రి గ గ | రి రి ని ని ద ద ప ప | ని దా ప గ రి స రి ||
బ డ లి క దీ - - - - - - - | ర - - - - - - - | రా - - మ - - - ||
||భ||

ఆ.ప. ద ద పా ద ప గ రి ప గ రి స | స గ రి గ పా ప గ | పా ప ప ||
భ వ తా ర - క - నా - - - | తో - - - బా గ - | ప ల్కి న ||

౨. ద ద పా ద ని ద ప గా ప ద ప గ రి గ ప గ రి | స గ రి గ పా ప గ | పా ప ప ||
భ వ తా - - - - ర - - క - నా - - - - | తో - - - బా గ - | ప ల్కి న ||

3\. గ రి̇ స̇ రి̇ స̇ ద స̇ ద ప ద ప గ ప గ రి స | స గ రి గ ప గ ప ద |
భ - - వ - - తా - - ర క - నా - - - | తో - - - డా - గ - |

స̇ ద సా̇ స̇ స̇ ||
వ - - చ్చి న ||

4\. రి̇ గ̇ ప̇ గ̇ రి సా రి̇ గ̇ రి̇ స̇ దా స̇ రి స̇ ద ప గ రి స |
భ - - వ - తా - - - - ర - - క - నా - - - |

ప గ రి గ ప గ ప ద | స̇ ద రి స̇ రి̇ రి̇ ||
తో - - - డా - గ - | వ - - - చ్చి న ||

గ̇ ప̇ గ̇ గ̇ రి̇ రి̇ స̇ స̇ రి̇ స̇ ద ప గ ప ద స̇ | సా̇ - - | స̇ ద రి̇ ప̇ || రి̇ రి̇
ఐ - ద - రి - క - ది - - - - - - - - | ర - - | - - - - || రామ

5\. గ̇ ప̇ గ̇ గ̇ రి̇ రి̇ స స̇ రి̇ స̇ ద ప గ ప ద స̇ | సా̇ రి̇ స̇ ద ప |
ఐ - ద - రి - క - ది - - - - - - - - | ర క - మ - |

స̇ ద ప గ ద ప గ రి ||
అ - - - సం - - - || ||భవ||

చ. ప ప ప ప ద ప గ ద ప గ రి̇ | గ ద ప ద ప గ ద ప | ద గ ద ద ప గ రి గ ||
ప్ర బ ల జేసి - - - - నను | ప్రో - - - చే - - - | - న - మ - కొ - న్న ||

ద ద ప ప గ గ రి రి స ధ స రి గ ప ద స̇ | దా పా | పా ద స̇ ద స̇ ద ప ||
ఐ - ద - రి - క - ది - - - - - - - - | ర - | - - - - - రామ ||

ప గ ప గ స̇ ద సా స̇ రి̇ గ రి̇ గ̇ స̇ రి̇ | గ̇ ప̇ గ̇ గ̇ రి̇ రి̇ స̇ రి̇ |
ప్ర - భు - నీ - - వు - - - - త్యా - | గ - రా - - - జ - |

గ̇ ద స̇ రి̇ ద ని ప ద ||
- ను - - త - - - ||

గ గ రి రి స స రి స ద ఎ స ద ప గ రి స | ప రి గ ప రి గ ప ద |
ఐ - డ - లి - క - - - శి - - - - - | ర - - - క - మ - |

రి సా ద పా గ రి ||
ల - - - నం - || ||౯||

చిట్టస్వరము :

గా ప గ రి ప రి | గ రి ప ధ | పా ధ ప ||
రి రి రి గా గ గ | పా గ ద | పా గ రి ||

గ ప ద సా ప ద స | రి గ స రి | గ రి స ద ||
ప ద గ రి స సా ప | పా గ ప | రి గ స రి || ||౧౦||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "రామావతారుడవైన నీవు అవతరించిననాడు నీ యందలి ప్రేమ, భక్తిగలిగిన ఇంద్రాది దేవతలు నరవానర మృగ పక్షిజాతుల యందుద్భవించి నిన్ను కొలిచి తరించిరటగాదా! చంద్రుని యందమును, చల్లదనమును మించిన సౌందర్యముగల నీ మోమును నా కొకసారి చూపరాదా! నీ యందే యనురాగమును పెంచుకొని నీకు దాసుడనై యుంటిని. ఓ మోహనరామా! ముద్దుగ నాతో నొకమాట పల్కరాదా" అని అయ్యవారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు

మోహన - ఆది

ప. మోహనరామ ముఖజిత సోమ ముద్దుగ బల్కుమా ! ॥మో॥

అ. ప. మోహనరామ మొదటి దైవమా
మోహము నీపై మొనసి యున్నదిరా ! ॥మో॥

చ. ధర మనుజావతార మహిమ విని
సురకిన్నర కింపురుష విద్యాధర
సురపతి విధి విభాకర చంద్రాదులు
కరగుచు ప్రేమతో
వరమృగపక్షి వానర తనువులచే
గిరిని వెలయు సీతావర చిరకాలము
గుణితప్రక మైమఱచి సేవించిరి
వరత్యాగరాజ వరదాఖిల జగన్ ! ॥మో॥

ప. - - స స ధ స రి | గా - - | - - గ రి ||
- - మో - - హ న | రా - - | - - మ - ||

2. రి పా రి స స ధ సా రి | గా పా | - - గ రి ||
- మో - - - - హ న | రా - | - - మ - ||

3. రి పా రి స స ధ సా రి | గా పా | - - గ ప ||
- మో - - - - హ - | రా - | - - మ - ||

గ రి రి గ ప ద సా | ద సి ద ప | గ ప గ రి ||
- - - ము ఖ జి త | సో - - - | - - మ - ||

4. ప రి పా రి స స ధ సా రి | గా పా | - - గ ప ||
- - మో - - - - హ న | రా - | - - మ - ||

గ రి రి గ ప ద సా | పా ద సి ద ప | ప గ ద ప గ రి ||
- - - ము ఖ జి త | సో - - - - | - - - - మ - ||

5 రి సి రి పా రి స స ధ సా రి || స రి గ ప ద సా - | పా ద సి ద ప ||
- - - మో - - - - హ న || రా - - - - - - | - - - మ - ||

గ రి రి గ ప ద సా | సా రి సి ధా సి ద | పా ద ప గా ప గ ||
- - - ము ఖ జి త | సో - - - - - | - - - మ - - ||

6 రి గ రి సా రి స స ధ సా రి | స రి గ ప ద సా - | పా ద సి ద ప ||
- - - మో - - - - హ న | రా - - - - - - | - - - - మ - ||

గ రి రి గ ప ద సా | సి రి గ రి ద సి రి సి | ప ద సి ప గ ప ద మ |
- - - ము ఖ జి త | సో - - - - - - - | - - - - మ - - - |

ద ప గ రి సా రి ప ని ధ సా రి | గా - - | గ రి గా ద ప ||
- - - - ము - - - - - ద్దుగా | బ - - | - - ల్కు - - ||

గ రీ - సా - - స రి గ ప | ద పా - - - | పా ద స ద ప గ రి ||
మ - - - - - - - - - - - | - - - - - | - - - - - - - ||

స రి గా రి స స ధా - స రీ | గా రీ | సా - - ||
- - - మో - హ - - హా న | రా - | మా - - ||

అ. ప. - - దా - ద దా | దా ద ప | ప ద ద ప ప గ ||
- - మో - హ - | రా - - | మ - - - - - ||

ప గ గ ప ద స రీ | గా సా - రీ | గ రీ రీ ||
- - - మొ ద టి దై | - - - - | - వ ము ||

2. రీ స రి ప స దా - ద ద ప | పా ద స ద ప | ప ద ద ప ప గ ||
- - మో - - - - హా న - | రా - - - - | మ - - - - - ||

ప గ గ ప ద స రీ | గా సా - రీ | గ రీ రీ ||
- - - మొ ద టి దై | - - - - | - వ మా ||

3. రీ స రీ స స దా - ద ద ప | ప ద ప ద సా | ప ద రి స ద ప ||
- - మో - - - - హా న - | రా - - - - | మ - - - - - ||

ద ప ప గ ప గ ప ద స రీ | గా సా - రీ | గ రీ రీ ||
- - - - - - - మొ ద టి దై | - - - - - | - వ మా ||

1 రీ ప గ రీ గ సా | స ద రీ స | ద ప ప ద ||
- - మో - హా ము | ని - - - | పై - - - ||

ద ద ద రీ సా - ద వ గ | పా ద స ద వ | గ వ గ రి ||
- - మొ - న - సియు - | న్న - - ది - | రా - - - ||

2 స రి గ రీ గ సా | స రి గ రి ద స రి స | ద వ దా ||
- - మో - హ ము | నీ - - - - - - - | పై - - ||

ద ద ద రీ సా - ద వ గ | పా ద స ద వ | గ వ గ రి ||
- - మొ - న - సియు - | న్న - - ది - | రా - - - ||

8. స రి గ రీ గ సా | స రి గ రి ద స రి స | వ ద స ద వ ద స రి ||
- - మో - హ ము | నీ - - - - - - - | పై - - - - - - - ||

గా గ రి స రి స ద స ద వ ద వ గ | పా ద స ద వ | ద వ గ రి
- మొ - - న - - సి - - యు - - | న్న - - ది - | రా - - -

స రి రి వ స ధా - స రి | గా రి | సా - - ||
- - మో - - - - హ న | రా - | మా - - ||

చ. - - ప పా ప పా | ప గ ద వ దా | - - ద వ ||
- - ధ ర మ ను | జా - - - - | - - వ - ||

దా పా - ద స ద పా | గా పా ద స | ద వ గ రి ||
- శా - - - ర మ | హి మ - - | వి - వి - ||

రి గ ద పా ద వ | వ గ ద ట | గ వ గ రి ||
- మ ర కి - - | న్న - ర - | కిం - - - ||

సా పా రి ప స ధ సా రి । గా సా - రి । గ రి గా ॥
- పు రు - - - ష వి । ద్యా - - - । - ధ ర ॥

- - గ పా గ పా । గ ప ద ని । - ద పా ॥
- - సు ర వ తి । వి - ధి - । - వి ధా ॥

- - ద సా ద పా । గా పా ద ని । ద ప గ రి ॥
- - శ ర చం - । ద్రా - - - । - - దు - ॥

రి గ ద పా గ ప గ రి । స ధ స రి । గా ద ప గ రి ॥
లు శ - ర గు - చు - । ప్రే - - - । ము - - - - ॥

సా ద పా ద గా । ప గ ద ప । గ ప గ రి ॥
లో వ ర మృ గ । వ - - - । హ - - - ॥

రి స ధా స రి । గా పా - రి । గ రి గా ॥
- వా - న ర । త ను - - । పుం చే ॥

- - గ పా ద సా । సా రి స ద ప । ప గ ద ప ద ప గ రి ॥
- - గి రి ని వె । ల - - యు - । పీ - - - - - - - ॥

సా స ధా ప రి । గా ద ప పా । గ రి - సా ॥
శా వ ర చి ర । కా ల - - । ము - - - ॥

- - ద ద పా - - । ప ద ప ద పా । పా ద ని ద ప ॥
- - గు రి త - - । వ్ప - శ - - । - - - మై - ॥

గా ప దా ప రి । గ రి సా - రి । గ రి రి ॥
- మ ర చి సే । విం - - - - । - చ రే ॥

- - గ రి గా రి । సా - ద । ద ప దా ॥
- - వ ర ణ్యా గ । రా - - । - ఆ - ॥

- - రి సా ద పా । పా ద సి ద ప । గ ప గ రి ॥
- - వ ర దా - । ఇ - - - - । ల - - - ॥

స రి రి స స ధా - స రి । గా రి । సా - - ॥
జ గ న్మో - - - - మ న । రా - । మా - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "ఓ శ్రీరామచంద్రా! నీపై భక్తిచే కీర్తనలను పాడు చున్నాను. నాతో మాటలాడరాదా! నా పరివారగు భక్తులయందు నన్ను కించపరచక నా కరము బట్టరాదా! నీపై యాస పడుచున్న నాయాస తీర్చుకున్న నీకేమి వచ్చునురా. దయతో నన్ను రక్షించినచో నీ గొప్పదనమున కేమైన తక్కువా? నీకు హితులైన భక్తులతో నేను జతగూడక వేరుంటినా? మున్ను నీవు రక్షించిన భక్తులను కొలిచిన విధముగనే నేనును కొలుచుటలేదా! ఏల నన్ను చూచి చూడకుండునట్లున్నావు. బ్రోచి బ్రోవకయున్నావు. జగముల యందంతటను నిండియున్న ఓ సరోజనయనా. నీదయ రాకున్నచో యీ జన్మము నాకేల. బ్రతుకనేల" అని అయ్యవారు శ్రీరామచంద్రునితో మొఱబెట్టుకొనుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనముల యందలి ఒకరచన.

మోహన - చాపు

ప. రామ రామ రామ రామా యనినంత
రాజపు జూపేలరా ఓ రామ! ॥రా॥

చ. ఏటి జన్మమిది ఏటికి బ్రతుకు రామ
ఏ మెంచుకొన్నావో ఓ రామ! ॥రా॥

2 ఆటలైన నాదుపాటల వినుచు
మాటలాడవెందుకో ఓ రామ! ॥రా॥

3. పరివారిలో నన్ను గరుణజూచి వాదు
కరము బట్టవెదుకో ఓ రామ! ॥రా॥

4. ఆసగొన్న వాదు గాసి దీర్పలేక
వాసియేమి కల్గెనో ఓ రామ! ॥రా॥

5 దయతో నను శేషశయన ఇందజిలోన
నయము సేయ దక్కువా ఓ రామ! ॥రా॥

6. పతితపావన నీకు హితులైన వారి
జతగూడక పోతినా ఓ రామ! ||రా||

7. వాటి భక్తులు నీకేటివావులో కొంత
పాటి లేకపోయెనా ఓ రామ! ||రా||

8. అలనాడు నీవారు గొలిచినటుల నాడు
తలపు గాకపోయెనా ఓ రామ! ||రా||

9. బ్రోచి బ్రోవకను జూచి జూడకను
తలపు గాకపోయెనా ఓ రామ! ||రా||

10. ఓ జగదవన సరోజ నయన త్యాగ
రాజ రక్షక సుగుణ ఓ రామ! ||రా||

ప. - - స రి | గా గా || - గ రి | గా ద ప గ రి సా ||
- - రా - | మ రా || - మ - | రా - - మా - - ||

స స రి గ | రి స స ధ సా || సా రి గా స | రి రి ||
య ని - - | నం - - - త || రా - - - | జ పు ||

ప గ ద ప ద ప | గ రి స రి గ || సా - | - - - - ||
మా - - - - - | వే - - - ల || రా - | - - - - ||

రి గ ప ద స రి | గ రి స ద || ప గ ప ద స | ద ప గ రి ||
ఓ - - - - - | - - - - || రా - - - - | మా - - - || ||రా||

చ. - - ద | దా దా || - ద స | ప ద పా ||
- - ఏ | టి జ || - న్మ - | మి - ది ||

ప ద స | ద ప ప గ || ప ప ద | సా స ప ||
ఏ - - | టి - కి - || బ్ర తు కు | రా రా ము ||

- - ద | గ రి రి స || సా రి గా - | రి స సా ద ప ||
- - ఏ | మొ - ము - || కొ - - - | న్నా - - వో - ||

రి గ ప ద స రి | గ రి స ద || ప గ ప ద స | ద ప గ రి ||
టి - - - - - | - - - - || రా - - - - | మ - - - ||

పా - | - - - - ||
- - | - - - - || ||రా||

చ.10. - - ద | దా దా || - ద స | ప ద పా ||
- - టి | జ గ || - ద - | వ - న ||

ప ద స | ద ప ప గ || ప ప ద | సా సా ||
న రో - | జ - న - || య న - | త్యా గ ||

- - ద | గ రి రి స || సా రి గా - | రి స సా ద ప ||
- - రా | జ - ర - || క్ష - క - | సు - గు ణ - ||

రి గ ప ద స రి | గ రి స ద || ప గ ప ద స | ద ప గ రి ||
టి - - - - - | - - - - || రా - - - - | మ - - - ||

పా - | - - - - ||
- - | - - - - || ||రా||

అవతారిక :

శ్రీ కీర్తనము నందు కలిమానవులు గట్టిరాళ్లచే యిళ్లను గట్టుకొని మితిమీరిన పరిజనులను పెంచుకొని చుట్టుకుండెడి చట్టాలకు, వారి పరివారములకు వచ్చిపోయెడి అతిధి అభ్యాగతులకు పొట్టలు నింపుచు, తమపొట్టకై పాటుపడుచూ, పెంచిన దేహములను చూచు కొనుచూ, సంచులలో కట్టి దాచియుంచిన ధనములను చూచుకొనుచూ దానిని దాచిన పెట్టెలను కాపాడుకొనుచూ కాలము గడుపుచున్నారు. ఇతరుల ధనములను తమవిగా చేసుకొనుటకు కల్లలాడుచున్నారు. ధనమదాంధులగు వీరు పల్లవాధరులగు స్త్రీలకొరకై కుక్కపిల్లవలె వెంబడించుచూ, తిరిగి తిరిగి రోగములను అంటపెట్టుకొని దుష్కర్మములను పెంచుకొని ఇహమున జనులెల్లరు దూరుచుండగా, పరము దూరమై పోవుచుండగా, భూమి యందు పుట్టుట, చచ్చుటతప్ప వేరేమియు తెలియకున్నారు. వీరికి వంచకులను అనుసరించుట యందు యటమట కలుగుచుండును. దానిని సైరించలేరు పరికదా, సంచిత కర్మములని తెలుసుకొని, సంపదలు మంచునందు ప్రతిఫలించు చిత్రముల వంటివని తెలుసుకొని వానిని రోసి, త్యాగరాజు భజించెడి తారకనాముని నమ్మి స్తుతించు చుండెడి వారిని జూచి పరిహాసించెడి కలి నరులు వారి బాగును యెందుకో తెలియలేకున్నారు." అని అయ్యవారు కలియుగము నందలి జనుల కల్మష జీవనములను, జ్ఞానవిహీనతను, అందగాడగు శ్రీరామచంద్రునికి విన్నవించుకొను చున్నారు.

మోహన - ఆది

ప. ఎందుకో బాగ తెలియదు ! ॥ఎం॥

అ. ప. అందగాడ శ్రీరామ యీతను
వస్థిరమని ఈ కలిమానవుల ॥ఎం॥

చ. గట్టిగ రాళ్లను గట్టిన గృహముల
మట్టు మితము లేనట్టి పరిజనులు
చుట్టుకొన్న నిజచుట్టాల కొరుల
పట్టుల కతిథులకు
బెట్టలేక తమపొట్ట సాకు కొ
న్నట్టి దేహముల రట్టునంచులను
గట్టిన ధనముల పెట్టెలతోడను
బెట్టి పొయ్యే మట్టు కనుంగొని ! ॥ఎం॥

2. కల్లలాడి కడుపువల్లము నింపుట
చెల్లవారి ధనమెల్ల తేర్చుకొని
పల్లవాధరుల నెల్ల గని కునక
పిల్లులవలె దిరిగి
ఒళ్ల రోగములు కొల్లగా దగల
దొల్లి పైకములు మెల్లజార జను
లెల్లదూఱ బరమెల్లజార భువి
మళ్లీ బుట్టి ఫలమెల్ల గనుంగొని । ॥ఎం॥

3. పంచకుల ననుసరించిన యలమట
ఇంచుకైన సైరించలేక తమ
సంచిత కర్మము లంచుదెలిసి వే
తెంచు వారలను జూచి
మంచువలె ప్రతిఫలించే సంపద
లంచు గోరకను మంచి త్యాగరా
జాచితముగ బూజించి మతించు ప్ర
పంచవాథుని భజించుదామనుచు । ॥ఎం॥

ప. - గ సా సా ద ప । ద ప ప గ । ప ద సా ॥
- ఎం దు కో జా - । గ - తె లి । య - దు ॥

2. రి గ సా సా స ద రి స । ద ప ద ప ప గ । ప ద ప ద సా ॥
- ఎం దు కో జా - - - । గ - తె - లి - । య - దు - - ॥

3. రి గ సా సా ని ద రి స । ద ప స ద ప గ ద ప । గ రి సా రి గ ప ద ॥
- ఎం దు కో జా - - - । గ - - - తె - లి - । య - - దు - - - ॥

స రి గ సా సా ద ప । ద గ రి సా । - - - - ॥
- - ఎం దు కో - - । - - - - । - - - - ॥

అ.ప. - ప గ ప పా ప ద ప | రా సా | స రి స రి గా ||
- అం - ద గా ద (శ్రీ) - | రా మ | యా - త - ను ||

- గ రి గ పా గ రి సా | ద ప గ రి | ప రి గ ప దా ||
- వ - స్థి ర మ ని తు | క లి మా - | న వు లు - - ||

2. ప ప ద సా పా ద స ద ప గ రి స రి | గ ప దా ప ద | ప ద స రి గ రి ||
- అం - ద గా - - - - ద - (శ్రీ) - | రా - - - మ | యా - - - త ను ||

- గ పా గ రి స ద స రి | ద స ప ద | గ ప రి గ ప ద ||
- వ - స్థి ర మ ని తు - | క లి మా - | న వు లు - - - ||

3. స ప ద ప ద రి స ద ప ద ప గ రి | గ ప దా ప ద | స రి గా రి రి ||
- అం ద గా - - - ద - (శ్రీ) - - - | రా - - - మ | యా - - త ను ||

గా గ ప గ రి స స స రి గ రి | ద స రి స ప ద స ద |
వ - - స్థి ర మ ని తు - - - | క - లి - మా - - - |

గ ప ద ప రి గ ప ద ||
న - వు - లు - - - ||

స రి గ సా సా - - | - - - - | - - - - ||
- - ఎం దు కో - - | - - - - | - - - - ||

చ. గా ద ప ద గ ద ప గ ప గ రి ప ధ స రి | స ధ ధ గ రి రి గ ద |
పం చ శు ల న సు స రిం - చి న య ల ము టు | శం - మ లై - న లై - |

ద ప ప గా రి స ధ ||
రిం - చ తే శ త మ ||

ప రి గ గ రి గ ప ప గ ప ద ప ద సి దా । ప గ ప ద సి ద ప గ ।
నం - చి త క - ర్మ ము లం - చు తె లి సి వే । తెం - చు వా - ర లను ।

రి ప రి గ పా - - ॥
లా - - - చి - - ॥

గ రి గ ప గ ప ద ప దా సా ప ద స సి । స ద సి రి సి రి గ రి ।
మం - చు వ తె ప్ర తి ఫ లిం చే నం - ప ద । లం - చు గో - ర క ము ।

సి రి గ సా సి సా ॥
మం - చి త్యా గ రా ॥

సి ద ద ద గ రి రి గ ప గ రి గ రి సి సి । ద సి ద ప ధ ప గ రి ।
అం - చి త ము గ వూ జిం - చి ను తిం - చు ప్ర । వం - చ నా - ధు ని క ।

ప గ రి ప గ ప ద సి ॥
జిం - చు దా - మ ను చు ॥

చిట్టస్వరము :

రి గ స రి స దా సి ప ద ప గా ప రి గ । రి సా రి స రి ప ధ ।

ప ఫ ధ ఫ రి ప గ రి ॥

ప గ ద ప సి ద రి స గ రి సి దా రి సి ద । పా సి ద ప గా ప ।

గ రి పా సి ధ రి ॥

సి రి గ సా సా ద ప । ద గ రి సా । - - - - ॥
- - ఎం దు కో - - । - - - - । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నంచు "మూడుమూర్తుల కాదిమూలమవైన ఓ శ్రీరామచంద్రా! నిన్ను తలచినంతనే నా తనువు పులకరించు చున్నది. నీ నామామృత పానమునందలి రుచి వివరింప తరము గాకున్నది. కనులార నిను కనుగొంద మనుకొన్న పారవశ్యముచే కన్నుల నీరు నిండుచున్నది నిన్నాసించెడివేళ ఇతరము లన్నియు తృణములై తోచుచున్నది. నీ పాదము లను కౌగిలించుకొని నంతనే తనువు మరపునకు పోవుచున్నది. నీ చెంతనుండి నంతనే నాకు యితర చింతల బాధలు తొలగుచున్నవి. నీ భక్తి మర్మమును, అవతార సౌందర్యమును తెలియనివారికిని, నీ దయలేనిది కర్మముగానే తోచుచున్నది. మున్ను భూమియందలి భారమును అణచుటకై భూదేవి కోర్కె తీర్చుటకు నీవు యిట్టి సంపూర్ణావతారమును ఎత్తితివో! త్యాగరాజు నీ చెలికాడవగు నీ దయరానివయ్యా! దాశరథీ! నీదయ రానివయ్యా!" అని అయ్యవారు రఘువంశకుల దీపకుడగు శ్రీరామచంద్రుని ఆనందపారవశ్యమున వేడుకొనుచున్నారు

ఇది దివ్యనామ సంకీర్తనముల లోనిదగు ఒకరచన.

మోహన - ఆది

1. దయరానీ దయరానీ దయరానీ దాశరథీ! ॥ద॥
2. వివరింప దరమా రఘువీరానందము! ॥ద॥
3. దలచితే మేనెల్ల బులకరించేని రామ! ॥ద॥
4. కనుగొన్నానందమై కన్నీరు నిండెడిని! ॥ద॥
5. ఆసించువేళ జగమంత తృణమై యేని! ॥ద॥
6. చరణ కౌగిలివేళ చెలగ మైమఱచేని! ॥ద॥
7. చెంతనుండగ నాదు చింతలు తొలగేని! ॥ద॥
8. మర్మహీనుల గూడ కర్మమనవై యేని! ॥ద॥
9. తనకై శ్రీరామావతార మెత్తితివో! ॥ద॥
10. నావంటి దాసుల బ్రోవ వెడలితివో! ॥ద॥
11. మూడుమూర్తుల కాదిమూలము నీవే రామ! ॥ద॥
12. శ్రీ త్యాగరాజుని చెలికాడు నీవే రామ! ॥ద॥

ప. ప గ ప ద సా - - | ద ప ప గ | పా - - ||
దయ రా - నీ - - | దయ రా - | నీ - - ||

గ రి స ధ సా - - | ధ ఫ ధ ధ | సా - - ||
దయ రా - నీ - - | దా - శ ర | థే - - ||

2. ప గ ప ద సా ం రి గ రి స | ద ప ప గ | పా ద స ద ప ||
దయ రా - నీ - - - - | దయ రా - | నీ - - - - ||

గ రి స ధ సా రి గ రి స | ధ ఫ ధ ధ | సా - - ||
దయ రా - నీ - - - - | దా - శ ర | థే - - ||

3. ప గ ప ద స రి గ ప గ రి సా | ద ప ప గ | గ ప ద స ద ప గ రి ||
దయ రా - నీ - - - - - - - | దయ రా - | నీ - - - - - - - - ||

గ రి స ధ స రి గ ప గ రి సా | ధ ఫ ధ ఫ | సా - - ||
దయ దా - నీ - - - - - - - | దా - శ ర | థే - - ||

చ. గ గ ద ప దా - - | ప గ ప ద | సా - - ||
వి వరిం - పా - - | శ - ర - | మే - - ||

ద ద గ రి సా సా | ద ప ద ప | గ రి పా ||
ర ఘు వీ - రా ఆ | నం - - - | ద - ము ||

ప గ ప ద సా - - | - - - - | - - - - ||
దయ రా - నీ - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు సత్యవాక్పరిపాలకుడ వగు నీవు ఒక్కటేమాట యాడెడి వాడవని నమ్మికొని యుంటిని. నా సంకటములను వేగదీర్పరాదా ఓ పంకజవదనా! నీవు సర్వాంతర్యామివి, శంకరునికి ప్రియమైనవాడవు నామది తెలియదా? కరుణాసాగరుడ వగు నీకు సరియగు వేల్పులు గలరా? నీకై మొరబెట్టుచున్న నాపై ఏల యీ వరాకు? భాములు యన్నము వండునపుడు ఒక్క మెతుకుపట్టి చూచి అన్నము ఉడికినదో లేదో తెలుసుకొందురే! అట్లే నా మనసు నెఱిగి నీవు తెలుసుకొనలేవా? గంగా జనకుడవగు ఓ శృంగార శేఖరా! జితరతిరాజరూప! దేవతలకు శత్రువులగు రాక్షసులను దునిమెడివాడా! నీకు మాటి మాటికి దెల్పవలెనా? ముని మానసార్చిత శరణ్యుడవగు రామయ్యా!" అని అయ్యవారు శ్రీరామ చంద్రునికి వినతి సేయుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనములలోని దగు రచన.

మోహన - త్రిపుట

ప. మాటి మాటికి దెల్పవలెనా ముని
మాన సార్చిత చరణ రామయ్య నీతో! ॥మా॥

అ. ప నూటి కొక్కటె మాట చాలదా
నాటి మొదలుకొని సాటిలేని నీతో! ॥మా॥

చ. పంకజ వదనా సరసి వినోదా
సంకటములను వేగమె దీర్పరాదా
శంకరప్రియ సర్వాంతర్యామివి గాదా
ఇంక నామది నీకు దెలియగలేదా! ॥మా॥

2. కరుణాసాగర పరిపూర్ణ నీకు
సరివేల్పులు లేరనుచు నీ వఱకు
మొఱబెట్టిన నాపై యేల వరాకు
వరులు జూతురు భాండమున కొక్క మెతుకు! ॥మా॥

3. శృంగార శేఖర సురవైరి రాజ
భంగసుజన హృత్కుముద శరాజ
మంగళకరరూప జితరతిరాజ
గంగాజనక పాలిత త్యాగరాజ! ॥మా॥

ప. - - గ | పా పా || ప ప ద | ద ద పా ప గ ||

- - మా | టి మా || టి కి - | తె - - ల్ప - ||

ప ప ద | సా - - || ద పా | గ రి స రి ||

వ లె - | నా - - || ము - | ని - - - ||

రి గ | పా పా ద ప || గ రి | సా స ధ ||

- మా | న సా - - || భృ త | చ ర - ||

సా - | - - సా || స రి గ ప ద స | ద ప గ రి ||

[illegible] - | - - రా || మ - - - - - | య్యా - నీ - ||

2 స రి గ | పా పా || ప ద స ద ప గ | పా దా ||

తో - మా | టి మా || టి - - కి - - | తె ల్ప ||

స సా | ద ప గ రి || స రి గా స | రి - - ||

వ లె | నా - - - || ము - - - | ని - - ||

- - గ | ప ద ద ప గ రి || స రి గ సా - | ధ ధ ధా ||

- - మా | న - - - సా - || భృ - - త - | చ - ర ||

సా - | - - స రి గ ప || ద స రి గ సా | ద ప గ రి ||

[illegible] - | - - రా - - - || మ - - - - | య్యా - నీ - ||

3 స రి గ | ద ప ద ప గ రి గ ప || దా రి స రి స | ద ప ద స సా ||

తో - మా | టి - - - మా - - - || టి కి - - - | తె - - - ల్ప ||

గ రి గ రి పా | ద ప ధా || స ద స ద పా | ద ప గ రి సా ||

వ - లె - - | నా - - || ము - - - - | ని - - - - ||

రి గ ప । ద స ద ప గ రి ॥ స రి గ సా - । ద ప దా ॥
- మాన । సా - - - - - ॥ రృ - - త - । చ - ర ॥

సా - । - - స రి గ ప ॥ ద స రి గ సా । రి స ద ప స ద ప గ
ణ - । - - రా - - - ॥ మ - - - య్య । నీ - - - - - - - -

4\. ద ప గ రి గ । ద ప ద ప గ రి గ ప ॥ దా రి స రి స ।
తో - - - మా । టి - - - మా - - - ॥ టి కి - - - ।

ద ప ప గ ప ద స రి ॥
తె - - - ల్ప - - - ॥

గ ప గ గ రి స । రి గ రి రి స స ద ప ॥ ద స ద ద ప గ ।
వ - తె - - - । సా - - - - - - - - ॥ ము - - - - - ।

ద ప గ రి ప గ రి స ॥
ని - - - - - - - ॥

గ రి స ధ సా రి గ । సా స ధ సా ॥ ప రి గ ప ద స । పా ద స ద ప గ రి ॥
- - - - మా - - । న - - సా ॥ రృ - - - త - । చ - - - - ర - ॥

సా - । - - దా ॥ గ రి గ రి స ద । రి స రి స ద ప ద ప ॥
ణ - । - - రా ॥ మ - - - య్య - । నీ - - - - - - - ॥

గ రి స రి గా । పా పా ॥ ప దా ద ప గ । పా - - ॥
తో - - - మా । టి మా ॥ టి - - - - । కి - - ॥

- - ప గ । పా దా ॥ సా - । స రి రి ॥ రి స రి । గా ప గ గ రి ॥
- - నా - । టి కొ ॥ కృ - । టి - - ॥ - మా - । టి - - దా - ॥

రి సా రి గా | రి సి సా ద వ || దా వ ద | దా గ రి రి స ||
ఱ - - - | దా - - - - || - నా - | టి - - మొ - ||

సా ద ద రి స | ద వ దా || ద ప గ వ | ద ని రి గ రి ని సా ||
ద - లు - - | గొ - ని || - - సా - | టి - - - లే - - ||

వ ద రి స రి ని | ద వ ద వ గ రి || స రి గ | పా పా || వ దా ద వ గ | పా - - ||
ని - - - - - | నీ - - - తో - || - - మా | టి మా || టి - - - - | కి - - ||

చ. - - గ | పా పా || పా ద | ద ద వ గ పా || పా గ వ | దా పా ||
- - శృం | గా ర || శే - | ఖ - - - ర || - సుర | వై రి ||

వ గ పా ద స ద వ | ద ప గ రి రి స || పా స ధ | సా రి గ ||
రా - - - - - - | - - - - జ - || - ఠం - | గ ను - ||

గ గ రి సా - || రి రి || రి గ వ | ద ని పా ద ని ద వ ||
జ - - - - || నహృ || - త్కు ము | ద - ర - - - - ||

స గ ద వ ద వ | గ రి సా ||
రా - - - - - | - - జ ||

- - ద | సా సా || స సా రి స స ద | సా రీ ||
- - మం | గ ళ || క ర - - - - | రూ ప ||

స రి గా గ వ | గ రి సా || సా రి స ద ప | వ ద దా ||
జి - - - - | ర - ధి || రా - - - - | జ - - ||

ద వ ద | గ రి రి స || స రి గ సా - | ద వ వ గ ||
- - గం | గా - ఙ న || కా - - పా - | లి - త - ||

వ ద స రి గా | పా సా || గ వ ద స రి సి | ద వ ద వ గ రి గ రి ||
త్యా - - - - | గ - || రా - - - - - | జ - - - - - - - ||

స రి గా గ | పా పా || వ దా ద వ గ | పా - - ||
- - - మా | టి మా || టి - - - - | కి - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "నీవు నన్ను రక్షించుటకు రావేల? దశరథ నృకుమారుడవగు శ్రీరామచంద్రా! నీవు ఫాలలోచనుడగు శివుని హృదయమునందు నిలిచియున్నవాడవు ఆప్త జనులను పరిపాలించెడివాడవు శ్రీసతీలోలుడవగు నీవు కనకచేలుడవు మమ్మేలుటకు మనసేల రాదు, యీ పరాకేలనయ్యా? నీవే గతియని, నీ పదపంకజములను భక్తితో నమ్మి కొలుచుచుంటినిగదా! మన్మథుని జయించినవానికి మిత్రుడవగు నీవు నావద్దకు వచ్చి యనుగ్రహించవే! మునిజనులను పాలించెడి నీ పదభక్తిని కలిగియుండునట్లు చేయవే! నీవు దేవతలకు అధిపతివి. మునుల హృదయముల యందు నిలిచెడివాడవు. వర్షాకాలపు మేఘముల వంటి దేహచ్ఛాయగల నీవు భక్తజనులకు ఆధారుడవు. దురితములనెడి మేఘములకు గాలివంటి వాడవును నీవే! సారహీనమైన సంసారమును నమ్మక, నీయందే మనసు నుంచనేరనైతిని. నన్ను కరుణించి యికనైనను శుభాంగుడవగు పామరజనులకు దూరముగా నుండినట్లు నాయెడ నుండకరారా, రామా!" అని అయ్యావారు సకలలోకాధారుడును, ముని హృదయ కమలముల యందు విహరించు భృంగమువంటి వాడును నగు శ్రీరామచంద్రుని ప్రార్థించు చున్నారు.

మోహన - ఆది

ప. రామా నిను నమ్మినవారము గామా సకలలోకాధి! ॥రా॥

అ ప. పామరజన దూర వరగుణ ఘృణా
పాంగశుభాంగ మునిహృదబ్జ భృంగ! ॥రా॥

చ. వాలాయముగాను రాను జాగేల సుగుణ దశరథ నృ
పాల హృదయానందకర శ్రీలోలపాల వెలయు మిక
ఫాలలోచన హృదయాల యాప్తజనపాల కనకమయ
చేల ఇక పరాకేల యిపుడు మమ్మేల నీదు మనసేల రాదు! ॥రా॥

2 నీవే గతియంటినిగాని నేవేఱెమి యెఱుగను ముందర
రావే నీ పదపంకజభక్తి నీవే భావజారినుత
దేవ నీదు పదసేవాఫలము మనుగాపునే పతిత
పావన త్రిదశగాధిని య మునిజీవనానిశము బ్రోవవేల శ్రీరామ! ॥రా॥

3. ధారాధర నిభదేహజనాధారా దురితాఘ జలదస
మీరా త్యాగరాజ హృదయాగార సారహీన సం
సారమందు వేసారి నిన్ను మనసార నమ్మకోననేరలేని నే
మారక యిక విచారమందుటకు మేరగాదు శ్రీరామ! ॥రా॥

౧. గ పా గ రీ సా సా ధ సా - రీ | గా - - | గ రి స రి ||
రా - మా - ని న్నే - న - మ్మి | నా - - | వా - ర ము ||

2. గ ద ప గ రీ సా సా ధ సా - రీ | గా - - | ప గ ద ప గ రి స రి ||
రా - - మా - ని న్నే - న - మ్మి | నా - - | వా - - - ర - ము - ||

3. గ ప ద సీ ప ద ప గ రి సా ధ సా - రీ | గా రి గ సా | ప గ ద ప గ రి స రి ||
రా - - - మా - - ని - న్నే - న - మ్మి | న - - - | వా - - - ర - ము - ||

గా - పా - ద ప ద పా - ద | పా ద ప || ప గ ద ప గ రి స రి ||
గా - మా - స క ల లో - - | - కా - || - - - - బి - - - ||

4. గ ప ద ప సీ ద ప గ రి స ధ సా - రీ | గా రి గ పా |
రా - - మా - - ని - న్నే - - న - మ్మి | న - - - |

ప గ ద ప గ రి స రి ||
వా - - - ర - ము - ||

గ ప గ పా - ద ప ద ప ద సీ రిం | గీ రిం సీ ద రిం సీ ద ప ||
గా - - మా - స క ల లో - - - | - - కా - - - - - ||

ప గ ద ప గ రి స రి ||
- - - - బి - - - ||

5 గ పా ద రిం సీ ద ప గ రీ సా - రీ | గా రి గ పా | ప గ ద ప గ రి స రి ||
రా - మా - - ని - న్నే - న - మ్మి | న - - - | వా - - - ర - ము - ||

గ ప గ ప ద ప ద ప ద గీ రిం గీ రిం | సీ ద రిం సీ రిం స ద ప |
గా - - మా - - స క ల లో - - - | - - కా - - - - - |

ప గ ద ప గ రి ప రి ||
- - - - బి - - - ||

గా గా ద ప గ రి - సా | - - - - | - - - - ||
రా - - - మా - - - | - - - - | - - - - ||

అ. ప. - ప గ రి గా ప ప ద ప దా || సా - స ద | రి స ద ప ద ప ||
- పా మ - ర జ న దూ - - || ర - - - | - - - - - - ||

2. - ప గ రి గా ప ప ద ప దా | సా ద స రి గ రి | స ద రి స రి గ రి |
- పా మ - ర జ న దూ - - | ర - - - - - | - - - - - - - |

3 ప ప గ రి గా ప ప ద ప దా | సా స రి స | సా ద స ||
- పా మ - ర జ న దూ - - | ర వ ర గు | ణ ము్ణ గా ||

- సా ద గ రి సా ప ద స రి | గ రి స ద రి స ద ప |
- పాం గ శు - ఖాం గ - - - | ము - ని - హృ - ద - |

ప గ ద ప గ రి స రి |
యా - - బ్జ భృం - గ - |

గా గా ద ప గ రి - సా | - - - - | - - - - ||
రా - - - మా - - - | - - - - | - - - - ||

చ. పా పా ద ప ప గ ద ప గ ప గ రి స రి | గ ద ప గ రి స సా |
వా లా య ము గా - ను - రా - ను - జా - | గే - ల ను గు ణ (?) |

రి ధ ప రి గా - గ ||
- ద శ ర ధ - నృ ||

గ గ ద ప ద ప ప గ ద ప గ ప గ రి స రి | ధా స రి ప రి గ రి |
పా - - ల హృ ద యా - - - నం - ద - క ర | లో ల పా - ల వె - |

గా - - - - గ రి ||
యు - - - - మి శ ||

గా వ పా ద వ ద స దా వ గ రి స రి | గ ద వ గ రి సా రి |
ఫా ల లో చ న వ్యా - ద - యా - - ల | యా - త్రు జ న పా ల |

గ గ ద వ దా - - ||
క న క మ యు - - ||

వ గ వ ద వ ద పా ద రి స ద వ ద స రి | గ రి స దా వ ద వ |
చే - ల యు క వ రా కే - ల యి పు దు మ - | మ్మే - ల నీ దు మ న |

పా ద స ద వ గ రి స రి ||
సే - - ల - రా - దు - ||

గా గా ద వ గ రి - సా | - - - - | - - - - ||
రా - - - మా - - - | - - - - | - - - - ||

అవతారిక :

నౌకా చరిత్రమను యక్షగానము నందలిది యగు యీ కీర్తనము నందు గోపికలు జలక్రీడలాడుటను చెప్పుచూ, "సుందరాంగులగు గోపస్త్రీలు తమ వస్త్రములను ఒడ్డునపెట్టి సంకోచములను విడచి యమునానదీ జలముల యందు స్నానమాడుచున్నారు. యమునానదీ జలముల చల్లదనమునకు వారి మేనులు వణకదొడగినవి. తీరమునకు రానెంచి తిరిగి చూచుకొనగా వారి వలువలచటలేవు అది చూచి చెలులు తమ మాన ప్రాణములను కాపాడు కొనుటకు భయమునందగా వారికి నోళ్ళెండినవి. జలముల యందలి చలి యధికమైనది తీరము నందలి తమాల వృక్షముపై వనజాక్షుడగు గోపాలుని వారుజూచి కరగిన మదితో వేడుకొనగా వారి సౌందర్య గర్వమెల్ల పోగొట్టి గోపాలదేవుడు వారికి వలువల నను గ్రహించినాడు, వనితలును వేదవాక్యముల మర్మమెరిగిన వారై గోపాలదేవుని యురమున చేర్చుకొని ముద్దాడు చున్నారు." అని అయ్యవారు పురాణ ప్రసిద్ధమగు గోపికా వస్త్రాపహరణమను దృశ్యమును మనోహరముగా వర్ణించినారు.

మోహన- చాపు

ప, వేదవాక్యమని యెంచిరి యీ చెలదులెల్ల సమ్మతించిరి ! ॥వే॥

చ. చీరలన్నియు వదలించిరి యెంతో సిగ్గుచేత నందుంచిరి ! ॥వే॥

2. అందున నిలువకపోయెను మేను - లందఱికి దడవనాయెను ! ॥వే॥

3. కనుగొందురో యని సరుగున కాలిండ్ల
కరముల మూయ మరుగునా ! ॥వే॥

4. మానములను మూసుకొందురో తమ
ప్రాణములను గాచుకొందురో ! ॥వే॥

5. చెలుల నోరెండగ నాయెను నీరు
చిలు చిలుమని యెక్కువాయెను ! ॥వే॥

6. వల్వలు గానకపోయెను సతుల
వదనము లట్టుగ్రుక్క నాయెను ! ॥వే॥

7. కరగి కరగి యంగలార్పిరి చెలులు
కమలాక్షు నురమున జేర్చిరి । ॥వే॥

8 కనుల గాటుక నీరు కారగా చూచి
కాంతుడె తో ముద్దుకారగా । ॥వే॥

9 రమణుల మదమెల్ల జరిగెను త్యాగ
రాజనుతుని మదికరగెను । ॥వే॥

ప - - పద | పాదద || పా - | పాదపగరి ||
- - నే - | దవా - || క్యై - | మ - - ని - ||

సరిగా స | రిరి || సా - | ధ ఫ ధా ||
ఎం - - - | చిరి || యా - | - - - ||

సా సరి | గసరి || రి - | గా దప గ రి ||
- వెల | దు - లె || ల్ల - | స - - మ్మ - ||

గపా | దపదా || సా - | దపగరి ||
శిం - | చి - - || రి - | - - - - ||

2. పరిగా పద | సరిగా సా || సరిగ సా - | దపగరి ||
- - - వే - | ద - - వా || క్యై - - - - | మ - ని - ||

గ పదనా - | పా దపదపగరి || సా రిగరిసధఫ | ధా సా ||
యొం - - - - | చి - - - - రి - || యా - - - - - - | - - ||

సా సరి | గసరి || రి - | గప ద స ||
- వెల | దు - లె || ల్లి - | స - మ్మ - ||

రీ గ ప గ రి స । సా రి గ రి స ద ప ॥ ప గ ప ద సా । ద ప గ రి ॥

తిం - - - - - - । చి - - - - - - - ॥ రి - - - - । - - - - ॥

స రి గా ప ద । సా ద ప ॥ దా - । దా గ రి సా ॥

- - - వే - । ద వా - ॥ క్య - । మ - - ని ॥

చ. - - గ ప । దా ద ప ॥ ప స దా । రి స దా ప ప ॥

- - ర మ । ణు ల - ॥ మ - ద । మె - - - ల్లి ॥

- - గ । పా ద స ద ప గ రి ॥ సా ప రి । గ స రీ ॥

- - జ । రి - - - - గె - ॥ ను శ్యా - । - - గ ॥

రి ప గ । పా దా ॥ స రి గ రి స స దా - । స రి స రి గా

- రా - । జ ను ॥ తు - ని - - - - - । మ - ది - -

రీ గ ప । గ రి సా ద ప ॥ గ ప ద సా - । ద ప గ రి ॥

- ళ - । ర - - గె - ॥ ను - - - - । - - - - ॥

స రి గా ప ద । సా ప ద ॥ దా - । దా గ రి సా ॥

- - - వే - । ద వా - ॥ క్య - । మ - - ని ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "సూర్యవంశమునందు బుట్టిన శ్రీరామచంద్రుడు సూర్యునివలె ప్రకాశించుచున్నాడు. ఇతడు నిజ దాసవరదుడు. నిత్యరూపుడైనవాడు. బ్రహ్మారుద్రులచే వినుతింప బడెడివాడు. కృష్ణావతారమున కొండనెత్తి గోపకులమును గాచిన వాడు. ధీరుడైన ఈతడు నిర్మలమగు సత్యస్వరూపుడు. ఇతనికి సమస్తమంగళములును కలుగునుగాక !" అని అయ్యవారు శ్రీరామరత్నమునకు మంగళములను కాంక్షించుచున్నారు.

ఇది ఉత్సవ సంప్రదాయకీర్తనములలోనిదగు ఒక రచన. ప్రహ్లాదభక్తవిజయము చివర అయ్యవారువ్రాసిన మంగళము.

మోహన - ఝంపె

ప. జయమంగళం నిత్య శుభమంగళం ! ॥జ॥

చ. మంగళం మంగళం మా రామచంద్రునకు
మంగళం మంగళం మాధవునకు ! ॥జ॥

2. నిజదాస పాలునకు నిత్యస్వరూపునకు ! ॥జ॥

3 నజరుద్ర వినుతునకు నగధరునకు ! ॥జ॥

4. నిత్యమై సత్యమై నిర్మలంబైన యా
దిత్యకుల తిలకునకు ధీరునకును !

5. రాజాధిరాజునకు రవితేజునకు త్యాగ
రాజనుతునకు రామ రత్నమునకు ! ॥జ॥

౪. దా రి సా | ద దప || ప గదప | గ రిస ||
జ యు - | మం - గ || ళం - - - | ని - త్య ||

స రి | గ దప || గ రి | పా - ||
శు భ | మం - గ || ళం - | - - || ||జ||

౫. గా | గ గా || రి గ | ప పా ||
మం | గ ళం || మం - | గ ళం ||

గ ప | దా ద || ప ద | సా సా సా ||
మా - | రా మ || చం - | ద్రు న కు ||

దా | ద గ రీ || సా | సా ద ప ||
మం | గ ళం - || మం | గ ళం - ||

ప ద సా | ద ద ప || గ రి స రి | గ ప దా ప ||
మా - - | ధ వు న || కు - - - | - - - - ||

ద సా | దా ప గ || పా | - - - ||
జ య | మం గ - || ళం | - - - ||

౬. దా | దా ద || ప ద సా | ద ద ప ||
రా | జా ధి || రా - - | జా న కు ||

పా ద ప ప గ | పా ప || ద ప | ద సా సా ||
ర - - వి - | తే జు || న కు | త్యా - గ ||

దా | ద గ రీ || సా ద | సా సా ||
రా | జ ను తు || న కు | రా మ ||

ప ద సా | ద ద ప || గ రి స రి | గ ప దా ప ||
ర - - | త్న ము న || కు - - - | - - - - ||

ద సా | దా ప గ || పా | - - - ||
జ య | మం గ - || ళం | - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు ముక్కోటి దేవతలకును దేవుడవై స్వపక్షము పరపక్షము అనెడి సంకుచితములకు దూరుడవై దిక్కులన్నిటను విండియున్న పంచనదీశ్వరా! నిన్ను నమ్మి నీ మహిమలను కొనియాడుచూ, పిపీలికాది బ్రహ్మ పర్యంతము గల సృష్టియందును, దశదిశల యందును, నిన్ను దర్శించుట తెలుసుకొన్నాను సుమా! శివ శివ మహాదేవ అని అయ్యవారు ఆ స్వామిని కీర్తించుచున్నారు.

ఇదియు ఇటీవల బయలుపడిన అయ్యవారి ప్రక్షిప్తములగు రచనలయందలిదియే! ఇందు మాటలు అన్వయమునకు వచ్చుచున్నను కొంత అయ్యవారి పలుకుబడికి భిన్నముగా నున్నట్లు కనబడుచున్నది.

మోహన - రూపకం

ప. దరిశించుట తెలిసెనురా
దిక్కులన్నిట నిన్ను! ॥ద॥

అ. ప. హర పూజ్యపాదమునకు
మరియొక సదృశము లేదని! ॥ద॥

చ. వరదైవములకు దైవము
పరపక్షము లేదనుచు
హర పంచన దీశయని
శ్రీ త్యాగరాజు మనసున! ॥ద॥

ప. - ప స దా ప ప || ప గ ద ప గ రి సా ||
- ద రి శిం చు ట || తె - లి - సె ను రా ||

- ప రి గ స రి || స ధ పా ప రి గ ప ||
- ది - క్కు - ల || న్ని ట ను - - ను - ||

2. ద స రి గా స రి స || రి స రి స ద ప ద ప గ రి గ రి ||
- ద - రి శిం చు ట || తె - లి - సె - ను - రా - - - ||

స రి గ సా సా రి స ప ధ || స రి గా ప రి రి గ ప ద ||
- ది - క్కు ల - - - - || న్ని - ట ను - ని - ను - ||

3. స గ రి స రి గా స స || స ద రి స ద ప స ద ప గ ద ప ||
- ద రి శిం - - చు ట || తె - లి - సె - ను - రా - - - ||

గ రి స రి గ స రి || గా పా ద స ద ప గ రి స రి గ ప ||
- - ది - క్కు - ల || న్ని ట - - ను - ని - ను - - - ||

ద స స సా ద ప || ద గ ప ద సా ||
ద రి - శిం చు ట || తెలి సె ను రా ||

అ. ప. - ప ద పా - గ || పా ద స స స ||
- హా ర పూ - జ్య || పా ద ము న కు ||

- స రి సా స రి స || స స స ద రి స ద ప గా ||
- ము రి యొ మ స ద్రు || శ ము లే - - - ద - వి ||

2. - పా ద స ద ప ప గ ప ప || ప ద స రి గ స రి రి ||
- హా ర - పూ - - - - జ్య || పా - - - ద ము న కు ||

- స రి గ ప గ రి స స || స ద రి స ద ప ద ప గ రి గ ప ||
- మ రి యొ - క - స ద్భ || క - ము - లే - - - ద - ని - ||

ద స స సా ద ప || ద గ ప ద సా ||
- ద రి శిం చు ట || తె లి సె ను రా ||

చ. - ద స దా ప ప || గ గ ద ప ద ప గ రి ||
- వ ర దై వ ము || ల కు దై - - - వ ము ||

- స రి సా స ధ || సా - రి గ స రీ ||
- ప ర వ శ ము || లే - - ద ను చు ||

- ప ద పా పా ప గ || పా ద ద సా ||
- హా ర వం చ న - || దీ క య ని ||

- స రి గా స రి స || స స స ద రి స ద ప దా ||
- శ్రీ - త్యా గ రా - || జ మ న - సు - న - - ||

- స స సా ద ప || ద గ ప ద సా ||
- ద రి శిం చు ట || తె లి సె ను రా ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "నిత్యసత్యవ్రతుడవగు నీవు అమిత బల పరాక్రమములు గల వాడవు. నీ శౌర్యము, నీ గాంభీర్యము వర్ణనాతీతములు, నీవు సనాతనుడవు. దేవతలు, భూదేవతలు నిన్ను కీర్తించుచుందురు. సాధు జనుల పక్షమున నీవుండి, వారిని రక్షించుచుందువు. నిఖిల లోకములను, నియగతియందుంచెడి వాడవు నీవే. నీకు నిత్యోత్సవంబులు నడచుచున్నవి. నేను నీ వాడను గానా, నన్ను విడువకు"మని అయ్యవారు శ్రీరామచంద్రుని వేడుకొనుచున్నారు.

రాగ లక్షణము :

సారంగ ప్రాచీనము. భాషాంగము ఇప్పటి వాడుక ప్రకారము యిది 65వ మేళమగు కల్యాణి జన్యముగా చెప్పియున్నారు.

ఆరోహణ : స రి గ మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ రి గ మ రి స

'రి గ మ' అనునప్పుడు శుద్ధ మధ్యమము పలుకుచున్నది. అదియే భాషాంగస్వరము. ఇందు మహానుభావులైన క్షేత్రజ్ఞులవారి పదములును కనబడుచుండుటచే ప్రాచీన ప్రసిద్ధ భాషాంగ రాగములలో యింకను తన రూపు చెడకుండ కాపాడుకొనుచు నిలిచియున్న వానిలో నిది యొకటి యనుకొనవచ్చును. తారస్థాయి యందు అంతర గాంధారమును, షడ్జమము నుండి విసిరిపట్టుట తప్ప యిందు తారస్థాయి సంచారములు గాని మంద్రస్థాయి సంచారములు గాని లేవనియే భావించవచ్చును. ఇంకను వాగ్గేయకారులెందరో యీ రాగమున రచనలు చెప్పి యున్నారు. రచనలను గమనించినచో రాగ భావములు సుబోధకములు కాగలవు.

సారంగ - ఝంపె

ప. నీ వాడ నే గాన నిఖలలోకనిదాని
నిమిషమోర్వగ గలనా ! ॥నీ॥

అ ప. దేవాది దేవ భూదేవ వరపక్ష రా
జీవాక్ష సాధుజన జీవన సనాతన ! ॥నీ॥

చ. సత్యంబు నిత్యంబు సమరమున శౌర్యంబు
అత్యంత రూపంబు అమిత బలము
నిత్యోత్సవంబు గల నీకు నిజ దాసుడని
తథ్యంబు బల్కు శ్రీత్యాగరాజార్చిత ! ॥నీ॥

ప. పా । పా ప ॥ ప మ గ మ । పా ప ॥
నీ । వా డ ॥ నే - - - । గా న ॥

2 ప ని దా । పా ప ॥ ప మ రి । గ మ ప ప ॥
నీ - - । వా డ ॥ నే - - । గా - - న ॥

3. సా । స ని ద ప ॥ ప మ రి । గ మ ప ప ॥
నీ । వా - - డ ॥ నే - - । గా - - న ॥

4. ద ని స రి । స ని ద ప ॥ ప మ రి । గ మ ప ప ॥
నీ - - - । వా - - డ ॥ నే - - । గా - - న ॥

5 ద ని సా రి స । ని స ని దా ని ద ప ॥ పా ద ప మ రి । గ మ ప ప
నీ - - - - । వా - - - - - డ ॥ నే - - - - । గా - - న

1. పా ప మ । ప ద ప మ రి ॥ రి గ మా । రి స ॥
నిఖ - । ల - లో - - ॥ క - ని । దా న ॥

ని స రి । స పా ॥ ప మ ప ని । దా మ ప ద ని ॥
ని - మి । ష మో ॥ ర్వ - గ - । గ ల - వా - ॥

2. పా ప మ । ప ద ప మ రి ॥ రి గ మా । రి స ॥
నిఖ - । ల - లో - - ॥ క - ని । దా న ॥

ని స రి । స మ ప ద ని ॥ స ని ద ప । రి గ మ ప ద ని ॥
ని - మి । ష మో - - - ॥ ర్వ - గ - । గ - ల - వా - ॥

సా - రి । స ని ద ప ॥ ప మ రి । గ మ పా ప మ ॥
నీ - - । వా - - డ ॥ నే - - । గా - - - - ॥

పా । - - - ॥
న । - - - ॥

అ.ప - ప | పా న || సా | సా సా ||
- దే | వా ది || దే | వ భూ ||

స ని సా | గ రి రి స || స ద నీ | స ద ప ||
దే - - | వ - వ ర || వ - - | ఈ రా - ||

ప మ పా | ప ద నీ సా || సా | స ని ద ప ||
జీ - - | నా - - ఈ || పా | ధు - జ న ||

ప ద ప మ | రి గ మా రి || ని స రి వ | రి మ ప ద ని ||
జీ - - - | వ న - వ || నా - - - | త న - - - ||

సా - రి | స ని ద ప || ప మ రి | గ మ పా ప మ || పా | - - - ||
నీ - - | వా - - ద || నే - - | గా - - - - || న | - - - ||

చ. - ప | పా ప || ప మ గ మ | పా ప ||
- స | త్యం బు || ని - - - | త్యం బు ||

పా ప మ | ప ద ప మ రి || రి గ మా | రి స ||
న మ - | ర - ము - న || శా - - | ర్వం బు ||

- ని స | రి స రి || రి గ మా | రి స ||
- అ - | త్యం - త || రూ - - | పం బు ||

ని స రి | స రి మ || పా | - - - ||
అ - మి | త బ ల || ము | - - - ||

- ప | సా స || సా | స స స ||
- ని | త్యో త్స || వం | బు గ ల ||

స ని సా | గ రి రి స || స ద నీ | స ద ప ||
నీ - - | కు - ని జ || దా - సు | డ ని - ||

ప మ పా । ప ద నీ ని ॥ సా । ని ని ద ప ॥
త - థ్యం । - - - ఋ ॥ ఋ । ఋ. - శ్రీ - ॥

ప ద ప మ । రి గ మా రి ॥ ధ ప రి స । రి మ ప ద ని ॥
శ్యా - - - । గ - - రా ॥ - జా - - । రృత - - - ॥

సా - రి । స ని ద ప ॥ ప మ రి । గ మ పా ప మ ॥
ని - - । వా - - ద ॥ నే - - । గా - - - - ॥

పా । - - - ॥
న । - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "నీకు అత్యంత ప్రేమపాత్రుడగు భద్రగిరి రామదాసుని వంటివాడను నేను కాలేకపోయితిని గదా! రామదాసునికై సీతమ్మ నిన్ను మందలించినట్లు నాకై యెవరు నిన్ను మందలింతురు? సీతమ్మకై నీవు మహాపరాక్రమ వంతుడవై మూల బలములతో రావణుని జంపి రాజ్యమును విభీషణున కిచ్చితివి. అప్పుడు నీ యుగ్రరూపమును గని త్రిమూర్తులును దేవతా గణములును నిన్ను స్తుతించినారట. నీవు దయాపరుడవై భక్తులను రక్షించెదవు కదా? నన్ను కాపాడుటకు నీకేల కరుణ రాకున్నది! నాకేమి దోవబల్కుమా" అని తొల్లి శ్రీరామచంద్రుడు సీతమ్మను రక్షించినదియు, రామదాసును కాపాడినదియు గాథలను తలచుకొనుచూ స్వామిని ప్రార్థించు చున్నారు.

ఒకప్పుడు పల్లవి, అనుపల్లవి యుండి చరణమును మిశ్రము గాపాడుకొనెడి యొక వాడుక యుండి యుండవలయునని తోచుచున్నది ఏలననగా అయ్యవారి కీర్తనములు కొన్నిటిలో విచిత్రమగు యీ పద్ధతి కనబడుచున్నది. ముఖ్యముగా సారంగ రాగము నందలి యీ కీర్తనమున యుద్ధ వర్ణనము చేయునప్పుడు చరణమును మిశ్రముగా నడిపించుట యెంతో మనోజ్ఞముగా తోచుచున్నది. ఇట్టి రచనాపద్ధతి తెలుగుభాష యందలి పదముల పొందికకు ఎంతయో మధురముగా నొప్పుచున్నట్లును కనబడుచున్నది

### సారంగ - ఆది

ప. ఏమి దోవ బల్కుమా ఇకను నేనెందుపోదు శ్రీరామ ! ॥ఏ॥

అ. ప. రామదాసునవలె నైతే సీతా
భామ మందలించును నీతో దన ॥ఏ॥

చ. దట్టి గట్టి కరమున శరచాపము
బట్టి మూలబలమును రావణు తల
గొట్టి నిల్వ నావేళ త్రిమూర్తులు
కోరి నుతింపగా
నట్టి హరికెదురు బల్కిరాజుకు
పట్టియనగ నీకు నాదుపై దయ
బుట్టు కారణ మేమి దెలిసె వర
భోగిశయన త్యాగరాజనుత తన! ॥ఏ॥

ప. - - - పమరి గమపప | రిగమపదని సా | - సదపమరి ||
- - - ఏ - మిదో - - వ | ఱ - - - ల్కు - మా | - యి - క - ను ||

2. గమరిసపమరి గమపప | రిగమపద నిసారిస |
నే - - - నే - మిదో - - వ | ఱ - - - ల్కు - మా - - |

నిసనిదా నిదపమరి |
- - - యి - - క - ను |

- - గమరిసస ధస్నీస | - స రిసస ప | - మ దదపమరి ||
- - - - నెందుపో - - దు | - ⓞ - - - - | - - రా - - - - ||

2. గమరిసపమరి గమపప | రిగమపద నిసారిస |
మా - - - ఏ - మిదో - - వ | ఱ - - - ల్కు - మా - - |

నిసనిదా నిదపమరి ||
- - - యి - - క - ను ||

- - గమరి స సధస్నీస | - రిరిసాదద | పారిరిసనిదప ||
- - - - ఎందుపో - - దు | - ⓞ - - - - | - రా - - - - - ||

మరిగమరిసపమరిగమపాపమ | పా - - | - - - - ||
- - - - - - - ఏ - దో - - - - - | - - - | - - - - ||

ప. - - - సదపమదదపమరి | పమపా || - దాని ||
- - - రా - మ - దా - - - సు | వలెనై || - - - ||

- ద ని స రి స ద ప మ ద ద ప మ రి | గ మ రి ప రి స ||
- తే - - - రా - మ - దా - - - సు | వ - లె నై - - ||

స పా మ ని ని ద ని ||
తే - - సీ - - - ||

సా - రి రి సా స ని ని ద దా | ని ద ని ద ప మ పా | ప మ గ మ పా ||
శా - శా - మ ముం - - - ద | లిం - - - చు - ను | నీ - - - తో ||

ద ని స ద ప మ ప మ రి గ మ పా ప మ | పా - - | - - - - ||
త - న - - - కే - మి దో - - - - | వ - - | - - - - ||

చ. పా ప పా ప ప ప ప ప ప మ దా ప మ | ద ద ప పా ప ద ద |
ద ట్టి గ ట్టి క ర ము న శ ర చా ప ము | జ - ట్టి మూ ల జ ల |

ప మ రి గ మ రి స ||
ము ను రా వ ణు త ల ||

సా రి సా స ప మ ద ద ప మ రి గ మ రి | ని స రి స ప మ రి రి |
గొ ట్టి ని ల్వ నా - వే - శ త్రి మూ - ర్తు లు | గో - రి ను తిం - - ప |

గ మా రి - సా ||
గా - - - - ||

పా ప రి స స రి స ప మ ప దా ప మ | ప మ ప ద ని స ని ద |
స ట్టి హా రి కె దు రు జ - క్కి రా జు కు | వ - ట్టి య న గ నీ - |

ప దా ని సా ని స |
కు వా డు పై ద య |

రి ప గ రి స స ని స స స ద ని ప ద ని | సా ని ద ప మ ద ని |
బు ట్ట కా - ర ణం - బే - మి దెలి పె త ర | శో గి శ య న శ్యా - |

ప రి సా - ద ప మ ||
గ - రా - జ ను త ||

రి గ మ రి స ప మ రి గ మ పా ప మ | పా - - | - - - ||
- - - - - ఏ - మి దో - - - - | వ - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు త్రిజగదీశ్వరుడగు సాంబశివుని కొనియాడుచు "వాహినీశు డగు సముద్రుని జయించిన శ్రీరామచంద్రుడు నిన్ను పూజించి సముద్రమును దాటెనుగదా! నీవు గంగాధరుడవు. వేల్పులకు రిపులగు రాక్షసులను సంహరించెడివాడవు హిమవంతుని కూతురగు గౌరమ్మకు భర్తవు వృషభవాహనుడవు. ప్రమథగణ పరివేష్టితుడవు. భక్తజన మనోభీష్టములను యొసగెడి మహా దయాశాలివి. రాజశేఖరుడవు. నన్ను కరుణించి నా యందు కృపాకటాక్షము నుంచు"మని అయ్యవారు స్తుతించు చున్నారు.

సారంగ - చాపు

ప. ఏహి త్రిజగదీశ శంభో మాం-పాహి పంచనదీశ ! ॥ప॥

అ. ప. వాహినీశ రిపునుత శివసాంబ – దేహి త్వదీయ కరాబ్జావలంబం ! ॥ప॥

చ. గంగాధర ధీర నిర్జర రిపు పుంగవ సంహార
మంగళకర పురభంగ విధృతసుకు
రంగా ప్త హృదయాబ్జభృంగ శుభాంగ ! ॥ప॥

2. వారణాజిన చేల భవోదధితారణ సురపాల
క్రూరలోకాభ్ర సమీరణ శుభ్ర శ
రీర మామకాఘహార పరాత్పర ! ॥ప॥

3. రాజశేఖర కరుణాసాగర నగరాజాత్మజా రమణ
రాజ రాజ పరిపూజిత పద త్యాగ
రాజరూప వృషరాజాధి రాజ ! ॥ప॥

ప - సా | పా పా || ప పా | మ ప ద ని ||
- ప | హి త్రి || జ గ | దీ - - - ||

సా - | - - ని రి || సా ని | ద ద పా ||
శ - | - - శం - || భో - | మాం - - ||

- మ ద | పా ప మ || రి గ మ | రి సా ||
- పా - | హి పం - || చ న - | దీ శా ||

సా - | స ని ద ద ప || ప మ రి గ మ ప | మ మ రి సా ||
శం - | భో - - - - || మాం - - - - - | - - - - ||

- సా | పా పా || ప పా | మ ప ని ద పా ||
- ప | హి త్రి || జ గ | దీ - - - శా ||

అ. ప. - పా | సా సా || - సా | సా సా ||
- వా | హి నీ || - శ | రి పు ||

స ని సా | రి గ మా రీ || స సా - ని | ద ద పా ||
సు - త | శి - - వ || సాం - - - | - - బ ||

- ద ని | సా సా || ని రి స | దా పా ||
- దే - | హి త్వ || దీ - - | య శ ||

మ ప ద ని స రి | స ని ద ద ప || ప మ రి గ మ ప | మ మ రి సా ||
రా - - - - - | జ్ఞా - - అ వ || ళం - - - - - | ళం - - - ||

- సా | పా పా || ప పా | మ ప ద ని పా ||
- ప | హి త్రి || జ గ | దీ - - - శా ||

చ - పా | పా పా || ప పా | మ ప ద ని ||
- రా | జ శే || ఖ ర | క - రు - ||

స రి సా - ని | ద ద పా || ప మ పా | ప మ రి రి గ మ ||
ణా - - - - | సా - - || గ - రా | వ - గ - - - ||

రి పా | రి మ పా || ప ద ని స ద | ప మ రి గ మ రి ||
రా - | జా - - || త్మ - - - - | జా - - - - - ||

స రి స | రి మ ప ద || పా - | - - - - ||
ర - - | మ - - - || ణా - | - - - - ||

- సా | సా సా || - సా | సా స రి ||
- రా | జ రా || - జ | వ రి - ||

స ని సా | రి గ మా రి || ని రి సా - ని | ద ద పా ||
పూ - - | జ - - త || శ్యా - - - - | - - గ ||

- ద ని | సా సా || స ని ని రి స | స ని ద ద ప ||
- రా - | జా రూ || ప - - - - | వృ - - ష - ||

మ ప ద ని స | స ని ద ద ప || ప మ రి గ మ ప | మ మ రి సా ||
రా - - - - | జా - - - ధి || రా - - - - - | జ - - - ||

- సా | పా పా || ప పా | మ ప ద ని పా ||
- ప | హి త్రి || జ గ | దీ - - - శ ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు 'మున్ను నీ వరణ్యవాసమును చేయునపుడు నీ చెంత నుండిన మునులకు అణిమాది అష్టసిద్ధులతో చిత్రవిచిత్రములగు లీలలను చూపి ఆనందింపజేసితివి. అట్లే నీ చెంత జేరిన నన్ను ఎంతో ప్రేమతో సౌజన్యమూర్తివై నా చింతలను తొలగించి కాపాడెదనని పల్కితివి. మాపాలగల నీ వాక్కులు వినుటకు నాది యెంత భాగ్యమో!" అని అయ్యవారు శ్రీరామచంద్రుని కృపాకటాక్షము తనపై కలిగినదను సంతోషమును వెల్లడించు చున్నారు.

సారంగ - ఆది

ప. ఎంత భాగ్యమో మా పాలగల్గితివి
ఎవరీడు ముజ్జగములలో దన । ॥ఎం॥

అ. ప. చెంతజేరి సౌజన్యుడై పలికి
చింతబాగ తొలగించి బ్రోచితివి । ॥ఎం॥

చ. మున్ను మీస మీపమున వెలయు స
న్మునుల నెల్ల నణిమాది లీలచే
దిన్నగాను పాలన జేసినటు
నన్ను గాచితివి త్యాగరాజనుత । ॥ఎం॥

ప. - - - రి స రి ప మ | పా - పా - ద ని | స స ని ద ప మ ||
- - - ఎం త భా - గ్య | మో - మా - పా - | ల గ - - ల్గి - ||

2. రి గ మ రి స రి స రి ప మ | ప ని ద ద పా ద ని | స రి స ని ద ప మ ||
రి - - వి - ఎం త భా - గ్య | మో - - మా - పా - | ల - గ - - ల్గి - ||

3. రి గ మ రి స రి స రి ప మ | ప ని ద ద పా ద ని |
రి - - వి - ఎం త భా - గ్య | మో - - మా - పా - |

సా ని స ని దా ని ద ప మ ||
ల గ - - - - - ల్గి - ||

రి గ మ రి స ప ద ప మ రి గ మ రి | సా - స రి | - స పా ని ద ||
రి - - వి - ఎ - వ - రి - - డు | ము - జ్జగ | - ము ల లో - ||

4. ప మ రి గ మా రి స రి ప ప మ | రి గ మ ప ద ని సా రి స |
- - త - న కెం త భా - గ్య - | మో - మా - - - పా - - |

ని స ని దా ని ద పా ద ప ప మ ||
ల - - గ - - - - - - ల్గి - ||

రి గ మ రి స ప ద ప మ రి గ మ రి | సా - స రి | - స పా ని ద |
రి - - వి - ఎ - వ - రి - - డు | ము - జ్జగ | - ము ల లో - |

5. ప మ రి గ మా రి స రి ప ప మ | రి గ మ ప ద ని సా రి స |
- - త - న కెం త భా - గ్య - | మో - మా - - - పా - - |

ని స ని దా ని ద పా ద ప ప మ ||
ల - - గ - - - - - ల్గి - ||

రి గ మ రి స ప ద ప మ రి గ మ రి | ని స రి స ని స మ ప |
తి - - వి - ఎ - వ - రి - - డు | ము - - - జ్జ - గ - |

ద ప మ ప ని స రి స ||
ము - ల - లో - - - ||

ద ప మ రి గ మ రి ప రి ప మ | పా - - | - - - - ||
త - - న - - కెంత భా - గ్య | మో - - | - - - - ||

అ. ప. - - - ప ద నీ సా స ని | సా - స రి | సా స ని దా ప ||
- - - చెం - త చే రి - | నౌ - జ - | న్యు లై - - ని ||

ద నీ సా - స రి స ని దా ప | ప మా పా - ప ద | ప మ రి గ మా రీ ||
లి - కి - చిం - త - బా గ | తొ ల - గిం - | చి - త్రో - - చి ||

2. స రీ సా - ప ద ని సా స ని | సా - స రి | స రి స ని ద ప ||
తి - వి - చెం - త జే రి - | నౌ - జ - | న్యు - లై - - ని ||

ద నీ సా - స రి స ని దా ప | మ ప ద ని స రి స ని | ద పా ప మ ||
లి - కి - చిం - త - బా గ | తొ - ల - - - గిం - | చి త్రో చి - ||

రి గ మ రి ప రి ప రి ప మ | పా - - | - - - - ||
తి - - వి - ఎం త భా - గ్య | మో - - | - - - - ||

చ. - - - ప మ రి ప మ గ మ రి | ప మ ద ప ద ని | స స ని ద ప ||
- - - ము - ను మీ - - - న | మీ - - ప ము - | న వె - ల యు ||

ప మ రి ప ద ప మ గ గ మ రి | స రీ సా - రి | స పా ప మ ||
ప - - మ్మను ల - నె - - ల్లి | వ - ణి - మా | ది లీ ల - ||

ప ని ద ద పా ప ద ని సా స ని | సా - స రి | ప స ని దా ప ||
అ - - చే - తి - న్ని గా ను - | పా - ల న | ము చే - - సి ||

ద నీ సా - స రి స ని దా ప | ప మా పా - ప ద | ప మ రి గ మా రి ||
న - టు - న - న్ను - గా చి | తి - వి - త్యా - | గ - రా - - జ ||

౨. స రి సా - ప ద ని సా స ని | సా - స రి | స రి స ని ద ప ||
ను - త - తి - న్న గా ను - | పా - ల న | ము - తే - - సి ||

ద నీ సా - స రి స ని దా ప | మ ప ద ని స రి స ని | ద పా ప మ
న - టు - న - మ్ను - గా చి | తి - వి - - - త్యా - | గ రా జ -

రి గ మ రి స రి స రి ప మ | పా - - | - - - - ||
ను - - త - ఎం ద భా - గ్య | మో - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "నీకు భక్తుడనగు నన్ను రక్షింపక యేల యుపేక్షచేయు చున్నావు? శ్రీరామచంద్రా! నీ సత్యవాక్పరిపాలన మనుగుణమును అలనాడు అడవులలో నీ వదలితివా! నీకడ గల బ్రహ్మాస్త్రము అలనాడు రావణునితో పోరెడువేళ విరిగిపడినదా, క్షీర సముద్రమునందు పవ్వళించి యుండెడివేళ నీ కరుణారసము అందు కరిగిపోయినదా! నా దురితంబులు పోవకనే యున్నవి. దుసుమ నీకు మనసు రాకనే యున్నది. నరరూపమున యవతరించిన నీకు దైవత్వము పోయెనా? నీవు ఇంద్రాదులచే వినుతింపబడెడివాడవు. నీ యందు బుద్ధి తగులని పామరజనులను శిక్షించెడివాడవు, మరకతమణి శ్యాముడవగు ఓ రఘు రామా! నన్ను కాపాడకుండుటకు కారణమేమయ్యా" అని అయ్యవారు నిష్ఠురముగ శ్రీరామ చంద్రుని ప్రశ్నించు చున్నారు.

ఇదియు దివ్యనామ సంకీర్తనములలోని రచనయే

సారంగ - రూపకము

ప. మామవ రఘురామ - మరకతమణి శ్యామ ! ॥మా॥

చ. పామరజన భీమ - పాలిత సుత్రామ ! ॥మా॥

2. దురితంబులు పోవు - దుసుమ ననురాదు ! ॥మా॥

3. కలశాంబుధిలోన - కరుణ కరిగిపోయెనా ! ॥మా॥

4. వినుమటి సమరమున - విధిశరము విరిగెనా ! ॥మా॥

5. కలసత్యము సుగుణ - కాననమున నిలిచెనా ! ॥మా॥

6. దివ్యనరాపఘున - దైవత్వము పోయెనా ! ॥మా॥

7. రాజాధిపత్యాగ - రాజవినుత భాగ ! ॥మా॥

ప. స ని̣ సా | రి స పా ప మ || ప ద ని | సా - - ||
మా - - | మ వ ర ఘు - || రా - - | మా - - ||

ని రి̇ స ని | స ని ద ప || మ ద ప మ | రి గ మ రి స ||
మ - ర - | క త మ ణి || శ్యా - - - | - - - మ - ||

చ. స ని̣ సా | రి స పా ప మ || ప ద నీ | సా - - ||
పా - - | మ ర జ న - || భీ - - | మ - - ||

ని రి̇ స ని | స ని ద ప || మ ద ప మ | రి గ మా రి స ||
పా - - - | లి త సు - || త్రా - - - | - - - మ - ||

చ. ౪. స ని̣ సా | రి స పా ప మ || ప ద నీ | సా - - ||
రా - - | జా - ధి ప - || త్యా - - | గ - - ||

ని రి̇ స ని | స ని ద ప | మ ద ప మ | రి గ మా రి స ||
రా - - - | జ వి ను త | బా - - - | - - - గ - ||

స ని̣ సా | రి స పా ప మ || ప ని దా | పా - - ||
మా - - | మ వ ర ఘు - || రా - - | మ - - ||

**అవతారిక :**

నౌకాచరిత్ర మను యక్షగానము నందలిది యగు నీ కీర్తనము గోపికలు అలంక రించుకొని శ్రీకృష్ణ పరమాత్ముని యమునా విహారమునకై గొనిపోయెడి సందర్భమును చిత్రించుచూ "సౌందర్యవతులగు యీ గోపికలు ఓడను యమునా జలముల యందు త్రోయుచూ అత్యంత మనోహరముగ పాడుచు ఆడుచున్నారు. కొందరు తడబడుచు ఆ కృష్ణుని ముద్దిడుకొను చున్నారు, మరికొందరు హారములు కదలుచుండగా, అవయవములు వణకుచుండగా పారవశ్యమున పాటలు పాడుచున్నారు. ఆ పారవశ్యము నందు కొందరికి కొప్పులువిడి వానియందలి పూలు జారిపడుచున్నవి. వీడు త్యాగరాజ సఖుడని మురియుచు లాలించుచున్నారు ఆ సందడి యందు వారి కంకణముల గలగల ధ్వనులు మనోహర ముగా వారిగాన మాధుర్యమునకు వన్నెలు తెచ్చున్నవి" అని అయ్యవారు మనోనేత్రము తో దర్శించిన ఆ సుందర దృశ్యమును వర్ణించు చున్నారు.

సారంగ - ఆది

ప. ఓడను జరిపే ముచ్చట గనరే వనితలార నేడు ! ॥ఓ॥

అ. ప ఆడువారు యమునకాడ కృష్ణుని గూడి
యాడుచు పాడుచు నందఱు జూడగ ! ॥ఓ॥

చ. కొందఱు హరికీర్తనములు పాడ
కొందఱానందమున ముద్దులాడ
కొందఱు యమునాదేవిని వేడ
కొందఱి ముత్యపుసరు లసియాడ ! ॥ఓ॥

౨. కొందఱు తడబడ పాలిండ్లు కదల
కొందఱు బంగరు వల్వలు వదల
కొందఱి కుటిలాలకములు మెదల
కొందఱు బల్కుచు కృష్ణుని కథల ! ॥ఓ॥

౩. కొందఱు త్యాగరాజసఖుడే యనగ
కొందఱి కస్తూరిబొట్టు కరగగ
కొందఱి కొప్పుల విరులు జారగ
కొందఱి కంకణములు ఘల్లనగ ! ॥ఓ॥

ప. - నిసా రిసా రిమ పా | - పా - ప ప మ | రి గ మా రి ||
- ఓ - డ ను వె రి పే | - ము - చ్చ - ట | గ - న రే ||

2. స నిసా రిసా రిమ ప ని దా | ప ద ని స ద ప మ | రి గ మా రి ||
- ఓ - డ ను జ రి పే - - | - ము - - చ్చ ట - | గ - న రే ||

3. స నిసా రిసా రిమ పా మ ప ద ని | స రి స ని ద ద ప మ | రి గ మా రి ||
- ఓ - డ ను జ - రి పే - - - | - - ము - - చ్చ ట - | గ - న రే ||

- ప పా ప ప మ రి గ మా రి | సా - - | స ని ద ప మ రి గ మ ||
- వ ని త లా - - - - - | ర - - | నే - - - డు - - - ||

రి స నిసా రిసా రిమ పా - | - - - - | - - - - ||
- - ఓ - డ ను జ రి పే - | - - - - | - - - - ||

అ. ప. - ప మ పా ద ప మ పా | - మ పా ద పా | ప ద నీ సా ||
- అ - డు వా - - రు | - య ము న - | కా - - డ ||

- ని సా రి సా స ని దా ద ప | ప మ దా పా | మ ప ద ని ||
- కృ - ష్ణు ని గూ - - - - | డి - - - | - - - - ||

స ని సా రి సా స ని దా ద ప | ప మ పా ద ని సా | ద ప మ రి గ రి ||
- అ - డు చు పా - - డు చు | అం - - ద - రు | జూ - - - డ గ ||

ప నిసా రిసా రిమ పా - | - - - - | - - - - ||
- ఓ - డ ను జ రి పే - | - - - - | - - - - ||

చ. - పా - ప పా ప ప పా | ప మ ప ద ప మ రి | గ మ రి ||
- కొం - ద రు త్యా గ రా | జ - స - ఖు - డే | య న గ ||

- ని̣ పా రి పా రి గ మా రి స | ప ని̣ పా రి స | రి మ పా ||
- కొం - ద రి క - - స్తూ రి | తో - - ట్టు గ | ర గ గ ||

- మ పా ద పా ప ని దా ప ప | - మ పా ద పా | ప ద నీ పి పి ||
- కొం - ద రి కొ - - ప్పుల | - వి రు లు - | జా - - ర గ ||

- ని సా రి̇ సా స̇ ని దా ప ప | ప మ పా ద ని సా | ద ప మ రి గ మ రి ||
- కొం - ద రి కం - - క ణ | ము - లు ఘు - - | ల్లి - న - గ - - ||

ప ని̣ సా రి సా రి మ పా - | - - - - | - - - - ||
- ఓ - ద ను జ రి పే - | - - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు శ్రీరంగ పట్టణమున వేంచేసియున్న రంగనాథుని వైభవమును కీర్తించుచూ "ధారెదేసి కన్నులుగల దేవేరులు యిరుప్రక్కల నిన్ను కొలుచుచుండగా, ఆళ్వారులు, సద్భక్తులు నిలిచి నీ గుణగానమును జేయుచుండగా పరమపురుషుడవైన నీవు మా పాలి పెన్నిధానమవై, నైవేద్యముల నారగించెడివేళ ఓ వరదా! మావంటి వారియందు కరుణజూడవయ్యా! ఓ కావేటిరంగయ్యా'' అని అయ్యవారు స్వామిని ప్రార్థించుచున్నారు.

సారంగ - ఆది

ప. కరుణజూడవయ్యా కావేటి రంగయ్య! ॥క॥

అ, ప. పరమ పురుష నిను మాపాలి పెన్నిధానమా
వరద నలుగురిలో పరమొసగి కరమిడి! ॥క॥

చ, చేరెదేసి కనులచే జెలంగు భయ నా
చ్చారులతోను మరి సద్భక్తులతో యాళ్
వారులతో నీవు వరనైవేద్యముల
నారగించు వేళల హరి త్యాగరాజునిపై! ॥క॥

ప. - సస పా పా పమ పదని | సా - నిదా | పమరి గ మరి ||
- కరు ణా జూ డ - వ - - | య్యా - - మా | య - - య్య - - ||

2. - సస పా పా పమ పదని | సా రిసినిసిద ప | మదపమరి గ మా ||
- కరు ణా జూ డవ - - - | య్యా - - - - మా - | య - - - య్య - - ||

రి ని సరి సరి రి మ ప దా | పమదపమరి గ | మా రి ||
- కా - వే - - టిరం - - | - గ - - - - - - | య్య - ||

రి సస పా పా పమ మా | పా - - | - - - - ||
- క రు ణా జూ డ - వ | య్యా - - | - - - - ||

అ. ప. - పమ పా పని దప ప దని | సా - - | నిస గరి సా ||
- ప ర మ పు రు ష - మా - - | పా - - | - - - - లి ||

సరి సరి ని నిసనిస దా దనిదప | మ ప దా పా | పదని సి దా ||
పె - - - న్నిధా - - - - - వ - - - | మా - - - | - - - - - - ||

- పదనిసి రిస దా - - | మపదనిసని దా | పా - - ||
- వ - ర - - - ద - - | న - లు - గు - రి | లో - - ||

- దపపపా మ పదప | నిసరి సదపమప | దపమరి గ మరి ||
- వర మొుస గి - - - | క - ర - - - మి - | - - - - - డి - - ||

- సని పా పా పమ మా | పా - - | - - - - ||
- క రు ణా జూ డ - వ | య్యా - - | - - - - ||

చ. - ప పప మరి రి గ మరి రి | నిసా రి సా రి | పా పమ పా ||
- చార దే - సి - క - మల | చే - చెంగు | త య - వా ||

- ప మ రి గ మా రి ప స | ని స రి స రి | పా ప మ పా ||
- దా - - రు ల తో ను స | ద్భ - - క్తు ల | తో - - యాశ్ ||

- ప ద పా ప మ రి గ మా రి రి | స పా సా - మ ప | - ద నీ స స ||
- వా - రు ల - తో - - నీ వు | వ ర నై - వే - | - ద్య ము ల ను ||

- ద ని స గ రి స ని స రి స ని స | ద ప మ ప ద ని స ని |
- ఆ ర గిం - - చు వే - ళ - ల - | హ రి ణ్యా - - - గ - |

ద ప మ రి గ మ రి ||
రా - జు - ని - పై ||

- స స పా పా ప మ మా | పా - - | - - - - ||
- క రు ణ జూ డ - వ | య్యా - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "నిన్ను కొలిచెడివారు నిష్కామచిత్తులై యుండినచో వారికి కర్మబంధములను తొలగించ రక్షింతువు నీవు క్రూరులైన రాక్షసులను సంహరించి జగములను రక్షించిన గౌరివి ఓ మారవైరి రమణి! మంజుభాషిణి! తల్లీ" అని అయ్యవారు పరమశివుని రాణియగు పరాత్పరిని కొనియాడుచున్నారు. అయ్యవారి కీర్తనములను సంపాదించి ముద్రించిన వారి గ్రంథములయందీ రచన కానవచ్చుటలేదు. ఇందు ముద్రాచరణమును దొరకుటలేదు.

**రాగ లక్షణము :**

నాసికాభూషిణి యిప్పటి వాడుక ప్రకారము డెబ్బదియవ మేళము. ఇందు ష - రి, అం - గ, ప, చ - ధ, కై - ని స్వరములు పలుకుచున్నవి ఇది సంపూర్ణ సంపూర్ణము. ప్రాచీన వాగ్గేయకారుల రచనలు యీ రాగమున కనబడుటలేదు. 72 మేళములలోను కీర్తనలను చెప్పిన కొందరు ఆధునిక రచయితలు చెప్పిన రచనలలో కొన్ని దొరకవచ్చును.

## నాసికా భూషిణి - రూపకం

ప. మారవైరి రమణి మంజుభాషిణి! ॥మా॥

అ. ప. క్రూరదానవేభవారణారి గౌరి! ॥మా॥

చ. కర్మబంధ వారణ నిష్కామ చిత్తవరదే
ధర్మవర్ధని సదావదన హాసే శుభఫలదే! ॥మా॥

ప. గా రి సా స || రి గ మా పా ||
మా ర వై రి || ర మ ణి - ||

పా ప మ గా రి || సా - - - - ||
మం ఖ - ణా మి || ణి - - - - ||

గా రి సా స || రి గ మా పా ||
మా ర వై రి || ర మ ణి - ||

ద ని దా ప మ గ మ ప ద ని ద || ప మ గ రి సా ||
మం - - ఖ - ణా - - - మి - || ణి - - - - ||

గా రి సా స || ప గ మా పా - - ||
మా ర వై రి || ర - మ ణి - - ||

1. సా స సా స || స ని దా ని సా స ||
క్రూ ర దా న || వే - - ళ వా ర ||

రి గ సా స || ద ని సా ని ద ప ద ని ద ప మ ||
ణా - రి - || గొ - - - - రి - - - - - ||

2. సా స స ని ద ని || ద ప మా ప ద ని సా స ||
క్రూ ర దా - - న || వే - - ళ వా - - ర ||

రి రి సా ప మ గా రి స || ద ని స రి ని స ని ద ప మ గ మ ||
ణా - - - - - రి - || గొ - - - - - రి - - - - - ||

గా రి సా ప || ప గ మా పా - - ||
మా ర వై రి || ర - మ ణి - - ||

చ. పా ప పా ప మ || ప గ మా ప ద ని ద ||
కర్మ బంధ - || వా - - ర ణ ని - ||

ని స స ద ని || ద ని సా స ని ని ద ద ప ప మ ||
షా్క మ చి - త్త || వ - ర దే - - - - - - - ||

2. ప ద ని స ని ద ప ద ని ద ప మ || గ రి గా గ మ పా ద ప ||
క - - - ర్మ - బం - - - ధ - || వా - - ర - ణ ని - ||

ద ని సా స ని ని రి స || ద ని సా స ని ని ద ద ప ప మ ||
షా్క - - మ - చి - త్త || వ - ర దే - - - - - - - ||

సా ప సా స || స ని దా ని సా స ||
ధ ర్మ వ ర్ధ || నీ - - స దా వ ||

రి రి గా సా || ద ని సా ని ద ప ద ని ద ప మ ||
ద న పో సే || శు - భ ఫ - ల - దే - - - ||

గా రి సా స || ప గ మా పా - - ||
మా - వై రి || ర - మ ణి - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "సరసీరుహనేత్రవగు ఓ జగదంబా! నీవు స్వరరాగలయాది మూర్ఛనా సహితమగు సంగీతమునకు మాతృకవు. నీ కృపా కటాక్షము కలుగుట వలననే నారదాదులు నాదవిద్యను ఆ ముష్మిక సాధనముగా పొందగలిగినారు. నీవు పరమ కృపానిధివి. నాయందును కృపగలిగి బ్రోవవే తల్లీ" అని అయ్యవారు జగదంబను ప్రార్థించు చున్నారు.

ఇదియు నిటీవల బయలుపడిన అయ్యవారి రచనయని తెలియుచున్నది. ఇందు రాగ నామమగు అమృతవర్షిణి అను వాక్యము కనబడుచున్నది. అయ్యవారు రాగనామము చెప్పెడి యలవాటులేని వారనునది జగద్విదితమగు విషయమే! ఎవరో అయ్యవారి ముద్రతో యీ రచనను ప్రచారమునకు తెచ్చియుందురేమో నని తోచుచున్నది. ఇట్టివి యింకనూ కొన్ని రచనలు పొందుపరచుట జరిగినది. అయ్యవారి ముద్రగల సాహిత్యముల నన్నింటినీ యీ సంపుటములలో పొందుపరచుటయే మా యుద్దేశ్యము. ఇందలి రచనలు ఎన్ని అయ్యవారివో ఎన్ని కావో విమర్శకులు నిర్ణయించుకొందురు గాక!

**రాగ లక్షణము :**

అమృతవర్షిణి యిప్పటి వాడుక ప్రకారము 72వ మేళమగు రసికప్రియ జన్యము.

ఆరోహణ : స గ మ ప ని స

అవరోహణ : స ని ప మ గ స

ఇందు రిషభ, ధైవతములు లేనందున దీనిని యింకను అనేక మేళములకు జన్యముగా చెప్పుకొనుటకు అవకాశము కలదు. ఇది ముద్దుస్వామి దీక్షితులవారిచే సృష్టింపబడిన రాగమని సంగీత సంప్రదాయ ప్రదర్శినియను తమ లక్షణ గ్రంథమునందు సుబ్బరామ దీక్షితులవారు చెప్పియున్నారు. రామస్వామి దీక్షితులవారిచే కల్పింపబడిన హంసధ్వని యను రాగమునందు అయ్యవారు రచనలను చెప్పియున్నారు. అట్లే యీ రాగము నందును రచన చెప్పుకున్నారని యనుకొనవచ్చును.

**అమృతవర్షిణి - ఆది**

ప. సరసీరుహనయనే సరసిజాసనే
శరదిందు నిభవదనే అంబ ! ॥ప॥

అ. ప. పరమ కృపానిధి నీవేయని నిను
నిరతము నమ్మితి బ్రోవవే తల్లి। ॥వ॥

చ. స్వరరాగలయ కృతిమర్మంబులు
నారదాది మునుల కుపదేశించే
వరదాయకి అమృతవర్షిణీ
మరవకు లలితే త్యాగరాజనుతే! ॥ప॥

ప. - ని సా గా - మా పా - ని నీ । సా - స ని । పా ప మ గ మ గా ॥
- ప ర సీ - రు హా - న య । నే - వ ర । సి జా - - - న ॥

2. స ని సా గా - మా పా - ని నీ । స ని స గ సా స ని । ప ని ప మ గ మ గా ॥
నే ప ర సీ - రు హా - న య । నే - - - - వ ర । సి - జా - - - న ॥

3. స ని సా గా - మా పా - ని సా । గ మ గా సా స ని । ప ని ప మ గ మ గ ॥
నే ప ర సీ - రు హా - న య । నే - - - స ర । సి - జా - - - న ॥

1. స ని సా ని ఫా నీ స గా మ ప మ । గా మా ప మ గ స ని ।
నే శ ర దా - దు ని శ వ ద - । నే - - - - । - - ।

ప ని ప మ గ మ గా ॥
అం - బ - - - - - ॥

స ని సా ని ఫా నీ స గా మ ప మ । గ మ ప నీ - ప ని । స గా - స ని ప మ ॥
- శ ర దిం - దు ని శ వ ద - । నే - - - - అం- । - - - బ - - - ॥

గ స ని సా గా - మా పా - ని ని । సా - - । - - - - ॥
- - ప ర సీ - రు హా - న య । నే - - । - - - - ॥

అ. ప. - పనిప నిసా సని సా । గా మ గ గ స గ స ।
- పరమ కృపాని - ధి । నీ - వే - - - - ।

స ని స ని ప ని సా గ స ॥
య - ని - ని - ను - - ॥

1 సనిపనిపనిసనిపమ గమపని । సగసగ గ మ గా । సగ సా ని ని ॥
- - పరమ కృపా - - - ని - ధి - । నీ - - - వే - - । య - ని నిను ॥

- స ని ప మా గా గ మ గ స । గ మ ప ని స ని ప ని । ప మ గ మ ప మ గా ॥
- ని ర త ము న - - మ్మితి । శ్రీ - - - వ - వె - । త - - - ల్లి - - ॥

స ని సా గా - మా పా - ని నీ । సా - - । - - - - ॥
- న ర సీ - రు హా - న య । నే - - । - - - - ॥

చ. - స పా పా మ గ మ గా సా । - స గా గ సా । గ మ ప ని స ని పా ॥
- స్వ ర రా - గ - ల య । - శృ తి మ - । ర్మం - - - బు - లు ॥

ప ని ప ని స ని ప ని పా ప మ । గ మ గా గ స । గ మ ప ని సా ॥
నా ర దా - - ది ము - ను ల - । కు - ప దే - । శిం - - - చే ॥

- ప ని ప ని సా స ని సా । గ మ గా సా స ని । ప మ గ స గ మ ప ని ॥
- వ ర దా - - య - కి । అ - - మ్మ - త । వ - - - కి - ణి - ॥

స ప గా స నీ పా ప మ ప ని । ప ని స ని ప ని ప మ ।
- మ రు వ కు ల లి - తే - । శ్యా - - - గ - రా - ।

గ మ ప మ గ మ గ స ॥
- - జ - ను - తే - ॥

ప ని సా గా - మా పా - ని నీ । సా - - । - - - - ॥
- వ ర సీ - రు హా - న య । నే - - । - - - - ॥

ని సా గా మ పా ని స ని ప మ గ మ గ । ప నీ సా గ మా । ప మ ప ని స గ సా ॥

గ మా గా స ని ప ని సా ని ప మ గ । ప గా మా ప ని ప । స ని ప మ ప ని సా ॥

ని సా గ స ని ప ని స నీ ప మ గ స గ । మ పా ని ప మ గ మ । ప స ని ప నీ ॥

సా - ని పా - మ గా - స గా - మ । ప ని సా మ ప నీ । గ మ పా స ని ప మ ॥

గ స ని సా గా - మా పా - ని ని । సా - - । - - - - ॥
- - వ ర సీ - రు హా - న య । నే - - । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము "ప్రహ్లాద భక్తవిజయ" మను యక్షగానము నందలిది. ఇందు దానవులచే దండింపబడి ప్రహ్లాద బాలుడు తనయందు త్రోయబడుట గని సముద్రుడు భయాందోళితుడును, కరుణా రసార్ద్రహృదయుడును నై ప్రహ్లాదబాలుని తన కరముల యందు గైకొని "మహాభక్త శిఖామణివగు నిన్ను మీవారు కష్టములపాలు చేయుచున్నారు. నాయనా! నీ భక్తికి సంతసించితిని ధనకనక వస్తువాహనాదులు, రథగజతురగాది సైన్యములు, దార పుత్రాదులు, దివ్యసౌధాదులు, ఒకటి అననేమి? నీకేవి కావలెనో అవియన్నియు కోరుకొనుము. నీ కిప్పుడె అవి కలుగునట్లు వరముల నిచ్చెదను" అని సాగరరాజు పలుకుచున్నట్లు అయ్యవారు గానము చేయుచున్నారు.

**ఆరభి - చాపు**

ప. అడుగు వరముల నిచ్చెదను! ||అ||

అ. ప. అడుగడుగుకు నిన్నే దలచు చున్నాను
అద్భుతమైన భక్తి సొక్కినాను! ||అ||

చ. ధనకనకములు యెన్నైన నీకు
దార పుత్రులు సొగసైన యిండ్లు
చనువున నొసగుదు సంశయమేల
తనువు చిక్కగ నేల దానవ బాల! ||అ||

2. అక్రమ దనుజుల గొట్టినీ
యాపదలను దలమెట్టి
విక్రమమున బహు విఖ్యాతిగా విధి
శక్రాదుల బట్టముల నొసగెదను! ||అ||

3. వాజి గజాందోళికములు నీకు
వరమైన మణి భూషణములు
రాజిగ నొసగక రవతాళలేను
వర త్యాగరాజాప్తుడ నేను! ||అ||

గమనిక:- ఆరభి రాగము నందలి కీర్తనములను వరుసగా సమర్పుకొనునపుడు 5 వ సంపుటిలో యీ కీర్తనము తప్పిపోవుటచే యిచ్చట పొందుపరచు చున్నాను. రాగలక్షణము 5 వ సంపుటి లోని ఆరభిరాగ కీర్తనలకు ముందు పొందుపరచుట జరిగినది.

ప. రి రి రి । రీ మ గ రి రి । ప రి పా । స ని దా రి స ॥
అడుగు । వ ర - ము ల । ని - - । చ్చె - - ద - ॥

రీ - । రి ప మ గ రి స ॥
ను - । - - - - - - ॥

2. రి రి మ పా । పా ద ప మ గ రి రి ॥
అడు - గు । వ - - ర - ము ల ॥

పా రి స స ని దా । దా రి స ॥
ని - - - - - । చ్చె ద - ॥

రీ - । రి ప మ గ రి స ॥
ను - । - - - - - - ॥

3. రి మ ప ద స ని । ద ద ప ప ॥ మ ప ద రి సి ని । ద ద ప ప మ గ రి స ॥
అ - డు గు - - । వ ర ము ల ॥ ని - - - - - । చ్చె - - - ద - - - ॥

రి రి మ । రి మ పా మ ప ద ప మ గ రి స ॥
ను - - । - - - - - - - - - - - - ॥

4. రీ ద ద పా । ద రి సి ని ద ప ॥ మ ప ద రి సి ని । ద ద ప ప మ గ రి స ॥
అ డు - గు । వ - ర - ము ల ॥ ని - - - - - । చ్చె - - ద - - - - ॥

రీ - । సా - - ॥
ను - । - - - ॥

ప. ప పా ప పా । మ గ రీ రి మ పా ॥ మ పా ద సా । స ని దా రీ సి రీ ॥
అ డు గ డు । గు - కు ని - న్నే ॥ త ల చు చు । వ్వా - - - - ను ॥

రి - రి మ గ | రి స - స ని ద ప || మ ప ద రి స ని |
అ - ద్భు త - | శ - - క్తి - శి - || సౌ - - - శ్ర - |

ద ద ప ప మ గ రి స ||
న్నా - - - - - ను - ||

రి రి రి మ | పా ద ప మ గ రి రి || సా రి రి స ప ని ధా | ధా రి స ||
అ డు గు - | వ - - ర - ము లు || ని - - - - - - | చ్చె ద - ||

రి - | నీ - - ||
ను - | - - - ||

చ. ద దా ప దా | ప ప పా || పా - పా - | ద ప మ గ రి స రి ||
ధ న క న | క ము లు || ఎ - న్నై - | న - నీ - - - కు |

రి రి మ గ | రి రి స స || రి మ పా మ ప | దా స ని ద ప ||
ధా ర పు - | త్రు లు సౌ గ || సై - - న - | యిం - - - డ్ల ||

ప పా ప పా | మ గ రి రి మ పా || మ పా ద సా | స ని దా రి స రి ||
చ ను వు న | నొ - న గు - ధు || సం - శ య | మే - - - - ల ||

రి మ గ రి రి | సా స ని ద ప || మ ప ద రి ప ని | ద ద ప ప మ గ రి స
త ను - వు చి | క్క - గ వే ల || దా - - - న - | వ - శా - - - - ల |

రి రి రి మ | పా ద ప మ గ రి రి || సా రి స స ని ధా | దా రి స ||
అ డు గు - | వ - - ర - ము ల || ని - - - - - | చ్చె ద - ||

రి - | ని - - ||
ను - | - - - ||

# కర్ణాటక సంగీత వికాసానికి త్యాగరాజు సేవ

ఒక స్థాయిలో పన్నెండు స్థూల స్వరూపాలు, ఏడు పేర్లు గల నాద వైచిత్ర్యం సంగీతం అనే పేరుతో విరాజిల్లుతూ ఉన్నది. అక్షర స్వరూపమయిన సాహిత్యం ఎన్నో భాషలుగా రూపొంది ప్రపంచంలోని దేశ దేశాలలో మానవుల విజ్ఞానాన్ని అనాదినుంచి ముందు తరాల వారికి అందించడానికి గ్రంధాలుగా రూపొందుతూనే ఉంది. అయా భాషలలో జ్ఞానం కలవారికి మాత్రం అక్షర రూపంలో ఉన్న విజ్ఞానం అందుబాటులో ఉంటుంది.

అపాత మధురం, అని పెద్దలు చెప్పిన వాక్య స్వరూప మయిన సంగీతం దేశ, కాల, భాషా పరిధులు అతిక్రమించి నిత్య నూతనంగా, తేజో స్వరూపమై ఎప్పుడూ ఉంటూనే వుంటుంది.

మానవుడు తన మానసిక భావోద్రేకాలను ధ్వని రూపంలో వ్యక్తం చేసుకోవడానికి భాషకన్నా ముందుగా గానమే ఉపకరించి ఉండాలి. ఈ గానం క్రమంగా ఒక శాస్త్రాన్ని ఏర్పరచుకొని భాషా సహాయాన్ని కూడా సంపాదించుకొని గీతం, వాద్యం, నృత్యం, అనే అంతర్విభాగాలలో విజ్ఞులు ఏర్పరచిన మార్గాలలో స్థల, సమయ ప్రభావాలను జీర్ణించుకుంటూ దేశ దేశాలలో వస్తువు ఒకటే అయినా, భిన్న భిన్న స్వరూపాలతో వృద్ధి పొందుతూ వచ్చింది

భారత సంగీతంలో వీణ, వేణు మృదంగాలు చాలా ముఖ్య మయిన వాద్య విశేషాలు. గాత్రం తరువాత వీటిదే అగ్రస్థానం. ఇందులో వీణ తంత్రీ వాద్యం, ఇది సుమారు రెండు వేల ఏండ్ల నుండి వాడుకలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో పాటే గాలి వాద్యమయిన వేణువు, చర్మవాద్యమయిన మృదంగం అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి.

వీణ ఎన్నో విచిత్రములయిన ఆకృతులు మార్చుకుంటూ గాత్ర సంగీతజ్ఞులకు సన్నిహితంగా, ప్రక్క వాద్యంగా రూపొందుతూ వచ్చింది.

ఈ వీణలో వచ్చిన మార్పులు సంగీత సమగ్ర స్వరూపాన్నే మార్చివేసిన ఘట్టాలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. వ్యక్తులు విద్యలకు అధిదేవతలుగా, ఆది గురువులుగా రూపొందుతూన్న రోజులలో వారి కృషి ఫలితంగా ఎన్నో వీణలు వాడుకలోనికి వచ్చాయి. ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి ఒకప్పుడు ఒక వ్యక్తి సృష్టించిన వస్తువే ఈ నాడు మన కళ్ళముందు మరొక పేరుతో వ్యవహరింప బడుతూ వుండడం కాల సహజ మయిన లక్షణం. ఇక స్థూలంగా వీణా విశేషాలు చర్చించు కుందాం. ఈనాడు దేశంలో కనబడుతున్న వీణలు ప్రాచీన వీణలో ఉన్న "గోటు వాద్యం" అనబడే "మహా నాటక వీణ" ఒకటి ఇది "బీన్" అని ఉత్తర భారతంలో కూడా సక్రృత్తుగానే వాడుకలో ఉంది. రెండు "సరస్వతి వీణ" ఇది దక్షిణ భారతంలో చాలా ప్రచారంలో వుంది. (దీనికే "కచ్ఛపి" అని వెనుకటి కాలంలో పేరు వుండేదట.) ఈ వీణకు ఇప్పటి స్వరూపాన్ని సుమారు అన్నమాచార్యుల వారికి తరువాత వాడైన సోమేశ్వర పండితుడు ఆవిష్కరించినట్లు తెలుస్తోంది ఎందుకంటే అన్నమాచార్యుల వారికి కొంచెం ముందరి వారు, సమకాలికులు అయిన శ్రీకృష్ణ దేవరాయలు వారి ఆస్థాన దిగ్గజాలలో ఒకరయిన అల్లసాని పెద్దనామాత్యులు తమ "మను చరిత్ర" అనే ప్రబంధంలో నాటరాగానికి శ్రుతి చేసిన వీణ వాతాయన వాతాహతికి అసమయంలో దానంతట అదే పలుకుతోంది. ఓ లోలాక్షి ప్రాతః సమయ రాగమయిన దేశాక్షికి శ్రుతి చేయవే అని చెలికత్తె చెప్పినట్లు వ్రాశారు. అందే రాగాన్ని వాయించాలంటే ఆ రాగాలలో వచ్చే స్వరాలకి తీగలు శ్రుతి చేసుకోవలసిన అవసరము ఉన్న వీణలే ఆ రోజులలో వాడుకలో ఉన్నట్లు వ్యక్త మవుతోంది. పింగళి సూరనామాత్యుడు కూడా తన "కళా

పూర్ణోదయము" అనే ప్రబంధంలో నారదుడు నభో మార్గంలో ద్వారకా నగరానికి వస్తున్న సందర్భాన్ని వర్ణిస్తూ ''మహతి'' అనే నూట ఎనిమిది తంత్రులుగల ఆయన వీణ గాలి తాకిడికి తనంత తానుగా నారాయణ నామ స్మరణాన్ని చేస్తున్నట్టుగా చెప్పారు. అంటే ఈ నాడు ''Harp'' అనబడే పాశ్చాత్యవాద్యం ''సంతూర్'' అనే కాశ్మీర్ వాద్యం, మన దేశంలో అక్కడ అక్కడ కనబడుతూన్న ''స్వర మండలి" అనే వాద్యం, ఇవన్నీ అల్లసాని పెద్దన్నగారు, పింగళి సూరన్నగారు, వర్ణించిన వీణలు చాలాకు మిగిలిన స్వరూపాలనే చెప్పుకోవాలి. అతి ప్రాచీనమైన ''శిప్పధికారం" అనే తమిళ కావ్యంలోను, తరువాత దయిన భరతాచార్యుల వారి నాట్యశాస్త్రం లోను, తరువాత వచ్చిన సంగీత గ్రంథాలలోను, చెప్పబడిన వీణలన్నీ ఈ ''స్వరమండలి'' కోవకు చెందినవే.

ఇంకొక సంగతి. భరతచార్యుల వారు తమ నాట్యశాస్త్రంలో ఎన్నో విషయాలు ఎంతో వివరంగాను, విపులంగాను, చర్చించారు. కాని వీణ గురించి చాలా తక్కువగా వ్రాశారు. ఈ నాడు వాడుకలో ఉన్న వీణ మీద పలికించే దశవిధ గమకాలు, తానం మొదలయినవి వాయించే పద్ధతి అసలు వీణా వాద్యాన్ని ఏ విధంగా అభ్యసించాలి? మొదలయిన విషయాలను గురించి చాలా క్లుప్తంగా చెప్పకు పోయారు. కొన్ని చెప్పనే లేదు. కారణం వారి కాలంలో ఉన్న వీణ శ్రుతి శాస్త్ర విశారదుడు కాని వాడు ముట్టుకో దగినదికాదు. స్వరమండలి అనే వాద్యాన్ని శ్రుతిచేయడం ఎంత కష్టమో తెలిసిన వారికి ఈ సంగతి వేరే చెప్పనక్కర లేదు. వీణకు మెట్లు వేసి వాయించే పద్ధతి వచ్చిన దగ్గరనుంచి మన సంగీతంలో మార్పులు రావడం మొదలెట్టాయి. గమక వరి కాదులు, మొదలయిన గాత్ర ధర్మానికి సన్నిహితంగా వీణలో వాయించడానికి, కొన్ని స్వర సంపుటి విధానాలు వాద్యంలో ప్రత్యేకంగా స్పష్టం చేసుకొని పాడుకోవడానికి అవకాశాలు ఏర్పడ్డాయి. అంటే ఈ వీణ వచ్చిన తరువాత మన సంగీతంలో బ్రహ్మాండ మయిన మార్పు వచ్చింది.

ఇప్పటి వీణ మేళం చేసుకోనే పద్ధతి, తంత్రులు శ్రుతి చేసుకొనే పద్ధతి, వాయించే విధానం, వీటన్నిటినీ, ఒక రకంగా తీర్చిదిద్ది పదిహేడవ శతాబ్దంలో వెంకటమఖి తమ ''చతుర్దండి ప్రకాశిక''లో చక్కగా వ్రాశారు. వీరికి తరువాత వారందరూ వీణ సంప్రదాయాలని క్రమంగా వృద్ధిపరుస్తూ కర్నాటక సంగీతాన్ని అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్ళారు. ఈ నాడు ప్రపంచంలో ఉన్న అన్ని సంగీత పద్ధతులలోను, కర్నాటక సంగీత పద్ధతి చాలా క్లిష్టమయిన ప్రత్యేకతలు గల విశిష్టమయిన పద్ధతి అనడంలో అతిశయోక్తి లేదు. ఇది ఒక రకంగా క్లుప్తమయిన సంగీత చరిత్ర.

ఈ చరిత్రను దృష్టిలో ఉంచుకొని శ్రీ త్యాగరాజస్వామివారు కర్నాటక సంగీతానికి సమకూర్చిన అలంకారాలు గమనిద్దాం.

ఈనాడు కర్నాటక సంగీతానికి త్రిమూర్తులని అందరూ అనుకుంటూ ఉన్నట్లు త్యాగరాజస్వామి, ముద్దుస్వామి దీక్షితులవారు, శ్యామశాస్త్రిలవారు కాకుండా క్షేత్రజ్ఞులవారు, దీక్షితులవారు, త్యాగరాజస్వామి అని అనుకోవడం న్యాయమేమో అనిపిస్తుంది. కారణం శ్యామశాస్త్రిలవారియందు నిరాదరణకాదు. మహాభక్తులు సంగీత రచయితలు ఎందరో ఉన్నారు. వారిలో శ్యామశాస్త్రిలవారు ఒకరు. కర్నాటక సంగీతానికి ఒక స్వరూపాన్ని తీర్చిదిద్దడానికి నేను చెప్పిన సంగీత త్రిమూర్తులుచేసిన సేవ వివరిస్తాను.

ప్రాచీన గ్రంథకర్తలు ఉదాహరించిన రాగాల స్వరూపాలు ఇదమిత్థంగా తెలుసుకొనే అవకాశం మనకు ఎప్పుడో పోయింది కొంతవరకు అన్నమాచార్యుల వారు వాడిన రాగాల చాలాకు స్వరూపాలు అక్కడా, అక్కడా దొరుకుతున్నాయి. వాటిలో చాలారాగాలకి గమకాలను తొలగించడంవల్ల వాటి స్వరూపాలు పూర్తిగా మారిపోయాయి. ఇలా మారిపోయిన రాగాలకి కొన్ని సందర్భాలలో వేరే వేరే నామకరణాలుకూడా జరిగిపోయాయి. ఇకపోతే ఈ గమకాల తొడుగులు అలంకరించుకోలేని రాగాలు చాలావరకు నామరూపా

లేకుండా పోయాయి. అటువంటి వాటికి ఉదాహరణ : పాడి, టక్క, కొండమలహరి, గుమ్మ కాంభోజి, మెంద బౌళి, అహిరి, అమరసింధు, సాళంగ, హిజ్జిజ్జి, గజ్జరి, తెలుగు కాంభోజి, ముఖారిపంతు, రేవగుప్తి, ఘంటె, గౌరిపంతు మొదలయినవి. కొన్నిరాగాలు కొంతవరకు గమకాల పొందికలు అలంకరించుకున్నా అంతంత మాత్రంగానే ఉండిపోయాయి. వీటికి ఉదాహరణ : గౌళిపంతు, నీలాంబరి, నవరోజు, మలహరి, నారాయణ గౌళ, పునాంగవరాళి, అహిరి,, ఘంటా, సైంధవి, నాదనామక్రియ, బౌళి, కురంజి, ఎరుకల కాంభోజి మొదలయిన రాగాలలో చాలాక్లుప్తమయిన సందార్భాలలో సకృత్తుగా రచనలు కనబడుతున్నాయి కాని కొన్నిరాగాలు మాత్రం చాలా చక్కగా గమకాలు అలంకరించుకొని పేర్లుకూడా మార్చుకోకుండా వుంటూ వస్తూ ఉన్నాయి. అలాంటి వాటిలో కాంభోజి, శంకరాభరణము, భైరవి, సావేరి, కళ్యాణి, తోడి సౌరాష్ట్రి మొదలయినవి.

ఇప్పుడు ఈ పరిశీలనా దృష్టితో గమనిస్తే క్షేత్రజ్ఞులవారు రచించిన 4200 పదాలను ఎన్ని రాగాలలో పాడి ఉంటారో చెప్పలేము. కాని ఈనాడు లభ్యమయిన మువ్వ గోపాల పదాలు పరిశీలిస్తే సుమారు 49 రాగాలు మాత్రమే వాడినట్టు తెలుస్తోంది. ఈ నలభై తొమ్మిది రాగాలలోను క్షేత్రజ్ఞులవారికి తరువాత వారైన దీక్షితుల వారు, త్యాగరాజస్వామివారు ఎన్నెన్ని రచనలు చేశారు అనేది గమనిస్తే వారు ముగ్గురు విరాజమానులైన సమయాలలో ఏ రాగం ఎంతెంత మనోరంజకముగా ఉండేదో స్పష్టం అవుతుంది.

ఇప్పుడు మనం అనుకొన్న 49 రాగాలుకాక దీక్షితులవారు వాడిన రాగాలు త్యాగరాజస్వామివారు వాడిన రాగాలు పరిశీలిస్తే మరికొన్ని క్రొత్తవిషయాలు బోధపడతాయి. అవి ఏమిటంటే డెబ్బయిరెండు మేళ కర్తలు సంగీతశాస్త్రం మీద తమ ప్రభావాన్ని ప్రసరించడానికి ముందు ఒకస్థాయిలో గల పన్నెండు ధ్వనులలోను ఎన్ని కావలిస్తే అన్నిటిని (అంటే రెండు గాంధారాలు, రెండు రిషభాలు మొదలయినవి) ఉపయోగించుకుంటూ రాగాలు పాడుకొనేవారు. ఆదిలో ఎనిమిది, ఆ తరువాత ఇరవై ఇంకా ఇంకా వేరు వేరు సమయాలలో వేరు వేరు సంఖ్యలుగా మేళాలు వారి వారి సమయాలలో ఉన్నట్లుగా గ్రంధకర్తలు వ్రాశారు. ఇది గమనిస్తే హిందుస్థానీ సంగీత పద్ధతిలో గల "ఠాట్" అని విభజనపద్ధతి ఈ కోవకి చెందినదిగానే తోస్తుంది. డెబ్బయిరెండు మేళకర్తల విభాగం ప్రకారం ఒకస్థాయిలోగల పన్నెండు ధ్వనులలోను ఏడింటిని మాత్రమే (అంటే స, రి, గ, మ, ప, ద, ని,) తీసుకొని మేళకర్త ఏర్పడి ఈ మేళకర్తకు జన్యరాగాలుగా అంటే ఆరోహణ అయిదు, అవరోహణ అయిదు : అవరోహణ అయిదు ఆరోహణ ఆరు; ఈ విధంగా స్వరాలను హెచ్చింపు తగ్గింపులతోను, వక్రవిశేషాలతోను, ఈనాడు గల కర్నాటక రాగాలు వందలాదిగా ఏర్పడ్డాయి. అయిదు స్వరాలకు తక్కువగా ఏ రాగములేదు. ఇప్పుడు అలాంటి రాగాలుకూడా అక్కడా అక్కడా వింటున్నాం.

ఈ జన్య జనక రాగాల వ్యవస్థలో ఇమడకపోయినా కొన్ని పూర్వ ప్రసిద్ధ రాగాలు ఈనాడు కూడా ప్రత్యేక హక్కులతో కర్నాటక సంగీతంలో నిలిచిపోయాయి. అంటే జనక రాగమయిన మేళంలేని స్వరాలు కూడా ఈ రాగాలలో వాడుకోవచ్చు గనుక అటువంటివి "భాషాంగ రాగాలు" అంటారు. ఇటువంటి వాటిలో ఈనాడు అఠాణా, భైరవి, హుసేని, ముఖారి, అహిరి, సారంగ, కాంభోజి, ఆనందభైరవి, నీలాంబరి, కానడ, కాపీ అలాటివే ఇంకా ఎన్నో ఉన్నాయి. హిందుస్థానీ పద్ధతిలో సర్వసాధారణంగా స్వరాల సంపుటీకరణ, వాటి ప్రయోగాలు, వీటివల్లే రాగాల స్వరూపాలు నిశ్చయిస్తారు కనుక రెండు గాంధారాలు; రెండు నిషాదాలు, వగైరాల ప్రయోగాలకు ప్రత్యేకహక్కు అవసరమేలేదు. అయితే ఈనాడు వాడుకలో ఉన్న కర్నాటక సంగీత పద్ధతిలో గల రాగాల (కొన్ని మినహాయింపులు ఉన్నప్పటికి) ప్రస్తరణ పద్ధతి చాలా అందంగాను, పొందికగాను వుండి, సంగీతం కొద్దిగా తెలిసినవారికికూడా రాగాలను గుర్తించడానికి వీలుగా వుండడంలో అతిశయోక్తిలేదు. ఘడియలు, విఘడియలు మొదలైన విభాగాలతో అనంతమయిన కాలానికి లెక్కలుకట్టి, కొన్నివేల సంవత్సరాలకు ఉద్భవించబోయే మానవులందరికీ జాతకాలుగా వాడే గ్రంధాలు సృష్టించిన ద్రష్టలు ఉద్భవించిన దేశం ఇది.

ఒకస్థాయిలో గల పన్నెండు స్థూలధ్వనులను మధ్య మధ్య గల అంతరాలు వాటియందు శ్రుతులను గుర్తించి మానవ మేధస్సు గణితశాస్త్ర సహాయంతో సృష్టించ గలిగినన్ని రాగాలు సృష్టించి, శ్రుతులు, రాగాలు అనంతములు అనకొనసకి చెప్పి. రాగాలలో చాలా కొద్దిరాగాలు మాత్రమే వినసొంపుగా వుండి మనస్సుకు ఆనందం కలిగిస్తాయని చెప్పారు. ప్రాజ్ఞులయిన సంగీత కోవిదులు, మహానుభావులయిన వాగ్గేయకారులు కర్ణపేయంగా ఎన్నో రాగాలలో గేయకల్పనలు చేశారు సంప్రదాయ సిద్ధంగా వాడుకలోవున్న రాగాలన్నిటిలోను ముద్దుస్వామి దీక్షితులవారు రచనలు చేశారు. క్షేత్రజ్ఞుల కాలానికి దీక్షితులవారి కాలానికి మధ్య ఎక్కువ దూరం లేకపోయినా క్షేత్రజ్ఞులు 49 రాగాలేవాడితే దీక్షితులవారు సంప్రదాయమైన సంగీతాన్ని వేదంలా గురుముఖత అభ్యసిస్తూ వచ్చినవారి కోవకి చెందుతారు గనుక వీరు తమ గురువుల పరంపరలో నిలిచిన రచనలు, రాగాలు, తమ శిష్యులకు చెప్పి, తాము ఆ రాగాలలో క్రొత్త రచనలుకూడా ఎన్నో చేశారు విషయం సుబ్బరామ దీక్షితులవారి "సంగీత సంప్రదాయ ప్రదర్శిని" అనే గ్రంథం చూస్తే తెలుస్తుంది,

ఇక త్యాగరాజ స్వామివారిని గురించి వీరు అలౌకిక ప్రజ్ఞాధురంధరులయిన వాగ్గేయకారులు, విశేషించి మహాభక్తులు, శ్రీ నారదుల వారే వీరికి "స్వరార్ణవము" అనే సంగీత గ్రంథాన్ని స్వయంగా ఇచ్చినట్లు ప్రతీతి. ఆ గ్రంథం ఎవరు చూసేభాగ్యం కలగకపోయినా కొన్నివేల కీర్తనలు రచించి శ్రీరామచంద్రుణ్ణి ఆరాధించి తరించారు. ఈ నాదయోగి కర్నాటక సంగీతంలో ఈనాడు వినవచ్చే అనేక రాగాలకు స్వరూపాలు తీర్చిదిద్దిన వారు. అంతేకాకుండా సంగతులు వేసి కీర్తనలుపాడే ఈనాటి ఈ పద్ధతిని ఆవిష్కరించిన మూలపురుషులు వీరే. ఈ రకంగా మన సంగీత చరిత్రను గురించి ఆలోచిస్తూ వుంటే ఇంకా ఎన్నో విషయాలు పరిశోధించవలసి వుందేమో అనిపిస్తుంది.

ముద్దుస్వామి దీక్షితులవారు సుమారు 160 రాగాలలో రెండు వందలకు పైగా కీర్తనలు రచించారు. వీరు వాడిన రాగాలన్నీ వేంకటమఖి సంప్రదాయంలో, బహుశ ఇంకా వెనుకటి వాళ్ళ రచనలలో వాడుకలో వుండి వుండాలి. ఇందులో డెబ్భైరెండు మేళకర్తలను మినహాయిస్తే నూటతొంభై రాగాలు సుమారుగా మిగులుతాయి. ఈ నూటతొంభై రాగాలలో చాలావరకు త్యాగరాజ స్వామివారుకూడా రచించారు. అసలు వీరు వాడిన రాగాలు సుమారు 220. ఇందులో 45 మేళకర్తల జన్యరాగాలువీరు ఉపయోగించారు మేళకర్తలలో ఒక ముప్ఫయి,ముప్ఫయి అయిదు రాగములు ఎట్లు అనంతములో అట్లే మహానుభావుల రచనలును అనంతములగుచున్నవి అక్కడక్కడ కొందరు సంకలనములుగా ముద్రించుచునే యున్నారు ఒక సంకలము నందు కనబడినవి మరియొక దానియందు కనబడుట లేదు. అందును,యిందునుగలవాటికి కొన్నిటికి రాగనామములు,తాళములు వేరుగానుండుటవలన వీరు యిన్నిరచనలు యీరాగములందు చెప్పిరనుటకు వలనుపడకున్నది. ఏదియెట్లున్నను త్యాగరాజస్వామివారి రచనలు మాత్రము 710 వరకు కనబడుచున్నవి. అయ్యవారి కీర్తనలలో అక్కడక్కడ చెప్పబడిన శతరాగరత్నములును (అనగా వారిచే కల్పింపబడినవికావచ్చును) సంప్రదాయముగ వినవచ్చుచూ వారికాలమునాటికి ప్రసిద్ధములైన రాగములును, అప్పటికే స్థిరపడిపోయిన కొన్ని మేళకర్తలును కలిసి 200కు పైగా రాగముల నుపయోగించుకొన్నారు. ఇప్పటివరకు పరిశోధకులు రసికులకు తెలియజేసిన విషయములనే గాక యింకను కృషిచేసినచో త్యాగబ్రహ్మ సృష్టించిన నాదజగత్తును తెలుసుకొని తరతరములవారు ఆ నాదయోగికి నమోవాకము లర్పింతురుగాక !

# సంగీత సంప్రదాయాలు

ప్రపంచంలో ఉన్న భాష లన్నిటికీ మూలం ధ్వనులు, వాటిసమ్మేళనము. అలాగే సంగీతం ప్రపంచం మొత్తంమీద పరిశీలించి చూస్తే కొన్ని ప్రధానములయిన ఆధార విషయాలలో ఏకీభావం కనబడుతుంది. అవి శృతికి సంబంధించినవి. కొన్ని తాళానికి సంబంధించిన విషయాలుగా వుంటాయి.

ఇది ఇలా వుంచుదాం. భారత దేశంలో రెండు సంగీతాలు ప్రత్యేకములయిన స్వతంత్రపు మార్గాల వెంట ఎన్నో సంవత్సరాల నుండి ప్రయాణం చేస్తూ వస్తున్నాయి. కాల గమనంలో ఈ వేళ జరిగిపోయినది, సంప్రదాయంగా నిలుపదగినది నిలుస్తుంది. నిలవడానికి అర్హతలేనిది పోతుంది. కర్ణాటక సంగీతంలో వాగ్గేయ కారులయిన రచయితలు గురుపరంపరగా అభ్యసించుకుంటో రావడంవల్ల నైతేనేమి అధ్యయన పరులు, సంస్కృతాంధ్ర, కర్ణాటక, తమిళ భాషా కోవిదులు, నిష్ఠా గరిష్ఠులయిన వారివద్ద మెదలుతూ వుండటం వల్లనైతేనేమి, ఈ నాటికి కనీసం మూడు, నాలుగు శతాబ్దాల క్రిందటి రాగస్వరూపాలు, రచనలద్వారా మనకు అందుబాటులో మిగిలాయి ఉత్తరాదిని ఏ విధమయిన రాజకీయ ప్రశాంతత లేకపోవడంవల్ల ఇటువంటి వాతావరణం ఏర్పడి మన విద్యలు, మన సంస్కృతి పెంపొందడానికి అవకాశాలు కుదరలేదు అంతే కాకుండా కొంత రాజకీయ వాతావరణపు ప్రభావం వల్ల వచ్చిన చేర్పులు, మార్పులుకూడా మన సంగీతంలోను, మన సంస్కృతిలోను చోటు చేసుకుని స్థిరపడక తప్పలేదు.

ఇప్పుడు వాడుకలోవున్న మన భారతీయ సంగీత సంప్రదాయాలు రెండింటిని పరిశీలించి చూస్తే కొన్ని చక్కటి అందమయిన సందర్భాలు ఒకదానినుండి మరి ఒకటి ఇచ్చి పుచ్చుకోదగినవి ఎన్నో కనబడుతాయి. ఈ రెండు సంప్రదాయాలలోను కొన్ని మంచి విషయాలున్నాయి, కొన్ని చెడ్డ విషయాలున్నాయి నిజానికి ఇది మంచిది, ఇది చెడ్డది అని దేనిని గురించి అయినా చెప్పడం అంతగా న్యాయంకాదేమో అనుకుంటాను. ఎందుకంటే ''లోకోభిన్నరుచి'' అన్న ఆర్యోక్తిని మనం దృష్టిలో వుంచుకోవాలి. ఎవరికి నచ్చినవి వారికి బాగానే వుండవచ్చు కదా! ఇప్పుడు రెండు పద్ధతులలోను ఉన్న కొన్ని సామాన్య ఏకత్వ సూచక విషయాలను, కొన్ని ప్రత్యేకతలను గురించి కొద్దిగా చర్చించుకొందాం

కొన్ని విషయాలు చాలా అవసరమయినవి, ముఖ్యమైనవి అని శాస్త్రాలు ఎంతనొక్కి వక్కాణించినా తెలిసో తెలియకో వాటిని ఆచరించడంలో కాస్త వ్యత్యాసాలు గమనిస్తూనే వుంటాం. అలాగే సంగీతంలో తల్లి వంటిది "శ్రుతి" అన్నారు. అయితే ''మాతృదేవోభవ'' అని కళ్ళు తెరవగానే నమస్కారం చేసుకొని దినచర్య ప్రారంభించే కాలం మారిపోయి చాల రోజులయింది పేరుకి తంబురా వుంటుంది ముఖ్యమయిన షడ్జ, పంచమ గాంధారాలు కలుస్తే చాలు తక్కినవి ఎలా పలికినా ఫరవాలేదు అనే దృక్పధం శ్రుతిమీద ఉండడం కొంత బాధనే కలిగిస్తుంది. అలాగే తండ్రివంటిది లయ. ఈ లయ యొక్క ప్రభావం పడదగిన దానికన్నా ఎక్కువ పడడం వలన సంగీతజ్ఞులు అర్ధ్రతని కోల్పోయి, ఇంపు సొంపులు తక్కువై, ప్రక్కవాద్యాలతో నాద సంబంధమయిన కుస్తీ పడుతున్నట్టుగా వుంటుంది

అందే మానవుడికి స్త్రీ మూర్తి అయిన తల్లియొక్క లలిత మయిన గుణగణాలు మొదలయిన వాటితో, తండ్రి సంబంధమయిన ఆత్మగౌరవ, ధైర్య, స్థైర్యాది పురుషత్వ సంబంధమయిన గుణాలుకూడా సమపాళ్ళలో కలసి వ్యక్తిత్వాన్ని రూపు దిద్దవలసిన అవసరం ఎంత వుంటుందో, శ్రుతి, లయ అనేవి తగుపాళ్ళలో కలిపి సంగీతజ్ఞులు విద్యను అంతగా సర్వాంగ సుందరంగా దిద్దవలసి వుంటుంది.

కొందరు మిత్రులు హిందూస్తానీ సంగీతం అనే ఉత్తరాది బాణీ గొప్పదా? కర్ణాటక సంగీతమనే దక్షిణాది బాణీ గొప్పదా? అని అడుగుతుంటారు. ఇక్కడ కొద్ది గొప్పలు, తారతమ్య విమర్శన మనయొక్క గ్రహణశక్తిని బట్టి, ప్రదర్శకుల ప్రదర్శనాశక్తిని బట్టి వుంటాయి గాని స్వతఃసిద్ధంగా విద్యలయందు కొద్ది గొప్పలు, ఎక్కువ తక్కువలు వుండవు. ఎందుకంటే రాముడు గొప్పవాడా? శివుడు గొప్పవాడా? అంటే ఎవరి గొప్ప ఎంత ఎక్కువదో, ఎవరి గొప్ప ఎంత తక్కువదో తెలిసికొనే శక్తి స్తోమతలు లేని మానవులు వాదనకు దిగి ఒకరి నిర్ణయాన్ని యింకొకరి మీద రుద్దడానికి విశ్వప్రయత్నం చేసి దెబ్బలాడుకున్నట్టే వుంటుంది. అనంతమయిన శక్తిసంపద గలిగిన మహత్తర సంగీత విద్యయందు హెచ్చు తగ్గులు వుండటం ఏమిటి? అథవా వుంటే అవి ప్రదర్శకులవిగాని, విద్యలవికాదని తెలుసుకోగలిగిన విజ్ఞత మనం వృద్ధిచేసుకోవాలి. ఇప్పటివరకూ చర్చించిన విషయాలు అలావుంచి కర్ణాటక, హిందుస్తానీ బాణీలలో గల కొన్ని చక్కటి సందర్భాలు నాకు పరిచితములయినవి తెలియజేస్తాను.

శృతి లీనంగా విలంబ కాలంలో మంద్ర, మధ్యమ, తారస్థాయిలలో క్రమంగా సంచారాలు చేస్తూ, రాగ స్వరూపానికి అవసరమైన స్వర సందర్భాలను తిరిగి తిరిగి ఉపయోగించుకుంటూ అకార, ఇకార, ఉకారాదులైన అవ్యక్తాక్షరములలో నాదాన్ని పూరించుతూ ఒక నిర్ణీతమైన పద్ధతిలో రాగాలను ప్రస్తరిస్తూ విలంబకాలాను గుణమైన లయను స్థిరముగా కనబరచుకుంటూ సాగిపోతుంది హిందుస్తానీ బాణీ. ఈ బాణీలో వాద్య సంగీతానికి వేరే పద్ధతులు, గాత్ర సంగీతానికి వేరే పద్ధతులు ఉన్నాయి. గాత్ర సంగీతం పాడేవారు విలంబిత్, దురత్, ఖ్యాల్, ఠుమ్రీ, టప్పా, దాద్రా, (దాద్రా అనేది ఒక తాళం) వైగైరా మొదలైనవి పాడతారు. సంగీతం వాయించేవారు ఆలాపన ఝూలా, విలంబిత్‌గత్, దుర్‌త్‌గత్, ధున్ వగైరా వాయిస్తారు.

అసలు ధృవపదం, దీనిని ధృపద్ అనికూడా అంటారు, ఇది నాలుగు ఖండాలుగా ఉండి గురుముఖత అభ్యసించదగినదై కష్టసాధ్యంగా ఉండడం వల్ల ప్రచారం తగ్గిపోయిన ఒక రచనా విశేషం ప్రాచీనమైనది, ఉత్తర భారతంలో వాడుకలో ఉండేది. దీని ధాతువు లక్షణ గీతాలు అని కర్ణాటక బాణీలో ప్రాచీన వాగ్గేయకారులు చెప్పినవి ఉన్నాయే, వాటిని పోలిఉంటుంది. రాగాన్ని తాళగతులతో కాలప్రమాణాన్ని తెలియజేస్తూ సంచారాలుండడం ధృవ పదానికి, గీతానికి ఒకలాగే ఉంటాయి.

ఖ్యాలు అంటే ఏదైనా ఒక తాళంలో ఒక ఆవర్తానికి వచ్చే సాహిత్యంతో అస్థాయి అని, ఇంకొక ఆవర్తంలో గల సాహిత్యం అంతర అని ఉంటాయి. ముఖ్యంగా సాహిత్యానికి కర్ణాటక బాణీలో ఉన్నంత ప్రాధాన్యత ఖ్యాలులో ఉండదు. ఠుమ్రీ, దాద్రాలు అను రచనలలో మాత్రము శృంగార రసంలోగల చిన్న చిన్న చిన్న సాహిత్యాలు సాధారణంగా బ్రజ భాషలో ఉంటాయి. మొత్తానికి కర్ణాటక సంగీతంలో ఉన్నంత ప్రాధాన్యత ఉండదని చెప్పాలి.

గాత్ర సంగీతానికి, వాద్య సంగీతానికి సంబంధము ఉండదని చెప్పేను కదా! ఒక రాగాన్ని మధ్యమ స్థాయిలో ప్రారంభించి, మంద్ర స్థాయికి దిగి తిరిగి మధ్యమ స్థాయి, తారస్థాయిలను జోడించుకుంటూ సంచారములు చేసుకొని రాగాన్ని విస్తరించడం ఆలాప్, జోడ్ అని అంటారు. ఝూలా అంటే కర్ణాటక సంగీతంలో వీణ మీద తానం వాయిస్తామే అటువంటిదే అనుకొనవచ్చును. గత్ అంటే తాళంతో స్వతంత్రంగా ప్రస్తరించుకొనేటటువంటిది. దీనిలో అస్థాయి అంతర ఉండాలిగాని ఇప్పుడు ఆ నియమాన్ని అంతగా పాటిస్తున్నట్లు కనబడదు. మసీద్ ఖానీగత్ అనిగాని విలంబిత్ అనిగాని మొదట వాయిస్తారు. ఆయా వాద్యాల స్వభావాన్ని బట్టి కొన్నింటిలో దురత్ లయకూడ వాయిస్తారు. ఇవిగాకుండ ధున్ అని రాగనియమాలను అంతగా లేకుండ ఇంపు మాత్రమే ప్రధానంగా ఉండే విధంగా వాయిస్తుంటారు. చక్కటి శ్రావ్యత, భావనా బలం, సాధకం

ఉన్న కళాకారులు రాణిస్తారు తక్కినవారు ఏ విధమైన రక్తిని కలిగించలేరు. అందుకే ఉంటే ఉన్నతస్థాయికి చెందినవారు లేకుంటే అతి సాధారణులు మాత్రమే ఉంటారు. హిందుస్థాని సంగీతంలో మధ్యతరగతివారు ఉండనే ఉండరు.

ఇంక కొన్ని మంచి చెడ్డలు అనుకొనేని విమర్శించుకొందాం. కల్పనా శక్తిని పెంపొందించే పద్ధతిలో సంగీతాభ్యాసం జరుగుతుంది గనుక అది హిందుస్తానీ సంగీతంలో మంచిది. సంప్రదాయ సిద్ధంగా వచ్చేరచనలను పఠించుకొని రాగ స్వరూపాన్ని అర్థంచేసుకొనే అవకాశము ఉండడం కర్ణాటక సంగీతంలో మంచిది. కర్ణాటక సంగీతంలో స్వరజ్ఞానం అంటే విన్నది విన్నట్టుగా స్వరం కట్టుకొనే తెలివితేటలు కలిగించే విధంగా ఉంటుంది శిక్షా పద్ధతి. ఇది హిందుస్తానీ సంగీతంలో కొంతవరకు తక్కువేనని చెప్పుకోవాలి సంగీత సాహిత్యాలు రెండిటికి సమాన ప్రతిపత్తిని కర్ణాటక సంగీతంలో మనం చూస్తున్నాము ఇందువల్ల కలిగే మంచి, ఆనందం ఏమిటంటే భక్తి రసప్రధానాలయిన వాగ్గేయకారుల రచనలలో వున్న సాహిత్య భావాలు కొంతవరకైనా గాయకులకు, శ్రోతలకు మనస్సులలో మెదలుతూ వుండడం, సాహిత్యంతో నామమాత్రంగా సంబంధం ఉండడం వల్ల రాగ రాగిణులు, తాళ విన్యాసాలు తెలియకపోతే హిందుస్తానీ సంగీతం ఆనందం కలిగించకపోవడం జరుగుతూ వుంటుంది ఇక శ్రుతి, లయ, నియమ నిబంధనలు పాటించడం అనేది యెవరికైనా, ఏ విద్యకైనా అవసరమే!

కర్ణాటక సంగీతంలో కీర్తనలేక కృతి అనేది ప్రధానం. గాత్రంపాడేవారు, వాద్యాలను వాయించు కొనేవారు, అందరూ రచనలను జాగ్రత్తగా అభ్యసించుకొని ప్రదర్శిస్తారు. ఈ రచనలు సాధారణంగా అందరూ వింటూ ఉంటారు గనుక వాద్యాలలో వాయిస్తున్నప్పటికి ఇది ఫలానావారి, ఫలానా రచన అని తెలుస్తూ ఉండడం నించి ఎక్కువగా ఆనందించే అవకాశంవుంటుంది. ఇక్కడ ఇంకొక సంగతి చెప్పుకోవాలి. రాగాలాపన నెరవులు, కల్పన స్వరం మొదలైనవి ప్రదర్శించే స్వతంత్ర శక్తి లేకపోయినా, మంచి కీర్తనలు, చక్కని పాఠాంతరము సంపాదించుకొని శ్రుతి లయ తప్పకుండా సాహిత్య భావాన్ని శ్రోతలకు అందించగలిగే విధంగా పాడగలిగినవారు గాని, చాలామంది కర్ణాటక సంగీతంలో మధ్య తరగతి వారని చెప్పుకోదగిన వారు ఉన్నారు.

మనజాతి, మన సంస్కారం, మన విద్యలు కొంతవరకైనా మనం తెలుసుకొని మన తరువాతి తరంవారికి అందించడం అనే పని తమ విధి అనుకొని చేసేవారు చేస్తూనే వున్నారు, వుంటారనుకుంటాను. కనుకనే ఎన్నో వందల సంవత్సరాలనుంచీ ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎంతమంది ఎన్నిరకాలుగా విమర్శించినా ఖండించినా మహా ప్రవాహం లాగ మన విద్యలు, మన సంస్కారాలు కాలప్రవాహంలో ముందరకు సాగుతూనే వున్నాయి ఈ పని అన్ని జాతులవారూ, అన్ని భాషలవారూ, అన్ని దేశాలవారూ చేస్తూనే వున్నారు అలా కాకపోతే కాళిదాసు కావ్యాలు, త్యాగరాజు కీర్తనలు, షేక్స్పియర్ నాటకాలు, బీథోవెన్ సంగీతం మొదలైనవి మనకి ఈ రోజు తెలిసేవేకావు విలువలు వున్న విషయాలు ఎప్పటికీ నశించవు, విలువలేని విషయాలు ఎప్పటి కప్పుడే కాలగర్భంలో కలిసిపోతుంటాయి

ఒకప్పుడు వాడుకలో వున్న రాగాలనిగాని ఫలానా వాగ్గేయకారుడు యిన్ని రాగాలనుపయోగించారు అనిగాని మనం అనుకుంటూ వుంటాము ఇలా ఎందుకు జరుగుతున్నదనే విషయము కొంచెం తరచి చూస్తే కొంతవరకు మనకు బోధపడటానికి అవకాశమున్నదేయోననిపిస్తుంది. క్షేత్రజ్ఞులు అభినయాన్ని ప్రధాన వస్తువుగా స్వీకరించి పదాలు చెప్పారు. ఇందులో సంగీతము, సాహిత్యము, అభినయము త్రివేణి సంగమముగా విలంబకాలమునకు అనువై రూపొందవలసియున్నది. పై విధముగా తమ రచనలను సులభసాధ్యములగు రాగములలో పొందుపరచి యుండవచ్చును. క్షేత్రజ్ఞుని పదములు యీనాడు మనకు లభ్యమైనవియు అతి తక్కువ సంఖ్యలోనే యున్నవి కనుక వారు 49 రాగములనే వాడుకొన్నారని మనము చెప్పుకొనుచున్నాము. ఇంకను నశించిపోయిన పదముల రాగములు ఎన్నియున్నవో మనకు తెలియదు గదా! తన రచనా శైలికి అనుగుణములు కావని వారెన్ని రాగములను వదలిరో ఊహించుటకు మనకు సాధ్యముకాదు గదా!

అట్లే భద్రాచల రామదాసులవారి కాలమునాటికి ప్రచారమునందున్న రాగములలో భక్తిభావ ప్రదర్శనమునకును, భజన సంప్రదాయమునకును అనువుగా నుండెడివని వారనుకొన్నకొలది రాగములనే వుపయోగించుకొని యుండవచ్చునుగదా! అంత మాత్రమున వారి కాలమునందు వారు వాడిన రాగములు తప్ప వేరే రాగములు లేవనుట న్యాయము కాదుగదా! రామదాసులవారి రచనలను అత్యంత శిథిలావస్థలో నూటముప్పదివరకు మాత్రమే కనబడుచుండుటవలన యింకను ఏయే రచనలు ఎన్ని రాగములతోపాటు నశించినవో తెలిసికొనుటకు ఆధారములు కనబడుటలేదు

ఇక నారాయణ తీర్థులవారు రామదాసులవారికన్న తక్కువ రాగములనే తమ 'శ్రీకృష్ణలీలా తరంగిణి' యందుపయోగించుకొన్నారు. వీరికి యింకను కొన్ని ప్రతిబంధకములు కలిగి యుండవలెను. ఏలననగా వారు ప్రదర్శనా యోగ్యమగు యక్షగానమును రూపొందించుటయు, పాత్రానుగుణములును, సందర్భానుకూలములును నగు రాగములను వాడక తప్పదేమో! ఆయా పాత్రలను ధరించువారు సులభముగా పాడి తమ పాత్రను ఒప్పించుట యనునది యవసరముగదా! కనుక వారు తమ కాలమునాటికి తరచుగా వినబడుచుండెడు రాగముల యందు కొన్నింటిని మాత్రమే వాడవలసి వచ్చి యుండవచ్చును. ఏలననగా తీర్థులవారి అనంతరము రాగ సముద్రములను సృష్టించిన అయ్యవారి ప్రాచీన సంప్రదాయములను వీలైనంతవరకు సంపాదించుకొని పరిరక్షించుకొన్న దీక్షితులవారుద్భవించినారు గదా!

రాగములు అనంతములని పెద్దలు చెప్పియున్నారు. ఒకప్పుడు భారతదేశమని మనము పిలుచుకొనుచున్న యీ దేశము వేర్వేరు స్వతంత్ర రాజ్యములుగా పరిపాలింపబడుచూ నుండునపుడు ఒక ప్రాంతమునుండి మరియొక ప్రాంతమునకు విద్వాంసులు వెళ్ళి వచ్చుచుండుటవలన ఆయా ప్రదేశములయందలి సంగీతాది కళల వైవిధ్యములు యితర ప్రాంతములకు క్రొత్తవై, అక్కడి సంప్రదాయములు యితరులకు ఆకర్షణీయములై యిచ్చిపుచ్చుకొనెడి వ్యవహారములు సాగుచుండెడివేమో! అన్నమాచార్యులవారి కాలమునందు తామ్రఫలకములపై వ్రాయబడిన కొన్ని రాగముల పేర్లు ద్రావిడ భైరవి, తెలుగు కాంభోజి, కొండమలహరి, గౌడిపంతు, మాళవగౌళ, గుజ్జరి, మాళవి వంటి పేర్లు ఆయా దేశములయందు ఆయా రాగములకుగల స్వరూప స్వభావాదులు, ప్రత్యేకతలు తెలియజేసెడివని చెప్పుచున్నారేమోనని తోచుచున్నది

ఇట్లే వాగ్గేయకారుల రచనలు వారి వారి కాలము యందు జనాభి మతములనను సరించి సాగినవేమోనని భావించవలసి యున్నది పదము ప్రచారమునందున్నప్పుడు కృతికీర్తనాదులకు ప్రాముఖ్యత తగినంత యుండకపోవచ్చును. అటే స్వరజతి, తిల్లాన, వర్ణము, ప్రబంధము ప్రచారమునందున్నప్పుడు తక్కిన రచన లంతగా వికసించలేదేమోనని అనుకొనవచ్చును, కృతి కీర్తనములు ప్రభావమును పుంజుకొని బహుళ ప్రచారమునకు వచ్చిన తర్వాత యితర రచనా విశేషములు కొంత వెనుకకు తగ్గినవనియే అనుకొనవలెను గదా! ఆయా కాలముల యందు వెలసిన వాగ్గేయకారుల రచనలు ప్రదర్శించు కొనునపుడు కొంతవరకైనను నాటి కాలమాన పరిస్థితులను దృష్టియందుంచుకొని పాడుకొనవలెనేగాని యిప్పుడు మనము పాడుచున్నట్లు వెనుకటివారి రచనలను సవరించి, కుదించి, పెంచి వాటి సుస్వరూపములను చెడగొట్టి పాడుట న్యాయముకాదని తోచుచున్నది.

కొమ్మకొక పూవు పూవుకొకతావి
పువ్వుల్లో పుప్పొళ్ళ ఛాయలు వేరు
పూవు పూవున గలదు మధురమౌ పరిమళము
ఎవరు గుర్తించి తామనుభవించేరు
రాలిన పూలలో రమ్యతలన్నీ వాడిన పూవులవాసనలన్నీ
కరడు గట్టిన కమ్మని తేనెలు ఎవరు గుర్తించి తామనుభవించేరు.

అనునట్లు ఆయా వస్తు గౌరవము, సౌందర్యము అనుభవించి ఆనందించవలసినదేగాని వాటిని కలగలపుచేసి సంప్రదాయములను చెడగొట్టుట న్యాయముగాదు.

# త్యాగరాజస్వామివారి శంకరాభరణము

అతి ప్రాచీనకాలము నుండి తన స్వరూపమును మార్పులు లేకుండ కాపాడుకొనుచూ వచ్చినది శంకరాభరణము మన సంగీతము నందేగాక ప్రపంచ సంగీత పద్ధతులందు యందును ప్రాచీనముగనే కనబడు చున్నది. ఇందు అయ్యవారికి పూర్వులైన వాగ్గేయకారులు అసంఖ్యాకములగు రచనలను చేసియున్నారు. అయ్యవారుతోడి, శంకరాభరణములలో అత్యధిక సంఖ్యలో రచనలు చేసినట్లు లభ్యములైన రచనలను పరిశీలించినచో తెలియుచున్నది. ఇంతేకాదు తోడి రాగమునకు ఎక్కువ జన్యరాగములు కనబడకున్నను, శంకరాభరణ జన్యములుగా కొంత ఎక్కువ సంఖ్యలోనే జన్యరాగములు కనబడుచున్నవి. శంకరాభరణము నందు కనబడుచున్న రచనలలో కొన్ని విశేషములు గమనింతుము.

శంకరాభరణము నందలి క్రి.దిస్థాయి నిషాదములో 'ఏమి నేరమో' అను రచన ప్రారంభమగు చున్నది. ఆధారషడ్జమము నుండి ఎందుకు పెద్దలవలె, ఎందుకీ చలము, గతమోహాశ్రిత, రామసీతారామ, వరలీలగానలోల, స్వరరాగసుధారస, సుందరేశ్వరుని, భక్తిబిచ్చమీయవె, రామశ్రీరామలాలి వూగుమా, సారస నేత్రాపార, రంగనాయక రక్షింపుము అను పదమూడు కీర్తనలు ప్రారంభమగుచున్నవి. ఋషభమునందు 'ఏవిధముగాని' అను రచన, గాంధారము నుండి ఈవరకు చూచినవి, బుద్ధిరాదు, మనసు స్వాధీనమైన, రమారమణ, రామా నినువినా, శంభో శివశంకరా, నన్ను బ్రోవకను, సీతాపతి కావవయ్య అను 8 కీర్తనలు మధ్యమము నుండి; ఎదుట నిలిచితే, పంచమము నుండి; మరియాదగాదురా, విష్ణువాహనుండిదిగో అను కీర్తనములు, తారస్థాయి షడ్జమము నుండి; పాహిరామ, వల్లగాదనక, శంకరగురువరుల అను కీర్తనములు ప్రారంభమగుచున్నవి. అయ్యవారు కురంజి, నవరోజు రాగములలో రచనలు చెప్పలేదని కొందరి అభిప్రాయము.

కాని, నాపాలి శ్రీరామ అనునది నవరోజునందును, సీతాకల్యాణ, శ్రీరఘువర అనునవి కురంజి రాగము నందును రచించిరని చెప్పుట న్యాయమని తోచుచున్నది. ఏలననగా ఇందలి సంచారములు, స్వర సందర్భములు యీ రెండు భాగములను స్ఫురింపజేయునవిగా నుండి మధ్యస్థాయి యందలి ఉత్తరాంగము తారస్థాయి పూర్వాంగమునందు సంచారములు లేకనే కనబడుచున్నవి.

ఇట్లే సావేరి, సౌరాష్ట్రి, భైరవి మొదలగు రాగములను పరిశీలించి చూడవలసి యున్నది. ప్రతిమధ్యమ రాగములగు వరాళి, కల్యాణిల యందు అయ్యవారి రచన లధికముగనే యున్నవి. కాని యితర ప్రతిమధ్యమ మేళములందుగాని, వాని జన్యములందుగాని అయ్యవారి రచనలు కనబడుటలేదు, కీర్తి ప్రతిష్ఠలను ఎక్కువ జేయగోరి ప్రతిమధ్యమ మేళకర్తల యందు కొందరు ప్రబుద్ధులు అయ్యవారి పేరుతో కొన్ని రచనలను ప్రచారమునకు తెచ్చిరను విషయము లోకవిదితమే! ఐనను ఆ కీర్తనములను అయ్యవారి ముద్రతో నుండుటవలన వానిని సహితము పరిరక్షించుట జరిగినది.

# త్యాగరాజస్వామివారి హరికాంభోజి రాగం

శ్రీ త్యాగరాజ స్వామివారు చెప్పినతోడి రాగకీర్తనలను గురించి కొంత ముచ్చటించుకున్నాం ఇలాగే హరికాంభోజి, ఖరహరప్రియ, శంకరాభరణం, సావేరి, భైరవి, ముఖారి, సౌరాష్ట్రి, మొదలయిన రాగాలలోకూడా ఎన్నో రచనలు చెప్పారు. హరికాంభోజిలోగల రచనలను గురించి కొంత ముచ్చటించుకుందాం.

పూర్వులయిన వాగ్గేయ కారులుకాని, సమకాలీనులుకాని హరికాంభోజి రాగాన్ని ఉపయోగించినట్లు కనబడదు. వెంకటమఖి సంప్రదాయంలో 28-వ మేళకర్త హరి కేదారగౌళ అని చెప్పారు. హరికేదారగౌళ అని చెపుతూ అందులో ఎన్నో రచనలుమాత్రం చాలామంది చెప్పారు. ఒకప్పుడు సంపూర్ణ సంపూర్ణాలు కాకపోయినా కొన్ని అందమయిన రాగాలను మేళకర్తలుగానే చెప్పుకోవడం జరుగుతూ ఉండేది. కాని మేళకర్తల ఆవిర్భావానికి పూర్వమే కొన్ని రాగాలు సంగీత ప్రపంచంలో స్థిరపడిపోయి శ్రోతల ఆదరణ పొందుతూ వుండేవి. అటువంటి రాగాలు మేళకర్తలను గుణించేటప్పుడు ఆయా జాగాలలో అమర్చుకోవడం జరిగింది. 22-వ మేళకర్తను శ్రీరాగం, 'అని 28-వ మేళకర్తను హరికేదారగౌళ అని చెప్పుచున్నారు. సంపూర్ణ సంపూర్ణమయిన మేళకర్తలలో అక్కడక్కడ కొన్నిటిలో తప్ప రచనలుకూడా వుండేవికావు. త్యాగరాజ స్వామివారు సంపూర్ణ సంపూర్ణమయిన ఖరహరప్రియలో ఎన్నో రచనలుకూడా చెప్పారు. అలాగే 28-వ మేళకర్తగా హరికాంభోజిని గ్రహించి దానికి జన్యరాగాలయిన ఎన్నిటిలో సృష్టించి వాటిలోను రచనలు చెప్పారు. నిజానికి కర్నాటక సంగీతంలో హరికాంభోజి, ఖరహరప్రియ, తోడి, శంకరాభరణం, మాయా మాళవగౌళ, కల్యాణి, పంతువరాళివంటి రాగాలు మహా సైన్యాధ్యక్షుల వంటివి. వాటిజన్యరాగాలు ఆయా సైన్యాధ్యక్షుల అధీనంలో వున్న సేనలవంటివి. హరికాంభోజిరాగం గురించి అనుకున్నప్పుడు ఈ రాగంలోగల ఒక్కొక్క కీర్తన ఒక్కొక్క కీర్తన ఒక్కొక్క మధురమీనాక్షి దేవాలయ శిఖరం వంటివి అన్నమిత్రుడు ఇ. ఎస్. పురుషోత్తమన్ మాట జ్ఞాపకం వస్తుంది. ఈ మాట ఎంత సమంజసమో కీర్తనలు వరుసగా వింటే రసికులకు తెలుస్తుంది.

తోడిరాగంలోలాగ స్థాయిలోగల ఒక్కొక్క స్వరంనించి ఒక్కొక్క కీర్తన ఆరంభింపబడలేదు. కాని ఇందులో ఇంకొక చిన్న సందర్భం కనబడుతోంది గమపదనీదప అనే ముఖ్యప్రయోగం గల ప్రతి స్వరంతో కీర్తన ఆరంభిస్తు కనబడుతుంది ఈ కీర్తనలలోగల భావాలు గమనించి చూస్తే ఒక్కొక్క కీర్తనకు ఒక్కొక్క విధమయిన సంగతుల మార్పు ద్యోతకమయి మనకి ఆశ్చర్యానందాలు కలిగిస్తాయి. 'రామ నన్ను బ్రోవరా' అనే కీర్తన గాంధారంనించి ప్రారంభించి స్థాయియందలి పూర్వోత్తర ఖండాలను కలుపుతూ సంచారాలు మధ్యమకాలంలో సాగుతూవుంటాయి. 'నేనెందు వెదుకుదురా' అనే కీర్తన మధ్యమంనించి ప్రారంభిస్తుంది. ఇది హరికాంభోజి కీర్తనకాదని కర్నాటక బెహాగ్ అని కొందరు అంటూవుంటారు. నిజానికి కర్నాటక అనే ప్రత్యేక వ్యక్తిత్వంగల రాగం ఇందులో కనబడదు. ఇలాగే మరికొన్ని ఖరహరప్రియ జన్యరాగాలకి కూడా ఇటువంటి గొడవలు వున్నాయి. కారణాలు ఏవయినా కానీండి అభిప్రాయ భేదాలు, చీలవలు పలవలు, అన్నిట్లోలాగే సంగీతంలోను రావడం జరిగింది. అంచేత ఈ రాగాలపేర్లు కూడా కాస్త కాస్త మార్పులు చెంది వుండవచ్చు. కర్నాటక బెహాగ్ అనేపేరుతో ఒకరాగం వున్నట్టు ప్రాచీన సంప్రదాయజ్ఞుల గ్రంధాలలో ఎక్కడా కనబడడంలేదు. అంతేకాదు హరికాంభోజి మేళజన్యాలుగా వాడుకలో వున్నవికూడా పూర్వం చాలాతక్కువ. మధ్యమంనించి ఆరంభించిన 'నేనెందు వెదుకుదురా' అనే కీర్తనలో మంద్రమధ్యమ స్థాయిలను, తారమధ్యమ స్థాయిలను, కలుపుతూ సంగతులు ఎంతో అందంగా కూర్చబడి ఉన్నాయి.

పంచమం నించి ఆరంభించే కీర్తనలు - ఉండేది రాముడొకడే, చనిశోడితేవే, ఎందుకు నిర్దయ, లాలి లాలి అనేవి. ఇందులో ప్రతికీర్తన దాని దాని ప్రత్యేకతలు కలిగివుంటుంది. చనిశోడితేవే వుండేది రాముడొకడే, అనేవి మధ్యమకాల సంచారములతోటి నిండిన సంగతులు కలిగివుంటే, ఎందుకు నిర్దయ, లాలి లాలి అనే కీర్తనలు విలంబకాలపు సంచారాలతో అఖండ గోదావరీ గమనంలాంటి నడకలతో నిండివుంటాయి. ఇందులో పంచమం నిచే ఆరంభించి విలంబకాలంలో సాగే ఎందుకు నిర్దయ అనే కీర్తనలోగల ఒక్కొక్క చరణం సంగీత సాహిత్యాలు ఒకదాన్నిమించి ఇంకొకటి ఒయ్యారాలు ఒలకబోసుకుంటూ వుంటాయి. ఈ కీర్తనఅంతా మధ్యస్థాయి తారస్థాయిల యందే సాగిపోతుంది. ఇక లాలి లాలి అనే కీర్తన వింటూ వుంటే అలంకరింపబడిన వుయ్యాలను అందమయిన దేవతామూర్తుల వంటి స్త్రీలు వూపుతున్నట్టు అనుభూతి కలిగేలా సంగతులు వుంటాయి.

పంచమంతో ప్రారంభించే ఈ కీర్తనల తరవాత ఒకమాట - ఒక బాణము, వినతాసుతవాహనుడై అనే కీర్తనలు ధైవతం నించి ఆరంభిస్తాయి. ఈ రెండు కీర్తనలలోను మధ్యమకాల సంచారులు గల వినతాసుతవాహన ఒకమాట ఒక బాణము అనే కీర్తనలో రాగభావాన్ని అందంగా పోషిస్తూ వచ్చే చిన్న చిన సందర్భాలు మాత్రం వుంటాయి. మంద్రస్థాయి ధైవతంనించి తారస్థాయి మధ్యమంవరకు పరుగులతీసే సంగతులు వినతాసుతవాహనుడై అనే కీర్తనలో కనబడతాయి. నిజానికి దినమణివంశ నిషాదము నుండియే ఆరంభించును. గంభీరమగు రాగసంచారములతో సాగిపోయే యీ కీర్తన యిప్పుడంతగా వినబడుటలేదు.

28 వ మేళముగా అయ్యవారిచే ప్రతిష్ఠింపబడి ఈ హరికాంభోజి రాగమునకు జన్యరాగములెన్నియో ప్రాచీనములైనవి యింకను కలవు. కర్ణాటక సంగీతము నందు మూలస్తంభముల వంటి మేళకర్తలలో హరికాంభోజి ఒకటి.

# త్యాగరాజస్వామి వారి ఖరహరప్రియ

ఖరహరప్రియ రాగం త్యాగరాజ స్వామివారికి పూర్వం వాడుకలో ఉన్నట్లేలేదు ఎందుకంటే ఇందులో ఎవరూ రచనలు చెప్పినట్లు ఆధారాలు ఏవి ఇంతవరకు దొరకలేదు ఖరహరప్రియ 22-వ మేళకర్తగా గ్రంథాలలో చెప్పారు కానిదీని జన్య రాగాలలో రచనలు ఉండి దీనిలో రచనలు లేకపోవడానికి కారణం తెలియడంలేదు.

ఖరహరప్రియ జన్యంగా ఇప్పుడు మనం చెప్పుకొంటున్న కొన్ని రాగాలు ఒకప్పుడు ఎంతో వాడుకలో వుండేవి. ముఖ్యంగా ఘనరాగాలలో ఒకటయిన శ్రీ రాగాన్ని 22-వ మేళకర్తగా నిర్ణయించి చెప్పినవారుకూడా ఉన్నారు. అంటే ఒకప్పుడు మేళకర్త అంటే సంపూర్ణ స పూర్ణంగా ఉండాలనే నియమం కూడా లేదేమో అనిపిస్తుంది. తరవాత కొంతకాలానికి జనకరాగాలని చెప్పబడేవి సంపూర్ణ సంపూర్ణాలుగానే ఉండడం న్యాయమని భావించి శ్రీ రాగానికి బదులు ఖరహరప్రియ అని 22-వ మేళానికి పేరుపెట్టి వుంటారు. చాలా కాలంనించి వాడుకలోవున్న కన్నడగౌళ, కర్ణాటక దేవగాంధారి, అభేరి, శ్రీ మణిరంగు, దర్బారు, హుసేని, మధ్యమావతి, కాఫి, ముఖారి, మాళవశ్రీ, దేవమనోహరి, కళానిధి, దేవక్రియ, స్వరభూషిణి, సిద్ధసేన, బృందావన సారంగ, చిత్తరంజని, రీతిగౌళ, శుద్ధ బంగాళ, నాదవరాంగిణి, జయమనోహరి, జయనారాయణి జయంతసేన, పూర్ణషడ్జమం, ఫలమంజరి, కానడ, దేవామృతవర్షిణి (దిన్నే నాద చింతామణి అని కూడా అంటారు). శుద్ధదేశి, మార్గహిందోళ, సాళగభైరవి, ఉదయ రవిచంద్రిక, రుద్రప్రియ, మనోహరి మొదలయినవాటిని ఖరహరప్రియ జన్యాలుగా చెప్పినప్పటికీ ఇందులో చాలా భాషాంగరాగాలు కూడా వున్నాయి. సాధారణంగా భాషాంగస్వరం రాగచ్ఛాయని చూపించేదిగా ఉన్నా, వీటిలో ఖరహరప్రియ ఛాయలు మాత్రం ఎక్కువగా ఉన్నప్పటికీ వీటికి జనకరాగం ఖరహరప్రియ అని నిర్ణయించడం జరిగి ఉంటుంది.

పేర్లు ప్రాచీనంగానే ఉన్నా రచనలు మాత్రం లేని రాగాలు కొన్ని ఉన్నాయి. వీటిలో త్యాగయ్యగారి రచనలే రాగ స్వరూపాన్ని తెలుసుకోవడానికి ఆధారాలుగా ఉన్నాయి. కొన్ని రాగాలలో తెలుసుకోవడానికి ఆధారాలుగా మిగిలిఉన్నాయి. కొన్ని రాగాలలో రచనలు అతిమనోజ్ఞంగా ఉండి ఆ చంద్ర తారార్కంగా నిలబడిపోగల శక్తి సామర్థ్యాలు ఉన్న సంగీత సాహిత్యాలతో కనబడతాయి ఇటువంటి రచనలు ఒక్క ఖరహరప్రియ రాగంలోను, దాని జన్యరాగాలలోను మాత్రమేకాదు. ఇంకా అనేక మేళకర్తలలోను వాటి జన్యరాగాలలోను, అసలు ఇతరులెవ్వరూ చెప్పని అనేక రాగాలలోను అయ్యవారు ఎన్నో అందమయిన రచనలను చెప్పియున్నారు. నాదబ్రహ్మోపాసకులు, ద్రష్టలు అయినవారు ఇటువంటి నాదసృష్టిని చెయ్యడంలో ఆశ్చర్యం లేదు గాని, ఆ రచనలు ఈనాటివరకు తెలుగువారికి సంగీత సాహిత్య స్వరూపాలు వికారం చెందకుండా అందుబాటులో ఉన్నాయంటే ఆశ్చర్యమే ! ఎందుకంటే సంగీత ద్రష్టలు, గాయకులు, గ్రంథకర్తలు మొదలయినవారు ఎందరో తెనుగువారు ఉన్నప్పటికీ, కళాపోషకుల ప్రోత్సాహం, చేయూత తగినంత లేకపోవడంవల్ల ఈ రాష్ట్రం వదలి, పొరుగు రాష్ట్రాలకుపోయి ఎందరో కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకోవడం జరుగుతూవచ్చింది. ఇప్పుడూ జరుగుతూనే వుంది. వర్ధిష్ణువయిన కళాకారులు పొరుగు రాష్ట్రాలవారి ఆదరణతో దేశవిదేశాలలో విఖ్యాతులు కావడం భావ తెలియకపోయినా ప్రాచీన వాగ్గేయకారుల రచనలు సంగీత సాహిత్యాలను చెడకుండా ఆయా రాష్ట్రాలవారు భద్రపరచి ప్రచారంలో ఉంచడం జరుగుతూ వచ్చింది. అటువంటి జ్ఞానభాండాగారాన్ని తెనుగు వారు తమ స్వంతం చేసుకోగల రోజు ఎప్పటికైనా వస్తుందా అని మా వంటివారు ఎదురు చూస్తూ వుంటారు. ఇది ఇలా ఉంచుదాం !

ఖరహరప్రియ రాగంలో షడ్జమంనించి ప్రారంభించేవి నాలుగుకీర్తనలు వున్నాయి. ఇందులో 'రామ నీసమాన మెవరు' అనే కీర్తనలో అప్పుడే విడుతున్న మల్లెమొగ్గలాగరాగం మధ్యమకాలపు సంగతులతో ప్రవర్తించుకుంటుంది. 'రామ నీ యెడ' అనే కీర్తనలో విలంబకాలపు సంగతులతో ప్రవర్తించుకుంటుంది 'రామ నీ యెడ' అనే కీర్తనలో విలంబకాలపు సంగతులతో జారు, ఒదుగు, రవ్వజాతి విసురులు వేసుకుంటూ రాగం గంభీరంగా ద్యోతకమవుతుంది. ఇంక 'రామకోదండరామ' అనే కీర్తనలో రాగం మధ్యమ విలంబకాల సంగతుల అలుకలో కనబడుతుంది. 'పక్కి విడువరాదు' అనే కీర్తనని ఇప్పటివారు 'మంజరి' అనే వక్రసంపూర్ణ రాగం అని చెబుతున్నారు. కాని సుమారు వంద సంవత్సరాల క్రిందటివైన పాతపుస్తకాలలో ఖరహరప్రియలోని దేనని వ్రాసుకున్నారు. కనుక దీన్ని కూడా నేను ఖరహరప్రియ క్రిందే చెబుతున్నాను. ఇందులో దాటు స్వరాలతో పరుగులు తీస్తుంది రాగం. తరువాత మంద్ర నిషాదనించి ఆరంభించే నడచినడచి, రఘువీర అనే కీర్తనలు ఉన్నాయి. వయ్యారంగా నడిచే మధ్యకాల సంగతులతో వీటిలో రాగం కొత్త కొత్త తళుకులు చూపిస్తూ సాగిపోతులది.

వీటి తరువాత చెప్పుకోవలసినవి రిషభంతో ఆరంభించేవి ఇందులో 'చక్కని రాజమార్గము', అనే కీర్తన వినని కర్నాటక సంగీత శ్రోతలు వుంటారని అనుకోను. మాచిన్నతనంలో ముఖ్యంగా నాదస్వరంమీద తరుచుగా ఖరహరప్రియలో వినబడే కీర్తనలు రెండు—చక్కని రాజమార్గము, విడెముశాయవె ఈ రెండింటి లోను రాగం పరవళ్ళు తొక్కుతున్న గోదావరిలా సాగిపోతుంది. మహావిద్వాంసులెందరో ఈ కీర్తనల స్వరూపాల్ని సానబట్టిన వజ్రాలంగ తయారుచేశారు. ఇక పంచమంనించి ఆరంభించేవి తరుచుగా మనం వింటున్న 'ప్రక్కల నిలబడి' ఒకటి. ఇందులో పంచమంనించి సంగతులు ఆరంభించి తారస్థాయి వైపుకు పరుగులు తీస్తూ అందమయిన స్వర సందర్భాల్ని కలుపుకుంటూ ప్రస్తరించుకుంటాయి. భావానా బలంగల విద్వాంసులు నెరవులు చేస్తున్నప్పుడు హృదయంగమముగా అలంకరించుకున్న పవిత్రమయిన శ్రీరామ చంద్రులవారి సఖా సౌందర్యం శ్రోతలకు కళ్ళముందు తాండవిస్తుంది. ఇంకా మిత్రిభాగ్యమా' కోరిసేవింపరారే, పాహిరామరామ అనే కీర్తనలు కూడా చక్కటి రాగసంచారాలతో పంచమంనించి ప్రారంభించేవి ఉన్నాయి. ఈ కీర్తనలు అన్నీ గాని, కొన్నిగాని సాధించినవారికి ఖరహరప్రియ అనే రాగ ఉద్యానవనం కొంతవరకయినా ఎలావుందో తెలుస్తుంది.

ఖరహరప్రియ జన్యాలు ఒక్కొక్కటి ఒకమహా నగరంలో ఉండే చిన్నచిన్న పేటల్లాంటివి. వీటిలో ఎన్నో రాగాలకి స్వరూపాలు తెలుసుకోవడానికి త్యాగరాజు కీర్తనలే ఆధారం. చాలా రాగానికి ఆలాపనచేసే అవకాశాలు లేకపోయినా అందులో ఉన్న ఒకటి రెండు కీర్తనలు మధురమీనాక్షి దేవాలయ గోపురంలాగ అద్భుతమైన 'స్వరశిల్పం'తోనిలిచి ఉంటాయి. ఆభేరిరాగంలో నగుమోము అనే కీర్తన తప్పవేరే రచనలేదు. ఆకీర్తన భావతెలిసి మాటలయందు గౌరవంతో రాగభావాన్ని జోడించి గానం చేస్తూంటే విన్నవాళ్ళకి కర్నాటక సంగీతంమీద భక్తిభావం. ప్రేమాభిమానాలు కలగకుండా ఉంటాయా అనిపిస్తుంది. అలాగే ఉదయరవి చంద్రికలో ఎంతతేర్చిన అనే కీర్తన, మణిరంగులో వున్న రానిదిరాదు కన్నడగౌళలోవున్న ఓరచూపు చూచేది న్యాయమా, సాళగభైరవిలో వున్న పదవినీ సద్భక్తి, ముందువెనుక, నాయకిలోవున్న కనగొను సౌఖ్యము, ముఖారిలో వున్న కీర్తనలు, మధ్యమావతిలో వున్న కీర్తనలు, శ్రీరాగంలో ఉన్న ఎందరో మహానుభావులు, హుసేనిలో ఉన్న రామా నిన్నే నమ్మియున్నాను, కాపిలో ఉన్న ఇంతసౌఖ్యము. దేవమనోహరిలో వున్న ఎవరికై అవతారమెత్తితివో అనే కీర్తన, కళానిధిలో నాటిమాట మరచితివో అనే కీర్తన, తరువాత శుద్ధబంగాళలోగల రామభక్తి సామ్రాజ్యము, మనోహరిలోగల పరితాపము గనియాడిన అనే కీర్తన ఇంకా శ్రీరంజనిలోగల మారుబల్క కున్నావేమిరా. జయమనోహరిలోగల యజ్ఞాదులు సుఖమను వారికి సములజ్ఞానులు గలరా అనే కీర్తన, ఆభోగిలో మనసు నిల్పశక్తి లేకపోతే, కానడ రాగంలోగల సుఖిఎవరో ఫలమంజరిలో గల శ్రీనారసింహా అనే కీర్తన

చిత్తరంజనిలోగల నాద తనుమనిశం, రీతిగౌళలో ద్వైతము సుఖమా అనేకీర్తన, దేవామృతవర్షిణిలోగల ఎవరని నిర్ణయించేరిరా, శుద్ధదేశిలోగల ఎందుకౌగలింతురా అనే కీర్తన, పూర్ణషడ్జమంలోగల లావణ్యరామ కన్నులార జూడరే అనే కీర్తన, ఇంకా ఎన్నో కీర్తనలు సంగీత నందనవనంలో పుష్పించిన దివ్యకుసుమాలవంటి వని పిస్తుంది ఈ కీర్తనలు మనం తరుచుగా వింటూనే వుంటాము. ఇందులో చాలా కీర్తనలు సాహిత్యం మాత్రం చదువుకున్నా, అయ్యవారి భావాలు వారు చెప్పిన విషయాలు అలౌకికమైన పరిధిలోకి మన మనస్సును తీసుకు పోతాయి ఇంక శ్రావ్యమైన సంగీతాన్ని కూడా జతచేర్చి అందించగలిగిన కళాకారులు సమక్షం దొరికినప్పుడు కలిగే ఆనందానికి అవధులు ఉంటాయా? శ్రీ శంకరభగవత్పాదులు ఒకసారి త్యాగరాజస్వామివారి రచనలను గురించి చెబుతూ అవి త్యాగరాజ కీర్తనలు అనడం కంటే, 'త్యాగోపనిషత్తు' అనడం మంచిదన్నారుట. అలాగే అయ్యవారి రచనల సంగీత సామ్రాజ్యంలో విహరించేవారు వారిని నాదయోగి అంటారు ఏవో కొన్ని భాషాంగ రాగాలు, తక్కువ ప్రచారంలోవున్న చిన్నరాగాలు తప్పిలేని ఖరహరప్రియ మేళాన్ని తీసుకొని అందులో ఇంతటి రసజగత్తును సృష్టించిన త్యాగరాజయోగిని ద్రష్ట అని మనం అనుకుందాము.

ఈ వ్యాసంలో నేను ఉదహరించినవి కాకుండా ఇంకా ఎన్నో రాగాలు, రచనలు నాకు తెలియనివి వుండవచ్చును. ఇందులో సాధ్యమైనంతవరకు స్వామివారి ప్రతిభా విశేషాలను తెలుసుకుందాం అని ఆశించేవారికి, తెలిసినంతవరకు తెలియచెప్పడ మే నాఉద్దేశం, కొన్ని రాగాలకు జన్యజనక సంబంధమయినవి, నామసంబంధ మయినవి ఇంకా రకరకాల వివాదాలు ఎప్పుడూ వుంటూనే వుంటాయి. అవి ఇదమిత్థంగా చెప్పడానికి ఆధారాలు కూడా లేవు.

—డా॥ మంచాళ జగన్నాధరావు, డి లిట్.

# త్యాగరాజస్వామి

వారి

# నౌకా చరిత్ర

యక్షగానము

# శ్రీ త్యాగరాజస్వామివారి నౌకాచరిత్రము

క. శ్రీగణనాథ పరాత్పర
వాగీశ సురేశవంద్య వరగుణసాంద్రా
వేగమె నినుగొల్చెద నను
బాగుగ బాలింపవయ్య పార్వతితనయా ॥

క. ఏణీలోచన పల్లవ
పాణియు వినీలవేణి పావన నత గీ
ర్వాణి యనయము మ్రొక్కెద
వాణి నా జిహ్వాయందు వసియింపగదే ॥

క. మ్రొక్కెద దేశిక వరునకు
మ్రొక్కెద ధర్మార్థ కామ మోక్షప్రదుకున్
మ్రొక్కెద బదముల ననిశము
మ్రొక్కెద శ్రీరామకృష్ణ మోదాఖున్ వరున్ ॥

క. ఇలసత్కవులకు మ్రొక్కెద
దెలియక పద్యములు కృష్ణదేవునిపై నే
లలితముగా రచియించితి
బలుకుల దప్పొప్పులున్న బాలింతురుగా ॥

క. కాకర్లాంబుధి చంద్రుడు
శ్రీకరుడగు త్యాగరాజ జిత్తవిశేషా
నౌకాచరిత మొనర్చెద
శ్రీకాంతా చిత్తగింపు శ్రీరఘురామా ॥

క. ధరలో హరికృత నౌకా
చరితంబును విన్నవారు సన్మార్గముచే
చిరజీవులై చెలంగుచు
వరసుత ధనములను బడసి వర్ధిల్లుదురే ॥

శా. లోకానుగ్రహకారియై తనమహాలోకుండు మందాత్మజుం
డాకాంతామణులన్ రమింప మదిలో నాహ్లాదసంయుక్తుడై
పాకారిప్రముఖుల్ మునీంద్రగుణముల్ బ్రహ్మేశ్వరుల్ మెచ్చగా
నౌకాక్రీడ నొనర్చె గోపికలతో నారాయణుండత్తరిన్ ॥

శా. చిత్రంబేమని విన్నవింతు వినరే చిన్మాత్రుడౌ కృష్ణుడా
రిత్రంబెల్ల వినంగనిందు సుఖముల్ ప్రేవల్లెలో దోచగా
బత్రాహారముచేత నిర్మమతులై పుణ్యాత్మకా గోపికల్
బుత్రాగార ధనంబులన్నుఱచిరే - పుణ్యాత్ములా గోపికల్ ॥

వ. ఆసమయంబున పరమాత్ముడైన శ్రీకృష్ణదేవుండు గోపికలయందు ప్రేమగలవాడై వేణుగానము చేయు మార్గంబెటులనిన,

క. మురహరుడానందముతో
మురళిని గొని సకలజనులు మోహింపను దా
స రి గ మ ప ద ని స యనుచును
గరుణను గరజములచేత గానము సల్పెన్ ॥

వ. అంతట గోపికామణులు వేణుగానంబు విని యే మొనరించుచున్నా రనిన

క. వీనుల వేణు రవామృత
పానంబును జేసి చేసి బలు విరహముచే
శ్రీనాధుని వెదకుచు గజ
యానలు మఱి. వీధి వీధి దిరిగిరి మనుతన్ ॥

వ. ఆసమయంబున శ్రీ కృష్ణదేవుండు కేసుపండ్లు గొను వ్యాజంబున కరములనిండ ముత్యము లిడుకొని నడచుచు వచ్చె మార్గమెటులనిన

క. ముంగటగ్రమ్మిన మేఘపు
సంఘము లెడబాసినట్టి చందురు నగరే
ముంగురులను దొలగింప జె
లంగెడి శ్రీకృష్ణుమోము లలనలు గనరే ॥

వ. అంతట గోపికామణు లేమిచేయుచున్నారనిన

శా. శ్రీరమ్యంబగు గోకులంబున జెలుల్ చెల్వొంద శృంగారులై
సారాచారుని జూడ జూడ మదిలో సంతోషముల్ మీఱగా
రారా కౌగిటికంచు వేడుచు మదిన్ తాకిల్లు శ్రీకృష్ణుతో
నారీ రత్నములెల్లగూడి చని రానందాంబుధి న్నీదుచున్ ॥

వ. అంతట గోపికామణులు కృష్ణదేవుని దోడ్కొని ఆటపాటలతో వేంచేయుమార్గం బెట్టులనిన

1. సురటి - ఆది

ప. శృంగారించుకొని వెడలిరి శ్రీకృష్ణునితోను ॥శృం॥

అ. ప. అంగరంగ వైభోగముతో గోపాంగనామణులెంతో సొగసుగ ॥శృం॥

చ. నవ్వుచు గులుకుచు నొకతె కొప్పున బువ్వులు ముడుచుచునొకతె ॥శృం॥

2. దువ్వుచు గురులను నొకతె కృష్ణుని రవ్వచేయుచు నొకతె వేడ్కగ ॥శృం॥

3. మగడు వీడనుచు నొకతె రవికయు బిగువుగ జేర్చుచు నొకతె ॥శృం॥

4. తగును తన కనుచు నొకతె పాదయుగముల నొత్తుచునొకతె వేడ్కగ ॥శృం॥

5. సొక్కుచు సోలుచు నొక్కతె కృష్ణుని గ్రక్కున ముద్దిడునొకతె ॥శృం॥

6. పక్కకు రమ్మనుచు నొకతె మడపుల వక్కలు నొసగుచు నొక్కతె వేడ్కగ ॥శృం॥

7. పరిమళము లందుచునొకతె శ్రీహరి హరి యనుచు నొకతె ॥శృం॥

8. యురమున జేర్చునొకతె పయ్యెద జారిపి వేడుకొనుచునొకతె వేడ్కగ ॥శృం॥

9. సారసాక్షయనుచును నొకతె కనుసైగను నిలుచుచునొకతె ॥శృం॥

10. రారా యనుచునొకతె త్యాగరాజ సఖుడనుచు నొకతె వేడ్కగ ॥శృం॥

(సం. 4 - పు 160)

వ అంతట గోపికామణులు బ్రహ్మానందావేశంబు గలవారలై యరేచ్చగా యమునా నదీ తీరమునకు వేంచేసే ముచ్చట యెటులనిన

శా. వాలాయంబుగ నాటలాడుచు జెలుల్వర్ణించుచు న్నేగుచున్
అలోలంబగు పుష్పవృతములతో హంసీసమూహంబుతో
గీలాలంబున భృంగనాద యుతమౌ కెందమ్మి బృందంబుతో
గాలాంభోధర దీప్తితోడ తెలగే గాళిందినిన్ గాంచుచున్ ॥

వ. అంతట గోపికామణులు అత్యంత కుతూహలంబుచే నొకరొకరుయమునా దేవిని వర్ణించు మార్గం బెట్టులనిన

## 2. పంతువరాళి - చాపు (కోలాటదరువు)

ప. చూడరే చెలులార యమునాదేవి
సొగసెల్ల సంతోషమున ॥చూ॥

చ. యెఱ్ఱని పంకే రుహములే అందు యిం
పైన భృంగ నాదమువలె ॥చూ॥

2. ఇసుక దిన్నె లెంత తెలుపే మేను
ఇంద్రనీలము వంటి నలుపే మేను ॥చూ॥

3. మేటికలు వజ్రంపుశిలలే అందు
కుటిలమైన చిన్నయలలే ॥చూ॥

4. హంసల రవళిచే జాలదేవి
యదిగో చెలంగె నీ వేళ ॥చూ॥

5. పొలతులార పొదరిండ్లే తేనె
లొలుకుచు ఖర్జూరపు పండ్లే ॥చూ॥

6. ఫలముచే ద్రాక్ష లతలే అందు
పచ్చని చిలుకల జతలే ॥చూ॥

7. వింత వింత విరుల వాన మది
కెంతెంతో మరులయ్యేనే ॥చూ॥

8. కోకిలములు మ్రోసెనే మరుడు
కుసుమ శరంబు వేసెనే ॥చూ॥

9. చల్లని మలయ మారుతమె కృష్ణ
స్వామిని గూడునది సతమె ॥చూ॥

10 రాజవదనలార గనరే త్యాగ
రాజసఖుని జాటవినరే ॥చూ॥

(సం. 6 - పు 69)

వ. అంతట గోపికామణులు ఆనందంబున యమునానది దర్శనము సేయు సమయంబున నవరత్న ఖచితమగు రజతమయమౌ ఓడను జూచి యేమనుచున్నారనిన

క. నల్లని యమునా నదిలో
దెల్లని రంగైన యోడ దేలుచు మెరయున్
బల్లవ పాణుల పొడగని
సల్లాపముతోడ గ్రీడ సల్పదలచుచున్ ॥

వ. ఒకరితోనొకరు శ్రీకృష్ణుని గూడి ఓడయందు మన్మధక్రీడ సలుప నాలోచనసేయు మార్గంబెటులనిన

క. బాలుండది గాక మహీ
పాలుని తనయుండు మేనబంగరు సొమ్ముల్
చాల ధరించిన వాడే
యేలాగో వలదటంచు నెంచిరి తమలోన్ ॥

### 3. యదుకుల కాంభోజి - చాపు

ప. ఆడ వారమెల్ల గూడి మన - మాడుదాము హరిని వేడి ॥ఆ॥

చ. కృష్ణుకు సూడగ మనము జల క్రీడ సల్పమంచిదినము ॥ఆ॥

2. కమలనేత్రుని బాసి సుఖమా - ఓడ - గట్టుజేర్ప మనతరమా ॥ఆ॥

3. రాజకుమారుడు వీడు - నవ - రత్నసొమ్ములు బెట్టివాడు ॥అ॥

4. పసిబిడ్డగాదటనమ్మా - వీడు - భయపడునో తెలియదమ్మా ॥అ॥

5. తల్లితో చాడి బల్కుదురే - మన - తలలు వంపింప దూరుదురే ॥అ॥

6. మాటకు జోటౌనుగాని - మన -యాటలు దెలియక పోని ॥అ॥

7. యువతులారా మీలోనే - మీరు యోచింప ప్రొద్దుపొయ్యెని ॥అ॥

8. చాలుచాలిటు రారమ్మ - ఓడ - సలిలమందు ద్రోయరమ్మ ॥అ॥

9. త్యాగరాజాప్తుడు వీడు - వని - తల మాటలు వినలేడు ॥అ॥

(సం. 3 - పు.

వ. అనినంతట గోపికామణుల హృదయంబు దెలిసి శ్రీకృష్ణుడు బలుకు ముచ్చట యెటులనిన

ద్వి. పురుషుండు లేకనే పూబోణులార । తరుణులకెప్పుడైన తగదు సాహసము ॥
భామలు సంతోషపడియుండువేళ । కాముకుడచ్చోట కారాదు కృష్ణ ॥
బలిమిని సరసంబు బాగుగాదు సుమి । కలనైన సౌఖ్యంబుగలుగదెవ్వటికి ॥
పరకాంతలను జూచి భయమింతలేక । వెరిమాట బల్కవు వేడ్కగాకృష్ణ ॥
మీకు నేమంబిందు మిక్కిలికల్గ । ప్రాకటంబుగ నేను బల్కితి సుమ్మి ॥
పసిబాలుడవు నీవు భారమా తెప్ప । శశిముఖ జరిపింప శక్తియుగలదె ॥
వను వినాత్మజమైన నడుచునాయనుచు । మును వేదశాస్త్రముల్ మొఱబెట్టవినరే ॥
జీవుల పాలించు శ్రీహరిరీతి । గోవులు వేయైన గొల్లనేనొకడు ॥
పాలన సేతునే బాగనామనవి । యాలకింపుడు మీరు యలివేణులార ॥

వ. శ్రీకృష్ణదేవుండన విని గోపికామణులు పలికే మార్గంబెటు లనిన

క. లోకములో నిను శిశువని
చేకొన రాదనెడి యది ప్రసిద్ధముగాదే
రాకా శశిముఖ వేడ్కగ
శ్రీకర సరివారు నవ్వుతేతువె యనగాన్ ॥

వ. ఇవ్విధంబున దనయెడ నమ్మికలేక పలికిన గోపికలను జూచి కృష్ణపరమాత్మ యేమను చున్నాడనిన

శా. సత్యంబౌ దన మాటలెల్ల బలసంచారుండనే లేక నే
ప్రత్యేకంబుగ దెప్పలాడ నదిలో నర్థంబుగా దెప్పుడున్
నిత్యంబౌ యపకీర్తిమీదల బలెన్ నిర్వాహమా స్త్రీలకీ
కృత్యం బెవ్వరి బోధనో వలదనెన్ గృష్ణుండు పూబోండ్లతోన్ ॥

వ అనిన విని గోపికామణులు కృష్ణదేవునియందు గల తప్పుల బలికెదెటులనిన

## 4. సౌరాష్ట్రి - చాపు

ప. ఏమని నెఱనమ్మ కొందును కృష్ణా-ఎందుకింతవాదు ॥ప॥

చ. జలకమాడు వేళ వలువలు దాచి మ-మ్మలయింపగలేదా ॥ప॥

2 ముదితల రమ్మని తిలకములిడి పంట-మోవినొక్కలేదా ॥ప॥

3. ముకు నీవు వెన్న నారగించి - తరుణుల మోమున బూయలేదా ॥ప॥

4 వదినె గారి చందమున వచ్చి పావడ-వదిలించి పోలేదా ॥ప॥

5. దొరికితివని చాడి చెప్పబోతే దల్లి-యురమున నుండలేదా ॥ప॥

6. కామించి యజ్ఞపత్నులు వేడగ-వేణుగాన మొనర్పలేదా ॥ప॥

7. ఆనాడు పొంగలి నీకిడి కొన్నాళ్ళు-వాన నుండలేదా ॥ప॥

8. ధరను త్యాగరాజవినుతుని పలుకులు- తప్పిపోదనలేదా ॥ప॥

(సం. 2 - పు 65)

వ అని గోపికామణులు తప్పులు బెట్టిన పలుకులవివి, శ్రీకృష్ణదేవుండు తన సామర్థ్యంబును తెలియజేసే మార్గము ఎటులనిన

క. ఈ నదినె కాదు జలనిధి
గాన నిశవ వార్థి నిపుడు కడువేగమునన్
మానినులార సురాసుర
మానవుల దరింపజేయు మాధవుగావే

వ. గోపికలజూచి మఱియు నే మనుచున్నాడు.

## 5. సౌరాష్ట్రి - చాపు

ప. ఏమేమో తెలియక బలికెదరు చెలులార నామీద దయలేక ॥ఏ॥

చ. మును మందరగిరి మునుగ గూర్మమై వీపున దాల్పగ లేదా ॥ఏ॥

2. కరిరాజు మకరిచే గాసి చెందగ నేను గరుణ జూడలేదా ॥ఏ॥

3. వెఱవక నీరు జొచ్చిన సోమకుని గొట్టి వేదము తేలేదా ॥ఏ॥

4. కాళిందిలోని కాళియుని మదంబును కాలనణచలేదా ॥ఏ॥

5. మకరము గొంపోయిన గురుపుత్రుని మఱిదెచ్చి యొసగలేదా ॥ఏ॥

6 త్యాగరాజునకు సఖుడైన నాదు ప్రతాపము వినలేదా ॥ఏ॥

(సం. 2 - పు. 60)

వ అని కృష్ణదేవుండు బలికిన పలుకులు విని గోపికామణులు అత్యంత ధైర్యంబుగల వారలై యిటులనిరి.

క. భావజ జనకుని పలుకులు
భావంబున సత్యమనుచు భయవిరహితులై
భావమున నిలిపి కృష్ణుని
పావడలను బిగియగట్టి భామలు చనగన్ ॥

## 6. సారంగ - ఆది

ప. ఓడను జరిపే ముచ్చట గనరే వనితలార నేడు ॥ఓ॥

అ. ప. ఆడువారు యమున కాడ కృష్ణుని గూడి
యాడుచు బాడుచు నందఱు జూడగ ॥ఓ॥

చ. కొందలు హరికీర్తనములు బాడ
కొందఱానందమున ముద్దులాడ
కొందలు యమునాదేవిని వేడ
కొందఱి ముత్యపు సరు లసియాడ ॥కొ॥

2. కొందలు తడబడ జాలిండ్లుకదల
కొందలు బంగరు వల్వలు వదల
కొందఱు కుటిలాలకములు మెదల
కొందలు బల్కుచు కృష్ణుని కథల ॥కొ॥

3. కొందఱు త్యాగరాజ సఖుడే యనగ
కొందఱు కస్తూరి బొట్టు కరగగ
కొందఱు కొప్పుల విరులు జారగ
కొందఱు కంకణములు ఘల్లనగ ॥కొ॥

(సం. 6 - పు. 389)

వ. అంతట తరుణీ రత్నములెల్ల జలక్రీడ సేయు సమయంబున శృంగారించు కొనిన దెట్టులనిన

సీ. పన్నీరు గంధముల్ పడతులందరు మేన
బాగుగా నలదిరి బాపుకముగ
మల్లెల మొల్లల మరువంపు జాజుల
హారముల్ ధరియించి రబల లపుడు
వరమైన సామ్రాణి వత్తులు నిలిపిరి
దివ్యమౌ కస్తూరి దిద్దుకొనిరి
ఆకువక్కలు తెల్లటాకులు జాపత్రి
జాజికాయల జేర్చి జాణలెల్ల
తే. గీ. విడియములు సేసి వెలసిరి వేడ్క మీఱ
స్వర్గ భోగంబు లివియంచు స్వాంతమునను
వరగ నానందమున పాటపాడుకొంటు
ఓడనతి ప్రేమ బలిపిరి వనితలపుడు

వ. అంతట గోపికామణులు కృష్ణ బ్రహ్మానందావేశంబు గలవారలై యేమనుచున్నారు.

## 7. భైరవి - చాపు

ప. తనయందే ప్రేమ యనుచు విరిబోణులు
తల తెలియక నాడెదరు ॥తను॥

అ. ప. అనయము మోహము మీఱగ కృష్ణుడు
అందరి కన్ని రూపము లెత్తి యాడగ ॥తను॥

చ. కొందఱి బంగారు కొంగులు బట్ట
కొందఱి పదములు బాగుగ నెట్ట
కొందఱి సొగసును గనులార జూడ
కొందఱి మనను దెలిసి మాటాడ ॥త॥

2. కొందఱి యంకమునను బవ్వళింప
కొందఱి పెదవుల బలు కెంపులుంచ
కొందఱి తనువుల కరలీలసేయ
కొందఱి వెనుక నిలిచి జడవేయ ॥తను॥

3. కొందఱి నుదుట కస్తూరి బొట్టుపెట్ట
కొందఱి తళుకు చెక్కులు ముద్దుబెట్ట
కొందఱి పాలిండ్ల బన్నీరు జిల్క
కొందఱితో త్యాగరాజ నుతుడు బల్క ॥త॥

(నం. 2 - పు. 154)

వ. ఆ సమయంబున బ్రహ్మేంద్రాది సురలెల్ల యేమి సేయుచున్నారనిన

క. వనితల హృదయము గనుగొని
ఘన సరస క్రీడ సల్పు కరుణానిధిపై
కనక కుసుమ వర్షములగ
గన వానలు గురియజేసి గాంచిరి ప్రేమన్ ॥

వ. ఆ సమయమున మత్తకామినులు యౌవన మదాంధ కారులై యేమి చేయుచున్నారనిన

చ. కుచములపై తొలంగెడి దుకూలములన్ బిగియించి పుష్పముల్
కచములతో ధరించుచును గాంతలు కోలబట్టి కృష్ణుతో
వచనము లాడుచున్మలయ వాతము వీవగ గర్వమై లమె
తుక్కుచు మంజుశింజాన లీలలకు గూరిమి బాడుచు వోత్ర శ్రోత్రయుగన్ ॥

## 8. పున్నాగ వరాళి - రూపకం

ప. ఏ నోము నోచితిమో చెలుల - మేదాన మునిగితిమో ॥ఏ॥

అ. ప. శ్రీనాథు గోలు వమరె చెలుల - చెక్కిళ్ల నొత్తుచును
మానక మోహానుచు చం - ద్రానను హృదయమున నుంచ ॥ఏ॥

చ. శ్రీ రత్నము మనము చెలుల - శ్రీమించు యౌవనము
వారిజ లోచనుడు చెలుల - పాలయె గదవమ్మ
కోరిక తీదేరెనుయదు వీరుని కనులార జూడ ॥ఏ॥

2. బంగారు సొమ్ములను చెలులు - బాగుగా బెట్టుకొని
శృంగారాంబరములను చెలులు - చెలువొందగట్టుకొని
సంగతిగా సంగము ు శుభాంగునికి నొసంగగ మన ॥మే॥

8. పొంగారు ఈ నదిలో చెలులు - పొందుగా గుమిగూడి
మంగళా కారునితో చెలులు - మనసార గూడితిమి
రంగపతి యుప్పొంగుచు మన - చెంగటను జెలగంగ మన ॥మే॥

4. వాగీశాద్యమరులకు చెలుల - వర్ణింప తరమౌనె
త్యాగరాజా ప్తునితో చెలులు - భోగములందుచును
బాగుగ దమి రేగగను నయ - రాగము లీలాగుబాడ ॥ఏ॥

(సం. 1 - పు. 176)

వ. అంతట గోపికా మణులు హృదయం బెరుగుటకై కృష్ణదేవుండి ట్లనియె

చ. కుసుమవు వాసనల్ విసర గోకిల నాదములిందు మ్రోయగా
గొసరుచు మిమ్ము వేడుచును గోర్కెలు దీర్చను నాసరెవ్వరే
యసదృశమైన మీ సొగసు లజ్జితవాదులకైన గల్గునే
మసలక చిల్కకోలలను మాటికి బిచ్చము దిక్కునుంచరే ॥

వ. అంతట లలనామణులు కృష్ణుని వచనములు కపటంబుగా నెంచుకొని బలికెదెటులనిన

క. సొగసులకేమీ నిను న
మ్మగ రాదప కీర్తిగాదె మహిలోపల నీ
వగలెల్ల గట్టి పెట్టుము
నగధర మావద్ద నింక నడవదు సుమ్మీ ॥

## 9. సావేరి - రూపకం

ప. చాలు చాలు నీయుక్తులు నడువదు
సార సాక శ్రీకృష్ణా ॥చా॥

అ. ప. శూలధరాదుల కరుదైన మము గూడి
సుఖము లను భవింపవే శ్రీకృష్ణా ॥చా॥

చ. అధర రదనముల గని సొక్కుచు మే
మాసించి వచ్చితిమి
బుధ రతుల కల్య సారధ్య మొనరించి
కొంకుచెరుగమైతిమి శ్రీకృష్ణా ॥చా॥

2. కండ చక్కెరవంటి పలుకులు విని మేము
కామించి వచ్చితిమి
ఉండి యుండి కాలుని గిల్లి మరితొట్ల
యూచుమన దెరుగమైతిమి శ్రీకృష్ణా ॥చా॥

3. త్యాగరాజ నుతుడని యతి ప్రేమచే
తరుణులు వచ్చితిమి
భోగిశయన మా మాటలు మీఱకు
బుద్ధికాలి వౌదుసుమీ శ్రీకృష్ణా ॥చా॥

(సం. 1 - పు, 222)

వ. అంతట గోపికామణులు రూపసౌందర్య యౌవన గర్వములచే ఆత్మసంతోషము కలిగి యేమనుచున్నారు.

క. లంజలు సురపతి సభలో
గుంజర దనుజారి సభలొ కుతవ గణంబుల్
కంజజు సభలో యతులని
మంజుళ ముఖులాడుకొనిరి మాధవు సభలో

వ. అంతట కృష్ణబ్రహ్మానందావేశముచే బరవశులై క్రీడలుచేయు సమయంబున దేవ కామినులు ఏమి చేయుచున్నారు

## 10. కాపి - చాపు

ప. చూతాము రారే యీ వేడ్కను సుదతులార నేడు! ॥చూ॥

అ.ప. పురు-హూ తాదుల కరుదైన యోడలో
యువిదలెల్ల హరిని గూడి యాడెదరు! ॥చూ॥

చ. ఒకరి కొకరు గంధము నలదెదరు
ఒకరి కొకరు తిలకము దిద్దెదరు
ఒకరి కొకరు వీడెము లొసగెదరు
ఒకరి కొకరు హారము వేసెదరు! ॥చూ॥

2. ఒకరి కొకరు వలువలు గట్టెదరు
ఒకరి కొకరు రవికెలు దొడిగెదరు
ఒకరి కొకరు కౌగిట గూర్చెదరు
ఒకరి కొకరు తమలో సొక్కెదరు! ॥చూ॥

3. ఒకరి కొకరు పాటలు పాడెదరు
ఒకరి కొకరు సరసము లాడెదరు
ఒకరి కొకరు హరియని చూచెదరు
ఒకరి కొకరు కానక భ్రమసెదరు! ॥చూ॥

(నం. 2-పు. 382)

వ. అని యిట్లు పలుకుచుండ అప్సర స్త్రీలెల్ల అచ్చట ఆ వేడుకలను కనుంగొనుచుండ గోపికామణు లత్యంత సౌందర్యముచే తమకు సమాన మెవరులేరని బలుకుచున్నారు.

క. హరి హరి కమల భవాదులు
నర సుర కింపురుషులెల్ల నమ్రులు గా కె
వ్వరు మన కుచకచ వదనా
ధరములగని తప్పువారు ధరలో ననుచున్॥

వ. మరియు నిట్లనిరి

## 11. దేవగాంధారి - ఆది

ప. ఎవరు మనకు సమాన మిలలో నింతులార నేడు ! ॥ఎ॥

అ. ప. అవని హరి హర బ్రహ్మాది సురలానచే మోనపోయిరి గనుక ! ॥ఎ॥

చ. నలువ తనయపై మోహము జెంది నాడే తగిలిపోయె ముద్దు
లొలుకు శ్రీహరి వలచుచు బృందాలోలుడై పోయె
చిలువ భూషణుడు దారుకావనపు చెలుల పాలాయె గో
కులమున త్యాగరాజనుతుడు మన వలల దగిలిపోయె గనుకను ! ॥ఎ॥

(సం. ౮-పు 181)

వ. అంతట గోపికామణులు అత్యంత లావణ్య గర్వముచే మైమఱచి యేమనుచున్నారు.

సీ. బొంకులాడుచు లెస్స భోగింప నేర్చునే
ఓడను జరిపింప వశము గాదు
వనితల జూచితే వలపింప నేర్చునే
ఓడను జరిపింప వశము గాదు
మన రూపముల జూచి మనవెంట దిరుగునే
ఓడను జరిపింప వశము గాదు
సొగను తేసుకవచ్చి సొక్కింప నేర్చునే
ఓడను జరిపింప వశము కాదు

తే. గీ. అనుచు భావింప మాధవుడది యెఱిగి
గొప్ప సుడిగాలి జలు మేఘ ఘోషణములు
వాన గాఢాంధకారంబు ఓడలోన
ద్వారమటు కల్గి నీరురా దలచెనపుడు॥

వ. అంతట గోపికామణుల మదగర్వంబు లణంగుటకై యెంచిన శ్రీమత్ కృష్ణమూర్తి హృదయం బెఱింగి ఇంద్రాది సురులేమిచేయు చున్నారు.

శా. పాకారి ప్రముఖుల్ వినోదములు సల్పన్ అజ్ఞగావింపగా
నాకాశంబున నుండి వానవడగండ్లావేళ ప్రాలెన్ మరిన్
నౌకా రంధ్రములో జలంబుచొరగా నత్యంత వ్యాపంగలై
శ్రీకారుణ్యనిధే హరేయని చెలుల్ప్రింతించి రయ్యోడలోన్॥

వ. అంతట గోపికామణులు అత్యంత భయాక్రాంతలై యేమనుచున్నారు.

## 12. ఘంటా - చాపు

ప. ఉన్నతావున నుండ నియ్యదు హాని
యుగములై తే వెనక తియ్యదు ! ||ఉ||

చ. సుడిగాలి హోరజుట్టి వడిగా వానలై తేగొట్టె ! ||ఉ||

2. ఓడలో రంధ్రము గలిగె యీ వనితల కెవ్వరు సలిగె ! ||ఉ||

3. కనులకెందు గానరాదు గతి కాళింది మనకికమీదు ! ||ఉ||

4 మతి పోవుదారి జనిరమ్మా అపుడె మదమింత వలదంటినమ్మా ! ||ఉ||

5. మనమొక్కచో గూడరాదు ప్రళయ మన నిదిగా వేఱులేదు ! ||ఉ||
6 రాజవదనలు రారమ్మా త్యాగరాజ సఖుని జూడరమ్మా ||ఉ||

(సం. 1.పు 202)

వ. ఇవ్విధంబున జాలిజెందుచు కృష్ణదేవుని జుట్టుకొని గోపికామణు లేమనుచున్నారనిన

శా. ఈ రాజాననకు నాడుకొన్న ఫలమో యేమానినీ శాపమో
ఈ రామామణులేగువేళ గుణమో యే వేల్పుదుష్కృత్యమో
వేరేదారిక తోచదేయని మదిన్వేమారు చింతించుచున్
నారీ రత్నములెల్ల జాలిపడుచున్నారీ వగన్ పాడలో ॥

వ. ఇవ్విధంబున గోపికామణులు వ్యసనాక్రాంతలై కృష్ణదేవునికి క్షేమంబు గలుగు కొఱకు యమునా దేవిని ప్రార్థించిరి.

## 13. సౌరాష్ట్రి - ఆది

ప. అల్లకల్లోలమాయె నమ్మ యమునాదేవి మా
యార్తులెల్లను దీర్చు మాయమ్మ ||అ||

అ. ప. మొల్లలచే బూజించి మ్రొక్కెదము బ్రోవుమమ్మ ||అ||

చ. మారుకారికి దాళలేక యీ రాజకుమారుని దెచ్చితి మింకాక

కారుమారాయె బ్రతుకు తత్తరించున దెందాక ॥అ॥

2. గాలివానలు నిండారాయె మాపనులెల్ల గేలి సేయుట కెదమాయె
మాలిమితో మమ్మేలుమ గనియెడ కాయ నాయె ॥అ॥

3. సొమ్ములెల్ల నీకొసగెదమమ్మా యమునాదేవి యీ
సుముఖుని గట్టు జేర్పవమ్మా
యెమ్మెకాని బలిమిని యేల దెచ్చితిమమ్మ ॥అ॥

4. నళినభవుడు వ్రాసిన వ్రాలు ఎటులైన గాని
నాథుడు బ్రతికి యుండిన జాలు
ప్రళయము లయ్యెను పపని చేసిన భామలు ॥అ॥

5 దేహములెల్ల నొసగెద మమ్మా
ఓదేవి కృష్ణదేవుని గట్టుజేర్చుమమ్మ
మోహనాంగుని మేము మోసబుచ్చితిమమ్మ ॥అ॥

6. మేమొక్కటెంచ బోతిమమ్మా మాపాలిదేవు
డేమేమో యెంచుకొన్నాడమ్మా
రామరో శ్రీత్యాగరాజాప్తుని కాయమమ్మా ॥అ॥

(సం. 2 - పు. ౩2)

వ. ఇటువంటి సమయంబున విష్ణు పదమందు విష్ణు పదధ్యానము చేయుచు బ్రహేంద్రాదిసురులెల్ల యేమి పలుకుచున్నారు.

క. పారము గానని యీ భవ
వారినిధి దరింపజేయు వరదుని గొలుకై
మూరెడు యమునానదిలో
సారెకు వర్తిల్ల నేడు చందముగనరే ॥

వ. అంతట గోపికామణులు యమునాదేవివలన సౌఖ్యంబులేమ మహావ్యసనము బొందిన వారలై యిట్లనిరి.

సీ. బాలభావముతోడ బడతుల పాలిండ్ల
పై బవ్వళించేటి పద్మనాభు
నింటింట జొరబడి యిల్లాండ్ల బట్టుచు
వేడ్కగా దిరిగేటి విమలహృదయు

ముద్దుగారగ నూరి ముదితల నేలుచు
    నీడను కోళిల్లు నిర్మనాత్ము
డ్రీ బుద్ధివల్లను చెరుచు గొంటిమిగాక
    యేలదెచ్చితిమమ్మ యేలు పిభుని
తల్లడిల్లెడి కాళింది దాటి తల్లి చెంత
    గృష్ణుని యేవేళ జేర్తుమమ్మ
యనుచు దారుణ్యవతులెల్ల నలరుచుండ
    జూచి మదిలోన నగుచుండె సుముఖుడపుడు ॥

వ. అట్టి సమయమున శ్రీకృష్ణదేవుడు గోపికామణులనేచుటకై జాలి చెందిన వానివలె నిట్లనియె

ద్వి. కాముల మ్మెడు లేగు పండ్లకై కామించి ముత్యముల్కరములనిండ
నునుచుక నే రాగ నుపొంగి మీరు కనుఁలను ద్రిప్పుచు గటిని నమ్మనుచి
మంజుళముఖులార మదవతులార వేంచేసితిరి గాని వేడ్కమీరగను
అపుడునే రానని యాడుకోలేక యిపుడు శోకించేది హీనముగాదే
యింతకు వచ్చేది యెరుగలేనైతి యింతుల నమ్మరాదెంత వారికిని ॥

వ. వైద్యుడు వెసనపడు చందంబున కృష్ణదేవుండనిన విని గోపికలు మిక్కిలి వెసనపడుచు యేమనుచున్నారు.

ఉ. మానున బెట్టు తేనియను మానక దెచ్చి మదించి మానినీ
తాను భుజింపలేక వసుధాస్థలి నొలకగబోసుకొన్న చం
దాన పురంబున న్వెలయు దానవవైరిని గూడ లేక నే
మానము పోవనాయె మన మందరి సాపము బోసుకొంటిమే ॥

వ. అనుచునంతట గోపికామణులు జన్మాంతర కృతపూజాఫలముల దలచియేమని పలుకుచున్నారు.

## 14. ఘంటా - ఆది

ప. పెరుగు పాలు భుజియించి తనువుల - బెంచిన దెల్ల నిందుకా ॥పె॥

అ. ప. నిరవధి సుఖదాయక మాపయను - నీటను గలయుట దుకా ॥పె॥

చ. అత్తమామలతో నీకై మేమెదు - రాడిన దెల్ల నిందుకా
సత్తగలిగి ఇకనైన నుందుమని - సంతసిల్లిన దిందుకా ||పె||

2. ఆసదీర నీసేవ వలయునని - అలసినదెల్ల నిందుకా
పాసియుండనేరక పెద్దలచే - బాములు చెందిన దిందుకా ||పె||

3 స్నానపానములు జేయువేళనిను - ధ్యానము చేసిన దిందుకా
మేనుల నీ సొమ్ములు సేయుటకై - మేమల్లాడిన దిందుకా ||పె||

4. తలిరు బోణులై యమునానదిలో - తల్లడిల్లు టందుకా
వలచుదు దొలిజన్మము రామునిచే - వరములు బడసిన దిందుకా ||పె||

5. కోటి జన్మములు తపములుజేసి - కోరినదెల్ల నిందుకా
సాటిలేని నీ లీలలు మనసున - సైరించి యున్న దిందుకా ||పె||

6. ఆగమనిగమ పురాణాచారుడని - యనుసరించిన దిందుకా
త్యాగరాజనుత తారకనామ నీ - తత్వము దెలిసిన దిందుకా ||పె||

(సం. 1 - పు. 194)

వ. ఈ విధంబున వ్యసనాక్రాంతలై కలవరించు గోపికాసుందరుల జూచి శ్రీకృష్ణదేవుడు
బ్రతుకను సాయము లికే దెటులనిన

ఉ. అంగలార్పరాదు ఓ భుజంగ వేణులార యా
అంగజారికైన కర్మ మంతరానలంబు సా
రంగ నేత్రులార పంచరంగు కంచుకంబులన్
దొంగి వచ్చు నీటికంట బొందుగాను నుంచరే ॥

వ. ఆ వక్కాలోపాయమైన వార్తలవిని గోపికామణులేమిసేయుచున్నారనిన

క. ఆ మనవిని విని సుదతులు
క్షేమము కొఱకై ముద్దాన శీఘ్రమ్ముగానే
యేమరక కంచు కమ్మలు
నేమముతో నునుప దాశ నిల్వక పోయెన్ ॥

వ. నవరత్నఖచిత కనకమయమైన కంచుకమ్ములు నౌకారంధ్రముతో నుపవనందు నిలువక నిముషమున నీటలో జూచి గోపికామణులిటులనిరి

## 15. పున్నాగవరాళి - త్రిపుట

ప. కృష్ణా మాకేమి దోవ బల్కుకీర్తి - గల్గుసు యాదవబాల ||కృ||

చ. సరిగె రవికె లెల్ల బోయె వెట్టి - చలికి మేనోర్వనాయె శ్రీ ||కృ||

2. సరివారిలో సిగ్గుబోయె నీరు - జానులపై దాక వాయె శ్రీ ||కృ||

3. సర్వము నేననుకొన్న నీదు - సామర్థ్యము జూపు చిన్న శ్రీ ||కృ||

4. హాయలేనిమమ్ము నీవు యేయు - హాయమైన దెల్పి బ్రోవు శ్రీ ||కృ||

5. మాతో చేరగ యింత బాధకల్గె ముఖుముమా ఇక ప్రాణనాథ శ్రీ ||కృ||

6. ఇందుకనుచు తల్లి సాకెనో లేక యే పాపులకండ్లు తాకెనో శ్రీ ||కృ||

7. రాకేందు ముఖ దయరాదా త్యాగరాజాశ్రిత బ్రోవరాదా శ్రీ ||కృ||

వ. ఈ విధంబున నత్యంత వ్యసనంబుతో కన్నీరొల్కగా కలవరించే గోపికాసుందరులజూచి కృష్ణదేవు డేమనుచున్నాడు

(సం. 1 - పు. 189)

క. కోకింపవేళగాదిది
దాకాళి వదనలార రజితమయంబౌ
నౌకారంధ్రములోపల
కోకలు వదలించి మీరు గొబ్బున నిడరే ||

వ. అనినంతట గోపికామణులు లజ్జాక్రాంతలై యేమనుచున్నారు.

క. రాజముఖుం డాడగ విని
రాజీవదళాక్షు లంతరంగములో సం
కోచముతో వ్యథ జెందుచు
శ్రీ జన్మంబేలకలిగె ఛీ ఛీయనుచున్ ||

## 16. వరాళి - త్రిపుట

ప ఇందుకేమి సేతుమమ్మ కృష్ణుడెంతో మాటలాడెనమ్మ ॥ఇ॥

చ. మగువలంటే ఇంత వాదా కృష్ణమానమే ప్రాణముగాదా ॥ఇ॥

౨. గుసగుసలందేమివచ్చు ఇప్పుడుసురంటే తీరుబోవచ్చు ॥ఇం॥

౩. వనితలగని యెవరైనా కృష్ణావంచనగా బల్కదగునా ॥ఇం॥

4. హాటము సేయ వేళగాదు ఆత్మహత్యగాని వేరే లేదు ॥ఇం॥

5. నగ్నముగా నిల్వవశమా కృష్ణా నలుగురిలో మాకు యశమా ॥ఇం॥

6. నా మాటలు విని మీకు వేగనను గట్టుజేర్చబోనీరు ॥ఇం॥

7. లలనల పాపములేమో యీలాగు వ్రాతలుండెనేమో ॥ఇం॥

8. వెలకు దీసిన వలపురాదు శానవెలదుల ఇక నమ్మరాదు ॥ఇం॥

9. రాజన్య ఇటుయెంచవలదు త్యాగరాజవినుత ప్రేమ గలదు ॥ఇం॥

(సం 5 - పు. ౩౮౯)

వ. అంతట గోపికామణులు కృష్ణదేవుని నమ్మవచ్చునని యొకరికొకరు ఆలోచన చేసి యిటులనిరి

క. అగణితలోకాధారుడు
నిగమాగమ సంచరుండు నిర్మల హృదయుం
డగధరుడనయము బ్రోచును
వగజూపెడు వనితలార వరదుండనగన్ ॥

## 17. మోహన - చాపు

ప. వేద వాక్యమని యెంచిరి యీ - వెలదులెల్ల సమ్మతించిరి ॥వే॥

చ. చీరలన్నియు వదలించిరి యెంతో సిగ్గుచేత నందుంచిరి ॥వే॥

2. అందున నిలువక పోయెను మేను - లందటికి దడవవాయెను ॥వే॥

3. కమగొందురోయని సరగున కాళింద్ల - కరముల మూయమరుగునా ॥వే॥

4. మానములను మూసుకొందురో తమ - ప్రాణములను గాచుకొందురో ॥వే॥

5. చెలులనో రెండగనాయెను నీరు - చిలుచిలుమని యెక్కువాయెను ॥వే॥

6. వల్వలు గానకపోయెను సతుల - వదనములట్లుసుక్కినాయెను ॥వే॥

7. కరగి కరగి యంగలార్చిరి చెలులు - కమలాక్షుసురమున జేర్చిరి ॥వే॥

8 కనుల గాటుక నీరు కారగాజూచి - కాంతుడెంతో ముద్దుకారగా ॥వే॥

9. రమణుల మనమెల్ల జరిగెను త్యాగ - రాజనుతుని మది కరగెను ॥వే॥

(సం. 6 - పు. 314)

వ అంతట గోపికా మణులు వ్యసనాక్రాంతలై యేమను చున్నారనిన

ఉ. లగ్నము దెట్టిదో వనితలందఱు వచ్చిన వేళ దేవతల్
మగ్నుల జేసి రోకమల - మందు జనించిన వాని వ్రాతమో
విఘ్నము వచ్చు నాయనుచు వింటిమి వార్తలు విశ్వసింపుచున్
నగ్నలమైతి మేమిగతి నాథ దుకూలము లెందుగానమే ॥

వ. గోపికామణులు జన్మాంతర సుకృతంబుచే ప్రపంచ భోగ భాగ్యములన్నియు నశ్వరమని యెంచి శ్రీమత్ పాదారవిందంబు చేరుటకై యోచించు మార్గం బెటులనిన

చ. బ్రతుకను దారిగానమిక భారము తాళదు యోడ లోపలన్
కుతికను బట్టె నీరిపుడు గొబ్బున శ్రీహరి పాద పద్మముల్
మతిని దలంచు కొంచు వర మాధవ నామము నోట బల్కరే
పతితుల బ్రోచువాడు మన పాలిటకల్గి సుఖంబు లిచ్చునే ॥

వ. అని తలంప నా సమయంబున సర్వాధారుండుగాను, నిర్వికారుండుగాను, నిరంజనుండుగాను ఆది మధ్యాంత రహితుండుగాను. జగన్మోహనాకారుండుగాను, దర్శనమిచ్చిన శ్రీకృష్ణదేవుని జూచి గోపికలు ఇట్లనిరి.

### 18. పున్నాగ వరాళి - ఆది

ప. హరి హరి నీ దివ్య పాదార విందమీయవే ॥హ॥

అ ప. ధరను గల భోగభాగ్యమెల్లను

తథ్యముగాదు సుమా శ్రీకృష్ణా ॥హా॥

చ. సనకసనందన శ్రీనారద శుకార్జున మును లెల్లనుతియించు
వనజనయన బ్రహ్మాది సంక్రందన ఘనులెల్ల సేవించు
మును వేద పురాణాగమ శాస్త్ర విద్యలవెల్ల చరించు
ఘన నమనీల నిరంజన నిర్గుణ కనికరమున త్యాగరాజు భావించు ॥హా॥

(నం. 1 - పు. 166)

వ. ఇవ్విధంబుగా నుండు గోపికా మణుల జూచి అత్యంత పరమ దయాళువైన శ్రీకృష్ణ పరమాత్మ యేమనుచున్నారు.

చ. పరమ దయాకరుండు నిజ భక్త జనావనుడ ప్రమేయుడా
సురగణ సేవితా నిలుడు సోముని మిత్రుడు శాంతరూపుడీ
తరుణులు పొందునట్టి పరితాపము జూచి కరంగి వేగమే
కరుణను సేయ దల్చుచును గాంతల కిట్లనియెన్ బ్రియంబుగన్ ॥

క. నన్నే ధ్యానము సేయుచు
గన్నీరుల నిలిపి మీరు కరయుగములచే
గన్నులు మూసి భజింపుడు
వన్నుగ మీ పాలివేల్పు ఫల మిచ్చుదయన్ ॥

వ. అటువంటి సమయమున శ్రీకృష్ణదేవుని పలుకులువిని గోపికామణులు యేమి చేయు చున్నారనిన

సీ. వ్యాధులు గలవారు వైద్యుని మాటలు
విశ్వాసమున తోడ వినిన యటుల
పూర్ణ గర్భిణులైన పొలతు లెల్లను మంత్ర
సాని చెప్పిన మాట సల్పినట్లు
పరిచారకాదులు భాగ్యవంతుని మాట
దప్పక విన్నట్లు తరుణు లెల్ల
పరమేశ్వరుని మాట భక్తితో విని కను
ల్మూసి భజించిరి వాసి మెరసి
అంధకారం వర్షంబు నణగి పోయె
ఓడ యెచ్చోట నుండెనో వచ్చెనట
కనక మయ పల్వల రమ్య కంచుకముల
జూచి యుప్పొంగి రావేళ సుదతు లెల్ల ॥

వ. అపుడు కోటి మన్మధాకారుడును కువలయ నేత్రుడునైన శ్రీకృష్ణ పరమాత్మను జూచి గోపికా మణులేమి సేయుచున్నారనిన

కలువల రాజు చందమున గాంచి చెలంగెడి కృష్ణు మోమునన్
దిలకపు చాక చక్యమును దివ్య సువర్ణపు కుండలంబులన్
వెలుగు కపోల యుగ్మమును వేడియలందరు చూచినంతనే
తొలుతటి దుఃఖముల్మరచి తోడుత పాడిరి సంతసిల్లుచున్ ॥

వ. మరియు గోపికామణులేమి సేయు చున్నారనిన

ఉ. మంజుళ భాషు రూపజిత మన్మధు బంద్రకుల ప్రదీపు స
త్కుంజర పోషు శోభన నికుంజ గృహాంత నివాసు మౌని హృ
త్కంజ విహారు ధీరువర కాంచన చేలుని జూచినంతనే
కంజ దళాక్షులెల్ల హరి కౌగిట జేర్చిరి సంతసిల్లుచున్ ॥

## 19. పున్నాగ వరాళి - ఆది

ప. గంధము పుయ్యరుగా పన్నీరు ॥గం॥

అ. ప. అందమైన యదు నందనుపై
కుంద రదన లిరవొందగ పరిమళ ।గం॥

చ. తిలకము దిద్దరుగా కస్తూరి తిలకము దిద్దరుగా
కల కలమను ముఖకళ గని సొక్కుచు
బలుకుల నమృతము లొలికెడు స్వామికి ॥గం॥

2. చేలము గట్టరుగా బంగరు చేలము గట్టరుగా
మాలిమితో గోపాల బాలులతో
వాలమేపిన విశాల నయనునికి ॥గం॥

3. హారతులెత్తరుగా ముత్యాల హారతు లెత్తరుగా
నారీమణులకు వారము యౌవన
వార్ధక యొసగెడు వారిజాక్షునికి గం॥

4. పూజలు సేయరుగా మనసార బూజలు సేయరుగా
జాజులు మరి విరజాజులు దవనము
రాజిత త్యాగరాజ నుతునికి ॥గం॥

(సం. 1 - పు, 178)

వ. ఆ సమయంబున గోపికారత్నముల మధ్యంబున కృష్ణ పరమాత్మ ప్రకాశించేదెటులనిన

సీ. బుధ బృందము లోని రేరాజు చందాన
పక్షి వాహనుడందు బరగు చుండె
సురల బృందములోని సురరాజు చందాన
పరమాత్ముడావేళ బరగుచుండె
నవరత్న రాజిలో నాయక మణిరీతి
పావనుడావేళ బరగు చుండె
కలభ బృందములోని కరిరాజు చందాన
బాగుగ కృష్ణుండు బరగుచుండె
బ్రహ్మరుద్రాది వేల్పులు పద్మనాభు
చాక చక్యంబు గనుగొని సంతసిల్లి
కనకసుమ పూజ లొనరించి గాంచి హరిని
స్వస్వ భవనమ్ములకు నేగ సతులు జనిరి ॥

## 20. సౌరాష్ట్రి - చాపు

ప. ఘుమ ఘుమ ఘుమయని వాసనతో
ముద్దుగుమ్మలు వెడలిరి చూడరే

అ. ప. మమతతోను సురవరులెల్ల సురతరు
సుమవాసనలు గురియింప వేడ్కగ ॥ఘు॥

చ. నలువంక పగలు వత్తులు తేజరిల్లగ
చెలగ సాంబ్రాణి పొగలు గ్రమ్మ గంధ పొ
డులు చల్లుచు బయ్యెదల దీయుచు బన్ని
రులు చిలుకుచు యెదుకుల పీరునితో ॥ఘు॥

2. బంగారు చీరలు రంగైన రవికలు
మంగరములు వెలయంగ సొగసుగ భు
జంగ శయను దగురంగ పతిని జూచి
పొంగుచు దనివార గౌగలించుచును ॥ఘు॥

3. వరమైన కనక నూపురములు ఘల్లన
మరమున భోక్త్యాలసరులెల్ల గదలగ
కరమున సొగసైన విసురుటులచే వి
సరుచు త్యాగరాజ వరదుని బొగడుచు ॥ఘు॥

(సం. 2 - పు. 29)

వ. అంతట గోపికామణులు అత్యంత కుతూహలముచే కృష్ణదేవుని పీఠ్కాని విడిలో నుంచి మంగళము పాడెదెటులనిన

సురటి - చాపు

ప. మా కులమునకిహపర మొసగిన
నీకు మంగళం శుభమంగళం ॥మా॥

అ. ప. మౌనుల బ్రోచిన మదన జనక
నీకు మంగళం శుభమంగళం ॥మా॥

చ. మదగజగమన మానిత సద్గుణ - నీకు మంగళం శుభ మంగళం ॥మా॥

2. మద మోహ రహిత మంజుళ రూపధర - నీకు మంగళం శుభమంగళం ॥మా॥

3. మనవిజవైరి మానస సదన నీకు మంగళం శుభమంగళం ॥మా॥

4. మనవిని విని మమ్మేలుకొన్న నీకు మంగళం శుభమంగళం ॥మా॥

5. మామనసున నెలకొన్న రామ నీకు మంగళం శుభమంగళం ॥మా॥

6. మామనోహర పాలిత త్యాగరాజ మంగళం శుభమంగళం ॥మా॥

(సం. 4 - పు. 147)

## ఫలశ్రుతి

శ్లో॥ త్యాగరాజ కృతాం పుణ్యకథాం సాధు మనోహరాం
యేశృణ్వంతి నరాలోకే తేషాం కృష్ణః ప్రసీదతి ॥

ఇతి త్యాగరాజ విరచిత నౌకాచరిత్రమ్ సమాప్తమ్.

# త్యాగరాజస్వామి

వారి

# ప్రహ్లాద భక్తి విజయము

యక్షగానము

# ప్రహ్లాద భక్తి విజయము

## ప్రథమాంకము

క. శ్రీజానకీ మనోహర - రాజీవ భవాది వంద్య రఘుకులతిలకా ।
రాజీవనయన మునిజన - పూజితపద రామచంద్ర పుణ్యచరితా ॥

క. ధ్యానించెద మది విష్వక్సేనుని శ్రీ విష్ణు చరణసేవానిరతున్ ।
నానావిఘ్న నివారణు సేనాధిపు నప్రమేయు శ్రితజన పోషున్ ॥

క. వాణీనిను వేడెదను పు - రాణీ నా రసనయందు రంజిల్లవె క ।
ల్యాణీ వీణాపుస్తక - పాణీ మాధుర్యవాణి పద్మజు రాణీ ॥

క. నారాయణ పుణ్యకథా సారము గ్రోలుచును సర్వసమత జరగు శ్రీ ।
నారదగురు పదయుగములు - సారెకు మదిలోననుంచి సన్నుతిసేతున్ ॥

క. తులసీకాననమందున - విలసితముగ హరిని జూచి విస్మయయుతుడై ।
పులకీకృత తనుడగు నా తులసీదాసవరు సన్నుతులు సేతుమదిన్ ॥

క. దురిత వ్రాతములెల్లను - జరిమార్చెడి హరి గుణముల బాడుచు నెపుడున్ ।
పరవశుడై వెలయుపురం - దరదాసుని మహిమలను దలచెద మదిలోన్ ॥

క. కలియుగమున వరభద్రాచలమున నెలకొన్న రామచంద్రుని పద భ ।
క్తుల కెల్ల వరుడనందగి - వెలసిన శ్రీరామదాసు వినుతింతు మదిన్ ॥

వ. ఇష్టదేవతాభివందనంబును సద్గురు ధ్యానంబును సల్పి, పూర్వభక్త వ్రాతంబును గొని
యాడి, మఱియు పాండురంగ, వాసుదేవ జ్ఞానదేవ. సహదేవ, జయదేవ, తుకారామ, శ్రీ
నారాయణతీర్థాది భగవద్దాసులకెల్లం బ్రణమిల్లి నాయొనర్పం బూనిన ప్రహ్లాద భక్తి విజ
యంబను ప్రబంధమునకు కృతినాయకుండగు శ్రీరామచంద్రుని సంబోధన వాక్యంబునం
జేరి విన్నవించునదెట్లనిన

క. శ్రీకల్యాణపరంపర - సాకేతపురాధి వాస సామజవరదా ।
నీ కారుణ్యముచేనే - నీ కావ్యమొనర్చినాడ నింపుగ వినుమా ॥

క. శ్రీమత్ప్రపంచనదంబన - భూమిని విలసిల్లు నట్టి పురవరమున శ్రీ।
రామస్వరూపుడనదగు - రామబ్రహ్మార్యసుతుడ రాగరహితుడన్ ॥

తే. గీ. ఆగమాంత విహారివై యలరు నీకు
రాగతాళాదియుత గానరసముచేత
బాగుమీరంగ సంతోషపరచునట్టి
త్యాగరాజను పేరిట దనరినాడ ॥

ద్వి. శ్రీచేత విలసిల్లు - శ్రీరామచంద్ర ! వాచాలకునిగని - వరమిచ్చుతండ్రి
నాటకంబొకటినే - నయముగానీకు । నాటగావినిపింతు - హాటకాభరణ
ఆనాటకంబుననమరు మర్మముల । శ్రీనాధవలికెద - శ్రితులకుమ్రొక్కి
జ్ఞాన వైరాగ్య విజ్ఞానసద్భక్తి । దీని భావములెల్ల - దివ్యమై వెలుగు
కనక కశిపుడు మున్ను కడుచలంబునను । తనయుని సకలబాధలబెట్టి మఱియు
నాగపాశంబును - నడుమునగట్టి । సాగరంబునవేయ-సెలవిచ్చు మొదలు
ప్రహ్లాదయోగికి - ప్రబలవారిధికి । నాహ్లాదమగువాద - మందురాజిల్లు
ఘనుడైన నారదాగమనంబు చేత । జనియింపబడి జాలి - జెంది మూర్ఛిల్ల
నామీద మాధవుండావిర్భవించి । సామర్థ్యములనేచి - సలలితుండగుచు
మున్మారు నెదురుగా ముదముతో నిల్చి । సొమ్మసిల్లిన వేడ్క సొంపుగానుండు
రాగతాళ మృదంగ - రవళిచే మిగుల । నాగరికంబభి - నయముచే జెలగు
భక్తాగ్రగణ్యుడై - పరమ ప్రహ్లాద । భక్తి విజయంబన - బాగైన కృతిని
అని శంబు నిది పుష్ప - హారంబుగాను । దనివార ధరియించు - ధరసుతా రమణ
సగుణ నిర్గుణముల - సముముగా నెంచు । సుగుణరామ బ్రహ్మ సుతుడైన త్యాగ
రాజు పల్కిన కథారసమెవ్వరైన । రాజిల్ల జేసిన - రమ్యమై వినిన
గోరిన జదివిన - గొనియాడు కొన్న । వారికి ఫలముల - వ్వారిగా నొసగి
తప్పులొప్పులనైన దాలిమిజేసి । యెప్పుడు దయచేత - నేలుకోవయ్య ॥

వ. ఈ ప్రహ్లాద భక్త విజయమను నాటకాఖ్యంబమున సకల విఘ్న నివారణుండగు విఘ్నేశ్వ
రుండు వేంచేయు విధంబెట్టులనిన

ద్వి. కరిరాజ వదనుండు - కర్పూర నిభుడు । గిరిసుతాసుతుడు సం - గీత లోలుండు
అంబుజ సంభవా - ద్యమరులు గొలువ । జంబూ ఫలంబులు చవి చూచు కొంచు
ధర్మాది ఫలముల - దయ సేతుననుచు । నిర్మల హృదయుడై - నిర్వికారుండు
సొక్కుచు సొలుచు - సొగసుగా వెడలె । మ్రొక్కి సేవించెదము - ముదమున రారె ।

## శ్రీ గణేశుల ప్రవేశము

### 1. సౌరాష్ట్రి - ఆది

ప. శ్రీ గణపతిని సేవింపరారే - శ్రిత మానవులారా ||శ్రీ||

అ. ప. నాగాధిపాది సుపూజల చేకొని - బాగ నటింపుచు వెడలిన ||శ్రీ||

చ. పనస నారికేళాది జంబూ - ఫలముల నారగించి
ఘన తరంబుగను మహిపై పదములు - ఘల్లు ఘల్లన నుంచి
అనయము హరిచరణ యుగములను హృద - యాంబుజమున నుంచి
వినయమునను త్యాగరాజ వినుతుడు - వివిధగతుల ధిత్తళాంగుమని వెడలిన ||శ్రీ||
(సం. 3-పు. 52)

వ. ఇట్టి యాహ్లాదమగు ప్రహ్లాద భక్తి విజయమను నాటకోపక్రమ సమయమునందు దౌవారికుడు వచ్చుట దెటులనిన-

క. గడ గడని నడంతోడను - వడి వడిగా నడుగులిడుచు వసుమతిలో తా
నెడలేక హరిని పొగడుచు - నడుగడుగుకు సభను జూచి యడుగను వెడలెన్ ||

## దౌవారికుని ప్రవేశము

### 2. కల్యాణి - ఆది

ప. వాసు దేవయని వెడలిన యీ దౌ - వారికుని గనరే ||వా||

అ. ప. వాసవాది సుర పూజితుడై - వారిజ నయనుని మదిని దలచుచను ||వా||

చ. నీరుకావి ధోవతులను గట్టి - నిటలమునను శ్రీ చూర్ణము బెట్టి
పారివెడలి యీ సభలో జుట్టి - సారెకు బంగరు కోలను బట్టి ||వా||

2. మాటి మాటికిని మీసము దువ్వి - మన్మథ రూపుడు తానని క్రొవ్వి
దాటి దాటి పడుచును దానివ్వి - ధంబున బలుకుచు పకపక నవ్వి ||వా||

3. బాగుమీఱ నటన సేయుచును - పతిత పావనుని దా వేడుచును
రాగతాళ గతులను బాడుచును - త్యాగరాజ సన్నుతుని పొగడుచును ||వా||
(సం. 6-పు. 244)

వ. ఇవ్విధంబున దౌవారికుండు వచ్చి యీ నాటక మొనరించు సూత్రధారునింగని, ఈ సభ యేమి, ఈ దివిటీల ప్రభలేమి ఈ మృదదంగాది వాద్యఘోషలేమి, ఈ నొగసైన వేషము లేమి, ఈ నాటకంబునకు పేరేమి, దీని ఫలమేమి, ఈ నాటకం బాడుమని యెవరాన తిచ్చిరో, యా వివరంబు నెఱింగింపు మనగా, ఆ సూత్రధారి యెఱిగించు మార్గం బెట్టు లనిన.

ద్వి. యతులకు సురలకు నెల్ల వారలకు - సతులకు సుతులకు సద్భక్తులకును ।
నటులకు విటులకు నాల్గు జాతులకు - ఖటుల కఠోరులై చెలగు దైత్యులకు ।
విన్నను కన్నను వివరంబుగాను - వన్నుగా జనులెల్ల పఠియించిరేని ।
ఆహావరంబులు గలిగి యిలను వర్ధిల్ల-మహికి వేల్పులు వచ్చి మఱి ప్రోచునట్లు ।
ఎందులే నాపద దలెంతవచ్చినను - బంధించి యబ్ధిలో బడవైచెనేని ।
మందుకైనను వాని మదివెతలేక - యందరు కీర్తించి యాడుకొన్నట్లు ।
త్యాగరాజ కృతంబయి యిదివెలసె - బాగగు ప్రహ్లాద భక్తవిజయంబు ।
నాటకంబుగ సభానాయకుల్ మమ్ము - నాట గావింపరేయని యానతీయ ।
చైత్రోత్సవంబున జెలగుచు మేము - చిత్రంబుగానేయగోరెదము ॥

వ. ఇవ్విధంబున పలికి సూత్రధారుండు దౌవారికుని జూచి నీ వెచ్చటి వాడ విచ్చోట వచ్చిన విధంబేమి యెఱిగింపుమనగా, దౌవారికుం డెఱిగింపజేయు మార్గం బెట్టులనిన-

ద్వి ఈడు లేనటువంటి యీ పురంబునను వైడూర్యమణులెల్ల వసుధపై బరచి ।
పందిళ్ళు కస్తూరిపట్టుతో వేసి - మందిలమేల్కట్లు మఱిబాగ గట్టి ।
పనస రంభాద్రాక్ష ఫలగుచ్ఛ మధుర - గనకంబుచేనలంకారముల్ చేసి ।
వరమైన సాంబ్రాణివత్తులు నిలిపి - సురవారసతుల నీక్షోణి రప్పించి ।
ఘన నాట్యములనెల్ల గావింపుడనుచు - ఘను డాపగేశు డాజ్ఞాపించినాడు ।
నెరయ సింగారముల్ నేనటు చేసి - యెరిగింపబోయెద నిలవిభుకడకు ॥

వ. అని పలుకు దౌవారికుం గనుంగొని యిట్లు పురాలంకారంబు సేయుటకు గారణం బేమనగా దౌవారికుండెఱింగింపజేయు మార్గంబెట్టులనిన-

## కథా ప్రారంభము

సీ. దనుజేశ్వరుని మాట తప్పక కింకరుల్ । శేషపాశంబుచే జేర్చికట్టి ।
యబ్ధిలో బడవైచి యచలముల్ పైవేయ - నంబుధి ప్రహ్లాదుడని యెఱింగి ।

సాధు సంగతిజేయ సమయం బనుచు | సంతసంబున గంగాది నదులతోను |
నవరత్నమణి భూషణములచే విలసిల్లు | అసుర పుత్రుని నెత్తి యాదరించి |
కనుల బాష్పంబు లొలుకగ గౌగలించి | లసితమౌనట్టి నగరంబలంకరింపు
మనుచు నెలవిచ్చె దన ముఖ్యమంత్రికపుడు | సభకు వేంచేయు నీ వేళ సాగరుండు ||

వ. ఇవ్విధంబున సముద్ర మహారాజు ప్రహ్లాదస్వామి కొఱకు ఘనమగు శృంగారములు సేయుటకు గారణంబేమనగా దౌవారికుడు పలుకుచెట్టులనిన-

ద్వి. హరియు ప్రహ్లాదుండు నమృతంబులొలుక - సరిసరివాదముల్ సలుపకోయెదరు |
కనవచ్చుగా నేడు కనులపండువుగ - ననుచు వారిధిరాజు ఆనందమంది |
మెఱుపుకోట్లను గేరు మేనును దాల్చి - కఱకు బ గరువల్వ కటియందు గట్టి |
ఆణిముత్యంబుల హారముల్ మెఱయ - మాణిక్యమయమగు మకుటంబు గదల |
ప్రకటమౌ రథముపై ప్రహ్లాదు నుంచి - సకల వాద్యములెల్ల సన్నిధిమ్రోయ |
శృంగారముల చేత శ్రీమించు సభకు - బొంగార జలరాజు భోరున వెడలె ||

## 3. యమునాకల్యాణి - రూపకం

ప. సాగరుండు వెడలెనిదో - సారెకు గనరారె ||సా||

అ. ప బాగుగ ప్రహ్లాదుని వర - యోగిని కౌగిట జేర్చి ||సా||

చ. మందరధరుడానంద కందుడు తన హృదయార
విందంబున నెలకొన్న - సౌందర్యములను దలచుచు ||సా||

2. వారణములపై భేరీ - వాద్యంబులు మ్రోయగ సుర
వారస్త్రీల నాట్యపు - వరుసల జూచుచు వేడ్కగ ||సా||

3. రాజిల్లెడి శ్రీ త్యాగ - రాజసఖుని మనసార
పూజించుచుమనుండు దనుజ - రాజకుమార సహితుడై ||సా||
(సం. 6 - పు. 262)

వ. అంతట సముద్ర మహారాజు నాగపాశ బద్ధుడై యున్న ప్రహ్లాదుని నవరత్న ఖచిత కనక సింహాసనముపైనునిచి నిజ భక్తి సంభాషణము నందు నాస గలవాడై యట్టి నాగపాశ విమోచనము సేయుకొఱకు వాంఛలింపుచు గరుడ ప్రార్థన చేయుచెట్టు లనిన-

౪. ఖగరాజ నీకు మ్రొక్కెద - గగనంబున నుండి వెడలి గ్రక్కున నను జలో
రగ బాధ లెల్ల దీర్పుము - వగ తెలియని బాలుడయ్య వరగుణ సాంద్రా ||

హుసేని - రూపకం

ప. వినతా సుతరారా నా- వినతిగై కొనరా ||వి||

అ. ప. ఘన నాగ పాశముల ఖండించ రారా ||వి||

చ. అమరేశుని గెలిచి నీ - వమృతము దెచ్చి
విమల కీర్తి వహించి - విలసిల్లిన వీరా ||వి||

2. హరికి వాహనమౌ మాయయ్య వేగరారా నీ
సరియౌ భక్తుని బ్రోవ సమయమిది రారా ||వి||

3. త్యాగరాజ నతుని దాసుడౌ ధీరా
నాగాశన నిన్ను వినా గతెవ్వరురా ||వి||

(సం 2 - పు, 399)

వ. ఇవ్విధంబగు అర్ణవుని స్తోత్రములచే సుపర్ణుడు సంతోషాక్రాంతుడై సువర్ణ పక్షములు
మెఱయ సముద్ర మహారాజు నొద్దకు వచ్చెడి మార్గం బెట్టు లనిన.

ద్వి. కనకాద్రి ధరలోన కదలినయట్లు - ఘనమైన మేనుతో గరుడదేవుండు |
నిజ భక్త తాపంబు నిర్వృతింపగను - భుజబలంబులచేత భువికేగువేళ |
పక్షపాతములేని భక్తాగ్రగణ్యు - పక్షపాతముచేత పక్షముల్ గదల |
ఇట్టె వేడ్కనువచ్చి యిలను చాలగొని - కట్టగ నుండెడి కాలసర్పముల |
ఖండించదుండించ గాళ్లచే జీర - దండించ జలరాజు తలపున నుండు |
ఉష్ణము జల్లార్ప నురగాశనుండు - కృష్ణ కృష్ణాయని కీర్తించి వెడలె ||

## 5. శంకరాభరణము - రూపకం

ప. విష్ణువాహను డిదిగో - వెడలె జూడరే ||వి||

అ. ప. కృష్ణ చరణ భక్తులలో - కీర్తిగల్గు భాగ్యశాలి ||వి||

చ. రంగపతిని పొంగుచు హృ - ద్రంగమునను దలచి
బంగరు పచరంగు గల వి - హంగ రాజు వానినుచు ||వి||

2. వరుణాలయు మొరలిటువిని - కరుణా పూరితుడై
హరి భక్తుల పరితాపము - హరి యింతు ననుచు వేడ్కగ ||వి||

3 రాజిల్లు విరాజాధిపు - డీ జగమున వేగి యహి
రాజ రాజభోగి త్యాగ - రాజనుతునిదా పొగడుచు ||వి||
(నం. 4 - పు. ౩౩౩)

వ. ఈ లాగున వైనతే యుండు వేంచేసి పరమ భాగవత కులాలంకారుడైన ప్రహ్లాదుని మేని యందు బద్ధమైయున్న నాగ పాశములను జూచి యత్యంత కోపముతో నేమి సేయుచు న్నాడనిన-

క. మాయాతీతుని తనువును - బాయని నాగములగొట్టి బాగుగ మదిలో |
హాయిగ దలచుచుమౌని - ధ్యేయునిదా జూడ వైనతేయుడు వెడలెన్ ||

వ. అంతట నాగపాశ విమోచితుడయ్యె అంతరంగమున శ్రీహరి చరణకమల చింతాపరాయణుండై మఱవి యానందాంబుధిలో నోలలాడుచునుండు ప్రహ్లాదస్వామికి బాహ్య బోధకలుగుటకై సముద్ర మహారాజు అత్యంతము ప్రేమాతిశయమున బలుకు చెట్టు లనిన-

సీ. ప్రహ్లాద నా భక్తి భాగ్యంబు నీవల్ల - ధరలోన సజ్జనుల్ దలచవారై |
సాధు సంగతి నేను సలుపగా వచ్చితి - మాధుర్య వాక్కుచే మాటలాడు |
అంతరంగపు రాజ్యమనుభవించుట నిల్పి - భావంబు బాగుగా బయలు పఱుపు |
వర్ధిల్లుదువు నీవు వారిజాతునిజూచి - దద్దరిల్లపనేమి ధర్మశీల |
వైనతేయుండు పాశముల్ వదలజేసె - మేనువెతలెల్ల దెలియక మిగుల నీవు |
పద్మజానంద జలధిలో బాగుమీర - పవ్వళించుట లిక చాలు జాలయిపుడు |

వ. సాగరుండు మరియు ప్రహ్లాదస్వామిని జూచి యత్యంత నైతికాంతరంగుడై పలుకుట యెట్లులనిన-

క. సాగరుడ నేను వచ్చితి - బాగుగ గనులార జూచి బాధింపవలెనా |
భాగవతుల చెలిమిని నను - రాగమునను జేరవారు రంజిల్ల రోకో |

వ. ఇవ్విధంబున బలికిన సుధామాధుర్యమగు గంభీరధ్వని విని యే మహాత్ములో ।
యే పెద్దలో యెఱిగి సత్కరింపకయుంటినే యను భయభక్తితో గూడినవాడై కనులు
వికసింపగా కరుణార్క ప్రకాశుడైన కరుణామూర్తి యగు వరుణాలయునిం గనుగొని
యత్యంత హర్షాశ్రు పులకాంకితుడై సాష్టాంగముగా మ్రొక్కి పలుకుట యెట్టులనిన-

క. ఎప్పుడు వేంచేసితిరో యప్పుడె మాటాడలేక యలసుడనైతిన్ ।
తప్పును సయిపుము సాగర - యిప్పుడు పదములకు దండమిడెదను సుమ్మీ ॥

వ. ఇటువలె నమస్కరించిన ప్రహ్లాదుని గనుగొని సముద్ర మహారాజు కానుకనొసగి
పూజించున దెటులనిన-

క. వరభక్తమణుల జేకొను - హరియెట్లో నాకు నీవు నాలాగు సుమీ ।
హరి భక్తుల నర్చించని - నరజన్మంబులకు మోపు నాలుగు దెసలన్ ॥

శ్లో. అభ్యర్చయిత్వా గోవిందం తదీయాన్నార్చయంతి యే ।
నతే విష్ణోః ప్రసాదస్య భాజనం డాంభికా జనాః ॥

శ్లో. అర్చాయాం మేవతు హరేః పూజయా శ్రద్ధ యేహ్యతే ।
నత ద్భక్తేషు చాన్యేషు న భక్తః ప్రాకృతః స్మృతః ॥

శ్లో. తులయామల వేనాపి న స్వర్గం నా పునర్భవం ।
భగవత్సంగి సంగస్య మర్త్యానాం కిముతా శిషః ॥

శ్లో. అమృత శ్రుతి మీప్సితార్థ లాభం నిధి సందర్శన మైంద్రమాధిపత్యం ।
అపవర్గపులోదయోపి పుంసాం నతులామరనాంతి సత్సమాగమస్య ॥

వ. ఈ విధంబున మహావాక్యంబులం బలికి కానుక నొసగిన మహాప్రసాదంబని కైకొని
ప్రహ్లాదుండు సముద్ర మహారాజును జూచి భక్తి పారవశ్యముచే స్తోత్రంబుచేయు మార్గం
బెట్టులనిన-

సీ. శ్లథిలయోవృవములు (శ్రీ) హరి వేడ్కగా గావించ చూచితి గాసిదీర ।
నీయందు బవళించి నిర్మలాత్ముడు యోగ - నిద్ర సల్పెను గదా నిత్యముగను ।
నా పూర్వ పుణ్యంబు నయమున నుండగ - నీ వంటి మహాత్ము నేనుగంటి ।
భ్రమర కీటకము రీతి బనిపూని సేయవే - హరిని సేవించుట కానగొంటి ।
నీకు సరిలేదు జగతిని నిర్మలాత్మ - వనధి సర్వజ్ఞ ! లోకజీవనుడవయ్య ।
జగము చాలింపుచున్నావు సత్యముగను - తలచుకొనునట్టి భాగ్యము తనకు గలుగు ॥

వ. అంతట ప్రహ్లాదుండు ఆత్మార్థమై సాక్షాదృగతవంతుడగు శ్రీమన్నారాయణమూర్తి ప్రత్యక్షంబగుటకై సముద్ర మహారాజును వేడుకొను మార్గమెట్టులనిన-

క. సాగర నీయందే హరి బాగుగ బవళించు - నల ఉపాయంబు దయతో।
వేగమె తెలుపుము నే నీ - వే గతియని నమ్మినాను వేమరు జలధీ ॥

## 6. తోడి - చాపు

ప. వారిధి నీకు వందన మొనరించెద ॥వా॥

అ. ప. సారెకు నీహృద-యార విందమునను
మారమణుని గూడు - దారి తెలుపుము నాతో ॥వా॥

చ. నాయెడ దయయుంచి సాకుమీ యెడ
బాయకుండు దారిదెలుపుమీ ముని
ధ్యేయునితో మాట బలుకుమీ ఏ యు
పాయమైన చేసి ప్రాణము నిల్పుమీ ॥వా॥

2. దనుజ బాధలనెల్ల దలచను భోగ
ధన సంపదలకు చెయి చాచను నా
మనసున హరిని నే మానను నా
కనులార నాధుని గన దెల్పుము నాతో ॥వా॥

3. అజన్మ మసుర బాధయెను జల
రాజ ! ప్రాయంబై దారాయెను త్యాగ
రాజసఖుడు రాడాయెను విను
మాజాను బాహుడు అగపడ దెలుపుమీ ॥వా॥

(సం. 2 - పు. 116)

వ ఇవ్విధంబున వతిదీనుండై పలికెడు ప్రహ్లాదుని జూచి యతని యంతరంగ భక్తి దెలిసి సముద్ర మహారాజు కొనియాడు మార్గంబెట్టులనిన

ద్వి. ఎల్లకాలమునీవు నేర్పడమదిని - గొల్లగా బూజించు కొన్నది వినుము।
చిత్తంపు బంగారు సింహాసనమున - నుత్తమోత్తమునుంచి యార్జితంబగున।

ధ్యానమౌ వన్నిటిభారతే హరికి - స్నానంబుగావించి సంతసిల్లుచును ।
అభిమానమను వస్త్రముమ రంగగట్టి - విభునిపై అనువను వింతరత్నముల ।
ఘనభూషణములిడి కనికరంబుగను - నీదుపుణ్యములను నిర్మలంబైన ।
స్వాద్వన్నములు పెట్టి స్వానందమునను - నానందమను వీడెంబమరగా నొసగి ।
మనసార జూచుచు దనువును మరచి - యనిశంబు నేకమై యానందమంది ।
త్రిజగంబులను నీవు తృణముగానెంచి - విజయంబు చేకొన్నవీరుడవగుము ।
త్యాగరాజార్చితు దశరథపుత్రు - నాగమ సంచారు నఖిలలోకేశు ।
గనులార సేవింప గాంక్షించినావు - వినుతులు సేయవే విశ్వాసముగను ॥

వ. ఈ విధంబున సముద్రమహారాజు ప్రహ్లాదునకు భగవద్దర్శనోపాయంబు బల్కుసమయంబున, తనలోతానే సాత్విక భక్తి పారవశ్యముచే నానంద భరితుడై శ్రీమన్నారాయణ నామ సంకీర్తనము సేయనుపక్రమించు సమయంబున సముద్రమహారాజు మఱియు నేమనుచున్నాడనిన-

క. శ్రీపతి పాదాబ్జములే - చాపనియున్నావు కనుక ధన్యుడవీవే ।
యీ ప్రొద్దు కోమలాంగుని - గోపాలుని జూడ దెలిసికొంటివి గాదే ।

క. ధీరుని శిత పంచశరా - కారుని సతతంబు పూర్ణకాముని భక్తా ।
ధారుని దశరథరాజకు - మారుని నుతియింపవయ్య మహిజాధిపునిన్ ॥

## 7. కల్యాణి - ఆది

ప. వచ్చును హరి నిన్ను జూడ - వచ్చును హరి నిన్ను జూచి ॥వ॥
మెచ్చును హరి నిన్నుజూచి

అ. ప. కుచ్ఛిత విషయాదుల - కొచ్చురీతి నెంచి నీవు
హెచ్చుగాను మా స్వామిని - మచ్చికతో నుతియింపుము ॥వ॥

చ. ధీరుని సీతారామావ - తారుని సకల లోకా
ధారుని నిజభక్తమం - దారుని నుతియింపవయ్య ॥వ॥

2 ధన్యుని వేల్పులలో మూ - ర్ధన్యుని ప్రతిలేని-లా
వణ్యుని వరగుణా - రణ్యుని నుతియింపవయ్య ॥వ॥

శి. ఏ జప తపములకు రాడు - యాజనాదులకు రాడు
రాజిగా నుతియించు త్యాగ - రాజనుతుడు ఈ వేళ ||వ.|

(సం. 6 - పు. 208)

ప్రథమాంకము సమాప్తము.

## ద్వితీయాంకము

ప్రహ్లాదుడు శ్రీహరిని నానా విధంబుల స్తుతి సేయుట.

వ. అంతట ప్రహ్లాదుడు సముద్ర మహారాజు పలికిన వాక్యంబుల నాలకించి శ్రీహరి ప్రత్యక్షం బగుట కొఱకు స్తోత్రంబు సేయు మార్గం బెట్టులనిన-

క. పెద్దలమాటలవల్లను - కద్దని సత్యంబువరద ! కడునమ్మితి నా !
యొద్దకు రాకుండకురా - యద్దపు నెమ్మోము జూడ వలసితి గదరా !

దండకము. శ్రీ భక్త హృత్తాప గాఢాంధకారయు తార్క ప్రకాకార దివ్యంబు
నేత్రోత్సవంబౌను నీరూపు జూపించు రామ ప్రభో సీవనే కాండ కోట్లన్ !
విధీంద్రాది దేవాసుర స్థూల సూక్ష్మంబులన్ నీవు పుట్టించి కాపాడి
నష్టంబు సేయన్ | సదా మూడు రూపంబులన్ దాల్చి లోకేశుడై, విష్ణువై,
రుద్రుడై చాల లీలా వినోదంబులన్ | చేయ మర్త్యుల్ సదాపఞ్మతంబైన
కూపంబులో బుట్టి కామాది షడ్వర్గ కృత్యంబున్ సల్పిగర్వాచలా
రూఢులై చాల దారార్భకాగారగో బంధు లోకంబులం జూచుచు
నుప్పొంగుచుం గుక్షి పూర్ణంబు సేయంగ లేకెప్పుడున్ | దుఃఖ వారాశిలో
మగ్నులౌవారు శ్రీరామునిం జేరు నారాజ మార్గంబులన్ | స్వప్నమందైన
సాధింపలేరయ్య నేనమ్మి నానయ్య రావయ్య నాయొక్క భాగ్యంబు నీవంచు
నుప్నాను శ్రీ త్యాగరాజార్చితా ఖండలాద్యష్ట దిక్పాల సంసేవ్యమాం
పాహి మాంపాహి మాంపాహి ||

క. వందనము దశరథాత్మజ - వందనమిదె నీకు భక్తవత్సల దేవా |
వందనము లోకనాయక - నందకధర పరమ పురుష నారదవినుత ||

## 8. శహన - ఆది

ప. వందనము రఘునందనాసేతు - బంధనా భక్త చందనా రామ ||వం||

చ. శ్రీదమా నాతో వాదమా నే - భేదమా యిది మోదమా రామ ||వం||

2. శ్రీరమా హృచ్చారమా బ్రోవ - భారమా రాయ బారమా రామ ||వం||

3. వింటిని నమ్ముకొంటిని శర - ణంటిని రమ్మంటిని రామ ||వం||

4. ఓడను భక్తి వీడను నొరుల - వేడను నీవాడను రామ | ||వం||

5. కమ్మని విడెమిమ్మని వరము - కొమ్మని పలుక రమ్మని రామ ||వం||

6. న్యాయమా నీకాదాయమా యింక - హేయమా మునిగేయమా రామ ||వం||

7. క్షేమము దివ్య ధామము నిత్య - నేమము రామనామము రామ ||వం||

8. వేగరా కరుణాసాగర శ్రీత్యాగరాజ హృదయాగార రామ ||వం||

(సం. 4 - పు. 24)

క. నా మొరవిని బ్రోతువంచు - నేమంబున మదిని దలచి నెరనమ్మితినే
సామజ వరదా నాయెడ - వేమరు నీ కరుణరాని విధ మేమోగా ||

వ. ఈలాగున ననేక విధంబులు స్తోత్రములు పలుపగ శ్రీహరి ప్రత్యక్షంబుగా లేదని ప్రహ్లాద స్వామి యత్యంత వ్యసనాక్రాంతుడై పలుకు మార్గం బెట్టులనిన-

ద్వి ముజ్జగంబుల కాది మూలమై పరగు - సజ్జన హృత్పద్మ సదనుని కృపను |
సకల సంపద్భోగ సామ్రాజ్యములను - ప్రకటముగా బొంది ప్రఖ్యాతి గలుగు |
కనక కశ్యపుదైత్యు కడుపున బుట్టి - దిన దినమున బుద్ధి దెలిసిన వాడు |
వాజి గజాదుల వైభవుల్ గలిగి - రాజ భోగములను రమియించు జనుల |
కనుగొని హరిపాద యుగ్మమును - నెనరున ధ్యానించి నే జూచుచుంటి |
శుభశోభనములచే శోభిల్లి మరియు - విభవంబుచే జనుల్ వెడలంగ జూచి |
ఆ వేళ హరిమయంబనుచు నా మదిని - భావనసేయుచు బలు మారునుంటి |

నామది శోధింప నా తండ్రి నాకు - పాముల గరిపించి భద్రేభములను।
మేనున గ్రుమ్మించి మిగుల గోపమున దానవుల్ చిచ్చున దగిలించునట్టి।
పరిపరి విధముల బాధలనెల్ల హరి లీలలనుచు నేనపుడెంచుంటి।
ఇంతకు శ్రీహరి హృదయంబు కరిగి చెంతకు రాడామె తెలుఁవొంద నేడు॥

వ. మఱియు నతి చింతాక్రాంతుడై చింతించుచెట్టులనిన-

ఉ. నా మది కోర్కెలెల్ల రఘు - నాథుడు తామది నేల యెంచడో
నే మొరవెట్టగా దెలిసి - నేర్పున ముంగల నేల నిల్వడో
రాముని జూడ నామనసు - రాయిడిజెంది కరంగునట్లుగా
దామరచూలి నానుదుట - దవ్వక క్రూరపు వ్రాత వ్రాసెనో॥

క. పరులకు సాధ్యంబగునట - యరిషడ్వర్గముల దగిలి యాసించితినే।
తరుఫల మందని చందము - హరియెచ్చట నేను నేడనిని చింతించెన్॥

## 9. ఘంటా - ఆది

ప. ఎట్లకనుగొందునో - శ్రీహరినినే! ॥నె॥

అ ప. చుట్టరగడియ దోవకు నామదిలోని - జాలిదెలిసి విభునితో దెల్పువారి ॥నె॥

చ. ధరలో వెలయు సంపదల రోసి తనువును
మఱచి హరినిగూడే మహారాజులకు గాక ॥నె॥

2. మలయని మదమున దెలియకుంటిని కాని
యలనాడే సదయుని ననుసరించక పోతి

3. చిన్నప్రాయమునాడె శ్రీహరిపై నాస
గొన్న జీవుడగాను కోదండపాణినే ॥నె॥

4. ఈజన్మ మిభాగ్య మీసొమ్ములెల్ల ప్ర
యోజన మా త్యాగరాజ వినుతుని నే ॥నె॥

(సం. 1- పు. 204)

వ. ఈలాగు నత్యంత ప్రేమావేశములు గలవాడై యతిదీనుడగు ప్రహ్లాదస్వామి తిరుగ
నేమనుచున్నాడనిన

సీ. తల్లి గర్భములోన దగిలి నేనుండగా - నీ మౌని నిజమర్మమేల తెలిపె ।
నున్నతంబున నుండి యుర్వినిబడవేయ - నీ భూమిదేవి నన్నేలపట్టె ।
హరిని గానని దేహమని యబ్ధిలోవేయ - నీ సాగరుడు గట్టుకేల దెచ్చె ।
గోముఖవ్యాఘ్ర ఖంగుల నన్ను గొనియాడి - యీలాగునను నిల్పరేల యిచట ।

నెందుకీరీతి మరులైతి నిపుడు హరికి ।
నెవరితో దెల్పుదీవేళ నేమిసేతు ।
తీపుడీమేను శాసించి చిక్కకొనెను ।
తుదకు గనలేని జన్మంబు నిలుకమోత ॥

## 10. పున్నాగవరాళి - చాపు

ప. ఇందుకా యీతనువును సాకిన ॥ఇం॥

అ. ప. ఇందుముఖుడు రాక - హృదయము పగులగ
నందరిలో జాలి జెంద నీయని యంద ॥ఇం॥

చ. పాములకే మేను పలుగట్టిగా నుండ
నేమో కారణమని యోచుచు నుంటినే ॥ఇం॥

2. మనకేల నెవమని మన్నించిరో లేక ॥ఇం॥
తనువు బెల్లముగాదు తాళదు దైవము ॥ఇం॥

3. నాజపమును జూచి నమ్మరే దేవుని ॥ఇం॥
రాజిల్లు శ్రీ త్యాగరాజ వరదుడు తా ॥ఇం॥

(సం. 1 - పు 168)

వ. ఇచ్చట నీలాగున ప్రహ్లాదస్వామి మొరలిడుచున్న సమయంబున సనకసనందనాదుల యొద్దకు శ్రీనారద గురుస్వామి వేంచేసి యర్ఘ్యపాద్యాదులు గైకొని అత్యంత హర్షముతో ప్రహ్లాదుని వృత్తాంతము పలుకు టెట్లనిన.

ద్వి. సనకాది మునులార సౌఖ్యాత్ములార - మనవిని వినరయ్య మధువైరియందు ।
జ్ఞాన వైరాగ్య శృంగార సద్భక్తి - మానక విజ్ఞాన మర్మంబు దెలియు ।
జ్ఞానవంతుండని ఘనముగా దెలయు - మానవుడెచ్చోట మౌనీశ మేము ।
కానలేమని మీరు కడగి పల్కితిరె - కాన బల్కుదునిదె కలతీరు వినుడు ।

 భువిని ప్రహ్లాదుండు బుద్ధిమంతుండు - అవివేకములు నెల్ల గడచి యోగుల్వరుడు ।
హరిని గానకను తానారడి చెంది - మరి మరి చింతించె మాధవుండెరిగి ।
విహితమౌ భక్తుని వెతలన్ని దీర్చి - మహిమలన్నియు జూపి మన్నన సేయ ।
మహికేగుచని తోచెమది హర్షమునకు - సహితమై బోదము సానందము గను ।
అనుచు నారదమౌని యటవారి జూచి - వినయంబుతో బల్కి వేంచేసె సభకు ॥

వ. అంతట నారదమౌని హరిగుణ మహిమానంద జలధిలో వల్లకియను తెప్పను బట్టియీదుచు శ్రీమన్నారాయణ స్మరణ జేయుచు శ్రీహరి సభకు బోవువేళ నిచ్చట ప్రహ్లాదస్వామి యేమనుచున్నాడనిన-

క. కోరిన దేవునిగానక - యేరీతిన్ జపముతపము లేమోయనుచు ।
న్నా రాము మందు బోరలగ - దూరపు నాదంబు చెవుల దురమున వినియన్ ॥

వ. ఇవ్విధంబున ప్రహ్లాదుడు నారద వీణా నాదమును విని యే మనుచున్నాడనిన-

సీ. ఈవేళ దనకోస మీ దేశమును గోరి - యేలవత్తురు పెద్దలింపు మీఱ ।
నామీద దయయుంచి నన్నాదరించెడు - వారున్న నిందిరావరుడు రాడె ।
తన వారలము కామొ ధనజన తరుణుల - సుఖహీనుడని పైనసూయకాక ।
రాముని భక్తులై రక్షింప వచ్చిన - జయము దెల్పను ఇంతజాల మేల ।

సర్వ కాలంబు నే సత్యసంధుడైన ।
వేల్పులెవరైన నను బ్రోవ వెడలియున్న ।
వాద మీవేళ సముఖంబున రాడె ।
పరమ కల్యాణ వైకుంఠవాస, వరద ।

## 11. భైరవి - చాపు

ప. నిజమై తే ముందర నిలువుము ఈవేళ ॥ని॥

అ. ప అజుడైన హరి హయుడైన నా భక్తియు ॥ని॥

చ. గాసి చెందుచు నేను గర్భములోనుండ - దేశిక వరు డుపదేశించినదెల్ల ॥ని॥

2. ఉన్నతమున నుండి పడద్రోసినవేళ - నుర్విదేవి నన్నెత్తి బ్రోచినదెల్ల ॥ని॥

3. నాగ నాగములు నను బాధించగ త్యాగరాజనుతుడు నన్ను గాచినదెల్ల ॥ని॥

(సం. 2 - పు. 152)

వ. ఇవ్విధంబున ననేకవిధంబులుగ బల్కు శపథములను విని నారదమౌని ప్రహ్లాదునొద్దకు నతి త్వరితముగ వేంచేయునది యెట్టులనిన

క. తెల్లని దేహముతోగల - పల్లవనున వీణెమెరయ బరమాత్ముని దా।
నుల్లమున దలచి సొక్కుచు - సల్లాపముతోడ మౌని సరగున వెడలెన్ ॥

## 12. పంతువరాళి - చాపు

ప. నారదముని వెడలిన సుగుణాతిశయము వినరే ॥నా॥

అ. ప. సారెకు శ్రీహరి పదసారసముల ధ్యానించుచు
నారాయణ నామములను - పారాయణ మొనరించుచు ॥నా॥

చ. భేదా భేద రహితమగు - వేదాంత రసభరితుడా
హ్లాదము మీఱగను ప్ర - హ్లాదునకు శుభము దెలుపను ॥నా॥

2. కడుతెల్లని దేహమున బ - సిడి వీణెమెఱయగ దా
నెడబాయని ప్రేమతో - నడుగడుగుకు వాయించుచు ॥నా॥

3. రాజిల్లిన శ్రీత్యాగరాజసఖుని మర్మములను
ఈజగతిని విన్నవారి - కే జయము జయము జయమని ॥నా॥

(సం. 6 - పు. 72)

వ. ఈలాగున ప్రత్యక్షమైన శ్రీమన్నారద గురుమూర్తిని జూచి ప్రహ్లాదుండు అత్యంత భక్తి విశ్వాసముతో సాష్టాంగముగా నమస్కరించి నుతిజేయు మార్గంబెట్టులనిన

సీ. అష్టాంగయోగీశ అమరేశ సన్నుత - సాష్టాంగముగ మ్రొక్కి సన్నుతింతు।
గష్టముల్ తొలగెను కన్నప్పుడే మిమ్ము - నిష్టముల్ చేకూరె నిపుడు తనకు।
దుష్టులు మిముజూచి దూరమౌదురు గదా - తుష్టుడైతిని బ్రహ్మనిష్ఠసుగుణ।
సృష్ట్యాది కర్తయౌ శ్రీవల్లభుని గూడి - నిష్ఠతో వెలసెడు నిర్మలాత్మ।
గోష్ఠివినవయ్య నాలోని కోర్కెలెల్ల - బుట్టియవునట్లు సేయవే పూజనీయ।
యిష్టుడౌ జగదీశునినిపుడు జూడ ప్రేష్ఠుడౌ నిన్ను నేనమ్మి చెప్పకొంటి।

ఉ. నారద నీకు వందనము - నాదుపదేశముచేత ధన్యుడన్ ।
వారము విష్ణుకే తనువు - వంచనలేకను నొప్పగించుదన్ ।
కోరికి గన్నులారగన - గోమలదేహుడు చెంతరాగనే ।
నారడి జెందిసాను దనయార్తిని దీర్పు విరించి నందనా ॥

వ. ఈలాగు తన మనోరథము దెల్పిన విని ప్రహ్లాదుని జూచి నారదగురుస్వామి యత్యంతహర్ష ముతో స్తోత్రము చేయున దెట్టులన-

ద్వి. వినవోయి ప్రహ్లాద వివరంబుగాను - తనప్రాయములనెన్న దరముగా దిపుడు ।
తగనింద్రపట్టముల్ ధాతపట్టములు - అగచాపు ప్రళయంబు లటుచూచినాను ॥
కర్మేంద్రియములను గాలకింకరుల - మర్మముల్ దెలిసి యీ మహిక్రింద నడచి ।
అనయంబు హృదయంబు హరి కొప్పగించి - కినులపండువుగాను గనగోరి మునిని ।
గాఢంబుగామది గౌగిటజేర్చి - గూఢమునొకటిగా గూడనెంచెడిని ।
నీవంటి భక్తుని నిఖిలలోకముల - నేవంక నే గాన నీ ప్రదేశమున ।
చాలక నినుగంటి బాగుమీఱంగ - జాలివిడువు వచ్చు శౌరి మూవేళ ॥

వ. అని పలికి నారదమౌని శ్రీవైకుంఠప్రభావమును బలుకు టెట్టులనిన -

చూర్ణిక జయతుజయతు । సకల నిగమాగమ కుశల కిన్నర - కింపురుషసిద్ధ విద్యాధర గీయ మాన బహుజగదుదయ రక్షణ లయ హేతుభూత - చతురానన హరిహర ప్రభృతి చింత్యమానమణిద్వీపే । జిత సాధుహృత్తాపే । సకలసురముని నికర - నిజభక్తజనని చయ హృదయ కామిత సంతాన సౌభాగ్య ధనకనక వాహనాద్యష్టైశ్వర్యదాయక చింతామణిమయ మహావైకుంఠనగరే । నేత్రానందకరే । చండమార్తాండ విలసిత సప్తహేమ ప్రాకారాంతర శోభాయమాన భాస్కరకోటి సమాన - వజ్రస్తంభాయుత సహిత సువర్ణ మంటపాంతరే । శుభతరే । నవరత్నఖచిత కనకమయ హంసతూలికా తల్పే । శరచ్చంద్రకోటి సన్నిభ శేషతల్పే । సురనాయకా ద్యష్ట । దిక్పాల - మకుట మణిగణ నీరాజిత పదారవిందః జగదానందః అనంతగరుడ విష్వక్సేనాది నిత్యసూరిజన సమేత మహాప్రభావసంపన్నః అఖిలభక్తజన ప్రసన్నః ఉభయపార్శ్వ జ్వలిత కర్ణకుండలనిందిత చంద్రమండలః సేవితమునిమండలః భక్తత్రాణపరాయణః శ్రీమన్నారాయణః । లక్ష్మీసమేతో మహాభగవాన్ ॥

వ. ఈ ప్రకారము శ్రీవైకుంఠప్రభావంబు పరివర్ణించి మఱియు నచ్చటజరిగిన వృత్తాంతంబు ప్రహ్లాదస్వామికి నారదమౌని యతివివరముగా బలుకుచెట్టులనిన -

ఉ. సా కువీణెమీటుచును - సన్నుతిజేయుచు నేనుండగా ।
గూరిమితో గరంగు వి - కుంఠపురంబున నాదిలక్ష్మితో ।
నీరజనేత్రుడాడినసు - నిశ్చయ వార్తలు విన్నయంతనే ।
సారము నీకు దెల్పి మది సంశయమెల్లను దీర్పవచ్చినన్ ॥

వ ఈలాగున నారదుడు పలికిన శుభవార్తలు విని ప్రహ్లాదుడు మితిలేని సంతోషంబునబాష్ప పూరిత లోచనుడై గద్గదస్వరంబున బరవశుడై పలుకునది యెట్టులనిన-

ద్వి. నిను వద్దజేసి తా నళినాక్షితోను - వనరుహాక్షుడు వాదువార్తలు పలుక ।
నామాటలకు దల్లియడ్డమాడకను - నామీద దయయుంచి నా ప్రాణవిభుని ।
గూరిమి బల్కెనా గురుతరంబుగను - నారదఋషివర్య నగరాజధైర్య ।
ఇరువురు నామాటలెత్తిరా మఱియు - గరుణను తలచిరా కడుప్రేమమీఱ ।
ఈ శుభవార్తకు నిది సరిగాదు - వాసుదేవుండు నావద్దనున్నట్లు ।
కమ్మని ముద్దిచ్చి కౌగిటజేర్చి - నమ్మికలిచ్చుచునను బ్రోచినట్లు ।
నేడు నా మనసునకు నిండారు సుఖము - గూడినయట్లాయె గురురాయ శరణు ॥

క. మదనజనకుడగు శ్రీహరి - మదిలోనను దలచి తలచి మన్ననతోడన్ ।
సదయాత్ముడగుచు లక్ష్మి - వదనము వీక్షించి పలుకు వాక్యము వింటిన్ ॥

వ. ఇవ్విధంబగు నా భాగ్యంబేమి తెలుపుదునని ప్రహ్లాదుండు పరమోత్సాహంబున నారద గురువును చూచి మఱియు నేమనుచున్నాడనిన -

### 13. ఆరభి - చాపు

ప. ఇపుడైన నను దలచినారా స్వామి ||౧||

అ. ప. కృపకు పాత్రుడనని - కీర్తించినారా ||౧||

చ. దయచేసి నామాటలెల్లనా - తల్లితో బలికిన కొల్ల
నయముగ వింటి నీవల్ల నేడు - నామనసుకు నెంతో చల్లనాయె ||౨||

2. ఉన్నత దయ కానగొంటి నేను - బన్నములకు బాలై యుంటి
కన్నులార మిముగంటి నేడు - కర్ణామృతపు మాటవింటి స్వామి ||అ||

3. పలురూపములు తానుపూని నన్ను - బాధించే వేడ్క జూచెను
పలుమారు నన్నువే చేయుపుణ్య - పాపము హరించెంతగాని యేమందు ||అ||

4 భూమిని బుట్టగలేను భూయో - భూయో హరిని నమ్మినాను
తామసమును తాళలేను వర - త్యాగరాజాప్త మదిలోను ||అ||

(సం. 5-పు. 14)

వ॥ ఈ లాగున ప్రహ్లాదుం డాత్మసంతోషము గలవాడై నారదగురుస్వామిని జూచి మఱియు నేమనుచున్నాడని -

క. దేశిక ! నలుగురిలో బర-దేశిగ నెంచకయు నన్ను దేవుడు నతితో ।
లాశన్ పలికిన వార్తలు - ఆకుగ దెలియంగ బలుకు మమరేశనుతా॥

వ॥ ఈలాగున వైకుంఠము నందు జరిగిన లక్ష్మీహరి సంవాదంబు వివరంబుగా దెలుపుమను ప్రహ్లాదునికి నారదగురువు లెరింగింపు మార్గం బెట్టులనిన -

## లక్ష్మీం ప్రతి శ్రీమన్నారాయణః
### (లక్ష్మీదేవితో శ్రీమన్నారాయణుడు)

చ. కలశ సముద్ర రాజవర - కన్యక ! చిత్రము నాలకింపు భూ ।
తలమున నిశ్చలుం డొకడు - దానవపుత్రుడు వాని భక్తిచే ।
వెలపడిపోతి నామనను - వేరుగ మారదికేమిసేతు ! నీ ।
వలె నను బాయలేడు కని - వచ్చెదనంచు ప్రయాణ మయ్యెదున్ ॥

వ. అంతట తన్నెడబాయ నాలోచించు భగవంతుని హృదయం బెఱింగి తన చెలికత్తె నీక్షించి యతిచింతాక్రాంతయై లక్ష్మీదేవి పలుకు నెట్టులనిన -

ద్వి॥ ఈశ్వరినై పుట్టి యీకర్మమెల్ల - శాశ్వతమాయెగా సఖియరో వినుము ।
నిన్నటి రాతిరి నిండారగను - మిన్నైన సొమ్ములు మేనెల్ల నించి ।
సొగసున నేగాంచి సొక్కుచుమంద - నగధరుడావేళ ననుజూచి శిరము ।

ఊచుచు బాగైన యురగతల్పమున - యోచనాక్రాంతుడై యుండి దిగ్గునను।
లేచి వేంచేతు లేమరోయనుచు - నేచుచు మాటాడ నేమందునమ్మ।
పదతిరో సొగసెల్ల బానుపుపాలు పడజేసె నీకపోర్వవశమౌనె చెలియ।
అనుచును నీవార్తలాడిన లక్ష్మి-ఘనుని దా జూచుచు గ్రక్కున బలికె॥

వ. మఱియు శ్రీహరినిజూచి లక్ష్మిదేవి యొకవాక్యము పలుకుటయును, శ్రీహరి యొక వాక్యము ప్రత్యుత్తర మిచ్చుటయును నెట్టులనిన -

లక్ష్మి॥ సీ॥ తెలవార ప్రొద్దుగూకులు మీకు నిబదాస - వెట్టియేలనొ పనల్ వేరెలేవె।
హరి॥ అటువంటి వరభక్తు డరుదాయె గాని నీ - వీ మాటలందు వేరెంచ వలదు।
లక్ష్మి॥ మాటిమాటికి మీరు మహికినేగుటవల్ల - మదితల్లడిల్లును మదనజనక।
హరి॥ ఎన్నాళ్ల కెన్నాళ్ల కెవరికోసము నేను - నినుబాసి చనితినో నీరజాక్షి॥
లక్ష్మి॥ గీ॥ ధ్రుతముగానాడు చనలేద ధృవుని కొఱకు।
హరి॥ ఒకడు కోటాను కోట్లలో నుత్తముండు।
లక్ష్మి॥ అందుకే నేను నిను బాసి యార్తిబడితి।
హరి॥ నింత మాత్సర్య మెందుకే యిందువదన॥

లక్ష్మి॥ క॥ త్రోవ నెఱింగిన బాలుడు - శాపంబును బట్టుకొన్న బలుకుచెటులనో।
నా వైనంబుల నేచుచు - ద్రోవందే కల్ల సేయ దొరలెను సుమ్మీ॥

వ॥ అటువలె నమ్మికబలికి ప్రహ్లాదునొద్దకు బోవుట కుద్యుక్తుడైన శ్రీమన్నారాయణుని జూచి లక్ష్మిదేవి మఱియు నేమను చున్నదనిన -

క॥ ఏదారినైన వానికి - వాదాడి వరంబొసంగి వచ్చెదనల నా।
మీ దాన బెట్టి చనుమిక - నా దాహము దెలిసికొమ్మ నళినదళాక్షా॥

వ॥ ఈలాగున శ్రీ వైకుంఠమునందు జరిగెనని ప్రహ్లాదునికి నారద గురుస్వామి పలుకు చెట్టులనిన -

క॥ సాకేతపురిని నిన్నను - శ్రీకాంతుడు కాంతతోడ జింతించెను - తా।
నా కరుణారస వార్తలు - ప్రాకటముగ నీకు నేను పల్కితినుమ్మీ।

క॥ ఈలాగు నడచు వార్తలు - చాలక నీ భాగ్యమెల్ల పండాయెనురా।
నీలో దగిలెన్ను శ్రీహరి - యాలోచన సేయనేల అభయమిందిగో॥

ద్వితీయాంకము సమాప్తము.

## తృతీయాంకము

వ. ఈలాగున ప్రహ్లాదస్వామి శ్రీమన్నారద గురువు పలికిన శ్రీవైకుంఠ వృత్తాంతమంతయు వినగానే పరవశమున సర్వస్వము శ్రీహరి మయమై తోచియుండగ నాలుగు దిక్కులు గలయ వీక్షించి యింకను శ్రీహరి ప్రత్యక్షము గాలేదని యత్యంత వ్యసనాక్రాంతుడై ప్రలాపించు మార్గం బెట్టులనిన-

సీ. అది నెఱుగు మాటలా మౌని తెల్పగ - నడిగిన పరితాప మధికమాయె।
వ్యసనాగ్నిచే జాలవేగు చుండగ మౌని - వార్తలు నాజ్య ప్రవాహమాయె।
హరిని గానని వహ్నినార్ప లేకుండగ - మౌని పల్కులు పవమాన మాయె।
దత్తరమందుచు దనువుస్రుక్కుచు నుండ - ముని పల్కు మోహాబ్ధి మునుగనాయె।
గనులు తెరచిన గూర్చిన కంతుజనకు - చాక చక్యంబు చెలగంగ, సారసాక్షు।
వెత్తి తలకెక్కి, నామముల్ వే విధాల - దాసు దలపోసి పలికెను తాళలేక॥

### 14. నీలాంబరి - ఆది

ప. ఎన్నగ మనసుకురాని - పన్నగశాయి పొగడు
పన్నుగ గనుగొనని - కన్నులేలే - కన్నులేలే - కంటిమిన్నలేలే ॥ఎ॥

చ. మోహముతో నీలవారి - వాహకాంతిని గేరిన
శ్రీహరిని గట్టుకొనని - దేహమేలే - దేహమేలే - యీగేహమేలే ॥ఎ॥

2. సదసిజమల్లె తులసి - విరువాజి పారిజాతపు
విరులచే బూజించని - కరములేలే - కరములేలే - యీకాపురములేలే ॥ఎ॥

3. మాలిమిని త్యాగరాజు - నేలిన రామమూర్తిని
లాలించి పొగడని - నాలికేలే - నాలికేలే - సూత్రమాలికేలే ॥ఎ॥

(సం. 4.పు. 850)

వ. ఇవ్విధంబున ప్రహ్లాదస్వామి తిరుగ జింతించునది యెట్టులనిన-

ఉ. శ్రీ వసుధాధినాథ సుర - సేవిత దివ్య పదారవిందమో ।
దేవ భవత్పదాంబుజము - దిక్కని నా మదిలోన నమ్మి - నీ ।
సేవకు డోసిలొగ్గి మది - చింతయొనర్చిన వాడగాన - నా ।
భావ మెఱింగి నీదు ముఖ పంకజముం దగ జూపవే హరీ ॥

ఉ. శ్రీధర ! రామచంద్రముని చింతిత పాద సరోజ ! శ్రీహరీ !
మాధవ ! మారకోటి నిభ ! మంగళదాయక ! మంజుభాషణా !
ఓధనవీర ! వీరవర ! యోగి హృదాలయ ! నన్ను బ్రోవవే ।
నాద ! సురోత్తమాకృతిని - నారద సన్నుత వేగ జూపవే ॥

వ. ఈలాగున నతి చింతాక్రాంతుడై కఱగుచు బలుకు టెట్టులనిన-

## 15. వరాళి - చాపు

ప. ఏటి జన్మమిది హా - ఓ రామ ॥ఏ॥

అ. ప. ఏటి జన్మమిది యెందుకు కలిగెను - ఎంతని సైరింతు హా ఓ రామా ॥ఏ॥

చ. సాటిలేని మారకోటి లావణ్యుని - మాటి మాటికి జూచి మాటలాడని తన ॥ఏ॥

2. సారెకు ముత్యాల హారమురము పాలు - గారు మోమును గన్నులార జూడని తన ॥ఏ॥

3. ఇంగిత మెఱిగిన సంగీతలోలుని - పొంగుచు దనివార గౌగిలించని తన ॥ఏ॥

4. సాగర శయనుని త్యాగరాజనుతుని - వేగమె చూడక వేగెడి హృదయము తన ॥ఏ॥

(సం. 5 - పు. 391)

వ. ఈలాగున ననేక విధముల మొర పెట్టియు శ్రీహరి దర్శనము లేదని యతి చింతాక్రాంతుడై పలుకునది యెట్టులనిన-

క. కరివరదుని గన గోరుచు - గరగుచు గన్నీరునించి కలడో, లేడో |
పాలివాయ బ్రహ్మాదులకును - హారియగ పడువాడుగాదె యని మూర్ఛిల్లెన్ ||

వ ఇవ్విధంబున ప్రహ్లాదుండు ప్రపంచమంతయు మఱచి మూర్ఛజెంది యుండు సమయంబున-

ద్వి. అణురేణువుల యందు నచలంబులందు - నణగి వెలుగుచు నుండు నాది దేవుండు |
ఆద్యంత రహితుండు నమలుండు వేద - వేద్యుండు నిజభక్తు వ్యసనంబు దెలిసి |
బంగారు జలధితో బొందుగా నడుమ - బంగారు చవికెలో బాగుగానుండు |
శృంగారి లక్ష్మిని శ్రీహరి మఱచి - రంగైన వస్త్రంబు రాపాడుచూడ |
మాణిక్యమయమగు మకుటంబు కదల - నాణి ముత్యపు సరు లసియాడమిగుల |
చిన్ని మోమున చిరు చెమటలూరంగ - బన్నీరు గంధంబు పరిమళింపంగ |
వసుధపై బవళించి వాడియున్నట్టి - యసుర పుత్రుని చెంతకాక్షణమునందు |
అత్యంత ప్రేమతో నంకమందుంచ - సత్యవంతుని జూడ శౌరి తావెడలె ||

వ. ఈలాగున అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండు శ్రీమన్నారాయణుండు అత్యంత కృపాళుండై శ్రీవైకుంఠము నుండి వేంచేయు వైభవమెట్టులనిన-

ఉ. శ్రీవనితామనః కుముద శీతకరుండతి మోదయుక్తుడై |
పావన మూర్తిదానసుర బాలుని భావ మెఱింగి వేగమే |
భావజ కోటికోట్ల నిజ భాసురమెల్లను గోటజూపుచు |
న్నీ వసుధా తలంబునకు - నీశ్వరుడేగు విధంబు జూడరే ||

క. శ్రీమదనే కాండనయులను - ప్రేమను గాకాడు వాలిని ప్రేమముతోడన్ |
నామామృత పానంబుల నేమముతో జేసికొంచు నేర్పున గనరే ||

## 16. సౌరాష్ట్రి - చాపు

ప. ఎంతమచు వర్ణింతు యీ - యిందిరా రమణునినే ||నెం||

అ. ప. సంతతము నమ్మి సజ్జనులయా - సంత తీర్చు వసంత కుమారు ||నెం||

చ. మెఱుగు బంగరు చేల మిరపొంద మఱియు నూపురములు ఘల్లనగ భక్తులగని
కరుణామృతము చల్లగ యోగుల దహారములు ఝల్లనగ వేంచేసిన ||దెం||

2. తిలకము చెలగగ జలజాతుడిలక క - దలు తీగ విదిని పింపగ తుంబురు నార
దులు కని నుతియింగగ సురలు సుమ - ములవాన గురియింపగ వేంచేసిన ||దే||

3. ఘన నీలమును గేరు తనువుపై బుసుగు చం - దనము పరిమళింపగ బాగు ఉర
మున ముక్తామణులాడగ త్యాగరాజు గని చేలావియ్యగ వేంచేసిన ||దే||

(సం. 2 - పు. ౯2)

వ. ఈలాగున శ్రీహరి యత్యంత దయతో వేంచేయు సమయంబున ప్రహ్లాదుని జూచి పలికి నది యెగులనిన.

క. పుడమి చెలిమగడు తాళక - కడు వడిగా నడచి వచ్చి కరుణాయుతుడై |
జడియక మని ప్రహ్లాదుని - నుడుపతి ముఖుడ ప్రమేయు దురమున జేర్చెన్ ||

వ. ఇవ్విధంబున నడలి బడలి హరిగుణముల పాడి పాడి మేను చిక్కి సొక్కి సోలియున్న ప్రహ్లాదస్వామి నిస్సంగుడైన శ్రీరంగనాధుని శుభాంగ సంగము చేత మూర్ఛదేలి తన యంత రంగమున యోచించునది యెట్టులనిన-

సీ. శ్రీలక్ష్మికైనను జిక్కని యంకంబు - హరియు భక్తునికిచ్చి యాదరించె |
నా సుఖంబులచేత నార్తులెల్లను దీర - నేడు భాగ్యంబని యాడుకొనుచు |
గడు దీర్ఘబాహుని కమలాయతాక్షుని - గమనీయవదనునిగనుగొనంగ |
నాశ్చర్యమొకవంక హర్షంబునొకవంక - గడుభయంబొకవంక గల్గునటుల |
నింతసౌఖ్యంబు లెటుగల్గెనిపుడు తనకు - చింతచే గుంది మూర్ఛిల్లు చిత్తభరము
స్వాంతమందున గన్పట్టి స్వప్నమేమొ - యనుచు ప్రహ్లాదుడీరీతి నాడుకొనెను ||

వ. ఇటువలె బలికి ప్రహ్లాదుండు పలనిట్టి భ్రమలు జెందినావని సాక్షాత్కరించిన శ్రీహరి నేత్రానందముగ సేవించున దెట్టులనిన-

క. ఇదిగో శ్రీహరి వారిధి - యిదిగో భూమ్యంతరిక్ష మిదిగో |
ఇదిగో స్వప్నముగాదిది - యిదిగో నను గౌరవించె నిదె ధన్యుండన్ ||

వ. ఇవ్విధంబున నిశ్చయించి తన మనంబున గోరుచున్న మహాభాగ్యంబు గొనసాగెననుచు బ్రహ్మానంద జలధిలో నోలలాడుచు బరవశుండై యున్న వివరంబెట్టులనిన-

సీ. హర్యంక కరసౌఖ్య మనుభవించుటచేత - బూర్ణుడై యీబాహ్యబోధలేక ।
విస్మయంబులవల్ల వికసింప గన్నులు - హర్షంబు పట్టక యట్టె కూర్చి ।
యానంద మూర్ఛచే నంత యుంతని లేక - యాద్యంతరహితుని హరినిజూడ ।
చిత్తపట్ప్రణంబు శ్రీమాధవ ముఖాబ్జ - మాధుర్యములచేత మలయుచుండ ॥
దనువు సర్వోన్నతంబైన దశనుగూడ - దొరకరానట్టి భాగ్యంబు దొరికెననగ ।
బుద్ధి యానంద పరవశంబునను తగుల - నసురపుత్రుడు నపరాధమనుచు మ్రొక్కె ॥

వ. అంతట ప్రహ్లాదుండు దిగ్గునలేచి జగన్మోహనాకారుని జగద్గురుని శంఖచక్ర శార్ఙనందక గదా పంచాయుధ ధరుని శరణాగతసులభుని, పుండరీకాయతాక్షుని, పురాణపురుషుని నవరత్న ఖచిత కుండల దీపిత సుందర గండస్థలుని, నారాయణుని, సకల దిక్పాల మకుటవిరాజిత పదారవిందుని, సార్వభౌముని, శ్రీవత్సాంకిత వక్షఃస్థలుని, సీతామోహన విగ్రహుని నాజాను చతుర్బాహుని ననంతగరుడ విష్వక్సేనాది సపరివారుని నాద్యంతరహితుని నవ్యపీతాంబరధారిని, నతజనార్తిహరుని నవ్యాజ కృపాసాగరుని నచ్యుతుని ననిర్వాచ్య చరితుని, నఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండగు శ్రీమన్నారాయణమూర్తిని సేవించి స్తోత్రంబుసేయు మార్గంబెట్టులనిన -

సీ. సర్వలోకాధార శాశ్వతాగమసార - ధరసుతారమణ వందనము నీకు ।
సర్వోపనిషదర్థ ! సారసదళనేత్ర - తరణీ కోటిసమ ! నందనము నీకు ।
నెవ్వరిభాగ్యమో యెందున దాగితో ! - యొందుగౌగిలిజేర్తు నేమిసేతు ।
నింతముద్దింత కీవింత ధీరతనంబు । నల్పచిత్తులకెల్ల నరుదు కాన ।
గంటి తొల్లింటి పుణ్యంబు కన్నులార - నిదియ భాగ్యంబు భాగ్యంబు నిపుడు తనకు ।
ననుచు నానందజలధిలో నట్టె మునిగి - పదరి హరిపాద కమలముల్ పట్టుకొనెను ॥

వ. ఈలాగున శ్రీహరి పదముల బట్టుకొని ప్రహ్లాదుండు పలుకునది యెట్టులనిన-

## 17. భైరవి - ఆది

ప. ఏనాటి నోము ఫలమో - ఏదాన బలమో ॥ఏ॥

అ. ప. శ్రీనాథ బ్రహ్మకైనను నీదు - సేవ దొరకునా తనకుగలుగుట ॥ఏ॥

చ. నేనుకోరిన కోర్కెలెల్లను - నేడు తనకు నెరవేరెను
భానువంశతిలక నాపాలి - భాగ్యమా సజ్జన యోగ్యమా తన ॥నే॥

2. నీముదాపు నీకు ప్రాపు దొరికెను - నిజముగానే నీ సొమ్మైతిని
ఆదిదేవ ప్రాణనాథ నా - దంకమందు నుంచి పూజించ ||నే||

3. సుందరేశ సుగుణ బృంద దశరథ - నంద నారవింద నయన పావన
అందగాడ త్యాగరాజనుత సుఖ - మనుభవింప దొరికె గాన దనకిక ||నే||

(సం. 2-పు. 109)

వ. ఈలాగున పలికి ప్రహ్లాదుండు తిరుగ స్మరణ దర్శనానంద జలధినీదుచు బలుకనది యెట్టులనిన-

క. తిరుగా నందాంబుధిలో
బరమాత్ముని దన్ను మఱచి పరవశతను తా
హరి హరి హరి యనుచుండగ
వరదుడు తారకము బట్టి వార్తలుపలికెన్ ||

తృతీయాంకము సమాప్తము

## చతుర్థాంకము

వ. అంతట బ్రహ్మానంద జలధిలో నోలలాడుచున్న ప్రహ్లాదుని జూచి యతని చిత్తశుద్ధి లోకులకు దెలియ జేయుటకై తలచి నిజ భక్తజన సంభాషణమందు నాసగలవాడై శ్రీమన్నారాయణమూర్తి పలుకున దెట్టులనిన-

శ్లో|| అరసికజన సంభాషణతో - - రసికజనేషు వాక్కలహః శ్రేయః |

క. తలపున మోక్షదుడగుచును - వెలుపటి తా శుద్ధిగలిగి వేడుకగాగన్ |
తెలియని లోకులకెల్లను - తెలరేగుచు వాదులాడ ప్రక్రియ దలచెన్ ||

వ. శ్రీహరి ప్రహ్లాదుని జూచి పలుకు వాక్యం బెట్టులనిన -

ఉ. ఎప్పుడు పూర్ణకామి సుఖ - మెచ్చగ వేల్పుల కాదిమూలమై |
చెప్పతరంబుగాదు తన - చేతన జన్మములే మతజ్ఞులో |
గొప్ప తపంబొనర్చుచును - కోర్కెల నిమ్మన పంతసిల్లుచున్ |
తప్పక నిత్తు సంపదలు - దానవ పుత్ర వరంబులందుకో ||

వ. ఈలాగున శ్రీమన్నారాయణుడు ప్రహ్లాదునిజూచి కామ్యవరము అందుకొమ్మని వార్తలు విని సహింపక యెదురు పలికినది యెట్టు లనిన-

క. ఆనాటి దాహమెల్లను - - నేనార్పగ నిన్నుజూచి నేర్పునమదిలో ।
కానకపు పుల్లరీతిని - హీనంబగు వార్తబలుక నిది సమయంబా ॥

క. సదయామర తరువును గని - ముదమున బొల్లడుగ బోవు మూఢుకు గలడా ।
మొదలైన వేల్పు లెఱుగని - పదములగని విడువజాల బదిమారులకున్ ॥

వ. ఇవ్విధంబున బలికి తిరుగ శ్రీహరిని జూచి పలుకు లెట్టులనిన-

క. స్వల్పములడుగను జూచుట - కల్పాంతరమైన తృప్తిగాదయ మదిలో ।
గల్పన చాలు బివేకయ - కల్పామర వినుత ! ప్రోవుకాళను నేనున్ ॥

## 18. శంకరాభరణము - త్రిపుట

ప. నన్నుబ్రోవకను - విడువనురా రామ ॥న॥

చ. కానుక వెతుకగ - గన్న రత్నమురీతి - దోసము తొలగింప
దొరికితివికాని ॥న॥

2. అంబలి దనువేళ - నమృతమబ్బిన రీతి - తుంబురు సన్నుత దొరికితివికాని ॥న॥

3. చెయ్యలసినవేళ దెప్పదొరికురీతి - నయ్యా నా పాలిటి కమరితివికాని ॥న॥

4. అడబోయిన తీర్థమెదురైనరీతి - నీడు జోడులేని యిష్టుడవై తివి ॥న॥

5. సిగ్గుపోవువేళ చీరలచ్చినరీతి - నొగ్గి మాయింటికి వచ్చితివికాని ॥న॥

6. ఆగమ నిగమ చయార్థము నీవని - త్యాగరాజనుత తలచియున్నాను ॥న॥

(సం 4 పు 311)

వ. ఈలాగున బలికిన ప్రహ్లాదుని జూచి దృఢ భక్తిగల మనస్సును శోధింతుటకై శ్రీహరి పలుకులెట్టు లనిన-

ఉ. నాయెడ నాసగాని మది - నాలుగు లోకములెల్ల సత్యమే ।
నీ యెడ ప్రేమగొంటి నిది నిశ్చయమే ననుజూచి లబ్ధమే ।

మాయెను ? ఏది యేదనగ - మర్త్యులు లేదవ నీవు నవ్వరా ?
చాయగు కీర్తిగాదు - మనసారగ నిత్తు వరంబులందుకో ||

వ. ఇవ్విధంబున ప్రహ్లాదుని మోహింప జేయుటకై శ్రీహరి తిరుగ బలుకునది యెట్టులనిన-

క. ఎడలేని ప్రేమగంటిని - కడు భక్తియు నీకు గలదు కలదని కానే ।
యడియాస జూపి భవమున - వడిగా మోహింప జేయు వార్తలు పలికెన్ ||

## 19. ఆరభి - చాపు

ప. అడుగు వరముల నిచ్చేను ||అ||

అ. ప. అడుగడుగులకు నిన్నే దలచుకున్నాను - అద్భుతమైన భక్తికి సొక్కినాను ||అ||

చ. ధనకనకములు ఎన్నైన నీకు - దారపుత్రులు సొగసైన యిండ్ల
చనువున నొసగుదు సంశయమేల - తనువు చిక్కగనేల దానవబాల ||అ||

2. అక్రమ దనుజుల గొట్టి నీ - యాపదలను తలమెట్టి
విక్రమమున బహు విఖ్యాతిగా విధి - శక్రాదుల పట్టముల నొసగేను ||అ||

3. వాజి గజాందోళికములు నీకు - వరమైన మణి భూషణములు
రాజిగ నొసగక రవకాశ లేను - వరత్యాగరాజాప్తుడ నేను ||అ||

(సం. 6-పు-352)

సనకాదయః ॥ మాయా మోహా కరీ ॥
(సనకాదులు 'మాయా మోహాకరీ' అను కీర్తనము పాడుదురు)

వ. ఇటువలె వంచనగా బలికిన ప్రపంచనాథుని పలుకులువిని సైరింపక ప్రహ్లాదస్వామి పలుకునది యెట్టులనిన-

క. పామరులను బలుకుము మఱి - సామర్థ్యములెల్ల నీవు సాగరశయనా ।
నే మఱువను చరణ ంబులు - నా మనసుకు సొమ్ము నీవు నళినదళాక్షా ॥

వ. ఇటువలె బలికి తిరుగ శ్రీహరిని జూచి పలికినది యెట్టులనిన-

## 20. కేదారగౌళ - ఆది

ప. వారిజ నయన నీవాడను నేను - వారిజానన బ్రోవు ॥వా॥

అ. ప. సారెకు మాయా సాగరమందు - నేరక మునిగే నేమనులేదు ॥వా॥

చ. ధనకనకములను దారపుత్రులగై - కొని మఱవను రవితనయుడనుగా ॥వా॥

2. వాజి రథములను వారముకై కొని - రాజులనడచు పార్థరాజునే గాను ॥వా॥

3. నీ జపములు నవనిధులౌ త్యాగ - రాజవినుత యీ దురాశలడగలను ॥వా॥

(నం. 4 - పు 101)

క. ఏ పాటి భవసుఖంబులు - నీ పాద సరోజభక్తి నిజముగ నిమ్మా ।
కాపాడు నీదు భక్తుల - వ్యాపారము సేయలేక వే సారితివా ? ॥

వ ఇవ్విధంబున సకలమైన యైహికభోగాదులయందు నిస్పృహ భావంబున బలికి మఱియు నాత్మ జ్ఞానానందమయుండగు ప్రహ్లాదుండు శ్రీహరిని జూచి పలుకుచెట్టులనిన-

క. ఓపిక చేతను వెలిగెడి - యీ పంచాత్మకపుమేను నీలోగంబున్ ।
ప్రాపను గొనదే మదినీ - కాపట్యములెల్ల దెలిసి కదలను సుమ్మీ ॥

## 21. దేవగాంధారి - ఆది

ప. తనలోనే ధ్యానించి తన్మయమె కావలెరా ॥త॥

అ. ప. తన గుహలో దానుండె - తావును దెలియగవలెరా ॥త॥

చ. నీ మర్మ మాతణమే - నిశ్చయమై తెలుసునురా ॥త॥

2. ఏనను మాయావేళ - నేవంకో తెలియదురా ॥త॥

3. తొలికర్మమే బలము - తోయకూడదు విధికి ॥త॥

4. ప్రకృతి స్వభావములు - ప్రజ్వలించుచు నుండు ॥త॥

5. అత్యముచేయరు మదిలో - లక్షాంతరములకైనా ॥త॥

6. మ్రింగిన కళ్లను రుచుల - మేలుగనేవారెవరు ||త||

7. భూతములైదును నీవు - పొరలచేయుచున్నావు ||త||

8. నిరవధి శయ్యపై నీవు - నిత్యానందమున నున్నావు ||త||

9. శ్రీ త్యాగరాజుని చేపట్టి రక్షించేవు ||త||

(సం. 5 - పు. 189)

వ. ఇవ్విధంబున బ్రహ్మజ్ఞాన నిష్ఠుడై పలికిన ప్రహ్లాదుని జూచి పరబ్రహ్మమైన శ్రీమన్నారాయణ మూర్తి పలుకునది యెట్టులనిన-

సీ. మాయల దేహాభిమానంబుల జయించి - వర్ధిల్లునట్టి నీవంటివాని ।
గనియభీష్టములిచ్చి కరుణతో భువి చక్రవర్తిగా జేసినే వరములిత్తు ।
స్వల్పమైనట్టి యాస్వర్గ భోగములకై - భువిలోన జపతపంబులనొనర్చు ।
కామార్థులకు నేను కలనైన గాని కన్ప - దను పామరులకేపాటి వినుము ।
కాల పతనంబు నీ రాజ్య పాలనంబు - సల్పగా జూచితే గాని శమముగాదు ।
కొమ్మ నీ హృద్గతంబైన కోర్కెలెల్ల - స్వస్థచిత్తుడవై యుండు స్వపురమందు ॥

వ. జగదీశ్వరుండు తిరుగ బలుకునది యెట్టులనిన-

ద్వి. భవసుఖంబుల కాసపడుచు నీ ధరను - అల జపధ్యాన పూజాది కర్మముల ।
నొనరించుచును నగ్నినొక కాలనిలచి - ఘన వేషముల దాల్చి గానందుజనుల ।
గన నాస గొనదయ్య కడుభూతమైన - తనకు వారికి మంచితనము దెన్నటికి ।
నిర్మలచిత్తులై నిఖిలజ్ఞులైన - ధర్మకర్మాదుల దప్పిలయించి ।
దేహాశ వీడి విదేహులైనట్టి - సోహంబనుచు మదిసొంపు మీరంగ ।
ప్రజలు తానీవంటి బ్రహ్మనిష్ఠులకు - దెబగుబలుగ గడిదేరి యెదురౌచు ।
వలసి యెల్లని వరము వరుసగా నొసగి - యిలను దైతుంబ బట్టి యిపుడు నేదునిమి ।
యెల్ల కాలము భూమినేలగా జేతు గొల్లగా వరము జేకొనుము ప్రహ్లాద ॥

వ ఈలాగున తన దయకు పాత్రుడని యెంచక నిర్దయునివలెనే పలికిన శ్రీహరిని జూచి ప్రహ్లాదుడు అత్యంత దీనుడై యానంద బాష్పధారాసిక్తక పోలుండై పలుకనది యెట్టులనిన

క. దీనార్తి భంజనుండని - యానాదే కీర్తినీకు హెచ్చెను కనవే ।
నీ నోము సేయువాడని - శ్రీనాయక నాదుపైన జింతయు లేదే ॥

వ. ప్రహ్లాదస్వామి తిరుగ బలుకున దెట్టులనిన-

క. కద్దని నమ్మిన భక్తుల - బద్దునగని నీదుమనసు పాకంబగునే ।
నద్దయుడ వైతివైనను చద్దన్నపు మీదివెన్న చందమునగునే ॥

క. వంచన సేయకు నాయెడ - గొంచె తనంబదియు నీకు కోదండధరా ।
మంచిది నీ నడతలు వ - ర్ణించెద నిను నిర్మలాత్మ నీరజనయనా ॥

వ. ఈలాగున శ్రీహరి గుణానుభవంబులను ప్రహ్లాదుండు వర్ణించునది యెట్టులనిన-

## 22. నాగగాంధారి - చాపు

ప ఓ రామ రామ సర్వోన్నత నీకిపు - డోరవంచన యేలరా ఘృణాకర ||ఓ||

చ. వేదశిరములెల్ల నాదరణతో నీ - వేదైవముని నమ్మితి మేనమ్మితి ||ఓ||

2. పెద్దలైన వారి యొద్దనే సత్యము కద్దని నమ్మితిని నమ్మితిని ||ఓ||

3. బంధురత్నమా దయా - సింధువీవని సత్యరత్నమ మనుకొంటిని రమ్మంటిని ||ఓ||

4 భరతుచర్య సహచరునితో నిండార - గరగుచు బలికితివే కాచితివే ||ఓ||

5 నతిమాటలుసదా కపిజుచే వినిన - మ్మతిని గౌగలించిన శుభానన ||ఓ||

6 వరభక్తకోటులు కొనియాడనీవు - హరల బ్రోచినది లేదా మరియాద ||ఓ||

7. ఈ జగతిని ప్రహ్లాదుని బ్రోచుట - కిజాలమికరాక నీవేళను ||ఓ||

(సం. 2 - పు. 173)

వ. ఇవ్విధంబున గనులు కలంగగ నంతరంగము కరగగ బలికిన ప్రహ్లాదుని జూచి కపటపు చిరునవ్వెలయ శ్రీహరి పలుకున దెట్టులనిన-

చ. కపటపునవ్వుగాగ జిరకాలము లింద్రియ నిగ్రహంబుచే ।
దపమొనరించువారలకు - దప్పవు భోగములింద్రసౌఖ్యముల్ ।

అపరిమితాపదల్ మఱిని - నార్చును ధైర్యముసేయు నీదుపై ।
కృపగల వాడనై తి బహు - కీర్తిగ సంపద లేక తీరున్ ॥

వ. తిరుగ శ్రీహరి కపట వాక్యములు పలుకసదెట్లనిన-

క. నీకొక మర్మము దెలిపెద - లోకుల కరుదైన నిధుల లోకువసేతున్ ।
చేకొనుము చనెదదూరము - నాకోర్కెలు నాదుపనులు నానావిధముల్ ॥

వ. ఈలాగున నెడబాయదలచి పలికిన శ్రీహరి వాక్యములను వినగానే ప్రహ్లాదుండతి వ్యసనాక్రాంతుడై పలుకునదెట్టులనిన-

క. చనవలెనను వార్తనువిని - కనులను బాష్పములురాల గడు దుఃఖముతో ।
వనరుహనయనుని జూచుచు - దనుజార్భకుడడలు కొన్న తరి యెట్లన్నన్ ॥

ద్వి. ఏ యాలి సుతులకై - యెవరిపై కాలకు - నాయాసమగు తపంబమర జేసితిని ।
ఏశత్రువర్గాలకే రాజ్యములుగోరి - యాసించి నే తపంబమర జేసితిని ।
ఏదేవతలగోరి యేజలంబులలోన - ప్రాదేశకుడనై ప్రార్థించ కొంటి ।
ఏ యాపదలను నేనెఱిగి కాలితిని - మాయావిలాస నామది నెఱుగలేద ।
నిను సుఖదుఃఖముల్ విశ్వమంతయును - నిను వినాయెవ్వరే నిఖలభావజ్ఞ ।
న్యాయమా నీకు నన్యాపదేశముగ - బాయనెంచుచు మాటబల్కితివిపుడు ।
కాకదు యీమాట కాకదేమనను - వేకగాదిది వేద వేద్యమ్రొక్కెదను ॥

క. ఎడబాయదలచినా విక - విడువను నాతండ్రి నిన్ను వేమరుమదిలో ।
జడియక నీపదయుగముల - దడసేయక కట్టివేతు దాకనునేనున్ ।

## 23. మధ్యమావతి - ఆది

ప. శ్రీరామ జయరామ - శృంగారరామ ॥శ్రీ॥

చ గారవమున బ్రోవు - కరుణాసముద్ర ॥శ్రీ॥

2. నాలోని జాలి నీ కేలతో చదురా ॥శ్రీ॥

3. మునసిచ్చినాతోను - మాటాడే దెపుడు ॥శ్రీ॥

4. తాళ నీ వేళ నిక - తాళ మా రామ ||శ్రీ||

5. బలిమిని వలచితే - చలమా ఓ రామ ||శ్రీ||

6. ఈ సౌఖ్యమీ భాగ్య - మెందైన గలదా ||శ్రీ||

7. జపమేమొ తపమేమొ - యపరాధమేమో ||శ్రీ||

8. పంకజనయనా నా - కుంకుమ నీవే ||శ్రీ||

9. అవని జాధిప నా సొగ - సెవరిదె రామ ||శ్రీ||

10. నీవు నిమిషములేని - భావుక మేతే ||శ్రీ||

11. తోషింపకెన్నాళ్ళు - తోచునే రామ ||శ్రీ||

12. ఎల్ల సౌఖ్యములు - మనసొల్లదే రామ ||శ్రీ||

13. పాయగా మేను సగమాయెనో రామ ||శ్రీ||

14. ఈ యంద మీచంద మెందైన గలదా ||శ్రీ||

15. కూర్చువెత లార్చుకడ - తేర్చవే రామ ||శ్రీ||

16. మిక్కిలి మ్రొక్కిచేజిక్కితి రామ ||శ్రీ||

17. రాజిల్లు శ్రీత్యాగరాజాది వినుత ||శ్రీ||

(సం. 8 - పు 56)

వ. అంతట ప్రహ్లాదస్వామి తనలో దానే స్వరూపమెఱింగి యపరోక్ష సాక్షాత్కారమైనందున నజ్ఞాన జనితమైన జాలినిక జెందనేల అని ధైర్యానంద జలధిలో నీదుచు బలుకునదెట్టులనిన-

క. ఇంతటి భాగ్యము గల్గగ - జింతల జెందగ నేల శ్రీహరియనుచున్ ।
అంతఃకరణంబున జగ - మంతయు హరిమయమటంచు నమరగ బలికెన్ ||

సీ. వెన్నయుండగ నేతి వెసనంబువడనేల - అన్నముండగ జొన్నయంబలేల ।
తల్లిగల్గు సుతకు దాదివెసనమేల - దన్నుదాదెలిసిన తత్త్వమేల ।
వ్యాధిహీనునకును వైద్యునిచెలిమేల - స్వధనంబులుండ బంచాంగమేల ।
నన్ని నీవనువాని కమరభేదంబేల - ధీరునకొక వైరి దిగులదేల ।
నాదు భావంబు నీవెంచి నన్నుబ్రోవు - మన్యమైన సహింపవే నప్రమేయ ।
నీవు నా యొద్ద నుండుచే నిందు సుఖము క్ష్మాసుతాధీశ నీ కటాక్షంబె చాలు ॥

## 24. బిలహరి - చాపు

ప. సరసీరుహానయన నీ కటాక్షమె చాలు సజ్జన జీవన ॥స॥

చ. మీన మర్భుకుల కామించి కన్నట్లు - దానమిలంకను దయజూచినట్లు ॥స॥

2. సాధు సంగతి నేను సలిపినయట్ల - మాధుర్య భోజనమటుచేసినట్ల ॥స॥

3. ధనకనకములెల్ల దగిలినయట్ల - దినము దురాశలు దీరినయట్ల ॥స॥

4. సింహాసనంబున జెలగిన యట్ల - బ్రహ్మేంద్రపట్టానుభవ మందినట్ల ॥స॥

5. నాల్గొక్కపది భువనము లేలినట్ల - కల్గుకులములెల్ల గడతేరినట్ల ॥స॥

6. రాజీవభవనుత రమణీయచరిత - రాజిల్లు త్యాగరాజాదివినుత ॥స॥

వ. ఇవ్విధంబున సరిధైర్యభక్తి గల పలుకులు పలికిన ప్రహ్లాదుని జూచి అత్యంత దయతో నతని నిజ భక్తిమార్గములోకులకెల్ల దెలయుటకై శ్రీహరి పలుకునదెట్టులనిన-

క. నీ వద్దను నేనుండగ - నీవలనను చేయుటేమి నిర్మలచిత్తా ।
కోరము నాతో దెల్పుము - కావలసిన కోర్కెలొసగి కాపాడెదగా ॥

వ. అటువలె సాదరుండై పలికిన శ్రీమన్నారాయణ మూర్తిని జూచి అత్యంత సంతోషంబున నానందాశ్రు పరిపూరిత లోచనుండై గద్గద కంఠుండగుచు ప్రహ్లాదమూర్తి పలుకు లెట్టు లనిన-

క. ఎన్నిన నా కోర్కెలు విను - పన్నుగనే సొమ్ముపెట్టి పరిమళములచే ।
మిన్నైన మేనవలదుచు - కన్నులనే జూచి చూచి కాలము గడుపుదున్ ॥

## 25. వరాళి - చాపు

ప. వద్దనుండేదే బహుమేలు పారిజాత ||వ||

అ. ప. అద్దంపు మోముగల రంగ - అనుపమ మోహనాంగ ||వ||

చ. బంగారు పూల బాజింతు - బాగుగ విన్ను సేవింతు
శృంగారించి కౌగలింతు - చిరకాల మారాధింతు ||వ||

2. ముంగల నే నటియింతు - ముద్దుమాటలదేలింతు
సంగీతము వినిపింతు - సారెకు నే సంతోషింతు ||వ||

3. సత్తమాత్రమా నీయందు - చిత్తముగాని పోదెందు
తత్తరము దీర్చుకొందు-త్యాగరాజ సులభుడందు ||వ||

(సం. 5 - పు

వ. ఇవ్విధంబునబలికిన పలుకులు విని శ్రీహరి ప్రహ్లాదుని నిజభక్తిగల హృదయ మర్మంబు దెలియ బలుకున దెట్టులనన-

క. అంక మొసంగితి నాసుర - శంకల పడియింతునంటి సంవదలొసగే।
నింకన్ నా దయయెట్లో - సంకేతము దెల్పు రాత్రిచరవర తనయా ॥

వ ఈలాగున బలికిన శ్రీహరిని గను౦గొని ప్రహ్లాదస్వామి తన హృదయగతమగు సంకేత మెఱింగించు మార్గ మెట్టులనిన-

క. తీర దలంకాంచక తీరదు - నుతియింపలేక దివ్యాన్నంబుల్।
తీరదు తినిపింపక నే - తీరదు నీకింక ప్రొద్దు దీనాధారా ॥

## 26. సావేరి - ఝంపె

ప. తీరునా నాలోని దుగ్ధ ||తీ||

అ. ప సారమౌ నీపాద సారసము - నాదు హృదయార వింతము బెట్టి కట్టుకోక ||తీ||

చ. కమ్మవిల్తుని గన్న - కాంతి గలిగిన హాకే
ముమ్మారు పాలన్నము - భుజియింప బెట్టి

తమ్మని విడెంబొసగి - కడు రత్నములు మెరయు
తమ్మ పుటికను బట్టి - కానిపుడు నిలువకను ||తి||

2. అను దినము నీదు పాదాబ్జములనొత్తుచును
కనకమయమౌ సురటి కరమునిడి విసరి
ఘనమైన ఫణి తల్పమున నుంచి పాడుచును
కనులార సేవించి కాలముల గడపకను ||తి||

3. రాజాధిరాజ సురరాజ వందిత పాద
శ్రీ జానకీరమణ శృంగార జలధే
రాజ వరుడగు త్యాగరాజ పూజితుడనుచు
రాజిల్లు నీ కీర్తి రాజిగా పొగడకను ||తి||

(సం. 1 - పు. 329)

వ. ఇవ్విధంబున ప్రహ్లాదుండు తన నిజహృదయ మర్మంబు దెలిపి మఱియు శ్రీహరిని జూచి పల్కినది యెట్టులనిన-

ఉ. పున్నమనాటి చందురుని బోలు - ముఖంబును జూచి చూచియో ।
పన్నగశాయి యోదనుజ భంజన - నన్ను యెడబాయక కంచుదా ।
బన్నగవేడుకొంచు నిజ - భక్తిని నిమ్మని జాలిజెందుచున్ ।
కన్నుల నీరుతో నసుర - కాంతజుడా హరి సేవసేయగాన్ ॥

వ ఇటువలె బలికి యూరకున్న ప్రహ్లాదుని జూచి శ్రీహరి పలుకున దెట్టులనిన -

క. ముందటి భక్తుడు నీవని ముందరనే ఖ్యాతిగాను మోదముతోడన్ ।
అందరు పల్కగ జేసితి - నిందున నీకన్న భక్తులెవ్వరు గలరే ॥

వ. ఇవ్విధంబున బలికిన శ్రీమన్నారాయణుని జూచి యిది సమయమనుచు దెలిసి పలుకున దెట్టులనిన-

క. స్వర్ణమాయాంబర శ్రీకరవర్ణాభయహస్త మత్తవారణశరణా ।
వర్ణింపుము నామనవి సు - వర్ణునివలె భక్తినిమ్ముపదిమారులకున్॥

వ. ఇటువలె వైనతేయునివలె బరిచార భక్తినిమ్మనిన ప్రహ్లాదుని జూచి శ్రీమన్నారాయ
ణుండు పలుకున దెట్లనిన -

క. అజశక్రాదు లెఱుంగని - నిజ భజన పథంబు దెలిసి నిశ్చయమనుచున్ ।
గజవరదుడు యోచించి స - హజమున ప్రహ్లాదుజూచి యమరగ బలికెన్ ॥

సీ. పరిసమానము నిన్ను సర్వాంగ బూనిన - బరిచారకము సేయ బ్రతుకదేల ।
నేరైన దృఢభక్తి - నేనెఱుంగలేక - యెన్నగానీ నిజం బెందులేదు ।
నలువక్రిందుకైన నా దివ్యరూపంబు - గన దూరమైయుండుగాని ధరను ।
నీ స్నేహరజ్జుచే నిండార దగిలితే - నీకు వశ్యుడనైతి నిర్మలాత్మ ।
సత్వగుణభక్తికిపుడు నే సాక్షిగాద - నీకు బలుమారు నడుగంగ నీతిగాదు ।
యన్యమైనట్టి యధికార మడుగవయ్య - ఖ్యాతిమీరంగ నొసగెద బ్రీతితోడ ॥

సనకాదయః ॥ దరాజన్పతి గురురయం ॥

వ. ఈలాగున పలికిన శ్రీమన్నారయణుని జూచి ప్రహ్లాదుండు పలుకున దెట్లనిన-

క. ధర్మార్థ కామ మోక్షము - భర్మాంబర తనకు గలుగు భక్తియువలెనే ।
శర్మంబులెల్ల దొరుకును - నిర్మలమగు భక్తినిమ్ము నిన్నే కొలుతున్ ॥

శ్లో. నాస్థాధర్మేన వసునిచయే నైవ కామోప భోగే ।
యద్యద్భవ్యం భవతు భగవన్ పూర్వకర్మాను రూపం ।
ఏతత్ప్రార్థ్యం మమ బహుమతం జన్మజన్మాంతరేపి ।
త్వత్పాదాం భోరుహ యుగగతా నిశ్చలాభక్తిరస్తు ॥

వ. తిరుగ ప్రహ్లాదస్వామి పలుకున దెట్లనిన-

క. తెగనాడు మాటలెందుకు - నగధర సరివారిలోన నగుబాటుగదా ।
వగలెల్ల జూపి నాయెడ - బగసేయుటకేమిఫలము భక్తాధీనా ॥

క. నాలోని జాలిదెలిసియు - నీలాగు బరీక్షసేయ నేలా మేలా ।
చాలా ధర్మము గాదిక - పాలించర వేగనన్ను భావజజనకా ॥

వ. ఈలాగున ప్రహ్లాదుండు అత్యంతజాలిచే శ్రీహరిని జూచి మఱియు బలుకున దెట్లనిన-

## 27. సావేరి - ఆది

ప. రామాభిరామ రఘురామ ఓ రామ ॥రా॥

అ. ప. కామసంబేల సీతా మనోరమణ ॥రా॥

చ. పగసేయు బెల్ల నాపాలనీదు - పగతేల విడువజాలవు గజేంద్రపాలా ॥రా॥

2. నీ సొమ్ము నే నడుగలేదు నిండు - మోసమా ప్రపంచ మందాసలేదు ॥రా॥

3. ఆపనియెడ దనకు బోదు నిజ - దాసరథుక నినువినా గతియులేదు ॥రా॥

4. నీ పరిసమాన మెవరిలలో రామ - నీరజాదళాక్ష చిక్కితిరా నీ వలలో ॥రా॥

5. శ్రీపతే నను మరువదగునా యిది - పాపమేగాని యెదబాయ మనసగునా ॥రా॥

6. ఆజానుబాహు కరమీరా శ్రీత్యాగరాజుని భవాబ్ధి దాటించి వరమీరా ॥రా॥

(సం. 1-పు. 345)

వ. ఇవ్విధంబున బలికిన ప్రహ్లాదుని యొక్క యాంతర భక్తిమార్గమును దెలియుటకై శ్రీహరి పలుకునది యెట్టులనిన-

క. గౌరవమని లాఘవమని - సారెకు భావించునడత సమ్మతిగా గన్ ।
వారము సమమై నడిచెడు - వారిని నే నెఱుగజాల వసుధాస్థలిలోన్ ॥

క. ఆ భాంతికులైన స - దాభేదపు బుద్ధియెల్ల దత్త్వమభావం ।
బే భక్తి చిత్తయుతమౌ - నా భక్తికి కట్టుబడదు నతడే నేమన్ ॥

వ. ఇవ్విధంబున బలికిన శ్రీహరిని జూచి ప్రహ్లాదుండు తన యంతరానుభవంబు దెలియ జేయున దెట్టులనిన-

క. అందరిలోపలనీపై - నందార్చిత నాదుమనను నళిన దళాక్షా ।
మ్ముందు నెఱుంగగ లేదా - సుందర లోకోపకార షుద్దులు గాకన్ ॥

## 28. మోహన ఆది

ప. దయరానీ దయరానీ - దాశరథే రామ ||ద||

చ. వివరింప దరమా రఘు - వీరానందమున రామ ||ద||

2. తలచితే మేనెల్ల బులకరించీని రామ ||ద||

3. కనుగొన నానందమై - కన్నీరు నిండీన రామ ||ద||

4. చరణ కౌగిలివేళ - తెలిగి మైమఱచీని రామ ||ద||

5. చెంతనుండగ నాదు - చింతట తొలగీని రామ ||ద||

6. ఆసించువేళ జగమెల్ల - తృణమయ్యీని రామ ||ద||

7. శ్రీ త్యాగరాజుని - చెలికాడు నీవే రామ ||ద||

సనకాదయః || పఠి పఠికము ||

(సనకాదులు 'పఠిపఠికము' అను కీర్తనము పాడుదురు)

వ. ఈ లాగున స్వానుభవంబు తెలిపిన ప్రహ్లాదుని జూచియంతరాంతరమర్మములు దెలియ వలయుటకై శ్రీహరి పలుకున దెట్టులనిన-

ద్వి. పంతంబు సాధింప బల్కెదుగాని - యంతకునే పాత్రుడని యెంచవలదు।
వెన్నవంటి మనసు పిశ్వాత్మకుండు - అన్న నీనెరుగవా యనుకేశతనయ।
అబ్బబ్బ నీయొక్క యంతరంగమును - గొబ్బున దెలియంగ గూడలేదికను।
బాలక నీలోని భావమిట్లనుచు - నీలోకులకు నీవె యెఱిగింపు మిపుడు ||

వ. ఈలాగున శ్రీమన్నారాయణుడనగా విని యిక తీరదని ప్రహ్లాదుండు తన మనోభావంబు నెఱిగింపజేయు మార్గం బెట్టులనిన-

ద్వి. సారె సారెకు నామనోరథంబులను - నీరజలోచన నిజముగా వినుము।
పంకజములకెల్ల భానుచందమున - వింకను గలువల కిందు చందమున।
మాన్యమౌ మగువకు మగని చందమున - దీనజనావన దేవదేవేశ।

తనకు నీవటుగాద ధరణిసుతారమణ - మననిజలావణ్య మంజులవదన ।
వలచుచునే నొక్కవరమడిగెదయ్య - సలలిత గుణబృంద సాధుహృత్సదన।
పరమపావన రామ పాపౌఘశమన - కరుణను దయచేసి కావవే కృష్ణ ॥

## 29. యదుకుల కాంభోజి - ఆది

ప. దయసేయవయ్యా స - దయ రామచంద్ర॥ ॥ద॥

అ. ప. దయను కొంచెమైన నాడు - తలచుచున్న సీతాముఖము ॥ ॥ద॥

చ. క్షితినాథుల రాకయు స - మ్మతిలేక శ్రీసాకేత
పతి రాడేయన వచ్చునంటే - సతికి గల్గినానందము ॥ ॥ద॥

2. చెలియరో నావలె నాథునకు - గలరేమో రాలేదని జాలి
దెలిసి ప్రొక్కుకోబోవువేళ - బలిమిని నెదురైన సుఖము॥ ॥ద॥

3. కొంచరూపమౌ విల్లు - వంచకూడక పోనోయని -
ఎంచి జాలిజెంద మేను - బెంచి కనిపించినట్లు॥ ॥ద॥

4. ఎట్టివారికైన దొరక - నట్టి జనకజను బొట్టు
గట్టికరము బట్టు వేళ - కాంతకున్న సుఖము తనకు ॥

5. కోరిన వారలమనే - సీ కీర్తి బ్రోతునని సభ -
వారలకు దెలియజేయు - దారి త్యాగరాజునకు ॥ ॥ద॥

(సం. 3 - పు 365)

వ. ఈలాగున సీతాశక్తిని నిమ్మనుచు ప్రహ్లాదుడు - శ్రీహరిని జూచి తనమదిలో నీశ్వరుండు మానాభి మానంబులు లేని పరవస్తువని తెలిసి శపథంబు చేయునది ఎట్టులనిన -

క. వేదెద, మ్రొక్కెద, ననుదెగ - నాడక శపథంబు వినుము నారదగురుడా ।
నా డుతదేశించినదే - పోడిమిగా సత్యమైన బోరాడకురా ॥

వ. ఈలాగున బలుకుచు తిరుగ బ్రహ్లాదుడు -

క. తల్లినిగను పుత్రునివలె - నుల్లం బానందమంది యోహోయనుచున్ ।
ఝల్లను తనతో హరిపద - పల్లవముల బ్రాలహరియు బాహున బట్టెన్ ॥

సనకాదయః ॥ భవాబ్ధిమంతి ॥

(సనకాదులు 'భవాబ్ధిమంతి' అనుకీర్తనము పాడుదురు)

వ. ఇవ్విధంబున బాదాక్రాంతుడైన పరమభాగవతాగ్రేసరుండును, భక్తవారిధి చంద్రుండును బరవశుండునునగు బ్రహ్లాదుని జూచి శ్రీమన్నారాయణమూర్తి యేమిచేయుచున్నాడనిన —

క. పంకజ నేత్రుడు భక్తవ - శంకరు డాద్యంతరహిత శాంతాకారుం
డంకమున నుంచి ప్రేమను - గంకణములు ఘల్లనంగ గౌగిట జేర్చెన్ ॥

సనకాదయః ॥ (సనకాదులు)

శ్లో. యది హాస్యప్రియాఖ్యాతః నకుర్మి సదృశం ప్రియం ।
ఏష సర్వస్వ భూతస్తు పరిష్వంగో హనూమతః ॥

వ. అంతట శ్రీహరి ప్రహ్లాదు నువలక్షించి పలుకున దెట్టులనిన -

క. జ్ఞానము వైరాగ్యము వి-జ్ఞానము సద్భక్తి సమముగాగ భవుని నే ।
గానను ముల్లోకములన్ - మాన్యుని నినుగంటి నీ సమానంబెవరే ॥

ద్వి. వినవోయి ప్రహ్లాద విమలాంతరంగ - వినగోరి నీ పల్కు. వివరంబుగాగ ।
చలమున వాదంబు సల్పితిపుడు - సలలితమతివైతి సంతోషివైతి ।
నీ కోర్కు లెల్లను నిజముగ గల్గు - నేగోరు పనులెల్ల నెరవేరె నిపుడు ।
సుఖమున వర్ధిల్లు సురవైరి తనయ - అఖిలాండములనేలు మాచంద్ర సూర్య ।
స్థాయిగా విలసిల్లు - సానందముగను - హాయిగామందు నీవారోగ్యమునను ॥

వ. ఇటువలె తన స్వాభీష్టములనొసంగిన భక్తవరాధీనుని, బరమ పురుషుని, చరాచర రూపుని, శంఖచక్రాంకితాజాను చతుర్బాహుని, పుండరీకాయతాక్షుని, పురాణ పురుషుని, శరణాగతవత్సలుని, జగన్మోహనాకారుని, దివ్యతేజోమయుని, దివ్యపీతాంబర వనమాలా

ధరుని, ఆది మధ్యాంత రహితుని అఖిల జగద్వ్యాప్యుని. ఆత్మారాముడగు శ్రీమన్నారా
యణమూర్తిని ప్రహ్లాదుండు షోడశోపచారములచే బూజించుచు బ్రహ్మానంద పరవశుడై
పలుకునది యెట్లనిన-

## 30. భైరవి - ఆది

ప. ఆనందమానందమాయెను బ్రహ్మానంద - నిత్యానంద సదానంద - పర ||మా||

చ. శ్రీరామ నేధన్యుడనైతిని ఆనంద - నీరధిలోన నీదనైతిని
రామ సాకెకు నీవాడని పేరును గాంచితి ||ఆ||

2. ఆనాటి మొదలు నిన్ను వేడితి - దుష్టమానవుల చెలిమివీడితి
నా మానమె నీదు భారమనుచును దలచితి ||ఆ||

3. పాపములకు భయమందితి హృత్తాపములెల్ల చల్లజేసితి
రామ నీ పాదమురమున - నుంచి ధ్యానించగ బ్ర ||హ్మా||

4. కలికి యాసలు రోసినాడను ఈ - కలికి బ్రతుకు నామసారము
ఇట్లు - పలికి పల్కి తొలగి - పాయ విచారము ||ఆ||

5. ఇలలో సుఖము లేమాయెను అంటె - కలగన్న భాగ్యపు చందమాయె నిన్ను
పలిచి ధ్యానించి - తెలిసి కొంటి నీ మాయను ||ఆ||

6. నీ యందమును గని సొక్కితి నెడ - బాయని ప్రేమచేత జిక్కితి నా
ప్రాయము లెల్ల నీ - పాలుచేసి మ్రొక్కితి ||ఆ||

7. నలువకైనను నింద్రుకైనను చంద్ర - కళను ధరించు వానికైనను రామ
తలచిన దెల్ల జెప్పతరమా - నోటికిరాదు ||ఆ||

8. అన్యముగా జూడ దోచెనా కమల - ధన్యోహమని పల్క యోచనా
మూర్ధన్యులైన భక్తాను ధ్వాంత విరోచనా ||ఆ||

9. రాజసగుణమును మానితి రామ - నీ జపమును మది బూనితి త్యాగ
రాజు చేసిన పుణ్య - రాశియని యెంచితి ||ఆ||

వ. ఈలాగున పరవశుండై పాడుచు మంగళము పాడున దెట్లనిన-

మంగళము

## 31. ఘంటా - ఝంపె

ప. జయమంగళం నిత్యశుభ మంగళం ||జ||

చ. కరుణా రసాకాయకామారి వినుతాయ - తరుణాభ సుందరవచాయ
నిరుపమ శరీరాయ నిఖిలాగమచరాయ - సురవినుత చరితాయ సుందరాయ ||జ||

2. కుందసుమరదనాయ కుంభజ సుగేయాయ - మందరాగధరాయ మాధవాయ
కందర్ప జనకాయ కామిత సుఫలదాయ - బృందార కారాతి భీకరాయ ||జ||

3 సర్వలోకసహితాయ సాకేత సదనాయ - నిర్వికారాయ మానిత గుణాయ
సార్వభౌమాయ పోషిత త్యాగరాజాయ - నిర్వాణఫలదాయ నిర్మలాయ ||జ||

(సం. 1 - పు. 200)

చతుర్థాంకము సమాప్తము

## పంచ మాంకము

వ. ఈలాగున ప్రహ్లాదస్వామి శ్రీహరిని సేవించుచు ప్రపంచ మంతయు తృణవముగా నెంచి నేత్రోత్సవానంద మందుచుండగా శ్రీమన్నారాయణమూర్తి అతని మనసు శోధింప బలుకు మార్గం బెట్టులనిన.

సీ. పాలసాగరమందు బవ్వళించుటకన్న - భక్తుని హృదయంబు బాగుగాదె।
ఆలవి కుంభమునందు నాదిలక్ష్మియుకన్న - భక్తుని హృదయంబు బాగుగాదె।
చంద్ర సూర్యులయందు సతతముండుట కన్న - భక్తుని హృదయంబు గాదె।
రాజయోగుల యంతరంగ రమ్యతకన్న - భక్తుని హృదయంబు బాగుగాదె।
అట్టి నీ చిత్తవేదిలో ననిశముండు - నన్నమాకాంతపై నాన నిల్పినాము।
వచ్చి ప్రొద్దాయెనే మఱి వత్తుగాని - జాలి బడబోకు నమగావ జాలలేక ||

వ. ఇవ్విధంబున శ్రీమన్నారాయణమూర్తి తమ్మునెడ బాయుటకై పలికిన పలుకులు విని యాశ్చర్య భయ శోకంబులచే ప్రహ్లాదుండు పలుకున దెట్లనిన.

క. ఆనందాంబుధి నీదగ - దానవ మద గర్వహరుడ దాటున బలికెన్ ।
వీనుల జురుక్కనంగా - దీనత తన మదికి దోచి దిగ్గున లేచెన్ ॥

క. ఏమిటి మాటను వింటిని - యేమోనే జేయు కర్మమెట్లో యనుచున్ ।
రాముని ముఖమును జూచుచు - నేమంబున నసుర సుతుడు నేర్పున బలికెన్ ॥

వ. తిరుగ బ్రహ్లాదస్వామి పలుకునదెట్లనిన-

క. నినుబాసి నిముసమోర్వను - తనువును దలిదండ్రులన్నదమ్ముల నొల్లన్ ।
కనుగొను కలిమియె చాలును - వినతాను తగమన వినుము విశ్వాధారా ॥

## 32. రీతిగౌళ - చాపు

ప. నన్ను విడచి కదలకురా - రామయ్య ॥న॥

అ. ప. నిన్ను బాసి యర - నిమిష మోర్వనురా ॥న॥

చ. అబ్ధిలోమునిగి శ్వాసమును బట్టి - యాణిముత్యము గన్నట్లాయె శ్రీరమణ ॥న॥

2. తరముగాని యెండవేళ గల్ప - తరునీడ దొరికినట్లాయె నీవేళ ॥న॥

3. వసుధను ఖననము జేయధన - భాండ మబ్బిన రీతి గనుగొంటిబాసి ॥న॥

4. బాగుగన్నేలు కోరా అల్ల - త్యాగరాజనుత తనువు నీదేరా ॥న॥

(నం. 2 - పు. 291)

సనకాదయః (సనకాదులు)

శ్లో. నచ సీతా త్వయాహీన నచాహ మపి రాఘవ ।
ముహూర్తమపి జీవావో జలాన్మత్స్యావివో ద్ధృతౌ ॥

శ్లో. నహితాతం న శత్రుఘ్నం సుమిత్రాం పరం తవ ।
ద్రుష్టు మిచ్ఛేయ మద్యాహం స్వర్గం వాపి త్వయావినా ॥

వ. ఈలాగున స్వామిని నర నిమిషమైన నెడబాయ దరముగాదని ప్రహ్లాదస్వామిని గనుంగొని శ్రీహరి తత్వబోధన జేయునదెట్లనిన-

చ. తలచిన మర్మముల్ వినుము - త్వాదృశ భక్త జనాంతరమ్మునన్ ।
మెలగుచు సుందరాకృతిని - మేల్మిగ బల్కుచు గోర్కెలిచ్చుచుం ।
వెలుగు చరాచరంబులను - జేరితి లీలను నిజగాన నీ ।
వలె దొరకంగ లేదు కవి వచ్చెద వారిధి రాజ కన్యకన్ ॥

వ. శ్రీహరి తిరుగ బలుకుచు వేంచేయున దెట్టులనిన -

క. రెండొక దినములపై నం - దుండక నే - వత్తుననుచు దురమునగని-తా ।
నిండార శాంతపరచుచు - మెండగు రూపమున జూడమెల్లన లేచెన్ ॥

వ. ఈలాగున నుపాయముగ బల్కుచు నావలికి వేంచేయు శ్రీహరి హృదయం బెఱిగి ప్రహ్లాదస్వామి యత్యంత వ్యసనాక్రాంతుడై పలుకున దెట్టులనిన -

క. వడిగా జన గాలాడక - యడుగడుగుకు దిరిగిచూచు చావలికేగే ।
యుడుపతి వదనుని ప్రహ్లా-దుడు త తరమంది చూచి దురమున బలికెన్ ॥

### 33. పంతువరాళి - త్రిపుట

ప. అందుండక వేవేగ వచ్చెనని నాపై - నానబెట్టిపోరా ॥అం॥

అ. ప. మందరధర నీవాప్తులతోగూడి - మఱచితే ఏమిసేతునే ఓరాఘవ ॥అం॥

చ. కనవలె ననువేళ లేకుంటే - గన్నీరు కాలువగా బారునే
ఇనకులాధిప నీవు రాను-తామసమైతే నిల్లువాకిలయ్యేనే ఓ రాఘవ ॥అం॥

2. నిరుపమానందశయ్యపై లేకుంటే - నిమిషముయుగమౌనే
పరమాత్మ నినుగానక భ్రమసిన వేళ - బరులునవ్వుటకౌనే ఓ రాఘవ ॥అం॥

3. పరమభక్తియు నాప్రాయములెల్ల - దనుజుల పాలుగాబోనౌనే
వరద శ్రీత్యాగరాజార్చిత పదయుగ - వారిధిముందరనే ఓ రాఘవ ॥అం॥

(సం. 6-పు. 58)

వ. ఈలాగున ప్రహ్లాదుండు ఆనబెట్టిపొమ్మన్న వార్తను విని భక్తపరాధీనుండు కమల
నత్యంత హితవచనములుగా శ్రీహరి పలుకున దెట్టులనిన -

క. అలాగు గానె వచ్చెద - బాలక చింతింపవద్దు భావము నీపై |
లీలకు దనువందిందని - చాలగ నల్లాడు ననుచు సరగున వెడలెన్ ||

వ. ఈలాగున బలుకుచు వేంచేసిన శ్రీహరిని దలచి అత్యంత దుఃఖసాగరమున నీదుచుగన్నీరు
లొల్కగ మైమఱచి ప్రహ్లాదుండు పలుకున దెట్టులనిన -

క. జరిగిన నాధునిగనితే - మరి దిక్కులజూచి చూచి మాధవ యనుచున్ |
బరితాపమొంది మనసున - గరుణాకరు దలచి దలచి కరగుచు బలికెన్ ||

సీ॥ తల్లి చెంతనులేని తనయుని చందంబు - హరిని గానకయుండ నబ్బెతనకు |
బతినిగానని సాధ్విపరితాపకీలిని - హరిని గానకయుండ నబ్బెతనకు |
భానుగానని చక్రవాకంబు చందంబు - హరిని గానకయుండ నబ్బెతనకు |
నిండుదాహావు గోవు నీరుగానని రీతి - హరిని గానకయుండ నబ్బెతనకు |
నంచు తన ఫాలమున వ్రాసెనబ్జభవుడు - ఎట్లుకాలంబు వేగింతు నేమిసేతు |
హరిని జేరుట ధరలోన నాటలౌనె - శీఘ్రమేలాగు చూతునే శ్రీశునిపుడు ॥

## 34. హుసేని - ఆది

ప. ఏమని వేగింతునే శ్రీరామ రామ ॥ఏ॥

అ. ప. ఏమని వేగింతు నెంతని సైరింతు - నాముద్దు దేవుడు ననుబాసె నయ్యయ్యో ॥ఏ॥

చ. పాలించి లాలించి పలుమారు గౌగలించి
తేలించి నను పరదేశి సేయ తోచెనే ॥ఏ॥

2. ఆడిన ముచ్చట నా దంతరంగము నిండ
నీడు లేదని యుంటి నింతాక పరివారిలో ||ఏ||

3. ఎడబాయక త్యాగరాజు నేలు శ్రీహరి తొల్లి
బడలిక లార్చి బాచెయి పట్టినది తలచుచు ||ఏ||

సీ. ధనవంతుడైన వెన్క దారిద్ర్య పరుడైన - నంతకన్నను దుఃఖమెందు లేదు |
పరమ సాధ్వికి పతి పరసతీ ప్రియుడైన - నంతకన్నను దుఃఖమెందు లేదు |
జ్ఞానచిత్తునకు నజ్ఞానశిష్యుడు గల్గు - టంతకన్నను దుఃఖమెందు లేదు |
హరిని జూచిన కన్నులన్య రూపము జూచు - టంతకన్నను దుఃఖమెందు లేదు ||
ఇంతకధికంబు హరిలేని యీ దినంబు - నెట్లు సైరింతు హరి హరి యేమిసేతు |
నన్ను నెడబాసి యుండుట న్యాయమౌనె - యాది విభునితోను వివరింప నచటలేదె ||

వ. ఈలాగున ప్రహ్లాదస్వామి అత్యంత వ్యసనాక్రాంతుడై మఱియు బలుకున దెట్టులనిన-

## 35. గౌళిపంతు - చాపు

ప. ఎంత పాపినైతినేమి సేయుదు హా - ఏలాగు దాళుదునే - ఓ రామ ||ఎం||

అ. ప. అంత దుఃఖములను దీర్చుహరిని జూచి - యెంత వారైనను కాయ సహింతురే ||ఎం||

చ. మచ్చికతో దాను ముచ్చటలాడి మోస - పుచ్చియేచ మదివచ్చెనే కట కటా ||ఎం||

2. ఆసమించి యాయాసపడను విధి - వ్రాసేనా నాముద్దు వెన్నుని గానమే ||ఎం||

3. సేవజేయుచే జీవమని యుంటి - దైవమా నాపాలి భాగ్యమిట్లాయెనే ||ఎం||

4 రాజిల్లు శ్రీ త్యాగరాజుకా బొంగుచు - బూజించు శ్రీ రఘురాజెందు లే నందు ||ఎం||

(నం. 1 - పు. 385)

వ. ఇవ్విధంబున కాయరాని ఖేదంబున బలు విధంబుల మొరలనిడియు శ్రీహరిని గానక అఖండ సచ్చిదానంద స్వరూపుడైన శ్రీమన్నారాయణమూర్తి సతతంబు నివాసంబు చేయుతావును యోచించుచెట్టులనిన-

శ్లో. నాహం వసామి వైకుంఠే నయోగి హృదయేరవౌ |
మద్భక్తాయత్ర గాయంతి తత్ర తిష్ఠామి నారద ||

సీ. కరముల నర్చించి కనులార సేవించు - వరధీరులందు శ్రీ వరదు డుండు ।
నెటిని శృంగారించి నేతిపాల్ స్రావించు - నిర్మలాత్ముల యందు నిలిచియుండు ।
కమ్మని విడెమిచ్చి కౌగలించనుగోరు - భక్తాంకములయందు బండియుండు ।
సగుణ రూపంబెత్తి సార్థకంబిదియంచు - దెలియు పెద్దలయొద్ద దేవుడుండు ।
ననుచు ప్రహ్లాదుడీ మర్మమెల్ల దెలిసి - కనుల బాష్పంబు స్రావంగ గరగి గరగి ।
తన్ను నెడ బాసినది చూచి తాళలేక - హరిని వెతకుచు వెడలె నిండార్తితోడ ॥

వ. అంతట ప్రహ్లాదుండు పరమ భాగవతోత్తములయందు శ్రీహరి నిత్య నివాసంబై సత్యంబుగా నుండునని ఉత్తరంబున శ్రీహరి గుణములను గట్టిగా మొరలిడు మార్గంబెట్టులనిన-

## 36. కేదారగౌళ - ఆది

ప. ఓ జగన్నాథాయనినే నిలచితే - నోయన రారాదా ॥ఓ॥

అ. ప. రాజీవనయన రాకేందువదన - రాజిల్లు సీతారమణి హృత్సదన ॥ఓ॥

చ. ఇది వేళగాదు ఇకతాళబోదు - మదిని నీవేగాని మఱి గతిలేదు ॥ఓ॥

2. అరవిందరాక యింత పరాకా - దొర నీవేయని తోచెను గాక ॥ఓ॥

3. లాలించు రాజా రవికోటి తేజా - లీలావతార పాలిత త్యాగరాజ ॥ఓ॥
(సం. 4 - పు 138)

వ. ఈలాగున ననేక విధంబుల మొరలిడగా శ్రీహరి కనపడలేదని యా భక్తజనుల జూచి ప్రహ్లాదుండు అత్యంత దీనుడై వివరముగా నడిగే దెట్టులనిన-

క. అసమాను హరినిగానక - వ్యసనార్ణవమందు మునిగి వ్యథజెందుచు దా ।
దెసలేక మిప్పుమొల్కగ - నసురార్భకు డల్లవారి నడుగను వెడన్ ॥

## 37. యదుకుల కాంభోజి - ఆది

ప. చెలిమిని జలజాక్షుగంటే - చెప్పరయ్యా మీరు ॥చె॥

అ. ప. పలుమారు మ్రొక్కెదను దయతో - బలుకరయ్యా యెంతో ॥చె॥

చ. శరచాపము గరమున నిడి - మెఱయునయ్యా యెంతో
కరుణారసము నిండిన - కన్నులయ్యా ॥చె॥

2. చూడ జూడ మనసు కరగ - సుముఖుడయ్యా భక్తుల
జాడ దెలిసి మాటలాడే - జాణడయ్యా ||చె||

3. శృంగారిని జాసి మేను - చిక్కెనయ్యా హరి
చెంగటమున్నె నామది - చిక్కెనయ్యా హరి ||చె||

4. నాలోని జాలిబల్క - జాలనయ్యా హరి
మీలో మీరే తెలిసి - మర్మ మీయరయ్యా హరి ||చె||

5. త్యాగరాజ సఖుడని - తలతునయ్యా మీరు
బాగుగ నాయంగలార్పు బ్రోవరయ్యా ||చె||

(సం. 8 - పు. 848)

వ ఈలాగున బహువిధంబుల దలచి మొరలిడి కరగుచున్న ప్రహ్లాదుని ప్రేమ దుఃఖంబులు సైరింపలేక దేవసార్వభౌముడౌ శ్రీమన్నారాయణమూర్తి లక్ష్మీసమేతుడై సాత్త్విక భక్తాగ్రేసరుని కడకు వే చేయున దెట్టులనిన —

ద్వి. చిన్మయరూపుడు భక్తచిత్తానుసారి - యుత్సవ పురుషుండు ఉరగేంద్రశాయి |
అన్నిటి తలిదండ్రియౌనెరదాత - మన్నించి దయసేయు మావల్లభుండు |
అలరుబ్రకోట్లకు నాడదేవుండు - నిజదాసు వెపనంబు నిర్వహింపగను |
తనయుని గనవచ్చు తల్లిచదమన - వనజాక్షిలక్ష్మితో వరదుడాక్షణము |
మెరుపుగోట్లను గేరు మోమున దాల్చి - కరుణతో బ్రహ్లాదు కడకు వేంచేసె ||

క. మెఱుపును కనకశలాకను - మరుకాంతిని ధిక్కరించుమైతో దయతో |
సరగున వేంచేసిన మధు - మురవైరియు దూరదూరమున గనుపించెన్ ||

వ. అంతట నతిదూరమున గనబడిన సత్వమాత్రుని శుద్ధబుద్ధుని నిర్వికారుని ఆదిమధ్యాంత రహితుని సచ్చిదానందుడగు సీతాసమేతుడైన శ్రీరామచంద్ర స్వరూపుని శ్రీమన్నారాయణ దేవుని దురమున ప్రహ్లాదుండు నిశ్చయము చేయున దెట్టులనిన-

## 38. కాపి - ఆది

ప. పాహికల్యాణరామ పావనగుణరామ ||పా||

చ. నాభీవాధారము - నాకుశాకారము ||పా||

2. నానోముఫలము - నామేనుగుణము ||పా||

3. నావంశధనము - నాదైవతనము ||పా||

4. నాచిత్తానందము - నాసుఖకందము ||పా||

5. నాదుసంతోషము - నాముద్దువేషము ||పా||

6 నామనోహరము - నాదుశృంగారము ||పా||

7. నాపాలిభాగ్యము - నాదు వైరాగ్యము ||పా||

8. నాదు జీవనము - నాదు యౌవనము ||పా||

9. ఆగమపారము - అసుర దూరము ||పా||

10. ముల్లోకాధారము - ముత్యాల హారము ||పా||

11. దేవాదిదైవము - దుర్జనాభావము ||పా||

12. పరమైన బ్రహ్మము - పాపేభ సింహము ||పా||

13. ఇదివిరివికల్పము - ఈశ్వర జన్మము ||పా||

14. ఇది సర్వోన్నము - ఇదిమాయాతీతము ||పా||

15. సాగర గుప్తము - త్యాగరాజాప్తము ||పా||

(సం. 2 - పు. 849)

౯. ఇతడే జీవాధారుం - డితడే నానోము ఫలము నింద్రాది నుతుం
డితడే మును నను బ్రోచిన - దితడే సర్వేశ్వరుఁడు నితడే యితడే ||

వ. ఈలాగున తన మది భ్రాంతి చెందనేల శ్రీమన్నారాయణుడితడేయని నిశ్చయించి శ్రీ
స్వామిని సేవించి సాష్టాంగమొనరించున దెట్టులనిన-

ఉ. తల్లిని జూచు బిడ్డవలె చామరవైరికి గల్వచంద్రమై।
పల్లవపాణి జారువలె భానుడు తేవగ విప్రురీతి దా ।
నుల్లము నానజెంది నిఖిలోత్తమ దేవుని గన్నయంతనే ।
ఝల్లని బాష్పముల్ వదలసాగెను పాదములందు ।మొక్కగన్ ॥

వ. అంతట శ్రీహరి యత్యంత దయతో ప్రహ్లాదుని గౌగలించునదెట్టులనిన -

ద్వి. హరియు భక్తుని బట్టి యందమందుంచి - కరము కరమునబట్టి కౌగిట జేర్చి ।
సామజవరదుండు జగమెల్ల మెచ్చ - మోము మోమున జేర్చి మోదంబుమీఱ ।
బ్రాపు నీకైతిని ప్రహ్లాదయనుచు - జూపు చూపొకటిగా జూచి రిద్దరును ।
అతడితడని లేక ఆకారయుగము - సతతము నొకటిగా సంతుష్టులైరి ॥

వ. ఈలాగున ప్రహ్లాదుండు అత్యంతాత్మ హర్షంబుగలవాడై శ్రీహరిని జూచి పిలచున దెట్టులనిన-

## 39. అసావేరి - ఆది

ప. రారా మాయింటిదాక రఘు - వీరా సుకుమారా మ్రొక్కెరా ॥రా॥

అ. ప. రారా దశరథకుమారా నన్నేలు - కోరా తాళలేరా ॥రా॥

చ. కోరిన కోర్కెలు కొనసాగకయే - నీరజనయన నీదారినిగని - వే
సారితి గాని సాధుజనావన - సారివెడలె సామినేడైన ॥రా॥

2. ప్రొద్దునలేచి పుణ్యముతోటి - బుద్ధులు చెప్పి - ప్రోతువుగాని
ముద్దుగారు నీ మోమును జూచుచు - వద్ద నిలిచి వారము బూజించే ॥రా॥

3. దిక్కునీవనుచు దెలిసిన నన బ్రోవ - గ్రక్కున రావు - కరుణను నీచే
జిక్కియున్న దెల్ల మఱకురా యిక శ్రీ - త్యాగరాజుని భాగ్యమా ॥రా॥

(సం. 1 - పు. 154)

వ. అంతట ప్రహ్లాదస్వామి శ్రీహరిని జేరి అత్యంత కుతూహలంబున నున్న వ్యార్థవిన్కియట్టి వేడుకను జూచుటకై సత్యలోకంబుననుండి బ్రహ్మదేవుడే తెచ్చుమార్గంబెట్టులనిన -

క. హంసతురంగారూఢుడు - హంసాశ్రితు డాదిదేవు డానందముతో |
గంసారి దర్శనార్థము - సంసారముతోడ బ్రహ్మ సరగున వెడలెన్ ||

## 40. కల్యాణి - చాపు

ప. కమలభవుడు వెడలె గనుగొనరే ||క||

అ. ప. విమలహృదయమున - విష్ణుని దలచుచు ||క||

చ. దండము బట్టి కమండలువు బూని కొండాడుచును
కోదండ పాణిని జూడ ||క||

2. సారెకు హరినామ సారము గ్రోలుచు
ధీరుడు నీరధి తీరమునకు నేడు ||క||

3. ఆజాను బాహుడు అమరేంద్ర వినుతుడు
రాజీవాక్షుని త్యాగరాజనుతుని జూడ ||క||

(సం. 6 - పు 227)

వ. ఇటువంటి వైభవములను విని స్వర్గలోకము నుండి దేవేంద్రుండు వచ్చునదెట్లనిన-

క. నిరవధి సుఖదాయకుడగు - పరమాత్ముని జూడ జిత్త పరవశతను దా |
మఱిమఱి శృంగారించుక - సురపతి వేంచేయు నట్టి సొగసును గనరే ||

## 41. తోడి - రూపకం

ప. దొరకునా యని సురలదొర వెడలెను కనరే ||దొ||

అ. ప. కరుకు బంగరు వల్వ గట్టి సొమ్ములు వెట్టి
హరిసేవ గనులార నంతరంగమునను గాన ||దొ||

చ. ఘనమైన హరినామ గాన మొనగించుచు
జనవునను హరిసేవ సల్పవెవ్వరికైన ||దొ||

2. నేడు తన నోముఫల మీడేరెనని హరిని
కొడుచును మనసార వేడుచును సేవింప ||దొ||

3 రాజ ముఖు దవనిజా రమణితో శెలగగ
బూజింపు శ్రీ త్యాగరాజ సన్నుతుని గన ||దొ||

(నం. 1-పు. 91)

వ. ఇవ్విధంబున వేంచేసిన బ్రహ్మేంద్రాది సర్వసుపర్వ జనంబు లత్యంత బ్రహ్మానంద పరవశత్వంబున జూచుచుండగ బ్రహ్లాదుండు వారిజేరి శ్రీమన్నారాయణమూర్తిని షోడశోపచారంబుల చేత బూజించి నానావిధ కుసుమంబులు చల్లునదెట్టులనిన-

## 42. ఆహిరి - త్రిపుట

ప. చల్లరే శ్రీరామ చంద్రునిపైని పూల ||చ||

చ. సొంపైన మనసుతో నింపైన బంగారు
గంపలతో మంచి చంపకములను ||చ||

2 పామరములు మాని నేమముతో ర
మామనోహరునిపైన దామర పూల ||చ||

3 ఈ జగతిని దేవ పూజార్హమౌ పూల
రాజిల్లు మేలైన జాజి సుమముల ||చ||

4. అమిత పరాక్రమ ద్యుమణి కులార్ణవ
విమల చంద్రునిపై హృత్కుముద సుమముల ||చ||

5 ఎన్నరాని జనన మరణములు లేకుండ
మనసార త్యాగరాజ నుతునిపైన ||చ||

(నం. 1 - పు. 261)

వ ఈలాగున బ్రహ్లాదస్వామి శ్రీహరిని నానా విధంబుల బూజించి భజియించి మంగళమును బాడు సమయంబున నిట్టి వైభవముల సేవించుటకై సూర్యుడు వేంచేసెనో యన్నట్లు సూర్యోదయమైన వేడుక యెట్టులనిన-

చ. సనక సనందన కమలాసన నారద పాకవైరి సద్భక్తులతో
దనుజారి బాగుమెరయగ - వనజాప్తుడు జూడనాసగొని యుదయించెన్ ||

మంగళము

## 43. మోహన - ఝంపె

ప. జయమంగళం నిత్యశుభ మంగళం

చ. మంగళం మంగళం మా రామచంద్రునకు
మంగళం మంగళం మాధవునకు ||జ||

2. నిజదాస పాలునకు - నిత్య స్వరూపునకు
నజరుద్ర వినుతునకు నగధరునకు ||జ||

3. నిత్యమై సత్యమై నిర్మలంబైనయా -
దిత్యకుల తిలకునకు ధీరునకును ||జ||

4. రాజాధి రాజునకు రవికోటి తేజునకు - త్యాగ
రాజనుతునకు రామ - రత్నమునకు ||జ||

(నం. 6 - పు. 317)

## 44. ఫరజు - చాపు

ప పరమైన నేత్రోత్సవమును గనుగొన ధరణివెడలె జూడరే ||ప||

అ. ప. ధరను విభీంద్రులు కరచామరముల నిరుగడలను మెఱయ
నిరతముగను గగనమున - సురలచేతి విరుల వాన కురియ ||ప||

చ. పరమ భాగవత చయములు బాగుగ - హరినామము సేయ
దురమున ప్రహ్లాదుడు కనికరమున - హరియని తలపోయ ||ప||

2. వారిధిరాజు నారద సనకాదులు - పారెకు నుతియింపగ -
వారము శ్రీ త్యాగరాజ వరదుడల్ల వానల గని బ్రోవగ ||వ||

(సం. 1 - పు. 411)

## మంగళము

### 45. సౌరాష్ట్రి - ఆది

ప. నీనామ రూపములకు - నిత్యజయ మంగళం ||నీ||

చ. పవమాన సుతుడుపట్టు - పాదార విందములకు ||నీ||

2. పంకజాక్షి నెలకొన్న - యంకయుగమునకు ||నీ||

3. నళినారి గేరు చిరునవ్వుగల మోమునకు ||నీ||

4. నవముక్తాహారములు నటియించేయురమునకు ||నీ||

5. ప్రహ్లాద నారదాది - భక్తులు పొగడుచుండె ||నీ||

6. రాజీవ నయన త్యాగ - రాజ వినుతమైన ||నీ||

(సం. 2 - పు. 58)

శ్లో. మంగళం జానకీశాయ మహారాజ సుతాయచ
మాయామానుష వేషాయ మహనీయాయ మంగళం ||

## ఫ ల శ్రు తి

శ్లో. శ్రీరామ బ్రహ్మతనయ త్యాగరాజేన నిర్మితం ।
ప్రహ్లాద భక్తి విజయ ప్రబంధం భుక్తి ముక్తిదమ్ ||
యే గాయంతి సదా భక్త్యాయే శృణ్వంతి చ శ్రద్ధయా ।
యే పఠంతి సదా ప్రీత్యా తేషాం సర్వాభీష్ట దాయకమ్ ||

శ్రీ ప్రహ్లాద భక్తివిజయము ఈ పంచకాంకముతో సమాప్తము.

# కృతజ్ఞతలు

ఈ గ్రంథమును రూపొందించునప్పుడు నా పాఠాంతరములను సరిచూచ కొనుటకును ఇతరముగా నెన్నియో విధముల తోడ్పడిన గ్రంథములు యీ క్రింద నుదహరింపబడినవి ఈ గ్రంథకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదములు.

| | | |
|---|---|---|
| 1. | సంగీత సంప్రదాయ ప్రదర్శిని | సుబ్బరామ దీక్షితులు |
| 2. | Rare Kirtanas of Thyagaraja | ఆంధ్రగాన కళాపరిషత్తు, రాజమండ్రి |
| 3. | కృతిమణిమాలై (తమిళం) | ఆర్. రంగరామానుజయ్యంగార్ |
| 4. | త్యాగరాజస్వామి వారి అముద్రిత అపూర్వ కీర్తనలు (తమిళం) | శ్రీత్యాగ బ్రహ్మమహోత్సవ సభ తిరువయ్యారు. |
| 5. | త్యాగరాజకీర్తన హారము | కె రామచంద్రన్ |
| 6. | సంగీత విద్యాదర్పణము. | ఉమ్మిడిశెట్టి వెంకటస్వామి |
| 7. | త్యాగరాజ దివ్యనామ, ఉత్సవ సంప్రదాయకీర్తనలు. | ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ |
| 8. | సంగీత కృతి దర్పణము | పారుపూడి సుబ్బారావు. |
| 9. | ఆది త్యాగరాజ హృదయము | కె వి. శ్రీనివాస అయ్యంగార్ |
| 10. | శతకీర్తన స్వరావళి | సి. ఎస్. కృష్ణస్వామయ్య |
| 11. | గాన భాస్కరము | కె. వి శ్రీనివాసఅయ్యంగార్ |
| 12. | సంగీతకళా ప్రదర్శిని | అరిపిరాల సత్యనారాయణమూర్తి |
| 13. | త్యాగరాజకీర్తనలు | ఎన్. పార్థ సారధి, ద్వారకా పార్థసారధి |
| 14. | గాయక పారిజాతం | తచ్చూరి సింగరాచార్యుల సోదరులు |
| 15 | గాయక సిద్ధాంజనము 1, 2 | " " " " |
| 16. | సంగీత కళానిధి | " " " " |
| 17. | సంగీత స్వర ప్రస్తార సాగరము | మా. నాదముని పండితులు |
| 18. | శ్రీ త్యాగరాజ కీర్తనలు | సంకలనం భావరాజు నరసింహారావు. |
| 19. | త్యాగరాజ కీర్తనలు (సవ్యాఖ్యానం) | కల్లూరి వీరభద్రశాస్త్రి |
| 20. | నౌకాచరిత్రము (తమిళం, తెలుగు) | పి. సాంబమూర్తి |
| 21. | ప్రహ్లాద భక్తవిజయము (తమిళం) | ఎస్. రామనాథన్ |
| 22. | ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర | డా॥ బాలాంత్రపు రజనీకాంతరావు. |

అనుబంధము 2

# ఆరు సంపుటములలోని కీర్తనల అకారాది పట్టిక


| సంఖ్య | కీర్తన | సంపుటి | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|---|
| 1. | అటు కారాదని బల్క | 1 | మనోరంజని | ఆది | 22 |
| 2. | అట్టబలుకుదు ఇట్ట బలుకుదు | 5 | అఠాణా | ,, | 81 |
| 3. | అడిగి సుఖము లెవ్వరనుభవించిరి | 3 | మధ్యమావతి | చాపు | 21 |
| 4. | అతడే ధన్యుడురా ఓ మనసా (ది) | 2 | కాపి | ,, | 320 |
| 5. | అది కాదు భజన మనసా | 3 | యదుకులకాంభోజి | ఆది | 354 |
| 6. | అనాధుడను గాను రామ నే | 2 | జింగ్లా | ,, | 159 |
| 7. | అనుపమ గుణాంబుధీయని | 5 | అఠాణా | ఝంపు | 84 |
| 8 | అనురాగము లేని మనసు జ్ఞానము రాదు | 6 | సరస్వతి | రూపకం | 16[illegible] |
| 9. | అన్యాయము సేయకురా రామ | 2 | కాపి | ఆది | 328 |
| 10. | అపరాధముల నోర్వ | 1 | రసాళి | ,, | 17 |
| 11 | అపరాధముల మాన్పి ఆదుకోవయ్యా | 3 | దర్బారు | ఝంపె | 106 |
| 12. | అప్పరామ భక్తియెంతో గొప్పరా | 6 | పంతువరాళి | రూపకం | 68 |
| 13 | అభిమాన మెన్నడు గల్గురా | 1 | కుంజరి | ఆది | 418 |
| 14 | అభిమానము లేదేమి రామ | 3 | ఆంధాళి | త్రిపుట | 372 |
| 15. | అభీష్టవరద శ్రీ మహాగణపతే | 5 | హంసధ్వని | ఆది | 307 |
| 16. | అందుండకనే వేగవచ్చెదననినాపై (ప్ర శ) | 6 | పంతువరాళి | త్రిపుట | 56 |
| 17 | అంబనిన్ను నమ్మితినంటే | 5 | ఆరభి | ఆది | 26 |
| 18. | అమ్మరావమ్మ తులసమ్మ నను పాలింప | 6 | కల్యాణి | ఝంపె | 172 |
| 19. | అమ్మాధర్మసంవర్ధని ఆదుకోవమ్మా | 5 | అఠాణా | ఆది | 87 |
| 20. | అలకలల్లాడగ గని | 3 | మధ్యమావతి | రూపకం | 25 |
| 21 | అల్లకల్లోలమాయెనమ్మా (నౌ) | 2 | సౌరాష్ట్రి | ఆది | 32 |
| 22. | అవతారమెందుకు | 3 | హరికాంభోజి | ఝంపె | 33 |
| 23 | ఆడమోడి గలదే రామయ్య | 3 | చారుకేశి | ఆది | 271 |
| 24 | ఆడవారమెల్ల (నౌ) | 3 | యదుకులకాంభోజి | చాపు | 36[illegible] |

| సంఖ్య | కీర్తన | సంపుటి | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|---|
| 25. | అదయ శ్రీ రఘువర నేడేల | 1 | ఆహిరి | ఆది | 265 |
| 26. | ఆనంద సాగర మీదని దేహము | 4 | గరుడధ్వని | ,, | 374 |
| 27. | ఆనంద మానంద మాయె (ప్ర. భ) | 2 | భైరవి | ,, | 68 |
| 28. | ఆపద్బాంధవుడు హరి | 1 | సావేరి | ,, | 351 |
| 29. | ఆరగింపవే పాలారగింపవే | 1 | తోడి | రూపకం | 25 |
| 30. | ఇక కావలసినదేమి మనసా | 3 | బలహంస | ఆది | 393 |
| 31. | ఇతర దైవములవల్ల ఇలను సౌఖ్యమా | 3 | ఛాయాతరంగిణి | రూపకం | 385 |
| 32. | ఇది నీకు మేరగాదురా శ్రీరామ | 1 | పున్నాగవరాళి | ఆది | 165 |
| 33. | ఇదే సమయమురా ఇనకుల తిలకా | 5 | ఛాయానాట | ,, | 325 |
| 34 | ఇదే భాగ్యము కాకేమియున్నదిరా | 4 | కన్నడ | త్రిపుట | 381 |
| 35. | ఇన్నాళ్ళవలె వింతసేయకే నీవాద | 1 | తోడి | చాపు | 132 |
| 36. | ఇన్నాళ్ళు దయరాకున్న దైనమేమి | 3 | నారాయణగౌళ | త్రిపుట | 382 |
| 37. | ఇన్నాళ్ళు నన్నేలి యెందుకే గేలి | 1 | ఘంటా | ,, | 191 |
| 38. | ఇపుడైన దలచినారా (ప్ర. భ) | 5 | ఆరభి | చాపు | 14 |
| 39. | ఇలలో ప్రణతార్తి హరుడనుచు | 5 | అఠాణా | ఆది | 76 |
| 40. | ఇంక దయరాకుంటే (ది) | 3 | నారాయణగౌళ | రూపకం | 381 |
| 41. | ఇంక యోచనైతే | 1 | ఘంట | ఆది | 196 |
| 42. | ఇంతకన్నా నందమేమి ఓరామ | 5 | బిలహరి | రూపకం | 166 |
| 43 | ఇంతకన్న తెల్పతరమా | 1 | సావేరి | చాపు | 306 |
| 44. | ఇంత తామసమైతే | 1 | ,, | త్రిపుట | 308 |
| 45. | ఇంతనుచు వర్ణింప తరమా | 1 | గుండక్రియ | ఆది | 356 |
| 46 | ఇంత భాగ్యమని నిర్ణయింప | 1 | పున్నాగవరాళి | చాపు | 170 |
| 47. | ఇంత సౌఖ్యమని నే చెప్పజాల | 2 | కాపి | ఆది | 354 |
| 48. | ఇందుకా యీ తనువు (ప్ర.భ) | 1 | పున్నాగవరాళి | చాపు | 168 |
| 49. | ఇందుకా యీ తనువును (ది) | 2 | ముఖారి | చాపు | 357 |
| 50. | ఇందుకా పుట్టించితివి | 2 | భైరవి | ఆది | 144 |
| 51 | ఇందుకేమి సేతుమమ్మ (సౌ) | 5 | వరాళి | త్రిపుట | |
| 52. | ఈ మేను కలిగినందుకు సీతారామ | 6 | ,, | ఆది | |

| సంఖ్య | కీర్తన | సంపుటి | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|---|
| 53. | ఈ వసుధ నీవంటి దైవము | 4 | శహాన | ఆది | 1 |
| 54. | ఈశ పాహిమాం జగదీశ | 6 | కల్యాణి | రూపకం | 220 |
| 55. | ఈ వరకు జూచినది చాలదా | 4 | శంకరాభరణము | ఆది | 255 |
| 56. | ఉన్న తావున (నౌ) | 1 | ఘంట | చాపు | 202 |
| 57. | ఉపచారములను చేకొనవయ్యా | 2 | భైరవి | ఆది | 101 |
| 58 | ఉపచారము చేసే వారున్నారని | 2 | ,, | రూపకం | 105 |
| 59. | ఉయ్యాల లూగవయ్యా శ్రీరామ (ఉ) | 4 | నీలాంబరి | ఝంపె | 356 |
| 60 | ఊరకే కల్గునా రాముని భక్తి | 4 | శహాన | త్రిపుట | 27 |
| 61. | ఉండేది రాముడొకడు | 3 | హరికాంభోజి | రూపకం | 291 |
| 62 | ఎటుల కాపాడుదు | 1 | ఆహిరి | త్రిపుట | 258 |
| 63 | ఎటుల బ్రోతువో తెలియ | 2 | సౌరాష్ట్ర | చాపు | 26 |
| 64. | ఎటులైన భక్తి వచ్చుటచే | 4 | సామ | ,, | 234 |
| 65. | ఎట్లా దొరికితివో రామ | 1 | వసంత | ఆది | 315 |
| 66 | ఎట్ల కనుగొందునో (ప్ర భ) | 1 | ఘంట | చాపు | 204 |
| 67. | ఎదుట నిలచితే నీదు | 4 | శంకరాభరణము | ఆది | 257 |
| 68 | ఎన్నగ మనసుకు రాని (ప్ర. భ) | 4 | నీలాంబరి | ,, | 350 |
| 69. | ఎన్నడో రక్షించితే | 2 | సౌరాష్ట్ర | ఆది | 71 |
| 70. | ఎన్నడు జూతునో ఇనకుల తిలక | 2 | కళావతి | ,, | 20 |
| 71. | ఎన్నాళ్ళు తిరిగేది | 2 | మాళవశ్రీ | ,, | 312 |
| 72. | ఎన్నాళ్ళు నీదోవ జూతు రామ (ది) | 2 | కాపి | చాపు | 327 |
| 73. | ఎన్నాళ్ళూరకే యుందువో | 6 | పంతువరాళి | ,, | 42 |
| 74. | ఎవరని నిర్ణయించిరిరా | 2 | దేవామృతవర్షిణి | ఆది | 421 |
| 75. | ఎవరికై యవతార మెత్తితివో | 2 | దేవమనోహరి | చాపు | 407 |
| 76 | ఎవరిచ్చిరిరా శరచాపములు | 3 | మధ్యమావతి | ఆది | 28 |
| 77. | ఎవరితోనే దెల్పుదు | 1 | మానవతి | ,, | 19 |
| 78. | ఎవరిమాట విన్నావో | 4 | కాంభోజి | ,, | 60 |
| 79 | ఎవరు తెలియగబొయ్యేరు నీ | 1 | తోడి | రూపకం | 37 |
| 80. | ఎవరు తెలియగబొయ్యేరు (ది) | 1 | పున్నాగవరాళి | త్రిపుట | 173 |

| సంఖ్య | కీర్తన | సంపుటి | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|---|
| 81. | ఎవరు మనకు సమానమిలలో (నౌ) | 5 | దేవగాంధారి | ఆది | 131 |
| 82. | ఎవరురా నను వినా గతి మాకు | 6 | మోహన | త్రిపుట | 276 |
| 83. | ఎవరైనా లేరా పెద్దలిలలోన | 2 | సిద్ధసేన | ఆది | 426 |
| 84. | ఎవ్వరే రామయ్యా నీ సరి | 5 | గాంగేయభూషణి | ,, | 328 |
| 85. | ఏటి జన్మమిది హే రామా (ప్ర.భ) | 5 | వరాళి | త్రిపుట | 301 |
| 86. | ఏటి యోచనలు చేసేవురా | 2 | కిరణావళి | ఆది | 209 |
| 87. | ఏతావున నేర్చితివో రామ | 3 | యదుకుల కాంభోజి | ,, | 332 |
| 88. | ఏతావునరా నిలకడ నీకు ఎంచి | 6 | కల్యాణి | ,, | 175 |
| 89. | ఏదారి సంచరింతురా ఇక బల్కరా | 6 | కాంతామణి | ,, | 144 |
| 90 | ఏది నీబాహు బల పరాక్రమము | 3 | కాపి | ,, | 329 |
| 91. | ఏనాటి నోముఫలమో (ప్ర.భ) | 2 | భైరవి | ,, | 109 |
| 92. | ఏనోము నోచితివో (నౌ) | 1 | పున్నాగవరాళి | రూపకం | 176 |
| 93. | ఏ పనికై జన్మించితినని నీవె చ | 1 | అసావేరి | ఆది | 143 |
| 94. | ఏ పాపము చేసితిరా నీకే పాలైన | 5 | అఠాణా | త్రిపుట | 91 |
| 95. | ఏమని పొగడుదురా శ్రీరామ | 3 | వీరవసంతర | ఆది | 264 |
| 96. | ఏమని మాట్లాడితివో రామ | 1 | తోడి | ,, | 41 |
| 97. | ఏమని నెఱనమ్ముకొందు (నౌ) | 2 | సౌరాష్ట్ర | చాపు | 65 |
| 98. | ఏమని వేగింతునే శ్రీరామ రామ (ప్ర.భ) | 2 | హుసేని | ఆది | 393 |
| 99. | ఏమానతిచ్చితివో యేయోచినావో | 4 | శహాన | రూపకం | 34 |
| 100. | ఏమి జేసితే నేమి శ్రీరామస్వామి | 1 | తోడి | చాపు | 45 |
| 101. | ఏమిదోవ బల్కుమా ఇక నేనెందుపోదు | 6 | సారంగ | ఆది | 326 |
| 102. | ఏమినేరమో నన్నుబ్రోవ | 4 | శంకరాభరణము | ,, | 328 |
| 103. | ఏమేమో తెలియగ బలికేరు (నౌ) | 2 | సౌరాష్ట్ర | చాపు | 60 |
| 104. | ఏమందునే విచిత్రమును ఇలలోన | 1 | శ్రీమణి | ఆది | 8 |
| 105. | ఏ రాముని నమ్మితినో నే | 1 | వకుళాభరణం | త్రిపుట | 254 |
| 106. | ఏల తెలియలేరో రామ | 3 | దర్బారు | చాపు | 74 |
| 107. | ఏలనీ దయరాదు పరాకు | 5 | అఠాణా | ఆది | 59 |
| 108. | ఏలరా శ్రీకృష్ణ నాలో చలమ | 4 | కాంభోజి | రూపకం | 65 |

| సంఖ్య | కీర్తన | సంపుటి | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|---|
| 109. | ఏలావతారమెత్తుకొంటివో | 2 | ముఖారి | ఆది | 380 |
| 110 | ఏవరమడుగుదురా శ్రీరామ | 6 | కల్యాణి | రూపకం | 182 |
| 111. | ఏవిధముసైనగాని నన్నేలుకో | 4 | శంకరాభరణము | ఆది | 272 |
| 112. | ఏహిత్రిజగదీశ శంభో మాంపాహి | 6 | సారంగ | చాపు | 330 |
| 113. | ఎంతనుచు సైరింతు | 3 | యదుకులకాంభోజి | ఆది | 348 |
| 114. | ఎంతనుచు వర్ణింతునే (ప్ర. భ) | 2 | సౌరాష్ట్రి | చాపు | 63 |
| 115. | ఎంతనుర్దో ఎంతసొగసో | 2 | బిందుమాలిని | ఆది | 17 |
| 116. | ఎంతనినే వర్ణింతునే శబరీ | 2 | ముఖారి | రూపకం | 364 |
| 117. | ఎంతనేర్చిన ఎంత జూచిన | 2 | ఉదయరవిచంద్రిక | ఆది | 169 |
| 118. | ఎంతపాపి (ప్ర. భ) | 1 | గౌళిపంతు | చాపు | 365 |
| 119. | ఎంతవేడుకొందు | 3 | సరస్వతీ మనోహరి | ఆది | 412 |
| 120. | ఎంతరాని తన కెంతపోని | 3 | హరికాంభోజి | " | 295 |
| 121. | ఎంతభాగ్యము మాపాలగల్గి | 3 | సారంగ | " | 383 |
| 122. | ఎందరోమహానుభావులు | 3 | శ్రీ | " | 1 |
| 123. | ఎందుకు దయరాదురా | 1 | తోడి | త్రిపుట | 49 |
| 124. | ఎందుకీ చలము నేనెవరితో | 4 | శంకరాభరణము | త్రిపుట | 257 |
| 125. | ఎందుకు పెద్దలవలె బుద్ధి | 4 | " | ఆది | 262 |
| 126. | ఎందుకో బాగ తెలియదు | 6 | మోహన | " | 300 |
| 127. | ఎందుకౌగలింతురా నేనెంతని | 3 | శుద్ధదేశి | " | 227 |
| 128. | ఎందుండి వెడలితివో | 3 | దర్బారు | త్రిపుట | 33 |
| 129. | ఎందుదాగినాడో ఈడకు | 1 | తోడి | త్రిపుట | 54 |
| 130. | ఎందుకు నిర్దయ | 3 | హరికాంభోజి | ఆది | 229 |
| 131. | ఎందు కాయరాదయ | 1 | ధన్యాసి | రూపకం | 208 |
| 132. | ఎందుకో నీమనసు కరగదు | 6 | కల్యాణి | ఆది | 238 |
| 133. | ఒకమాట కొక బాణము | 3 | హరికాంభోజి | రూపకం | 304 |
| 134. | ఒకసారి చూడగరాదా | 2 | కలావతి | ఆది | 23 |
| 135. | ఒరుల నాదు కొనవలసినదేమి | 5 | శుద్ధసావేరి | " | 253 |
| 136. | ఓడను జరిపే ముచ్చట గనరే (నౌ) | 6 | సారంగ | " | 539 |

| సంఖ్య | కీర్తన | సంపుటి | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|---|
| 137. | ఓరజూపు చూచేది న్యాయమా | 3 | కన్నడ | ఆది | 249 |
| 138. | ఓరమా రమణ రామ (ది) | 5 | కేదారం | ,, | 296 |
| 139. | ఓరామ ఓరామ ఓంకార (ది) | 5 | ఆరభి | ,, | 12 |
| 140. | ఓరాజీవాక్ష ఓరచూపులు | 5 | ఆరభి | మిశ్రచాపు | 49 |
| 141. | ఓరామ రామ సర్వోన్నత (ప్ర. భ) | 2 | నాగగాంధారి | చాపు | 173 |
| 142. | ఓరంగశాయి పిలచితే | 4 | కాంభోజి | ఆది | 38 |
| 143. | ఓ జగన్నాథాయని పిలచితే (ది) | 4 | కేదారగౌళ | ,, | 113 |
| 144. | ఓధవశేశ్వర పరాత్పర | 4 | నాట కురంజి | ,, | 165 |
| 145. | కట్టజేసి నావో రామ | 5 | అఠాణా | ,, | 97 |
| 146. | కడతేర రాదా మనసా | 1 | తోడి | ,, | 59 |
| 147. | కదలేవాడు గాదే | 3 | నారాయణగౌళ | ,, | 378 |
| 148 | కద్దనువారికి కద్దు కద్దని | 1 | తోడి | ,, | 62 |
| 149. | కనకన రుచిరా కనక వసననిను | 5 | వరాళి | ,, | 358 |
| 150. | కనుగొను సౌఖ్యము కమలజునికైన | 3 | నాయకి | రూపకం | 125 |
| 151. | కనుగొంటిని శ్రీరాముని | 5 | బిలహరి | ఆది | 169 |
| 152. | కనులు తాకని పరకాంతల | 2 | కల్యాణ వసంతం | రూపకం | 219 |
| 153. | కన్నతండ్రి నాపై కరుణ మానకే | 2 | దేవమనోహరి | ఆది | 418 |
| 154 | కన్నతల్లి నీవు నా | 1 | సావేరి | ,, | 310 |
| 155. | కమలభవుడు వెడలె (ప్ర. భ) | 6 | కల్యాణి | చాపు | 227 |
| 156 | కమలాప్తకుల కలశాబ్ధి చంద్ర | 3 | బృందావన సారంగ | ఆది | 151 |
| 157 | కరుణ ఏలాగంటే | 5 | వరాళి | ,, | 367 |
| 158. | కరుణ జూడవమ్మా | 1 | తోడి | ,, | 38 |
| 159. | కరుణ జూడవయ్యా | 6 | సారంగ | ,, | 342 |
| 160 | కరుణా జలధీ దాశరథీ | 4 | కేదారగౌళ | చాపు | 117 |
| 161. | కరుణా జలధే దాశరథీ | 1 | నాదనామక్రియ | ఆది | 414 |
| 162. | కరుణాసముద్ర రాముకావలె | 5 | దేవగాంధారి | ఆది | 161 |
| 163. | కర్మమే బలవంత మాయ | 1 | సావేరి | త్రిపుట | 325 |
| 164. | కలశ వార్ధిజాం సతతం | 1 | రత్నాంగి | ఆది | 5 |

| సంఖ్య | కీర్తన | సంపుటి | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|---|
| 165. | కలిగియుంటే కదా కల్గును | 2 | కీరవాణి | ఆది | 204 |
| 166. | కలినరులకు మహిమలు | 4 | కుంతల వరాళి | " | 87 |
| 167 | కలుగునా పద నీరజసేవ | 2 | పూర్ణలలిత | " | 95 |
| 168. | కళల నేర్చిన మును జేసిన | 6 | దీపకం | " | 86 |
| 169. | కాల సంహార కరుణాకర | 2 | సౌరాష్ట్రి | " | 77 |
| 170. | కాలహరణమేలరా | 5 | శుద్ధసావేరి | రూపకం | 219 |
| 171. | కారుబారు సేయువారు | 2 | ముఖారి | ఆది | 368 |
| 172. | కారువేల్పులు నీకు సరి | 6 | కల్యాణి | " | 280 |
| 173. | కాసిచ్చేది గొప్పా | 1 | గౌళిపంతు | " | 367 |
| 174. | కుల బిరుదును బ్రోచుకొమ్ము | 2 | దేవమనోహరి | రూపకం | 414 |
| 175. | కువలయ దళ నయన | 4 | నాట కురంజి | ఆది | 158 |
| 176. | కొనియాడే దయ వెలకు | 4 | కోకిలధ్వని | " | 169 |
| 177. | కొలువై యున్నాడే కోదండపాణి | 5 | దేవగాంధారి | " | 157 |
| 178. | కొలువై యున్నాడే కోదండపాణి | 2 | భైరవి | " | 188 |
| 179. | కొలువ మరెగదా | 1 | తోడి | " | 67 |
| 180. | కోటినదులు ధనుష్కోటిలో | 1 | తోడి | " | 78 |
| 181. | కోరివచ్చితినయ్యా | 5 | బిలహరి | " | 200 |
| 182. | కోరి సేవింపరారే | 2 | ఖరహరప్రియ | " | 222 |
| 183. | కంట జూడుమీ ఒకసారి | 6 | వాచస్పతి | " | 167 |
| 184. | కృతపురి క్షేత్ర గిరీశ | 2 | మలయమారుతం | " | 14 |
| 185. | కృపజూచుటకు వేళరా | 3 | ఛాయాతరంగిణి | " | 390 |
| 186. | కృపాల వాల కలాధర | 3 | నాదవరాంగిణి | " | 172 |
| 187. | కృష్ణా మాకేమి దోవ (నౌ) | 1 | పున్నాగవరాళి | త్రిపుట | 189 |
| 188. | గత మోహాశ్రిత పాలాద్భుత | 4 | శంకరాభరణము | రూపకం | 270 |
| 189. | గతి నీవని నే కోరివచ్చితి | 1 | తోడి | ఆది | 185 |
| 190. | గట్టిగాను నను చేయి బట్టే | 5 | బేగడ | త్రిపుట | 268 |
| 191. | గానమూర్తే శ్రీకృష్ణ | 1 | గానమూర్తి | ఆది | 11 |
| 192 | గారవింపరాదా గరుడ గమన | 1 | ఘంటా | రూపకం | 206 |

| సంఖ్య | కీర్తన | సంపుటి | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|---|
| 193. | గిరిపై నెలకొన్న రాముని | 4 | శహాన | ఆది | 6 |
| 194. | గిరిరాజసుత తనయా | 5 | బంగాళ | ,, | 110 |
| 195. | గీతార్థము సంగీతార్థము | 4 | సురటి | ,, | 138 |
| 196. | గురులేక యెటువంటి | 3 | గౌరి మనోహరి | ఝంపె | 257 |
| 197. | గ్రహబలమేమి | 1 | రేవగుప్తి | ఆది | 296 |
| 198. | గంధము పుయ్యరుగా (నౌ) | 1 | పున్నాగ వరాళి | ,, | 178 |
| 199. | ఘుమ ఘుమ ఘుమ యని (నౌ) | 2 | సౌరాష్ట్రి | చాపు | 29 |
| 200. | జ్ఞాన మొసగరాదా | 6 | పూర్వీకల్యాణి | రూపకం | 108 |
| 201. | చక్కని రాజ మార్గము | 2 | ఖరహరప్రియ | ఆది | 225 |
| 202. | చని తోడితేవే ఓ మనసా | 3 | హరికాంభోజి | ,, | 307 |
| 203. | చలమేలరా సాకేతరామ | 3 | మార్గహిందోళ | ,, | 169 |
| 204. | చల్లగ నాతో బల్కు మీ రామ | 2 | వేగవాహిని | ,, | 6 |
| 205. | చల్లరేరామ (ప. భ) | 1 | ఆహిరి | త్రిపుట | 261 |
| 206. | చాలకల్ల లాడుకొన్న | 5 | ఆరభి | ఆది | 87 |
| 207. | చాలు చాలు | 1 | సావేరి | రూపకం | 322 |
| 208. | చిన్ననాడే నా చేయి బట్టితివి | 2 | కళానిధి | ఆది | 314 |
| 209. | చిత్రరత్నమయ శేషతల్పమందు | 2 | ఖరహరప్రియ | ,, | 233 |
| 210. | చూడరే చెలులార (నౌ) | 6 | పంతువరాళి | చాపు | 69 |
| 211. | చూతాము రారే సుదతులార | 5 | ఆరభి | రూపకం | 18 |
| 212. | చూతాము రారే (నౌ) | 2 | కాపి | త్రిపుట | 342 |
| 213. | చెడెబుద్ధి మానురా ఇది | 5 | అఠాణా | ఆది | 100 |
